సాక్షి భవిత
సోమవారం నుంచి శుక్రవారం వరకు
కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన
ఈ- మెయిల్ sakshieducation@gmail.com
స్పర్ధయా వర్ధతే విద్య
బుధవారం
1-7-2020

ఇంజనీరింగ్ ప్లేస్‌మెంట్స్!

కరోనాతో క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌కు బ్రేక్

ఆన్‌లైన్ ప్రక్రియ నిర్వహిస్తున్న పలు కంపెనీలు

రిమోట్ ఇంటర్న్‌షిప్స్‌ను అందిపుచ్చుకోవాలంటున్న నిపుణులు



ఇంజనీరింగ్ తర్వాత ఉద్యోగంలో చేరాలనుకునే విద్యార్థులకు అందుబాటులో ఉన్న అద్భుత అవకాశం.. క్యాంపస్ ప్లేస్‌మెంట్స్. యూనివర్సిటీ కళాశాలలతోపాటు పేరున్న కాలేజీల్లో కంపెనీలు క్యాంపస్ ప్లేస్‌మెంట్స్ ద్వారా నియామకాలు చేపడుతుంటాయి. కోర్సు పూర్తికాకముందే కొలువునందించే ఈ ప్లేస్‌మెంట్స్‌కు విద్యార్థులు తొలి నుంచే సన్నద్ధమవుతారు. అయితే ప్రస్తుత కోవిడ్-19 మహమ్మారి కారణంగా ప్లేస్‌మెంట్లకు బ్రేక్ పడింది. కొన్ని కంపెనీలు ఆన్‌లైన్‌లో ఎంపిక ప్రక్రియలు నిర్వహిస్తున్నప్పటికీ.. పూర్తిస్థాయి రిక్రూట్‌మెంట్ ప్రాసెస్ ఎప్పుడు ప్రారంభమవుతుందో చెప్పలేని పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో.. ఇంజనీరింగ్ ప్లేస్‌మెంట్స్ తాజా పరిస్థితి... దీర్ఘకాలిక లక్ష్యాలపై నిపుణుల సూచనలు...

ప్రపంచవ్యాప్తంగా విజృంభిస్తున్న కోవిడ్-19 మహమ్మారి కారణంగా దేశంలో క్యాంపస్ నియామకాలకు అంతరాయం ఏర్పడింది. చాలా కంపెనీలు తమ ప్లేస్‌మెంట్ ప్రక్రియను నిలిపివేశాయి. ఇంజనీరింగ్ కళాశాలలు ఏటా డిసెంబర్, ఏప్రిల్ మధ్య క్యాంపస్ నియామకాలను నిర్వహిస్తాయి. ఈ ఏడాది కరోనా వైరస్ కారణంగా ఈ ప్లేస్‌మెంట్స్ ప్రక్రియ ఆలస్యమవుతుందని అంతా భావించారు. కాని ప్రస్తుత పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్నాయని విద్యార్థులు పేర్కొంటున్నారు. ఎందుకంటే.. 'కరోనా' సంక్షోభం నేపథ్యంలో కొత్త నియామకాలకు చాలా కంపెనీలు ఆసక్తి చూపడం లేదు. ఇప్పటికే పలు కంపెనీలు ప్లేస్‌మెంట్స్‌లో విద్యార్థులను ఎంపిక చేసుకున్నప్పటికీ.. వాటిలో కొన్ని కంపెనీలు జాబ్ ఆఫర్లను వాయిదా వేస్తుంటే.. మరికొన్ని కంపెనీలు ఆఫర్లను ఉపసంహరించుకుంటున్నాయి.

దిగ్గజాల్లో ఓకే

టెక్నాలజీ దిగ్గజ సంస్థలైన టీసీఎస్, గూగుల్, విప్రో, కాప్‌జెమినీ, టెక్ మహీంద్రా, యాక్సెంచర్ వంటి పెద్ద కంపెనీలు మాత్రమే క్యాంపస్ నియామకాల్లో ఇచ్చిన ఉద్యోగ ఆఫర్లకు కట్టుబడుతున్నాయి. 'కరోనా' సంక్షోభం ఇప్పట్లో ముగిసే అవకాశం లేనందున కొన్ని కంపెనీలు వర్చువల్ ఆన్‌బోర్డింగ్ విధానాన్ని అమలు చేస్తున్నాయి. టెలిప్రజెన్స్, వీడియో కాన్ఫరెన్సింగ్ వంటి సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో ఉద్యోగులు ఎక్కడినుంచైనా పనిచేసే అవకాశాన్ని కల్పిస్తున్నాయి. అటువంటి సంస్థలు ప్లేస్‌మెంట్స్‌లో ఎంపికైన అభ్యర్థులకు ఆన్‌లైన్‌లో శిక్షణ ఇస్తూ వర్క్ ఫ్రం హోం చేసేందుకు ప్రోత్సహిస్తున్నాయి.

మందగించే అవకాశం

జాబ్ మార్కెట్‌లో మార్పులు, 'కరోనా' సంక్షోభం కారణంగా భవిష్యత్తులోనూ విద్యార్థులు ప్రతికూల ప్రభావాన్ని ఎదుర్కొనే అవకాశం ఉంది. ఫైనాన్షియల్, హెల్త్‌కేర్ సంబంధిత, వాటి అనుబంధ రంగాల్లో అవకాశాలు ఉన్నప్పటికీ.. ఇతర రంగాల్లో నియామకాలు మందగించే అవకాశం ఉంది. కాబట్టి కంపెనీలు విభిన్నమైన స్కిల్స్ ఉంటేనే కొలువులను ఆఫర్ చేసే అవకాశం ఉంది.

ఆ స్కిల్స్ ఉంటేనే

భవిష్యత్తులో క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో ఎంపిక ప్రక్రియ మరింత క్లిష్టంగా మారే అవకాశం ఉంటుంది. అభ్యర్థుల ప్రాథమిక పరిజ్ఞానంతోపాటు ప్రాక్టికల్ నాలెడ్జ్, సాఫ్ట్‌స్కిల్స్.. ఇలా అన్ని కోణాల్లో పరీక్షిస్తాయి. క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో లెర్నింగ్ దృక్పథం, తమ అవసరాలకు తగ్గ నైపుణ్యాలున్న విద్యార్థులకే ఆఫర్లు ఇస్తాయి. ముఖ్యంగా ఎక్కడినుంచైనా పనిచేసే నైపుణ్యాలు ఉన్నవారికే కంపెనీలు ప్రాధాన్యతనిస్తాయి. కాబట్టి మారిన టెక్నాలజీ యుగంలో ప్రాక్టికల్ నాలెడ్జ్ పెంచుకోవడంతోపాటు, కంపెనీలకు అవసరమైన నైపుణ్యాలు మెరుగుపరచుకునేందుకు ఇంజనీరింగ్ విద్యార్థులు నిరంతరం కృషి చేయాలని నిపుణులు సూచిస్తున్నారు.

లెర్నింగ్ ముఖ్యం

నేటి పోటీ ప్రపంచంలో ప్లేస్‌మెంట్స్‌లో ఉద్యోగం సాధించాలన్నా.. కెరీర్‌లో మనుగడ సాగించాలన్నా.. నిరంతరం నాలెడ్జ్‌ను పెంపొందించుకోవడం ముఖ్యం. అందుకోసం మూక్స్, ఆన్‌లైన్ మార్గాల్లో లేటెస్ట్ టెక్నాలజీపై అవగాహన పెంచుకోవాలి. 'కరోనా' కారణంగా వచ్చిన ఈ విరామ సమయాన్ని కూడా జ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు ఉపయోగించుకోవాలి. నియామకాల సమయంలో కంపెనీలు అభ్యర్థిలో జ్ఞానాన్ని పెంపొందించుకునే దృక్పథాన్ని కూడా ప్రధానంగా పరిశీలిస్తున్నాయి. కాబట్టి అభ్యర్థులు తమ రంగంలో చోటుచేసుకుంటున్న మార్పులు, అందుబాటులోకి వస్తున్న కొత్త టెక్నాలజీ గురించి నిరంతరం తెలుసుకోవాలి.

ఇంటర్న్‌షిప్ మార్గం

బేసిక్ నైపుణ్యాలను, లేటెస్ట్ స్కిల్స్‌తో పదును పెట్టుకోవాలి. తద్వారా సంక్షోభం ముగిసిన తర్వాత పరిస్థితులు సరిదిద్దుకున్నాక త్వరగా కొలువు సాధించేందుకు వీలవుతుంది. ప్రస్తుతం క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌కు బ్రేక్ పడినప్పటికీ.. చాలా కంపెనీలు ఇంటర్న్‌షిప్ అవకాశాలను కల్పిస్తున్నాయి. వాటిని అందిపుచ్చుకుని రియల్ టైం అనుభవం, నాలెడ్జ్ అప్‌డేషన్, స్కిల్స్ అడాప్టబిలిటీ, ప్రాక్టికల్ ఓరియెంటేషన్ నైపుణ్యాలను పెంచుకోవాలి. సంస్థలోని వాస్తవ పనివాతావరణంపై పూర్తి స్థాయి పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి. సంబంధిత రంగంలో కొత్త టెక్నాలజీలు, వ్యూహాలపైనా అవగాహన పెంచుకోవాలి.

నైపుణ్యాలు మెరుగుపర్చుకోవాలి!

కోవిడ్ 19 మహమ్మారి కారణంగా కళాశాలలు మూతపడటం, పరీక్షల నిర్వహణపై సందిగ్ధతతోపాటు క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లకూ అంతరాయం ఏర్పడింది. కొన్ని కంపెనీలు ఆన్‌లైన్‌లో ఇంటర్న్‌షిప్ అవకాశాలు కల్పిస్తున్నాయి. విద్యార్థుల డేటాను రూపొందిస్తూ కంపెనీలకు క్యాంపస్ ప్లేస్‌మెంట్లు నిర్వహించాల్సిందిగా కోరుతున్నాం. ఇప్పటికే ఎంపికైన అభ్యర్థులకు కంపెనీలు ఆన్‌లైన్‌లో శిక్షణ ఇచ్చి వర్క్ ఫ్రం హోం సదుపాయాన్ని కల్పిస్తున్నాయి. భవిష్యత్తులో ప్లేస్‌మెంట్స్‌పై కరోనా ప్రభావం ఏ మేరకు ఉంటుందో అంచనా వేయలేం. కానీ సంస్థల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను మెరుగుపర్చుకుంటే.. తప్పకుండా అవకాశాలను అందిపుచ్చుకోవచ్చు.

– ప్రొఫెసర్ జి.నరేశ్ కుమార్, ప్లేస్‌మెంట్ ఆఫీసర్, జేఎన్‌టీయూహెచ్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, హైదరాబాద్

సమయాన్ని వృథా చేయొద్దు!

కోవిడ్ 19 మహమ్మారి ఇంజనీరింగ్‌తోపాటు అన్ని రకాల క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌పై ప్రతికూల ప్రభావాన్ని చూపుతోంది. ఫలితంగా డిసెంబర్ నుంచి జరగాల్సిన క్యాంపస్ ప్లేస్‌మెంట్లలో కొన్ని మాత్రమే జరిగాయి. మిగిలినవి ఎప్పుడు జరుగుతాయో తెలియని పరిస్థితి నెలకొంది. విద్యార్థులు క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌పై మాత్రమే ఆధారపడకుండా.. అందివచ్చిన అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి. కొన్ని కంపెనీలు ఆన్‌లైన్ టెస్టింగ్, ఇంటర్వ్యూలు నిర్వహిస్తూ అభ్యర్థులను ఎంపిక చేసుకుంటున్నాయి. మొదటిసారి ఉద్యోగ ప్రయత్నాలు చేసేవారు గతంలో మాదిరి శాశ్వత ఉద్యోగాల కోసం ఎదురుచూడొద్దు. ప్రస్తుత తరుణంలో ఏదైనా సంస్థలో ఉద్యోగం ఆశించడం కంటే ప్రాజెక్టు కోసం ప్రయత్నిస్తే ప్రయోజనం ఉంటుంది. భవిష్యత్తులో ప్రాజెక్టు లేదా నైపుణ్య ఆధారిత ఉద్యోగితకే ప్రాధాన్యత పెరగనుంది. కాబట్టి ఇప్పటినుంచే అందుకు తగిన సామర్థ్యాలను పెంపొందించుకునే దిశగా విద్యార్థులు ప్రయత్నించాలి. కంపెనీలు రిమోట్ ఇంటర్న్‌షిప్ అవకాశాలను అందిస్తున్నాయి. వాటిని అందిపుచ్చుకుంటే విద్యార్థులు భవిష్యత్తు ఉద్యోగాలపై అవగాహన ఏర్పరచుకోవచ్చు. సాంతంగా నేర్చుకోవడం, నేర్చుకున్న అంశాలను సాంతంగా ఎగ్జిక్యూట్ చేయడంపై ఎక్కువ దృష్టి సారించాలి. ఫ్రెషర్స్ తమ విలువైన సమయాన్ని వృథా చేసుకోకుండా రిమోట్‌గా పనిచేసేలా తమ దృక్పథాన్ని మలచుకోవాలి. అందుకు తగిన నైపుణ్యాలను పెంపొందించుకోవాలి.

–జి.ఆర్.రెడ్డి, ఫౌండర్, హ్యూసిస్ కన్సల్టెన్సీ.

బ్యాంక్ జాబ్స్

9638 పోస్టుల భర్తీకి ఐబీపీఎస్-ఆర్ఆర్‌బీ 2020 నోటిఫికేషన్

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్ (ఐబీపీఎస్).. రీజనల్ రూరల్ బ్యాంకుల్లో.. కామన్ రిక్రూట్‌మెంట్ ప్రాసెస్ ద్వారా ఆఫీసర్లు, ఆఫీస్ అసిస్టెంట్ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 9638
- **పోస్టుల వివరాలు:** ఆఫీస్ అసిస్టెంట్ (మల్టీ పర్పస్)-4624, ఆఫీసర్ (అసిస్టెంట్ మేనేజర్)-3800, అగ్రికల్చర్ ఆఫీసర్-100, మార్కెటింగ్ ఆఫీసర్-08, ట్రెజరీ మేనేజర్-03,లా ఆఫీసర్-26, చార్టర్డ్ అకౌంటెంట్ -26, ఐటీ ఆఫీసర్-58, జనరల్ బ్యాంకింగ్ ఆఫీసర్-837,ఆఫీసర్ స్కేల్ 3-156.
- **నియామక ప్రక్రియలో పాల్గొనే ఆర్ఆర్‌బీల సంఖ్య:** 43
- **అర్హతలు:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో బ్యాచిలర్స్ డిగ్రీ ఉత్తీర్ణత, ఎంబీఏ, సీఏ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **వయసు:** ఆఫీస్ అసిస్టెంట్(మల్టీ పర్పస్): 18-28 ఏళ్ల మధ్య; ఆఫీసర్ స్కేల్-1: 18-30 ఏళ్ల మధ్య; ఆఫీసర్ స్కేల్-2(మేనేజర్): 21-32 ఏళ్ల మధ్య; ఆఫీసర్ స్కేల్-3(సీనియర్ మేనేజర్): 21-40 ఏళ్ల మధ్య ఉండాలి. రిజర్వేషన్ వర్గాలకు వయో సడలింపు వర్తిస్తుంది.
- **ఎంపిక విధానం:** ఆన్‌లైన్ టెస్ట్‌లు(ప్రిలిమినరీ, మెయిన్ ఎగ్జామ్), ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం:** 01.07.2020
- **దరఖాస్తులకు చివరి తేది:** 21.07.2020
- **పరీక్షలు:** సెప్టెంబర్, అక్టోబర్/నవంబర్ 2020
- **వెబ్‌సైట్:** https://www.ibps.in

కరెంట్ అఫైర్స్ (TM & EM) ప్రాక్టీస్ టెస్టులు
విద్య, ఉద్యోగ సమాచారం కోసం
WWW.SAKSHIEDUCATION.COM
SAKSHI CURRENT AFFAIRS
యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ యాప్ స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోండి

పీఎఫ్ఆర్‌డీఏలో ఆఫీసర్ గ్రేడ్ ఏ

న్యూఢిల్లీలోని పెన్షన్ ఫండ్ రెగ్యులేటరీ అండ్ డవలప్‌మెంట్ అథారిటీ(పీఎఫ్ఆర్‌డీఏ).. ఆఫీసర్ గ్రేడ్ ఏ ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 05
- **పోస్టుల వివరాలు:** ఆఫీసర్ గ్రేడ్ ఏ(అసిస్టెంట్ మేనేజర్)(జనరల్ -03, లీగల్-02).
- **అర్హతలు:** ఏదైనా విభాగంలో మాస్టర్స్ డిగ్రీ/ లాలో బ్యాచిలర్స్ డిగ్రీ/ ఇంజనీరింగ్ డిగ్రీ/ సీఏ/సీఎఫ్ఏ/సీఎస్/సీడబ్ల్యూఏ.
- **వయసు:** 30.04.2020 నాటికి వయసు 30 ఏళ్లకు మించకూడదు.
- **ఎంపిక విధానం:** ఆన్‌లైన్ పరీక్ష, గ్రూప్ డిస్కషన్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తుకు చివరి తేది:** 31.07.2020
- **వెబ్‌సైట్:** https://www.pfrda.org.in

ఏపీ మెడికల్, హెల్త్ విభాగంలో 211 పోస్టులు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్(ఎంహెచ్‌డీ), కృష్ణా జిల్లా... ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 211
- **పోస్టుల వివరాలు:** స్టాఫ్ నర్స్-98, ల్యాబ్ టెక్నీషియన్-27,ఫార్మసిస్ట్-26,రేడియో గ్రాఫర్-02, పీఎంఓఏ-03, ఎంఎన్ఓ-30, ఎఫ్ఎస్ఓ-25.
- **అర్హత:** పోస్టును అనుసరించి జీఎన్ఎం/బీఎస్సీ, ఫార్మసీ, డిప్లొమా, పదో తరగతి ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** మెరిట్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 24.07.2020
- **వెబ్‌సైట్:** https://krishna.ap.gov.in/notice_category/recruitment

ఏఐసీటీఈలో ఉద్యోగాలు

భారత ప్రభుత్వానికి చెందిన ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్(ఏఐసీటీఈ).. పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 05
- **పోస్టుల వివరాలు:** చీఫ్ కోఆర్డినేటర్-01, కోఆర్డినేటర్-02, రీసెర్చ్ ఫెలో-02.
- **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగాల్లో పీహెచ్‌డీ/ఎంఏ డిగ్రీ ఉత్తీర్ణత, నెట్/స్లెట్/సెట్ అర్హత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 03.07.2020
- **వెబ్‌సైట్:** https://mhrd.gov.in

ఐఐటీ కాన్పూర్‌లో ఉద్యోగాలు

కాన్పూర్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటీ).. వివిధ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 21
- **పోస్టుల వివరాలు:** ఫిజికల్ ట్రైనింగ్ ఇన్‌స్ట్రక్టర్-04, జూనియర్ టెక్నీషియన్-03, స్టూడెంట్స్ కౌన్సెలర్-02, జూనియర్ సూపరింటెండ్-05 తదితరాలు.
- **అర్హతలు:** పోస్టును అనుసరించి ఎంఫిల్/ఎంఎస్సీ/బీఎస్సీ/మాస్టర్స్/బ్యాచిలర్ డిగ్రీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 12.07.2020
- **వెబ్‌సైట్:** https://www.iitk.ac.in

ఐఐఎఫ్‌టీలో టీచింగ్ పోస్టులు

భారత ప్రభుత్వ వాణిజ్య పరిశ్రమల శాఖకు చెందిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్(ఐఐఎఫ్‌టీ).. టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 15
- **పోస్టుల వివరాలు:** ప్రొఫెసర్-04, అసిస్టెంట్ ప్రొఫెసర్-10, అసోసియేట్ ప్రొఫెసర్-01.
- **విభాగాలు:** ఎకనామిక్స్, ఫైనాన్స్, ట్రేడ్ ఆపరేషన్స్, క్వాంటిటేటివ్ టెక్నిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, మార్కెటింగ్.
- **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగాల్లో పీహెచ్‌డీ/ఎంఏ డిగ్రీ ఉత్తీర్ణత, నెట్/స్లెట్/సెట్ అర్హత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 24.07.2020
- **వెబ్‌సైట్:** https://tedu.iift.ac.in/iift/index.php



కేఐఓసీఎల్‌లో గ్రాడ్యుయేట్ ఇంజనీర్ ట్రైనీ

ప్రభుత్వ రంగ సంస్థ, మినీ రత్న కంపెనీ అయిన బెంగళూరులోని కేఐఓసీఎల్ లిమిటెడ్ ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **పోస్టుల వివరాలు:** గ్రాడ్యుయేట్ ఇంజనీర్ ట్రైనీ
- **మొత్తం పోస్టుల సంఖ్య:** 25
- **విభాగాల వారీగా ఖాళీలు:** మెకానికల్ /మెట్లర్జికల్-11, ఎలక్ట్రికల్/ ఎలక్ట్రానిక్స్-06, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్/ఇన్స్ట్రుమెంటేషన్ అండ్ కంట్రోల్-02, మైనింగ్-02.

- **అర్హతలు:** 2018, 2019లో సంబంధిత విభాగంలో ఇంజనీరింగ్ ఉత్తీర్ణతతోపాటు గేట్ 2019/గేట్ 2020 స్కోర్ ఉండాలి.
- **వయసు:** 31.05.2020 నాటికి 27 ఏళ్ల మించకూడదు.
- **ఎంపిక విధానం:** గేట్ స్కోర్, పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం:** 06.07.2020
- **దరఖాస్తులకు చివరి తేది:** 31.07.2020
- **వెబ్‌సైట్:** https://kioclltd.in

ఏపీ మెడికల్, హెల్త్ విభాగంలో 218 పోస్టులు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్(ఎంహెచ్‌డీ),గుంటూరు జిల్లా... ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 218
- **పోస్టుల వివరాలు:** స్టాఫ్ నర్స్- 119, ల్యాబ్ టెక్నీషియన్-43, ఫార్మసిస్ట్-23,ఎంఎన్ఓ-18, ఎఫ్ఎన్‌వో-15.
- **అర్హత:** పోస్టును అనుసరించి జీఎన్ఎం/బీఎస్సీ, ఫార్మసీ, డిప్లొమా, పదో తరగతి ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** షార్ట్ లిస్టింగ్ ద్వారా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్/ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **ఈమెయిల్:** hrdmhoguntur@gmail.com
- **దరఖాస్తులకు చివరి తేది:** 22.07.2020
- **వెబ్‌సైట్:** https://guntur.ap.gov.in

సౌత్ సెంట్రల్ రైల్వేలో ఉద్యోగాలు

సికింద్రాబాద్ కేంద్రంగా ఉన్న సౌత్ సెంట్రల్ రైల్వే (ఎస్‌సీఆర్).. పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 32
- **పోస్టుల వివరాలు:** క్రూ కంట్రోలర్-16, ట్రాక్షన్ లోకో కంట్రోలర్-07, పవర్ కంట్రోలర్-09.
- **అర్హత:** లోకోపైలెట్‌గా 75,000 కిలోమీటర్లు మెయిల్ అండ్ ఎక్స్‌ప్రెస్/ప్యాసింజర్/గూడ్స్ రైళ్ల నడిపిన అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** స్క్రీనింగ్ టెస్ట్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** పూర్తి చేసిన దరఖాస్తును కంట్రోలింగ్ సూపర్‌వైజర్‌కు నేరుగా అందించాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 24.07.2020
- **వెబ్‌సైట్:** https://scr.indianrailways.gov.in

ఆర్ఐడీసీఎల్‌లో ఖాళీలు

బెంగళూరులోని రైల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డవలప్‌మెంట్ కంపెనీ (కర్ణాటక) (ఆర్ఐడీసీఎల్).. వివిధ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 27
- **పోస్టుల వివరాలు:** జనరల్ మేనేజర్-02, సీనియర్ డీజీఎం-06, సీనియర్ మేనేజర్-04, అసిస్టెంట్ మేనేజర్-15.
- **విభాగాలు:** సివిల్, ఎస్ అండ్ టీ, ఎలక్ట్రికల్, ఫైనాన్స్, హెచ్ఆర్.
- **అర్హతలు:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగాల్లో బీఈ/బీటెక్ డిగ్రీ, డిప్లొమా ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** షార్ట్ లిస్టింగ్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్/ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు.
- **దరఖాస్తులకు చివరి తేది:** 22.07.2020
- **వెబ్‌సైట్:** https://kride.in

ఎన్ఎండీసీలో ఎగ్జిక్యూటివ్ పోస్టులు

ప్రభుత్వ రంగ సంస్థ, నవరత్న కంపెనీ అయిన హైదరాబాద్‌లోని నేషనల్ మినరల్ డవలప్‌మెంట్ కార్పొరేషన్(ఎన్ఎండీసీ).. ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 22
- **పోస్టుల వివరాలు:** ఎగ్జిక్యూటివ్ పోస్టులు (మెకానికల్-07, ఎలక్ట్రికల్-06, సివిల్-09).
- **అర్హత:** పోస్టును అనుసరించి బీఈ/బీటెక్ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరితేది:** 07.07.2020
- **వెబ్‌సైట్:** www.nmdc.co.in

బీఐఆర్‌డీలో ప్రోగ్రామ్ ఆఫీసర్లు

బ్యాంకర్స్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ రూరల్ డవలప్‌మెంట్ (బీఐఆర్‌డీ).. ఒప్పంద ప్రాతిపదికన ప్రోగ్రామ్ ఆఫీసర్ ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 06
- **పోస్టుల వివరాలు:** ప్రోగ్రామ్ ఆఫీసర్లు
- **విభాగాలు:** ఐటీ, అకౌంట్స్, అడ్మినిస్ట్రేషన్, ప్రొక్యూర్‌మెంట్ అండ్ మెయింటెనెన్స్, అకాడమిక్స్.
- **అర్హత:** సంబంధిత విభాగాల్లో బీటెక్/బీకాం/ఎంసీఏ/ఎంబీఏ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **వయసు:** 62 ఏళ్లకు మించకూడదు.
- **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **ఈమెయిల్:** bird@nabard.org
- **దరఖాస్తులకు చివరి తేది:** 03.07.2020
- **వెబ్‌సైట్:** http://www.birdlucknow.in

జీఎస్‌పీఎల్‌లో ఉద్యోగాలు

గుజరాత్ స్టేట్ పెట్రో నెట్ లిమిటెడ్ (జీఎస్‌పీఎల్).. వివిధ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 20
- **పోస్టుల వివరాలు:** కమర్షియల్ డిపార్ట్‌మెంట్-17, ఫైనాన్స్ అండ్ అకౌంట్స్-02, అడ్మినిస్ట్రేషన్-01.



- **అర్హత:** పోస్టును అనుసరించి బీఈ/బీటెక్/ఎంబీఏ/మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** గేట్ స్కోర్, పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 03.07.2020
- **వెబ్‌సైట్:** http://gspcgroup.com

జాబ్ పాయింట్

వైద్య శాఖలో దిక్సూచి కొలువుల మేళా



రాష్ట్ర వైద్యరంగంలో కొలువుల మేళా కొనసాగుతోంది. వైద్య, ఆరోగ్య శాఖ, వైద్య విధాన పరిషత్ పరిధిలోని ఆస్పత్రుల్లో వందల సంఖ్యలో పారామెడికల్ సిబ్బందిని నియమిస్తున్నారు. కాంట్రాక్టు లేదా ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో అన్ని జిల్లాల్లో ఈ నియామకాలు కొనసాగుతున్నాయి. తాజాగా ఆరోగ్య శాఖ విశాఖపట్నం, కర్నూలు జిల్లాల్లో; వైద్య విధాన పరిషత్ పరిధిలోని శ్రీకాకుళం, కర్నూలు, చిత్తూరు జిల్లాల్లో పోస్టులకు నోటిఫికేషన్లు వెలువడ్డాయి. కొవిడ్-19 రిక్రూట్‌మెంట్‌లో ఎంపికై ప్రస్తుతం ఉద్యోగం చేస్తున్న నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.

వైద్య, ఆరోగ్య శాఖ

విశాఖపట్నం జిల్లా

- మొత్తం ఖాళీలు 96. వీటిలో స్టాఫ్ నర్సులు 68, గ్రేడ్ II ఫార్మాసిస్టులు 16, ల్యాబ్ టెక్నీషియన్లు 12.
- దరఖాస్తు తేదీ: జూలై 22
- చిరునామా: డా. కె.విజయలక్ష్మి, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం
- వెబ్‌సైట్: visakhapatnam.ap.gov.in

కర్నూలు జిల్లా

- మొత్తం ఖాళీలు 107. వీటిలో స్టాఫ్ నర్సులు 63, గ్రేడ్ II ల్యాబ్ టెక్నీషియన్లు 25, గ్రేడ్ II ఫార్మాసిస్టులు 19
- దరఖాస్తు తేదీ: జూలై 22
- చిరునామా: జి. వీర పాండియన్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి, కర్నూలు
- వెబ్‌సైట్: kurnool.ap.gov.in

వైద్య విధాన పరిషత్

శ్రీకాకుళం జిల్లా

- మొత్తం ఖాళీలు 75. వీటిలో స్టాఫ్ నర్సులు 67, గ్రేడ్ II ఫార్మాసిస్టులు 7, ల్యాబ్ టెక్నీషియన్ 1
- ఒప్పంద వ్యవధి: ఆర్నెల్లు
- దరఖాస్తు తేదీ: జూలై 22
- వెబ్‌సైట్: srikakulam.ap.gov.in

కర్నూలు జిల్లా

- మొత్తం ఖాళీలు 99. వీటిలో స్టాఫ్ నర్సులు 94, గ్రేడ్ II ఫార్మాసిస్టులు 4, ల్యాబ్ టెక్నీషియన్ 1
- దరఖాస్తు ఫీజు: రూ.300
- దరఖాస్తు తేదీ: జూలై 22
- చిరునామా: హాస్పిటల్ సర్వీసెస్ జిల్లా కో ఆర్డినేటర్, ఏపీవీవీపీ, నంద్యాల, కర్నూలు
- వెబ్‌సైట్: kurnool.ap.gov.in

చిత్తూరు జిల్లా

- మొత్తం ఖాళీలు 55. వీటిలో స్టాఫ్ నర్సులు 43, గ్రేడ్ II ఫార్మాసిస్టులు 12
- దరఖాస్తు తేదీ: జూలై 4
- వెబ్‌సైట్: chittoor.ap.gov.in

అర్హతలు, ఎంపిక విధానం

- **నర్సులు:** జనరల్ నర్సింగ్ అండ్ మిడ్‌వైఫరీ (జీఎన్ఎం) కోర్సు లేదా బీఎస్సీ (నర్సింగ్) పూర్తిచేసి ఉండాలి. ఆంధ్రప్రదేశ్ నర్సింగ్ కౌన్సిల్ గుర్తింపు తప్పనిసరి.
- **ల్యాబ్ టెక్నీషియన్లు:** పదోతరగతితోపాటు రెండేళ్ల డిప్లొమా (ఎంఎల్‌టీ) లేదా రెండేళ్ల ఇంటర్ ఒకేషనల్ (ఎంఎల్‌టీ) కోర్సుతోపాటు ప్రభుత్వాసుపత్రుల్లో ఏడాది క్లినికల్ ట్రైనింగ్ పొంది ఉండాలి. బీఎస్సీ (ఎంఎల్‌టీ) అభ్యర్థులు కూడా అర్హులే. ఇంటర్ తరవాత ఏడాది వ్యవధి గల ల్యాబ్ టెక్నీషియన్ కోర్సు చేసినవారు దరఖాస్తు చేసుకోవచ్చు. పీజీ డిప్లొమా (ఎంఎల్‌టీ / క్లినికల్ బయోకెమిస్ట్రీ) అభ్యర్థులు, డిప్లొమా (ట్రాన్స్‌ఫ్యూజన్ మెడికల్ టెక్నాలజీ) ఉత్తీర్ణులు కూడా అర్హులే. ఏపీ పారామెడికల్ బోర్డు గుర్తింపు తప్పనిసరి.
- **ఫార్మాసిస్టులు:** ఇంటర్‌తోపాటు డీఫార్మసీ / బీఫార్మసీ / ఎంఫార్మసీ పూర్తిచేసి ఉండాలి. ఫార్మసీ కౌన్సిల్ గుర్తింపు అవసరం.
- **వెయిటేజీ:** అర్హత పరీక్షకు 75 శాతం, అర్హత పరీక్ష పాసైన నాటి నుంచి ఏడాదికి 1 మార్కు చొప్పున గరిష్ఠంగా 10 మార్కులు, అనుభవానికి 15 మార్కులు వెయిటేజీ.
- **వేతనం:** నర్సులకు రూ.34,000; ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మాసిస్టులకు రూ.28,000
- **వయసు:** జూలై 1 నాటికి ఓసీలకు 42 ఏళ్లు; ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 47 ఏళ్లు; సైనికులు, దివ్యాంగులకు 50 ఏళ్ల మించకూడదు.



ఉద్యోగాలు

స్టాఫ్ సెలెక్షన్ కమిషన్

ఖాళీలు 283

స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ (ఎస్ఎస్‌సీ) - గ్రూప్ -బి నాన్ గెజిటెడ్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది.

- అర్హత: డిప్లొమా / మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణత
- ఎంపిక: పేపర్ - 1, పేపర్ - 2 (డిస్క్రిప్టివ్) టెస్టుల ద్వారా
- దరఖాస్తు తేదీ: జూలై 25
- వెబ్‌సైట్: www.ssc.nic.in

బోధనా సిబ్బంది

ఖాళీలు 155

భోపాల్‌లోని ఆలిండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) - బోధనా సిబ్బంది నియామకానికి దరఖాస్తులు కోరుతోంది.

- ఉద్యోగాలు: ప్రొఫెసర్లు 33, అడిషనల్ ప్రొఫెసర్లు 19, అసోసియేట్ ప్రొఫెసర్లు 39, అసిస్టెంట్ ప్రొఫెసర్లు 64
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 21
- వెబ్‌సైట్: www.aiimsbhopal.edu.in

అప్రెంటీస్‌లు

ఖాళీలు 196

నార్త్ సెంట్రల్ రైల్వేకి చెందిన వ్యాగన్ రిపేర్ వర్క్‌షాప్ - యాక్ట్ అప్రెంటీస్‌ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- విభాగాలు: ఫిట్టర్ 90, వెల్డర్ 50, మెకానిక్ మెషిన్ & టూల్ మెయింటెనెన్స్ 13, మెషినిస్ట్ 12, పెయింటర్ 16, ఎలక్ట్రీషియన్ 12, హిందీ స్టెనోగ్రాఫర్ 3
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 15
- వెబ్‌సైట్: www.ncr.indianrailway.gov.in

దిక్సూచి

రంగారెడ్డి డీఎంహెచ్ఓలో పోస్టులు

తెలంగాణ ప్రభుత్వానికి చెందిన రంగారెడ్డి జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి కార్యాలయం (డీఎంహెచ్ఓ) వైద్య సిబ్బంది నియామకానికి ప్రకటన విడుదల చేసింది. అభ్యర్థులను ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన నియమిస్తారు. మొత్తం 31 పోస్టులను భర్తీ చేయనున్నారు. వీటిలో 9 మెడికల్ ఆఫీసర్, 9 స్టాఫ్ నర్సు, 13 ఎంపీహెచ్ఏ ఉన్నాయి. పోస్టును అనుసరించి ఇంటర్, ఎంపీహెచ్‌డబ్ల్యూ సర్టిఫికెట్, జీఎన్ఎం/బీఎస్సీ (నర్సింగ్), ఎంబీబీఎస్ ఉత్తీర్ణత, పని అనుభవం ఉన్నవారు దరఖాస్తుకు అర్హులు. ఆసక్తిగల అభ్యర్థులు స్వయంగా లేదా ఆఫ్‌లైన్ ద్వారా జూలై 2లోపు దరఖాస్తు చేసుకోవచ్చు.

చిరునామా: జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి కార్యాలయం, మణికంఠ కాలనీ, శివరాంపల్లి, రాజేంద్రనగర్, రంగారెడ్డి.

వెబ్‌సైట్: www.rangareddy.telangana.gov.in

సౌత్ సెంట్రల్ రైల్వేలో ఖాళీలు

సికింద్రాబాద్ కేంద్రంగా ఉన్న సౌత్ సెంట్రల్ రైల్వే(ఎస్‌సిఆర్) వివిధ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. మొత్తం 32 పోస్టులు ఉన్నాయి. వాటిలో 16 క్రూ కంట్రోలర్, 7 ట్రాక్షన్ లోకో కంట్రోలర్, 9 పవర్ కంట్రోలర్ పోస్టులు. లోకో పైలెట్‌గా 75వేల కిలోమీటర్లు మెయిల్ అండ్ ఎక్స్‌ప్రెస్/పాసింజర్/గూడ్స్ రైళ్లు నడిపిన అనుభవం ఉన్నవారు దరఖాస్తుకు అర్హులు. స్క్రీనింగ్ టెస్ట్ ఆధారంగా ఎంపిక ఉంటుంది. ఆసక్తిగలవారు జూలై 24లోపు దరఖాస్తు చేసుకోవచ్చు.


పూర్తి వివరాలకు https://scr.indianrailways.gov.in/

ఆర్మీ డెంటల్ కోర్

ఇండియన్ ఆర్మీకి చెందిన ఆర్మీ డెంటల్ కోర్ షార్ట్ సర్వీస్ కమిషన్ ఆఫీసర్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసింది. మొత్తం 43 పోస్టులు కాగా అర్హులైన స్త్రీ, పురుషులు దరఖాస్తు చేసుకోవచ్చు. బిడిఎస్/ఎండిఎస్ ఉత్తీర్ణులై ఉండాలి. ఈ ఏడాది మార్చి 31లోపు ఒక ఏడాది రొటేటరీ ఇంటర్న్‌షిప్ కూడా పూర్తి చేసి ఉండాలి. వయసు 45 సంవత్సరాలకు మించకూడదు. నీట్ (ఎండిఎస్)-2020 ఆధారంగా ఎంపిక ఉంటుంది. నీట్‌లో సాధించిన మార్కులు ఆధారంగా ఒక పోస్టుకు పది మందిని ఇంటర్వ్యూకి పిలుస్తారు. న్యూఢిల్లీలోని సెలెక్షన్ బోర్డు ఇంటర్వ్యూ చేస్తుంది. మెడికల్ ఎగ్జామినేషన్ అనంతరం తుది జాబితాను రూపొందిస్తారు. ఎంపికైన అభ్యర్థులను ఎడి కోర్‌లో కెప్టెన్ ర్యాంక్‌లో తీసుకుంటారు.

అప్లికేషన్ ఫీజు రూ.200 జూలై 30లోగా ఆన్‌లైన్‌లో మాత్రమే దరఖాస్తు చేసుకోవచ్చు.

వెబ్‌సైట్: joinindianarmy.nic.in
హెల్ప్‌లైన్ నెం: 01123093390,
ఈ-మెయిల్: tusker2@nic.in



నోటిఫికేషన్

- **అప్లికేషన్ ఫీజు:** రూ. 3000
- రెగ్యులర్ ఎంట్రీకి దరఖాస్తులు ప్రారంభం
- **చివరి తేదీ:** సెప్టెంబరు 15
- **నెలరోజుల ఆన్‌లైన్ కోర్సు ప్రారంభం:** అక్టోబరు 5
- **ప్రవేశ పరీక్ష:** నవంబరు 20 - 22
- **పరీక్ష ఫలితాలు:** డిసెంబరు 7
- **ఫౌండేషన్ లెవల్ బ్యాచ్-1 ప్రారంభం:** 2021 జనవరి 4
- **వెబ్‌సైట్ :** onlinedegree.iitm.ac.in

బీఎస్సీ ప్రోగ్రామింగ్ - డేటా సైన్స్

● మద్రాస్ ఐఐటి చొరవ

ఐఐటీ డిగ్రీ సాధించాలన్నది దేశంలోని లక్షలాది మంది విద్యార్థుల కల. అయితే అది నెరవేరేది అతికొద్ది మందికి మాత్రమే. అన్ని ఐఐటీల్లో కలిపి యూజీ కోర్సుల్లో మొత్తం సీట్లు 14వేలు మాత్రమే ఉండటమే అందుకు కారణం. ఈ నేపథ్యంలో మద్రాస్ ఐఐటి ఆన్‌లైన్‌లో బీఎస్సీ ప్రోగ్రామ్‌కు చొరవచూపింది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా అత్యంత డిమాండ్ ఉన్న బీఎస్సీ ప్రోగ్రామింగ్, డేటా సైన్స్ డిగ్రీని ఆన్‌లైన్లో అందించేందుకు సన్నాహాలు చేసింది. కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి రమేష్ పోఖ్రియాల్, సహాయమంత్రి సంజయ్ ధోత్రే ఆన్‌లైన్లో జరిగిన కార్యక్రమంలో ఈ కోర్సును ప్రారంభించారు. కోవిడ్ పరిణామాల నేపథ్యంలో విద్యార్థులు నష్టపోకుండా ఆన్‌లైన్ విద్యను అందించడం, పారిశ్రామిక అవసరాలకు తగ్గట్టుగా కోర్సు పూర్తయిన వెంటనే ఉపాధి అవకాశాలు కల్పించడం దీని ముఖ్య ఉద్దేశ్యమని ఈ కోర్సును అభివృద్ధి చేసిన ఐఐటీ మద్రాస్ డైరెక్టర్ ప్రొఫెసర్ భాస్కర రామ్మూర్తి తెలిపారు. బీఎస్సీలో ఈ కోర్సు అందించడం ప్రపంచంలోనే ఇదే ప్రథమమని ఆయన పేర్కొన్నారు. ఇంటర్ పూర్తయినవారు ఫౌండేషన్ కోర్సు, వృత్తి నిపుణులు డిప్లొమా కోర్సు, డిగ్రీ పూర్తయినవారు బీఎస్సీ కోర్సు చేసేందుకు అర్హులు. రూ. 3వేలు రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి నెలరోజులపాటు ఉచిత క్లాసులకు హాజరు కావాల్సి ఉంటుంది. అనంతరం నిర్వహించే ప్రవేశపరీక్షలో అర్హత సాధించినవారంతా ఆన్‌లైన్లో డిగ్రీ, డిప్లొమా కోర్సు చేయవచ్చు.

ఫౌండేషన్ లెవల్ (32 క్రెడిట్స్)



- **అర్హత:** ఇంటర్ ఉత్తీర్ణత. పదో తరగతి, ఇంటర్‌లో ఇంగ్లీష్, మేథమెటిక్స్ తప్పనిసరి
- **మొత్తం కోర్సులు:** 8
- **సబ్జెక్ట్స్:** మేథమెటిక్స్, స్టాటిస్టిక్స్, ప్రోగ్రామింగ్, పైథాన్ బెసిక్స్, ఇంగ్లీష్
- **ఆన్‌లైన్ తరగతులు:** ప్రతి కోర్సు వారానికి 10 గంటలు
- **కోర్సు వ్యవధి:** 1-3 సంవత్సరాలు
- **ఫీజు:** రూ. 32,000

డిగ్రీ లెవల్ (40 క్రెడిట్స్)

- **అర్హత:** ఫౌండేషన్ లెవల్, డిప్లొమా లెవల్ పూర్తయినవారు
- **నేరుగా ప్రవేశం:** బీఏ, బీఎస్సీ, బీకాం, బీఈ, బీటెక్ పూర్తయినవారికి
- **కోర్సులు:** 11
- **సబ్జెక్ట్స్:** అలైడ్ ఏరియా కోర్ 1-2, అలైడ్ ఏరియా ప్రాజెక్ట్ 1-2, అలైడ్ ఏరియా ఎలక్టివ్ 1-5. ఆపరేటింగ్ సిస్టమ్స్, సాఫ్ట్‌వేర్ టెస్టింగ్, కంప్యూటర్ ఆర్కిటెక్చర్, సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్, డీప్ లర్నింగ్
- **కోర్సు వ్యవధి:** 1-3 సంవత్సరాలు
- **ఫీజు:** రూ. 1,00,000

డిప్లొమా లెవల్ (44 క్రెడిట్స్)

- డిప్లొమా ఇన్ డేటా సైన్స్ (22 క్రెడిట్స్), డిప్లొమా ఇన్ ప్రోగ్రామింగ్ (22 క్రెడిట్స్)
- **అర్హత:** ఫౌండేషన్ లెవల్ పూర్తవ్వాలి. ప్రొఫెషనల్స్‌కు నేరుగా ప్రవేశం.
- **మొత్తం కోర్సులు:** 12 (ప్రోగ్రామింగ్‌లో 6, డేటా సైన్స్‌లో 6)
- **సబ్జెక్ట్స్ (ప్రోగ్రామింగ్):** డేటాబేస్ మేనేజ్‌మెంట్ సిస్టమ్స్, ప్రోగ్రామింగ్, డేటా స్ట్రక్చర్, మోడ్రన్ అప్లికేషన్స్.
- **సబ్జెక్ట్స్ (డేటా సైన్స్):** ఎంఎల్ (మెషీన్ లెర్నింగ్) ఫౌండేషన్స్, థియరీ, ప్రాక్టీస్, బిజినెస్ డేటా మేనేజ్‌మెంట్, బిజినెస్ అనలిటిక్స్, స్కిల్ ఎన్‌హాన్స్‌మెంట్.
- **ఆన్‌లైన్ తరగతులు:** ప్రతి కోర్సు వారానికి 10 గంటలు.
- **కోర్సు వ్యవధి:** 1 - 3 సంవత్సరాలు.
- **ఫీజు:** రూ. 1,10,000
- ఇందులో రెండు డిప్లొమాలు వేర్వేరుగా కూడా చేయవచ్చు.

సాక్షి భవిత

కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన
ఈ- మెయిల్ sakshieducation@gmail.com

సోమవారం నుంచి శుక్రవారం వరకు

స్పర్ధయా వర్ధతే విద్య

గురువారం
2-7-2020

ఉద్యోగ సమాచారం

ఏపీ ఎంహెచ్‌డీలో మెడికల్ స్టాఫ్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విజయ నగరం, నెల్లూరు జిల్లాల్లోని మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్(ఎంహెచ్‌డీ)లో .. పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **పోస్టుల సంఖ్య:** విజయనగరం-129, నెల్లూరు-164.
» **పోస్టుల వివరాలు:** స్టాఫ్ నర్స్, ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మసిస్ట్.
» **అర్హతలు:** పోస్టును అనుసరించి జీఎన్ఎం/బీఎస్సీ, ఫార్మసీ, డిప్లొమా ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** అకడెమిక్ మెరిట్, ఇతర వివరాల ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 22.07.2020
» **వెబ్‌సైట్:** https://spsnellore.ap.gov.in/notice, https://vizianagaram.ap.gov.in/

ఏపీలో 665 సివిల్ అసిస్టెంట్ సర్జన్స్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విజయవాడలోని డైరెక్టరేట్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్(డీపీహెచ్ఎఫ్‌డబ్ల్యూ).. సివిల్ అసిస్టెంట్ సర్జన్స్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **పోస్టుల వివరాలు :** సివిల్ అసిస్టెంట్ సర్జన్స్
» **మొత్తం పోస్టుల సంఖ్య:** 665
» **అర్హత:** ఎంబీబీఎస్ ఉత్తీర్ణులై ఉండాలి.
» **వయసు:** 01.07.2020 నాటికి 42 ఏళ్లకు మించకూడదు.
» **ఎంపిక విధానం:** అకడెమిక్ మెరిట్, ఇతర వివరాల ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 18.07.2020
» **వెబ్‌సైట్:** http://cfw.ap.nic.in/

ఎంఎండార్‌డీఏలో ఉద్యోగాలు



ముంబయి మెట్రో పాలిటన్ రీజియన్ డవలప్‌మెంట్ అథారిటీ (ఎంఎండార్‌డీఏ).. వివిధ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 110
» **పోస్టుల వివరాలు:** టెక్నీషియన్-106, ట్రెస్ ఆపరేటర్(షంటింగ్)-01, జూనియర్ ఇంజనీర్(స్టోర్)-01, ట్రాఫిక్ కంట్రోలర్-01, హెల్పర్-01.
» **విభాగాలు:** సివిల్, ఎస్ అండ్ టీ, ఈ అండ్ ఎం.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగాల్లో డిగ్రీ/డిప్లొమా, ఐటీఐ/ఎస్‌సీవీటీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** రాత పరీక్ష ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 27.07.2020
» **వెబ్‌సైట్:** https://mmrda.maharashtra.gov.in/

టీఐఎఫ్ఆర్‌లో వివిధ ఖాళీలు

హైదరాబాద్‌లోని టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్(టీఐఎఫ్ఆర్).. వివిధ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 10
» **పోస్టుల వివరాలు:** సైంటిఫిక్ ఆఫీసర్/అసిస్టెంట్-02, ఇంజనీర్-02, ప్రాజెక్ట్ సైంటిఫిక్ ఆఫీసర్/అసిస్టెంట్-06.
» **అర్హత:** సైన్స్‌లో మాస్టర్స్/బీఈ/బీటెక్/బీఎస్సీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 29.07.2020
» **వెబ్‌సైట్:** http://www.tifrh.res.in/index.php/staff-positions/

హిందూస్థాన్ షిప్‌యార్డ్‌లో ఉద్యోగాలు

వైజాగ్‌లోని హిందూస్థాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్(హెచ్ఎస్ఎల్)... వివిధ ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 15
» **పోస్టుల వివరాలు:** మేనేజర్-07, అసిస్టెంట్ మేనేజర్-02, మెడికల్ ఆఫీసర్-06.
» **విభాగాలు:** ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్, నావల్ ఆర్కిటెక్చర్, హెచ్ఆర్.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగాల్లో డిగ్రీ/పీజీ/ఎంబీబీఎస్ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్/ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేది:** 21.07.2020
» **హార్డ్‌కాపీలు పంపడానికి చివరి తేది:** 25.07.2020
» **వెబ్‌సైట్:** https://www.hslvizag.in/

ఐఐపీఈలో నాన్ టీచింగ్ పోస్టులు

విశాఖపట్నంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రోలియం అండ్ ఎనర్జీ స్టడీస్(ఐఐపీఈ).. నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 30
» **పోస్టుల వివరాలు:** లైబ్రేరియన్, డిప్యూటీ లైబ్రేరియన్, ఆఫీసర్ ఐటీ, సీనియర్ సూపరింటెండెంట్, టెక్నీషియన్, టెక్నికల్ అసిస్టెంట్ తదితరాలు.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో బ్యాచిలర్స్ డిగ్రీ, బీఈ/బీటెక్/ఎంఈ/ఎంటెక్/ఎంసీఏ, ఎంఎస్సీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, టెస్ట్/ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 24.07.2020
» **వెబ్‌సైట్:** http://www.iipe.ac.in/

డీఎంహెచ్‌వో , రంగారెడ్డిలో ఖాళీలు

తెలంగాణ ప్రభుత్వానికి చెందిన రంగారెడ్డి జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి కార్యాలయం (డీఎంహెచ్‌వో)... అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికన ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 31
» **పోస్టుల వివరాలు:** మెడికల్ ఆఫీసర్-09, స్టాఫ్ నర్స్-09, ఎంపీహెచ్ఏ-13.
» **అర్హతలు:** పోస్టును అనుసరించి ఇంటర్మీడియెట్, ఎంపీహెచ్‌డబ్ల్యూ సర్టిఫికెట్, జీఎన్ఎం/బీఎస్సీ నర్సింగ్, ఎంబీబీఎస్ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **దరఖాస్తు విధానం:** స్వయంగా లేదా ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **అడ్రస్:** జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి కార్యాలయం, మణికంఠ కాలనీ, శివరాంపల్లి, రాజేంద్రనగర్, రంగారెడ్డి జిల్లా.
» **దరఖాస్తులకు చివరి తేది:** 02.07.2020
» **వెబ్‌సైట్:** http://www.rangareddy.telangana.gov.in/



ఇంజనీరింగ్ స్పెషల్

ప్రతిష్టాత్మక బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్(బిట్స్)లో ప్రవేశానికి మార్గం... బిట్స్ అడ్మిషన్ టెస్ట్(బిట్‌శాట్). ఏటా ఆన్‌లైన్ విధానంలో నిర్వహించే ఈ పరీక్షకు దేశవ్యాప్తంగా దాదాపు రెండు లక్షల మంది విద్యార్థులు పోటీపడుతుంటారు. బిట్‌శాట్-2020 దరఖాస్తు ప్రక్రియ ఈ ఏడాది జనవరిలోనే ప్రారంభమైనప్పటికీ.. కోవిడ్19 మహమ్మారి కారణంగా టెస్ట్ సెంటర్‌ల కేటాయింపు, స్లాట్ బుకింగ్ తేదీ, అడ్మిట్ కార్డుల జారీలో అంతరాయం ఏర్పడిన విషయం తెలిసిందే. తాజాగా ఈ పరీక్ష రివైజ్డ్ షెడ్యూల్ విడుదలైన నేపథ్యంలో.. బిట్‌శాట్-2020 పరీక్షలో విజయానికి నిపుణుల సలహాలు..

బిట్‌శాట్‌లో విజయానికి..!

- బిట్‌శాట్ 2020 రివైజ్డ్ షెడ్యూల్ విడుదల
- ఆగస్టు 6-10 తేదీల మధ్య ఆన్‌లైన్ టెస్టులు
- దేశవ్యాప్తంగా రెండు లక్షల మంది పోటీ

బిట్స్ క్యాంపస్‌లలో ఇంజనీరింగ్, ఫార్మసీ, ఇంటిగ్రేటెడ్ ఎంఎస్సీ కోర్సుల్లో ప్రవేశానికి బిట్‌శాట్‌ను నిర్వహిస్తారు. ఇంటర్మీడియెట్ అర్హతతో రాయడానికి వీలున్న ఈ పరీక్షకు జేఈఈ, ఎంసెట్ తర్వాత ఎక్కువ శాతం మంది అభ్యర్థులు సన్నద్ధమవుతుంటారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఉత్తమ విద్యాసంస్థగా నిలిచి, ఎంహెచ్ఆర్‌డీ నుంచి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎమినెన్స్ గుర్తింపు పొందిన బిట్స్‌లో సీటు కోసం ప్రతిభావంతులు పోటీపడుతుంటారు. బిట్‌శాట్ స్కోర్ ఆధారంగా పలు ప్రైవేటు యూనివర్సిటీలు/విద్యాసంస్థలు సైతం బీటెక్‌లో ప్రవేశం కల్పిస్తున్నాయి.

ఇంటిగ్రేటెడ్ ఫస్ట్ డిగ్రీ ప్రోగ్రామ్‌లు

పిలానీ క్యాంపస్

- **బీఈ:** కెమికల్, సివిల్, కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్, మెకానికల్, మాన్యుఫ్యాక్చరింగ్;
- **బీఫార్మ్;**
- **ఇంటిగ్రేటెడ్ ఎంఎస్సీ:** బయలాజికల్ సైన్సెస్, కెమిస్ట్రీ, ఎకనమిక్స్, మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, ఇంటిగ్రేటెడ్ ఎంఎస్సీ జనరల్ స్టడీస్.

గోవా క్యాంపస్

- **బీఈ:** కెమికల్, కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్, మెకానికల్.
- **ఇంటిగ్రేటెడ్ ఎంఎస్సీ:** బయలాజికల్ సైన్సెస్, కెమిస్ట్రీ, ఎకనమిక్స్, మ్యాథమెటిక్స్, ఫిజిక్స్.

హైదరాబాద్ క్యాంపస్

- **బీఈ:** కెమికల్, సివిల్, కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్, మెకానికల్.
- **బీఫార్మ్;**
- **ఇంటిగ్రేటెడ్ ఎంఎస్సీ:** బయలాజికల్ సైన్సెస్, కెమిస్ట్రీ, ఎకనమిక్స్, మ్యాథమెటిక్స్, ఫిజిక్స్.

బిట్‌శాట్ పరీక్ష విధానం

బిట్‌శాట్‌లో నాలుగు విభాగాలు ఉంటాయి. పరీక్ష కాలవ్యవధి 3 గంటలు.

పార్ట్	సబ్జెక్ట్	ప్రశ్నల సంఖ్య
పార్ట్-1	ఫిజిక్స్	40
పార్ట్-2	కెమిస్ట్రీ	40
పార్ట్-3	ఎ) ఇంగ్లిష్ ప్రొఫిషియన్సీ	15
	బి) లాజికల్ రీజనింగ్	10
పార్ట్-4	మ్యాథమెటిక్స్/బయాలజీ	45
	మొత్తం	150

- పార్ట్-4లో పేర్కొన్న మ్యాథమెటిక్స్ లేదా బయాలజీ సబ్జెక్టుల్లో బీఫార్మసీ అభ్యర్థులు ఏదో ఒక సబ్జెక్టును ఎంపిక చేసుకోవచ్చు. బీఈ కోర్సుల అభ్యర్థులు మాత్రం తప్పనిసరిగా మ్యాథమెటిక్స్ సబ్జెక్టుతోనే పరీక్ష రాయాల్సి ఉంటుంది.
- ఒక్కో ప్రశ్నకు మూడు మార్కులు చొప్పున మొత్తం 150 ప్రశ్నలతో 450 మార్కులకు పరీక్ష జరుగుతుంది. నెగెటివ్ మార్కింగ్ విధానం కూడా ఉంది. ప్రతి తప్పు సమాధానానికి ఒక మార్కును తగ్గిస్తారు.



- అదనంగా 12 ప్రశ్నలు: బిట్‌శాట్ ఆన్‌లైన్ టెస్ట్‌లో మరో ప్రత్యేకత.. పరీక్షకు కేటాయించిన మూడు గంటల వ్యవధిలోపే 150 ప్రశ్నలను పూర్తిచేసిన అభ్యర్థులకు.. అదనంగా మరో 12 ప్రశ్నలకు సమాధానం ఇచ్చే అవకాశం కల్పిస్తారు. ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథమెటిక్స్/బయాలజీ నుంచి నాలుగు ప్రశ్నలు చొప్పున ఇస్తారు.

అప్లికేషన్ తరహా

- బిట్‌శాట్‌లో అడుగుతున్న ప్రశ్నలు, వాటి తీరును గమనిస్తే.. జేఈఈ తరహాలోనే క్లిష్టత స్థాయి ఎక్కువగా ఉంటోంది. ప్రశ్నలన్నీ దాదాపుగా అప్లికేషన్ ఓరియెంటేషన్‌తో సమాధానం ఇవ్వాల్సిన విధంగా ఉంటున్నాయి. దీంతో అభ్యర్థులు ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథమెటిక్స్ సబ్జెక్ట్‌లలో బేసిక్స్‌పై పూర్తిస్థాయి అవగాహన పెంపొందించుకోవాలి.
- ఇంజనీరింగ్ ఎంట్రెన్స్ టెస్ట్‌లతో బేరీజు వేస్తే.. బిట్‌శాట్ ప్రత్యేకం పార్ట్-3 అని చెప్పొచ్చు. ఈ విభాగంలో ఇంగ్లిష్ ప్రొఫిషియన్సీ, లాజికల్ రీజనింగ్ అంశాల నుంచి కూడా ప్రశ్నలు ఉంటాయి. కేవలం అభ్యర్థుల్లోని సబ్జెక్ట్ నైపుణ్యాలను పరీక్షించడమే కాకుండా.. లాంగ్వేజ్, తులనాత్మక పరిశీలన సామర్థ్యాన్ని పరీక్షించేలా ఈ విభాగాన్ని పొందుపర్చారు. పదో తరగతి స్థాయిలో.. ఇంగ్లిష్ గ్రామర్, వొకాబ్యులరీపై పట్టుంటే 25 ప్రశ్నలకు సులువుగా సమాధానం ఇవ్వొచ్చు.
- బేసిక్స్‌పై పట్టు సాధించడంతోపాటు విద్యార్థులు నిర్దిష్టంగా కొన్ని వ్యూహాలు అనుసరిస్తే బిట్‌శాట్‌లో మెరుగైన ప్రతిభ కనబరిచే అవకాశముంది.
- ప్రతి సబ్జెక్ట్‌లోనూ ముఖ్యమైన ఫార్ములాలు, కాన్సెప్ట్‌లకు షార్ట్‌కట్ మెథడ్స్‌తో సొంత నోట్స్ రూపొందించుకోవాలి. ఇది రివిజన్ సమయంలో ఎంతో అనుకూలంగా ఉంటుంది.
- కెమిస్ట్రీలో ముఖ్యంగా ఆర్గానిక్ కెమిస్ట్రీలో కెమికల్ రియాక్షన్స్‌ను ఒక జాబితాగా రూపొందించుకోవాలి.
- ఫిజిక్స్‌లో.. వర్క్ అండ్ ఎనర్జీ, న్యూటన్స్ లా, కరెంట్ ఎలక్ట్రిసిటీ, హీట్ అండ్ థర్మోడైనమిక్స్, మ్యాగ్నటిజం అండ్ మ్యాగ్నటిక్ ఎఫెక్ట్ ఆఫ్ కరెంట్, ఎలక్ట్రిక్ కరెంట్ యూనిట్లలో ముఖ్య అంశాలతో నోట్స్ రూపొందించుకోవాలి.
- మ్యాథమెటిక్స్‌లో హైపర్‌బోలా, పారాబోలా, రెక్టాంగులర్ పారాబోలా, ట్రిగోనోమెట్రీ, వెక్టార్స్, 3-డి, ఇంటెగ్రెల్ కాలిక్యులస్ అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలి.
- కేవలం బిట్‌శాట్‌నే లక్ష్యంగా ఎంచుకున్న అభ్యర్థులు.. ప్రత్యేక వ్యూహాలు అనుసరించాలి. ప్రతిరోజు, ప్రతి విభాగానికి కచ్చితంగా నిర్దిష్ట సమయం కేటాయించుకుని ప్రిపరేషన్ సాగించాలి. ప్రతి సబ్జెక్టుకు రోజుకు కనీసం రెండు గంటలు చొప్పున కేటాయించేలా వ్యవహరించాలి. ఎన్‌సీఈఆర్‌టీ పుస్తకాల్లోని సిలబస్‌ను అనుసరిస్తూ.. వాటిని బిట్‌శాట్ సిలబస్‌తో అనుసంధానం చేసుకుంటూ.. చదివితే మరింత ప్రయోజనకరంగా ఉంటుంది.

ఎగ్జామ్ డే టిప్స్

- పరీక్ష రోజు వరకు చదువుతూ ఉండకుండా ఒక రోజు ముందుగానే ప్రిపరేషన్‌ను ముగించాలి. చివరగా ముఖ్యమైన పాయింట్లను లేదా షార్ట్ నోట్స్‌ను రివిజన్ చేసుకోవాలి.
- చివరి సమయంలో సమస్యలను సాధించుకుంటూ కూర్చోకుండా శీఘ్ర అవలోకనం చేసుకోవాలి.
- కోవిడ్19 మహమ్మారి నేపథ్యంలో ఎలాంటి ఆందోళనలకు తావివ్వకుండా స్వీయ జాగ్రత్తలు పాటిస్తూ ప్రశాంతంగా ఉండాలి.
- విద్యార్థులు పరీక్ష కేంద్రానికి పరీక్ష ప్రారంభ సమయానికి కనీసం ఒక గంట ముందుగా చేరుకోవాలి. అవసరమైతే ముందురోజే సందర్శించడం ద్వారా పరీక్ష కేంద్రానికి వెళ్లేందుకు పట్టే సమయంపై అంచనాకు రావచ్చు.
- పరీక్షకు ముందురోజు నిర్దిష్ట సమయం వరకు రివిజన్ చేసుకుని తగినంత నిద్ర పోవాలి.
- పరీక్ష రోజు విద్యార్థులు ఆహార సమతుల్యత పాటించాలి. ఆరోగ్యకరమైన ఆహారాన్ని తగిన మోతాదులో తీసుకోవాలి.
- సబ్జెక్టులకు సంబంధించిన అంశాల గురించి చివరి నిమిషం వరకు ఆందోళన చెందొద్దు. ప్రిపరేషన్ ముగిసిన విషయాన్ని గుర్తించి, ఆత్మవిశ్వాసంతో సానుకూల ఆలోచనలతో పరీక్ష హాలులోకి ప్రవేశించాలి.

బిట్‌శాట్-2020 రీషెడ్యూల్ తేదీలు

- **టెస్ట్ సిటీ కేటాయింపు:** 1 జూలై 2020
- **స్లాట్ బుకింగ్:** 2020 జూలై 10 నుంచి 16 వరకు
- **హాల్ టికెట్ల డౌన్‌లోడ్:** 2020 జూలై 23 నుంచి ఆగస్టు 10 వరకు
- **బిట్‌శాట్ ఆన్‌లైన్ పరీక్షలు:** 2020 ఆగస్టు 6 నుంచి 10 వరకు
- **ఇంటర్మీడియెట్ బోర్డు మార్కులు, ప్రాధాన్యతలతో దరఖాస్తు తేదీలు:** 2020 ఆగస్టు 25 నుంచి 16వరకు
- **తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు:** బిట్స్ పిలానీ-హైదరాబాద్ క్యాంపస్, హైదరాబాద్, రాజమండ్రి, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం. **పూర్తి వివరాలకు వెబ్‌సైట్:** www.bitsadmission.com

సీబీఎస్ఈ.. సైబర్ సేఫ్టీ

సైబర్‌సెక్యూరిటీ హ్యాండ్ బుక్ విడుదల చేసిన సీబీఎస్ఈ ● విద్యార్థుల్లో సైబర్ ముప్పు, భద్రతా విధానాలపై అవగాహన

తొమ్మిది నుంచి 12వ తరగతి వరకూ విద్యార్థులను భద్రతాయుత, ఆరోగ్యవంతమైన డిజిటల్ అలవాట్ల వైపు నడిపించేందుకు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్(సీబీఎస్ఈ).. సైబర్ సెక్యూరిటీ హ్యాండ్ బుక్‌ను విడుదల చేసింది. ఇందులో పాఠ్యాంశాలతోపాటు విద్యార్థులు స్వీయ నాలెడ్జ్‌ను పరీక్షించుకొనేలా పలు కృత్యాలనూ (యాక్టివిటీస్‌ను) పొందుపరిచారు.


సీబీఎస్ఈ హ్యాండ్ బుక్‌లో డిజిటల్ సిటిజన్‌షిప్‌నకు సంబంధించి తొమ్మిది రకాల అంశాలను పేర్కొన్నారు. అవి..

డిజిటల్ యాక్సెస్

మానవ హక్కులు, సామాజిక న్యాయం కోణంలో ఆన్‌లైన్ సౌకర్యాలు, సాంకేతికతలు సమాన పంపిణీ జరగాలి. 230 దేశాల్లో నిర్వహించిన సర్వేలో గిగా బైట్ డేటాకు భారత్‌లో రూ.18 వెచ్చిస్తుండగా.. గ్లోబల్‌గా రూ.600 వెచ్చిస్తున్నారు. 2018, డిసెంబర్ నాటికి భారత్‌లో 50 కోట్ల మంది ఇంటర్నెట్ వినియోగిస్తున్నారు. దేశంలో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్నెట్ వినియోగం సమానంగా ఉండటం విశేషం.

డిజిటల్ లిటరసీ

21వ శతాబ్దపు నైపుణ్యాల్లో డిజిటల్ లిటరసీ కీలకమైంది. సాంకేతికతను అర్థం చేసుకున్నప్పుడే.. దాని ఫలాలను గరిష్ఠంగా అందుకోగలం. డిజిటల్ లిటరసీ బాధ్యతాయుత సాంకేతికత వినియోగానికి దారిచూపుతుంది. ఇందులో విద్యార్థులు డిజిటల్ డివైజ్‌లను(స్మార్ట్‌ఫోన్, ల్యాప్‌టాప్; ట్యాబ్ తదితరం) తక్కువ రిస్క్‌తో ఎక్కువ ప్రయోజనం పొందేలా



వినియోగించడమెలాగో డిజిటల్ లిటరసీ కృత్యం ద్వారా నేర్చుకుంటారు. అంతేకాకుండా ఆన్‌లైన్ గేమ్స్ ఆడే సమయంలో, స్విగ్గీ, జుమాటో, అమెజాన్ వంటి యాప్‌లను వాడేప్పుడు ఎదురయ్యే సైబర్ ప్రమాదాల గురించి అవగాహన పొందుతారు.

డిజిటల్ కమ్యూనికేషన్

డిజిటల్ పద్ధతిలో ఇతరులతో సంభాషించే విధానాల గురించి చదవగలిగే, అర్థం చేసుకోగలిగే, వివరించగలిగే సామర్థ్యాన్నే డిజిటల్ కమ్యూనికేషన్ అంటారు. ఇందులో విద్యార్థులు ఎలక్ట్రానిక్ ఎక్ఛేంజ్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ గురించి అవగాహన పొందుతారు. ఇ-మెయిల్స్, స్మార్ట్‌ఫోన్స్, ఇన్‌స్టన్ మెసేజింగ్ యాప్‌లు ద్వారా సమాచారాన్ని క్షణాల్లో ఎలా చేరవేయొచ్చో తెలుసుకుంటారు. ఈ పద్ధతుల్లో అపరిచితుల నుంచి ఎదురయ్యే సైబర్ ముప్పులపై అవగాహన పొందుతారు.

డిజిటల్ కామర్స్

ప్రస్తుతం డిజిటల్ విధానంలో.. వస్తువులు, సేవల అమ్మకాలు పెరిగాయి. ఇ-కామర్స్ విధానంలో లాభాలతోపాటు రిస్కు కూడా ఉంటుంది. ముఖ్యంగా ఇ-పేమెంట్ పద్ధతుల్లో ఆన్‌లైన్ మోసాలకు గురయ్యే ప్రమాదం ఉంది. ఇందులో అభ్యర్థులు మాల్వర్టైజింగ్, పైరసీ, క్రెడిట్ కార్డ్ మోసాలు, వాటి నుంచి బయటపడే మార్గాల గురించి తెలుసుకుంటారు.

డిజిటల్ ఎటిక్వెట్టీ

సాంకేతిక పరికరాలను వినియోగించేటప్పుడు పాటించాల్సిన నియమాలు, బాధ్యతాయుత ప్రవర్తనలను డిజిటల్ ఎటిక్వెట్టీ అంటారు. ఇందులో విద్యార్థులు డిజిటల్ వేదికలు, ప్రసారమాధ్యమాల్లో గౌరవప్రదంగా మెలగడం గురించి నేర్చుకుంటారు.

డిజిటల్ హెల్త్ అండ్ వెల్‌నెస్

బాధ్యతాయుత డిజిటల్ సాధనాల వినియోగం ద్వారా మాత్రమే ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ జీవితాల మధ్య సమన్వయం సాధ్యమవుతుంది. మొబైల్ ఫోన్, ల్యాప్‌టాప్, డెస్క్‌టాప్స్‌ను అతిగా వినియోగించడం వల్ల ఆయా పరికరాలకు కలిగే నష్టంతోపాటు జీవన శైలి ఏ విధంగా మారే ప్రమాదం ఉందో డిజిటల్ హెల్త్ అండ్ వెల్‌నెస్ ద్వారా తెలుసుకుంటారు. డిజిటల్ సాధనాల అతి వినియోగం వల్ల కలిగే కంటిచూపు దెబ్బతినడం, వినికిడి శక్తి మందగించడం, రోడ్డు ప్రమాదాలు(ఫోన్ మాట్లాడుతూ డ్రైవ్ చేయడం వల్ల) వంటి దుష్ప్రభావాలు గురించి ఇందులో అవగాహన పొందుతారు.

డిజిటల్ రైట్స్, ఫ్రీడమ్స్, రెస్పాన్సిబిలిటీస్

హక్కులతోపాటు బాధ్యతల గురించీ తెలుసుకున్నప్పుడే సామాజిక సామరస్యం సాక్షాత్కరిస్తుంది. ఇందులో భాగంగా విద్యార్థులు ఆన్‌లైన్ గోప్యత, ఫ్రీడమ్ ఆఫ్ స్పీచ్, డిజిటల్ రైట్స్ గురించి తెలుసుకుంటారు.

డిజిటల్ సెక్యూరిటీ

నేటి డిజిటల్ యుగంలో ఆన్‌లైన్ రిస్కులు, వాటి నుంచి తప్పించుకొనే విధానాల గురించి అవగాహన తప్పనిసరి. విద్యార్థులు డిజిటల్ సాధనాలకు ఎదురయ్యే సాధారణ సైబర్ ముప్పులు, మాల్వేర్, రాన్సమ్‌వేర్ వంటి హానికర సాఫ్ట్‌వేర్‌ల గురించి డిజిటల్ సెక్యూరిటీ కృత్యం ద్వారా తెలుసుకుంటారు. సైబర్ ముప్పును ఎదుర్కొనేందుకు ఉపయోగపడే యాంటీ వైరస్ సాఫ్ట్‌వేర్‌లు, పర్సనల్ డివైజెస్‌కు బయోమెట్రిక్ లాక్‌లు, క్రెడిట్ కార్డులకు సెక్యూరిటీ చిప్‌లు వంటి డిజిటల్ సెక్యూరిటీ సాధనాలు, పద్ధతుల గురించి అవగాహన పొందుతారు.

డిజిటల్ లా

ఇందులో విద్యార్థులు చట్టపరమైన హక్కులు, సదరు సాంకేతిక వినియోగానికి సంబంధించిన నియంత్రణల గురించి తెలుసుకుంటారు. ప్రస్తుతం చాలా మందికి స్వీయ ఆన్‌లైన్ యాక్టివిటీస్ వల్ల ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొనేందుకు ఆస్కారం ఉందో తెలియదు. ఈ విభాగంలో విద్యార్థులకు ఆయా అంశాలపై అవగాహన లభిస్తుంది. దీంతోపాటు డిజిటల్ సిటిజన్‌షిప్‌లో భాగంగా నైతిక విలువలు, జాతీయ, అంతర్జాతీయ చట్టాల గురించి తెలుసుకుంటారు.

ఉద్యోగాలు

ఆరోగ్య సంస్థలో సూపర్‌వైజర్లు

గుంటూరులోని జిల్లా ఆరోగ్య, కుటుంబ సంక్షేమ సంస్థ ఒప్పంద ప్రాతిపదికన కింది ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ఖాళీలు: 21
- ఉద్యోగాలు: సీనియర్ ట్రీట్‌మెంట్ సూపర్‌వైజర్లు 6, సీనియర్ టీబీ ల్యాబ్ సూపర్‌వైజర్లు 5, టీబీ హెల్త్ విజిటర్లు 9, ల్యాబ్ టెక్నీషియన్లు 1
- ఒప్పంద వ్యవధి: ఏడాది
- అర్హత: ఎస్‌టీఎస్‌లకు డిగ్రీతోపాటు శానిటరీ ఇన్‌స్పెక్టర్స్ కోర్సు, కంప్యూటర్ ఆపరేషన్స్‌లో సర్టిఫికెట్ కోర్సు చేసుండాలి. టూ వీలర్ డ్రైవింగ్ లైసెన్స్ ఉండాలి. ఎస్‌టీఎల్‌ఎస్‌లకు గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ ఉత్తీర్ణులై ఉండాలి. టీహెచ్‌వీలకు డిగ్రీ లేదా ఇంటర్‌తోపాటు హెల్త్ ఎడ్యుకేషన్ కౌన్సిలింగ్ కోర్సు / ట్యూబర్‌క్యులోసిస్ హెల్త్ విజిటర్స్ కోర్సు చేసి ఉండాలి. ల్యాబ్ టెక్నీషియన్లకు ఇంటర్‌తోపాటు డిప్లొమా (ఎంఎల్‌టీ) ఉండాలి.
- ఎంపిక: అకడమిక్ ప్రతిభ ద్వారా
- వెయిటేజీ: అర్హత పరీక్షలకు 75 శాతం, అనుభవానికి 15 శాతం, అర్హత పరీక్ష పాసైన నాటి నుంచి ఏడాదికి ఒక మార్కు చొప్పున గరిష్టంగా 10 మార్కులు వెయిటేజీ ఇస్తారు.
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 7
- వెబ్‌సైట్: guntur.ap.gov.in

జిల్లా ఆసుపత్రిలో ఖాళీలు

విశాఖపట్నం జిల్లా ఆసుపత్రి (అనకాపల్లి) ఆధ్వర్యంలోని ఆల్కహాల్ అండ్ డ్రగ్ డీఅడిక్షన్ సెంటర్ ఒప్పంద ప్రాతిపదికన కింది ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. ❑ **ఖాళీలు: 9**

- ఉద్యోగాలు: సైకియాట్రిస్ట్ / ఎంబీబీఎస్ డాక్టర్ 1, స్టాఫ్ నర్సులు 2, కౌన్సిలర్లు 3, డేటా ఎంట్రీ ఆపరేటర్లు 1, వార్డ్ బాయ్స్ 2
- అర్హత: ఎంబీబీఎస్ / జనరల్ డిగ్రీ / ఎన్‌ఐఎస్‌డీ వారి డీఅడిక్షన్ కౌన్సిలింగ్ / నర్స్ & మిడ్‌వైఫ్ ట్రైనింగ్ / అకౌంట్స్‌లో కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి. అనుభవం తప్పనిసరి.
- ఒప్పంద వ్యవధి: ఏడాది ❑ దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 3
- చిరునామా: డా. పి. శ్రావణ్ కుమార్, మెడికల్ సూపరింటెండెంట్, జిల్లా ఆసుపత్రి, అనకాపల్లి.
- వెబ్‌సైట్: visakhapatnam.ap.gov.in



దిక్సూచి

ఏపీ వీవీపీ ఆసుపత్రుల్లో వైద్య సిబ్బంది పోస్టులు

ఆంధ్రప్రదేశ్ వైద్య శాఖలో నియామకాల పరంపర కొనసాగుతోంది. వైద్య విధాన పరిషత్ తాజాగా మరికొన్ని జిల్లా ఆసుపత్రుల్లో వైద్య సిబ్బంది నియామకానికి ప్రకటనలు విడుదల చేసింది. నర్సులు, ఫార్మాసిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్లను కాంట్రాక్ట్ ప్రాతిపదికన, మిగిలిన వారిని ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో నియమిస్తారు. ప్రతిభ, అనుభవం ఆధారంగా ఎంపిక ప్రక్రియ ఉంటుంది.

అర్హతల వివరాలు

- **నర్సులు:** జనరల్ నర్సింగ్ అండ్ మిడ్‌వైఫరీ కోర్సు లేదా బీఎస్సీ (నర్సింగ్) పూర్తిచేసి ఉండాలి. ఆంధ్రప్రదేశ్ నర్సింగ్ కౌన్సిల్ గుర్తింపు తప్పనిసరి.
- **ల్యాబ్ టెక్నీషియన్లు:** పదోతరగతితోపాటు రెండేళ్ల డిప్లొమా (ఎంఎల్‌టీ) లేదా ఇంటర్ ఒకేషనల్ (ఎంఎల్‌టీ) కోర్సుతోపాటు ప్రభుత్వాసుపత్రుల్లో ఏడాది క్లినికల్ ట్రైనింగ్ పొంది ఉండాలి. బీఎస్సీ (ఎంఎల్‌టీ) అభ్యర్థులు కూడా అర్హులే. ఇంటర్ తరవాత ఏడాది వ్యవధి గల ల్యాబ్ టెక్నీషియన్ కోర్సు చేసినవారు దరఖాస్తు చేసుకోవచ్చు. పీజీ డిప్లొమా (ఎంఎల్‌టీ / క్లినికల్ బయో కెమిస్ట్రీ) అభ్యర్థులు, డిప్లొమా (ట్రాన్స్‌ఫ్యూజన్ మెడికల్ టెక్నాలజీ) ఉత్తీర్ణులు కూడా అర్హులే. ఏపీ పారామెడికల్ బోర్డు గుర్తింపు తప్పనిసరి.
- **ఫార్మాసిస్టులు:** ఇంటర్‌తోపాటు డీఫార్మసీ / బీఫార్మసీ / ఎంఫార్మసీ; ఫార్మసీ కౌన్సిల్ గుర్తింపు అవసరం.
- **రేడియోగ్రాఫర్లు:** ఇంటర్ ఉత్తీర్ణతతో పాటు సీఆర్ఏ సర్టిఫికెట్, పారా మెడికల్ బోర్డు గుర్తింపు ఉండాలి.



- **బయో స్టాటిసీషియన్లు:** స్టాటిస్టిక్స్ ప్రధాన సబ్జెక్టుగా బీఏ (మేథ్స్ / ఎకనామిక్స్) / బీఎస్సీ (మేథ్స్) లేదా బీఎస్సీ (స్టాటిస్టిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి.
- **రీఫ్రాక్షనిస్ట్:** ఇంటర్‌తోపాటు సరోజినీదేవి ఐ హాస్పిటల్ వారి స్కూల్ ఆఫ్ ఆప్టోమెట్రీలో ఆప్టీషయన్‌గా, రీఫ్రాక్షనిస్ట్‌గా రెండేళ్ల శిక్షణ పొంది ఉండాలి. ప్రభుత్వ సంస్థల్లో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది.
- **డేటా ఎంట్రీ ఆపరేటర్:** ఏదైనా డిగ్రీతోపాటు పీజీ డిప్లొమా ఇన్ కంప్యూటర్ అప్లికేషన్స్ పూర్తిచేసి ఉండాలి.
- **థియేటర్ అసిస్టెంట్, నర్సింగ్ ఆర్డర్లీలు:** పదోతరగతి ఉత్తీర్ణతతోపాటు ఫస్ట్ ఎయిడ్ సర్టిఫికెట్ కోర్సు చేసి ఉండాలి.
- **వేతనం:** నర్సులకు రూ.34,000; ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మాసిస్టులకు రూ.28,000; రేడియోగ్రాఫర్, బయో స్టాటిస్టీషియన్, రీఫ్రాక్షనిస్ట్‌లకు రూ.17,500; డేటా ఎంట్రీ ఆపరేటర్‌కు రూ.15,000; థియేటర్ అసిస్టెంట్, నర్సింగ్ ఆర్డర్లీలకు రూ.12,000 చెల్లిస్తారు.
- **వయసు:** జులై 1 నాటికి ఓసీలకు 42 ఏళ్లు; ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 47 ఏళ్లు; సైనికులు, దివ్యాంగులకు 50 ఏళ్ల మించకూడదు.

తూర్పు గోదావరి

- మొత్తం ఖాళీలు 161. వీటిలో స్టాఫ్ నర్సులు 59, గ్రేడ్ II ఫార్మాసిస్టులు 10, ల్యాబ్ టెక్నీషియన్ 1, రేడియోగ్రాఫర్లు 3, బయో స్టాటిస్టీషియన్ 1, రీఫ్రాక్షనిస్ట్ 1, డేటాఎంట్రీ ఆపరేటర్లు 31, థియేటర్ అసిస్టెంట్లు 3, నర్సింగ్ ఆర్డర్లీలు 52
- చిరునామా: జిల్లా వైద్య సేవల సమన్వయాధికారి, తూర్పు గోదావరి జిల్లా, రాజమహేంద్రవరం.
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 6
- వెబ్‌సైట్: eastgodavari.ap.gov.in

నెల్లూరు

- మొత్తం ఖాళీలు 46. వీటిలో స్టాఫ్ నర్సులు 35, గ్రేడ్ II ఫార్మాసిస్టులు 10, ల్యాబ్ టెక్నీషియన్ 1
- దరఖాస్తు ఫీజు: రూ.500
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 13
- చిరునామా: జిల్లా వైద్య సేవల సమన్వయాధికారి, పాత జూబ్లీ ఆసుపత్రి మొదటి అంతస్తు, కూరగాయల మార్కెట్ దగ్గర, ఎస్‌పీఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా.
- వెబ్‌సైట్: spsnellore.ap.gov.in/

గుంటూరు

- మొత్తం ఖాళీలు 65. వీటిలో స్టాఫ్ నర్సులు 31, గ్రేడ్ II ఫార్మాసిస్టులు 4, ల్యాబ్ టెక్నీషియన్ 1, బయో స్టాటిస్టీషియన్ 1, రేడియో గ్రాఫర్ 1, నర్సింగ్ ఆర్డర్లీలు 27
- దరఖాస్తు ఫీజు: 300 ● దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 27
- చిరునామా: జిల్లా వైద్య సేవల సమన్వయాధికారి, ఏపీవీవీపీ, గుంటూరు
- వెబ్‌సైట్: guntur.ap.gov.in

విజయనగరం

- మొత్తం ఖాళీలు 103. వీటిలో స్టాఫ్ నర్సులు 98, గ్రేడ్ II ఫార్మాసిస్టులు 5 ● ఒప్పంద వ్యవధి: ఏడాది
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 14
- కౌన్సిలింగ్: ఆగస్టు 5, 6, 7
- డీసీహెచ్‌ఎస్ ఫోన్ నెం: 08922-272670
- వెబ్‌సైట్: vizianagaram.ap.gov.in

హైదరాబాద్ జిల్లా

వైద్య విభాగంలో 509 జాబ్స్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని హైదరాబాద్ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం వైద్య సిబ్బంది నియామకానికి ప్రకటన విడుదల చేసింది. ఎపిడిమియాలజిస్ట్, మెడికల్ ఆఫీసర్, స్టాఫ్ నర్సు, ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మసిస్ట్, ఎంపీహెచ్ఏ/ఏఎన్ఎం ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. మొత్తం పోస్టుల సంఖ్య 509. తాత్కాలిక ప్రాతిపదికన నియామక ప్రక్రియ ఉంటుంది. అకడమిక్ ప్రతిభ, వయసు ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

దిక్సూచి



పోస్టుల వివరాలు

ఎపిడిమియాలజిస్ట్	04
మెడికల్ ఆఫీసర్	69
స్టాఫ్ నర్సు	88
ల్యాబ్ టెక్నీషియన్	59
ఫార్మసిస్ట్	05
ఎంపీహెచ్ఏ/ఏఎన్ఎం	284

సమాచారం

- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్
- **చివరి తేదీ:** జూలై 2 సాయంత్రం 5 గంటల లోపు
- **వెబ్‌సైట్:** www.hyderabad.telangana.gov.in, http://dmhohyd.onlineportal.org.in

అర్హతలు



- **ఎపిడిమియాలజిస్ట్:** ఎంబీబీఎస్, మాస్టర్ డిగ్రీ ఇన్ పబ్లిక్ హెల్త్ (ఎస్పీఎం) ఉత్తీర్ణత. కౌన్సిల్ గుర్తింపు, కనీసం మూడేళ్ల అనుభవం ఉన్నవారు అర్హులు.
- **మెడికల్ ఆఫీసర్:** గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి ఎంబీబీఎస్, కౌన్సిల్ గుర్తింపు తప్పనిసరి.
- **ఎఎన్ఎం:** నర్సింగ్ అండ్ మిడ్‌వైఫరీ కోర్సుతోపాటు ప్రభుత్వాసుపత్రుల్లో ఏడాది క్లినికల్ ట్రైనింగ్ పొంది ఉండాలి. అప్రెంటిస్‌షిప్ సర్టిఫికెట్, కౌన్సిల్ గుర్తింపు తప్పనిసరి.
- **స్టాఫ్ నర్సు:** జనరల్ నర్సింగ్ అండ్ మిడ్‌వైఫరీ (జీఎన్ఎం) కోర్సు లేదా బీఎస్సీ (నర్సింగ్) పూర్తిచేసి ఉండాలి. కౌన్సిల్ గుర్తింపు తప్పనిసరి.
- **ఫార్మసిస్ట్:** డిప్లొమా ఇన్ ఫార్మసీ/బ్యాచిలర్ ఇన్ ఫార్మసీ పూర్తి చేసినవారు అర్హులు. కౌన్సిల్ రిజిస్ట్రేషన్ ఉండాలి.
- **ల్యాబ్ టెక్నీషియన్:** డిఎంఎల్‌టి లేదా బీఎస్సీ ల్యాబ్ టెక్నీషియన్, రెండేళ్ల ఇంటర్ ఒకేషనల్ (డిఎంఎల్‌టీ) కోర్సుతోపాటు ప్రభుత్వాసుపత్రుల్లో ఏడాది క్లినికల్ ట్రైనింగ్ పొంది ఉండాలి. అప్రెంటిస్‌షిప్ సర్టిఫికెట్, పారామెడికల్ బోర్డు గుర్తింపు తప్పనిసరి.

వయసు

- 18 నుంచి 34 ఏళ్ల మధ్య వయసువారు దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రభుత్వ నిబంధనల మేరకు రిజర్వ్‌డ్ వర్గాలకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.

వేతనం

- ఎపిడిమియాలజిస్ట్‌లకు రూ.1,00,000
- మెడికల్ ఆఫీసర్‌లకు రూ.40,000
- స్టాఫ్ నర్సులకు రూ.23,000
- ల్యాబ్ టెక్నీషియన్‌లకు రూ.17,000
- ఫార్మసిస్ట్‌లకు రూ.21,000
- ఎంపీహెచ్ఏ/ఏఎన్ఎంలకు రూ.21,000

ఎంపిక

జిల్లా సెలెక్షన్ కమిటీ ద్వారా నియామక ప్రక్రియ జరుగుతుంది. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఏర్పాటైన కమిటీలో మరో నలుగురు సభ్యులు ఉంటారు. ఎంపిక ప్రక్రియ 100 మార్కులకు ఉంటుంది. అభ్యర్థి అకడమిక్ ప్రతిభకు 90, వయసుకు 10 మార్కులు కేటాయించారు. ఈ ప్రక్రియలో అభ్యర్థికి వచ్చిన మార్కులు ఆధారంగా మెరిట్‌లిస్ట్‌ను తయారు చేస్తారు.

ఎన్ఎండిసిలో ఎగ్జిక్యూటివ్‌లు

హైదరాబాద్‌లోని నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(ఎన్ఎండిసి) ఎగ్జిక్యూటివ్ పోస్టుల నియామకానికి నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. వీటిని ఒప్పంద ప్రాతిపదికన భర్తీ చేస్తారు. ఎన్ఎండిసి ప్రభుత్వ రంగ సంస్థ, నవరత్న కంపెనీ. మొత్తం 22 ఖాళీలు ఉన్నాయి. ఇందులో 7 మెకానికల్, 6 ఎలక్ట్రికల్, 9 సివిల్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు కలవు. పోస్టును అనుసరించి బీఈ/బీటెక్ ఉత్తీర్ణత, పని అనుభవం ఉన్నవారు దరఖాస్తుకు అర్హులు. షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా అభ్యర్థుల ఎంపిక జరుగుతుంది. ఆసక్తి గలవారు ఆన్‌లైన్ విధానంలో జూలై 7లోపు దరఖాస్తు చేసుకోవచ్చు.

వెబ్‌సైట్: www.nmdc.co.in

ఐఎస్ఐలో 36 పోస్టులు

ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్ (ఐఎస్ఐ) సైంటిఫిక్ అసిస్టెంట్, అసోసియేట్ సైంటిస్ట్‌ల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. మొత్తం 36 ఖాళీలు ఉన్నాయి. ఇందులో 19 సైంటిఫిక్ అసిస్టెంట్-ఎ, 17 అసోసియేట్ సైంటిస్ట్-ఎ పోస్టులు ఉన్నాయి. ఆసక్తి ఉన్న అభ్యర్థులు జూలై 31లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. 35 ఏళ్లలోపువారు దరఖాస్తుకు అర్హులు. ప్రభుత్వ నిబంధనల మేరకు రిజర్వ్‌డ్ వర్గాలకు సడలింపు ఉంటుంది. జనరల్ అభ్యర్థులు రూ.800 దరఖాస్తు ఫీజు, రూ.200 ప్రాసెసింగ్ ఫీజు చెల్లించాలి. ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూబీడీ, మహిళ అభ్యర్థులకు దరఖాస్తు ఫీజు నుంచి మినహాయింపు ఇచ్చారు. అయితే వీరు ప్రాసెసింగ్ ఫీజు మాత్రం చెల్లించాల్సి ఉంటుంది.

- **సైంటిఫిక్ అసిస్టెంట్-ఎ:** అగ్రికల్చర్, లైబ్రరీ సైన్స్, కంప్యూటర్ సైన్స్, బయలాజికల్ సైన్సెస్, ఫిజిక్స్, ఎకనామిక్స్, జియాలజీ. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే వారికి సంబంధిత విభాగాల్లో డిప్లొమా లేదా డిగ్రీ ఉత్తీర్ణతో పాటు పని అనుభవం ఉండాలి.
- **అసోసియేట్ సైంటిస్ట్-ఎ:** కంప్యూటర్ సైన్స్, జియాలజీ, లైబ్రరీ సైన్స్, మ్యూజియాలజీ, స్టాటిస్టిక్స్, అగ్రికల్చర్. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునేవారికి ఆయా విభాగాల్లో పీజీ ఉత్తీర్ణతతోపాటు పని అనుభవం ఉండాలి.
- **ఎంపిక:** ఆన్‌లైన్ టెస్ట్, స్కిల్ టెస్ట్ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. ఆన్‌లైన్ పరీక్ష 200 మార్కులకు ఉంటుంది. అందులో సెక్షన్-ఎ, సెక్షన్-బి ఉంటాయి. సెక్షన్-ఎలో 15(60 మార్కులు), సెక్షన్-బిలో 35(140మార్కులు) ప్రశ్నలు ఇస్తారు. సరైన సమాధానానికి 4 మార్కులు. అటెంప్ట్ అస్సలే చేయని క్వశ్చన్‌కు ఒక మార్కు కేటాయించారు. ఆన్‌లైన్ టెస్ట్‌లో అభ్యర్థి చూపిన ప్రతిభ ఆధారంగా స్కిల్ టెస్ట్‌కు ఎంపికవుతారు. ఇది 100 మార్కులకు ఉంటుంది.

వెబ్‌సైట్: https://www.isical.ac.in/jobs

తెలంగాణ ప్రభుత్వం
రెవెన్యూ (భూ.సే.) శాఖ
జిల్లా కలెక్టర్ గారి కార్యాలయం, వరంగల్ (పట్టణం)

కలెక్టర్ ఫైల్ నం. జి1/1541/2017 తేది : 00.06.2020
రె.డి.ఓ. ఫైల్ నం. ఎవ్/2398/2017 తేది : 10.06.2020
రాజపత్రము నెం. 7/వరంగల్ (పట్టణం)/గెజిట్/2020 తేది : 00.06.2020

ఫారం-6

(చట్టం-30/2013లోని సెక్షన్ 11(1)లోని
సబ్ రూల్-1, రూల్ 19 (ప్రకారం)

ప్రాథమిక ప్రకటన

తెలంగాణ ప్రభుత్వం / జిల్లా కలెక్టర్, వరంగల్ (పట్టణం)గారు ఈ దిగువ నిర్దిష్టపరిచిన వరంగల్ (పట్టణం) జిల్లా ఖిలా వరంగల్ మండలము మరియు బొల్లికుంట మరియు మమ్నూర్ గ్రామముల శివారులో గల విస్తీర్ణము ఎ. 24-04 గుం. భూమి ప్రజా ప్రయోజనాల నిమిత్తం అనగా జే.చొక్కా రావ్ దేవాదుల ప్రాజెక్ట్ 13L-D8-డిస్ట్రిబ్యూటరీ పైన సౌత్ మెయిన్ కెనాల్ నుండి 0.000 వరకు 2.550 నిర్మాణము నిమిత్తము ఈ దిగువ చూపిన భూమి అవసరము అయి ఉన్నదని భావించినందున భూసేకరణలో సముచిత పరిహారము మరియు (భూసేకరణ పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు పునరావాస, వ్యవస్థాపనలో పారదర్శకత, హక్కు చట్టం, 2013లోని సెక్షన్ 11(1) అనుసరించి ప్రాథమిక ప్రకటన జారీ చేయనైనది.

ప్రకటన

వరంగల్ అర్బన్ జిల్లా ఖిలా వరంగల్ మండలము మరియు బొల్లి కుంట మరియు మమ్నూర్ గ్రామముల పరిధిలో ఈ దిగువ జాబితా నందు చూపడిన భూమి విస్తీర్ణము ఎ. 24-04 గుం. ఎకరములు భూమి ప్రజా ప్రయోజనార్థమై అనగా జే.చొక్కా రావ్ దేవాదుల ప్రాజెక్ట్ 13L-D8-డిస్ట్రిబ్యూటరీ పైన సౌత్ మెయిన్ కెనాల్ నుండి 0.000 వరకు 2.550 నిర్మాణము కొరకు అవసరమున్నదని తెలంగాణ ప్రభుత్వము / జిల్లా కలెక్టర్, వరంగల్ (పట్టణం)గారు భావిస్తున్నారు కావున ఇట్టి ప్రకటన జారీ చేయనైనది.

షెడ్యూలు

గ్రామము : బొల్లికుంట మండలము : ఖిలా వరంగల్ జిల్లా : వరంగల్ అర్బన్

క్ర. నం.	సర్వే నం.	భూమి రకం (భూమి/తరి)	భూమి విధం (పట్టా/ప్రభుత్వ/ఖాం.మె)	భూసేకరణ చేయ విస్తీర్ణము (ఎకర ములలో)	పట్టాదారు(ల) పేరు(లు) తండ్రి/భర్త పేరుతో సహి/ అనుభవదారు(ల)పేరు(లు) తండ్రి/భర్త పేరుతో సహి/ ప్రస్తుతము మొఖ ఉన్నవారు	ఇతర వివరములు
1	462	భూమి	పట్టా	0-39	**పట్టాదారు పేరు** దేవులపల్లి రాకేష్ తండ్రి కోదండ రామారావు దొంతి దిలీప్ రెడ్డి తండ్రి కోదండ రామ్ రెడ్డి దొంతి ప్రదీప్ రెడ్డి తండ్రి కోదండరామ్ రెడ్డి దొంతి చేమన్ రెడ్డి తండ్రి పీర రెడ్డి **అనుభవదారు** దొంతి జగన్మోహన్ రెడ్డి తండ్రి చెన్నారెడ్డి దొంతి దిలీప్‌రెడ్డి తండ్రి కోదండరామ్ రెడ్డి దొంతి ప్రదీప్ రెడ్డి తండ్రి కోదండరామ్ రెడ్డి దొంతి చేమన్ రెడ్డి తండ్రి పీర రెడ్డి **ప్రస్తుతము మొఖ ఉన్నవారు** దొంతి జగన్మోహన్ రెడ్డి తండ్రి చెన్నారెడ్డి దొంతి దిలీప్‌రెడ్డి తండ్రి కొండా రామ్ రెడ్డి దొంతి ప్రదీప్ రెడ్డి తండ్రి కోదండరామ్ రెడ్డి దొంతి చేమన్ రెడ్డి తండ్రి పీర రెడ్డి	
2	463	భూమి	పట్టా	1-34	**పట్టాదారు పేరు** బోజ్జం చెరాలు తండ్రి చంద్రయ్య బోజ్జం రాజు తండ్రి ఉప్పలయ్య బోజ్జమ్ కుమారస్వామి తండ్రి చంద్రయ్య తుమ్మ రాఘవరెడ్డి తండ్రి రామ్ రెడ్డి **అనుభవదారు** బోజ్జం రాజు తండ్రి ఉప్పలయ్య బోజ్జం చెరాలు తండ్రి చంద్రయ్య బోజ్జమ్ కుమారస్వామి తండ్రి చంద్రయ్య తాటిపెల్లి సుధాకర్ తండ్రి రామలింగం **ప్రస్తుతము మొఖ ఉన్నవారు** బోజ్జం చెరాలు తండ్రి చంద్రయ్య బోజ్జం రాజు తండ్రి ఉప్పలయ్య బోజ్జమ్ కుమారస్వామి తండ్రి చంద్రయ్య తాటిపెల్లి సుధాకర్ తండ్రి రామలింగం	
3	470	భూమి	పట్టా	1-30	**పట్టాదారు పేరు** బోజ్జం ఉపేందర్ తండ్రి వీర చంద్రయ్య బోజ్జమ్ రాజ్ కుమార్ తండ్రి చెరాలు తిమా మల్లారెడ్డి తండ్రి రామ్ రెడ్డి ఐన్నా కొమురయ్య తండ్రి చిన్న రాములు బోజ్జమ్ వీర స్వామి తండ్రి వీర చంద్రయ్య **అనుభవదారు** బోజ్జం ఉపేందర్ తండ్రి వీర చంద్రయ్య బోజ్జమ్ రాజ్‌కుమార్ తండ్రి చెరాలు బోజ్జం సారమ్మ భర్త భద్రయ్య ఐన్నా కొమురయ్య తండ్రి చిన్న రాములు బోజ్జమ్ వీర స్వామి తండ్రి వీర చంద్రయ్య **ప్రస్తుతము మొఖ ఉన్నవారు** బోజ్జం ఉపేందర్ తండ్రి వీర చంద్రయ్య బోజ్జమ్ రాజ్‌కుమార్ తండ్రి చెరాలు బోజ్జం సారమ్మ భర్త భద్రయ్య ఐన్నా కొమురయ్య తండ్రి చిన్న రాములు రోడ్	
4	471	భూమి	పట్టా	1-19	**పట్టాదారు పేరు** కొంకర జగన్మోహన్ రెడ్డి తండ్రి రామ్ రంగారెడ్డి బోజ్జమ్ భారత్ తండ్రి యాదగిరి బోజ్జమ్ అనిల్ తండ్రి యాదగిరి **అనుభవదారు** బోజ్జమ్ యాకమ్మ భర్త రాజమల్లు బోజ్జమ్ భరత్ తండ్రి యాదగిరి బోజ్జమ్ అనిల్ తండ్రి యాదగిరి **ప్రస్తుతము మొఖ ఉన్నవారు** బోజ్జమ్ యాకమ్మ భర్త రాజమల్లు బోజ్జమ్ భరత్ తండ్రి యాదగిరి బోజ్జమ్ అనిల్ తండ్రి యాదగిరి	
5	512	భూమి	పట్టా	3-20	**పట్టాదారు పేరు** విశ్వంబర ఎడ్యుకేషనల్ సొసైటీ బోజ్జమ్ భిక్షపతి తండ్రి కొమురయ్య గట్టికోవుల్ రాజమ్మ భర్త రాజకోమరయ్య **అనుభవదారు** విశ్వంబర ఎడ్యుకేషనల్ సొసైటీ బోజ్జమ్ భిక్షపతి తండ్రి కొమురయ్య గట్టికోవుల్ రాజమ్మ భర్త రాజకోమరయ్య **ప్రస్తుతము మొఖ ఉన్నవారు** ఐన్నా దర్శనం తండ్రి వీరస్వామి బోజ్జమ్ భిక్షపతి తండ్రి కొమురయ్య బోజ్జమ్ చేరాలు తండ్రి కొమురయ్య గట్టికోవ్లుల రాజమ్మ తండ్రి రాజా కోమరయ్య	
6	521	భూమి	పట్టా	0-37	**పట్టాదారు పేరు** దొంతి ఇంద్రసేన రెడ్డి తండ్రి వెంకట రెడ్డి **అనుభవదారు** దొంతి ఇంద్రసేన రెడ్డి తండ్రి వెంకట రెడ్డి **ప్రస్తుతము మొఖ ఉన్నవారు** దొంతి ఇంద్రసేన రెడ్డి తండ్రి వెంకట రెడ్డి	
7	520	భూమి	పట్టా	1-27	**పట్టాదారు పేరు** విశ్వంబర ఎడ్యుకేషనల్ సొసైటీ **అనుభవదారు**	
					తండ్రి వెంకట రెడ్డి **ప్రస్తుతము మొఖ ఉన్నవారు** తండ్రి వెంకట రెడ్డి	
8	519	భూమి	పట్టా	1-09	**పట్టాదారు పేరు** విశ్వంబర ఎడ్యుకేషనల్ సొసైటీ దోంతి రవీందర్ రెడ్డి తండ్రి పెద్ద మల్లారెడ్డి **అనుభవదారు** దోంతి రవీందర్ రెడ్డి తండ్రి పెద్ద మల్లారెడ్డి విశ్వంబర ఎడ్యుకేషనల్ సొసైటీ **ప్రస్తుతము మొఖ ఉన్నవారు** చెందపట్ల దేవదర్ రెడ్డి తండ్రి నర్సింహారెడ్డి దోంతి పీరారెడ్డి తండ్రి పెద్ద మల్లారెడ్డి దోంతి రవీందర్ రెడ్డి తండ్రి పెద్ద మల్లారెడ్డి	
9	518	భూమి	పట్టా	1-12	**పట్టాదారు పేరు** నెల్లూరి ప్రవీణ్ సింగ్ తండ్రి హన్మంత్ సింగ్ వైద్యుల వసంత భర్త రాజిరెడ్డి **అనుభవదారు** నెల్లూరి ప్రవీణ్ సింగ్ తండ్రి హన్మంత్ సింగ్ వైద్యుల వసంత భర్త రాజిరెడ్డి **ప్రస్తుతము మొఖ ఉన్నవారు** నెల్లూరి ప్రవీణ్ సింగ్ తండ్రి హన్మంత్ సింగ్ వైద్యుల వసంత భర్త రాజిరెడ్డి	
10	510	భూమి	ప్రభుత్వ భూమి	0-07 ½	**పట్టాదారు పేరు** భరాజ్ భాత (ప్రభుత్వ భూమి) **అనుభవదారు** భరాజ్ భాత (ప్రభుత్వ భూమి) **ప్రస్తుతము మొఖ ఉన్నవారు** ఐందారి (ప్రభుత్వ భూమి)	
11	511	భూమి	ప్రభుత్వ భూమి	1-02	**పట్టాదారు పేరు** భరాజ్ భాత (ప్రభుత్వ భూమి) **అనుభవదారు** భరాజ్ భాత (ప్రభుత్వ భూమి) **ప్రస్తుతము మొఖ ఉన్నవారు** ఐందారి (ప్రభుత్వ భూమి)	
12	513	భూమి	ప్రభుత్వ భూమి	0-20	**పట్టాదారు పేరు** భరాజ్ భాత (ప్రభుత్వ భూమి) **అనుభవదారు** భరాజ్ భాత (ప్రభుత్వ భూమి) **ప్రస్తుతము మొఖ ఉన్నవారు** ఐందారి (ప్రభుత్వ భూమి)	
మొత్తము విస్తీర్ణము				16-16 ½		

షెడ్యూలు

గ్రామము : మమ్నూర్ మండలము : ఖిలా వరంగల్ జిల్లా : వరంగల్ అర్బన్

క్ర. నం.	సర్వే నం.	భూమి రకం (భూమి/తరి)	భూమి విధం (పట్టా/ప్రభుత్వ/ఖాం.మె)	భూసేకరణ చేయ విస్తీర్ణము (ఎకర ములలో)	పట్టాదారు(ల) పేరు(లు) తండ్రి/భర్త పేరుతో సహి/ అనుభవదారు(ల)పేరు(లు) తండ్రి/భర్త పేరుతో సహి/ ప్రస్తుతము మొఖ ఉన్నవారు	ఇతర వివరములు
13	192	భూమి	పట్టా	0-38	**పట్టాదారు పేరు** మాదిరెడ్డి గోపాల్ రథమ్మ భర్త అమృత రెడ్డి **అనుభవదారు** మాదిరెడ్డి గోపాల్ రథమ్మ భర్త అమృత రెడ్డి **ప్రస్తుతము మొఖపై ఉన్నవారు** మాదిరెడ్డి పాపిరెడ్డి తండ్రి అమృత రెడ్డి మాదిరెడ్డి భాస్కర్ రెడ్డి తండ్రి అమృత రెడ్డి	
14	188	భూమి	పట్టా	0-24 ½	**పట్టాదారు పేరు** నోముల భూపతిరెడ్డి తండ్రి వెంకట్రాం నరసింహారెడ్డి మాదిరెడ్డి రవి కిరణ్ రెడ్డి తండ్రి వెంకట్ రెడ్డి మందార్ నందీప్ తండ్రి నర్సనారాయణ రెడ్డి **అనుభవదారు పేరు** నోముల భూపతిరెడ్డి తండ్రి వెంకట్రాం నరసింహారెడ్డి మాదిరెడ్డి రవి కిరణ్ రెడ్డి తండ్రి వెంకట్ రెడ్డి మందల నందీప్ తండ్రి నర్సనారాయణ రెడ్డి **ప్రస్తుతము మొఖపై ఉన్నవారు** నోముల భాగ్య భర్త భూపతిరెడ్డి మాదిరెడ్డి రవి కిరణ్ రెడ్డి తండ్రి వెంకట్ రెడ్డి మందల నందీప్ తండ్రి నర్సనారాయణ రెడ్డి	
15	187	భూమి	పట్టా	0-25	**పట్టాదారు పేరు** మేకల నర్సనారాయణ తండ్రి స్వామినాథం మేకల ఐచ్చిబాబు తండ్రి వెంకటస్వామి మేకల వేణుగోపాల్ తండ్రి స్వామినాథం కైత చేరాలు తండ్రి వెంకటయ్య **అనుభవదారు** మేకల నర్సనారాయణ తండ్రి స్వామినాథం మేకల ఐచ్చిబాబు తండ్రి వెంకటస్వామి మేకల వేణుగోపాల్ తండ్రి స్వామినాథం కైత చేరాలు తండ్రి వెంకటయ్య **ప్రస్తుతము మొఖపై ఉన్నవారి పేరు** మేకల నర్సనారాయణ తండ్రి స్వామినాథం మేకల ఐచ్చిబాబు తండ్రి వెంకటస్వామి మేకల వేణుగోపాల్ తండ్రి స్వామినాథం కైత చేరాలు తండ్రి వెంకటయ్య	
16	184	భూమి	పట్టా	0-35	**పట్టాదారు పేరు** మాదిరెడ్డి జనార్ధన్ రెడ్డి తండ్రి రామకృష్ణ రెడ్డి మంద రామస్వామి తండ్రి యాకయ్య మాదిరెడ్డి రాఘవారెడ్డి తండ్రి లక్ష్మి రెడ్డి **అనుభవదారు** దురిశెట్టి ఐలమ్మ భర్త యాకయ్య మేకల ఐల కొమురయ్య తండ్రి పీరయ్య **ప్రస్తుతము మొఖపై ఉన్నవారి పేరు** దురిశెట్టి ఐలమ్మ భర్త యాకయ్య	
17	176	భూమి	పట్టా	1-00	**పట్టాదారు పేరు** ఎం.డి. నూరుద్దీన్ తండ్రి హాస్సేన్ ఎం.డి. అజ్మీయ తండ్రి భాషమియా ఎం.డి. గఫ్ఫార్ తండ్రి పాషా ఎం.డి. గౌస్ తండ్రి బషిరుద్దీన్ **అనుభవదారు** ఎం.డి.నూరుద్దీన్ తండ్రి హాస్సేన్ ఎం.డి. అజ్మీయ తండ్రి భాషమియా ఎం.డి. గఫ్ఫార్ తండ్రి పాషా ఎం.డి. గౌస్ తండ్రి బషిరుద్దీన్ **ప్రస్తుతము మొఖపై ఉన్నవారి పేరు** ఎం.డి.నూరుద్దీన్ తండ్రి హాస్సేన్ ఎం.డి. అజ్మీయ తండ్రి భాషమియా ఎం.డి. గఫ్ఫార్ తండ్రి పాషా ఎం.డి. గౌస్ తండ్రి బషిరుద్దీన్	
18	175	భూమి	పట్టా	0-02 ½	**పట్టాదారు పేరు** ఎం.డి. గౌస్ తండ్రి బషిరుద్దీన్ **అనుభవదారు** ఎం.డి. గౌస్ తండ్రి బషిరుద్దీన్ **ప్రస్తుతము మొఖపై ఉన్నవారి పేరు** ఎం.డి. గౌస్ తండ్రి బషిరుద్దీన్	
19	173	భూమి	పట్టా	0-19 ½	**పట్టాదారు పేరు** ఊరుగొండ శ్రీనివాస్ తండ్రి ఉపేంద్రం ఊరుగొండ మురళి తండ్రి ఉపేంద్రం **అనుభవదారు** ఊరుగొండ శ్రీనివాస్ తండ్రి ఉపేంద్రం ఊరుగొండ మురళి తండ్రి ఉపేంద్రం **ప్రస్తుతము మొఖపై ఉన్నవారి పేరు** ఊరుగొండ శ్రీనివాస్ తండ్రి ఉపేంద్రం ఊరుగొండ మురళి తండ్రి ఉపేంద్రం	
20	177	భూమి	పట్టా	0-01 ½	**పట్టాదారు పేరు** మొహమ్మద్ యాకుబ్ పాషా తండ్రి ఆజీమ్యూన్ **అనుభవదారు** మొహమ్మద్ యాకుబ్ పాషా తండ్రి ఆజీమ్యూన్ **ప్రస్తుతము మొఖపై ఉన్నవారి పేరు** మొహమ్మద్ యాకుబ్ పాషా తండ్రి ఆజీమ్యూన్	
21	172	భూమి	పట్టా	0-30 ½	**పట్టాదారు పేరు** మొహమ్మద్ యాసీన్ పాషా తండ్రి యాసఫ్ పాషా గోపు శివారెడ్డి తండ్రి రాజవరెడ్డి మంద రామచంద్రం తండ్రి వీరాస్వామి **అనుభవదారు** మొహమ్మద్ యాసీన్ పాషా తండ్రి యాసఫ్ పాషా మహబూబ్ బీ భర్త రంజాన్ కర్నాటక నూరయ్య తండ్రి లన్నయ్య **ప్రస్తుతము మొఖపై ఉన్నవారి పేరు** మొహమ్మద్ యాసీన్ పాషా తండ్రి యాసఫ్ పాషా ఊరుగొండ మురళి తండ్రి ఉపేంద్రం ఊరుగొండ శ్రీనివాస్ తండ్రి ఉపేంద్రం	
22	171	భూమి	పట్టా	1-17	**పట్టాదారు పేరు** ఊరుగొండ శ్రీనివాస్ తండ్రి ఉపేంద్రం కేశవారెడ్డి మాధవరెడ్డి తండ్రి గోరనట్ల రెడ్డి కటిక బాలరాజు తండ్రి రామస్వామి **అనుభవదారు** ఊరుగొండ శ్రీనివాస్ తండ్రి ఉపేంద్రం కేశవారెడ్డి మాధవరెడ్డి తండ్రి గోరనట్ల రెడ్డి కటిక బాలరాజు తండ్రి రామస్వామి **ప్రస్తుతము మొఖపై ఉన్నవారి పేరు** ఊరుగొండ శ్రీనివాస్ తండ్రి ఉపేంద్రం కేశవారెడ్డి మాధవరెడ్డి తండ్రి గోరనట్ల రెడ్డి కటిక బాలరాజు తండ్రి రామస్వామి	
23	159	భూమి	పట్టా	0-34	**పట్టాదారు పేరు** రామిండ్ల భారతమ్మ భర్త లింగయ్య ఊరుగొండ తిరుపతి తండ్రి ఉపేంద్రం **అనుభవదారు** రామిండ్ల భారతమ్మ భర్త లింగయ్య ఊరుగొండ తిరుపతి తండ్రి ఉపేంద్రం **ప్రస్తుతము మొఖపై ఉన్నవారి పేరు** రామిల్ల రమేష్ తండ్రి లింగయ్య ఊరుగొండ తిరుపతి తండ్రి ఉపేంద్రం	
మొత్తం విస్తీర్ణము				7-27 ½		
విస్తీర్ణము పూర్తి మొత్తం				ఎకరాలు		

ఇట్టి ప్రకటన భూసేకరణలో నమ్మదిత పరిహారము మరియు పారదర్శకత, పునరావాస, పునరాశ్రయ హక్కు చట్టం - 2013 (నెం.30/2013)లోని నియమంలోని సెక్షన్ -11(1) ప్రకారం సంబంధిత యజమానులకు సరియైన భూ నష్టపరిహారం చెల్లించుటకు గాను ఇట్టి ప్రకటన జారీచేయనైనది.

భూమి యొక్క ప్లాన్ మరియు వివరములు జిల్లా కలెక్టర్, వరంగల్ (పట్టణం) మరియు రెవెన్యూ డివిజినల్ అధికారి, వరంగల్ (పట్టణం) గారి కార్యాలయములో లభ్యము గలదు. సంబంధిత వ్యక్తులు ఏదైనా వసదినములలో కార్యాలయ సమయములో తనిఖీ చేసుకొనవచ్చును. జిల్లా కలెక్టర్, వరంగల్(పట్టణం) గారు భూసేకరణ అధికారి / రెవెన్యూ డివిజినల్ అధికారి, వరంగల్ (పట్టణం) గారిని మరియు వారి సిబ్బందిని ఇట్టి భూసేకరణకు సంబంధించి సెక్షన్ - 12 ప్రకారం పైన తెలిపిన భూములలో ఏదైన ప్రదేశములో ప్రవేశించి సర్వే భూమి కొలతలు తీసుకొనుటకు మరియు ఇత్యాది పనులు చేపట్టడానికి అనుమతించనైనది.

నదరు చట్టములోని సెక్షన్ 11(4) ననుసరించి, సేకరణకు ప్రతిపాదించిన భూములయం జిల్లా కలెక్టర్, వరంగల్ అర్బన్ గారి అనుమతి లేకుండా ఇట్టి ప్రాథమిక ప్రకటన జారీ చేసిన తేదీ నుండి జారీతాలో ప్రకటించిన భూములకు సంబంధించి క్రయవిక్రయాలు లేదా ఏ విధమైన రావాదేవీలు జరపరాదని తెలియజేయనైనది.

ప్రతిపాదిత భూసేకరణపై ఏమైనా అభ్యంతరములు గాని ఆక్షేపణలుగానీ ఉన్నయెడల మరియు నష్టపరిహారము సంప్రదింపుల ద్వారా పరిష్కారము కొరకు ప్రభావితమైన / ప్రయోజనము గల వ్యక్తులందరూ, నదరు చట్టములోని సెక్షన్ (15) ననుసరించి, ఇట్టి ప్రకటన ప్రచురించబడిన తేది నుండి (60) దినములలోగా జిల్లా కలెక్టర్, వరంగల్ (పట్టణం) గారికి / అధీకృత అధికారి గారికి లిఖిత పూర్వకంగా దాఖలు చేసుకోవచ్చును.

నం/- భూసేకరణ అధికారి మరియు రెవెన్యూ డివిజినల్ అధికారి వరంగల్ (పట్టణం)

నం/- జిల్లా కలెక్టర్ వరంగల్ (పట్టణం)

RO No. 284/LA/PP/Advt/2020-21

సాక్షి భవిత

సోమవారం నుంచి శుక్రవారం వరకు

స్వర్ధయా వర్ధతే విద్య

కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన
ఈ-మెయిల్ sakshieducation@gmail.com

శుక్రవారం
3-7-2020

కళకళలాడే కెరీర్‌కు కామర్స్..



పదో తరగతి.. కెరీర్ పరంగా క్రాస్ రోడ్స్ వంటిది. టెన్త్ తర్వాత ఇంటర్మీడియెట్‌లో ఎంచుకునే గ్రూప్‌లే (ఎంపీసీ/బైపీసీ/సీఈసీ/ఎంఈసీ/హెచ్ఈసీ) విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వేస్తాయి. అలాంటి సమయంలో ఏ కోర్సు ఎంచుకుంటే బాగుంటుంది? భవిష్యత్తులో ఎలాంటి అవకాశాలు లభిస్తాయి?! అనే సందేహాలు ఎన్నో!! ప్రస్తుత పరిస్థితుల్లో ఇంటర్ నుంచే విద్యార్థుల ఉజ్వల కెరీర్‌కు బాటలు వేస్తున్నాయి.. కామర్స్ ప్రొఫెషనల్ కోర్సులు..

ఇంజనీరింగ్.. మెడిసిన్.. అధిక శాతం మంది విద్యార్థుల లక్ష్యం. దీనికి అనుగుణంగా ఇంటర్మీడియెట్‌లో ఎక్కువ మంది విద్యార్థులు ఎంపీసీ, బైపీసీ కోర్సులను ఎంచుకుంటారు. కానీ.. సీట్లు, పోటీని పరిగణనలోకి తీసుకుంటే.. తాము కోరుకున్న కాలేజీలో, బ్రాంచ్‌లో సీట్లు లభించక.. తమ లక్ష్యాన్ని అందుకోలేక నిరాశ చెందుతారు. కామర్స్ ప్రొఫెషనల్ కోర్సులుగా పిలిచే సీఏ, సీఎంఏ, కంపెనీ సెక్రటరీ వంటి కోర్సులవైపు దృష్టి సారించి.. దానికి అనుగుణంగా ఇంటర్మీడియెట్‌లో గ్రూప్‌లను ఎంచుకుంటే ఉజ్వల కెరీర్‌ను సొంతం చేసుకోవచ్చు.

ఎంఈసీ, సీఈసీతో బాటలు

కామర్స్ ప్రొఫెషనల్ కోర్సులు చదవాలనుకునే విద్యార్థులు ఇంటర్మీడియెట్‌లో ఎంఈసీ/ సీఈసీ గ్రూప్‌ల్లో చేరడం మేలు. వీటి ద్వారా సీఏ, సీఎంఏ, సీఎస్ వంటి కోర్సుల్లో రాణించడానికి బలమైన పునాది పడుతుంది. ఆయా ప్రొఫెషనల్ కోర్సుల్లో ఉండే సిలబస్ అంశాలను సులువుగా అవగాహన చేసుకునే నైపుణ్యం అలవడుతుంది. ఫలితంగా నిర్దిష్ట సమయంలో సీఏ/సీఎంఏ/సీఎస్‌లను పూర్తి చేసుకొని భవిష్యత్తులో త్వరగా స్థిరపడేందుకు వీలవుతుంది. మ్యాథమెటిక్స్‌పై ఆసక్తి ఉన్న విద్యార్థులు ఎంఈసీలో చేరొచ్చు. అలాగే కామర్స్, ఎకనామిక్స్, సివిక్స్‌పై ఇష్టముంటే సీఈసీని ఎంపిక చేసుకోవాలి.

కామర్స్ ప్రొఫెషనల్ కోర్సులు

ప్రస్తుతం వాణిజ్య పరిస్థితులు, మార్కెట్ డిమాండ్ కోణంలో పరిశీలిస్తే.. సీఏ, సీఎంఏ, సీఎస్ వంటి కామర్స్ ప్రొఫెషనల్ కోర్సులకు ఎంతో డిమాండ్ నెలకొంది. ఆయా కోర్సుల పరీక్షల తీరుతెన్నులు, సిలబస్‌ను సమగ్రంగా అవగాహన చేసుకోవడం ద్వారా నిర్దిష్ట సమయంలో వాటిని పూర్తిచేసుకోవచ్చు. ఆ తర్వాత భవిష్యత్ అవకాశాలను సొంతం చేసుకోవచ్చు.

సీఏ కోర్సు

చార్టర్డ్ అకౌంటెన్సీ సంక్షిప్తంగా సీఏ. ఎంతోకాలం గా ఈ కోర్సుకు ఆదరణ ఉంది. సీఏ కోర్సులో మొత్తం మూడు దశలు.. ఫౌండేషన్, ఇంటర్, ఫైనల్ ఉంటాయి. ఇది సీఈసీ/ఎంఈసీ విద్యార్థుల కు అనుకూలమైనదని చెప్పొచ్చు.

ఫౌండేషన్:

సీఏ కోర్సులో తొలి దశ ఫౌండేషన్. మొత్తం నాలుగు పేపర్లు ఉంటాయి. ఒక్కో పేపర్‌కు 100 మార్కులు. పేపర్-1,2లు డిస్క్రిప్టివ్ విధానంలో.. పేపర్-3, 4లు ఆబ్జెక్టివ్ విధానంలో నిర్వహిస్తారు. ప్రతి ఏటా మే, నవంబర్ నెలల్లో ఈ పరీక్షలు జరుగుతాయి. నవంబర్‌లో పరీక్ష రాయాలనుకున్న విద్యార్థులు జూన్ 30లోపు.. మే లో పరీక్షలు రాయాలనుకునే వారు అంతకుముందు సంవత్సరం డిసెంబర్ 31 లోపు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. తాజాగా ఐసీఐ ఏ.. ప్రొవిజినల్ రిజిస్ట్రేషన్ అనే కొత్త విధానాన్ని ప్రవేశ పెట్టనుంది. ఈ విధానం అమల్లోకి వస్తే విద్యార్థులు మార్చిలో తమ రెగ్యులర్ ఇంటర్మీడి యెట్ పరీక్షలు రాసి.. మే నెలలో జరిగే ఫౌండేషన్ పరీక్షలకు హాజరవ్వొచ్చు. ఫౌండేషన్ దశలోని నాలుగు పేపర్లలో ఒక్కో పేపర్‌లో 40 శాతం చొప్పున, అన్ని పేపర్లు కలిపి 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధిస్తే సీఏ ఇంటర్‌కు అర్హత లభిస్తుంది.

ఇంటర్మీడియెట్:

సీఏ ఫౌండేషన్ పూర్తి చేసిన విద్యార్థులకు.. సీఏ ఇంటర్మీడియెట్ రెండు గ్రూప్‌లుగా ఉంటుంది. ఒక్కో గ్రూప్‌లో నాలుగు పేపర్లు చొప్పున మొత్తం ఎనిమిది పేపర్లు రాయాలి. ఈ పరీక్షలు ప్రతి ఏటా రెండుసార్లు(మే/నవంబర్) నిర్వహిస్తారు. ఇందులోనూ మొత్తం ఎనిమిది పేపర్లకు 800 మార్కులకు పరీక్ష జరుగుతుంది. అభ్యర్థులు ఒక్కో పేపర్‌లో 40 శాతం మార్కులతో, అన్ని పేపర్లలో కలిపి 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధిస్తే.. తుది దశ సీఏ-ఫైనల్‌కు అర్హత లభిస్తుంది.

ఫైనల్:

సీఏ ఇంటర్ ఉత్తీర్ణులై.. రెండున్నరేళ్ల ప్రాక్టికల్ ట్రైనింగ్ సైతం పూర్తి చేసిన వారు సీఏ ఫైనల్ పరీక్షలకు నమోదు చేసుకోవచ్చు. సీఏ ఫైనల్ లోనూ రెండు గ్రూపులు గ్రూప్-1, గ్రూప్-2 ఉంటాయి. ఒక్కో గ్రూప్‌లో నాలుగు పేపర్లతో పరీక్ష నిర్వహిస్తారు. గ్రూప్-2లో పేపర్-6ను ఎలక్టివ్ పేపర్‌గా నిర్ణయించారు. విద్యార్థులు నిర్దేశించిన ఆరు సబ్జెక్ట్‌ల నుంచి ఏదైనా ఒక సబ్జెక్ట్‌ను ఎలక్టివ్‌గా ఎంచుకోవచ్చు. అలా ఎలక్టివ్‌గా ఎంచుకున్న సబ్జెక్ట్‌లోనే పరీక్ష నిర్వహిస్తారు. ఇలా మొత్తం 800 మార్కులకు ఎనిమిది పేపర్లలో నిర్వహించే ఈ పరీక్షలో ప్రతి పేపర్‌లో 40 శాతం మార్కులు, అన్ని పేపర్లలో కలిపి 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధిస్తే సీఏ కోర్సు పూర్తయినట్లే. ఈ పరీక్షలు ప్రతి ఏటా రెండుసార్లు మే/నవంబర్ నెలల్లో నిర్వహిస్తారు.

కెరీర్ అవకాశాలు:

సీఏ కోర్సు పూర్తి చేసుకున్న వారికి దేశ, విదేశాల్లో అవకాశాలు లభిస్తున్నాయి. ఫైనాన్స్, అకౌంట్స్ ఎగ్జిక్యూటివ్స్, ప్లాంట్ అకౌంటెంట్స్, చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్, ఫైనాన్స్ కంట్రోలర్ వంటి ఉద్యోగాలు సొంతం చేసుకోవచ్చు. పనితీరు, అనుభవం, ప్రతిభ ఆధారంగా కంపెనీలకు మేనేజింగ్ డైరెక్టర్లు, సీఎఫ్ఓల వంటి ఉన్నత స్థాయి హోదాలు అందుకునే అవకాశం ఉంది.

సీఎంఏ కోర్సు

కామర్స్ ప్రొఫెషనల్ కోర్సుల్లో మరో ముఖ్యమైన కోర్సు.. కాస్ట్ అండ్ మేనేజ్‌మెంట్ అకౌంటెన్సీ (సీఎంఏ).

మూడు దశలు:

సీఎంఏ కోర్సులో కూడా మూడు దశలు.. ఫౌండేషన్, ఇంటర్మీడియెట్, ఫైనల్..ఉంటాయి.

ఫౌండేషన్ కోర్సు:

- పదో తరగతి పూర్తి చేసి ఇంటర్ చదవుతూ సీఎంఏ ఫౌండేషన్ కోర్సుకు నమోదు చేసుకోవచ్చు. ప్రతి ఏటా రెండుసార్లు సీఎంఏ

తెలుగులో పల్లె బ్యాంకు పరీక్షలు



తెలుగు రాష్ట్రాల్లో ఖాళీలు భర్తీ చేయనున్న బ్యాంకులు:

ఆంధ్రప్రదేశ్:

- ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ (కడప)
- సప్తగిరి గ్రామీణ బ్యాంక్ (చిత్తూరు)
- చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్ (గుంటూరు)

తెలంగాణ:

- ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ (వరంగల్)
- తెలంగాణ గ్రామీణ బ్యాంక్ (హైదరాబాద్)

ఖాళీల వివరాలు

మొత్తం 9638 ఖాళీలను ప్రకటించారు. తెలుగు రాష్ట్రాలకు సంబంధించి ఆంధ్రప్రదేశ్‌లో 403, తెలంగాణలో 599 ఖాళీలు ఉన్నాయి.

- చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్: ఆఫీస్ అసిస్టెంట్లు 122, అసిస్టెంట్ మేనేజర్లు 63, సీఏ 1, జనరల్ బ్యాంకింగ్ ఆఫీసర్లు 57
- సప్తగిరి గ్రామీణ బ్యాంక్: ఆఫీస్ అసిస్టెంట్లు 48, అసిస్టెంట్ మేనేజర్లు 102, ఐటీ ఆఫీసర్లు 2. జనరల్ బ్యాంకింగ్ ఆఫీసర్లు 8
- ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్: ఆఫీస్ అసిస్టెంట్లు 178, అసిస్టెంట్ మేనేజర్లు 124, అగ్రికల్చరల్ ఆఫీసర్లు 5, జనరల్ బ్యాంకింగ్ ఆఫీసర్లు 47, సీనియర్ మేనేజర్లు 10
- తెలంగాణ గ్రామీణ బ్యాంక్: ఆఫీస్ అసిస్టెంట్లు 235

ఇంటర్వ్యూ

ఇంటర్వ్యూలను నాబార్డ్, ఐబీపీఎస్‌ల ఉమ్మడి సహకారంతో గ్రామీణ బ్యాంకులు నిర్వహించుకుంటాయి. ఇంటర్వ్యూకి 100 మార్కులు కేటాయించారు. ఇందులో అభ్యర్థులు కనీసార్హత సాధించాలి.

ఆన్‌లైన్ పరీక్షల విధానం

- ఆఫీస్ అసిస్టెంట్లు, అసిస్టెంట్ మేనేజర్లకు ప్రిలిమినరీ, మెయిన్ ఎగ్జామ్స్ ఉంటాయి. వీటిని హిందీ, ఇంగ్లీషుతోపాటు స్థానిక భాషా మాధ్యమాల్లో కూడా నిర్వహిస్తారు. ఆంధ్రప్రదేశ్ అభ్యర్థులు తెలుగులో; తెలంగాణ అభ్యర్థులు తెలుగు, ఉర్దూ మాధ్యమాల్లో పరీక్ష రాయవచ్చు.
- జనరల్ బ్యాంకింగ్ ఆఫీసర్లు, స్పెషలిస్ట్ ఆఫీసర్లు, సీనియర్ మేనేజర్లకు సింగిల్ లెవెల్ ఎగ్జామ్ ఉంటుంది. లాంగ్వేజ్ సంబంధిత పేపర్లు మినహా అన్నింటినీ హిందీ, ఇంగ్లీషు మాధ్యమాల్లో నిర్వహిస్తారు. లాంగ్వేజ్ పేపర్లను ఆ భాషల్లోనే ఇస్తారు.
- రుణాత్మక మార్కులు ఉన్నాయి. ప్రతి తప్పు సమాధానానికి పావు మార్కు కోత విధిస్తారు.
- మెయిన్, సింగిల్ లెవెల్ ఎగ్జామ్స్‌లో కటాఫ్ మేరకు అర్హత సాధించిన అభ్యర్థులను ఇంటర్వ్యూకి ఎంపిక చేస్తారు.



- **ప్రిలిమినరీ ఎగ్జామ్:** ఇందులో మొత్తం 80 ఆబ్జెక్టివ్ ప్రశ్నలు ఇస్తారు. ఒక్కో ప్రశ్నకు ఒక మార్కు కేటాయించారు. మొత్తం మార్కులు 80. పరీక్ష సమయం 45 నిముషాలు. నిర్ణీత కటాఫ్ మార్కులు సాధించిన అభ్యర్థులను షార్ట్ లిస్ట్ చేసి మెయిన్ ఎగ్జామ్‌కు అనుమతిస్తారు.
- **మెయిన్, సింగిల్ లెవెల్ ఎగ్జామ్స్:** పరీక్ష ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటుంది. ఇందులో అయిదు విభాగాలు ఉంటాయి. విభాగానికి 40 చొప్పున మొత్తం 200 ప్రశ్నలు ఇస్తారు. మొత్తం మార్కులు 200. పరీక్ష సమయం రెండు గంటలు.
- స్పెషలిస్ట్ ఆఫీసర్లకు పై విభాగాలతోపాటు ప్రొఫెషనల్ నాలెడ్జ్ విభాగం కూడా ఉంటుంది. విభాగానికి 40 చొప్పున మొత్తం 240 ప్రశ్నలు ఇస్తారు. మొత్తం మార్కులు 200. పరీక్ష సమయం రెండున్నర గంటలు.

పోస్టులవారీ అర్హతలు

- ఆఫీస్ అసిస్టెంట్లు: గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి ఏదైనా డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. సంబంధిత ప్రాంతాల స్థానిక భాషలో ప్రావీణ్యం, కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరి.
- అసిస్టెంట్ మేనేజర్లు, సీనియర్ మేనేజర్లు, జనరల్ బ్యాంకింగ్ ఆఫీసర్లు: ద్వితీయ శ్రేణి మార్కులతో ఏదైనా డిగ్రీని అర్హతగా చెప్పినప్పటికీ బ్యాంకింగ్, ఫైనాన్స్, మార్కెటింగ్, అగ్రికల్చర్, హార్టీకల్చర్, ఫారెస్ట్రీ, యానిమల్ హజ్‌బెండ్రీ, వెటరినరీ సైన్స్, అగ్రికల్చరల్ ఇంజనీరింగ్, పిసీకల్చర్, అగ్రికల్చరల్ మార్కెటింగ్ & కార్పొరేషన్, ఐటీ, మేనేజ్‌మెంట్, లా, ఎకనామిక్స్, అకౌంటెన్సీ అభ్యర్థులకు ప్రాధాన్యమిస్తారు. స్థానిక భాషలో ప్రావీణ్యం, కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరి.
- స్పెషలిస్టు ఆఫీసర్లు: ఐటీ ఆఫీసర్లకు 50 శాతం మార్కులతో బీఈ / బీటెక్ (ఎలక్ట్రానిక్స్ / కమ్యూనికేషన్ / కంప్యూటర్ సైన్స్ / ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ) ఉత్తీర్ణులై ఉండాలి. ఏఎస్‌పీ, పీహెచ్‌పీ, సీ++, జావా, వీబీ, వీసీ, ఓసీపీ తదితర సర్టిఫికెట్లు అవసరం.
- ఛార్టర్డ్ అకౌంటెంట్లకు సీఏ కోర్సు, లా ఆఫీసర్లకు లా డిగ్రీ, ట్రెజరీ మేనేజర్లకు ఎంబీఏ (ఫైనాన్స్), మార్కెటింగ్ ఆఫీసర్లకు ఎంబీఏ (మార్కెటింగ్) కోర్సులు పూర్తికావాలి. అగ్రికల్చరల్ ఆఫీసర్లకు డిగ్రీ (అగ్రికల్చర్ / హార్టీకల్చర్ / డెయిరీ / యానిమల్ హజ్‌బెండ్రీ / ఫారెస్ట్రీ / వెటరినరీ సైన్స్ / అగ్రికల్చరల్ ఇంజనీరింగ్).
- పోస్టులకు నిర్దేశించిన విధంగా అనుభవం తప్పనిసరి. ఆఫీస్ అసిస్టెంట్ మినహా అన్ని పోస్టులకూ ఇంటర్వ్యూలు ఉంటాయి.


ముఖ్య సమాచారం

- దరఖాస్తు ఫీజు: రూ.850
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 21
- వెబ్‌సైట్: www.ibps.in

IBPS

దిక్సూచి

ఆఫీసర్ టు ఆఫీస్ అసిస్టెంట్



గ్రామీణ బ్యాంకుల్లో పోస్టులు

సమాచారం

- ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ: జూలై 21
- ప్రిలిమినరీ: సెప్టెంబర్/అక్టోబర్
- మెయిన్ సింగిల్ ఎగ్జామ్: అక్టోబర్/నవంబర్
- ఇంటర్వ్యూలు: అక్టోబర్/నవంబర్
- ప్రొవిజనల్ అలాంట్‌మెంట్: 2021 జనవరి

వెబ్‌సైట్: https://www.ibps.in/crp-rrb-ix/

దేశవ్యాప్తంగా గ్రామీణ బ్యాంకుల్లో ఖాళీగా ఉన్న వివిధ పోస్టులకు ఐబిపిఎస్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆఫీస్ అసిస్టెంట్ నుంచి అధికారి స్థాయి వరకు వివిధ కేటగిరి ఉద్యోగాలు ఉన్నాయి. దేశవ్యాప్తంగా 43 గ్రామీణ బ్యాంకుల్లో పోస్టుల భర్తీకి దీన్ని ఉద్దేశించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామీణ బ్యాంకుల్లో వరుసగా అసిస్టెంట్(మల్టీపర్పస్) 413, 170; స్కేల్ - 1 అధికారుల పోస్టులు 124, 165 ఉన్నాయి. వరంగల్‌లోని ఏపీ గ్రామీణ వికాస బ్యాంక్‌లో ఆఫీసర్ స్కేల్ - 2 అగ్రికల్చర్ ఆఫీసర్ పోస్టులు అయిదు ఉన్నాయి. ఆసక్తి, అర్హతలు ఉన్న ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చు.

ఏ డిసిప్లిన్‌లో అయినా డిగ్రీ ఉత్తీర్ణులు అర్హులు. స్థానిక భాష అంటే తెలంగాణలో తెలుగు, హిందీ, ఉర్దూ భాషల్లో ఒకటి తెలిసి ఉండాలి. కంప్యూటర్ పరిజ్ఞానం అభిలషణీయం. వయసు ఈ ఏడాది జూలై 1 నాటికి 18 - 28 సంవత్సరాల మధ్య ఉండాలి. 1992 జూలై 2కి ముందు, 2002 జూలై 1(రెండు రోజులు కలిపి) తరవాత జన్మించి ఉండరాదు.

ఆఫీస్ అసిస్టెంట్ (మల్టీపర్పస్)

ప్రిలిమినరీ ఎగ్జామ్‌లో రీజనింగ్, న్యూమరికల్ ఎబిలిటీ నుంచి చెరి 40 ప్రశ్నలు, 40 మార్కులకు అంటే 80 ప్రశ్నలు 80 మార్కులకు ఉంటాయి. గడువు 45 నిమిషాలు. మెయిన్ ఎగ్జామ్ కాలవ్యవధి రెండు గంటలు. రీజనింగ్, కంప్యూటర్ నాలెడ్జ్, జనరల్ అవేర్‌నెస్, ఇంగ్లీష్/హిందీ, న్యూమరికల్ ఎబిలిటీ నుంచి ఒక్కో దానిలో 40 ప్రశ్నలు అయితే అన్నింటిలో కలిపి మార్కులు 200 వచ్చేలా సరిచేశారు.

ఆఫీసర్ స్కేల్ - 1(అసిస్టెంట్ మేనేజర్)

డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. స్థానిక భాష తెలిసి ఉండాలి. వ్యవసాయ సంబంధ, ఆర్థిక, కో-ఆపరేషన్, అకౌంటింగ్ కోర్సులు చేసిన వ్యక్తులకు ప్రాధాన్యం ఇస్తారు. కంప్యూటర్ పరిజ్ఞానం అభిలషణీయం. ఈ ఏడాది జూలై 1 నాటికి 18 - 30 సంవత్సరాల మధ్య ఉండాలి. 1990 జూలై 3కి ముందు, 2002 జూన్ 30(రెండు రోజులు కలిపి) తరవాత జన్మించి ఉండరాదు.

ప్రిలిమినరీ ఎగ్జామ్‌లో రీజనింగ్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ నుంచి చెరి 40 ప్రశ్నలు, 40 మార్కులకు అంటే 80 ప్రశ్నలు 80 మార్కులకు ఉంటాయి. గడువు 45 నిమిషాలు. మెయిన్ ఎగ్జామ్ కాలవ్యవధి రెండు గంటలు. రీజనింగ్, కంప్యూటర్ నాలెడ్జ్, జనరల్ అవేర్‌నెస్, ఇంగ్లీష్/హిందీ, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ నుంచి ఒక్కో దానిలో 40 ప్రశ్నలు. అయితే అన్నింటిలో కలిపి మార్కులు 200 వచ్చేలా చూశారు.

ఆఫీసర్ స్కేల్ - 2(మేనేజర్)

ఈ ఏడాది జూలై 1 నాటికి 21 - 32 సంవత్సరాల మధ్య ఉండాలి. 1988 జూలై 3కి ముందు, 1999 జూన్ 30(రెండు రోజులు కలిపి) తరవాత జన్మించి ఉండరాదు. జనరల్ బ్యాంకింగ్ ఆఫీసర్‌కు సింగిల్ ఎగ్జామ్ మాత్రమే ఉంటుంది. రీజనింగ్ కంప్యూటర్ నాలెడ్జ్, ఫైనాన్షియల్ అవేర్‌నెస్, హిందీ/ఇంగ్లీష్ భాష, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ అండ్ డేటా ఇంట్రప్రెటేషన్ నుంచి ఒక్కో దానిలో 40 చొప్పున 200 ప్రశ్నలు ఉంటాయి. మార్కులను 200కి సరిచేశారు. కాలవ్యవధి రెండు గంటలు. ఈ కేడర్‌లో స్పెషలిస్ట్ అధికారులకూ ఇదే విధానంలో సింగిల్ ఎగ్జామ్. అయితే ప్రొఫెషనల్ నాలెడ్జ్, రీజనింగ్, ఫైనాన్షియల్ అవేర్‌నెస్, ఇంగ్లీష్/హిందీ, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ అండ్ డేటా ఇంట్రప్రెటేషన్ నుంచి ప్రశ్నలు వస్తాయి. పరీక్ష కాలవ్యవధి రెండున్నర గంటలు.

ఆఫీసర్ స్కేల్ - 3(సీనియర్ మేనేజర్)

కనీసం 50 శాతం అగ్రిగేట్ మార్కులతో ప్రొఫెషనల్ అంటే వ్యవసాయం, దాని అనుబంధ అంశాలు, మార్కెటింగ్, లా లో డిగ్రీ ఉండాలి. కనీసం అయిదేళ్ళ పని అనుభవం ఉండాలి. ఈ ఏడాది జూలై 1 నాటికి 21 - 40 సంవత్సరాల మధ్య ఉండాలి. 1980 జూలై 3కి ముందు, 1999 జూన్ 30(రెండు రోజులు కలిపి) తరవాత జన్మించి ఉండరాదు.
సింగిల్ ఎగ్జామ్ మాత్రమే ఉంటుంది. రీజనింగ్ కంప్యూటర్ నాలెడ్జ్, ఫైనాన్షియల్ అవేర్‌నెస్, హిందీ/ఇంగ్లీష్ భాష, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్ అండ్ డేటా ఇంట్రప్రెటేషన్ నుంచి ఒక్కో దానిలో 40 చొప్పున 200 ప్రశ్నలు ఉంటాయి. మార్కులను 200కి సరిచేశారు. కాలవ్యవధి రెండు గంటలు.

అదనపు సమాచారం

- తెలంగాణ రాష్ట్రంలో ఇంగ్లీష్, హిందీ, తెలుగు, ఉర్దూ మాధ్యమాల్లో ఆఫీస్ అసిస్టెంట్(మల్టీపర్పస్), ఆఫీసర్ స్కేల్ ఉన్న పోస్టులకు పేపర్ ఉంటుంది. అలాగే ఇతర పోస్టులకూ ఇంగ్లీష్ మినహా మిగిలిన టాపిక్స్‌కు సంబంధించిన ప్రశ్నలు ఇంగ్లీష్/ హిందీ మాధ్యమాల్లో ఇస్తారు.
- పోస్టు ఏదైనా పరీక్ష ఫీజు రూ.850. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, మాజీ సైనికులకు రూ.175. ఆఫీసర్ పోస్టుల్లో మాజీ సైనికులకు ఫీజులో మినహాయింపు లేదు.
- ఆఫీస్ అసిస్టెంట్(మల్టీపర్పస్) పోస్టులకు మెయిన్‌లో సాధించిన మార్కులు అధారంగా మెరిట్ ప్రకారం పోస్టింగ్ ఇస్తారు. మిగిలిన పోస్టులకు ఇంటర్వ్యూ కూడా ఉంటుంది.
- హైదరాబాద్, ఖమ్మం, వరంగల్, కరీంనగర్ పట్టణాల్లో ప్రిలిమనరీ ఎగ్జామ్ నిర్వహిస్తారు. మెయిన్ ఎగ్జామ్ అలాగే అధికారిక స్థాయిలోని సింగిల్ ఎగ్జామ్ మాత్రం హైదరాబాద్, కరీంనగర్‌లో మాత్రమే జరుపుతారు.

టీటీడీ దేవాలయాల్లో తోటమాలి ఉద్యోగాలు

తిరుమల తిరుపతి దేవస్థానం అనుభవజ్ఞులైన తోటమాలుల నుంచి దరఖాస్తులు కోరుతోంది. కడప జిల్లాలో ఉన్న టీటీడీ అనుబంధ దేవాలయాల్లో పనిచేసేందుకు వీరిని నియమిస్తారు. మొత్తం 47 ఖాళీలను ప్రకటించారు. 75 శాతం ఖాళీలను స్థానికులకు, మిగిలిన 25 శాతం ఖాళీలను రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలవారికి కేటాయించారు.

- అయిదోతరగతి చదివి తెలుగు రాయడం, చదవడంలో ప్రావీణ్యం, పూలమాలలు కట్టడంలో నేర్పరితనం ఉండాలి. తోటల పెంపకంలో కనీసం రెండేళ్ల అనుభవం తప్పనిసరి. 18 నుంచి 42 ఏళ్ల మధ్య వయసున్న హిందూ మతస్తులు దరఖాస్తు చేసుకోవచ్చు. రిజర్వుడు వర్గాలకు అయిదేళ్లు, దివ్యాంగులకు పదేళ్లు సడలింపు వర్తిస్తుంది.
- రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. ఎంపికైనవారికి రూ.13,000 నుంచి పేస్కేల్ ప్రారంభమవుతుంది. ఆసక్తిగలవారు తమ దరఖాస్తును కింది చిరునామాకు జూలై 20 లోపు అందేలా పంపుకోవాలి.

అర్హత, అనుభవం, కులం సంబంధిత ధృవ పత్రాలు సహా మూడు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటోలను దరఖాస్తుకు జతచేయాలి.

- చిరునామా: ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, తిరుమల తిరుపతి దేవస్థానం, కేటీ రోడ్డు, తిరుపతి
- వెబ్‌సైట్: www.tirumala.org

విశాఖ దత్తత సంస్థలో టీచర్లు



విశాఖపట్నంలోని జిల్లా స్త్రీ, శిశు సంరక్షణ సాధికారత సంస్థ ఆధ్వర్యంలోని ప్రత్యేక దత్తత సంస్థ, బాల సదనాల సెలెక్షన్ కమిటీ ఒప్పంద ప్రాతిపదికన కింది ఉద్యోగాల భర్తీకోసం స్థానిక మహిళల నుంచి దరఖాస్తులు కోరుతోంది.

- ఖాళీలు: 24
- ఉద్యోగాలు: ఆయా 3, ఎడ్యుకేటర్ (మేథ్స్ అండ్ సైన్స్ 4, ఇంగ్లీష్ అండ్ సోషల్ 3) ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ టీచర్ 5, మ్యూజిక్ టీచర్ 5, పీటీ ఇన్‌స్ట్రెక్టర్ కం యోగా టీచర్ 4
- ఖాళీలు ఉన్న బాల సదనాలు: మర్రిపాలెం, కశింకోట, నర్సీపట్నం, చింతపల్లి, పాడేరు, భీమునిపట్నం
- అర్హత: ఉద్యోగాన్ని అనుసరించి డిప్లొమా / డిగ్రీ / బీఎడ్ పూర్తిచేసి ఉండాలి.
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 10
- చిరునామా: పథక సంచాలకుల కార్యాలయం, జిల్లా మహిళా శిశు అభివృద్ధి సంస్థ, రెండవ అంతస్తు, సంక్షేమ భవన్, ఎంవీపీ కాలనీ, సెక్టార్ 9, విశాఖపట్నం - 530017
- వెబ్‌సైట్: visakhapatnam.ap.gov.in

మరికొన్ని జిల్లాల్లో దిక్సూచి

పారామెడికల్ పోస్టులు

ఏపీ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రుల్లో మరికొన్ని కాంట్రాక్టు నియామకాల నోటిఫికేషన్లు వెలువడ్డాయి. కృష్ణా, విశాఖపట్టణం, అనంతపురం, పశ్చిమ గోదావరి జిల్లాల్లో మొత్తం 355 పోస్టులను భర్తీ చేయనున్నారు. నర్సులు, ఫార్మాసిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్లను కాంట్రాక్ట్ ప్రాతిపదికన, మిగిలిన వారిని ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో నియమిస్తారు. కొవిడ్-19 ఆసుపత్రుల కోసం నిర్వహించిన ప్రత్యేక రిక్రూట్‌మెంట్‌లో ఎంపికై ప్రస్తుతం ఉద్యోగం చేస్తున్నవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ప్రతిభ, అనుభవం ఆధారంగా ఎంపిక ప్రక్రియ ఉంటుంది.



అర్హతలు

- నర్సులు: జనరల్ నర్సింగ్ అండ్ మిడ్‌వైఫరీ కోర్సు లేదా బీఎస్సీ (నర్సింగ్). ఆంధ్రప్రదేశ్ నర్సింగ్ కౌన్సిల్ గుర్తింపు తప్పనిసరి.
- ల్యాబ్ టెక్నీషియన్లు: పదోతరగతితోపాటు రెండేళ్ల డిప్లొమా (ఎంఎల్‌టీ) లేదా ఇంటర్ ఒకేషనల్ (ఎంఎల్‌టీ) కోర్సుతోపాటు ప్రభుత్వాసుపత్రుల్లో ఏడాది క్లినికల్ ట్రైనింగ్ పొంది ఉండాలి. బీఎస్సీ (ఎంఎల్‌టీ) / ఇంటర్ తరవాత ఏడాది ల్యాబ్ టెక్నీషియన్ కోర్సు చేసినవారు దరఖాస్తు చేసుకోవచ్చు. పీజీ డిప్లొమా (ఎంఎల్‌టీ / క్లినికల్ బయో కెమిస్ట్రీ) అభ్యర్థులు, డిప్లొమా (ట్రాన్స్‌ఫ్యూజన్ మెడికల్ టెక్నాలజీ) ఉత్తీర్ణులు కూడా అర్హులే. ఏపీ పారామెడికల్ బోర్డు గుర్తింపు తప్పనిసరి.
- ఫార్మాసిస్టులు: ఇంటర్‌తోపాటు డీఫార్మసీ / బీఫార్మసీ / ఎంఫార్మసీ; ఫార్మసీ కౌన్సిల్ గుర్తింపు అవసరం.
- బయో స్టాటిస్టీషియన్: స్టాటిస్టిక్స్ ప్రధాన సబ్జెక్టుగా బీఏ (మేథ్స్ / ఎకనామిక్స్) / బీఎస్సీ (మేథ్స్) లేదా బీఎస్సీ (స్టాటిస్టిక్స్).
- డేటా ఎంట్రీ ఆపరేటర్: ఏదైనా డిగ్రీతోపాటు పీజీ డిప్లొమా ఇన్ కంప్యూటర్ అప్లికేషన్స్ పూర్తిచేసి ఉండాలి.
- నర్సింగ్ ఆర్డర్లీలు: పదోతరగతి ఉత్తీర్ణతతోపాటు ఫస్ట్ ఎయిడ్ సర్టిఫికెట్ కోర్సు చేసి ఉండాలి.

జిల్లాల వారీగా వివరాలు

కృష్ణా జిల్లా

- మొత్తం ఖాళీలు 32. వీటిలో స్టాఫ్ నర్సులు 28, ల్యాబ్ టెక్నీషియన్ 1, గ్రేడ్-2 ఫార్మాసిస్టులు 3
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 6
- చిరునామా: జిల్లా వైద్య సేవల సమన్వయాధికారి కార్యాలయం, మచిలీపట్నం, కృష్ణా జిల్లా
- వెబ్‌సైట్: krishna.ap.gov.in

విశాఖపట్టణం జిల్లా

- మొత్తం ఖాళీలు 136. వీటిలో స్టాఫ్ నర్సులు 123, ల్యాబ్ టెక్నీషియన్ 1, గ్రేడ్-2 ఫార్మాసిస్టులు 12
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 15
- చిరునామా: డా. వి. లక్ష్మణరావు, జిల్లా వైద్య సేవల సమన్వయాధికారి కార్యాలయం, పెద వాల్తేరు, ప్రభుత్వ ఈఎన్‌టీ ఆసుపత్రి ఎదురుగా, విశాఖపట్నం
- వెబ్‌సైట్: visakhapatnam.ap.gov.in

అనంతపురం జిల్లా

- మొత్తం ఖాళీలు 96. వీటిలో స్టాఫ్ నర్సులు 92, గ్రేడ్-2 ఫార్మాసిస్టులు 4
- దరఖాస్తు ఫీజు: రూ.200
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 27
- జిల్లా వైద్య సేవల సమన్వయాధికారి, ఏపీవీవీపీ, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, అనంతపురం
- వెబ్‌సైట్: http://ananthapuram.ap.gov.in

పశ్చిమ గోదావరి జిల్లా

- మొత్తం ఖాళీలు 91. వీటిలో స్టాఫ్ నర్సులు 59, డేటా ఎంట్రీ ఆపరేటర్లు 19, బయో-స్టాటిస్టీషియన్ 1, నర్సింగ్ ఆర్డర్లీలు 12
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 9
- చిరునామా: డా. కె.శంకరరావు, జిల్లా వైద్య సేవల సమన్వయాధికారి, పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు
- వెబ్‌సైట్: www.westgodavari.org

భారత ప్రభుత్వ టంకశాల

భారత ప్రభుత్వ టంకశాల హైదరాబాద్‌లో ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. రిజర్వేషన్లతో కలుపుకొని 10 జూనియర్ ఆఫీస్ అసిస్టెంట్ ఉద్యోగాలు ఉన్నాయి. సూపర్‌వైజర్ ఆఫీషియల్ లాంగ్వేజ్ ఒక పోస్టు ఉంది. ఆగస్టు/సెప్టెంబర్‌లో రాత పరీక్ష ఉంటుంది. మొదటి పోస్టుకు అక్టోబర్/నవంబర్‌లో స్కిల్ టెస్ట్ ఉంటుంది. అర్హతలు, ఆసక్తి ఉన్న అభ్యర్థులు జూలై 31లోగా దరఖాస్తు చేసుకోవాలి.

వెబ్‌సైట్: https://igmhyderabad.spmcil.com/Interface/ JobOpenings.aspx?menue=5

జాబ్స్

ఎన్‌సిఇఆర్‌టి

నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎన్‌సిఇఆర్‌టి) అకడమిక్ పోస్టులకు ఆహ్వానం పలుకుతోంది. ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక ఉంటుంది. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఆగస్టు 3లోపు దరఖాస్తు చేసుకోవాలి. మొత్తం 266 ఖాళీలు ఉన్నాయి. వాటిలో 142 అసిస్టెంట్ ప్రొఫెసర్, 83 అసోసియేట్ ప్రొఫెసర్, 38 ప్రొఫెసర్, 2 అసిస్టెంట్ లైబ్రేరియన్, ఒక లైబ్రేరియన్ పోస్టులు ఉన్నాయి.

వెబ్‌సైట్: http://recruitment.ncert.gov.in/NCERTADVT171-2020.pdf

దిక్సూచి

అందరికీ విద్య

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఓపెన్ వర్సిటీ అడ్మిషన్ నోటిఫికేషన్



అందరికీ విద్య అన్న ఆశయంతో ఏర్పాటైన విశిష్ట సంస్థ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం. డిగ్రీ, డిప్లామా కోర్సులతో ఆరంభమైన ఈ సంస్థ, ఇబ్బడిముబ్బడిగా కోర్సులు పెంచుకుంది. రెండు తెలుగు రాష్ట్రాల్లో దూరవిద్యకు తిరుగులేని చిరునామాగా మారింది. రెండు రాష్ట్రాల్లో కలపి 213 స్టడీ సెంటర్లు, 23 రీజినల్ కోఆర్డినేషన్ సెంటర్లు ఉన్నాయి. ఇంటరాక్టివ్ లెర్నింగ్‌కు అనుకూలంగా తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ మాధ్యమాల్లో కోర్సు మెటీరియల్‌ను రూపొందించింది. స్టడీ మెటీరియల్, కాంటాక్ట్ తరగతులు, అసైన్‌మెంట్లు, సైన్స్ కోర్సులకు ప్రాక్టికల్స్, పరీక్షలు ఆధారంగా కోర్సు మొత్తం ఉంటుంది. ప్రస్తుతం ఈ విద్యా సంస్థ వివిధ కోర్సులకు నోటిఫికేషన్ విడుదల చేసింది.

సమాచారం

ఆఖరు తేదీ: జూలై 31
వెబ్‌సైట్: https://www.braouonline.in
హెల్ప్‌లైన్ నంబర్లు: 7382929570, 7382929580, 7382929590, 7382929600

బ్యాచిలర్స్ డిగ్రీ

బిఎ, బీకామ్, బీఎస్సీ కోర్సులను ఆఫర్ చేస్తోంది. రెండేళ్ళ ఇంటర్/మూడేళ్ళ పాలిటెక్నిక్ డిప్లొమా లేదా యూనివర్సిటీ నిర్వహించే ఎలిజిబిలిటీ టెస్ట్‌లో అర్హత సాధించిన వ్యక్తులు ఈ కోర్సులో చేరవచ్చు. ఏటా రూ.2000 ఫీజు కాగా సైన్స్ విద్యార్థులు ప్రాక్టికల్ ఫీజుగా సబ్జెక్టుకు రూ.1200 అదనంగా చెల్లించాల్సి ఉంటుంది.

పీజీ ప్రోగ్రామ్‌లు

- **ఎంబిఎ:** కనీసం 50 శాతం, రిజర్వ్‌డ్ వర్గాలు 45 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణులు కావాలి. తెలంగాణ/ ఏపీ నిర్వహించే ఐసెట్‌లో ర్యాంకు పొంది ఉండాలి. ఫీజు మొదటి ఏడాది ఏడాది రూ.10,150. రెండో ఏడాది రూ.10,000
- **ఎమ్మే జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్:** మొదటి ఏడాది రూ.6,200. రెండో ఏడాది రూ.6,000
- **ఎమ్మే ఎకనామిక్స్:** ఎకనామిక్స్ ఒక సబ్జెక్టుగా డిగ్రీ ఉత్తీర్ణత. బీకామ్, బిబిఎ, ఎంబిఎ, బిఇ/బిటెక్ ఉతీర్ణులు కూడా అర్హులే. - మొదటి ఏడాది రూ.4,400. రెండో ఏడాది రూ.4,200
- **ఎమ్మే హిస్టరీ**
- **ఎమ్మే పొలిటికల్ సైన్స్**
- **ఎమ్మే పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్**
- **ఎమ్మే సోషియాలజీ**
- **ఎమ్మే ఇంగ్లీష్**
- **ఎమ్మే తెలుగు**
- **హిందీ**
- **ఉర్దూ**

(పై కోర్సులన్నింటికీ ఫీజు మొదటి ఏడాది రూ.4,400 రెండో ఏడాది రూ.4,200. ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులు అర్హులు. తెలుగు, హిందీ, ఉర్దూ కోర్సులకు సదరు భాష సెకెండ్ లాంగ్వేజ్‌గా డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. సంబంధిత గుర్తింపు సంస్థల నుంచి డిగ్రీతో సమానమైన కోర్సు అయినా చేసి ఉండాలి.)

- **ఎంకామ్:** బీకామ్/ బిబిఎ/ బిబిఎ/ బిఎ(కామర్స్) ఉత్తీర్ణులు - మొదటి ఏడాది రూ.5,000, రెండో ఏడాది రూ.4,800
- **ఎమ్మెస్సీ మేథమెటిక్స్/అప్లయిడ్ మేథమెటిక్స్:** - మేథ్స్ ఒక సబ్జెక్టుగా డిగ్రీ/ బిఇ/ బిటెక్ ఉత్తీర్ణులు - మొదటి ఏడాది రూ.4,700, రెండో ఏడాది రూ.4,200
- **ఎమ్మెస్సీ సైకాలజీ:** మొదటి ఏడాది రూ.7,400, రెండో ఏడాది రూ.7,200
- **ఎమ్మెస్సీ బోటనీ:** బోటనీ ఒక సబ్జెక్టుగా డిగ్రీ ఉత్తీర్ణులు - మొదటి ఏడాది రూ.12,600, రెండో ఏడాది రూ.12,000
- **ఎమ్మెస్సీ కెమిస్ట్రీ:** కెమిస్ట్రీ ఒక సబ్జెక్టుగా డిగ్రీ ఉత్తీర్ణులు - మొదటి ఏడాది రూ.15,000, రెండో ఏడాది రూ.14,400
- **ఎమ్మెస్సీ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్:** సైన్స్‌లో డిగ్రీ ఉత్తీర్ణులు - మొదటి ఏడాది రూ.12,600, రెండో ఏడాది రూ.12,000
- **ఎమ్మెస్సీ ఫిజిక్స్:** ఫిజిక్స్ ఒక సబ్జెక్టుగా డిగ్రీ ఉత్తీర్ణులు - మొదటి ఏడాది రూ.12,600, రెండో ఏడాది రూ.12,000
- **ఎమ్మెస్సీ జువాలజీ:** జువాలజీ ఒక సబ్జెక్టుగా డిగ్రీ ఉత్తీర్ణులు - మొదటి ఏడాది రూ.12,600, రెండో ఏడాది రూ.12,000

మెజారిటీ కోర్సులకు సంబంధిత సబ్జెక్టులో డిగ్రీ ఉత్తీర్ణులు అర్హులు

- **ఎంఎల్ఐఎస్సీ:** ఫీజు రూ.6,900
- **బిఎల్ఐఎస్సీ:** రూ.3,200

పీజీ డిప్లామాలు

- మార్కెటింగ్ మేనేజ్‌మెంట్
- బిజినెస్ ఫైనాన్స్
- ఎన్విరాన్‌మెంటల్ స్టడీస్
- రైటింగ్ ఫర్ మాస్ మీడియా ఇన్ తెలుగు
- హ్యూమన్ రైట్స్ రూ.2,500
- కల్చర్ అండ్ హెరిటేజ్ టూరిజం రూ.3,800
- ఉమన్స్ స్టడీస్ రూ.2,500

(డిగ్రీ ఉత్తీర్ణులు ఈ డిప్లామాలు చేయవచ్చు. ఆ మూడింటికీ మినహా, మిగిలిన వాటికి ఫీజు రూ.3,200)

సర్టిఫికెట్ కోర్సులు

- ఫుడ్ అండ్ న్యూట్రిషన్ - రూ.1,000
- లిట్రసీ అండ్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ రూ.1,500
- ఎన్‌జీవోస్ మేనేజ్‌మెంట్ రూ.1,500
- ఎర్లీ చైల్డ్‌హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ రూ.1,500



నవ్య | చిత్రజ్యోతి

మూవీ లవ్ ట్రాక్

ఉద్యోగాలు

కడప ఆరోగ్య శాఖలో పోస్టులు

కడప జిల్లా ఆరోగ్య శాఖ - ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు కాంట్రాక్టు ప్రాతిపదికన కింది ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- అభ్యర్థులు కొవిడ్-19, హెచ్ఐవీ / ఎయిడ్స్ వైరల్ లోడ్ టెస్టింగ్ మెషీన్‌పై పనిచేయాల్సి ఉంటుంది.
- **ఖాళీలు:** 2
- ఉద్యోగాలు: టెక్నికల్ ఆఫీసర్ 1, ల్యాబ్ టెక్నీషియన్ 1
- అర్హత: టెక్నికల్ ఆఫీసర్ పోస్టుకు ఎంఎస్సీ (మెడికల్ వైరాలజీ / మైక్రోబయాలజీ / బయోటెక్నాలజీ) ఉత్తీర్ణులై ఉండాలి. మాలెక్యులర్ డయాగ్నస్టిక్ ల్యాబొరేటరీలో కనీసం రెండేళ్లు పనిచేసిన అనుభవం ఉండాలి. నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్ ఫర్ టెస్టింగ్ అండ్ కాలిబ్రేషన్ ల్యాబొరేటరీస్‌లో పనిచేసినవారికి ప్రాధాన్యం ఉంటుంది. ల్యాబ్ టెక్నీషియన్‌కు బీఎస్సీ (బయోటెక్నాలజీ) / డిగ్రీ (మెడికల్ ల్యాబొరేటరీ టెక్నాలజీ) / డీఎంఎల్‌టీ పూర్తిచేసి ఉండాలి. మాలెక్యులర్ డయాగ్నస్టిక్ ల్యాబొరేటరీలో పనిచేసిన అనుభవం తప్పనిసరి.
- వేతనం: టెక్నికల్ ఆఫీసర్‌కు రూ.30,000 ల్యాబ్ టెక్నీషియన్‌కు రూ.20,000
- ఎంపిక: అకడమిక్ ప్రతిభ, అనుభవం ద్వారా
- వెయిటేజీ: అర్హత పరీక్షకు 90 శాతం ల్యాబ్ అనుభవానికి ఏడాదికి 1 శాతం చొప్పున గరిష్ఠంగా 10 శాతం వెయిటేజీ ఇస్తారు.
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 8
- చిరునామా: అడిషనల్ డీఎంహెచ్ఓ (ఏ&ఎల్), సెకండ్ ఫ్లోర్, ఇక్బాల్ రైస్ మిల్లు ఎదురుగా, ఐటీఐ సర్కిల్ వద్ద, అక్కాయపల్లి, కడప - 516003.
- వెబ్‌సైట్: kadapa.ap.gov.in

ఎన్జీ రంగా వర్సిటీ

ఆచార్య ఎన్జీ రంగా అగ్రికల్చరల్ యూనివర్సిటీ ఆధ్వర్యంలోని మడకశిర అగ్రికల్చరల్ పాలిటెక్నిక్ తాత్కాలిక ప్రాతిపదికన బోధనా సిబ్బంది నియామకానికి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.

- **ఖాళీలు: 4**
- ఉద్యోగాలు: టీచింగ్ అసోసియేట్లు 3, టీచింగ్ అసిస్టెంట్ 1
- అర్హత: అసోసియేట్‌కు ఎంఎస్సీ (అగ్రికల్చర్), అసిస్టెంట్‌కు బీఎస్సీ (అగ్రికల్చర్) పూర్తిచేసి ఉండాలి.
- వేతనం: అసోసియేట్‌కు రూ.27,000 అసిస్టెంట్‌కు రూ.23,000
- ఇంటర్వ్యూ తేదీ: జూలై 13
- వెబ్‌సైట్: angrau.ac.in/

విశాఖ ఎంఎస్ఎంఈలో ఉపాధి కోర్సులు

దిక్సూచి



పారిశ్రామిక అవసరాలకు తగ్గట్టుగా నిపుణులను తయారుచేయడంలో సూక్ష్మ, చిన్న, మధ్యతరహా సంస్థ (ఎంఎస్ఎంఈ)లు ముందువరసలో నిలుస్తున్నాయి. యువతకు స్వయం ఉపాధి అవకాశాలను కల్పించి ఇంజనీరింగ్ విభాగాల్లో పరిశోధనలకు సహకరించేలా విభిన్న కోర్సులను అందిస్తున్నాయి. వీటికి ఏఐసీటీఈ గుర్తింపు కూడా ఉంది. ఈ కోవలోనే విశాఖపట్నం ఎంఎస్ఎంఈ టెక్నాలజీ సెంటర్ పలు నైపుణ్యాభివృద్ధి (స్కిల్ డెవలప్‌మెంట్) కోర్సులను నిర్వహిస్తోంది. తాజాగా ఫుల్‌టైం అడ్వాన్స్‌డ్ డిప్లామా కోర్సులకు ప్రకటన విడుదల చేసింది. ఈ కోర్సులను నిర్ణీత సమయంలో పూర్తిచేసినవారికి క్యాంపస్ ఇంటర్వ్యూల ద్వారా ఉద్యోగ అవకాశాలను కల్పిస్తారు. నామ మాత్రపు ఫీజుతో పూర్తయ్యే ఈ ఉపాధి కోర్సుల వివరాలు తెలుసుకుందాం....

అడ్వాన్స్‌డ్ డిప్లామా ఇన్ డై అండ్ మౌల్డ్ మేకింగ్

- ఈ కోర్సులో 60 సీట్లు ఉన్నాయి.
- కోర్సు వ్యవధి నాలుగేళ్లు.

అడ్వాన్స్‌డ్ డిప్లామా ఇన్ మెకట్రానిక్స్ అండ్ ఇండస్ట్రియల్ ఆటోమేషన్

- ఈ కోర్సులో కూడా 60 సీట్లు ఉన్నాయి.
- కోర్సు వ్యవధి మూడేళ్లు
- **అర్హత:** సైన్స్, మేథమెటిక్స్ ప్రధాన సబ్జెక్టులుగా పదోతరగతి లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి. కనీసం 50 శాతం మార్కులు రావాలి. రిజర్వుడు వర్గాలవారికి 40 శాతం సరిపోతుంది.
- **వయసు:** జూలై 1 నాటికి 15 నుంచి 19 ఏళ్ల మధ్య వయసు ఉండాలి. ఎస్సీ, ఎస్టీలకు మూడేళ్ల సడలింపు వర్తిస్తుంది.
- **ఎంపిక:** అభ్యర్థులను ఆన్‌లైన్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ లేదా పదో తరగతి మార్కుల ఆధారంగా ఎంపిక చేస్తారు. పరీక్ష పదోతరగతి స్థాయిలో ఉంటుంది.
- **కోర్సు ఫీజు వివరాలు:** సెమిస్టర్‌కు రూ.20,000 చొప్పున ఏడాదికి రూ.40,000 ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు ఫీజు చెల్లించనవసరం లేదు. భోజన, వసతి సదుపాయాలను బాలురకు, బాలికలకు విడివిడిగా కల్పిస్తారు.

వివరాలకు సంప్రదించాల్సిన ఈమెయిల్: msmetctrng@gmail.com

ముఖ్య సమాచారం

- దరఖాస్తు ఫీజు: రూ.500 (ఎస్సీ / ఎస్టీలకు రూ.250)
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 31
- ఆన్‌లైన్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ తేదీ: ఆగస్టు 2
- ఫలితాలు విడుదల: ఆగస్టు 5న
- అడ్మిషన్, కౌన్సిలింగ్: ఆగస్టు7 నుంచి 10 వరకు
- తరగతులు ప్రారంభం: ఆగస్టు 17 నుంచి
- చిరునామా: ఎంఎస్ఎంఈ టెక్నాలజీ సెంటర్, ప్లాట్ నెం. 6, ఐసీ - పుడి, అచ్యుతపురం, విశాఖపట్నం, ఏపీ 531011.

ఎంసీఏ ప్రోగ్రామ్

ఇందిరాగాంధీ డిల్లీ టెక్నికల్ యూనివర్సిటీ ఫర్ విమెన్ మాస్టర్ ఆఫ్ కంప్యూటర్ అప్లికేషన్ (ఎంసీఏ) ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

- అర్హత: మేథమెటిక్స్ ప్రధాన సబ్జెక్టుగా ఇంటర్ ఉత్తీర్ణతతోపాటు 60 శాతం మార్కులతో ఏదైనా డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. బీసీఏ / బీఐటీ / బీఐఎస్ అభ్యర్థులు కూడా దరఖాస్తుకు అర్హులే.
- ఎంపిక: ప్రవేశ పరీక్ష, కౌన్సిలింగ్ ద్వారా
- ప్రవేశ పరీక్ష తేదీ: జూలై 19
- దరఖాస్తు ఫీజు: రూ.1000
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 10
- వెబ్‌సైట్: www.igdtuw.ac.in

మెటీరియల్ సైన్స్‌లో పీజీ డిప్లామా

బెంగళూరులోని జవహర్‌లాల్ నెహ్రూ సెంటర్ ఫర్ అడ్వాన్స్‌డ్ సైంటిఫిక్ రీసెర్చ్ - పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లామా ఇన్ మెటీరియల్ సైన్స్ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

- అర్హత: ఎమ్మెస్సీ ఉత్తీర్ణులై ఉండాలి.
- కోర్సు వ్యవధి: ఏడాది (రెండు సెమిస్టర్లు)
- ఎంపిక: షార్ట్‌లిస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
- ఈ మెయిల్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 13
- ఇంటర్వ్యూ: జూలై 20
- ఎంపికైన అభ్యర్థుల జాబితా విడుదల: జూలై 24
- ఈ మెయిల్: admissions@jncasr.ac.in
- వెబ్‌సైట్: www.jncasr.ac.in



ఎంటర్‌టైన్‌మెంట్

దిక్సూచి

నవంబరులో సిఎ పరీక్షలు

కరోనాతో వాయిదా పడుతూ వస్తున్న సిఎ మే/జూలై పరీక్షను ద ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా(ఐసిఎఐ) పూర్తిగా రద్దు చేసింది. నవంబర్ సెషన్‌తో కలిపేసింది. మే 3 నుంచి జరగాల్సిన పరీక్షలను మొదట వాయిదా వేసింది. జూలై 29 - ఆగస్టు 16 మధ్య నిర్వహించాలని నిర్ణయించింది. అయితే ప్రస్తుతం మే విడత పరీక్షలను పూర్తిగా రద్దు చేసింది. నవంబర్ విడత పరీక్షలతో కలిపి ఉమ్మడిగా చేపట్టనుంది. మే పరీక్ష రాసేందుకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఫీజు చెల్లింపు సహా అన్ని ప్రయోజనాలను కల్పిస్తుంది. పరిస్థితులు అన్నీ అనుకూలిస్తే నవంబర్ 1 నుంచి రెండు సెషన్లకు కలిపి పరీక్షలు నిర్వహిస్తుంది. దీని ప్రకారం మళ్ళీ గ్రూపు నుంచి ఎగ్జామ్ సెంటర్ వరకు అన్నింటినీ మార్చుకునే స్వేచ్ఛను విద్యార్థులకు కల్పిస్తోంది.

వెబ్‌సైట్:
https://www.icai.org/post/important-announcement-for-may-2020-examinations

మెయిల్: may2020exam@icai.in

నేషనల్ లా వర్సిటీ

ఢిల్లీలోని నేషనల్ లా యూనివర్సిటీ డిగ్రీ, పీజీ, పిహెచ్‌డి ప్రోగ్రామ్‌లకు నోటిఫికేషన్ విడుదల చేసింది.

- **బిఎ ఎల్ఎల్‌బి(ఆనర్స్):** అయిదేళ్ళ ప్రోగ్రామ్. 80 సీట్లు ఉన్నాయి. వీటిలో 70 సీట్లను ఆలిండియా లా ఎంట్రెన్స్ టెస్ట్ ఆధారంగా నింపుతారు. కనీసం 50 శాతం మార్కులతో ఇంటర్ ఉత్తీర్ణులు అర్హులు.
- **ఎల్ఎల్ఎం:** ఒక ఏడాది ప్రోగ్రామ్. 80 సీట్లు ఉన్నాయి. వీటిలో 70 సీట్లను ఆలిండియా లా ఎంట్రెన్స్ టెస్ట్ ఆధారంగా నింపుతారు. ఎల్ఎల్‌బి ఉత్తీర్ణులు అర్హులు.
- **పిహెచ్‌డి:** 10 సీట్లు ఉన్నాయి. వీటిలో 8 సీట్లను ఆలిండియా లా ఎంట్రెన్స్ టెస్ట్ ఆధారంగా నింపుతారు. ఎల్ఎల్ఎం ఉత్తీర్ణులు అర్హులు.

ఆలిండియా లా ఎంట్రెన్స్ టెస్ట్ ఆగస్టు 18న ఉదయం 11 నుంచి పన్నెండున్నర గంటల వరకు ఉంటుంది. ఆసక్తి ఉన్న అభ్యర్థుల జూలై 7 లోగా దరఖాస్తులను పంపుకోవాలి.

వెబ్‌సైట్:
https://nludelhi.ac.in/download/ailet-2020/Revised%20Admission%20Notification%20July%202020.pdf

ఎంటర్‌టైన్‌మెంట్‌కు చిన్న, పెద్ద తారతమ్యం లేదు. లిట్రసీతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కర్నీ అలరించే రంగం ఇది. సృజనాత్మకతకు తోడు తమకు నచ్చిన విధంగా ఎదగాలని అనుకునే వ్యక్తులకు ఈ రంగం చాలా బాగా నప్పుతుంది. ఈ రంగంలో కెరీర్ ఎలా ఉందో చూద్దాం.



ఇంటర్ తరవాత

బ్యూటికేర్

భారతదేశంలో ప్రస్తుతం అందంపై జరుగుతున్న వ్యాపారం తెలియని కాదు. పనిచేస్తున్న మహిళలైతే తమ ఆదాయంలో ఎంతో కొంత అందంగా ఉండటం కోసం వెచ్చిస్తున్నారు. ఈ రంగంలో వెళ్లాలనుకునేవారికి వయసుకు సంబంధించిన ఎలాంటి నిబంధనలూ లేకపోవడం ఒక లాభం. బ్యూటీ రంగంలో ఆరంభంలో పదివేల నుంచి వేతనాలు లభిస్తాయి. రాష్ట్రంలో పేరొందిన చాలా సంస్థలు బ్యూటీకి సంబంధించిన కోర్సులు



ఆఫర్ చేస్తున్నాయి. హైదరాబాద్‌లోని అనూస్ సంస్థ మాత్రం జెఎన్‌టియుతో కలిసి బ్యూటీ కేర్‌లో పలు డిగ్రీ, డిప్లొమాలను అందిస్తోంది. దీంతో అనూస్ సర్టిఫికెట్ ఇతర డిగ్రీ సర్టిఫికెట్‌ల మాదిరిగానే ప్రభుత్వ గుర్తింపు పొందింది.

మోడలింగ్

ఆకర్షణీయ రూపం ఉన్న స్త్రీ, పురుషులు ఈ రంగంలోకి వెళ్లవచ్చు. అయితే ఇది స్త్రీల ఆధిపత్యంగల రంగం 'నిర్దిష్టమైన ప్రమాణాలు' ఉన్న వారు మాత్రమే ఇందులో రాణించగలుగుతారు. టీవీ మోడలింగ్, ప్రింట్ మోడలింగ్, షోరూమ్ మోడలింగ్, ర్యాంప్ మోడలింగ్, అడ్వర్టైజింగ్ మోడలింగ్ మొదలైనవి ఇందులోని బ్రాంచ్‌లుగా చెప్పుకోవచ్చు. దేశంలోని పలు మోడలింగ్ ఏజెన్సీలు సంబంధిత అంశాల్లో మెలకువలను బోధిస్తున్నాయి.

యానిమేషన్ కోర్సులు

కార్టూన్, కుంగ్‌ఫూ పాండా, ఐస్‌ఏజ్, మాన్‌స్టర్స్ తదితర యానిమేషన్ సినిమాలను పిల్లలే కాదు పెద్దలు కూడా మర్చి పోలేరు. 'జంగిల్ బుక్' అయితే అందరినీ ఆకట్టుకుని కలెక్షన్ల వర్షం కురిపించింది. ఈ రంగంలోకి వెళ్లాలనుకునేవారు యానిమేషన్‌లో డిగ్రీ లేదా డిప్లొమా సంపాదిస్తే బెటర్. హైదరాబాద్‌లోని జెఎన్ఎఎఫ్ఎయు ఫైనార్ట్స్‌లో బిఎఫ్ఏ యానిమేషన్ కోర్సు ఉంది. ఇంటర్ పూర్తిచేసిన వారు దీనికి అర్హులు. ఆప్టెక్ ఎరీనా, హైదరాబాద్‌లోని యూడి స్కూల్ ఆఫ్ యానిమేషన్ 'డైవర్సిటీ ఆఫ్ ఇండియా యానిమేషన్' పేరుతో స్కాలర్‌షిప్‌లు ఇస్తున్నాయి. ఒక్క యానిమేషన్ సినిమా నిర్మిస్తే కనీసం 500 మంది యానిమేటర్లు కావాల్సి ఉంటుంది. అంటే కార్టూన్ ఎపిసోడ్లు, సినిమాలు రెగ్యులర్‌గా ఉంటే ఎన్ని అవకాశాలు ఉంటాయో ఊహించుకోవచ్చు. ట్రైనీ స్థాయిలో రూ.10,000 నుంచి మొదలయ్యే జీతం అనుభవాన్ని బట్టి రూ.40,000 నుంచి రూ.50,000 వరకు ఉంటుంది. హైదరాబాద్‌లోని చాలా స్టూడియోల్లో ఫౌండేషన్, బేసిక్, అడ్వాన్స్‌డ్ కోర్సులు ఉన్నాయి. కాలపరిమితి ఎనిమిది నెలల నుంచి మొదలవుతాయి. హైదరాబాద్‌లోని 'జికా'లో కూడా యానిమేషన్ కోర్సులు ఉన్నాయి. ఇందులో రెండేళ్ల కాలపరిమితిగల క్లాసికల్ యానిమేషన్, డిజిటల్ యానిమేషన్ కోర్సులు ఉన్నాయి.



ఫిల్మ్ మేకింగ్

ప్రొడక్షన్ మేనేజర్, ప్రొడక్షన్ అసిస్టెంట్, రీసెర్చర్స్, అసిస్టెంట్ డైరెక్టర్, డైరెక్టర్, లైటింగ్/కెమెరామన్, సౌండ్ ప్రొఫెషనల్స్, ఎడిటర్.

ముఖ్యమైన సంస్థలు

- ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా, పుణె, (www.ftiindia.org, www.ftiindia.com) మూడేళ్ల కోర్సును అందిస్తోంది.
- 'సత్యజిత్ రే ఫిల్మ్ అండ్ టీవి ఇన్‌స్టిట్యూట్, ఏషియన్ అకాడమీ ఆఫ్ ఫిల్మ్ అండ్ టెలివిజన్ (www.aaft.com) మొదలైన సంస్థలు సినిమా రంగానికి సంబంధించిన పలు కోర్సులను అందిస్తాయి.
- ఉస్మానియా యూనివర్సిటీలో డిప్లొమా ఇన్ థియేటర్ ఆర్ట్స్, ఆంధ్రా యూనివర్సిటీలో రెండేళ్ల డిప్లొమా ఇన్ యాక్టింగ్, రెండేళ్ల డిప్లొమా ఇన్ ప్లే రైటింగ్(పార్ట్‌టైమ్), రెండేళ్ల డిప్లొమా ఇన్ ప్లే డైరెక్షన్(పార్ట్ టైమ్), తెలుగు యూనివర్సిటీలో రెండేళ్ల థియేటర్ ఆర్ట్స్ కోర్సు, శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీలో ఒక సంవత్సరం డిప్లొమా ఇన్ మ్యూజిక్ అండ్ థియేటర్ ఆర్ట్స్, ఒక సంవత్సరం పీజీ డిప్లొమా ఇన్ ఫోక్లోర్ అండ్ పర్‌ఫార్మింగ్ ఆర్ట్స్ కోర్సులు ఉన్నాయి. మ్యూజిక్‌లో కూడా పైన పేర్కొన్న యూనివర్సిటీలతోపాటు సెంట్రల్ యూనివర్సిటీ అవకాశాలను అందిస్తోంది.
- హైదరాబాద్‌లో అన్నపూర్ణ, రామానాయుడు, ప్రసాద్ స్టూడియోలో కూడా డిగ్రీ, పీజీ కోర్సులు ఉన్నాయి.

సాక్షి భవిత
సోమవారం నుంచి శుక్రవారం వరకు
స్పర్ధయా వర్ధతే విద్య
కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన ఈ- మెయిల్ sakshieducation@gmail.com
సోమవారం 6-7-2020



బ్యాంక్ జాబ్స్

» ఐబీపీఎస్ ఆర్ఆర్‌బీ-2020 నోటిఫికేషన్ విడుదల » 43 గ్రామీణ బ్యాంకుల్లో మొత్తం 9,638 పోస్టుల భర్తీ » ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేది: 21.07.2020

పల్లె బ్యాంకుల్లో కొలువుల మేళా..!

బ్యాంకింగ్ కొలువులే లక్ష్యంగా ఎదురుచూస్తున్న అభ్యర్థులకు తీపి కబురు. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బ్యాంకింగ్ పర్సనల్ సెలక్షన్(ఐబీపీఎస్).. ఆర్ఆర్‌బీ (రీజనల్ రూరల్ బ్యాంక్)-2020 నోటిఫికేషన్ విడుదల చేసింది. దేశవ్యాప్తంగా ఉన్న 43 గ్రామీణ బ్యాంకుల్లో మొత్తం 9638 పోస్టులను భర్తీ చేయనుంది. గ్రూప్-ఏ ఆఫీసర్స్ (స్కేల్-1,2,3).. అలాగే గ్రూప్-బీ కేటగిరీ ఆఫీస్ అసిస్టెంట్(మల్టీపర్పస్) పోస్టులకు నియామక ప్రక్రియ చేపట్టనుంది. బ్యాంక్ ఉద్యోగాల పట్ల యువతలో ఎనలేని క్రేజ్. సమాజంలో హోదాతోపాటు ఆకర్షణీయ జీతభత్యాలు ఉండటమే ఇందుకు కారణం. పల్లె బ్యాంకుల్లో నియామకాలకు ఐబీపీఎస్ నోటిఫికేషన్ విడుదల చేసిన నేపథ్యంలో... భర్తీ చేసే పోస్టులు.. అర్హతలు.. ఎంపిక ప్రక్రియ.. పరీక్ష విధానం గురించి తెలుసుకుందాం..

రీజనల్ రూరల్ బ్యాంక్ (ఆర్ఆర్‌బీ)లు

ఐబీపీఎస్ ఆర్ఆర్‌బీ 2020 నోటిఫికేషన్ ద్వారా నాలుగు వేర్వేరు రకాలు పోస్టులు భర్తీ చేయనున్నారు. అవి.. ఆఫీసర్ స్కేల్-1(అసిస్టెంట్ మేనేజర్),ఆఫీసర్ స్కేల్-2 (జనరల్ బ్యాంకింగ్ సర్వీస్ అండ్ స్పెషలిస్ట్ ఆఫీసర్), ఆఫీసర్ స్కేల్-3(సీనియర్ మేనేజర్), ఆఫీస్ అసిస్టెంట్ (మల్టీపర్పస్)

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 9,638
- **తెలుగు రాష్ట్రాల్లోని బ్యాంకులు:** ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్(తెలంగాణ), ఆంధ్రా ప్రగతి గ్రామీణ బ్యాంక్(ఆంధ్ర ప్రదేశ్), చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంక్(ఆంధ్రప్రదేశ్), సప్తగిరి గ్రామీణ బ్యాంక్(ఆంధ్రప్రదేశ్), తెలంగాణ గ్రామీణ బ్యాంక్(తెలంగాణ).
- **అర్హతలు, పరీక్ష విధానం:** ఐబీపీఎస్ భర్తీ చేయనున్న గ్రూప్-ఏ ఆఫీసర్స్, గ్రూప్-బీ - ఆఫీస్ అసిస్టెంట్(మల్టీ పర్పస్) పోస్టులకు విద్యార్హతలు, ఎంపిక వేర్వేరుగా ఉన్నాయి.

ఎంపిక ప్రక్రియ

- ఐబీపీఎస్ ఆర్ఆర్‌బీ పోస్టులకు సంబంధించి మొత్తం మూడు దశల్లో నిర్వహించే ప్రిలిమ్స్, మెయిన్, ఇంటర్వ్యూల్లో అర్హత సాధించిన వారిని తుది ఎంపిక చేసి ఉద్యోగావకాశాలను కల్పిస్తారు. ఈ పోస్టుల్లో స్కేల్-1 పోస్టులకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ప్రిలిమ్స్, మెయిన్, ఇంటర్వ్యూలను నిర్వహించి తుది ఎంపిక చేస్తారు.
- ఆఫీస్ అసిస్టెంట్ పోస్టులకు ప్రిలిమ్స్, మెయిన్ ఉంటాయి. వీటికి ఇంటర్వ్యూ ఉండదు.
- ఆఫీసర్ స్కేల్-2, స్కేల్-3 అభ్యర్థులకు మాత్రం సింగిల్ ఎగ్జామ్, ఇంటర్వ్యూలను నిర్వహించి తుది ఎంపిక చేస్తారు.

ఆఫీసర్ స్కేల్-1 (అసిస్టెంట్ మేనేజర్)

- ప్రభుత్వ గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి ఏదైనా బ్యాచిలర్ డిగ్రీ ఉత్తీర్ణత. వయసు 18-30 ఏళ్ల మధ్య ఉండాలి.
- **ప్రాధాన్యత:** వ్యవసాయ, అనుబంధ కోర్సులైన అగ్రిలకల్చర్, హార్టికల్చర్, ఫారెస్ట్రీ, యానిమల్ హస్బెండరీ, వెటర్నరీ సైన్స్, అగ్రికల్చర్ ఇంజనీరింగ్, అగ్రికల్చర్ మార్కెటింగ్ అండ్ కో-ఆపరేషన్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, మేనేజ్‌మెంట్, లా, ఎకనామిక్స్, అకౌంటిన్స్‌లో డిగ్రీ పూర్తిచేసిన వారికి ప్రాధాన్యత ఉంటుంది.
- **పరీక్ష విధానం:** ఆఫీసర్ స్కేల్-1 ప్రిలిమ్స్, మెయిన్ రెండూ పరీక్షలు ఆన్‌లైన్ విధానం(కంప్యూటర్ బేస్డ్ టెస్ట్)లోనే నిర్వహిస్తారు. ప్రిలిమ్స్‌లో మొత్తం 80 ప్రశ్నలకుగాను 80 మార్కులు కేటాయిస్తారు. పరీక్ష సమయం 45 నిమిషాలు. ప్రిలిమ్స్‌లో రీజనింగ్ 40 ప్రశ్నలు-40 మార్కులు, క్వాంటిటేటివ్ అప్టిట్యూడ్ 40 ప్రశ్నలు-40 మార్కులకు ఉం టుంది.
- మెయిన్ పరీక్షను మొత్తం 200 ప్రశ్నలకు 200 మార్కులకు నిర్వహిస్తారు. పరీక్ష సమయం రెండు గంటలు. ఇందులో రీజనింగ్ 40 ప్రశ్నలు-50 మార్కులు, కంప్యూటర్ నాలెడ్జ్ 40 ప్రశ్నలు-20 మార్కులు, జనరల్ అవేర్‌నెస్ 40 ప్రశ్నలు-40 మార్కులు, ఇంగ్లిష్ లాంగ్వేజ్ 40 ప్రశ్నలు-40 మార్కులు, క్వాంటిటేటివ్ అప్టిట్యూడ్ 40 ప్రశ్నలు-50 మార్కులకు పరీక్ష జరుగుతుంది.

ఆఫీసర్ స్కేల్-2

- ఆఫీసర్ స్కేల్-2 విభాగంలో రెండు రకాల పోస్టులు ఉన్నాయి. అవి.. జనరల్ బ్యాంకింగ్ ఆఫీసర్(మేనేజర్), స్పెషలిస్ట్ కేడర్. ఇందులో ఉద్యోగాన్ని బట్టి విద్యార్హతలు ప్రత్యేకంగా ఉన్నాయి.

జనరల్ బ్యాంకింగ్ ఆఫీసర్ (మేనేజర్)

- ప్రభుత్వ గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి బ్యాచిలర్ డిగ్రీ లేదా తత్సమాన విద్యార్హత 50శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉండాలి. అలాగే బ్యాంక్ లేదా ఫైనాన్షియల్ సంస్థల్లో రెండేళ్ల పాటు ఆఫీసర్ హోదాలో పని చేసినవారై ఉండాలి.
- **జనరల్ బ్యాంకింగ్ పరీక్ష విధానం:**
  మెయిన్స్ (సింగిల్ ఎగ్జామ్): ఆఫీసర్స్ స్కేల్-2 పోస్టులకు ప్రిలిమ్స్ ఉండదు. ఒకటే సింగిల్ ఎగ్జామ్(మెయిన్) ఉంటుంది.ఈ పరీక్ష మొత్తం 200 ప్రశ్నలకు గాను 200మార్కులకు నిర్వహిస్తారు. పరీక్ష కాలవ్యవధి రెండు గంటలు. ఇందులో రీజనింగ్ 40ప్రశ్నలు-50 మార్కులు, కంప్యూటర్ నాలెడ్జ్ 40 ప్రశ్నలు-20 మార్కులు, ఫైనాన్షియల్ అవేర్‌నెస్ 40 ప్రశ్నలు -40 మార్కులు, ఇంగ్లిష్ లాంగ్వేజ్ 40 ప్రశ్నలు -40 మార్కులు, క్వాంటిటేటివ్ అప్టిట్యూడ్ 40 ప్రశ్నలు-50 మార్కులకు పరీక్ష జరుగుతుంది.

ఆఫీసర్ స్కేల్-2.. స్పెషలిస్ట్ క్యాడర్

- **ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఆఫీసర్:** ప్రభుత్వ గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి ఎలక్ట్రానిక్స్/కమ్యూనికేషన్స్/కంప్యూటర్‌సైన్స్/ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ లేదా తత్సమాన విద్యార్హతలో 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉండాలి. అలాగే సంబంధిత విభాగంలో ఏడాది పాటు పనిచేసిన అనుభవం ఉండాలి.
- **చార్టర్డ్ అకౌంటెంట్(సీఏ):** ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టెర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా నుంచి సర్టిఫైడ్ ఆసోసియేట్(సీఏ) అర్హతను సాధించి ఏడాది పాటు చార్టెర్డ్ అకౌంటెంట్‌గా పనిచేసిన అనుభవం ఉండాలి.
- **లా ఆఫీసర్:** గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి లా డిగ్రీ లేదా తత్సమాన విద్యార్హతలో 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించి ఉండాలి. అలాగే రెండేళ్ల పాటు లాయర్‌గా పనిచేసిన అనుభవం లేదా బ్యాంకుల్లో లా ఆఫీసర్‌గా పనిచేసిన అనుభవం ఉండాలి.
- **ట్రెజరీ మేనేజర్:** గుర్తింపు పొందిన యూనివర్సిటీ లేదా ఇన్‌స్టిట్యూట్ నుంచి సీఏ లేదా ఎంబీఏ ఫైనాన్స్ పూర్తిచేసి ఉండాలి. అంతేకాకుండా ఏడాది పాటు సంబంధిత విభాగంలో పనిచేసిన అనుభవం ఉండాలి.
- **మార్కెటింగ్ ఆఫీసర్:** ఎంబీఏ మార్కెటింగ్ పూర్తిచేసి, ఏడాది పాటు సంబంధిత విభాగంలో పనిచేసి ఉండాలి.
- **అగ్రికల్చర్ ఆఫీసర్:** వ్యవసాయ లేదా అనుబంధ కోర్సులు అగ్రికల్చర్, హార్టికల్చర్, ఫారెస్ట్రీ, యానిమల్ హస్బెండరీ, వెటర్నరీ సైన్స్, అగ్రికల్చర్ ఇంజనీరింగ్, అగ్రికల్చర్ మార్కెటింగ్ అండ్ కో-ఆపరేషన్స్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, మేనేజ్‌మెంట్, లా, ఎకనామిక్స్ లేదా అకౌంటిన్స్‌లో 50శాతం మార్కులతో డిగ్రీ లేదా తత్సమాన విద్యార్హత పూర్తిచేసి ఉండాలి. అలాగే సంబంధిత విభాగంలో రెండేళ్ల పాటు పనిచేసిన అనుభవం ఉండాలి,
- **వయసు:** ఆఫీసర్స్ స్కేల్-2కు సంబంధించిన అన్ని పోస్టులకు 21-32 ఏళ్ల వయసు ఉండాలి.
- **పరీక్ష విధానం:** మెయిన్ (సింగిల్ ఎగ్జామ్): ఈ పరీక్షను మొత్తం 200 ప్రశ్నలకు గాను 200 మార్కులకు నిర్వహిస్తారు. పరీక్ష కాలవ్యవధి రెండు గంటలు. ఇందులో ప్రొఫెషనల్ నాలెడ్జ్ 40 ప్రశ్నలు-40 మార్కులు, రీజనింగ్ 40 ప్రశ్నలు-40 మార్కులు, ఫైనాన్షియల్ అవేర్‌నెస్ 40 ప్రశ్నలు-40 మార్కులు, ఇంగ్లిష్ లాంగ్వేజ్ 40 ప్రశ్నలు-20 మార్కులు, కంప్యూటర్ నాలెడ్జ్ 40 ప్రశ్నలు-20 మార్కులు, క్వాంటిటేటివ్ అప్టిట్యూడ్ అండ్ డేటా ఇంటర్‌ప్రిటేషన్ 40 ప్రశ్నలు-40 మార్కులకు పరీక్ష జరుగుతుంది.

ఆఫీసర్ స్కేల్-3 (సీనియర్ మేనేజర్)

- ప్రభుత్వ గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి ఏదైనా బ్యాచిలర్ డిగ్రీ (గ్రూప్ ఏదైన) 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించి, 21-40 ఏళ్ల మధ్య ఉండాలి. అంతేకాకుండా బ్యాంకింగ్ లేదా ఫైనాన్షియల్ సంస్థల్లో కనీసం 5ఏళ్ల పాటు పనిచేసిన అనుభవం ఉండాలి.

మెయిన్స్ (సింగిల్ ఎగ్జామ్)

ఈ పరీక్ష మొత్తం 200 ప్రశ్నలకు గాను 200 మార్కులకు నిర్వహిస్తారు. పరీక్ష కాలవ్యవధి రెండు గంటలు (120 నిమిషాలు). ఇందులో రీజనింగ్ 40 ప్రశ్నలు-50 మార్కులు, కంప్యూటర్‌నాలెడ్జ్ 40 ప్రశ్నలు-20 మార్కులు, ఫైనాన్షియల్ అవేర్‌నెస్ 40 ప్రశ్నలు-40 మార్కులు, ఇంగ్లిష్ లాంగ్వేజ్ 40 ప్రశ్నలు-40 మార్కులు, క్వాంటిటేటివ్ అప్టిట్యూడ్ అండ్ డేటా ఇంటర్‌ప్రిటేషన్ 40 ప్రశ్నలు-50 మార్కులకు పరీక్ష నిర్వహిస్తారు.

ఆఫీస్ అసిస్టెంట్ (మల్టీ పర్పస్)

- **అర్హత:** గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి ఏదైనా బ్యాచిలర్ డిగ్రీ ఉత్తీర్ణత సాధించి, 18-28 ఏళ్ల మధ్య ఉండాలి.
- ప్రిలిమ్స్, మెయిన్ రెండు దశల్లో పరీక్షలను నిర్వహించి ప్రతిభ కనబర్చిన అభ్యర్థులను తుది ఎంపిక చేస్తారు.

పరీక్ష విధానం

- ప్రిలిమ్స్ పరీక్ష 80 మార్కులకు ఉంటుంది. పరీక్ష సమయం 45 నిమిషాలు. ఇందులో రీజనింగ్ 40 ప్రశ్నలు-40 మార్కులకు, న్యూమరికల్ ఎబిలిటీ 40 ప్రశ్నలు-40 మార్కులకు పరీక్ష జరుగుతుంది.
- మెయిన్ పరీక్ష మొత్తం 200 ప్రశ్నలకు గాను 200మార్కులకు నిర్వహిస్తారు. పరీక్ష కాలవ్యవధి రెండు గంటలు. ఇందులో రీజనింగ్ 40 ప్రశ్నలు-50 మార్కులు, కంప్యూటర్ నాలెడ్జ్ 40 ప్రశ్నలు-20 మార్కులు, జనరల్ అవేర్‌నెస్ 40 ప్రశ్నలు-40 మార్కులు, ఇంగ్లిష్ 40 ప్రశ్నలు-40 మార్కులు, న్యూమరికల్ ఎబిలిటీ 40 ప్రశ్నలు-50 మార్కులకు పరీక్ష జరుగుతుంది.

ప్రిపరేషన్ టిప్స్

- తొలిసారి ఐబీపీఎస్ పరీక్షలు రాయడానికి సన్నద్ధమయ్యే విద్యార్థులు ప్రిపరేషన్ పట్ల స్పష్టమైన ప్రణాళిక ఉండాలి.
- పరీక్ష విధానం, సిలబస్, సబ్జెక్టులపై అవగాహన పెంచుకోవాలి.
- మొదటి రోజు నుంచే కనీసం 8 నుంచి 10 గంటల సమయాన్ని ప్రిపరేషన్‌కు కేటాయించాలి.
- సబ్జెక్ట్ వైజ్‌గా ఒక్కో టాపిక్ నేర్చుకుంటూ, వాటిలో షార్ట్‌కట్స్ మెథడ్స్‌పై పట్టు పెంచుకోవాలి. పాత ప్రశ్న పత్రాలు, మోడల్ పేపర్లను ప్రాక్టీస్ చేయాలి.
- పరీక్షలో సమయం చాలా ముఖ్యం. చాలా మంది విద్యార్థులు టైమ్ సరిపోలేదని బాధపడుతుంటారు. దీనికి పరిష్కారంగా ఎక్కువగా ప్రాక్టీస్ చేయడం,మాక్ టెస్టులు, గ్రాండ్‌టెస్ట్‌లు, ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ పరీక్షలు రాయడం ద్వారా సమయంలోపల వీలైనన్నీ ఎక్కువ ప్రశ్నలకు సమాధానాలు గుర్తించే అవకాశం ఉంటుంది.
- శ్రద్ధ, అవగాహన, ప్రజ్ఞాపాటవాలు, వేగాన్ని పెంచుకోవడం వంటివి చేస్తే విజయం సొంతమవుతుంది.

ముఖ్యమైన సమాచారం

- **దరఖాస్తు ఫీజు:** ఆఫీసర్ (స్కేల్-1,2,3), ఆఫీస్ అసిస్టెంట్ పోస్టులకు దరఖాస్తు చేసుకునే జనరల్ అభ్యర్థులకు రూ.850. అలాగే ఎస్సీ/ఎస్టీ, దివ్యాంగులు రూ.175 దరఖాస్తు ఫీజుగా చెల్లించాలి.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి
- **దరఖాస్తులకు చివరి తేదీ:** 21.07.2020
- **ప్రిలిమ్స్ కాల్ లెటర్:** ఆగస్టు 2020
- **పరీక్ష తేదీలు:** సెప్టెంబర్, అక్టోబర్/నవంబర్ 2020
- **పూర్తి వివరాలకు వెబ్‌సైట్:** https://www.ibps.in

సిలబస్ అంశాలు ఇవే

- **ఇంగ్లిష్:** ఐబీపీఎస్ భర్తీచేసే అన్ని రకాల పోస్టుల్లో ఇంగ్లిష్ ఉంటుంది. ఇందులో ప్రధానంగా రీడింగ్ కాంప్రహెన్షన్, స్పాటింగ్ ద ఎర్రర్స్, సినానమ్స్, అంటోనమ్స్, ఫిల్ ఇన్ ది బ్లాంక్స్, జంబుల్ పర్ట్స్, పారా జంబుల్స్, క్లోజ్ టెస్ట్, ఇడియమ్స్ అండ్ ప్రేసెస్, ప్రేసెస్ సబ్‌స్టిట్యూషన్, గ్రామర్ ముఖ్యమైనవి. వీటిపై పట్టు పెంచుకుంటే ఇంగ్లిష్‌లో మంచి స్కోర్ సొంతం చేసుకోవచ్చు.
- **క్వాంటిటేటివ్ అప్టిట్యూడ్:** ఈ విభాగం నుంచి సింప్లిఫికేషన్స్, అప్రాక్సిమేషన్స్, వాల్యూస్, నంబర్ సిరీస్, క్వాడ్రాటిక్ ఈక్వేషన్స్, డేటా సఫిషియన్సీ, డేటా ఇంటర్‌ప్రిటేషన్, పర్ముటేషన్-కాంబినేషన్స్, ప్రాబబిలిటీ సహా ఇతర అర్థమెటిక్ అంశాల నుంచి ప్రశ్నలు అడుగుతారు.
- **రీజనింగ్ ఎబిలిటీ:** రీజనింగ్ ఎబిలిటీలో కోడింగ్, డీకోడింగ్, డైరెక్షన్ టెస్ట్, బ్లడ్ రిలేషన్, సిలాయిజమ్స్, సీటింగ్ అరేంజ్‌మెంట్స్, పజిల్స్, ఇన్‌పుట్ అండ్ అవుట్‌పుట్, డెసిషన్ మేకింగ్, సింబల్స్ అండ్ నొటేషన్స్, డేటా సఫిషియన్సీ, క్రిటికల్ రీజనింగ్ అంశాలు ఉంటాయి.
- **జనరల్ నాలెడ్జ్:** జనరల్ అవేర్‌నెస్‌కు సంబంధించి వివిధ దేశాల కరెన్సీలు, ముఖ్యమైన తేదీలు, ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులు, పోర్టులు, నేషనల్ హైవేలు, నదులు, డ్యామ్‌లు, న్యూక్లియర్ పవర్‌ప్లాంట్లు, నేషనల్ పార్కులు, స్టేడియాలు, కేంద్ర ప్రభుత్వం పాలసీలు, ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్లు, స్పోర్ట్స్ వంటి అంశాల నుంచి ప్రశ్నలు అడుగుతారు.
- **బ్యాంకింగ్ అవేర్‌నెస్:** ఆర్‌బీఐ విధులు, ద్రవ్య విధానం, బ్యాంకుల జాతీయీకరణ, యూనివర్సల్ బ్యాంకింగ్ లైసెన్స్ గైడ్‌లైన్స్, స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్స్, పేమెంట్ బ్యాంక్స్, బ్యాంకింగ్ టెర్మినాలజీ, రీజినల్ రూరల్ బ్యాంకులు, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీస్, ఎకానమీ, పన్నుల విధానం తదితర అంశాలపై ప్రశ్నలు ఎదురవుతాయి.
- **కంప్యూటర్ నాలెడ్జ్:** ఇందులో హిస్టరీ ఆఫ్ కంప్యూటర్స్, హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్, డేటాబేస్, నెట్‌వర్కింగ్, మాల్‌వేర్స్, నంబర్ సిస్టమ్స్, అబ్రివేషన్స్ అండ్ టెర్మినాలజీ ముఖ్యమైన టాపిక్స్.

ఉద్యోగాలు

సీఎంఈఆర్‌ఐలో ప్రాజెక్ట్ స్టాఫ్

దుర్గాపూర్(పశ్చిమ బెంగాల్)లోని సీఎస్ఐఆర్-సెంట్రల్ మెకానికల్ ఇంజనీరింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్(సీఎంఈఆర్ఐ)... పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- » **మొత్తం పోస్టుల సంఖ్య:** 17
- » **పోస్టుల వివరాలు:** ప్రాజెక్ట్-జేఆర్ఎఫ్, ప్రాజెక్ట్ అసోసియేట్, ప్రాజెక్ట్ అసిస్టెంట్.
- » **అర్హత:** పోస్టును అనుసరించి బీఈ/బీటెక్/ఎంఈ/ఎంటెక్,ఎంఎస్సీ ఉత్తీర్ణత, నెట్/గేట్ అర్హత, అనుభవం ఉండాలి.
- » **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- » **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- » **ఈమెయిల్:** temprct@cmeri.res.in
- » **దరఖాస్తుకు చివరి తేది:** 12.07.2020
- » **వెబ్‌సైట్:** https://www.cmeri.res.in

ఆర్మీ డెంటల్ కాఫ్స్‌లో ఆఫీసర్లు


ఇండియన్ ఆర్మీకి చెందిన ఆర్మీ డెంటల్ కాఫ్స్‌లో షార్ట్ సర్వీస్ కమిషన్(ఎస్ఎస్‌సీ)..ఆఫీసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- » **మొత్తం పోస్టుల సంఖ్య:** 43
- » **అర్హతలు:** బీడీఎస్/ఎండీఎస్ ఉత్తీర్ణత. 31.03.2020 నాటికి ఏడాది పాటు రొటేటరీ ఇంటర్న్‌షిప్ పూర్తి చేసి ఉండాలి.
- » **వయసు:** 31.12.2020 నాటికి 45 ఏళ్లకు మించకూడదు.
- » **ఎంపిక విధానం:** నీట్(ఎండీఎస్)-2020 ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- » **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- » **దరఖాస్తులకు చివరి తేది:** 30.07.2020
- » **వెబ్‌సైట్:** http://www.joinindianarmy.nic.in/Authentication.aspx

ఏపీ వీవీపీ, కర్నూలులో ఖాళీలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి చెందిన ఏపీ వైద్య విధాన పరిషత్ (ఏపీ వీవీపీ), కర్నూలు.. ఒప్పంద ప్రాతిపదికన ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- » **మొత్తం పోస్టుల సంఖ్య:** 99
- » **పోస్టుల వివరాలు:** స్టాఫ్ నర్స్-94,ఫార్మసిస్ట్-04,ల్యాబ్‌టెక్నీషియన్-01.
- » **అర్హత:** పోస్టును అనుసరించి డిప్లొమా(మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ), జీఎన్ఎం/బీఎస్సీ(నర్సింగ్),బీఫార్మసీ/డిఫార్మసీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- » **ఎంపిక విధానం:** అకడెమిక్ మార్కులు, ఇతర వివరాల ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- » **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- » **దరఖాస్తులకు చివరి తేది:** 22.07.2020
- » **వెబ్‌సైట్:** https://kurnool.ap.gov.in



» పర్యావరణ కెరీర్స్‌పై పెరుగుతున్న ఆసక్తి
» డిప్లొమా నుంచి పీజీ దాకా కోర్సులు అనేకం
» ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో అవకాశాలు

పచ్చని కోర్సులు తోడుంటే..!

పర్యావరణం గురించి అధ్యయనం చేసే శాస్త్రమే.. ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ (పర్యావరణ శాస్త్రం). చెట్లు, అడవులు, పశుపక్ష్యాదులు, ప్రకృతిపై అమితమైన ప్రేమ ఉన్న వారికి సరిగ్గా సరిపోయే కెరీర్.. ఎన్విరాన్‌మెంటల్ సైన్స్! రకరకాల వైరస్‌లు, రోగాలకు పర్యావరణ సమతుల్యత దెబ్బతినడమే కారణమనే భావన ప్రజల్లో బలపడుతోంది. దాంతో జాతీయంగా, అంతర్జాతీయంగా పర్యావరణ పరిరక్షణపై ప్రభుత్వాలు దృష్టిపెడుతున్నాయి. ఫలితంగా ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ కోర్సులు పూర్తిచేసిన వారికి డిమాండ్ పెరుగుతోంది. ఈ నేపథ్యంలో.. ఎన్విరాన్‌మెంటల్ కోర్సులు, అర్హతలు, అందిస్తున్న ఇన్‌స్టిట్యూట్స్, కెరీర్ అవకాశాల గురించి తెలుసుకుందాం...

లాక్‌డౌన్.. ఈ మాట వింటే దేశ ప్రజల్లో అలజడి మొదలవుతుంది. గతంలో ఎప్పుడూ చూడని, వినని ఈ లాక్‌డౌన్ ప్రజలను ఇళ్లకే పరిమితం చేసింది. అన్ని వ్యాపార, రవాణా కార్యకలాపాలు నిలిచిపోయాయి. ఇంతటి ఇబ్బందికర పరిస్థితుల్లోను పర్యావరణ ప్రేమికులకు ఆనందం కలిగించే గొప్ప అంశం కూడా సంభవించింది. అదే.. కాలుష్యం తగ్గడం. గత మూడు దశాబ్దాల నుంచి దేశంలో కాలుష్యం పెరగడమే కాని తగ్గినట్టు ఎన్నడూ నమోదు కాలేదు. అలాంటిది మార్చి నుంచి మే నెల వరకు జరిగిన సంపూర్ణ లాక్‌డౌన్‌తో కాలుష్యం బాగా తగ్గింది. వాయు, ధ్వని, జల కాలుష్యం సైతం తగ్గిపోయింది. బిహార్‌లో ఉన్నవారికి దేశ సరిహద్దుల్లో ఉన్న హిమాలయాలు దర్శనమిచ్చాయి. వాయు కాలుష్య మేఘాలతో ఉక్కిరిబిక్కిరైన ఢిల్లీ రాష్ట్రం ఊపిరి పీల్చుకుంది. ఎన్ని ప్రయత్నాలు చేసినా సాధ్యంకాని గంగా, నర్మదా నదులు వాటికవే స్వచ్ఛంగా మారాయి. ఏనాడు సమయానికి రాని రుతుపవనాలు ఈ ఏడాది ముందే వచ్చి వర్షించనారంభించాయి. దీన్ని బట్టి అర్థమవుతుందేమంటే.. మనిషితో పాటు, ఇతర జీవరాశులు సైతం మనగలగాలంటే ప్రకృతిని కాపాడుకోవాలి.. పుడమిని పచ్చందాలతో నింపాలని!! ఇందుకోసం గ్రీన్ సైనికుల అవసరం ఏర్పడింది. ఇలాంటి పరిస్థితుల్లో పర్యావరణంపై ఆసక్తి ఉండి.. ప్రత్యేక కోర్సులు పూర్తిచేసినవారు ఉజ్వల కెరీర్ అవకాశాలు సైతం అందుకోవచ్చు.

పెరుగుతున్న ప్రాధాన్యం

ఎన్విరాన్‌మెంటల్ సైన్స్(పర్యావరణ శాస్త్రం) కు దేశంలో ప్రాధాన్యం పెరుగుతోంది. ప్రస్తుతం ఇది నిర్మాణ రంగంలో సైతం అంతర్భాగంగా మారింది. పారిశ్రామికీకరణలో పర్యావరణ శాస్త్రవేత్తల సేవలను వినియోగించుకుంటున్నారు. ఈ రంగంలో సంబంధిత కోర్సులు పూర్తి చేసిన వారికి అవకాశాలకు కొదవలేదని నిపుణులు చెబుతున్నారు. వాతావరణ శాస్త్రం, ఎకాలజీ వంటి కోర్సులకు కూడా ఇటీవల కాలంలో డిమాండ్ పెరుగుతోంది. ఎన్విరాన్‌మెంటల్ సైన్స్‌లో డిగ్రీ ఉత్తీర్ణులకు ప్రైవేట్, ప్రభుత్వ రంగాల్లో ఉద్యోగాలు లభిస్తున్నాయి. ఎన్విరాన్‌మెంటల్ సైన్స్‌లో ఎంఎస్సీ పూర్తి చేసినవారికి భారతదేశంతోపాటు విదేశాల్లో కూడా డిమాండ్ ఉంది.

కోర్సులు

ఎన్విరాన్‌మెంట్ సైన్స్‌కు సంబంధించి దేశంలోని పలు విశ్వవిద్యాలయాలు, ఇన్‌స్టిట్యూట్‌లు.. సర్టిఫికెట్, డిప్లొమా, డిగ్రీ, పీజీ/పీహెచ్‌డీ వరకు.. వివిధ స్థాయిల్లో కోర్సులను అందిస్తున్నాయి. అభ్యర్థుల ఆసక్తిని, అవసరాన్ని బట్టి ఆయా కోర్సుల్లో చేరొచ్చు.

- **సర్టిఫికెట్ కోర్సులు:** సర్టిఫికెట్ ఇన్ ఎన్విరాన్‌మెంటల్ స్టడీస్(సీఈఎస్), సర్టిఫికెట్ కోర్సు ఇన్ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్.
- **డిప్లొమా కోర్సులు:** డిప్లొమా ఇన్ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్, డిప్లొమా ఇన్ ఎన్విరాన్‌మెంటల్ లా, డిప్లొమా ఇన్ ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్.
- **డిగ్రీ కోర్సులు:** బీఎస్సీ-ఎన్విరాన్‌మెంటల్ సైన్స్, బ్యాచిలర్ ఆఫ్ ఎన్విరాన్‌మెంటల్ మేనేజ్‌మెంట్, బీఎస్సీ-ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ అండ్ వాటర్ మేనేజ్‌మెంట్.
- **పీజీ/పీహెచ్‌డీ కోర్సులు:** ఎంబీఏ-ఎన్విరాన్‌మెంటల్ మేనేజ్‌మెంట్, ఎంఎస్సీ-ఎన్విరాన్‌మెంటల్ సైన్స్/ఎన్విరాన్‌మెంట్ అండ్ క్లైమేట్ చేంజ్/ఎన్విరాన్‌మెంటల్ బయోటెక్నాలజీ/ఎన్విరాన్‌మెంటల్ కెమిస్ట్రీ, ఎంఎస్సీ ఫారెస్ట్రీ, పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ ఎన్విరాన్‌మెంటల్ సైన్సెస్, ఎంఫిల్ ఎన్విరాన్‌మెంటల్ సైన్సెస్, డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ ఇన్ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్, డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ ఇన్ ఎర్త్ సైన్స్, బీటెక్ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్.

అర్హతలు

అండర్ గ్రాడ్యుయేట్ (బీఎస్సీ) కోర్సుల్లో చేరేందుకు ఇంటర్మీడియెట్/10+2 బైపీసీ పూర్తి చేసినవారు అర్హులు. బీటెక్/బీఎస్సీ మేనేజ్‌మెంట్ కోర్సులకు ఎంపీసీ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. పీజీ కోర్సులకు బీఎస్సీ(బీజెడ్‌సీ), జాగ్రఫీ, ఎకాలజీ, జియాలజీలో కనీసం ఒక సబ్జెక్టు చదివిన వారు అర్హులు. ఎంబీఏ ఎన్విరాన్‌మెంటల్ మేనే



దిక్సూచి

జిల్లా వైద్య విభాగాల్లో మెడికల్ పోస్టులు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయం పశ్చిమ గోదావరి జిల్లాలో, వైద్య విధాన పరిషత్ కార్యాలయం కడప జిల్లాలో వైద్య సిబ్బంది నియామకానికి ప్రకటనలు విడుదల చేశాయి. నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మాసిస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతున్నారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో నియామకాలు చేస్తారు. అకడమిక్ ప్రతిభకు, అనుభవానికి కేటాయించిన వెయిటేజీ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

పశ్చిమ గోదావరి - డీఎంహెచ్ఓ ఆసుపత్రులు

- మొత్తం ఖాళీలు 188. వీటిలో స్టాఫ్ నర్సులు 88, గ్రేడ్ II ల్యాబ్ టెక్నీషియన్లు 22, గ్రేడ్ II ఫార్మాసిస్టులు 18, పీఎంఓఓలు 3, రేడియోగ్రాఫర్ 2, ఎంఎన్ఓలు 28, ఎఫ్ఎన్ఓలు 27
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 22
- చిరునామా: జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు.
- వెబ్‌సైట్: www.westgodavari.org

కడప - వీవీపీ ఆసుపత్రులు

- మొత్తం ఖాళీలు 91. వీటిలో స్టాఫ్ నర్సులు 85, గ్రేడ్ II ఫార్మాసిస్టులు 5, ల్యాబ్ టెక్నీషియన్ 1
- దరఖాస్తు ఫీజు: రూ.200
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 18
- చిరునామా: జిల్లా వైద్య సేవల సమన్వయాధికారి, 'ఓ' బ్లాక్, న్యూ కలెక్టరేట్, కడప
- వెబ్‌సైట్: kadapa.ap.gov.in

అర్హతల వివరాలు

- **నర్సులు:** జనరల్ నర్సింగ్ అండ్ మిడ్‌వైఫరీ (జీఎన్ఎం) కోర్సు లేదా బీఎస్సీ (నర్సింగ్) పూర్తిచేసి ఉండాలి. ఆంధ్రప్రదేశ్ నర్సింగ్ కౌన్సిల్ గుర్తింపు తప్పనిసరి.
- **ల్యాబ్ టెక్నీషియన్లు:** పదోతరగతితోపాటు రెండేళ్ల డిప్లొమా (మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ) కోర్సు లేదా రెండేళ్ల ఇంటర్ ఒకేషనల్ (మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ) కోర్సుతోపాటు ప్రభుత్వాసుపత్రుల్లో ఏడాది క్లినికల్ ట్రైనింగ్ పొంది ఉండాలి. బీఎస్సీ (ఎంఎల్‌టీ) అభ్యర్థులు కూడా అర్హులే. ఇంటర్ తరవాత ఏడాది వ్యవధి గల ల్యాబ్ టెక్నీషియన్ కోర్సు చేసినవారు దరఖాస్తు చేసుకోవచ్చు. పీజీ డిప్లొమా (మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ / క్లినికల్ బయో కెమిస్ట్రీ) అభ్యర్థులు, డిప్లొమా (ట్రాన్స్‌ఫ్యూజన్ మెడికల్ టెక్నాలజీ) ఉత్తీర్ణులు కూడా అర్హులే. ఏపీ పారామెడికల్ బోర్డు గుర్తింపు తప్పనిసరి.
- **ఫార్మాసిస్టులు:** ఇంటర్‌తోపాటు డీఫార్మసీ / బీఫార్మసీ / ఎంఫార్మసీ పూర్తిచేసి ఉండాలి. ఫార్మసీ కౌన్సిల్ గుర్తింపు అవసరం.
- **రేడియోగ్రాఫర్లు:** ఇంటర్ ఉత్తీర్ణతతోపాటు సీఆర్ఏ సర్టిఫికెట్, పారా మెడికల్ బోర్డు గుర్తింపు ఉండాలి.
- **పీఎంఓఓ:** ఇంటర్ (సైన్స్), రెండేళ్ల డిప్లొమా (ఆప్తల్మాలజీ) పూర్తి చేసి ఉండాలి.
- **ఎంఎన్ఓ, ఎఫ్ఎన్ఓ:** పదోతరగతి / తత్సమాన పరీక్ష ఉత్తీర్ణత.
- **వెయిటేజీ:** అర్హత పరీక్షకు 75 శాతం, అర్హత పరీక్ష పాసైన నాటి నుంచి ఏడాదికి 1 మార్కు చొప్పున గరిష్టంగా 10 మార్కులు, అనుభవానికి 15 మార్కులు వెయిటేజీ ఇస్తారు
- **నెలవారీ వేతనం:** నర్సులకు రూ.34,000; ల్యాబ్ టెక్నీషియన్లు, ఫార్మాసిస్టులకు రూ.28,000; పీఎంఓఓలు, రేడియోగ్రాఫర్లకు రూ.17,500; ఎంఎన్ఓ, ఎఫ్ఎన్ఓలకు రూ.12,000 చెల్లిస్తారు.
- **వయసు:** జులై 1 నాటికి ఓసీలకు 42 ఏళ్లు; ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 47 ఏళ్లు; సైనికులు, దివ్యాంగులకు 50 ఏళ్లు మించకూడదు.

ఉద్యోగాలు

ఆఫీసు సిబ్బంది

బ్రాడ్‌కాస్ట్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్ (బీఈసీఐఎల్) కింది ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **ఖాళీలు: 35**
- ఉద్యోగాలు: అకౌంటెంట్లు, ల్యాబ్ అసిస్టెంట్లు, ఎంటీఎస్, పేషెంట్ కేర్ కోఆర్డినేటర్, జూనియర్ ల్యాబ్ టెక్నాలజిస్ట్, లిఫ్ట్ మన్, డేటా ఎంట్రీ ఆపరేటర్, క్యాషియర్, రేడియోగ్రాఫర్, రిసెప్షనిస్ట్, డ్రైవర్, సూపర్‌వైజర్, పేషెంట్ కేర్ మేనేజర్, కార్పొరేట్ ఎగ్జిక్యూటివ్, అడ్మినిస్ట్రేటివ్ ఎగ్జిక్యూటివ్
- అర్హత: ఇంటర్ / డిప్లొమా / డిగ్రీ / బీఈ / బీటెక్ ఉత్తీర్ణులై ఉండాలి
- దరఖాస్తు ఫీజు: 500
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 15
- వెబ్‌సైట్: www.becil.com

అసోసియేట్ సైంటిస్టులు

ఇండియన్ స్టాటిస్టికల్ ఇనిస్టిట్యూట్ - కింది ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **ఖాళీలు: 36**
- ఉద్యోగాలు: అసోసియేట్ సైంటిస్టులు (కంప్యూటర్ సైన్స్ 12, జియాలజీ 1, లైబ్రరీ సైన్స్ 1, మ్యూజియాలజీ 1, స్టాటిస్టిక్స్ 1, అగ్రికల్చర్ 1), సైంటిఫిక్ అసిస్టెంట్లు (అగ్రికల్చర్ 1, లైబ్రరీ సైన్స్ 1, కంప్యూటర్ సైన్స్ 13, బయోలాజికల్ సైన్సెస్ 1, ఫిజిక్స్ 1, ఎకనామిక్స్ 1, జియాలజీ 1)
- అర్హత: సంబంధిత విభాగంలో మాస్టర్స్ డిగ్రీ ఉండాలి. నిర్ధేశించిన మేరకు అనుభవం తప్పనిసరి.
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 31
- వెబ్‌సైట్: https://web.isical.ac.in

ఇంజనీర్ ట్రైనీలు

బెంగళూరులోని కేఐఓసీఎల్ లిమిటెడ్ - కింది విభాగాల్లో గ్రాడ్యుయేట్ ఇంజనీర్ ట్రైనీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **ఖాళీలు: 25**
- విభాగాలవారీ ఖాళీలు: మెకానికల్ / మెటలర్జికల్ 11, ఎలక్ట్రికల్ / ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ 6, ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్/ ఇనస్ట్రుమెంటేషన్ & కంట్రోల్ 4, ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్ / కంప్యూటర్ సైన్స్ 2, మైనింగ్ 2
- అర్హత: సంబంధిత ఇంజనీరింగ్ విభాగాల్లో కనీసం 75 శాతం మార్కులతో బిఈ / బీటెక్ ఉత్తీర్ణులై ఉండాలి.
- ఎంపిక: గేట్ 2019 / 2020 ర్యాంక్, ఇంటర్వ్యూ ద్వారా
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 31
- వెబ్‌సైట్: www.kioclltd.in

SCHOLARSHIP ALERT

- **Description:** Defence Research and Development Organisation (DRDO) invites applications for DRDO Young Scientist Laboratory Junior Research Fellowship 2020 from BE/BTech/ME/MTech degree holders. The fellows will be required to pursue research in the area of innovative technology at DRDO's Young Scientist Laboratory.

DRDO Young Scientist Laboratory Junior Research Fellowship 2020

- **Eligibility:** The fellowship is open for candidates who hold a first-division BE/BTech degree in Computer Science/ Computer Engineering/ Information Service with CSIR-UGC (NET)/GATE qualification or a postgraduate (ME/MTech) degree in the same fields with first division at both graduate and postgraduate level. OR, The candidates must hold a first-division BE/BTech degree in Electrical/ Electronics/ Telecommunication/ Instrumentation Engineering with CSIR-UGC (NET)/GATE qualification or an ME/MTech degree in the same fields with first division at both graduate and postgraduate level. They must be below 28 years of age.
- **Prizes & Rewards:** Stipend of INR 31,000 per month plus HRA ◆ **Last Date to Apply:** 11-07-2020
- **Application mode:** By post and via email
- **Short Url:** www.b4s.in/aj/DRD6

- **Description:** Defence Research and Development Organisation (DRDO) invites applications for DRDO Research Associateship 2020 from PhD students in Ocean Sciences or relevant allied subjects preferably with experience in the field of Physical Oceanography.

DRDO Research Associateship 2020

- **Eligibility:** The associateship is open for candidates who hold a PhD in Ocean Sciences or relevant allied subjects preferably with experience in the field of Physical Oceanography OR have 3 years of research or teaching experience after MTech (Ocean Technology)/ MS(Ocean Engineering) with at least one research paper in Science Citation Indexed (SCI) journal in the field of Physical Oceanography. They should not be more than 35 years of age as on the closing date. ◆ **Prizes & Rewards:** Monthly stipend of INR 54,000 and other benefits
- **Last Date to Apply:** 15-07-2020. ◆ **Application mode:** By post. ◆ **Short Url:** www.b4s.in/aj/DRA3

- **Description:** Shriram Transport Finance Company Limited has announced this scholarship programme to provide financial assistance to students from underprivileged families of commercial transport drivers. Under this programme, selected students will receive multi-year scholarships for professional studies after Class 10 and Class 12.

STFC Meritorious Scholarship Programme

- **Eligibility:** Students currently enroled in Diploma/ITI/ Polytechnic courses, or Graduation/ Engineering (3-4 year) programmes may apply for this scholarship, if they have scored at least 60% marks in Class 10 and Class 12. Applicants must come from the family of a commercial transport driver with an overall family income of less than INR 4 Lakhs per year. ◆ **Prizes & Rewards:** Selected students will receive INR 15,000/- per year for ITI/Polytechnic/ Diploma studies (max. 3 years), and up to INR 35,000/- per year (max. 4 years) for graduation/engineering studies. **Last Date to Apply:** 31-08-2020. ◆ **Application mode:** Apply online
- **Short Url:** www.b4s.in/aj/STFC1

Courtesy: www.buddy4study.com



ఇంటర్ తరవాత ఈ రోజుల్లో అనేకానేక కోర్సులు అందుబాటులో ఉన్నాయి. ఎంపిక చేసుకున్న కోర్సులో ఎక్సెల్ అయితే చాలు, ఉపాధికి కొదువ ఉండదు. వాటిలో విదేశీ భాషలు ఒకటి. ఎన్నో సంస్థలు అండర్ గ్రాడ్యుయేట్ స్థాయిలో ఈ కోర్సులను అందిస్తున్నాయి.

భారతదేశంలోని చాలా యూనివర్సిటీలు ఆనర్స్ విధానంలో బీఏ ఫారిన్ లాంగ్వేజ్ కోర్సులను అందిస్తున్నాయి. ఇంటర్‌లో ఉత్తీర్ణత పొందినవారు సర్టిఫికెట్ కోర్సుల్లో చేరి అనంతరం డిప్లొమా, ఆపై అడ్వాన్స్‌డ్ డిప్లొమా పూర్తి చేయవచ్చు. డిగ్రీలో మూడు ఐచ్ఛిక సబ్జెక్టుల్లో ఒకటిగా నచ్చిన విదేశీ భాషను ఎంచుకునే అవకాశం కూడా ఉంది. యూజీలో రెండో భాషగా ఫారిన్ లాంగ్వేజ్ తీసుకోవచ్చు.

ఇఫ్లూ యూనివర్సిటీ

ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజెస్ వర్సిటీ (ఇఫ్లూ)కి హైదరాబాద్‌తో పాటు లఖ్‌నవూ, షిల్లాంగ్‌ల్లోనూ క్యాంపస్‌లు ఉన్నాయి. వాటిల్లో యూజీ, పీజీ, పీహెచ్‌డీ స్థాయుల్లో కోర్సులు అందిస్తున్నారు. హైదరాబాద్ క్యాంప్‌స్‌లో బీఏ (ఆనర్స్) విధానంలో ఇంగ్లీష్, అరబిక్, ఫ్రెంచ్, జర్మన్, జపనీస్, రష్యన్, స్పానిష్ కోర్సులు ఉన్నాయి. పార్ట్‌టైం విధానంలో ఉదయం, సాయంత్రం వేళల్లో అరబిక్, ఫ్రెంచ్, ఇటాలియన్, కొరియన్, జపనీస్, పర్షియన్ భాషలను సర్టిఫికెట్, డిప్లొమా స్థాయుల్లో అందిస్తున్నారు. ఏ గ్రూపువారైనా చేరవచ్చు. ప్రవేశ పరీక్షలో చూపిన ప్రతిభ ఆధారంగా ప్రవేశం కల్పిస్తారు.

వెబ్‌సైట్: https://www.efluniversity.ac.in/

ఉస్మానియా యూనివర్సిటీ

హైదరాబాద్‌లోని ఉస్మానియా విశ్వవిద్యాలయం ఇంటర్ విద్యార్హతతో ఫ్రెంచ్, జర్మన్, మోడ్రన్ అరబిక్, పర్షియన్ భాషల్లో ఏడాది వ్యవధితో జూనియర్ డిప్లొమా కోర్సులను అందిస్తోంది. ఇవే భాషల్లో ఏడాది వ్యవధితో సీనియర్ డిప్లొమా కోర్సులు కూడా ఉన్నాయి. జూనియర్ డిప్లొమా పూర్తి చేసినవారు వీటిల్లో చేరేందుకు అర్హులు. అదేవిధంగా అడ్వాన్స్‌డ్ డిప్లొమా కోర్సులనూ ఏడాది వ్యవధితో పూర్తిచేయవచ్చు. వీటికి సీనియర్ డిప్లొమా పూర్తి చేసినవారు అర్హులు. **వెబ్‌సైట్:** https://www.osmania.ac.in/academics-academicprogs.php

జవహర్‌లాల్ నెహ్రూ వర్సిటీ

ఈ సంస్థ బీఏలో అరబిక్, చైనీస్, ఫ్రెంచ్, జర్మన్, జపనీస్, కొరియన్, పర్షియన్, రష్యన్, స్పానిష్, భాషలను అందిస్తోంది. **వెబ్‌సైట్:** https://www.jnu.ac.in

జామియా మిలియా ఇస్లామియా

ఈ కేంద్రీయ విశ్వవిద్యాలయం ఆనర్స్ విధానంలో బీఏ కొరియన్ లాంగ్వేజెస్, అరబిక్, ఇస్లామిక్ స్టడీ, పర్షియన్, తుర్కిష్ భాషలను అందిస్తోంది.

వెబ్‌సైట్: https://www.jmi.ac.in

రామకృష్ణ మఠం

హైదరాబాద్‌లోని ఈ సంస్థ నామమాత్రపు రుసుములతో జర్మన్, ఫ్రెంచ్, జపనీస్, స్పానిస్ భాషలను నేర్పుతోంది.

వెబ్‌సైట్: https://rkmath.org/

- ఇవేకాకుండా జర్మన్ నేర్చుకోవాలనుకునేవారు ఆ దేశానికి చెందిన కల్చరర్ సెంటర్ 'గోథె'లో, ఫ్రెంచ్ నేర్చుకోవాలనుకునేవారు ఆ దేశానికి చెందిన 'అలయన్స్ ఫ్రాంచైస్'లో చేరవచ్చు.

ఉద్యోగ అవకాశాలు

- ప్రభుత్వ రాయబార కార్యాలయాలు, అంతర్జాతీయ విమానయాన సంస్థలు, విమానాశ్రయాలు, ఆతిథ్య, పర్యాటక రంగాలు, ప్రజాసంబంధ విభాగాల్లో ఉద్యోగాలు లభిస్తాయి.
- బహుళ జాతి కంపెనీలలో సాఫ్ట్‌వేర్, బీపీవో, కేపీవో, ఎల్పీవో, మెడికల్ ట్రాన్స్‌క్రిప్షన్ విభాగాల్లో విదేశీ భాషల అవసరం ఏర్పడింది. వీటిపై ఆసక్తి ఉన్నవారు స్పానిష్, ఫ్రెంచ్, ఇటాలియన్, పర్షియన్, చైనీస్.. ఇలా ఏదో ఒక భాషలో నైపుణ్యం పెంచుకుని ఉద్యోగం సాధించవచ్చు.
- ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో ఆన్‌లైన్ వేదికగా కూడా డబ్బు సంపాదించవచ్చు.

సాక్షి భవిత
సోమవారం నుంచి శుక్రవారం వరకు
కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన
ఈ- మెయిల్ sakshieducation@gmail.com
స్పర్ధయా వర్ధతే విద్య
మంగళవారం
7-7-2020

యూఎస్ వీసా.. ఉందా భరోసా!



బీటెక్ పూర్తి చేసిన నందగోపాల్‌కు అమెరికాలో ఎంఎస్‌లో చేరాలన్నది లక్ష్యం. ఎంఫార్మసీ చేసిన సునందకు యూఎస్‌లో వ్యాపారం చేయాలనుంది. ఎంబీఏ చేసిన కిశోర్‌కు యూఎస్‌ఏలో ఉద్యోగం చేయాలని కోరిక. రిటైర్డ్ ఉద్యోగైన వెంకటేశ్వర్‌రావుకు భార్యతో కలిసి లాస్ ఏంజెలస్ చూసి రావాలనుంది. వీరిలో ఒకొక్కరిది ఒక్కో లక్ష్యమైనా.. అందరికీ 'వీసా' తప్పనిసరి! మనం అమెరికా వెళ్లేందుకు ఆ దేశ ప్రభుత్వం అందుకు చట్టపరంగా అనుమతిస్తూ జారీ చేసే అధికారిక పత్రమే.. వీసా!! చదువుకోసం.. ఉద్యోగం కోసం.. వ్యాపారం లేదా సందర్శన కోసం.. ఇలా ఒక్కో అవసరానికి ఒక్కో వీసా ఉంటుంది. అవసరాన్ని బట్టి ఆ దేశ ప్రభుత్వం ఎవరికి ఎలాంటి వీసా ఇవ్వాలో.. అసలు ఇవ్వాలో వద్దో నిర్ణయిస్తుంది. హెచ్1బీ వీసాలపై అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఆంక్షల నేపథ్యంలో.. అమెరికాలో వివిధ వీసాల గురించి తెలుసుకుందాం..

- నాన్ ఇమ్మిగ్రెంట్ వీసాలు 29 రకాలు
- ఏటా 10 లక్షల మంది అమెరికా బాట
- ప్రస్తుత ఇబ్బందులు తాత్కాలికమే అంటున్న నిపుణులు

ఏటా 10 లక్షల మంది

- చదువు, ఉద్యోగం, వ్యాపారం కోసం భారతీయులు అధికంగా వెళ్లే దేశం అమెరికా. ఆ దేశంలో విద్యా విధానం, టెక్నాలజీ.. అక్కడి అవకాశాలు.. ఆకర్షణీయ వేతనాలు.. జీవన విధానం మన వాళ్లను అమితంగా ఆకర్షిస్తోంది. చదువుకునేందుకు ఎడ్యుకేషన్ వీసాపై వెళ్లిన విద్యార్థులు.. కోర్సు పూర్తయ్యాక అక్కడే ఉద్యోగంలో చేరిపోయి.. కొన్నేళ్లకు స్థిర నివాసులైపోతున్నారు.
- స్థానిక అమెరికన్స్‌కు విద్యా, ఉద్యోగాల్లో ప్రాధాన్యం తగ్గుతోందని, విదేశీయులు అవకాశాలను తన్నుకుపోతున్నారంటూ.. ఎప్పటి నుంచో ఆ దేశంలో ఆందోళనలు సాగుతున్నాయి. దాంతో అమెరికా ప్రభుత్వం కొత్త 'వీసా' నిబంధనలను అమల్లోకి తెచ్చింది. అమెరికన్లకు ప్రాధాన్యం ఇచ్చేందుకు.. విదేశీ ఉద్యోగులను ఇంటికి పంపించేందుకు వీలుగా వీసా నిబంధనలను అక్కడి ప్రభుత్వం మార్చింది. యూఎస్‌లో ఉండేందుకు చట్టపరంగా గడువు ముగిసిన వారి వీసా దరఖాస్తులను తిరస్కరిస్తున్నారు. గత కొన్ని నెలల్లో హెచ్ 1బీ వీసా పొడిగింపు కోసం భారతీయులు చేసుకున్న అనేక దరఖాస్తులు ఇప్పటికే తిరస్కరణకు గురయ్యాయి.
- గతేడాది(2019) భారత్ నుంచి అన్ని రకాల వీసాలపై 9,85,469 మంది అమెరికా వెళ్లారు. వీరిలో ఎఫ్ 1,2 వీసాలపై(స్టూడెంట్) 46 వేలు, జే 1,2 వీసాల(రీసెర్చ్)పై వెళ్లినవారు 12 వేలు, బీ1,2 వీసాలపై (విజిటింగ్) వెళ్లినవారు 5.95 లక్షలు, హెచ్ వీసా(సాఫ్ట్‌వేర్/ స్కిల్డ్ ఎంప్లాయిస్)పై వెళ్లినవారు 2.38లక్షల మంది ఉన్నారు.

వీసా రకాలు

- అమెరికా ఇమ్మిగ్రేషన్ చట్టం ప్రకారం-అక్కడి ప్రభుత్వం రెండు మార్గాల్లో వీసాలు జారీ చేస్తుంది. అవి ఒకటి, నాన్ ఇమ్మిగ్రెంట్ వీసాలు. ఇవి తాత్కాలిక ప్రాతిపదికన ఇచ్చేవి. అంటే.. కొద్దికాలం అమెరికాలో ఉండేందుకు జారీ చేసేవి. రెండోది, ఇమ్మిగ్రెంట్ వీసాలు. ఇవి అమెరికాలో శాశ్వతంగా నివాసం ఉండేందుకు అనుమతించేవి. ఇమ్మిగ్రెంట్ వీసాలు గ్రీన్ కార్డు ఉన్నవారికి మాత్రమే ఇస్తారు.
- మొదటి రకమైన నాన్ ఇమ్మిగ్రెంట్ వీసాల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. అమెరికాలో పర్యటన, చదువు, ఉద్యోగం, రీసెర్చ్, వైద్యం, వ్యాపారం, ప్రత్యేక సందర్భాల్లో వెళ్లేవారికి నాన్ ఇమ్మిగ్రెంట్ వీసాలు జారీ చేస్తారు. నాన్ ఇమ్మిగ్రెంట్ వీసాల్లో దాదాపు 29 రకాలను యూఎస్ ప్రభుత్వం జారీ చేస్తుంది. ఇందులో ప్రధానమైనవి...
- **హెచ్1బీ:** నైపుణ్యవంతులను అమెరికాలోని కంపెనీలు నియమించుకునేందుకు వీలు కల్పించే వీసా.. హెచ్1బీ. ఏటా అక్కడి ప్రభుత్వం సుమారు 65వేల హెచ్1బీ వీసాలను మంజూరు చేస్తుంది. మరో 20 వేల వీసాలను అమెరికాలో చదువుకొని, ఉద్యోగాలు పొందిన విదేశీయులకు ఇస్తుంది. హెచ్ 1 బీ వీసా పొందినవారి కుటుంబ సభ్యులకు హెచ్-4 వీసా జారీ చేస్తారు.
- **ఎల్ 1ఏ, ఎల్1బీ వీసా:** ఇవి కంపెనీలో మేనేజీరియల్ స్థాయిలో పనిచేసే ఉద్యోగులు లేదా స్పెషలైజ్డ్ నాలెడ్జ్ కలిగిన వారి అంతర్గత తాత్కాలిక బదిలీలకు వీలు కల్పించే వీసాలు. వీరిపై ఆధారపడిన వారికి ఎల్ 2 వీసా ఇస్తారు.
- **హెచ్2ఏ:** ఇది వ్యవసాయం, వ్యవసాయాధార పరిశ్రమల్లో తాత్కాలికంగా పనిచేసేందుకు ఇచ్చే వీసా. హెచ్ 2 బీ వీసా అమెరికాలో లభించని ఇతర సేవలు అందించే వర్కర్లకు ఇచ్చేది. ప్రత్యేకమైన ట్రైనింగ్ కోసం అమెరికా వెళ్లేవారికి కుటుంబ సభ్యులకు జే 2 వీసా ఇస్తారు.
- **హెచ్2బీ:** ఇది నర్సింగ్ సేవలు అందించే ప్రొఫెషనల్స్‌కు ఇచ్చే వీసా.
- **బీ1,బీ2:** ఇవి అమెరికాలో వ్యాపార అవసరం లేదా సందర్శన కోసం వచ్చేవారికి ఇచ్చే తాత్కాలిక వీసాలు. ఇది సుమారు ఆరు నెలల పాటు చెల్లుబాటు అవుతుంది.
- **ఎఫ్ 1:** అమెరికాలో చదువుకునేందుకు వచ్చే విదేశీ విద్యార్థులకు జారీ చేసేది. వీరిపై ఆధారపడిన భార్య/పిల్లలకు ఎఫ్ 2 వీసా జారీ చేస్తారు.
- **జీ 4:** ఇది అమెరికాలోని అంతర్జాతీయ ఆర్గనైజేషన్స్‌లో పనిచేసే ఉద్యోగులకు ఇచ్చే వీసా. ఇలాంటి వారు అమెరికాలో తమకు అవసరమైన సేవలు అందించేందుకు వెంట తెచ్చుకునే వారికి జీ 5 వీసా ఇస్తారు.

ప్రభావం

ట్రంప్ ఆంక్షలతో ఎక్కువగా ప్రభావితమయ్యేది ఉద్యోగం లేదా ఉపాధి కోసం అక్కడికి వెళ్లి.. స్టాంపింగ్ కోసం స్వదేశం వచ్చిన వాళ్లే. 'హెచ్ 1 బీ' అభ్యర్థులు, హెచ్ 2 బీ, హెచ్ 3, జే 1 వీసాలు పొందిన.. స్టాంపింగ్ కోసం స్వదేశం వచ్చిన వారు ప్రస్తుతం తిరిగి వెళ్లే పరిస్థితి లేదు. ఇప్పటికే అమెరికాలో ఉండి.. వీసా గడువు ముగిసినవారు కోవిడ్ నేపథ్యంలో ఇండియాకు వచ్చే అవకాశం లేదు. దీంతో వారు మరికొంత కాలం అక్కడే ఉండేందుకు ఎఫ్1/ఎఫ్2 వీసాల కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. మొత్తమ్మీద అమెరికాలో ఉంటున్న భారతీయుల్లో దాదాపు 1.45 లక్షల మందిపై ట్రంప్ నిర్ణయం ప్రతికూల ప్రభావం చూపనుంది. కోవిడ్ నేపథ్యంలో ఈ ఏడాది డిసెంబర్ 31 వరకు అమెరికా ఎంబసీలు లాక్‌డౌన్‌లో ఉన్నందున కొత్త వారికి వీసాలు జారీ చేసే అవకాశం లేదంటున్నారు.

ఇది తాత్కాలికమే

"త్వరలో అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు ఉన్నందున ప్రస్తుత అధ్యక్షుడు ట్రంప్ రాజకీయ ప్రచారం కోసం వీసా అంశం ఎత్తుకున్నారు. అమెరికా వచ్చే విదేశీయుల కారణంగా స్థానికులు ఉద్యోగాలు కోల్పోతున్నారని, స్థానికులకే ఉద్యోగాలు ఇవ్వాలని ప్రచారం చేస్తున్నారు. దాంతో హెచ్ 1 బీ వీసాలపై అక్కడి కంపెనీల్లో పనిచేస్తున్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. స్థానికులకే ఉద్యోగాలు అన్నది ఇంకా చట్టరూపం దాల్చలేదు. వాస్తవానికి హెచ్ 1 బీ వీసాలు ఏడాదికి కేవలం 65 వేలు మాత్రమే జారీ చేస్తుంది. మరో 20 వేలు ఇప్పటికే ఆ దేశంలో చదువుకొని ఉద్యోగాలు పొందిన విదేశీయులకు ఇస్తుంది. అంటే.. మొత్తంగా 85వేల వీసాలన్నమాట! అమెరికాలో పనిచేసేవారిలో చైనా 16 శాతం, మెక్సికో 15 శాతం, ఇండియా 11 శాతం మంది ఉన్నారు. అమెరికా సాఫ్ట్‌వేర్ కంపెనీలకు తక్కువ వేతనాలకు లభించే నమ్మకమైన ఉద్యోగులు భారతీయులు. వీరిని వదులుకునేందుకు కంపెనీలు సిద్ధంగా ఉండవు. అమెరికాలోని యూనివర్సిటీల్లో చదువుకునేందుకు అధిక ఫీజులు చెల్లించి వెళ్లేది కూడా భారతీయ విద్యార్థులే. వీరు లేకపోతే అక్కడి వర్సిటీలు దివాళా తీసే పరిస్థితి వస్తుంది. అందువల్ల మన విద్యార్థులు, ఉద్యోగార్థులకు వీసాలు ఆగిపోయే పరిస్థితి ఉండకపోవచ్చు. అధ్యక్ష ఎన్నికలు ముగిసాక తిరిగి పరిస్థితి మెరుగుపడుతుంది. ఇప్పటికే చైనాపై వీసా ఆంక్షలు విధించడం వల్ల ఆ దేశానికి ఇచ్చే వీసాల్లో చాలా వరకు మనకు వచ్చే అవకాశం ఉంది.

-పి.మారుతీ ప్రసాద్‌రెడ్డి, ఈగల్ 9 కన్సల్టెంట్స్ ఎండీ(హైదరాబాద్).

ఉద్యోగ సమాచారం

ఎస్ఎస్‌సీ- సీనియర్, జూనియర్ హిందీ ట్రాన్స్‌లేటర్ పరీక్ష-2020

భారత ప్రభుత్వం వివిధ మంత్రిత్వ శాఖలు/విభాగాలు/సంస్థలలో ఖాళీగా ఉన్న గ్రూప్ బీ నాన్ గెజిటెడ్ పోస్టులైన సీనియర్ హిందీ ట్రాన్స్‌లేటర్, జూనియర్ హిందీ ట్రాన్స్‌లేటర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 283
- **పోస్టుల వివరాలు:** జూనియర్ ట్రాన్స్‌లేటర్/జూనియర్ హిందీ ట్రాన్స్‌లేటర్ – 275, సీనియర్ హిందీ ట్రాన్స్‌లేటర్ – 8.
- **అర్హతలు:** గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి ఇంగ్లిష్ సబ్జెక్టుతో హిందీలో పీజీ చేసి ఉండాలి.
- **వయోపరిమితి:** అభ్యర్థులు జనవరి 01, 2021 నాటికి 18 నుంచి 30 ఏళ్ల వయసు కలిగి ఉండాలి.
- **వయో సడలింపు:** ఓబీసీకి 3 ఏళ్లు, ఎస్సీ/ఎస్టీకి 5 ఏళ్లు, వికలాంగ అభ్యర్థులకు 10 ఏళ్లు, ఓబీసీ వికలాంగ అభ్యర్థులకు 13 ఏళ్లు, ఎస్సీ/ఎస్టీ వికలాంగ అభ్యర్థులకు 15 ఏళ్ల వయస్సు సడలింపు ఉంది.
- **ఎంపిక విధానం:** కంప్యూటర్ ఆధారిత పరీక్ష ద్వారా ఎంపిక జరుగుతుంది. పేపర్-1 పరీక్ష ఆబ్జెక్టివ్ విధానంలోను, పేపర్-2 పరీక్ష వ్యాసరూపంలో నిర్వహిస్తారు. పేపర్-1లోని ప్రతి తప్పు సమాధానానికి 0.25 మార్కుల కోత ఉంటుంది.

ముఖ్యమైన సమాచారం

- **ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేది:** 25 జులై 2020
- **పరీక్ష:** కంప్యూటర్ ఆధారిత పరీక్ష
- **పేపర్-1 పరీక్ష తేది:** 06 అక్టోబర్ 2020
- **పేపర్-2 పరీక్ష తేది:** 31 జనవరి 2021
- **వెబ్‌సైట్:** https://ssc.nic.in

సీ-డాక్‌లో ప్రాజెక్ట్ అసోసియేట్ పోస్టులు

చెన్నైలోని భారత ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్,ఐటీ మంత్రిత్వ శాఖకు చెందిన సెంటర్ ఫర్ డవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ (సీ డాక్).. ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 11
- **పోస్టుల వివరాలు:** ప్రాజెక్ట్ అసోసియేట్స్
- **విభాగాలు:** బీఎస్‌సీ డవలపర్-5, క్లౌడ్ డవలపర్-2, ఈ గవర్నెన్స్ అప్లికేషన్ డవలపర్-01, ఈ గవర్నెన్స్, యూజర్ ఇంటర్‌ఫేస్ డవలపర్-01,బీఎస్‌సీ సపోర్ట్-02.
- **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో బీఈ/బీటెక్/ఎంసీఏ/తత్సమాన ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** రాత పరీక్ష/ స్కిల్ టెస్ట్/ ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **ఈమెయిల్:** chennai@cdac.in
- **దరఖాస్తులకు చివరి తేది:** 10.07.2020
- **వెబ్‌సైట్:** https://www.cdac.in

ఏపీ వీవీపీ, విశాఖపట్నంలో ఖాళీలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి చెందిన ఏపీ వైద్య విధాన పరిషత్(ఏపీ వీవీపీ), విశాఖపట్నం జిల్లా ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 136
- **పోస్టుల వివరాలు:** స్టాఫ్ నర్స్-123, ల్యాబ్ టెక్నీషియన్-01, ఫార్మసిస్ట్-12.
- **అర్హత:** పోస్టును అనుసరించి జీఎన్ఎం, ఎంఎల్‌టీ/డీఎంఎల్‌టీ/బీఎస్సీ ఎంఎల్‌టీ, డీఫార్మసీ/బీఫార్మసీ/ఎంఫార్మసీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 15.07.2020
- **వెబ్‌సైట్:** https://visakhapatnam.ap.gov.in

అడ్మిషన్స్

ఏపీ కాలేజ్ ఆఫ్ జర్నలిజం

హైదరాబాద్‌లోని ఏపీ కాలేజ్ ఆఫ్ జర్నలిజం.. 2020-21 విద్యాసంవత్సరానికి సంబంధించి వివిధ పీజీ డిప్లొమా, డిప్లొమా, సర్టిఫికెట్ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది. ఈ కోర్సులను రెగ్యులర్‌గాను, దూర విద్యవిధానంలోనూ చేయొచ్చు.

కోర్సులు

- **పీజీ డిప్లొమా ఇన్ జర్నలిజం(పీజీడీజే):** కోర్సు కాల వ్యవధి 12 నెలలు. కోర్సులో చేరేందుకు కనీస విద్యార్హత డిగ్రీ ఉత్తీర్ణత.
- **డిప్లొమా ఇన్ జర్నలిజం(డీజే):** కోర్సు కాల వ్యవధి ఆరు నెలలు. కోర్సులో చేరేందుకు కనీస విద్యార్హత డిగ్రీ ఉత్తీర్ణత.
- **డిప్లొమా ఇన్ టీవీ జర్నలిజం(డీటీవీజే):** కోర్సు కాల వ్యవధి ఆరు నెలలు. కోర్సులో చేరేందుకు కనీస విద్యార్హత డిగ్రీ ఉత్తీర్ణత.
- **సర్టిఫికెట్ కోర్సు ఆఫ్ జర్నలిజం(సీజే):** కోర్సు కాల వ్యవధి మూడు నెలలు. కోర్సులో చేరేందుకు కనీస విద్యార్హత పదో తరగతి ఉత్తీర్ణత.
- తెలుగు లేదా ఇంగ్లిష్‌ను బోధనా మాధ్యమంగా ఎంచుకోవచ్చు.
- **దరఖాస్తులకు చివరి తేది:** 25 జులై 2020
- **ప్రవేశాలకు చివరి తేది:** 5 ఆగస్టు 2020
- **పూర్తి వివరాలకోసం వెబ్‌సైట్:** www.apcj.in

బెల్ ది క్యాట్



- జులై 27న క్యాట్ 2020 నోటిఫికేషన్!
- నిర్వహణ సంస్థ ఐఐఎం ఇండోర్
- మాక్ టెస్టులతో మేలంటున్న నిపుణులు

క్యాట్-2020 నిర్వహణ బాధ్యతలను ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ మేనేజ్‌మెంట్ ఇండోర్(ఐఐఎం-ఐ) చేపట్టింది. ఈ నెల 27న పరీక్షకు సంబంధించిన పూర్తి షెడ్యూల్ వెలువడే అవకాశం ఉంది. ఆగస్టు మొదటి వారం నుంచి సెప్టెంబరు మూడో వారం వరకు ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ కొనసాగుతుంది. క్యాట్-2020 పరీక్ష నవంబరు 20 లేదా 22న జరిగే అవకాశం ఉంది.

ఐఐఎం ఎంట్రీ

దేశంలో మొత్తం 20 ఐఐఎంల్లో..6,500 సీట్లు అందుబాటులో ఉన్నాయి. జాతీయ స్థాయిలో నిర్వహించే క్యాట్ ద్వారా ప్రవేశాలు కల్పిస్తారు. ఐఐఎంలతోపాటు దేశంలోని పలు పేరున్న ఇన్‌స్టిట్యూట్‌లు క్యాట్ స్కోరు ఆధారంగా ప్రవేశాలు కల్పిస్తున్నాయి. వాటిలో ఢిల్లీ వర్సిటీ ఫ్యాకల్టీ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్, ఐఐటీ మద్రాస్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్, ఎస్‌పీ జైన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ అండ్ రీసెర్చ్, మేనేజ్‌మెంట్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్ (ఎండీఐ)లతోపాటు దాదాపు 500 కు పైగా బిజినెస్ స్కూల్స్ ఉండటం గమనార్హం.

కోర్సులు

ఐఐఎంలు మేనేజ్‌మెంట్ స్టడీస్‌లో పోస్టుగ్రాడ్యుయేట్ కోర్సులు, ఫెలో ప్రోగ్రామ్స్‌ను అందిస్తున్నాయి. మేనేజ్‌మెంట్‌లో పోస్టు గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్(పీజీపీ)తోపాటు ఎగ్జిక్యూటివ్ పోస్టు గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్, పీజీపీ-ఫుడ్ అగ్రిబిజినెస్ మేనేజ్‌మెంట్(పీజీపీ-ఎఫ్ఏబీఎం), పోస్టు గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్ ఇన్ ఎంట్రప్రెన్యూర్‌షిప్(పీజీపీఈఎం),పోస్టు గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్ ఇన్ పబ్లిక్ పాలసీ అండ్ మేనేజ్‌మెంట్(పీజీపీపీఎం), పోస్టు గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్ ఇన్ బిజినెస్ అనలిటిక్స్(పీజీపీబీఏ), ఎంబీఏ, పోస్టు గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్ ఇన్ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్(పీజీపీ-హెచ్ఆర్ఎం), పోస్టు గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్ ఇన్ బిజినెస్ లీడర్‌షిప్(పీజీపీ-బీఎల్), పోస్టు గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్ ఇన్ ఫైనాన్స్ (పీజీపీ-ఎఫ్), పోస్టు గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్ ఫర్ ఎగ్జిక్యూటివ్స్(పీజీపీఈఎక్స్) వంటి కోర్సులు అందుబాటులో ఉన్నాయి. వీటితోపాటు ఫెలో ప్రోగ్రామ్ ఇన్ మేనేజ్‌మెంట్(ఎఫ్‌పీఎం), పీహెచ్‌డీలో సైతం ప్రవేశాలు కల్పిస్తున్నాయి. ఈ కోర్సుల్లో ప్రవేశాలను క్యాట్ ద్వారా నిర్వహిస్తున్నారు.

అర్హత: పీజీ కోర్సులకు కనీసం 50 శాతం మార్కులతో బ్యాచిలర్ డిగ్రీ ఉత్తీర్ణత ఉండాలి. ఎస్సీ, ఎస్టీ, పీడబ్ల్యూడీ అభ్యర్థులకు 45 శాతం మార్కులు రావాలి.

ఎంపిక ప్రక్రియ

ఐఐఎంల ప్రవేశ ప్రక్రియలో క్యాట్ స్కోరు కీలకంగా నిలుస్తుంది. ప్రవేశాలు కల్పించే క్రమంలో ఐఐఎంలు అభ్యర్థులకు అనలిటికల్ రైటింగ్ టెస్టు/ రైటింగ్ ఎబిలిటీ టెస్టు, పర్సనల్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నాయి. వీటితోపాటు అకడెమిక్ రికార్డు(కటాఫ్స్), వర్క్‌ఎక్స్‌పీరియన్స్ తదితరాలను పరిగణలోకి తీసుకుంటున్నాయి. ఈ దిశగా ప్రతి ఐఐఎంకు స్వీయ ఎంపిక విధానాన్ని అనుసరించే వెసులుబాటు ఉంది. ఐఐఎంల వెబ్‌సైట్‌లను సందర్శించి వాటి ఎంపిక ప్రక్రియ గురించి తెలుసుకోవచ్చు.

పరీక్షా విధానం

పరీక్ష విధానం గతేడాది తరహానే ఉండే అవకాశం ఉంది. క్యాట్‌ను మూడు గంటల వ్యవధిలో నిర్వహిస్తారు. ప్రశ్నపత్రంలో వెర్బల్ ఎబిలిటీ అండ్ రీడింగ్ కాంప్రహెన్షన్(వీఏఆర్‌సీ-34 ప్రశ్నలు), డేటా ఇంటర్‌ప్రిటేషన్ అండ్ లాజికల్ రీజనింగ్(డీఐఎల్ఆర్-32 ప్రశ్నలు), క్వాంటిటేటివ్ ఎబిలిటీ(క్యూఏ-34 ప్రశ్నలు) విభాగాలు ఉంటాయి. ప్రశ్నపత్రంలో ఎంసీక్యూస్, నాన్ ఎంసీక్యూస్ ఉంటాయి.

వెర్బల్ ఎబిలిటీ(వీఏ)

క్యాట్ ప్రశ్నపత్రంలో వెర్బల్ ఎబిలిటీ అండ్ రీడింగ్ కాంప్రెహెన్షన్ మొదటి విభాగంగా ఉంటోంది. ఇందులో అభ్యర్థుల భాషా పరిజ్ఞానం, భాష వాడుకను పరీక్షిస్తారు. ఈ విభాగంలో మంచి మార్కులు సాధించాలంటే.. పారాసమ్మరీ, జంబుల్డ్ పారాగ్రాఫ్, పికింగ్ ఆడ్ సెంటెన్స్ ఔట్ ఆఫ్ జంబుల్డ్ పారగ్రాఫ్ తదితరాలపై పట్టుసాధించాల్సి ఉంటుంది.

రీడింగ్ కాంప్రహెన్షన్(ఆర్‌సీ)

ఎక్కువ మంది ఆర్‌సీ ప్రశ్నలను క్లిష్టంగా భావిస్తుంటారు. ఆర్‌సీలో అడిగే ప్రశ్నలన్నీ మల్టిపుల్‌ఛాయిస్ విధానంలో నెగిటివ్ మార్కింగ్‌తో ఉంటాయి. వీఏ, ఆర్‌సీ ప్రశ్నల మధ్య ప్రధాన వ్యత్యాసం కూడా ఇదే. ప్యాసేజ్ భావాన్ని అవగాహన చేసుకుంటూ.. ఆర్‌సీ ప్రిపరేషన్‌ను కొనసాగించాలి. ఈ దిశగా ఆన్‌లైన్ ప్రాక్టీస్ ఉపయోగపడుతుంది. దీన్నుంచి రీజనింగ్, అసంప్షన్, ట్రూ ఆర్ ఫాల్స్ కోణంలోనూ ప్రశ్నలు వస్తున్నాయి.

డీఐఎల్ఆర్

క్యాట్ ప్రిపేరయ్యే అభ్యర్థులు డీఐఎల్ఆర్ విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలి. మిగిలిన రెండు విభాగాల్లో మంచి ప్రతిభ చూపినప్పటికీ... డీఐఎల్ఆర్‌లో రాణించలేక చాలామంది ఐఐఎంల్లో చదివే అవకాశం కోల్పోతున్నారు. కాబట్టి అభ్యర్థులు సెక్షనల్ కటాఫ్‌పై ప్రత్యేక దృష్టిపెట్టాలి. ఈ దిశగా క్యాట్ డీఐ ప్రశ్నల శైలిని పరిశీలించడం, డేటా ఇంటర్‌ప్రిటేషన్స్‌కు సంబంధించిన ప్రామాణిక పుస్తకాలను ప్రిపేరవ్వడం లాభిస్తుంది.

లాజికల్ రీజనింగ్

దీనిపై అడిగే ప్రశ్నలు అభ్యర్థుల అనలిటికల్, లాజికల్ స్కిల్స్‌ని పరీక్షించేవిగా ఉంటాయి. లాజికల్ రీజనింగ్ ద్వారా అభ్యర్థుల్లోని సిస్టమాటిక్ థాట్ ప్రాసెస్‌ను అంచనా వేస్తారు. లేటెస్ట్ ట్రెండ్స్‌ను అనుసరించడం ద్వారా ఇందులో మంచి మార్కులు పొందవచ్చు.

క్వాంటిటేటివ్ అప్టిట్యూట్

క్వాంటిటేటివ్ అప్టిట్యూట్‌కి సంబంధించి ప్రామాణిక పుస్తకాలను అనుసరించాలి. తద్వారా అభ్యర్థులకు కాన్సెప్ట్యుల్ అవగాహన ఏర్పడుతుంది. ఈ విభాగంలో అర్థమెటిక్, ఆల్‌జీబ్రా, జామెట్రీ, మోడ్రన్ మ్యాథ్స్ తదితరాలు ముఖ్య టాపిక్స్‌గా ఉంటాయి. బేసిక్స్‌పై పట్టుసాధించగలిగితే క్వాంటిటేటివ్ అప్టిట్యూడ్‌లో మంచి మార్కులు సాధించొచ్చు.

సిలబస్

ఐఐఎంలు క్యాట్‌కు సంబంధించి ఎలాంటి నిర్దిష్టమైన సిలబస్ సూచించట్లేదు. కానీ, గత కొన్నేళ్ల క్యాట్ ప్రశ్నలు; ట్రెండ్స్‌ను పరిశీలించి విభాగాల వారీగా నిపుణులు సూచిస్తున్న సిలబస్...

వెర్బల్ రీజనింగ్ అండ్ రీడింగ్ కాంప్రెహెన్షన్

ఇందులో వెర్బల్ ఎబిలిటీ, రీడింగ్ కాంప్రెహెన్షన్, సినానిమ్స్-ఆంటోనిమ్స్, ఇంగ్లిష్ యూసేజ్ ఆఫ్ గ్రామర్, జంబుల్డ్ పారాగ్రాఫ్, క్లోజ్ పాసేజ్, వెర్బల్ రీజనింగ్, ఫ్యాక్ట్స్,ఇన్ఫరెన్సెస్,జడ్జిమెంట్స్ వంటివి ముఖ్యమైన అంశాలు.

డేటా ఇంటర్‌ప్రిటేషన్, లాజికల్ రీజనింగ్

ఈ టాపిక్‌లో బార్‌గ్రాఫ్స్, కేస్‌లెట్స్, కాలమ్ గ్రాఫ్స్, టేబుల్స్, లైన్‌ఛార్ట్స్, వెన్ డయాగ్రామ్స్, పై ఛార్ట్స్, కాంబినేషన్ ఆఫ్ టు ఆర్ మోర్ టైప్స్ లింక్డ్ టు ఈచ్ అదర్, బ్లడ్ రిలేషన్స్, క్యాలెండర్స్, క్యూబ్స్, క్లాక్స్, నంబర్ అండ్ లెటర్ సిరీస్, బైనరీ లాజిక్, సీటింగ్ అరేంజ్‌మెంట్‌లు ప్రధానమైనవి.

క్వాంటిటేటివ్ అప్టిట్యూడ్


ఇందులో పార్ట్‌నర్‌షిప్స్, పర్సంటేజెస్, కాంపౌండ్ ఇంట్రెస్ట్, ట్రిగనోమెట్రి, నంబర్ సిస్టమ్స్, రేషియో, ప్రపోర్షన్ అండ్ వేరియేషన్, యావరేజెస్, స్పీడ్, టైమ్ అండ్ డిస్టెన్స్, సింపుల్ ఇంట్రెస్ట్, పర్ముటేషన్స్ అండ్ కాంబినేషన్, ప్రాఫిట్, లాస్ అండ్ డిస్కౌంట్, ఎల్‌సీఎం అండ్ హెచ్‌సీఎఫ్, టైమ్ అండ్ వర్క్, ప్రోగ్రెషన్ అండ్ సిరీస్, ఆల్జీబ్రా, మిక్చర్స్ అండ్ అలిగేషన్స్, జామెట్రి తదితరం కీలకంగా నిలుస్తున్నాయి.

మాక్‌టెస్టులు ప్రాక్టీస్ చేయాలి

క్యాట్-2020 అభ్యర్థులు ముందుగా ప్రస్తుత పరిస్థితులను ఆకళింపు చేసుకొని ప్రిపరేషన్ పరంగా ప్రతికూల ఆలోచనలకు దూరంగా ఉండాలి. ఇన్‌స్టిట్యూట్‌లకు హాజరుకాకపోయినప్పటికీ.. ఆన్‌లైన్ క్లాసుల సౌలభ్యం అందుబాటులో ఉంది. దీన్ని సమర్థమంతంగా వినియోగించుకోవాలి. క్యాట్‌లో ప్రాథమిక అంశాలకు సంబంధించిన అప్లికేషన్స్‌పై అభ్యర్థుల పరిజ్ఞానాన్ని అంచనావేస్తారు. సరైన దిశలో నైపుణ్యాలను పెంపొందించుకోవడం, కాన్సెప్ట్యువల్ అవగాహన-అప్లికేషన్లపై పట్టు పెం

దిక్సూచి

గిరిజన యువతకు డిజిటల్ శిక్షణ



డిజిటల్ టెక్నాలజీ అన్ని రంగాలకు విస్తరిస్తోంది. ఈ సాంకేతికతపై యువత అమితంగా ఆసక్తి కనబరుస్తుండడంతో కేంద్రం అనేక శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ఈ కోవలోనే 'గోల్' (గోయింగ్ ఆన్‌లైన్ యాజ్ లీడర్స్) ట్రైనింగ్ ప్రోగ్రామ్ రూపొందించింది. ఇందులో భాగంగా గ్రామీణ ప్రాంతాల గిరిజన యువత కోసం రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ (ఏపీ ఎస్ఎస్‌డీసీ), ఫేస్‌బుక్ కలిసి డిజిటల్ అంశాల్లో శిక్షణను అందిస్తున్నాయి. వివరాలు తెలుసుకుందాం.....

కేంద్ర గిరిజన శాఖ సహకారంతో ఫేస్‌బుక్ ఇండియా ఆధ్వర్యంలో శిక్షణ ఉంటుంది. డిజిటల్ సాంకేతికతపై అవగాహన కల్పించడమే ఈ ఆన్‌లైన్ నైపుణ్య శిక్షణ ప్రధాన ఉద్దేశం. ఇందులో భాగంగా లీడర్‌షిప్, డిజిటల్ అక్షరాస్యత సంబంధిత అంశాలను వివరిస్తారు. ఈ ట్రైనింగ్ ప్రోగ్రామ్ పూర్తిచేసుకొన్నవారికి ఫేస్‌బుక్ ఇండియా, గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ఏపీఎస్ఎస్‌డీసీలు ఉమ్మడిగా సర్టిఫికెట్లు ప్రదానం చేస్తాయి.

మెంటీలు: 18 నుంచి 35 ఏళ్ల మధ్య వయసు ఉన్న గిరిజనులు దరఖాస్తు చేసుకోవచ్చు. వ్యాపారం, విద్య, కళ, సంస్కృతి, నృత్యం, ఆరోగ్యం, రాజకీయాలు, పరిశోధన, వ్యవస్థాపక రంగాల్లో ఆసక్తి ఉన్నవారందరూ మెంటీలుగా అప్లయ్ చేసుకోవచ్చు.

●●●

మెంటార్‌లు: వ్యాపారం, విద్య, ఆరోగ్యం, రాజకీయాలు, కళలు, వ్యవస్థాపక రంగాల్లో ఇతరులను ప్రభావితం చేయడంతోపాటు వారిని గైడ్ చేసే సత్తా ఉన్నవారందరూ మెంటార్‌గా దరఖాస్తు చేసుకోవచ్చు. డిజిటల్ శిక్షణతో వీరు సమర్థవంతులైన నాయకులుగా రాణించే వీలుంటుంది.

●●●

శిక్షణలో భాగంగా సంస్థల ప్రతినిధులతో చర్చించే విధానం, వారి నమ్మకాన్ని చూరగొనే మాట తీరు ఎలా ఉండాలో శిక్షణ ఇస్తారు. వ్యవస్థాపక పద్ధతులను వివరిస్తారు. నాయకత్వ లక్షణాలను పెంపొందించుకొనే విధానాలను తెలియజేస్తారు.

ఎంపిక విధానం

★ అభ్యర్థుల ప్రతిభ, నాయకత్వ లక్షణాలు, ఎంచుకొన్న రంగం ఆధారంగా వారిని మెంటార్స్, మెంటీలుగా ఎంపిక చేస్తారు. ఇద్దరికీ కొన్ని ప్రత్యేక అవకాశాలు కల్పిస్తారు. దీనివల్ల శిక్షణ అనంతరం వీరికి ప్రత్యేక గుర్తింపు లభిస్తుంది. ఫేస్‌బుక్, వాట్సాప్, ట్విట్టర్ వంటి సామాజిక మాధ్యమాల ద్వారా మార్కెటింగ్ చేసే ఉత్పత్తులకు లింక్ వ్యవస్థాపకులుగా రాణించే అవకాశం లభిస్తుంది.

ముఖ్య సమాచారం

★ దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 14
★ టోల్ ఫ్రీ నెం: 18004252422
★ వెబ్‌సైట్: www.apssdc.in

డిజిటల్ బేటీ

గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు డిజిటల్ రంగంపై శిక్షణ ఇచ్చేందుకు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ.. ఫేస్‌బుక్, మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలతో ఒప్పందం కుదుర్చుకుని 'డిజిటల్ బేటీ' కార్యక్రమాన్ని ఆరంభించింది.

★ గ్రామీణ మహిళలకు అవసరమైన నైపుణ్య శిక్షణను అందించి వారిని వ్యాపార రంగంలో ముందువరసలో నిలిపే లక్ష్యంతో ఈ శిక్షణా కార్యక్రమాన్ని రూపొందించారు.
★ ఏపీఎస్ఎస్‌డీసీ, ఫేస్‌బుక్ ఉమ్మడిగా 'డిజిటల్ బేటీ' శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తాయి.
★ ప్రాథమిక నైపుణ్య శిక్షణను ఏపీఎస్ఎస్‌డీసీ, డిజిటల్ శిక్షణను ఫేస్‌బుక్ అందిస్తాయి. డిజిటల్ మార్కెటింగ్, ఆన్‌లైన్ సేఫ్టీ, ఫేస్‌బుక్ జాబ్స్ తదితరాంశాలను ఉమ్మడిగా నేర్పిస్తారు.
★ ఆన్‌లైన్ వ్యవహారాల్లో జాగ్రత్తగా వ్యవహరించడం, సాంకేతికతను వినియోగించడంలో బాధ్యతగా ఉండడం వంటి అంశాలను తెలియజేస్తారు.
★ ఏపీఎస్ఎస్‌డీసీ అందించే కంటెంట్ తెలుగు మాధ్యమంలో ఉంటుంది. సెల్ఫ్ లెర్నింగ్ పద్ధతిలో దీన్ని డిజైన్ చేశారు.
★ ఫేస్‌బుక్ టూల్స్‌ను ఉపయోగించి వ్యాపారాభివృద్ధి అంశాలను నిర్ధారించుకోవడం నేర్పిస్తారు. శిక్షణ అనంతరం నిర్వహించే పరీక్షలో ఉత్తీర్ణులైనవారికి ఏపీఎస్ఎస్‌డీసీ, ఫేస్‌బుక్ ఉమ్మడిగా పార్టిసిపేషన్ సర్టిఫికెట్ అందిస్తాయి. ★ వెబ్‌సైట్: www.apssdc.in

ఉద్యోగాలు

ఐటీఐ అప్రెంటీస్‌లు

ఆర్టిఫీషియల్ లింబ్స్ మ్యానుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఆలిమ్‌కో) - ఐటీఐ అప్రెంటీస్‌ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. ❍ ఖాళీలు: **74**
❍ ట్రేడ్‌లు: ఫిట్టర్, ఎలక్ట్రీషియన్, ఎలక్ట్రానిక్స్ మెకానిక్, కార్పెంటర్, మెషినిస్ట్, టర్నర్, ప్లంబర్, వెల్డర్, మెకానిక్ మెషీన్ టూల్ మెయింటెనెన్స్, ప్లంబర్, కోపా
❍ అర్హత: పదోతరగతి, సంబంధిత ట్రేడ్‌లో ఐటీఐ
❍ ఈమెయిల్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 20
❍ ఈమెయిల్: apprentice@alimco.in

నాల్కోలో డాక్టర్లు

నేషనల్ అల్యూమినియం కంపెనీ లిమిటెడ్ కింది ఉద్యోగాల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
❍ ఖాళీలు: **8**
❍ ఉద్యోగాలు: జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్లు 2, స్పెషలిస్టులు 6
❍ అర్హత: ఎంబీబీఎస్ ఉత్తీర్ణతతోపాటు సంబంధిత విభాగంలో ఎండీ/ఎంఎస్ పూర్తిచేసి ఉండాలి.
❍ ఇంటర్వ్యూ తేదీ: జూలై 15
❍ వెబ్‌సైట్: www.nalcoindia.com

ఐటీబీపీలో కానిస్టేబుళ్లు

ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్ (ఐటీబీపీ) - స్పోర్ట్స్ కోటా కింద కానిస్టేబుల్ / జనరల్ డ్యూటీ ఉద్యోగాల భర్తీకి పురుషులు, మహిళల నుంచి దరఖాస్తులు కోరుతోంది. ❍ ఖాళీలు: **51**
❍ క్రీడలు: బాక్సింగ్, రెజ్లింగ్, కబడ్డీ, ఆర్చరీ, వాలీబాల్, షూటింగ్, ఐస్ హాకీ.
❍ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: జూలై 13 నుంచి
❍ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 26
❍ వెబ్‌సైట్: recruitment.itbpolice.nic.in

ఆచార్య ఎన్‌జి రంగా విశ్వవిద్యాలయం

అగ్రి వర్సిటీలో ఆన్‌లైన్ కోర్సులు



దిక్సూచి

సమాచారం

- **ఆఖరు తేదీ:** జూలై 15
- **చిరునామా:** సార్వత్రిక దూరవిద్యా కేంద్రం, డీన్(వ్యవసాయం) కార్యాలయం, పరిపాలనా భవనం, ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, లాం, గుంటూరు - 522034.
- **ఫోన్. నెం.** 8008788776
- **వెబ్‌సైట్:** www.angrau.ac.in

సర్టిఫికెట్ కోర్సులు

- తేనెటీగల పెంపకం
- సేంద్రియ వ్యవసాయం
- మిద్దె తోటల పెంపకం
- పుట్టగొడుగుల పెంపకం

ఒక్కో కోర్సు కాల వ్యవధి ఎనిమిది వారాలు(రెండు నెలలు). గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు, మహిళలు, ఆసక్తిగల యువత దరఖాస్తు చేసుకోవచ్చు. ఒక్కో కోర్సు ఫీజు రూ.1000. ఈ కోర్సులను తెలుగు మాధ్యమంలో నిర్వహిస్తారు.

అర్హత: ఆరో తరగతి పాసై ఉండాలి. తెలుగులో రాయడం, చదవడం వచ్చి ఉండాలి. వయో పరిమితి నిబంధన లేదు.

రైతులకు అవసరమైన వ్యవసాయ పరిజ్ఞానాన్ని అందించడంలో విభిన్న మార్గాల్ని వ్యవసాయ విశ్వవిద్యాలయాలు అనుసరిస్తున్నాయి. గుంటూరులోని ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం తాజాగా ఆన్‌లైన్ దూరవిద్యా విధానాన్ని ఎంచుకుంది. రైతులకు సుపరిచితమైన అంశాల్లో నైపుణ్యం సాధించేందుకు సర్టిఫికెట్ కోర్సులను అందిస్తోంది.

దరఖాస్తు విధానం

అభ్యర్థులు వెబ్‌సైట్‌లో ఉన్న దరఖాస్తును డౌన్‌లోడ్ చేసుకోవాలి. వివరాలన్నీ నింపి ఫీజు సంబంధిత డీడీ/మనీఆర్డర్‌ని జతచేసి పంపాలి. డీడీ/మనీఆర్డర్‌ను 'Open And Di-stance Learn-ing Centre ANG-RAU' పేరిట గుంటూరులో చెల్లే విధంగా తీసుకోవాలి.

ఆన్‌లైన్ తరగతులు

జూలై 24 నుంచి ఆన్‌లైన్ విధానంలో తరగతులు ప్రారంభమవుతాయి. నమోదు చేసుకొన్న అభ్యర్థులకు ఇంటర్నెట్ సదుపాయం(కంప్యూటర్ / ఆండ్రాయిడ్ ఫోన్) ఉండాలి. కోర్సు ప్రారంభం కాగానే పాఠ్య ప్రణాళిక అంశాలున్న పుస్తకాన్ని పోస్టు ద్వారా అభ్యర్థులకు పంపుతారు. వారానికి ఒక రోజు గురువారం/శుక్రవారం/శనివారం ఆన్‌లైన్ తరగతులు జరుగుతాయి. ఒక్కో తరగతిని రెండు గంటలు నిర్వహిస్తారు. ప్రతి తరగతిలో క్విజ్‌లు, అసైన్‌మెంట్లు ఉంటాయి. ఈ క్లాసులకు 100 శాతం హాజరు తప్పనిసరి. కోర్సు పూర్తయిన తరవాత పరీక్ష ఉంటుంది. కనీసం 50 శాతం మార్కులు వస్తేనే సర్టిఫికెట్ ఇస్తారు.

అడ్మిషన్స్

ఏవియేషన్ కోర్సులు

అమేథీ(ఫరస్తాగంజ్)లోని రాజీవ్ గాంధీ నేషనల్ ఏవియేషన్ యూనివర్సిటీ రెండు కోర్సులకు నోటిఫికేషన్ విడుదల చేసింది.

- పీజీ డిప్లొమా ఇన్ ఎయిర్‌పోర్ట్ ఆపరేషన్స్ - రెండు సెక్షన్లు కలిపి 96 సీట్లు - జిఎంఆర్ ఎయిర్‌పోర్ట్స్‌లో ఆరునెలల ఇంటర్న్‌షిప్‌తో కలిపి ఏడాదిన్నర కోర్సు - కనీసం 55 శాతం(ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 50 శాతం) అగ్రిగేట్ మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణులు అర్హులు.
- బ్యాచిలర్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్(బిఎంఎస్) ఇన్ ఏవియేషన్ సర్వీసెస్ అండ్ ఎయిర్ కార్గో - రెండు సెక్షన్లు కలిపి 96 సీట్లు - ఇంటర్‌లో మేథ్స్‌కు తోడు కనీసం 50 శాతం(ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 45 శాతం) అగ్రిగేట్ మార్కులతో మేథ్స్/ బిజినెస్ మేథ్స్/ బిజినెస్ స్టాటిస్టిక్స్ ఒక సబ్జెక్టుగా డిగ్రీ ఉత్తీర్ణులు అర్హులు.

ఆఖరు తేదీ: జూలై 29 **ఎంట్రెన్స్ టెస్ట్:** ఆగస్టు 16

వెబ్‌సైట్:
https://www.rgnau.ac.in/sites/default/files/inline-files/PGDAO_Advt_2020-2021.pdf
https://www.rgnau.ac.in/sites/default/files/inline-files/BMS_Advt_2020-2021.pdf

ఎన్‌పిటిఐ

ఫరీదాబాద్(హర్యానా)లోని నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్(ఎన్‌పిటిఐ) ఒక ఏడాది కాలవ్యవధి కలిగిన పీజీ డిప్లొమా కోర్సులకు దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. పవర్‌ప్లాంట్ ఇంజనీరింగ్, స్మార్ట్ గ్రిడ్ టెక్నాలజీస్, పవర్ సిస్టమ్ ఆపరేషన్, రెన్యూవబుల్ ఎనర్జీ అండ్ గ్రిడ్ ఫేస్ టెక్నాలజీస్, ఎనర్జీ మార్కెట్ మేనేజ్‌మెంట్‌లో పీజీ డిప్లొమా కోర్సులను అందిస్తోంది. నిర్దేశిత మార్కులతో సంబంధిత డిగ్రీ ఉత్తీర్ణులు అర్హులు. ఆగస్టు 8లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. వీడియోకాలింగ్/కాన్ఫరెన్సింగ్ పద్ధతిలో ఆగస్టు 10, 11 తేదీల్లో ఇంటర్వ్యూ ఉంటుంది. **వెబ్‌సైట్:** www.npti.gov.in

సీడాక్‌లో ఎంటెక్

తిరువనంతపురంలోని సీడాక్ ఎంటెక్‌లో రెండు కోర్సులకు దరఖాస్తులను కోరుతోంది. ఎంటెక్ - వివిఎల్‌ఎస్‌ఐ అండ్ ఎంబెడ్డెడ్ సిస్టమ్స్, ఎంటెక్ - సైబర్ ఫోరెన్సిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ కోర్సులను అందిస్తోంది. రెండేళ్ల ఫుల్ టైమ్ కోర్సులు. చెరి 18 సీట్లు ఉన్నాయి. కనీసం 60 శాతం అగ్రిగేట్ మార్కులతో ఇంజనీరింగ్ డిగ్రీ పాసై ఉండాలి. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు పాసైతే సరిపోతుంది. గేట్‌లో సాధించిన స్కోర్ ఆధారంగా ఎంపిక ఉంటుంది. జూలై 22లోపు దరఖాస్తు చేసుకోవాలి.
వెబ్‌సైట్: http://www.erdciit.ac.in/doc/Brochure_2020.pdf

టూల్ రూమ్ డిప్లొమా

ఔరంగాబాద్‌లోని ఎంఎస్ఎంఇ - ఇండో జర్మన్ టూల్ రూమ్ డిప్లొమా కోర్సులకు నోటిఫికేషన్ విడుదల చేసింది.

- అడ్వాన్స్ టూల్ డిప్లొమా ఇన్ టూల్ అండ్ డై మేకింగ్ - 60 సీట్లు - నాలుగేళ్ల కోర్సు
- డిప్లొమా ఇన్ - 60 సీట్లు - మూడేళ్లు
- సర్టిఫికెట్ కోర్స్ ఇన్ మెషినిస్ట్ (టూల్ రూమ్) - 40 సీట్లు - రెండేళ్లు

మేథ్స్, సైన్స్ సబ్జెక్టులుగా కనీసం 60 శాతం అగ్రిగేట్ మార్కులతో టెన్త్ పాసై ఉండాలి. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు 50 శాతం మార్కులు సాధిస్తే సరిపోతుంది. వయస్సు జూలై 1 నాటికి 15-19 సంవత్సరాల మధ్య ఉండాలి. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు మూడేళ్ల వరకు సడలింపు ఉంటుంది. మొదటి రెండు కోర్సులకు వార్షిక ఫీజు రూ.46,000. చివరి కోర్సుకు రూ.39,000. ఆన్‌లైన్‌లో జూలై 18లోపు దరఖాస్తు చేసుకోవాలి. జూలై 26న ఎంట్రెన్స్ ఎగ్జామ్ జరుగుతుంది. **వెబ్‌సైట్:** www.igtraur.org

దిక్సూచి

ఏపీ నిట్‌లో ఫ్యాకల్టీ

తాడేపల్లిగూడెంలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వివిధ డిపార్టుమెంట్లు, స్కూళ్లలో తాత్కాలిక ప్రాతిపదికన అడ్‌హక్ ఫ్యాకల్టీ నియామకానికి దరఖాస్తులు కోరుతోంది.

- విభాగాలు: సివిల్ ఇంజనీరింగ్, బయోటెక్నాలజీ, కెమికల్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, మెకానికల్, మెటలర్జికల్ అండ్ మెటీరియల్స్, స్కూల్ ఆఫ్ సైన్సెస్ అండ్ హ్యూమానిటీస్ (మేథమెటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, ఇంగ్లీష్), స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ మేనేజ్‌మెంట్
- అర్హత: సంబంధిత విభాగంలో బీఈ / బీటెక్ / ఎంటెక్ / ఎంఎస్సీ / ఎంకాం / ఎంబీఏ పూర్తిచేసి ఉండాలి. పీహెచ్‌డీ అభ్యర్థులకు ప్రాధాన్యం ఉంటుంది.
- వేతనం: పీహెచ్‌డీ అర్హత ఉన్నవారికి నెలకు రూ.60,000; ఇతరులకు రూ.50,000
- ఒప్పంద వ్యవధి: 2021 మే 31 వరకు
- ఎంపిక: షార్ట్‌లిస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
- మెరిట్ జాబితా విడుదల: జూలై 20
- ఈమెయిల్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 14
- ఈమెయిల్: adhocfaculty.recruitment@nitandhra.ac.in
- వెబ్‌సైట్: www.nitandhra.ac.in/

వ్యవసాయ శాఖలో ఖాళీలు

గుంటూరులోని వ్యవసాయ శాఖ కమిషనర్ కార్యాలయం - ఆంధ్రప్రదేశ్ కరవు సంసిద్ధతా పథకం (పల్లె జీవం) ప్రాజెక్ట్ కోసం కింది సిబ్బంది నియామకానికి దరఖాస్తులు కోరుతోంది.

- ఖాళీలు: **5**
- ఉద్యోగాలు: ప్రొక్యూర్‌మెంట్ స్పెషలిస్ట్ అండ్ కాంట్రాక్ట్ మేనేజర్ 1, ఫైనాన్స్ ఆఫీసర్ 1, కోఆర్డినేటర్ 1, సీనియర్ అకౌంట్స్ అసిస్టెంట్ 1, డేటా బేస్ ఎంఐఎస్ అండ్ ఎంఐఈ 1
- చిరునామా: ఆంధ్రప్రదేశ్ కరవు సంసిద్ధతా పథకం (పల్లె జీవం), వ్యవసాయ శాఖ కమిషనర్, సంచాలకులు, చుట్టుగుంట, గుంటూరు.
- వెబ్‌సైట్: www.apdmp.in

మేనేజ్‌మెంట్ ట్రైనీలు

రాష్ట్రీయ కెమికల్స్ అండ్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్ (ఆర్‌సీఎఫ్ఎల్) కింది ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ఖాళీలు: **393**
- ఉద్యోగాలు: ఆపరేటర్ ట్రైనీలు (కెమికల్) 125, మేనేజ్‌మెంట్ ట్రైనీలు (కెమికల్ 60, మెకానికల్ 48, ఇన్‌స్ట్రుమెంటేషన్ 35, ఎలక్ట్రికల్ 22, బాయిలర్ 21), బాయిలర్ ఆపరేటర్లు 25, జూనియర్ ఫైర్‌మెన్ 23, అసిస్టెంట్ ఆఫీసర్లు (మార్కెటింగ్) 14, కెమికల్ ఇంజనీర్లు 10, మార్కెటింగ్ ఆఫీసర్లు 10
- ఎంపిక: రిక్రూట్‌మెంట్ ఎగ్జామ్ ద్వారా
- రిక్రూట్‌మెంట్ ఎగ్జామ్ తేదీ: ఆగస్టు 14
- ఫలితాలు విడుదల: ఆగస్టు 24
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 15
- వెబ్‌సైట్: www.rcfltd.com

లాటరీ ద్వారా..

గురుకుల ప్రవేశాలు

పాఠశాల విద్యార్థులను బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దడంలో గురుకుల విద్యాలయాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఇక్కడి ఉన్నత విద్యా ప్రమాణాలు, నామమాత్ర ఫీజుల వల్ల ఈ పాఠశాలలకు ఆదరణ, పోటీ అధికమనే చెప్పాలి. ఆంధ్రప్రదేశ్ గురుకుల విద్యాలయాల సంస్థ (గుంటూరు) అయిదో తరగతిలో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల చేసింది.



రాష్ట్ర వ్యాప్తంగా 50 గురుకుల పాఠశాలలు ఉన్నాయి. వీటిలో 38 జనరల్ గురుకులాలు, 12 మైనారిటీ పాఠశాలలు ఉన్నాయి. గుంటూరు జిల్లా తాడికొండలోని రీజనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ గురుకుల బాలుర పాఠశాలలు, అనంతపురం జిల్లా కొడిగెనహళ్ళి పాఠశాలలు ప్రముఖమైనవి. ప్రస్తుత విద్యా సంవత్సరానికి అయిదవ తరగతిలో ప్రవేశానికి లాటరీ పద్ధతిని అనుసరిస్తున్నారు. విద్యార్థులను జిల్లాల వారీగా సంబంధిత కలెక్టరు కార్యాలయంలో లాటరీ ద్వారా ఎంపిక చేస్తారు. వీరికి కౌన్సిలింగ్ ద్వారా పాఠశాలలను కేటాయిస్తారు. విద్యార్థి ప్రాంతం, ఐచ్ఛికత, రిజర్వేషన్ ఆధారంగా ప్రవేశాలు ఉంటాయి.

- తాడికొండ పాఠశాలలకు నెల్లూరు మినహా ఎనిమిది కోస్తా జిల్లాల విద్యార్థులు అర్హులు.
- కొడిగెనహళ్లి పాఠశాలలకు నెల్లూరు సహా నాలుగు రాయలసీమ జిల్లాల విద్యార్థులు అర్హులు.
- వేంపల్లి కడప జిల్లా పాఠశాలను ముస్లిం, ఎస్సీ, ఎస్టీ బాలికలకు కేటాయించారు.
- జనరల్ పాఠశాలలకు అన్ని కేటగిరీల స్థానిక విద్యార్థులు అర్హులు.
- ఏదైనా రిజర్వేషన్ కేటగిరీలో సీట్లు మిగిలితే వాటిని తరవాతి రిజర్వేషన్ విద్యార్థులకు కేటాయిస్తారు. మైనారిటీ ఖాళీలను మాత్రం ఏ కేటగిరీతోనూ భర్తీచేయరు.
- దివ్యాంగులు, అనాథలు, సైనికోద్యోగుల పిల్లల కేటగిరీ ఖాళీలు మిగిలితే మెరిట్ ప్రకారం ఓపెన్ విద్యార్థులకు కేటాయిస్తారు.

పట్టణ విద్యార్థులు కూడా..

ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో నాలుగో తరగతి వరకు చదివి ఉండాలి. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు దరఖాస్తుకు అర్హులు. పట్టణ ప్రాంతాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. విద్యార్థి కుటుంబ వార్షిక ఆదాయం రూ.1,00,000 మించకూడదు. సైనికోద్యోగుల పిల్లలకు ఈ నిబంధన వర్తించదు. ఓసీ, బీసీ వర్గాల విద్యార్థులు 2009 సెప్టెంబరు 1 నుంచి 2011 ఆగస్టు 31 మధ్య; ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు 2007 సెప్టెంబరు 1 నుంచి 2011 ఆగస్టు 31 మధ్య జన్మించి ఉండాలి.

దరఖాస్తు విధానం

- విద్యార్థులు ప్రాథమిక సమాచారం తెలిపి ఆన్‌లైన్ ద్వారా ఫీజు చెల్లించిన తరవాత ఓ జర్నల్ నెంబరు కేటాయిస్తారు.
- జర్నల్ నెంబరు ఆధారంగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు. పూర్తిగా నింపిన దరఖాస్తు కాపీని ప్రింట్ తీసుకోవాలి.
- ఆన్‌లైన్‌లో దరఖాస్తు (ఫోటోసహా)ను అప్‌లోడ్ చేయగానే రిఫరెన్స్ నెంబరు ఇస్తారు. దీన్ని గుర్తుంచుకోవాలి.
- గురుకుల సంస్థకుగానీ, పాఠశాలకుగానీ నేరుగా పంపిన దరఖాస్తులను అనుమతించరు.

సీట్ల వివరాలు

ప్రతీ (జనరల్, మైనారిటీ) పాఠశాలలో 80 సీట్లు ఉన్నాయి. పీలేరు - చిత్తూరు జిల్లా, కర్నూలు మైనారిటీ బాలుర పాఠశాలల్లో మాత్రం 40 సీట్లు ఉన్నాయి. జనరల్ పాఠశాలల్లో ఓసీలకు 41 శాతం, బీసీలకు 29 శాతం, ఎస్సీలకు 15 శాతం, ఎస్టీలకు 6 శాతం, దివ్యాంగులకు 3 శాతం, సైనికుల పిల్లలకు 3 శాతం, అనాథలకు 3 శాతం సీట్లు కేటాయించారు. మైనారిటీ పాఠశాలల్లో ఎస్సీలకు 15 శాతం, ఎస్టీలకు 6 శాతం, మైనారిటీ దివ్యాంగులకు 3 శాతం, అనాథలకు 3 శాతం, మైనారిటీ వర్గానికి 73 శాతం సీట్లు ప్రత్యేకించారు.

ముఖ్య సమాచారం

- దరఖాస్తు ఫీజు: రూ.50
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 20
- లాటరీ ద్వారా విద్యార్థుల ఎంపిక: జూలై 27
- ఫోన్ నెం: 9676404618, 7093323250
- వెబ్‌సైట్: http://aprjdc.apcfss.in

దిక్సూచి

జాబ్స్

ఆర్‌సిఎఫ్‌ఎల్‌లో 393 ఖాళీలు

రాష్ట్రీయ కెమికల్స్ అండ్ ఫర్టిలైజర్స్ లిమిటెడ్(ఆర్‌సిఎఫ్ఎల్) మేనేజ్‌మెంట్ ట్రైనీలు, అసిస్టెంట్ ఆఫీసర్‌ల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. మొత్తం 393 ఖాళీలు ఉన్నాయి. ఇందులో 125 ఆపరేటర్ ట్రైనీ(కెమికల్), 60 మేనేజ్‌మెంట్ ట్రైనీ(కెమికల్), 48 మేనేజ్‌మెంట్ ట్రైనీ(మెకానికల్), 35 మేనేజ్‌మెంట్ ట్రైనీ(ఇన్‌స్ట్రుమెంటేషన్), 25 బాయిలర్ ఆపరేటర్, 23 జూనియర్ ఫైర్‌మన్, 22 మేనేజ్‌మెంట్ ట్రైనీ(ఎలక్ట్రికల్), 21 మేనేజ్‌మెంట్ ట్రైనీ(బాయిలర్), 14 అసిస్టెంట్ ఆఫీసర్(మార్కెటింగ్), 10 ఇంజనీర్(కెమికల్), 10 ఆఫీసర్(మార్కెటింగ్) పోస్టులు ఉన్నాయి. అర్హులైన అభ్యర్థులు ఆన్‌లైన్ ఎగ్జామ్ ఆగస్టు 14న నిర్వహిస్తారు.

వెబ్‌సైట్: https://www.rcfltd.com/

ఎయిమ్స్, భోపాల్‌లో..

భోపాల్‌లోని ఆలిండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఎయిమ్స్)లో టీచింగ్ పోస్టుల భర్తీకి ప్రకటన వెలువడింది. మొత్తం 155 ఖాళీలను భర్తీ చేయనున్నారు. ఇందులో 64 అసిస్టెంట్ ప్రొఫెసర్, 39 అసోసియేట్ ప్రొఫెసర్, 33 ప్రొఫెసర్, 19 అడిషినల్ ప్రొఫెసర్ పోస్టులు ఉన్నాయి. జనరల్, ఓబీసీ రూ.2000, ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులు రూ.500 దరఖాస్తు ఫీజుగా చెల్లించాలి. దరఖాస్తు విధానం, ఫీజు చెల్లింపు ప్రక్రియను ఆన్‌లైన్ విధానంలో పూర్తి చేయాలి. అర్హత, ఆసక్తిగల అభ్యర్థులు ఆగస్టు 17లోపు దరఖాస్తు చేసుకోవచ్చు.

వెబ్‌సైట్: http://aiimsbhopal.edu.in/



స్టాఫ్ సెలెక్షన్ కమిషన్

- **హిందీ ట్రాన్స్‌లేటర్ పోస్టులకు నోటిఫికేషన్**

స్టాఫ్ సెలెక్షన్ కమిషన్(ఎస్ఎస్సి) జూనియర్ హిందీ ట్రాన్స్‌లేటర్, జూనియర్ ట్రాన్స్‌లేటర్, సీనియర్ హిందీ ట్రాన్స్‌లేటర్ పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసింది. మొత్తం 283 పోస్టులు ఉన్నాయి. ఈ సంఖ్యలో మార్పు ఉండవచ్చు. జూలై 25లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. వీటిలో 275 జూనియర్ హిందీ ట్రాన్స్‌లేటర్, జూనియర్ ట్రాన్స్‌లేటర్ పోస్టులు కాగా మిగిలిన ఎనిమిది సీనియర్ హిందీ ట్రాన్స్‌లేటర్ పోస్టులు.

పోస్టుల వివరాలు

- జూనియర్ ట్రాన్స్‌లేటర్ ఇన్ సెంట్రల్ సెక్రటేరియట్ అఫీషియల్ లాంగ్వేజ్ సర్వీసెస్
- జూనియర్ ట్రాన్స్‌లేటర్ ఇన్ మినిస్ట్రీ ఆఫ్ రైల్వేస్(రైల్వేబోర్డ్)
- జూనియర్ ట్రాన్స్‌లేటర్ ఇన్ ఆర్మ్‌డ్ ఫోర్సెస్ హెడ్ క్వార్టర్స్
- జూనియర్ ట్రాన్స్‌లేటర్ / జూనియర్ హిందీ ట్రాన్స్‌లేటర్ ఇన్ సబార్డినేట్ ఆఫీసెస్
- సీనియర్ హిందీ ట్రాన్స్‌లేటర్(వివిధ కేంద్ర మంత్రిత్వ శాఖలు, విభాగాలు, కార్యాలయాలు). చివరి పోస్టుకు రూ.44,900 - రూ.1,42,400, మిగిలిన అన్ని పోస్టులకు రూ.35,400 - రూ.1,12,400 స్కేలు అమలు చేస్తారు.

అర్హత

బ్యాచిలర్స్ డిగ్రీలో ఇంగ్లీష్‌కు తోడు హిందీలో పోస్టుగ్రాడ్యుయేట్లు ఈ పోస్టులకు అర్హులు. పీజీలో ఇంగ్లీష్, డిగ్రీలో హిందీ ఒక సబ్జెక్టుగా లేదా హిందీ / ఇంగ్లీష్‌లో పీజీకి తోడు ఇంగ్లీష్ ఒక సబ్జెక్టుగా హిందీ మీడియంలో డిగ్రీ అలాగే హిందీ / ఇంగ్లీష్‌లో పీజీకి తోడు హిందీ ఒక సబ్జెక్టుగా ఇంగ్లీష్ మీడియంలో డిగ్రీ / హిందీ /ఇంగ్లీష్‌లో పీజీకి తోడు ఇంగ్లీష్, హిందీ ఎలక్టివ్ సబ్జెక్టుగా డిగ్రీ లేదా హిందీ నుంచి ఇంగ్లీష్ అలాగే ఇంగ్లీష్ నుంచి హిందీ భాషలోకి అనువాదంలో గుర్తింపు పొందిన సర్టిఫికెట్ /డిప్లొమా ఉత్తీర్ణులు ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చు. వయసు 18-30 సంవత్సరాల మధ్య ఉండాలి. 1991 జనవరి 2 - 2003 జనవరి 1 మధ్య జన్మించి ఉండాలి.

ఎంపిక

రాత పరీక్ష ద్వారా అభ్యర్థుల ఎంపిక ఉంటుంది. ఇందులో రెండు పేపర్లు ఉంటాయి. మొదటి పేపర్ పూర్తిగా ఆబ్జెక్టివ్ తరహా, కంప్యూటర్ బేస్డ్ టెస్ట్. జనరల్ ఇంగ్లీష్, జనరల్ ఇంగ్లీష్ నుంచి చెరి వంద ప్రశ్నలు వంద మార్కులకు ఉంటాయి. రెండో పేపర్ పూర్తిగా డిస్క్రిప్టివ్. 200 మార్కులకు ఉంటుంది.

సమాచారం

దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 25
దరఖాస్తు ఫీజు: రూ.100. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, మాజీ సైనికులను ఫీజు నుంచి మినహాయించారు.
ఎంపిక: రాత పరీక్ష ద్వారా
పరీక్ష కేంద్రం: హైదరాబాద్.
రాత పరీక్ష పేపర్-1: అక్టోబర్ 6
రాత పరీక్ష పేపర్-2: 2021 జనవరి 31
వెబ్‌సైట్: ssc.nic.in

ఐటిబిపిలో స్పోర్ట్స్ కోటా

ఇండో టిబిటెన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్(ఐటిబిపి) కానిస్టేబుల్/ జనరల్ డ్యూటీ జాబ్‌కు ప్రతిభావంతులైన క్రీడాకారుల నుంచి దరఖాస్తులను కోరుతోంది. 51 ఖాళీలు ఉన్నాయి. ఈ ఖాళీల్లో మార్పు ఉండవచ్చు. బాక్సింగ్, కబడ్డీ, ఆర్చరీ, వాలీబాల్ స్పోర్ట్స్ షూటింగ్, ఐస్‌హాకీ కింద పురుషులు; బాక్సింగ్, రెజ్లింగ్, ఆర్చరీ, స్పోర్ట్స్ షూటింగ్ కింద మహిళలకు అవకాశం కల్పించారు. జూలై 13 నుంచి ఆగస్టు 26 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.

వెబ్‌సైట్: http://www.recruitment.itbpolice.nic.in/

బిఇసిఐఎల్‌లో పోస్టులు

ప్రభుత్వ రంగ సంస్థ బ్రాడ్‌కాస్ట్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ ఇండియా లిమిటెడ్(బిఇసిఐఎల్) 35 ఉద్యోగాలకు దరఖాస్తులు కోరుతోంది. అడ్మినిస్ట్రేటివ్ ఎగ్జిక్యూటివ్, కార్పొరేట్ ఎగ్జిక్యూటివ్, అకౌంట్ ఎగ్జిక్యూటివ్, పేషెంట్ కేర్ మేనేజర్, సూపర్‌వైజర్(ఎలక్ట్రికల్), సూపర్‌వైజర్(సివిల్), సూపర్‌వైజర్(ఐటి), సూపర్‌వైజర్(మెకానికల్), సూపర్‌వైజర్(బయోమెడికల్), రిసెప్షినిస్ట్(2), రేడియోగ్రాఫర్ మేల్ అండ్ ఫిమేల్(2), అకౌంటెంట్(2), ల్యాబ్ అసిస్టెంట్(2), క్యాషియర్(2), ఫ్లెబోటమిస్ట్(2), జూనియర్ ల్యాబ్ టెక్నాలజిస్ట్(3), పేషెంట్ కేర్ కోఆర్డినేటర్(3), డేటా ఎంట్రీ ఆపరేటర్(2), డ్రైవర్, లిఫ్ట్‌మన్(2), ఎంటిఎస్(3) పోస్టులు ఉన్నాయి. దరఖాస్తు ఫీజు రూ.500. ఎస్సీ, ఎస్టీ, వికలాంగ అభ్యర్థులకు రూ.250. పూర్తిచేసిన దరఖాస్తుకు అవసరమైన డాక్యుమెంట్లను, డిడిని జత చేసి జూలై 15లోగా పంపుకోవాలి.

వెబ్‌సైట్: https://www.becil.com/uploads/vacancy/0c05373699c5ea29a21cddcadca38a76.pdf

ఉద్యోగాలు

కాకినాడలో సూపర్‌వైజర్లు

కాకినాడలో టీబీ నియంత్రణ ప్రోగ్రామ్ కోసం సిబ్బంది నియామకానికి దరఖాస్తులు కోరుతున్నారు. ❑ ఖాళీలు: 7

- ❑ ఉద్యోగాలు: సీనియర్ ట్రీట్‌మెంట్ సూపర్‌వైజర్ 1, సీనియర్ ట్రీట్‌మెంట్ ల్యాబొరేటరీ సూపర్‌వైజర్ 1, ట్యూబర్‌క్యులోసిస్ హెల్త్ విజిటర్ 4, ల్యాబొరేటరీ టెక్నీషియన్ /మైక్రోస్కోపిస్ట్ 1
- ❑ అర్హత: ఎస్‌టీఎస్‌కు డిగ్రీ లేదా శానిటరీ ఇన్‌స్పెక్టర్స్ కోర్సు చేసి ఉండాలి. కంప్యూటర్ ఆపరేషన్స్ పరిజ్ఞానం తప్పనిసరి. ఎస్‌టీఎల్‌ఎస్‌కు డిగ్రీతోపాటు డీఎంఎల్‌టీ ఉండాలి. టీబీహెచ్‌వీకి డిగ్రీ లేదా ఇంటర్‌తోపాటు ఎంపీడబ్ల్యు / ఎల్‌హెచ్‌వీ / ఏఎన్‌ఎం / హెల్త్ వర్కర్‌గా పనిచేసిన అనుభవం ఉండాలి. ల్యాబ్ టెక్నీషియన్‌కి ఇంటర్‌తోపాటు డీఎంఎల్‌టీ ఉండాలి. అనుభవం తప్పనిసరి.
- ❑ వేతనం: ఎస్‌టీఎస్, ఎస్‌టీఎల్‌ఎస్‌లకు రూ.33975; టీబీహెచ్‌వీకి రూ.21900; ల్యాబొరేటరీ టెక్నీషియన్‌కు రూ.19019 ఇస్తారు.
- ❑ ఎంపిక: అకడమిక్ ప్రతిభ ఆధారంగా
- ❑ దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 15
- ❑ వెబ్‌సైట్: eastgodavari.ap.gov.in

కృష్ణా జిల్లాలో సైకియాట్రిస్టులు

ఎన్‌ఎంహెచ్‌పీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కృష్ణా జిల్లా మానసిక ఆరోగ్య కార్యక్రమం కోసం కింది సిబ్బంది నియామకానికి దరఖాస్తులు కోరుతున్నారు. స్థానిక అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.

- ❑ ఖాళీలు : 4
- ❑ ఉద్యోగాలు: కన్సల్టెంట్ సైకియాట్రిస్ట్ 1, క్లినికల్ సైకాలజిస్ట్ 1, సైకియాట్రిక్ నర్స్ 1, సైకియాట్రిక్ సోషల్ వర్కర్ 1
- ❑ అర్హత: సైకియాట్రిస్ట్‌కు ఎండీ (సైకియాట్రీ) లేదా తత్సమాన అర్హత ఉండాలి. రెండేళ్ల అనుభవం తప్పనిసరి. క్లినికల్ సైకాలజిస్టుకు పీజీ (సైకాలజీ / అప్లయిడ్ సైకాలజీ ఇన్ మెడికల్ అండ్ సోషల్ సైకాలజీ / ఫిలాసఫీ ఇన్ మెంటల్ హెల్త్ అండ్ సోషల్ సైకాలజీ) ఉత్తీర్ణత తోపాటు రిహాబిలిటేషన్ కౌన్సిల్ గుర్తింపు ఉండాలి. నర్సులకు బీఎస్సీ (నర్సింగ్)తోపాటు సైకియాట్రీ విభాగంలో రెండేళ్ల అనుభవం తప్పనిసరి. సోషల్ వర్కర్‌కు పీజీ (మెంటల్ హెల్త్ /సైకియాట్రిక్ సోషల్ వర్క్) ఉండాలి.
- ❑ ఎంపిక: అభ్యర్థి అర్హతల ఆధారంగా
- ❑ వేతనం: సైకియాట్రిస్టులకు రూ.1,00,000 క్లినికల్ సైకాలజిస్టులకు రూ.27,500 నర్సులకు రూ.20,000 సోషల్ వర్కర్‌కు రూ.25,000
- ❑ దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 13
- ❑ ఫైనల్ మెరిట్ జాబితా విడుదల: జూలై 24
- ❑ వెబ్‌సైట్: http://krishna.ap.gov.in



రాష్ట్ర వైద్య శాఖ జిల్లాల్లోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రుల్లో వైద్య సిబ్బంది నియామకానికి నోటిఫికేషన్లు విడుదల చేసింది. చిత్తూరు, నెల్లూరు జిల్లా ఆసుపత్రుల్లో మొత్తం 304 ఖాళీలను భర్తీచేయనున్నారు. కాంట్రాక్ట్ / ఔట్ సోర్సింగ్ పద్ధతిలో సెలెక్షన్ కమిటీ నిర్ణయం మేరకు అభ్యర్థుల ఎంపిక ఉంటుంది. నర్సులు, టెక్నీషియన్లు, రేడియోగ్రాఫర్లు, చైల్డ్ సైకాలజిస్టులు, రిసెప్షనిస్టులు, క్లర్కులను కాంట్రాక్ట్ ప్రాతిపదికన, మిగిలిన వారిని ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో నియమిస్తారు.

జనరల్ ఆసుపత్రుల్లో
కాంట్రాక్ట్ ఉద్యోగాలు

దిక్సూచి

సెలెక్షన్ కమిటీ

- ☆ జిల్లా కలెక్టరు ఛైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తారు.
- ☆ జాయింట్ కలెక్టరు కన్వీనర్‌గా ఉంటారు.
- ☆ ఆసుపత్రి సూపరింటెండెంటు, డీఎంహెచ్‌ఓ & డీసీహెచ్‌ఎస్ అధికారులు సభ్యులుగా ఉంటారు.

అర్హతలు - ఎంపిక విధానం

- ❍ **నర్సులు:** జనరల్ నర్సింగ్ అండ్ మిడ్‌వైఫరీ కోర్సు / బీఎస్సీ (నర్సింగ్) చేసుండాలి. ఏపీ నర్సింగ్ కౌన్సిల్ గుర్తింపు తప్పనిసరి.
- ❍ **ల్యాబ్ టెక్నీషియన్లు:** పదోతరగతితోపాటు రెండేళ్ల డిప్లొమా (ఎంఎల్‌టీ) లేదా ఇంటర్ ఒకేషనల్ (ఎంఎల్‌టీ) కోర్సుతోపాటు ప్రభుత్వాసుపత్రుల్లో ఏడాది క్లినికల్ ట్రైనింగ్ పొంది ఉండాలి. బీఎస్సీ (ఎంఎల్‌టీ) అభ్యర్థులు కూడా అర్హులే. ఇంటర్ తరవాత ఏడాది వ్యవధి గల ల్యాబ్ టెక్నీషియన్ కోర్సు చేసినవారు దరఖాస్తు చేసుకోవచ్చు. పీజీ డిప్లొమా (ఎంఎల్‌టీ / క్లినికల్ బయో కెమిస్ట్రీ) అభ్యర్థులు, డిప్లొమా (ట్రాన్స్‌ఫ్యూజన్ మెడికల్ టెక్నాలజీ) ఉత్తీర్ణులు కూడా అర్హులే. ఏపీ పారామెడికల్ బోర్డు గుర్తింపు తప్పనిసరి.
- ❍ **రేడియోగ్రాఫర్లు:** ఇంటర్ ఉత్తీర్ణతతోపాటు సీఆర్‌ఏ సర్టిఫికెట్, పారా మెడికల్ బోర్డు గుర్తింపు ఉండాలి. ఫిజిక్స్ ప్రధాన సబ్జెక్టుగా డిగ్రీ చేసినవారికి ప్రాధాన్యం ఉంటుంది.
- ❍ **ఆపరేషన్ థియేటర్ అసిస్టెంట్:** పదోతరగతి ఉత్తీర్ణతతోపాటు ఫస్ట్ ఎయిడ్ సర్టిఫికెట్ కోర్సు చేసి ఉండాలి.
- ❍ **చైల్డ్ సైకాలజిస్టు:** పీజీ (సైకాలజీ)తోపాటు పీజీ డిప్లొమా (చైల్డ్ సైకాలజీ అండ్ ఫ్యామిలీ రిలేషన్స్) పూర్తయి ఉండాలి.
- ❍ **రిసెప్షనిస్ట్ కం క్లర్క్:** డిగ్రీ, పీజీ డిప్లొమా (కంప్యూటర్ అప్లికేషన్స్)
- ❍ **రేడియోలాజికల్ ఫిజిసిస్ట్:** ప్రథమ శ్రేణి మార్కులతో ఎంఎస్సీ (ఫిజిక్స్ / న్యూక్లియర్ ఫిజిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి. హాస్పిటల్ ఫిజిక్స్, రేడియోలాజికల్ ఫిజిక్స్ విభాగాల్లో బాబా అటామిక్ రీసెర్చ్ సెంటర్ నిర్వహించే పోస్ట్ గ్రాడ్యుయేట్ ట్రైనింగ్ కోర్సు చేసి ఉండాలి.
- ❍ **వేతనం:** చైల్డ్ సైకాలజిస్టుకు రూ.49520; నర్సులకు రూ.34,000; రేడియోగ్రాఫర్లకు రూ.30,660; ల్యాబ్ టెక్నీషియన్లకు రూ.28,000; రిసెప్షనిస్ట్ కం క్లర్క్‌కు రూ.22387; ఆపరేషన్ థియేటర్ అసిస్టెంట్లకు రూ.14250 చెల్లిస్తారు.
- ❍ **వయసు:** జులై 1 నాటికి ఓసీలకు 42 ఏళ్లు; ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 47 ఏళ్లు; సైనికులు, దివ్యాంగులకు 50 ఏళ్లు మించకూడదు.

చిత్తూరు జిల్లా

- ☆ తిరుపతిలోని ఎస్‌వీఆర్‌ఆర్ ప్రభుత్వ ఆసుపత్రిలో మొత్తం 190 ఖాళీలు ఉన్నాయి. వీటిలో స్టాఫ్ నర్సులు 172, ల్యాబ్ టెక్నీషియన్లు 5, చైల్డ్ సైకాలజిస్టు 1, రిసెప్షనిస్ట్ కం క్లర్క్ 3, రేడియోలాజికల్ ఫిజిసిస్ట్ 2, ఆపరేషన్ థియేటర్ అసిస్టెంట్ 7
- ☆ ఒప్పంద వ్యవధి: ఏడాది ☆ దరఖాస్తు ఫీజు: రూ.300
- ☆ దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 15
- ☆ చిరునామా: సూపరింటెండెంట్, ఎస్‌వీఆర్‌ఆర్ ప్రభుత్వ ఆసుపత్రి, తిరుపతి, చిత్తూరు జిల్లా
- ☆ వెబ్‌సైట్: chittoor.ap.gov.in

తిరుపతి ప్రసూతి ఆసుపత్రి



- ☆ ఇక్కడ 69 నర్సు పోస్టులు ఉన్నాయి
- ☆ దరఖాస్తు ఫీజు: రూ.300
- ☆ దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 15
- ☆ ప్రొవిజనల్ మెరిట్ లిస్ట్ విడుదల: జూలై 22
- ☆ ఫైనల్ మెరిట్ లిస్ట్ విడుదల: జూలై 25
- ☆ ధృవపత్రాల పరిశీలన: జూలై 28
- ☆ చిరునామా: సూపరింటెండెంట్, ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి, తిరుపతి ☆ వెబ్‌సైట్: chittoor.ap.gov.in

నెల్లూరు జిల్లా

- ☆ ఏసీఎస్ఆర్ జీఎంసీ / శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో మొత్తం 45 ఖాళీలు ఉన్నాయి. వీటిలో స్టాఫ్ నర్సులు 38, గ్రేడ్ II ల్యాబ్ టెక్నీషియన్లు 3, రేడియోగ్రాఫర్లు 4.
- ☆ దరఖాస్తు ఫీజు: రూ.500 (ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.300)
- ☆ దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 10
- ☆ చిరునామా: ప్రిన్సిపాల్, ఏసీఎస్ఆర్ గవర్నమెంట్ మెడికల్ కాలేజ్, నెల్లూరు. ☆ వెబ్‌సైట్: spsrnellore.ap.gov.in

దిక్సూచి



అలలపై కెరీర్

● ఇండియన్ మారిటైమ్ యూనివర్సిటీ నోటిఫికేషన్

మారిటైమ్ స్టడీస్ పూర్తిగా ఇంటర్ డిసిప్లినరీ అకడమిక్ రంగం. సముద్రం సహా సకల జల సంబంధ వ్యవహారాలతో మానవాళికి ఉన్న అనుబంధాన్ని అధ్యయనం చేసే లిబరల్ ఆర్ట్స్, ఓషనోగ్రఫీ నుంచి మారిటైమ్ లా, సంబంధిత చరిత్ర తదితర అంశాలపై విస్తృత అధ్యయనం కోసం కేంద్ర ప్రభుత్వం 2008లో ఇండియన్ మారిటైమ్ యూనివర్సిటీని చైన్నెలో ఏర్పాటు చేసింది. ముంబై, కోల్‌కతా, విశాఖపట్నం, కొచ్చిల్లో దీనికి క్యాంపస్‌లు ఉన్నాయి. ప్రస్తుతం వీటిల్లో అండర్ గ్రాడ్యుయేట్, పీజీ కోర్సుల్లో ప్రవేశానికి ఉద్దేశించిన ఉమ్మడి నోటిఫికేషన్ విడుదలైంది. కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ (సెట్)లో అభ్యర్థులు చూపిన ప్రతిభ ఆధారంగా ఎంపిక ఉంటుంది.

పీజీ కోర్సులు

- **ఎంటెక్:** మెరైన్ ఇంజనీరింగ్ అండ్ మేనేజ్‌మెంట్, నేవల్ ఆర్కిటెక్చర్ అండ్ ఓషన్ ఇంజనీరింగ్, డ్రెడ్జింగ్ అండ్ హార్బర్ ఇంజనీరింగ్. వీటి కాలవ్యవధి రెండేళ్లు.
- **ఎంబీఏ:** పోర్ట్ అండ్ షిపింగ్ మేనేజ్‌మెంట్, ఇంటర్నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ అండ్ లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్. ఇవి రెండేళ్ల కోర్సులు.
- **ఎమ్మెస్సీ:** కమర్షియల్ షిపింగ్ అండ్ లాజిస్టిక్స్. ఇది రెండేళ్ల కోర్సు.
- **అర్హత:** ఎంటెక్ కోర్సులకు సంబంధింత లేదా అనుబంధ బ్రాంచీలో 60 శాతం మార్కులతో బీటెక్ ఉత్తీర్ణత. ఎమ్మెస్సీ, ఎంబీఏ కోర్సులకు 50 శాతం మార్కులతో బ్యాచిలర్ డిగ్రీ. నాటికల్ సైన్స్‌లో ఏడాది డిప్లొమా(డిఎన్ఎస్), పీజీ డిప్లొమా ఇన్ మెరైన్ ఇంజనీరింగ్, పీహెచ్‌డీ, ఎంఎస్ కోర్సులను కూడా మారిటైమ్ యూనివర్సిటీ అందిస్తోంది.
- **పరీక్ష విధానం:** ఎంబీఏ, ఎమ్మెస్సీ కోర్సులకు 120 ప్రశ్నలతో ప్రశ్నపత్రం ఉంటుంది. క్వాంటిటేటివ్ ఎబిలిటీ, డేటా ఇంటర్‌ప్రిటేషన్, వెర్బల్ ఎబిలిటీ, లాజికల్ రీజనింగ్ అంశాలను నుంచి ప్రశ్నలు వస్తాయి. ఎంటెక్ కోర్సులకు కూడా 120 ప్రశ్నలు ఉంటాయి. ఇంగ్లీష్, మేథ్స్‌తోపాటు మెకానికల్/నేవల్ ఆర్కిటెక్చర్/మెరైన్/సివిల్ వీటిలో ఏదో ఒక విభాగం నుంచి ప్రశ్నలు వస్తాయి. ప్రశ్నపత్రం మల్టిపుల్ ఛాయిస్ విధానంలో ఉంటుంది. మైనస్ మార్కులు లేవు.

అండర్ గ్రాడ్యుయేట్

- **బీటెక్:** మెరైన్ ఇంజనీరింగ్, నేవల్ ఆర్కిటెక్చర్ అండ్ ఓషన్ ఇంజనీరింగ్. ఇవి నాలుగేళ్ల కోర్సులు.
- **బీఎస్సీ:** నాటికల్ సైన్స్, షిప్ బిల్డింగ్ అండ్ రిపేర్. ఇవి మూడేళ్ల కోర్సులు. ఇందులో షిప్ బిల్డింగ్ అండ్ రిపేర్ కోర్సు ఒక అనుబంధ సంస్థలోనే అందుబాటులో ఉంది.
- **బీబీఏ:** లాజిస్టిక్స్, రిటైలింగ్ అండ్ ఈ-కామర్స్. ఇది కూడా మూడేళ్ల కోర్సు.
- **డిఎన్ఎస్:** డిప్లొమా ఇన్ నాటికల్ సైన్స్. ఇది ఏడాది కోర్సు.
- **అర్హత:** బీఎస్సీ, బీటెక్, డీఎన్ఎస్ కోర్సులకు ఇంటర్‌లో 60 శాతం మార్కులతో ఎంపీసీ గ్రూప్ ఉత్తీర్ణులైనవారు అర్హులు. అలాగే పదో తరగతి లేదా ఇంటర్ ఇంగ్లీష్ సబ్జెక్టులో కనీసం 50 శాతం మార్కులు పొంది ఉండాలి. బీబీఏ కోర్సుకు 60 శాతం మార్కులతో ఇంటర్ పాస్ అయిన ఏ గ్రూప్ విద్యార్థులైన దరఖాస్తు చేసుకోవచ్చు.
- **పరీక్ష విధానం:** బీబీఏ తప్ప మిగిలిన అన్ని యూజీ కోర్సులకు 200 ప్రశ్నలతో ప్రశ్నపత్రం ఉంటుంది. ఇంగ్లీష్, జనరల్ ఆప్టిట్యూడ్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, మేథ్స్ సబ్జెక్టుల్లో ఇంటర్ లేదా 10+2 స్థాయి ప్రశ్నలు వస్తాయి. ప్రశ్నలన్నీ మల్టిపుల్ ఛాయిస్ విధానంలో ఉంటాయి. మైనస్ మార్కులు లేవు.

సమాచారం

- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్
- **చివరి తేదీ:** జూలై 26
- **దరఖాస్తు ఫీజు:** రూ.1000, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు రూ.700.
- **ఎంపిక:** ఆన్‌లైన్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ ద్వారా
- **పరీక్ష తేదీ:** ఆగస్టు 16
- **పరీక్ష కేంద్రాలు:** హైదరాబాద్, వరంగల్, కరీంనగర్
- **వెబ్‌సైట్:** www.imu.edu.in

అడ్మిషన్స్

ఐఐఆర్ఎం పీజీడీఎం

ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇన్సూరెన్స్ అండ్ రిస్క్ మేనేజ్‌మెంట్(ఐఐఆర్ఎం) రెండేళ్ల రెసిడెన్షియల్ ప్రోగ్రామ్ - పీజీడీఎం(బిజినెస్ అనలిటిక్స్ అండ్ రిస్క్‌మేనేజ్‌మెంట్ ప్రోగ్రామ్)కు నోటిఫికేషన్ విడుదల చేసింది. తెలంగాణ ప్రభుత్వం, ఐఆర్‌డీఏఐ చొరవతో ఈ సంస్థ ఏర్పడింది. ఈ కోర్సు ఎఐసిటిఇ ఆమోదం పొందింది. ఇందులో మొదటి ఏడాదిలో పూర్తిగా జనరల్ మేనేజ్‌మెంట్ సబ్జెక్టులు బోధిస్తారు. రెండో ఏడాది స్పెషలైజేషన్ ఉంటుంది. ఫైనాన్షియల్ సర్వీసెస్, ఫైనాన్స్, బిజినెస్ అనలిటిక్స్, ఆక్చూరియల్ సైన్స్, రిస్క్ మేనేజ్‌మెంట్, ఇన్సూరెన్స్, మార్కెటింగ్, హెచ్ఆర్ఎం, హెల్త్ ఇన్సూరెన్‌ని ఆఫర్ చేస్తోంది. విద్యార్థి తన అభిరుచిని అనుసరించి స్పెషలైజేషన్‌ని ఎంచుకోవచ్చు. కనీసం 50 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణులు ఈ కోర్సు చేసేందుకు అర్హులు. క్యాట్/ గ్జాట్/ మ్యాట్/ ఆట్మా/ జిమ్యాట్/ సీమ్యాట్‌లో వ్యాలిడ్ స్కోర్ ఉండాలి. స్కోర్ల ఆధారంగా షార్ట్‌లిస్ట్ చేసిన అభ్యర్థులకు పర్సనల్ ఇంటర్వ్యూ నిర్వహించి తుది జాబితాను రూపొందిస్తారు. **వెబ్‌సైట్:** https://www.iirmworld.org.in/
మొబైల్/ వాట్సప్ నెం: 8106360044,

నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా సర్టిఫికెట్ ప్రోగ్రామ్

మన దేశంలో ప్రీమియర్ సంస్థగా పేరొందిన 'నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా' ఒక ఏడాది రెసిడెన్షియల్ సర్టిఫికెట్ ప్రోగ్రామ్‌లకు నోటిఫికేషన్ విడుదల చేసింది. బెంగుళూరు కేంద్రం యాక్టింగ్, సిక్కిం కేంద్రం డ్రమటిక్ ఆర్ట్స్, త్రిపుర సెంటర్ థియేటర్ ఇన్ ఎడ్యుకేషన్, వారణాసి సెంటర్ ఇండియన్ క్లాసికల్ థియేటర్‌లో కోర్సులను ఆఫర్ చేస్తున్నాయి. అర్హతలు, ఆసక్తి ఉన్న అభ్యర్థులు జూలై 31లో దరఖాస్తు చేసుకోవచ్చు.
వెబ్‌సైట్: https://www.centeradmission.nsd.gov.in/

ఎన్ఎంఐలో మాస్టర్ కోర్సులు

న్యూఢిల్లీలోని భారత ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖకు చెందిన నేషనల్ మ్యూజియం ఇన్‌స్టిట్యూట్(ఎన్ఎంఐ) 2020-21 విద్యా సంవత్సరానికి మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. హిస్టరీ ఆఫ్ ఆర్ట్, కన్జర్వేషన్, మ్యూజియాలజీ కోర్సులు అందుబాటులో ఉన్నాయి. గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణతతో పాటు క్లాసికల్/ఫారిన్ లాంగ్వేజెస్ నాలెడ్జ్ ఉన్నవారు దరఖాస్తుకు అర్హులు. రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. అర్హతలు, ఆసక్తి ఉన్నవారు ఈమెయిల్ ద్వారా జూలై 31లోపు దరఖాస్తు చేసుకోవచ్చు.
వెబ్‌సైట్: http://nmi.gov.in/
ఈమెయిల్: ara.nmi@gov.in

సాక్షి భవిత

సోమవారం నుంచి శుక్రవారం వరకు

స్వర్ధయా వర్ధతే విద్య

కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన
ఈ- మెయిల్ sakshieducation@gmail.com

శుక్రవారం
10-7-2020

నేషనల్ టెస్టింగ్ అభ్యాస్

- జేఈఈ మెయిన్, నీట్‌కు ఉపయుక్తంగా ఎన్‌టీఏ యాప్
- ఇప్పటికే పది లక్షల మందికి పైగా డౌన్‌లోడ్ చేసుకున్న వైనం

కరోనా మహమ్మారి విజృంభిస్తున్న నేపథ్యంలో.. జేఈఈ మెయిన్, నీట్ పరీక్షలు మళ్లీ వాయిదా పడ్డాయి. సెప్టెంబర్ 1-6 తేదీల్లో జేఈఈ మెయిన్, సెప్టెంబర్ 13న నీట్ పరీక్షల జరుగనున్నాయి. పరీక్షలు వాయిదా పడటం వల్ల విద్యార్థుల ప్రిపరేషన్‌కు మరింత సమయం దక్కినట్లయింది. కాగా, జేఈఈ మెయిన్, నీట్‌లకు ప్రిపేరవుతున్న అభ్యర్థులకు ఉపయోగపడేలా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ).. నేషనల్ టెస్టింగ్ అభ్యాస్ పేరుతో యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత ఈ యాప్ జేఈఈ మెయిన్, నీట్ ప్రిపరేషన్‌కు అవసరమైన సన్నద్ధతను అందించడంలో ఎంతగానో ఉపయోగపడుతోంది. ఈ యాప్‌ను ఇప్పటికే 10 లక్షల మందికి పైగా డౌన్‌లోడ్ చేసుకున్నారు.

డౌన్‌లోడ్ ఎలా

- గూగుల్ ప్లే స్టోర్‌లో అందుబాటులో ఉన్న ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడం ద్వారా 24 గంటల్లో ఎప్పుడైనా ఉచితంగా మాక్‌టెస్టులకు హాజరై పరీక్షకు కావాల్సిన సన్నద్ధతను పొందవచ్చు.
- నేషనల్ టెస్టింగ్ అభ్యాస్ యాప్‌ను యాండ్రాయిడ్ ఆధారిత స్మార్ట్‌ఫోన్, ల్యాప్‌టాప్, ట్యాబ్‌లెట్, పర్సనల్ కంప్యూటర్లలో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. గూగుల్ ప్లే స్టోర్ నుంచి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్నవారు ఈ-మెయిల్ అడ్రస్, ఫోన్ నంబర్ ఆధారంగా యూజర్ నేమ్, లాగిన్ ఐడీలు క్రియేట్ చేసుకొని యాప్‌లోకి లాగిన్ అవ్వొచ్చు. అనంతరం టెస్టు టైప్ విభాగంలోకి వెళ్లి నచ్చిన టెస్టు, సబ్జెక్టుకు సంబంధించిన మాక్‌టెస్టులకు హాజరవ్వొచ్చు.
- నేషనల్ టెస్టింగ్ అభ్యాస్ యాప్‌లో మాక్‌టెస్టులను డౌన్‌లోడ్ చేసుకొని.. ఆఫ్‌లైన్‌లో మాక్‌టెస్టులకు హాజరవ్వొచ్చు. ఈ సౌలభ్యం గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఎంత గానో ఉపయోగపడుతుంది. ప్రస్తుతం యాండ్రాయిడ్ డివైజెస్‌లో అందుబాటులో ఉన్న ఈ యాప్ త్వరలో ఐఓఎస్ వెర్షన్‌లోనూ రానుంది.

మాక్ టెస్టులు


జేఈఈ, నీట్ వంటి పరీక్షల ప్రిపరేషన్‌లో మాక్ టెస్టులు కీలకం. పరీక్షల కోణంలో స్వీయ సన్నద్ధతను పరీక్షించుకునేందుకు మాక్‌టెస్టులు ఉపయోగపడతాయి. నేషనల్ టెస్టింగ్ అభ్యాస్ యాప్‌లో జేఈఈ మెయిన్, నీట్‌లకు సంబంధించి మూడు గంటల వ్యవధిలో మాక్ టెస్టులు అందుబాటులో ఉన్నాయి. వీటిని జేఈఈ, నీట్‌ల స్థాయిలో రూపొందించారు. యాప్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) టెక్నాలజీ ఆధారంగా పనిచేస్తున్నందున విద్యార్థులు రోజూ కొత్త మాక్‌టెస్టుకు హాజరయ్యేందుకు వీలవుతుంది. మాక్‌టెస్టులు ఇంగ్లిష్, హిందీ మాధ్యమాల్లో అందుబాటులో ఉన్నాయి.

విశ్లేషణ

నేషనల్ టెస్టింగ్ అభ్యాస్ యాప్.. మాక్‌టెస్టుల తోపాటు అభ్యర్థులకు అవసరమైన తుది దశ సన్నద్ధతకు దోహదపడుతుంది. మాక్‌టెస్టు పూర్తయిన తర్వాత సరైన సమాధానాలను విశ్లేషణ రూపంలో అందిస్తుంది. అలాగే మొత్తం మార్కులతోపాటు మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీల వారీ మార్కులను తెలుసుకునే అవకాశం ఉంది. అదేవిధంగా ఆయా సబ్జెక్టుల వారీగా వెచ్చిస్తున్న సమయం-తీసుకోవాల్సిన చర్యలను పేర్కొంటుంది. విద్యార్థులు బలహీనంగా ఉన్న అంశాలను తెలుపుతుంది. భవిష్యత్ ప్రిపరేషన్ పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచిస్తుంది. నేషనల్ టెస్టింగ్ అభ్యాస్ యాప్‌లో జేఈఈ, నీట్‌లకు సంబంధించి సబ్జెక్టు వారీ మాక్‌టెస్టులు కూడా అందుబాటులో ఉన్నాయి. విద్యార్థులు వాటికి హాజరవడం ద్వారా సబ్జెక్టుల వారీ బలహీనతలను సరిచేసుకొనే అవకాశం ఉంటుంది.

ఆన్‌లైన్ లెర్నింగ్

National Test Abhyas



జాబ్ ట్రెండ్స్

ఏఐ, ఆటోమేషన్‌తో మారుతున్న కొలువుల తీరు!

మారుతున్న అవసరాలకు తగ్గట్టుగా రోజుకో కొత్త టెక్నాలజీ పుట్టుకొస్తోంది. అందుకు అనుగుణంగా జాబ్‌మార్కెట్ సైతం మార్పు చెందుతోంది. సరికొత్త ఉద్యోగాలు తెరపైకి వస్తున్నాయి. ముఖ్యంగా ఐటీ, ఎడ్యుకేషన్, శిక్షణ, ఇ-కామర్స్, రిటైల్, బ్యాంకింగ్, ఫైనాన్స్, ఇన్సూరెన్స్ వంటి రంగాల్లో టెక్నాలజీ వినూత్న ఉద్యోగాలను సృష్టిస్తోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ), ఆటోమేషన్, అనుబంధ టెక్నాలజీ ఉద్యోగాల తీరుతెన్నులను మార్చేస్తున్నట్లు ఓ ఆన్‌లైన్ సంస్థ ఇటీవల చేసిన సర్వేలో తేలింది. సరికొత్త జాబ్ ప్రొఫైల్స్, కొత్త పని వాతావరణం సైతం ఆవిష్కృతమవుతోందని సదరు సర్వే నివేదిక పేర్కొంది.

డేటాఎంట్రీ ఆపరేటర్లు, అకౌంటింగ్, బుక్‌కీపింగ్, పేరోల్ క్లర్కులు, అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీలు, ఫ్యాక్టరీ కార్మికులు వంటి ఉద్యోగాలు ఇప్పటికీ అవసరమవుతున్నప్పటికీ.. విస్తరిస్తున్న ఆధునిక టెక్నాలజీ కారణంగా అనేక వినూత్న జాబ్ ప్రొఫైల్స్ అందుబాటులోకి వస్తున్నట్లు తాజా సర్వేల అంచనా.

ఆటోమేషన్

- ప్రముఖ అంతర్జాతీయ రీసెర్చ్ అండ్ అడ్వయిజరీ సంస్థ 'గార్టనర్' తాజా నివేదిక ప్రకారం- ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ),ఆటోమేషన్ ప్రభావంతో 2020లో ప్రపంచ వ్యాప్తంగా వివిధ రంగాల్లో సేవలందిస్తున్న 1.8 మిలియన్ల మంది తమ ఉద్యోగాలు కోల్పోతారు. అదే సమయంలో 2.3మిలియన్ల అద్భుతమైన, అధిక విలువ(హైవేల్యూ) గల కొత్త కొలువులు అందుబాటులోకి వస్తాయని ఇదే నివేదిక అంచనా వేసింది. ఐటీ, ఎడ్యుకేషన్, ఇ-కామర్స్, రిటైల్, బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీస్, ఇన్సూరెన్స్ వంటి రంగాల్లో కొత్తగా 5 లక్షల ఉద్యోగాలు పుట్టుకొస్తాయని గార్టనర్ నివేదిక పేర్కొంది.
- ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఆటోమేషన్, అనుబంధ సాంకేతిక విప్లవం ఉద్యోగాల తీరుతెన్నులను సమూలంగా మార్చివేస్తుందని.. గతంలో ఎన్నడూ వినని, చూడని సరికొత్త కొలువులను సృష్టిస్తుందని మరో ప్రముఖ ఆన్‌లైన్ జాబ్ పోర్టల్ సైతం ఇటీవల అభిప్రాయపడింది. 2020 సంవత్సరం సరికొత్త కొలువులకు, మారుతున్న ఉద్యోగాల తీరుకు నిదర్శనంగా నిలుస్తుందని పేర్కొంది.

ఆ ఐదు టాప్

నేటి టెక్నాలజీ ఆధారిత పారిశ్రామిక రంగంలో మొదటి ఐదు స్థానాల్లో నిలుస్తున్న కొలువులు.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ), సైబర్ సెక్యూరిటీ, బిగ్ డేటా అనలిటిక్స్, డిజిటల్ మార్కెటింగ్, డెవలప్‌మెంట్ అండ్ ఆపరేషన్స్. కొత్త తరం యువత వృత్తి నిపుణులు. కాబట్టి వీరు మారుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకుంటే.. ఇలాంటి సరికొత్త నవతరం అందిపుచ్చుకునే ఉద్యోగాలు ఇవే అనే



ఉద్యోగాలను సులభంగానే అందిపుచ్చుకోగలరనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

వినూత్న జాబ్స్

పలు తాజా సర్వేలు, అంచనాల ప్రకారం-కొత్తగా పలు వినూత్న జాబ్ ప్రొఫైల్స్ అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. అవి.. చీఫ్ గ్రోత్ ఆఫీసర్, చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్, చీఫ్ ఆఫ్ కస్టమర్ సక్సెస్, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్, కస్టమర్ డిలైట్ ఆఫీసర్, కస్టమర్ రిలేషన్ మేనేజ్‌మెంట్ హెడ్, కమ్యూనిటీ మొబిలైజర్, ఇన్నోవేటివ్ ఆఫీసర్. వినడానికి ఈ జాబ్ ప్రొఫైల్స్ పేర్లు కొత్తగా ఉన్నా.. వాదన వినిపిస్తోంది. ఈ కొలువులు కార్యాలయాల పనితీరు, సంస్కృతిని సైతం మార్చేసే అవకాశం ఉంది.

మార్పులు-సవాళ్లు

ఏఐ, ఆటోమేషన్ వంటి టెక్నాలజీ ప్రవేశంతో ఉద్యోగాల తీరు మారడంతోపాటు అనేక సవాళ్లు సైతం ఎదురయ్యే అవకాశముందని అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా అల్ట్రా-మోడ్రన్ సంస్కృతికి బీజం వేయడం.. వ్యక్తుల సృజనాత్మకత కొత్త పుంతలు తొక్కడం.. సామాజిక, సాంస్కృతిక, నైతిక ప్రవృత్తిలో సైతం పెను మార్పులు వచ్చే అవకాశముంది. వృత్తిపరమైన సున్నితత్వం, విభిన్నమైన వని సంస్కృతిని ప్రోత్సహించడంతో కార్పొరేట్ కంపెనీల్లో పని వాతావరణంలో మార్పులకు దారితీస్తుంది. ఈ ఉద్యోగులు కొత్త నైపుణ్యాలను వేగంగా నేర్చుకోవాల్సిన అవసరం ఉంటుంది.

హెల్త్‌కేర్

'యూఎస్ న్యూస్' సర్వే రిపోర్టు.. 2020లో హెల్త్‌కేర్ రంగంలోనూ ఉపాధికి మంచి వృద్ధి ఉంటుందని ప్రకటించింది. ఇది ఫెడరల్ బ్యూరో ఆఫ్ లేబర్ స్టాటిస్టిక్స్ నుంచి దాదాపు 200 ఉద్యోగాలకు సంబంధించిన డేటాను సేకరించింది. దీని ప్రకారం- సైన్స్, మ్యాథమెటిక్స్ వంటి సైన్స్ ఆధారిత కోర్సులు ఎంచుకుంటే... రాబోయే రోజుల్లో కోరుకున్న కొలువు సొంతం చేసుకోవచ్చని పేర్కొంది.

ఎన్‌సీఈఆర్‌టీలో జూనియర్ ప్రాజెక్ట్ ఫెలో

న్యూఢిల్లీలోని నేషనల్ కౌన్సెల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎన్‌సీఈఆర్‌టీ).. తాత్కాలిక ప్రాతిపదికన ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 08
- **పోస్టుల వివరాలు:** జూనియర్ ప్రాజెక్ట్ ఫెలో
- **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో బ్యాచిలర్ ఆఫ్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్, మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 10.07.2020
- **వెబ్‌సైట్:** http://www.ncert.nic.in/

ఎన్‌సీఈఆర్‌టీలో 266 ఉద్యోగాలు

న్యూఢిల్లీ ప్రధాన కేంద్రంగా ఉన్న నేషనల్ కౌన్సెల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్(ఎన్‌సీఈఆర్‌టీ)..టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 266
- **పోస్టుల వివరాలు:** ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్.
- **సబ్జెక్టులు:** సైకాలజీ, ఎడ్యుకేషన్, చైల్డ్ డవలప్‌మెంట్, ఫిజిక్స్, మ్యాథమెటిక్స్, స్టాటిస్టిక్స్, సోషియాలజీ, పాపులేషన్ స్టడీస్ తదితరాలు.
- **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో మాస్టర్స్ డిగ్రీ, పీహెచ్‌డీ ఉత్తీర్ణత, నెట్ అర్హత ఉండాలి.
- **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 03.08.2020
- **వెబ్‌సైట్:** http://www.ncert.nic.in/

ఏపీవీవీపీ, ఎస్‌పీఎస్‌ఆర్ నెల్లూరులో ఉద్యోగాలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి చెందిన ఏపీ వైద్య విధాన పరిషత్(ఏపీ వీవీపీ).. ఎస్‌పీఎస్‌ఆర్ నెల్లూరు.. ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 46
- **పోస్టుల వివరాలు:** స్టాఫ్ నర్స్-35, ఫార్మసిస్ట్-10, ల్యాబ్ టెక్నీషియన్-01.
- **అర్హత:** పోస్టును అనుసరించి డిప్లొమా(మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ), డిప్లొమా(ఫార్మసీ)/బీఫార్మసీ, జీఎన్ఎం/బీఎస్సీ(నర్సింగ్) ఉత్తీర్ణత.
- **ఎంపిక విధానం:** అకడెమిక్ మెరిట్, ఇతర వివరాల ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 13.07.2020
- **వెబ్‌సైట్:** https://spsnellore.ap.gov.in/

ఏపీవీవీపీ, శ్రీకాకుళంలో ఖాళీలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి చెందిన ఏపీ వైద్య విధాన పరిషత్(ఏపీ వీవీపీ), శ్రీకాకుళం... ఒప్పంద ప్రాతిపదికన ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 75.
- **పోస్టుల వివరాలు:** స్టాఫ్ నర్స్-67, ఫార్మసిస్ట్-07, ల్యాబ్ టెక్నీషియన్-01.
- **అర్హత:** పోస్టును అనుసరించి డిప్లొమా(మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ), జీఎన్ఎం/బీఎస్సీ నర్సింగ్, బీఫార్మసీ/ఎంఫార్మసీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 22.07.2020
- **వెబ్‌సైట్:** https://srikakulam.ap.gov.in/



జాబ్ పాయింట్

తిరుమల తిరుపతి దేవస్థానం(తితిదే)..

కడపలోని వివిధ తితిదే ఆలయాల్లో గార్డెనర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 47
- **అర్హతలు:** ఐదో తరగతి ఉత్తీర్ణత, సంబంధిత పనిలో రెండేళ్ల అనుభవం, హిందూ మతానికి చెందిన వారు మాత్రమే దరఖాస్తుకు అర్హులు.

కడప తితిదే ఆలయాల్లో గార్డెనర్ పోస్టులు

- **వయసు:** 18-42 ఏళ్ల మధ్య ఉండాలి.
- **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ/రాత పరీక్ష ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తుకు చివరి తేది:** 20.07.2020
- **వెబ్‌సైట్:** http://tirumala.org/, http://tirupati.org/

ఆర్‌సీబీలో ఖాళీలు

ఫరీదాబాద్ (హరియాణా) ప్రధాన కేంద్రంగా ఉన్న రీజనల్ సెంటర్ ఫర్ బయోటెక్నాలజీ (ఆర్‌సీబీ)... ఒప్పంద ప్రాతిపదికన ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 37
- **పోస్టుల వివరాలు:** ప్రాజెక్ట్ హెడ్, సీనియర్ సైంటిస్ట్, రీసెర్చ్ కన్సల్టెంట్, డేటాబేస్ మేనేజర్, సైంటిస్ట్, డేటాక్యూరేటర్, స్టోరేజ్ అడ్మినిస్ట్రేటర్ తదితరాలు.
- **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో గ్రాడ్యుయేషన్, బీటెక్/ఎంఎస్సీ, ఎంటెక్, పీహెచ్‌డీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 18.07.2020
- **వెబ్‌సైట్:** https://www.rcb.res.in/

బీహెచ్‌యూలో టీచింగ్ పోస్టులు

వారణాసిలోని బనారస్ హిందూ యూనివర్సిటీ (బీహెచ్‌యూ).. టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 313
- **పోస్టుల వివరాలు:** ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్.
- **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో పీహెచ్‌డీ ఉత్తీర్ణత, టీచింగ్/పరిశోధన అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** షార్ట్ లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.»దరఖాస్తులకు చివరి తేది: 31.07.2020
- **వెబ్‌సైట్:** https://www.bhu.ac.in/

ఎన్‌బీఎఫ్‌జీఆర్, కొచ్చిలో ఖాళీలు

కొచ్చిలోని ఐకార్-నేషనల్ బ్యూరో ఆఫ్ ఫిష్ జెనెటిక్ రిసోర్సెస్(ఎన్‌బీఎఫ్‌జీఆర్).. ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.



- **మొత్తం పోస్టుల సంఖ్య:** 19
- **పోస్టుల వివరాలు:** రీసెర్చ్ అసోసియేట్, సీనియర్ రీసెర్చ్ ఫెలో, యంగ్ ప్రొఫెషనల్.
- **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో బీఈ/బీటెక్, మాస్టర్స్ డిగ్రీ, పీహెచ్‌డీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** ఆన్‌లైన్ ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **ఇంటర్వ్యూ తేదీలు:** జులై 16,17,18
- **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **ఈమెయిల్:** director.nbfgr@icar.gov.in
- **దరఖాస్తుకు చివరి తేది:** 13.07.2020
- **వెబ్‌సైట్:** https://www.nbfgr.res.in/

డబ్ల్యూడీసీడబ్ల్యూ, విశాఖపట్నంలో ఉద్యోగాలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి చెందిన జిల్లా స్త్రీ, శిశు సంరక్షణ, సాధికారత సంస్థ, విశాఖపట్నం.. ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి స్థానిక మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 24
- **పోస్టుల వివరాలు:** ఆయా, ఎడ్యుకేటర్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ టీచర్, మ్యూజిక్ టీచర్, పీఈటీ ఇన్‌స్ట్రక్టర్ కమ్ యోగా టీచర్.
- **అర్హత:** పోస్టును అనుసరించి పదోతరగతి, సంబంధిత సబ్జెక్టుల్లో డిప్లొమా, బీఎస్సీ, బీఈడీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 10.07.2020
- **వెబ్‌సైట్:** visakhapatnam.ap.gov.in/

డీఎంహెచ్‌వో, ప్రకాశంలో ఉద్యోగాలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి చెందిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికార్యాలయం, ప్రకాశం ఒప్పంద ప్రాతిపదికన ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 140
- **పోస్టుల వివరాలు:** స్టాఫ్ నర్స్-97, ఫార్మసిస్ట్-12,ల్యాబ్‌టెక్నీషియన్-31.
- **అర్హత:** పోస్టును అనుసరించి జీఎన్ఎం/బీఎస్సీ నర్సింగ్, డిప్లొమా(ల్యాబ్ టెక్నాలజీ),డిప్లొమా ఫార్మసీ/బీఫార్మసీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 22.07.2020
- **వెబ్‌సైట్:** https://prakasam.ap.gov.in/

డీఎంహెచ్‌వో, అనంతపురంలో..

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి చెందిన అనంతపురం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం తాత్కాలిక ప్రాతిపదికన ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 147
- **పోస్టుల వివరాలు:** స్టాఫ్ నర్స్-95, ఫార్మసిస్ట్-29, ల్యాబ్ టెక్నీషియన్-23.
- **అర్హతలు:** పోస్టును అనుసరించి డిప్లొమా(మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ), డిప్లొమా(ఫార్మసీ)/బీఫార్మసీ, జీఎన్ఎం/బీఎస్సీ నర్సింగ్ ఉత్తీర్ణత.
- **ఎంపిక:** అకడెమిక మెరిట్,ఇతర వివరాలు
- **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ విధానం
- **దరఖాస్తులకు చివరి తేది:** 22.07.2020
- **వెబ్‌సైట్:** ananthapuramu.ap.gov.in/

డీఎంహెచ్‌వో, వైఎస్ఆర్ కడపలో..

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి చెందిన కడప జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం తాత్కాలిక ప్రాతిపదికన ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 97
- **పోస్టుల వివరాలు:** స్టాఫ్ నర్స్-63, ఫార్మసిస్ట్-28, ల్యాబ్ టెక్నీషియన్-06.
- **అర్హతలు:** పోస్టును అనుసరించి డిప్లొమా(మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ), డిప్లొమా(ఫార్మసీ)/బీఫార్మసీ, జీఎన్ఎం/బీఎస్సీ నర్సింగ్ ఉత్తీర్ణత.
- **ఎంపిక :** అకడెమిక మెరిట్,ఇతర వివరాలు
- **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ విధానం
- **దరఖాస్తులకు చివరి తేది:** 22.07.2020
- **వెబ్‌సైట్:** https://kadapa.ap.gov.in/

డీఎంహెచ్‌వో, విశాఖపట్నంలో..

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి చెందిన జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం, విశాఖపట్నం.. ఒప్పంద ప్రాతిపదిన ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 96
- **పోస్టుల వివరాలు:** స్టాఫ్ నర్స్-68, ఫార్మసిస్ట్-16, ల్యాబ్ టెక్నీషియన్-12.
- **అర్హత:** పోస్టును అనుసరించి డిప్లొమా(మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ), జీఎన్ఎం/బీఎస్సీ నర్సింగ్, బీఫార్మసీ/ఎంఫార్మసీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 22.07.2020
- **వెబ్‌సైట్:** visakhapatnam.ap.gov.in/

ప్రసార భారతిలో కంటెంట్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు

న్యూఢిల్లీలోని భారత ప్రభుత్వ ప్రసార సంస్థ అయిన ప్రసార భారతి ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 07
- **పోస్టుల వివరాలు:** కంటెంట్ ఎగ్జిక్యూటివ్స్
- **అర్హత:** జర్నలిజంలో పీజీ డిప్లొమా/పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణత, ఇంగ్లిష్, హిందీలో ప్రొఫిషియన్సీ, అనుభవం ఉండాలి.
- **వయసు:** 30 ఏళ్లు మించకూడదు.
- **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 20.07.2020
- **వెబ్‌సైట్:** http://prasarbharati.gov.in/

ఐఐటీ ఢిల్లీలో ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్ పోస్టులు

న్యూఢిల్లీలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటీ)..ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 39
- **పోస్టుల వివరాలు:** ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్
- **అర్హత:** బీటెక్/మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **వయసు:** 45 ఏళ్లకు మించకూడదు.
- **ఎంపిక విధానం:** రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్, పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తుకు చివరి తేది:** 24.07.2020
- **వెబ్‌సైట్:** www.iitd.ac.in

ఉద్యోగాలు



అనంతపురంలో వైద్య సిబ్బంది

అనంతపురం జిల్లాలోని బతలపల్లి రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ సహకారంతో పనిచేస్తున్న కొవిడ్ ఆసుపత్రిలో వైద్య సిబ్బంది కోసం దరఖాస్తులు కోరుతున్నారు.

- ఖాళీలు: **34**
- ఉద్యోగాలు: ఫిజీషియన్స్ 2, డ్యూటీ డాక్టర్లు 10, ఎక్స్‌రే టెక్నీషియన్లు 2, నర్సులు 20
- అర్హత: ఉద్యోగాన్ని అనుసరించి ఎండీ / ఎంబీబీఎస్ / బీఎస్సీ (నర్సింగ్) / జీఎన్ఎం పూర్తిచేసి ఉండాలి.
- చిరునామా: మెడికల్ సూపరింటెండెంట్, ఆర్‌డీటీ హాస్పిటల్, బతలపల్లి, అనంతపురం - 515661.

కర్నూలు కంటి ఆసుపత్రిలో ఖాళీలు

కర్నూలులోని ప్రభుత్వ కంటి ఆసుపత్రి కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన కింది ఖాళీల భర్తీకోసం స్థానికుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.

- ఖాళీలు: **8**
- ఉద్యోగాలు: ఎఫ్ఎన్ఓ (ఫిమేల్ నర్సింగ్ ఆర్డర్లీ) 2, ఎంఎన్ఓ (మేల్ నర్సింగ్ ఆర్డర్లీ) 3, థియేటర్ అసిస్టెంట్ 1, ల్యాబ్ టెక్నీషియన్ 1, గ్రేడ్-2 ఫార్మాసిస్ట్ 1
- అర్హత: థియేటర్ అసిస్టెంట్, ఎఫ్ఎన్ఓ అండ్ ఎంఎన్ఓలకు పదోతరగతి ఉత్తీర్ణతతోపాటు ఫస్ట్ ఎయిడ్ సర్టిఫికెట్ ఉండాలి. ఫార్మాసిస్టులకు ఇంటర్ తరవాత డీఫార్మసీ / బీఫార్మసీ పూర్తిచేసి ఫార్మసీ కౌన్సిల్ గుర్తింపు ఉండాలి. ల్యాబ్ టెక్నీషియన్లకు ఇంటర్ తరవాత ల్యాబ్ టెక్నీషియన్ కోర్సు లేదా డీఎంఎల్‌టీ / బీఎస్సీ (ఎంఎల్‌టీ) లేదా బీఎస్సీ (సైన్స్ / లైఫ్ సైన్సెస్) తోపాటు పీజీ డిప్లొమా (ఎంఎల్‌టీ / క్లినికల్ బయోకెమిస్ట్రీ) ఉత్తీర్ణులై ఉండాలి. పారామెడికల్ బోర్డు గుర్తింపు తప్పనిసరి.
- వేతనం: ఎఫ్ఎన్ఓ అండ్ ఎంఎన్ఓలకు రూ.12,000; థియేటర్ అసిస్టెంట్‌కు రూ.14250, ఫార్మాసిస్ట్, టెక్నీషియన్లకు రూ.28,000 ఇస్తారు.
- ఎంపిక: అకడమిక్ ప్రతిభ, అనుభవం, వెయిటేజీ నిబంధనల ప్రకారం
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 22
- చిరునామా: సూపరింటెండెంట్, ప్రభుత్వ ప్రాంతీయ కంటి ఆసుపత్రి, కర్నూలు.
- వెబ్‌సైట్: kurnool.ap.gov.in

ఆంగ్ల మాధ్యమంలో చదువుకోవాలనుకొనే గ్రామీణ పేద విద్యార్థులకు ఆదర్శ పాఠశాలలు వరమని చెప్పవచ్చు. ఎటువంటి ఫీజులు వసూలు చేయకుండా బోధనా ప్రమాణాలు పాటిస్తూ విద్యార్థులను బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దుతాయి. ప్రస్తుత విద్యాసంవత్సరానికి లాటరీ పద్ధతి ద్వారా ప్రవేశాలు కల్పించాలని నిర్ణయించారు. ఈ మేరకు ఆదర్శ పాఠశాలల కార్యాలయం (విజయవాడ) ఆన్‌లైన్ దరఖాస్తులు కోరుతూ నోటిఫికేషన్ విడుదల చేసింది.

ఆదర్శ పాఠశాలల్లో దిక్సూచి

ఆరోతరగతి ప్రవేశాలు



నిరక్షరాస్యత అధికంగా ఉన్న మండలాల్లో ఆక్షరాస్యతను సాధించే ఉద్దేశంతో మోడల్ స్కూళ్లను ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 164 ఆదర్శ పాఠశాలలు (మోడల్ స్కూల్స్) ఉన్నాయి. ఈ పాఠశాలల్లో చక్కని మౌలిక సదుపాయాలు కూడా ఉన్నాయి. ఆరవ తరగతిలో ప్రవేశం లభిస్తే ఇంటర్మీడియెట్ వరకు చదువుకొనే వీలుంది. ఆదర్శ పాఠశాలల్లో ప్రథమ భాష తెలుగు, ద్వితీయ భాష హిందీ. బోధనా మాధ్యమం ఇంగ్లీషు కాబట్టి తెలుగు మీడియం విద్యార్థుల సౌలభ్యం కోసం నెల వ్యవధిగల బ్రిడ్జి కోర్సు నిర్వహిస్తారు. విద్యార్థులు తమ ఇళ్లలోనే ఉండవచ్చు. హాస్టల్‌కు వెళ్లాల్సిన పనిలేదు.

అర్హత వివరాలు

ప్రభుత్వ లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో 2018లో నాలుగు, 2019లో అయిదు తరగతులు చదివి ఉండాలి. ఆరవ తరగతి ప్రవేశానికి ప్రమోట్ కావడం తప్పనిసరి. ఓసీ, బీసీ విద్యార్థులు 2008 సెప్టెంబరు 1 నుంచి 2010 ఆగస్టు 31 మధ్య; ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు 2006 సెప్టెంబరు 1 నుంచి 2019 ఆగస్టు 31 మధ్య జన్మించి ఉండాలి.

సీట్ల వివరాలు: ప్రతి పాఠశాలలో 80 సీట్లు ఉన్నాయి. ఓసీలకు 50 శాతం, బీసీలకు 29 శాతం, ఎస్సీలకు 15 శాతం, ఎస్టీలకు 6 శాతం సీట్లు కేటాయించారు.

దరఖాస్తు విధానం

- విద్యార్థులు తమ ప్రాథమిక సమాచారాన్ని తెలియజేస్తూ నెట్ బ్యాంకింగ్ / క్రెడిట్ కార్డ్ / డెబిట్ కార్డ్ ద్వారా దరఖాస్తు ఫీజు చెల్లిస్తే ఒక జర్నల్ నెంబరు ఇస్తారు.
- ఈ నెంబరు ఆధారంగా ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి
- రిజర్వేషన్ నిబంధనలను అనుసరిస్తూ లాటరీ ద్వారా విద్యార్థులను ఎంపిక చేస్తారు. జిల్లాలవారీగా ఎంపికైన విద్యార్థులకు పాఠశాలలు కేటాయిస్తారు.
- మరింత సమాచారం కోసం జిల్లా / మండల విద్యాశాఖాధికారిని సంప్రదించవచ్చు.

ముఖ్య సమాచారం

- దరఖాస్తు ఫీజు: ఓసీ, బీసీలకు రూ.100; ఎస్సీ, ఎస్టీలకు రూ.50
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 25
- ఆన్‌లైన్ అప్లికేషన్ల లిస్టు విడుదల: జూలై 26
- జిల్లాల్లో పాఠశాలలవారీగా లాటరీ తీసే తేదీలు: జూలై 28 నుంచి 31 వరకు
- ఎంపికైన విద్యార్థుల జాబితా: జూలై 31
- తరగతులు ప్రారంభం: ఆగస్టు 3 నుంచి
- చిరునామా: ఆంధ్రప్రదేశ్ ఆదర్శ పాఠశాలల కార్యాలయం, పాఠశాల కమిషనర్ కార్యాలయం ఆవరణ, ఇబ్రహీంపట్నం, ఆంజనేయ టవర్స్, బ్లాక్ - బి, మొదటి అంతస్తు, విజయవాడ, అమరావతి, ఆంధ్రప్రదేశ్.
- వెబ్‌సైట్: cse.ap.gov.in/DSENEW/

టీఎస్‌పీబీసీ

హైదరాబాద్‌లోని తెలంగాణ స్టేట్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు(టీఎస్‌పీబీసీ) లీగల్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కన్సల్టెంట్ నియామకానికి దరఖాస్తులు కోరుతోంది. వీటిని ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన భర్తీ చేయనుంది. నాలుగు పోస్టులకు గాను లీగల్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో చెరి రెండు ఖాళీలు ఉన్నాయి. అర్హత, ఆసక్తిగల అభ్యర్థులు ఆఫ్‌లైన్ విధానంలో జూలై 24లోపు దరఖాస్తుచేసుకోవచ్చు.

- **లీగల్ కన్సల్టెంట్:** ఎల్ఎల్‌బి ఉత్తీర్ణత. కనీసం రెండేళ్ల పని అనుభవం ఉండాలి. ఎల్ఎల్ఎం ఉన్నవారికి ప్రాధ్యానం. నెలకు రూ.40,000 వేతనంగా చెల్లిస్తారు.
- **ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కన్సల్టెంట్:** బీటెక్ (కంప్యూటర్ సైన్స్/ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ), ఎంసీఏ ఉత్తీర్ణత. రెండేళ్ల పని అనుభవం ఉండాలి. నెలకు రూ.50,000 వేతనంగా చెల్లిస్తారు.
- **చిరునామా:** Member Secretary, Telangana State Pollution Control Board, A-III, Industrial Estate, Sanathnagar, Hyderabad -18.
- **వెబ్‌సైట్:** https://tspcb.cgg.gov.in/default.aspx
- **ఈమెయిల్:** ms-tspcb@telangana.gov.in.

'స్పా'లో పీజీ ప్రోగ్రామ్స

భోపాల్‌లోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్(స్పా) 2020-21 విద్యా సంవత్సరానికి రెండేళ్ల పోస్ట్ గ్రాడ్యుయేట్ ప్రోగ్రామ్స్‌లో దరఖాస్తులు కోరుతోంది.

పీజీ ఇన్ ఆర్కిటెక్చర్

- మాస్టర్ ఆఫ్ ఆర్కిటెక్చర్(కన్జర్వేషన్)/ మాస్టర్ ఆఫ్ కన్జర్వేషన్
- మాస్టర్ ఆఫ్ ఆర్కిటెక్చర్(ల్యాండ్‌స్కేప్)/ మాస్టర్ ఆఫ్ ల్యాండ్‌స్కేప్
- మాస్టర్ ఆఫ్ ఆర్కిటెక్చర్(అర్బన్ డిజైన్)


పీజీ ఇన్ ప్లానింగ్

- మాస్టర్ ఆఫ్ ప్లానింగ్(అర్బన్ అండ్ రీజినల్ ప్లానింగ్)
- మాస్టర్ ఆఫ్ ప్లానింగ్(ఎన్విరాన్‌మెంటల్ ప్లానింగ్)
- మాస్టర్ ఆఫ్ ప్లానింగ్(ట్రాన్స్‌పోర్ట్ ప్లానింగ్ అండ్ లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్)

అర్హత: సంబంధిత సబ్జెక్టుల్లో బ్యాచిలర్స్ డిగ్రీ ఉత్తీర్ణత.
ఎంపిక: ఆన్‌లైన్ టెస్ట్ ఆధారంగా
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
దరఖాస్తుకు చివరి తేదీ: జూలై 31.
వెబ్‌సైట్: https://admission.spab.ac.in/default.aspx?CheckJavaScript=1

'హాల్'లో పీజీడీఎం ప్రోగ్రామ్స

దిక్సూచి



బెంగళూరులోని హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్(హాల్)కి చెందిన హాల్ మేనేజ్‌మెంట్ అకాడమీ 1969లో ఏర్పాటైంది. లెర్నింగ్ అండ్ డెవలప్‌మెంట్ సెంటర్‌గా ఈ అకాడమీ ప్రధానంగా ఏరోస్పేస్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ రంగంలో శిక్షణకు సంబంధించి విశేష కృషి చేస్తోంది. సకల సదుపాయాలతో అలరారే పదహారు ఎకరాల క్యాంపస్ దీని సొంతం. ఈ సంస్థ అందించే పీజీడీఎం ప్రోగ్రామ్‌కు 2018లో ఎఐసిటిఇ ఆమోదం లభించింది. ఐఐటి, ఐఐఎం వంటి విశిష్ట సంస్థలతో అవగాహన కుదుర్చుకుంది. అకాడమీకి, పరిశ్రమ అవసరాలకు మధ్య గ్యాప్ ఏర్పడకుండా చూసుకుంటోంది. అందుకోసం ఎంట్రీ లెవెల్ నుంచి మిడ్ ఎగ్జిక్యూటివ్ వరకు వివిధ స్థాయుల్లో కోర్సులను అందిస్తోంది.

కోర్సులు

ప్రస్తుతం 2020-21 విద్యాసంవత్సరానికి పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా మేనేజ్‌మెంట్(పీజీడీఎం) ప్రోగ్రాములో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. ఇందులో రెండేళ్ల ఏవియేషన్ మేనేజ్‌మెంట్, ప్రొడక్షన్ మేనేజ్‌మెంట్, 15 నెలల ఏవియేషన్ మేనేజ్‌మెంట్(ఎగ్జిక్యూటివ్ పీజీడీఎం) ఉన్నాయి. దేశీయ అవసరాలకు ఉపకరించే విధంగా కేస్ స్టడీలు సహా అన్నింటినీ కలుపుకొని సర్వసమగ్రంగా కోర్సులను మలిచారు. ప్రాక్టీసింగ్ ప్రొఫెషనల్స్, ఇండస్ట్రీ నిపుణులు అంతకు మించి అనుభవం ఉన్న ఫ్యాకల్టీ కోర్సును బోధిస్తారు. సంబంధిత ఉత్పత్తి సంస్థలు, టెస్ట్ సెంటర్లు, డిజైన్ హౌస్‌ల సందర్శన కోర్సులో భాగం.

అర్హత

సైన్స్‌లో బ్యాచిలర్/ఇంజనీరింగ్/కంప్యూటర్ సైన్స్/మేనేజ్‌మెంట్ డిగ్రీని కనీసం 50 శాతం(రిజర్వుడ్ వర్గాలు 45 శాతం) మార్కులతో పూర్తి చేసినఅభ్యర్థులు అర్హులు. ఎగ్జిక్యూటివ్ పీజీడీఎంకు మాత్రం అయిదేళ్ళ అనుభవం తప్పనిసరి. వాలిడ్ ఆప్టిట్యూడ్ టెస్ట్ స్కోర్ ఉంటే తెలియజేయాలి. అర్హత, అసక్తిగల అభ్యర్థులు జూలై 31లోపు ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు.

సమాచారం

- **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్
- **చివరి తేదీ:** జూలై 31
- **చిరునామా:** HAL Management Academy, Doddanekkundi Road, Marathahalli, Bengaluru – 560 037
- **వెబ్‌సైట్:** https://hal-india.co.in/HAL%20Management%20

దిక్సూచి

ప్రభుత్వ జనరల్ ఆసుపత్రుల్లో

493 పోస్టులు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రుల్లో నియామకాల పరంపర కొనసాగుతోంది. తాజాగా అనంతపురం, తూర్పుగోదావరి జిల్లాల్లో మొత్తం 493 ఖాళీల భర్తీకి వైద్య శాఖ నోటిఫికేషన్లు విడుదల చేసింది. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో సెలెక్షన్ కమిటీ నిర్ణయం మేరకు నియామకాలు చేస్తారు. ఆసక్తిగల స్థానికులు దరఖాస్తు చేసుకోవచ్చు.



అర్హతల వివరాలు

- **నర్సులు:** జనరల్ నర్సింగ్ అండ్ మిడ్‌వైఫరీ కోర్సు / బీఎస్సీ (నర్సింగ్) చేసుండాలి. ఏపీ నర్సింగ్ కౌన్సిల్ గుర్తింపు తప్పనిసరి.
- **ఫార్మాసిస్టులు:** ఇంటర్‌తోపాటు డీఫార్మసీ / బీఫార్మసీ / ఎంఫార్మసీ పూర్తిచేసి ఉండాలి. ఫార్మసీ కౌన్సిల్ గుర్తింపు అవసరం.
- **రేడియోగ్రాఫర్లు:** ఇంటర్ ఉత్తీర్ణతతోపాటు సీఆర్‌ఏ సర్టిఫికెట్, పారామెడికల్ బోర్డు గుర్తింపు ఉండాలి. ఫిజిక్స్ ప్రధాన సబ్జెక్టుగా డిగ్రీ చేసినవారికి ప్రాధాన్యం ఉంటుంది.
- **ఆపరేషన్ థియేటర్ అసిస్టెంట్, ఎంఎన్ఓ, ఎఫ్ఎన్ఓ:** పదోతరగతి ఉత్తీర్ణతతోపాటు ఫస్ట్ ఎయిడ్ సర్టిఫికెట్ కోర్సు చేసి ఉండాలి.
- **చైల్డ్ సైకాలజిస్టు:** పీజీ (సైకాలజీ)తోపాటు పీజీ డిప్లొమా (చైల్డ్ సైకాలజీ అండ్ ఫ్యామిలీ రిలేషన్స్) పూర్తయి ఉండాలి.
- **రిసెప్షనిస్ట్ కం క్లర్క్:** డిగ్రీ, పీజీ డిప్లొమా (కంప్యూటర్ అప్లికేషన్స్)
- **మెడికల్ రికార్డు అసిస్టెంట్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు:** డిగ్రీతోపాటు కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి. కనీసం ఆర్నెల్ల అనుభవం తప్పనిసరి
- **జూనియర్ అసిస్టెంట్లు:** డిగ్రీతోపాటు ఎంఎస్ ఆఫీస్ - 97, విండోస్ - 97, తెలుగు టైప్ రైటింగ్ లోయర్ & హయ్యర్ సర్టిఫికెట్లు ఉండాలి.
- **ల్యాబ్ అటెండెంట్:** ఇంటర్ ఒకేషనల్ (ఎంఎల్‌టీ) లేదా ల్యాబ్ అటెండెంట్ ట్రైనింగ్.
- **డార్క్ రూం అసిస్టెంట్:** డిప్లొమా లేదా సర్టిఫికెట్ ఇన్ డార్క్ రూం అసిస్టెంట్ కోర్సు లేదా సర్టిఫికెట్ ఇన్ రేడియోగ్రాఫిక్ అసిస్టెంట్ కోర్సు.
- **ఎంఎస్‌డబ్ల్యు:** బీఏ / బీఎస్సీ ఉత్తీర్ణతతోపాటు డిగ్రీ / డిప్లొమా సర్టిఫికెట్ ఇన్ మెడికో సోషల్ వర్కర్ ట్రైనింగ్ కోర్సు చేసి ఉండాలి.
- **ఫిజియోథెరపిస్ట్:** బీపీటీ / ఎంపీటీ ఉత్తీర్ణతతోపాటు ఏపీ బోర్డులో రిజిస్టరై ఉండాలి.

మిగతా పోస్టుల అర్హతలు, ఎంపిక, ఇతర వివరాలు ఆయా జిల్లాల వెబ్‌సైట్లలో లభిస్తాయి.

అనంతపురం జిల్లా

- అనంతపురం జిల్లా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో మొత్తం 182 ఖాళీలు ఉన్నాయి. వీటిలో స్టాఫ్ నర్సులు 153, ఫిజికల్ డైరెక్టర్ 1, డైటీషియన్ 1, ఫిజియోథెరపిస్ట్‌లు 2, గ్రేడ్ II ఎంఎ్ ఎడబ్ల్యు 1, గ్రేడ్ II ఫార్మాసిస్ట్‌లు 4, రేడియోగ్రాఫర్లు 3, డార్క్‌రూం అసిస్టెంట్లు 2, మెడికల్ రికార్డ్ అసిస్టెంట్లు 2, ల్యాబ్ అటెండెంట్లు 5, జూనియర్ అసిస్టెంట్లు 3, డేటా ఎంట్రీ ఆపరేటర్లు 5.
- దరఖాస్తు ఫీజు: రూ.200
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 22
- చిరునామా: డా. రామస్వామి నాయక్ (ఎం.ఎస్.) సూపరింటెండెంట్, జిల్లా సర్వజన ఆసుపత్రి, అనంతపురం.
- వెబ్‌సైట్: ananthapuramu.ap.gov.in

తూర్పుగోదావరి జిల్లా

- కాకినాడ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో మొత్తం 311 ఖాళీలు ఉన్నాయి. వీటిలో సాఫ్ నర్సులు 278, చైల్డ్ సైకాలజిస్టు 1, రిసెప్షనిస్ట్ కం క్లర్కు 3, ల్యాబ్ టెక్నీషియన్లు 4, ఫార్మాసిస్టులు 2, డార్క్‌రూం అసిస్టెంట్ 1, ఆపరేషన్ థియేటర్ అసిస్టెంట్లు 2, మేల్ నర్సింగ్ ఆర్డర్లీలు 10, ఫీమేల్ నర్సింగ్ ఆర్డర్లీలు 10.
- దరఖాస్తు ఫీజు: రూ.300
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 18
- చిరునామా: సూపరింటెండెంట్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, కాకినాడ, తూర్పు గోదావరి జిల్లా.
- వెబ్‌సైట్: eastgodavari.ap.gov.in



ఉద్యోగాలు

విశాఖ ఆర్ఐఎన్ఎల్‌లో ఖాళీలు

విశాఖపట్నంలోని రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (ఆర్ఐఎన్ఎల్) కాంట్రాక్టు ప్రాతిపదికన జనరల్ ఆసుపత్రిలో మెడికల్ ఆఫీసర్లు, కంపెనీ సెక్రటరీ ప్రొఫెషనల్స్ ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ఖాళీలు: 6
- ఉద్యోగాలు: మెడికల్ ఆఫీసర్లు 4, కంపెనీ సెక్రటరీ ప్రొఫెషనల్స్ 2
- అర్హత: మెడికల్ ఆఫీసర్లకు ఎంబీబీఎస్ ఉత్తీర్ణతతోపాటు స్టేట్ మెడికల్ కౌన్సిల్ / మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా గుర్తింపు ఉండాలి. రెండేళ్ల అనుభవం తప్పనిసరి. కంపెనీ సెక్రటరీ ప్రొఫెషనల్స్‌కు డిగ్రీతోపాటు ఐసీఎస్ఐ పూర్తి చేసి ఉండాలి. కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో పనిచేసినవారికి ప్రాధాన్యం ఉంటుంది.
- వయసు: జూలై 1 నాటికి మెడికల్ ఆఫీసర్లకు 40 ఏళ్లు, కంపెనీ సెక్రటరీ ప్రొఫెషనల్స్‌కు 35 ఏళ్లు మించకూడదు.
- ఒప్పంద వ్యవధి: ఏడాది
- ఎంపిక: పర్సనల్ ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామ్ ద్వారా
- ఆన్‌లైన్ దరఖాస్తు ప్రారంభం: మెడికల్ ఆఫీసర్లకు జూలై 18 నుంచి
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: కంపెనీ సెక్రటరీ ప్రొఫెషనల్స్‌కు జూలై 29, మెడికల్ ఆఫీసర్లకు ఆగస్టు 8
- వెబ్‌సైట్: www.vizagsteel.com

కర్నూలులో ఆశా కోఆర్డినేటర్

కర్నూలు జిల్లాలో కాంట్రాక్ట్ ప్రాతిపదికన ఆశా కోఆర్డినేటర్ / జిల్లా కమ్యూనిటీ మొబిలైజర్ ఉద్యోగానికి వైద్య ఆరోగ్య శాఖ దరఖాస్తులు కోరుతోంది.

- అర్హత: సోషల్ వర్క్ విభాగంలో పీజీ చేసి ఉండాలి. కమ్యూనిటీ హెల్త్ ప్రోగ్రాములు నిర్వహించడంలో రెండు / మూడేళ్ల అనుభవం ఉండాలి. ఎంఎస్ వర్డ్, ఎక్సెల్, పవర్ పాయింట్ అంశాల్లో కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి. ఇంగ్లీషు, తెలుగు భాషల్లో ప్రావీణ్యం తప్పనిసరి.
- వయసు: 42 ఏళ్లు మించకూడదు.
- ఒప్పంద వ్యవధి: ఏడాది
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 28
- వెబ్‌సైట్: kurnool.ap.gov.in

ఎన్‌ఐఎఫ్‌ఎఫ్‌టి అడ్వాన్స్‌డ్ డిప్లొమా

యునెస్కో సహకారంతో కేంద్ర ప్రభుత్వం 1966లో రాంచీలో ఏర్పాటు చేసిన సంస్థ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫౌండ్రీ అండ్ ఫోర్జ్ టెక్నాలజీ(ఎన్‌ఐఎఫ్‌ఎఫ్‌టి). ప్రస్తుతం ఫౌండ్రీ అండ్ ఫోర్జ్ టెక్నాలజీలో అడ్వాన్స్‌డ్ డిప్లొమా కోర్సుకు నోటిఫికేషన్ విడుదల చేసింది.

అడ్వాన్స్‌డ్ డిప్లొమా కోర్సు కాలవ్యవధి 18 నెలలు. ఫౌండ్రీ టెక్నాలజీలో 58 ఫోర్జ్ టెక్నాలజీ 57 సీట్లు ఉన్నాయి. ఎంపికైన విద్యార్థులకు నెలకు రూ.2500 స్టయిపెండ్‌గా చెల్లిస్తారు.

ఆటోమోబైల్/ మాన్యుఫాక్చరింగ్/ మెటలర్జికల్/ మెకానికల్/ ప్రొడక్షన్ ఇంజనీరింగ్‌లో డిప్లొమా లేదా ఫిజిక్స్, మేథ్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులుగా బిఎస్సీ ఉత్తీర్ణులు అర్హులు. కనీసం 50 శాతం(ఎస్సీ, ఎస్టీ, వికలాంగ అభ్యర్థులు 45 శాతం) మార్కులతో అర్హత పరీక్ష పాసై ఉండాలి. కొవిడ్ కారణంగా ఆన్‌లైన్ పరీక్ష ఉంటుంది. తగు సంఖ్యలో అభ్యర్థులు దరఖాస్తు చేసుకుంటే హైదరాబాద్‌లో కూడా పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేస్తారు. పరీక్ష ఫీజు రూ.600. ఎస్సీ, ఎస్టీ, వికలాంగ అభ్యర్థులకు రూ.300. పూర్తి చేసిన దరఖాస్తులను జూలై 30లోగా పంపుకోవాలి.

వెబ్‌సైట్: www.nifft.ac.in

ఏపీ నిట్‌లో ఫ్యాకల్టీ

తాడేపల్లిగూడెంలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వివిధ డిపార్టుమెంట్లు, స్కూళ్లలో తాత్కాలిక ప్రాతిపదికన అడ్‌హక్ ఫ్యాకల్టీ నియామకానికి దరఖాస్తులు కోరుతోంది.

విభాగాలు: సివిల్ ఇంజనీరింగ్, బయోటెక్నాలజీ, కెమికల్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, మెకానికల్, మెటలర్జికల్ అండ్ మెటీరియల్స్, స్కూల్ ఆఫ్ సైన్సెస్ అండ్ హ్యూమానిటీస్ (మేథమెటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, ఇంగ్లీష్), స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ మేనేజ్‌మెంట్


అర్హత: సంబంధిత విభాగంలో బీఈ / బీటెక్ / ఎంటెక్ / ఎంఎస్సీ / ఎంకాం / ఎంబీఏ పూర్తి చేసి ఉండాలి. పీహెచ్‌డీ అభ్యర్థులకు ప్రాధాన్యం ఉంటుంది.

ఈమెయిల్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 14

ఈమెయిల్: adhocfaculty.recruitment@nitandhra.ac.in

వెబ్‌సైట్: www.nitandhra.ac.in/

దిక్సూచి



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఎఐ), మెషీన్ లెర్నింగ్ వంటివి ఐటి రంగంలో ప్రస్తుతం ప్రధానంగా మారిన సంగతి తెలిసిందే. దరిమిలా పలు జాతీయ, అంతర్జాతీయ విద్యా సంస్థలు సదరు అంశాలపై కోర్సుల్ని అందిస్తున్నాయి. అదే వరుసలో చిత్తూరు శ్రీ సిటీలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ(ఐఐఐటీ) ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషీన్ లెర్నింగ్‌లో రెండేళ్ల ఎంటెక్ ప్రోగ్రామ్‌ను ఆఫర్ చేస్తోంది.

శ్రీసిటీ ఐఐఐటీలో

ఎంటెక్ ఎఐ & ఎంఎల్

అర్హత

- సిఎస్ఈ/ఇసిఇ/తత్సమాన విభాగాల్లో ఇంజనీరింగ్ డిగ్రీ పూర్తిచేసిన అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. గేట్, నాన్ గేట్ కేటగిరీల్లో అభ్యర్థుల ఎంపిక ఉంటుంది.
- గేట్ స్కోరు ప్రామాణికంగా ప్రవేశం కల్పిస్తున్నప్పటికీ గేట్ రాయని అభ్యర్థులకు కూడా నాన్ గేట్ కేటగిరీ కింద విడిగా ప్రవేశ ప్రక్రియ నిర్వహిస్తారు.
- డిగ్రీ స్థాయిలో జనరల్ / ఓబీసీ అభ్యర్థులు కనీసం 60 శాతం మార్కులు లేదా 6.5 సీజీపీఏ సాధించి ఉండాలి. ఎస్సీ/ ఎస్టీ / దివ్యాంగులకు 55 శాతం మార్కులు లేదా 6 సీజీపీఏ ఉంటే చాలు.
- ఆఖరు ఏడాది పరీక్షలు రాసి ఫలితాలకోసం ఎదురు చూస్తున్న అభ్యర్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. వీరు సెప్టెంబరు 15 లోపు అవసర మైన సర్టిఫికెట్లను దాఖలు చేయాల్సి ఉంటుంది.

ఎంపిక విధానం

- గేట్ అభ్యర్థులకు వారి అకడమిక్ రికార్డు, గేట్ స్కోరు ఆధారంగా స్క్రీనింగ్ నిర్వహిస్తారు. స్క్రీనింగ్‌లో ఎంపికైనవారికి కోడింగ్ టెస్ట్, ఇంటర్వ్యూ ఉంటాయి.
- నాన్ గేట్ అభ్యర్థులకు అకడమిక్ రికార్డు ఆధారంగా స్క్రీనింగ్ ఉంటుంది. 8.0 సీజీపీఏ ఉన్న వారికి కోడింగ్ టెస్ట్, ఇంటర్వ్యూ నిర్వహిస్తారు.
- 8.0 కంటే తక్కువ సీజీపీఏ ఉన్న నాన్ గేట్ అభ్యర్థులకు రాత పరీక్ష నిర్వహిస్తారు. ఈ పరీక్ష గేట్ స్థాయిలో ఉంటుంది. రాత పరీక్షలో అర్హత పొందినవారిని రెండోసారి స్క్రీనింగ్ చేస్తారు. ఇందులో ఎంపికైనవారికి కోడింగ్ టెస్ట్, ఇంటర్వ్యూ ఉంటాయి.
- ఎంపిక నాటికి అభ్యర్థులకు ఉద్యోగ అనుభవం ఉంటే అదనపు వెయిటేజీ లభిస్తుంది.

సమాచారం

అభ్యర్థులు దరఖాస్తు ఫారాన్ని నింపి అవసరమైన సర్టిఫికెట్లు జతచేసి కింది చిరునామాకు పంపించాలి. అలాగే వీటి స్కాన్ కాపీలను కింది మెయిల్ ఐడీకి పంపాలి.

- **దరఖాస్తుకు ఆఖరు తేదీ:** జూలై 31 **చిరునామా:** Academic Office - M. Tech Admissions, Indian Institute of Information Technology, Sri City, Chittoor, 630 Gnan Marg, Sri City - 517646, Chittoor.
- **ఇ-మెయిల్:** mtech.admissions@iiits.in. **వెబ్‌సైట్:** www.iiits.ac.in

పిహెచ్‌డి

శ్రీసిటీ ఐఐఐటి ఫుల్‌టైమ్/ పార్ట్‌టైమ్ పిహెచ్‌డికి దరఖాస్తులో కోరుతోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, బ్లాక్‌చైన్, కేస్‌బేస్డ్ రీజనింగ్, కాగ్నెటివ్ మోడలింగ్, క్రిప్టోగ్రఫీ, సైబర్ ఫిజికల్ సిస్టమ్స్, డిస్ట్రిబ్యూటెడ్ అల్గారిథిమ్స్, డేటా అనలిటిక్స్, డీప్ లెర్నింగ్, ఎలక్ట్రోమేగ్నటిక్స్, ఎంబెడ్డెడ్ సిస్టమ్స్, ఇన్ఫర్మేషన్ రిట్రైవల్, ఇమేజ్/వీడియో ప్రాసెసింగ్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, నాలెడ్జ్ ప్రజంటేషన్, మెషీన్ లెర్నింగ్, ఎంఇఎంఎస్ - మైక్రోఫ్లూయిడిక్స్, మైక్రోఫాబ్రికేషన్, మైక్రో/బయోసెన్సర్స్/బయోమెమ్స్, మల్టీ-ఏజెంట్ సిస్టమ్స్, నానో టెక్నాలజీ, పేట్రన్ రికగ్నిషన్, క్వాంటమ్ క్రిప్టోగ్రఫీ, ఆర్ఎఫ్ అండ్ మైక్రోవేవ్ అంటెన్నాస్, సెల్ఫ్- అసెంబ్లీ సిస్టమ్స్, స్పీచ్ ప్రాసెసింగ్, విఎల్ఎస్ఐ డిజైన్, వెహిక్యులర్ కమ్యూనికేషన్స్, వేరియబుల్ రోబోటిక్స్, వైర్‌లెస్ కమ్యూనికేషన్‌లో అవకాశం ఉంది. అర్హతలు ఉన్నవారు జూలై 31లోపు దరఖాస్తు చేసుకోవచ్చు.

ఉద్యోగాలు

గుంటూరులో డేటా ఎంట్రీ ఆపరేటర్లు

ఖాళీలు 21

రాష్ట్ర వైద్య శాఖ గుంటూరులోని వివిధ ఆరోగ్య కేంద్రాల్లో ఔట్ సోర్సింగ్ పద్ధతిలో డేటా ఎంట్రీ ఆపరేటర్ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- అర్హత: డిగ్రీతోపాటు పీజీ డిప్లొమా (కంప్యూటర్ అప్లికేషన్స్) పూర్తిచేసి ఉండాలి.
- ఎంపిక: అకడమిక్ ప్రతిభ, ఇంటర్వ్యూ ఆధారంగా
- వెయిటేజీ: అకడమిక్ ప్రతిభకు 75 మార్కులు, పరీక్ష పాసైన నాటినుంచి ఏడాదికి ఒక మార్కు చొప్పున గరిష్టంగా 10 మార్కులు, ఇంటర్వ్యూకి 15మార్కులు వెయిటేజీ ఇస్తారు.
- దరఖాస్తు ఫీజు: ఓసీ, బీసీలకు రూ.300; ఎస్సీ, ఎస్టీలకు రూ.100
- వేతనం: నెలకు రూ.15000
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 27
- వెబ్‌సైట్:

కడప జీఎంసీలో పోస్టులు

ఖాళీలు 9

కడపలోని గవర్నమెంట్ మెడికల్ కాలేజ్ ఒప్పంద ప్రాతిపదికన కింది ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ఉద్యోగాలు: రీసెర్చ్ అసిస్టెంట్లు 2, డేటా ఎంట్రీ ఆపరేటర్లు 7
- అర్హత: ఆర్ఏలకు ఎంఎస్సీ (మెడికల్ మైక్రో బయాలజీ / వైరాలజీ / మైక్రో బయాలజీ / బయో టెక్నాలజీ / మాలిక్యులర్ బయాలజీ / లైఫ్ సైన్సెస్); డేటా ఎంట్రీ ఆపరేటర్లకు డిగ్రీతోపాటు పీజీ డిప్లొమా (కంప్యూటర్ అప్లికేషన్స్) పూర్తిచేసి ఉండాలి.
- వేతనం: ఆర్ఏలకు రూ.30,000 ఆపరేటర్లకు రూ.15,000
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 13
- చిరునామా: ప్రిన్సిపాల్, గవర్నమెంట్ మెడికల్ కాలేజ్, కడప
- ఈమెయిల్:
- వెబ్‌సైట్:



సీనియర్ రెసిడెంట్లు

ఖాళీలు 148

న్యూఢిల్లీలోని లోక్‌నాయక్ హాస్పిటల్ ఒప్పంద ప్రాతిపదికన సీనియర్ రెసిడెంట్ల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.

- విభాగాలు: అనెస్థీషియా, క్లినికల్ పాథాలజీ, బ్లడ్ బ్యాంక్, మెడిసిన్, మైక్రోబయాలజీ, రేడియాలజీ, గైనకాలజీ, రేడియోథెరపీ, ప్లాస్టిక్ సర్జరీ, ఆర్థోపీడిక్స్, న్యూరోసర్జరీ, న్యూరో అనెస్థీషియా, నియోనాటాలజీ, పీడియాట్రిక్స్, జనరల్ సర్జరీ, ఈఎన్‌టీ, డెర్మటాలజీ
- అర్హత: సంబంధిత విభాగంలో పీజీ / డీఎన్‌బీ / డిప్లొమా పూర్తిచేసి ఉండాలి. పీహెచ్‌డీ అభ్యర్థులకు ప్రాధాన్యం ఉంటుంది.
- ఒప్పంద వ్యవధి: మూడేళ్లు
- ఇంటర్వ్యూలు: జూలై 13 నుంచి 23 వరకు
- వెబ్‌సైట్:

దిక్సూచి



కస్తూర్బా పాఠశాలల్లో ఆరోతరగతి ప్రవేశాలు

గ్రామీణ పేద బాలికలకు ప్రాథమిక విద్య అందించే లక్ష్యంతో కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలను స్థాపించారు. సర్వశిక్ష అభియాన్ పథకంలో భాగంగా ఈ పాఠశాలలు పనిచేస్తున్నాయి. పాఠశాలకు వెళ్లని అమ్మాయిలు, చదువు మధ్యలో మానేసిన బాలికలు, అనాథలు, దివ్యాంగులు, దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాల పిల్లలు ఈ పాఠశాలల్లో చేరవచ్చు. పదేళ్లు నిండిన ఆడపిల్లలకు ఆరో తరగతిలో ప్రవేశం కల్పిస్తారు.

రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 352 కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు ఉన్నాయి. గురుకులాల పద్ధతిలో పాఠశాలలను నిర్వహిస్తారు. ఇక్కడ ఎనిమిదో తరగతి వరకు చదువుకోవచ్చు. ప్రతి తరగతిలో 40 సీట్లు ఉన్నాయి. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ఉమ్మడిగా 50 శాతం, బీసీలకు 45 శాతం, ఓసీ, మైనారిటీలకు 5 శాతం సీట్లు కేటాయించారు. మైనారిటీ పాఠశాలలు 18 వరకు ఉన్నాయి. వీటిలో 75 శాతం సీట్లను మైనారిటీలకు ప్రత్యేకించారు. మిగిలిన 25 శాతం సీట్లను ఎస్సీ, ఎస్టీ, బీసీలకు కేటాయించారు. మండలాల వారీగా పాఠశాలల్లో బాలికలను చేర్చుకుంటారు. సీట్లు మిగిలితే పక్కనే ఉన్న మండలాల పిల్లలకు అవకాశం ఇస్తారు.

ఈ గురుకుల విద్యాలయాల్లో చేరిన బాలికలకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు, యూనిఫాం ఇస్తారు. మెరుగైన వైద్య సదుపాయాలను కల్పిస్తారు. వృత్తి విద్యల్లో శిక్షణ ఇస్తారు. చదువుతోపాటు టైలరింగ్, ఎంబ్రాయిడరీ, నృత్యం, సంగీతం, కుండల తయారీ వంటివి నేర్పిస్తారు. తరగతి గదుల్లో ఎల్‌సీడీ ప్రొజెక్టర్లు, డీవీడీ ప్లేయర్ల ద్వారా బోధన ఉంటుంది. ప్రతి విద్యార్థినికి రూ.లక్ష బీమా సౌకర్యం ఉంటుంది. ఉచిత భోజన, వసతి సౌకర్యాలు కల్పిస్తారు. బాలికల పోషణను దృష్టిలో ఉంచుకొని పాలు, గ్రుడ్లు, ఆకుకూరలు సహా అన్ని రకాల విటమిన్స్, మినరల్స్ అందేలా రోజువారీ భోజనాన్ని రూపొందించారు. నెలకు వంద రూపాయల చొప్పున మూడేళ్లపాటు విద్యార్థిని ఖాతాలో జమచేస్తారు. దీని ద్వారా తొమ్మిది, పది తరగతులను రెగ్యులర్ స్కూళ్లలో చదివే వీలు కల్పిస్తారు.

దరఖాస్తు విధానం

ఆధార్ నెంబరు లేదా చైల్డ్ ఇన్‌ఫో నెంబరు ద్వారా ప్రభుత్వ డేటాబేస్ షీట్‌లో రిజిస్టర్ కావాలి. తదుపరి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని ప్రాథమిక సమాచారాన్ని నింపి అప్‌లోడ్ చేయాలి. వెంటనే మొబైల్‌కు ఎస్ఎంఎస్ వస్తుంది. ఈ మెసేజ్‌ని జాగ్రత్త చేసుకోవాలి. దరఖాస్తు విధానంలో సందేహాలకు 9347379040, 9381126467 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

ముఖ్య సమాచారం

- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 23
- దరఖాస్తుల పరిశీలన: జూలై 27 నుంచి 30 వరకు
- ఎంపికైనవారి జాబితా విడుదల: జూలై 31
- ధృవ పత్రాల పరిశీలన: ఆగస్టు 1
- తరగతులు ప్రారంభం: ఆగస్టు 3 నుంచి
- వెబ్‌సైట్:

దిక్సూచి

చాలా కాలం మనకు ప్రింట్ మీడియా ఒక్కటే తెలుసు. సాంకేతిక పురోగతి అంతకుమించి జనం ఆకాంక్షల మేరకు దినపత్రికలోనే ఫీచర్ జర్నలిజం ఒక వైపు దూసుకువచ్చింది. మరోవైపు ఎలక్ట్రానిక్ జర్నలిజం తదుపరి రోజుల్లో వెబ్ పేజీలు ఉనికిలోకి వచ్చాయి. ఫలితంగా జర్నలిజం ఒక ప్రొఫెషన్‌గా కంటే కెరీర్‌గా ఊపందుకోవడం మొదలుపెట్టింది. మొత్తంగా మీడియా ఇప్పుడు సరికొత్త అవకాశాలు, కోర్సులు, ఇన్‌హౌస్ శిక్షణతో రాన్రాను విస్తృతమవుతోంది. ఎప్పటికప్పుడు కొత్త పుంతలు తొక్కుతోంది.

మీడియా రంగం



ఇంటర్ తరవాత

ప్రింట్ జర్నలిజం

జర్నలిజం కోర్సులు డిప్లొమా, బ్యాచిలర్, పీజీ స్థాయిలో ఉన్నాయి. డిప్లొమా కోర్సు పూర్తి చేసినవారు గ్రామీణ స్థాయిలో రిపోర్టర్లు /కంట్రిబ్యూటర్లుగా పని చేయవచ్చు. బ్యాచిలర్ డిగ్రీ, పీజీ కోర్సులు పూర్తిచేసిన వారు ఏ స్థాయుల్లోనైనా పనిచేయడానికి అర్హులు. సాధారణంగా జర్నలిజంలో రెండు రకాలు ఉంటాయి. ఒకటి ప్రింట్ జర్నలిజం, మరొకటి ఎలక్ట్రానిక్ జర్నలిజం. ప్రింట్ జర్నలిజం మళ్లీ రెండు, మూడు విభాగాలుగా ఉంటుంది. న్యూస్‌పేపర్లు, మేగజైన్లు, ఇంటర్నెట్ మొదలైనవి ప్రింట్ కిందకు వస్తాయి. ఇందులో ఫీల్డ్ వర్క్, డెస్క్‌వర్క్ అనే రెండు రకాల పనులు ఉంటాయి. ఫీల్డ్ వర్క్‌లో రిపోర్టర్లు, కరస్పాండెంట్లు, పార్ట్‌టైమ్ రిపోర్టర్లు ఉంటారు. డెస్క్‌వర్క్‌లో సబ్ ఎడిటర్లు, ఫ్రీలాన్స్ రైటర్లు, కాలమిస్టులు మొదలైనవారు ఉంటారు. ఇందులోనే కార్టూనిస్టులు, ఆర్టిస్టులు, ఫొటో జర్నలిస్టులు కూడా ఒక భాగం.

తెలుగు రాష్ట్రాల్లోని దాదాపు అన్ని వర్సిటీలు బ్యాచిలర్ ఆఫ్ కమ్యూనికేషన్ అండ్ జర్నలిజం, మాస్టర్ ఆఫ్ కమ్యూనికేషన్ అండ్ జర్నలిజం, ఎంఏ ఇన్ మాస్ కమ్యూనికేషన్ పేరుతో ఏదో ఒక జర్నలిజం కోర్సును అందిస్తున్నాయి. ఇవి కాకుండా చెన్నైలోని ఏషియన్ కాలేజ్ ఆఫ్ జర్నలిజం, కొట్టాయంలోని మనోరమ స్కూల్ ఆఫ్ కమ్యూనికేషన్ కూడా ప్రముఖమైనవే. మన రాష్ట్రంలోని అన్ని తెలుగు దినపత్రికలకు సొంతంగా జర్నలిజం కళాశాలలు ఉన్నాయి. వీటికి ఎలాంటి గుర్తింపు లేకున్నప్పటికీ వీటి ఆధారంగా ఆయా పత్రికలు తమ దగ్గర ఉద్యోగాలు ఇస్తుంటాయి.

పబ్లిక్ రిలేషన్స్

ప్రభుత్వం నుంచి ప్రైవేటు వరకు వివిధ వ్యవస్థల వ్యవహారాలను అవసరమైన మేరకు మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయడంలో పబ్లిక్ రిలేషన్స్ (ప్రజా సంబంధాల) విభాగం ప్రధాన పాత్ర పోషిస్తుంది. అలాగే ప్రజల నుంచి వచ్చిన స్పందనలు లేదంటే డిమాండ్లను యాజమాన్యానికి తెలియజేయడం కూడా ఈ విభాగం పనే. కార్పొరేట్ కమ్యూనికేషన్స్ పాత్ర ఈ రోజుల్లో గణనీయంగా పెరిగింది. ప్రత్యేకించి శిక్షణ పొందిన వ్యక్తులు మాత్రమే సంబంధిత వ్యవహారాలను చక్కబెడుతున్నారు. ఈ రంగానికి సంబంధించిన కోర్సులను అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ, పద్మావతి మహిళా యూనివర్సిటీ, పుణెలోని సింబయాసిస్ మొదలైన సంస్థలు అందిస్తున్నాయి.

వెబ్ జర్నలిస్టులు

ఆకట్టుకునే హెడ్డింగ్‌లతో సమాచారాన్ని అప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అందించడం వెబ్ జర్నలిజం ప్రత్యేకత. కాలంతో పరుగులు పెట్టాలి. సమాచారాన్ని సాధ్యమైనంత తొందరగా పాఠకుడికి చేర్చాలి. హెడ్డింగ్ చూడగానే చదవాలని అనిపించాలి. సాధారణ జర్నలిజం కోర్సు చేసిన వ్యక్తులే ఇన్‌హౌస్ శిక్షణ ఆపై అనుభవంతో వెబ్ జర్నలిజంలో కుదురుకుంటున్నారు. ప్రఖ్యాత మీడియా హౌస్‌లే వెబ్‌జర్నలిజంలోనూ ప్రత్యేక కోర్సులను అందిస్తుండటం విశేషం.

ఫొటోగ్రాఫర్స్

చాలా వరకు బిఎఫ్ఎ, ఫైనార్ట్స్ కోర్సులు ఫొటోగ్రఫీని స్పెషలైజేషన్‌గా అందిస్తున్నాయి. కొన్ని యూనివర్సిటీలు మూడేళ్ల బిఎ ఫొటోగ్రఫీ డిగ్రీని అందిస్తున్నాయి. కొన్ని చోట్ల ఒక సంవత్సరం డిప్లొమాలు కూడా ఉన్నాయి. ఒడిశాలోని ఉత్కళ్ యూనివర్సిటీ ఫొటోగ్రఫీలో మూడేళ్ల కోర్సును అందిస్తోంది. శివాజీ యూనివర్సిటీ, పుణె యూనివర్సిటీ కూడా ఈ కోర్సును అందిస్తున్నాయి. ఏడాది డిప్లొమా కోర్సును జామియా మిలియా యూనివర్సిటీ, జెఎన్ఎఫ్ఎయు హైదరాబాద్, ముంబైలోని జేజే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అప్లయిడ్ ఆర్ట్స్, అహ్మదాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్, హైదరాబాద్‌లోని శ్రీవేంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఫైనార్ట్స్ మొదలైన సంస్థలు అందిస్తున్నాయి.

కార్టూనిస్ట్స్

ఉద్యోగాలు ఎక్కువగా లేకపోవడంతో మన దేశంలో ఇది గుర్తింపు పొందిన రంగంగా ఎదగలేదు. డ్రాయింగ్ స్కిల్స్, సెన్సాఫ్ హ్యూమర్, సునిశిత పరిశీలన దృష్టి ఉన్నవారు ఈ రంగాన్ని ఎంచుకోవచ్చు. న్యూఢిల్లీలోని రే బర్న్ స్కూల్ కార్టూనిస్ట్‌కు సంబంధించిన కరస్పాండెన్స్ కోర్సును అందిస్తోంది. చెన్నైలోని చింతాద్రిపేటలో ఉన్న శంతన్ చిత్రా విద్యాలయ వారు కూడా దూరవిద్య ద్వారా ఈ కోర్సును అందిస్తున్నారు.

ఎలక్ట్రానిక్ జర్నలిజం

టీవీ, రేడియోల్లో పనిచేసే జర్నలిస్టులను ఎలక్ట్రానిక్ జర్నలిస్టులు అంటారు. ఇందులో ప్రొడ్యూసర్లు, ప్రొడక్షన్ అసిస్టెంట్లు, రీసెర్చర్లు, ఫ్రీలాన్స్ స్క్రిప్ట్ రైటర్లు, ఫ్లోర్ మేనేజర్లు, సెట్ డిజైనర్లు, కాస్ట్యూమ్ డిజైనర్లు, బ్యూటీషియన్లు, కెమెరా టీమ్, సౌండ్ టెక్నీషియన్స్, ట్రాన్స్‌మిషన్ ఎగ్జిక్యూటివ్స్, రేడియో అండ్ టీవీ అనౌన్సర్స్, న్యూస్ కాస్టర్స్, రిపోర్టర్లు, కరస్పాండెంట్లు, ఎడిటర్లు, కంపోజర్లు మొదలైనవారు ఉంటారు. సంబంధిత రంగంలో డిగ్రీ, డిప్లొమా ఉన్నవారిని చదువును బట్టి ఎంపిక చేసుకుంటారు. టెలివిజన్ చానల్స్ ఎక్కువైన తరవాత ఉద్యోగాలు పెరిగిపోయాయి. ఈ పెరుగుదలతో చానల్స్ పోటీని తట్టుకొనేందుకు వైవిధ్యం కోసం తద్వారా రేటింగ్ కోసం తాపత్రయపడుతున్నాయి. ఈ క్రమంలో ఎలక్ట్రానిక్ జర్నలిజంలో పనిచేసే వ్యక్తులు తమ ప్రతిభకు, సృజనాత్మకతకు, నైపుణ్యాలకు ఎప్పటికప్పుడు పదునుపెట్టుకోవాల్సి వస్తోంది. ఎలక్ట్రానిక్ జర్నలిజంలోనూ మెలకువలు నేర్పేందుకు మీడియా హౌస్‌లు కోర్సులను అందిస్తున్నాయి.



సాక్షి భవిత

కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన
ఈ- మెయిల్ sakshieducation@gmail.com

స్వర్ధయా వర్ధతే విద్య

సోమవారం నుంచి శుక్రవారం వరకు

సోమవారం
13-7-2020

ఆన్‌లైన్ బోధన

నేటి అవసరం మాత్రమేనా?!

కోవిడ్-19.. ఇది ఇప్పుడు ప్రభావితం చేయని రంగంలేదు. విద్య, ఆర్థిక, ఆరోగ్య వ్యవస్థలన్నింటినీ తాకింది. కరోనా ప్రభావం అన్ని రంగాలతోపాటు అతి ముఖ్యమైన విద్యారంగంపైనా పడింది. మన దేశంలో గత నాలుగు నెలలుగా విద్యాసంస్థలు బంద్ అయ్యాయి. దాంతో విద్యార్థుల చదువులు అటకెక్కాయి. పిల్లల చదువుల గురించి తల్లిదండ్రుల్లో ఆందోళన కనిపిస్తోంది. ఈ సమస్యకు పరిష్కారంగా ప్రస్తుతం క్రమేణా ఆన్‌లైన్ బోధనవైపు మళ్లుతున్నారు. మరోవైపు ఆన్‌లైన్ తరగతుల విధానం తీరు, అది అందరికీ అందుబాటులోకి వచ్చేనా అనే సందేహం వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో.. ఆన్‌లైన్ విద్యాభోదన, సానుకూల, ప్రతికూల అంశాలపై ప్రత్యేక కథనం...



మార్పులు సహజమే

విద్యారంగం మారుతున్న కాలానికి అనుగుణంగా మారుతూ వస్తుంది. ఒకప్పుడు ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధించడానికి బ్లాక్ బోర్డు, చాక్‌పీస్‌ను ఉపయోగించే వారు. ఆ తర్వాత వచ్చిన మార్పుల కారణంగా చాక్‌పీస్ స్థానంలో మార్కర్లు, బ్లాక్ బోర్డ్‌ల స్థానంలో ఆధునిక రైటింగ్ బోర్డులు అందుబాటులోకి వచ్చాయి. టెక్నాలజీని అంది పుచ్చుకున్న టీచర్లు చెవిలో ఇయర్ ఫోన్స్, ప్రొజెక్టర్ల సాయంతో బోధించడం మొదలుపెట్టారు. ఇంతకాలం ఆన్‌లైన్ బోధన అనేది కార్పొరేట్ విద్యాసంస్థల్లోనే అందుబాటులో ఉండేది. విద్యా ర్థులు స్కూల్స్ లేదా కాలేజీలకు వెళ్లి ఆన్‌లైన్ క్లాసు లు వినేవారు. ప్రస్తుతం కరోనా కారణంగా కాలేజీ లేదా స్కూల్‌కు వెళ్లే పరిస్థితి లేదు. దాంతో ఇంట్లోనే ఉన్న విద్యార్థులకు పాఠాలు చెప్పేందుకు విద్యాసంస్థలు డిజిటల్ క్లాసులపై దృష్టిపెడుతున్నాయి. కరోనా సమయంలో ఆన్‌లైన్ లెర్నింగ్ విధానాన్ని సమర్థవంతంగా ఉపయోగించి.. విద్యార్థులు చదువులకు దూరం కాకుండా చూడాలని యూజీసీ, ఏఐసీటీఈ సైతం కోరుతుండటం గమనార్హం.

టెక్నాలజీతో పరిచయం

ఆన్‌లైన్ విద్యతో విద్యార్థుల్లో టెక్నాలజీపై మరింత అవగాహన పెరుగుతుంది. ఆన్‌లైన్ విద్యాబోధన పాత తరం ఉపాధ్యాయులకు కొత్త ఇబ్బందిగా మారే అవకాశం ఉంది. ఇలాంటి ఉపాధ్యాయులు టెక్నాలజీతో పరిచయం పెంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఫలితంగా విద్యార్థుల తోపాటు ఉపాధ్యాయులకూ ఆన్‌లైన్ లెర్నింగ్‌కు ఉపయోగపడే టెక్నాలజీపై పట్టు లభిస్తుంది. నేటి డిజిటల్ యుగంలో టెక్నాలజీ నిత్యజీవితంలో భాగంగా మారింది. కాబట్టి ఆన్‌లైన్ విద్యాబోధన వల్ల అటు ఉపాధ్యాయులకు, ఇటు విద్యార్థులకు ఇద్దరికీ ప్రయోజనకారి అవుతుంది.

తాత్కాలికమేనా

ఆన్‌లైన్ బోధన తాత్కాలికమైనదే అనే భావన చాలా మందిలో వ్యక్తమవుతోంది. కరోనా ప్రభావం ఉన్నంత కాలమే ఆన్‌లైన్ విద్యాబోధన ఉంటుంది. ఆ తర్వాత ఆన్‌లైన్ టీచింగ్‌కు ఫుల్‌స్టాప్ పెడతారని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. వాస్తానికి ఒక విధంగా మన విద్యావ్యవస్థలో ఆన్‌లైన్ బోధన అనేది ఇప్పటికే ఒక భాగంగా మారిపోయింది. కరోనా ప్రభావం లేని రోజుల్లో సైతం చాలా ప్రైవేట్ విద్యాసంస్థలు, కోచింగ్ ఇన్‌స్టిట్యూషన్లు(గేట్, సహా ఇతర పోటీ పరీక్షల కోసం) ఇతర రాష్ట్రాల్లో ఉన్న ఉపాధ్యాయులతో.. ఆన్‌లైన్ క్లాసులు నడిపించాయి. ఇది ఒక్క కరోనా సమయానికి మాత్రమే పరిమితం అయ్యేది కాదు అనడానికి నిదర్శనం ఇదే అంటున్నారు.

కొందరి కోసం కాదు

ఆన్‌లైన్ విద్య కొందరికి మాత్రమే పరిమితమైంది అనే వాదన సైతం వినిపిస్తోంది. అయితే ఆన్‌లైన్ విద్య అందరూ అందుకోలేనిది మాత్రం కాదు అంటున్నారు నిపుణులు. ఆన్‌లైన్ చదువులు టెక్నాలజీతో ముడిపడిన అంశం. పేద, మధ్య తరగతి కుటుంబాల్లో ఉండే చాలామంది విద్యార్థులకు ఇంటర్నెట్, స్మార్ట్ ఫోన్/కంప్యూటర్/ ల్యాప్‌టాప్ వంటివి అందుబాటులో లేవు. అందరికీ ఇంటర్నెట్, అందరికీ స్మార్ట్‌ఫోన్, ల్యాప్‌టాప్ అనేది అమలైతే.. ఆన్‌లైన్ విద్య అందరికీ సాధ్యమేనని చెప్పొచ్చు.

ఆ స్థానం భర్తీ చేయగలదా

ప్రస్తుతం ఆన్‌లైన్ బోధన భవిష్యత్తుల్లో ఉపాధ్యాయుడి స్థానం లేకుండా చేస్తుందా? అనే సందేహాలను పలువురు వ్యక్తం చేస్తున్నారు. గురువు లేని విద్య గుడ్డి విద్య అనే నానుడి ఎప్పటి నుంచో ఉంది. కాబట్టి ఉపాధ్యాయుడు లేని చదువు అనేది ఉండదు. ఎంత సాంకేతిక పరిజ్ఞానం వచ్చినా.. టీచర్ బోధన అనేది తప్పనిసరి. అది ప్రత్యక్షంగా కావచ్చు, లేదా పరోక్షంగా కావచ్చు. వాస్తవానికి ఉపాధ్యాయుల ప్రత్యక్ష తరగతి బోధనతో విద్యార్థులకు అనేక ప్రయోజనాలు ఉంటాయి. సందేహాలు నివృత్తి చేసుకోవడం, టీచర్ చెప్పే పాఠంపై ఏకాగ్రత నిలపడం, ప్రేరణ పొందడం, విలువలు నేర్చుకోవడం వంటివి ప్రత్యక్ష బోధన ద్వారానే సాధ్యం. అలాగే ఉపాధ్యాయుడికి కూడా ప్రతీ విద్యార్థిపై నిరంతర పర్యవేక్షణ తరగతి బోధనతోనే సాధ్యమవుతుంది. కాబట్టి విద్యావ్యవస్థలో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ రెండూ ఉంటాయి. సందర్భానుసారంగా రెండింటి అవసరం తప్పనిసరి అనేది నిపుణుల భావన.

పెద్ద సమస్య కాదు

నేటి విద్యార్థులకు, యువతకు సాంకేతిక పరిజ్ఞా నంపై అవగాహన ఉంది. విద్యావ్యవస్థలో ఎటువంటి టెక్నాలజీ పరమైన మార్పులు వచ్చినా.. వాటిపై పట్టు పెంచుకోగలరు. విద్యార్థులకు సంబంధించి ఆన్‌లైన్ విద్యావిధానానికి మారడం వాళ్లకు పెద్ద సమస్య కాదు. అయితే ఈ టెక్నాలజీ, ఉపకరణాలు అందరికీ అందుబాటులోకి తేవడం ముఖ్యం.

ఆన్‌లైన్ డిగ్రీలు

ఆన్‌లైన్ డిగ్రీ కోర్సులు ప్రవేశ పెట్టాలనే ఆలోచనల నేపథ్యంలో.. మన దేశంలో ఆన్‌లైన్ విద్యా విధానం ద్వారా పొందిన డిగ్రీలకు/ డిప్లొమా సర్టిఫికేట్ కోర్సులకు విలువ ఉంటుందా అనే ప్రశ్న ఎదురవుతోంది. ఆన్‌లైన్ కోర్సుల ద్వారా సంపాదించిన డిగ్రీలు/డిప్లొమా కోర్సులకు ప్రభుత్వ గుర్తింపు ఉండి.. విద్యార్థుల్లో నైపుణ్యాలు ఉన్నప్పుడు అవకాశాలు దక్కించుకోవడం పెద్ద కష్టమేమీ కాదు. అయితే రెగ్యులర్ కోర్సులకు ఉన్న ప్రాధాన్యం దూర విద్య కోర్సులకు లభించనట్టే.. ఆన్‌లైన్ విద్యార్థులకు ఉద్యోగావకాశాలు కల్పించడానికి ఇక్కడి సంస్థలు ఇప్పటికిప్పుడే సుముఖత చూపకపోవచ్చు అనే వాదన వినిపిస్తోంది. మొత్తానికి ఆన్‌లైన్ విద్యాబోధన అనేది ప్రస్తుతం కరోనా కారణంగా తలెత్తిన సంక్షోభానికి ఒక ఉపశమన మార్గం మాత్రమేనని ఎక్కువమంది నిపుణులు అభిప్రాయపడుతున్నారు.



ఐఐటీ మద్రాస్

ఆన్‌లైన్ డిగ్రీ

ప్రపంచంలోనే తొలిసారిగా ఐఐటీ మద్రాస్ ఆన్‌లైన్ డిగ్రీ కోర్సును ప్రారంభించింది. దీనికి ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ త్వరలో ప్రారంభం కానుంది. ప్రస్తుతం కాలేజీ స్థాయిలో ఉన్న విద్యార్థులు దీన్ని సెకండ్ డిగ్రీగా పూర్తిచేసుకోవచ్చు. డిగ్రీలో చేరి డ్రాప్‌అవుట్ అయిన విద్యార్థులు లేదా డిగ్రీ పూర్తి చేసుకున్న వారు సైతం ఇందులో చేరొచ్చు. ఈ కోర్సులో చేరేందుకు అభ్యర్థులకు ఎటువంటి వయసు పరిమితులు లేవు. మొత్తం 31 సబ్జెక్టులు-116 క్రెడిట్స్ ఉంటాయి. ఫౌండేషన్, డిప్లొమా స్థాయి కోర్సు 1 నుంచి 3 ఏళ్లలోపు; డిగ్రీ స్థాయి కోర్సు 3 నుంచి 6 ఏళ్లలోపు పూర్తిచేయాల్సి ఉంటుంది.

మూడు స్థాయిల్లో

ఆన్‌లైన్ డిగ్రీ కోర్సు మూడు స్థాయిల్లో ఉంది. అవి.. ఫౌండేషన్ స్థాయి, డిప్లొమా స్థాయి, డిగ్రీ స్థాయిలు. డేటా సైన్స్‌లో ఆన్‌లైన్ డిగ్రీ పొందాలంటే.. విద్యార్థులు మూడు స్థాయిలను విజయవంతంగా పూర్తిచేయాలి. కావాలనుకుంటే ఫౌండేషన్ స్థాయి లేదా డిప్లొమా.. ఇలా ఏ స్థాయిలోనైనా కోర్సు నుంచి నిష్క్రమించవచ్చు. ఏ స్థాయి కోర్సు పూర్తిచేసుకుంటే.. దానికి సంబంధించిన సర్టిఫికెట్ లభిస్తుంది.

ప్రవేశం

రెండు మార్గాల్లో కోర్సులో ప్రవేశం పొందే వీలుంది. అవి.. రెగ్యులర్ ఎంట్రీ, డిప్లొమా ఎంట్రీ.

- **రెగ్యులర్ ఎంట్రీ:** 10+2/ఇంటర్ విద్యార్థులు ఫౌండేషన్ స్థాయి కోర్సులో ప్రవేశం పొందొచ్చు. వీరు పదోతరగతిలో గణితం, ఇంగ్లిష్ చదివి ఉండాలి. అలాగే బ్యాచిలర్ డిగ్రీ కోర్సులో చేరి ఉండాలి లేదా బీఏ, బీఎస్సీ, బీకామ్, బీఈ, బీటెక్ వంటి కోర్సులు పూర్తి చేయడం కాని లేదా డ్రాప్ అవుట్ విద్యార్థులు కాని చేరొచ్చు. ఫౌండేషన్ కోర్సులో చేరిన విద్యార్థులు మ్యాథ్స్, స్టాటిస్టిక్స్, కంప్యూటేషనల్ థింకింగ్, పైథాన్ ప్రోగ్రామింగ్, ఇంగ్లిష్ వంటి సబ్జెక్టులు నేర్చుకునేలా సిలబస్ ఉంటుంది. వీటిని పూర్తిచేసుకుంటే.. డిప్లొమా స్థాయిలో ప్రవేశం లభిస్తుంది. డిప్లొమా కోర్సు కూడా ఉత్తీర్ణులయ్యాక డిగ్రీ కోర్సులో చేరేందుకు వీలుంటుంది.
- **డిప్లొమా ఎంట్రీ:** ప్రధానంగా ఉద్యోగాలు చేస్తున్నవారు లేదా ఫౌండేషన్ కోర్సు పూర్తి చేసిన వారి కోసం ఉద్దేశించిన కోర్సు ఇది. ఈ విధానంలో ప్రవేశం పొందిన అభ్యర్థులు డిప్లొమా స్థాయి కోర్సులు మాత్రమే చేయగలరు. డిగ్రీ స్థాయి కోర్సుల్లో కొనసాగలేరు.
- **ఎంపిక ఇలా :** దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు క్వాలిఫయర్ ప్రాసెస్ పూర్తి చేసుకోవాల్సి ఉంటుంది.

ఫీజులు

- ఫౌండేషన్ స్థాయి కోర్సు ఫీజు: రూ.32,000
- డిప్లొమా స్థాయి కోర్సు ఫీజు: రూ.1,12,000
- డిగ్రీ స్థాయి కోర్సు ఫీజు: రూ.1,00,000
- పూర్తి కోర్సు కోసం మొత్తం ఫీజు: రూ.2.42,000.

ముఖ్య తేదీలు

- దరఖాస్తుకు చివరి తేది(రెగ్యులర్ ఎంట్రీ): సెప్టెంబర్ 15
- పూర్తి వివరాలకు వెబ్‌సైట్: onlinedegree.iitm.ac.in.

విద్యా, ఉద్యోగ సమాచారం

ఐఎంయూలో యూజీ, పీజీ ప్రోగ్రామ్‌లు

భారత ప్రభుత్వ షిప్పింగ్ మంత్రిత్వ శాఖకు చెందిన చెన్నైలోని కేంద్రీయ విశ్వవిద్యాలయం ఇండియన్ మారిటైమ్ యూనివర్సిటీ (ఐఎంయూ).. 2020-21 విద్యాసంవత్సరానికి వివిధ యూజీ, పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల చేసింది.

- **కోర్సుల వివరాలు:** బీటెక్ మెరైన్ ఇంజనీరింగ్, బీటెక్ నావెల్ ఆర్కిటెక్చర్ అండ్ ఓషన్ ఇంజనీరింగ్; బీఎస్సీ నాటికల్ సైన్స్, బీబీఏ లాజిస్టిక్స్, రిటైలింగ్, ఈ కామర్స్; బీఎస్సీ షిప్ బిల్డింగ్ అండ్ రిపైర్; డిప్లొమా ఇన్ నాటికల్ సైన్స్; ఎంటెక్ మెరైన్ ఇంజనీరింగ్ అండ్ మేనేజ్‌మెంట్; ఎంటెక్ నావెల్ ఆర్కిటెక్చర్ అండ్ ఓషన్ ఇంజనీరింగ్; ఎంటెక్ డ్రెడ్జింగ్ అండ్ హార్బర్ ఇంజనీరింగ్; ఎంబీఏ పోర్ట్ అండ్ షిప్‌మేనేజ్‌మెంట్; ఎంబీఏ ఇంటర్నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ అండ్ లాజిస్టిక్స్ మేనేజ్‌మెంట్; ఎంఎస్సీ కమర్షియల్ షిప్పింగ్ అండ్ లాజిస్టిక్స్; పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ మెరైన్ ఇంజనీరింగ్; పీహెచ్‌డీ, ఎంఎస్ రీసెర్చ్.
- **క్యాంపస్‌లు:**కోల్‌కతా, ముంబయి పోర్ట్ క్యాంపస్, నవి ముంబయి, చెన్నై, విశాఖపట్నం, కోచి.
- **అర్హతలు:** ఇంటర్మీడియెట్/తత్సమాన, బ్యాచిలర్స్ డిగ్రీ, సంబంధిత సబ్జెక్టుల్లో బీఈ/బీటెక్, పీజీ ఉత్తీర్ణత.
- **ఎంపిక విధానం:** ఐఎంయూ-కామన్ ఎంట్రెన్స్ టెస్టు(ఐఎంయూ-సెట్) ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **పరీక్ష తేది:** 16.08.2020
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 26.07.2020
- **వెబ్‌సైట్:** https://www.imu.edu.in/

ఎన్ఐఎఫ్‌ఎఫ్‌టీలో అడ్వాన్స్‌డ్ డిప్లొమా



భారత ప్రభుత్వ మానవ వనరుల మంత్రిత్వ శాఖకు చెందిన రాంచీలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫౌండ్రీ అండ్ ఫోర్జ్ టెక్నాలజీ (ఎన్ఐఎఫ్ఎఫ్‌టీ)... 2020 విద్యాసంవత్సరానికి ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.

- **కోర్సు:** అడ్వాన్స్‌డ్ డిప్లొమా కోర్సు ఇన్ ఫౌండ్రీ టెక్నాలజీ అండ్ ఫోర్జ్ టెక్నాలజీ
- **అర్హత:** డిప్లొమా(మెకానికల్/ప్రొడక్షన్/ మ్యానుఫ్యాక్చరింగ్ ఇంజనీరింగ్ /మెట్లర్జీ/ ఆటోమొబైల్) /బీఎస్సీ(ఎంపీసీ) కనీసం 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత.
- **ఎంపిక విధానం:** రాత పరీక్ష ఆధారంగా ఎంపిక జరుగుతుంది. » **పరీక్ష తేది:** 23.08.2020
- **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 30.07.2020
- **వెబ్‌సైట్:** http://www.nifft.ac.in/


ఎన్‌పీటీఐలో పోస్ట్‌గ్రాడ్యుయేట్ డిప్లొమా కోర్సులు

ఫరీదాబాద్(హరియాణా)లోని భారత ప్రభుత్వ విద్యుచ్ఛక్తి మంత్రిత్వ శాఖకు చెందిన నేషనల్ పవర్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్ (ఎన్‌పీటీఐ)... 2020-21 విద్యాసంవత్సరానికి ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.

- **కోర్సులు :** పోస్టుగ్రాడ్యుయేట్ డిప్లొమా(పవర్ ప్లాంట్ ఇంజనీరింగ్, స్మార్ట్‌గ్రిడ్ టెక్నాలజీస్, పవర్ సిస్టమ్ ఆపరేషన్, రెన్యూవబుల్ ఎనర్జీ అండ్ గ్రిడ్ ఇంటర్‌ఫేజ్ టెక్నాలజీస్, ఎనర్జీ మార్కెట్ మేనేజ్‌మెంట్).
- **అర్హత:** కనీసం 60 శాతం మార్కులతో సంబంధిత విభాగంలో బీఈ/బీటెక్ లేదా తత్సమాన ఉత్తీర్ణత ఉండాలి.
- **ఎంపిక విధానం:** అకడెమిక్ మెరిట్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 07.08.2020
- **వెబ్‌సైట్:** http://npti.gov.in/

ఐఐఏపీలో పీహెచ్‌డీ

భారత ప్రభుత్వ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగానికి చెందిన బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్(ఐఐఏపీ).. ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.




- **కోర్సులు:** పీహెచ్‌డీ, ఇంటిగ్రేటెడ్ ఎంటెక్-పీహెచ్‌డీ.
- **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణత, నెట్ అర్హత ఉండాలి.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 20.07.2020
- **వెబ్‌సైట్:** https://www.iiap.res.in/

ఎన్‌సీబీఎంలో పీజీడీ ప్రోగ్రామ్

భారత ప్రభుత్వ వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖకు చెందిన నేషనల్ కౌన్సిల్ ఫర్ సిమెంట్ అండ్ బిల్డింగ్ మెటీరియల్స్ (ఎన్‌సీబీఎం).. 2020-21 విద్యాసంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.

- **కోర్సు:** పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ సిమెంట్ టెక్నాలజీ
- **అర్హత:** ఎంఎస్సీ(కెమిస్ట్రీ)/బీఈ/బీటెక్(కెమికల్ ఇంజనీరింగ్/సిమెంట్ టెక్నాలజీ) ఉత్తీర్ణత.
- **ఎంపిక విధానం:** అకడెమిక్ మెరిట్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్/ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 19.07.2020
- **వెబ్‌సైట్:** https://www.ncbindia.com/

హాల్‌లో పీజీడీఎం



బెంగళూరులోని ప్రభుత్వ రంగ సంస్థ హిందూస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హాల్)కి చెందిన హాల్ మేనేజ్‌మెం ట్ ఆకాడెమీ... 2020-21 విద్యాసంవత్సరానికి ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.

- **కోర్సు:** పోస్ట్‌గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ మేనేజ్‌మెంట్(పీజీడీఎం).
- **కోర్సు స్పెషలైజేషన్ -కాల వ్యవధి:** పీజీడీఎం-ఏవియేషన్ మేనేజ్‌మెంట్(రెండేళ్ల ఫుల్‌టైమ్ రెసిడెన్షియల్ కోర్సు); పీజీడీఎం-ప్రొడక్షన్ మేనేజ్‌మెంట్(రెండేళ్ల ఫుల్‌టైమ్ రెసిడెన్షియల్ కోర్సు); ఎగ్జిక్యూటివ్ పీజీడీఎం-ఏవియేషన్ మేనేజ్‌మెంట్(15నెలల ఫుల్ టైమ్ రెసిడెన్షియల్).
- **అర్హతలు :** గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి సైన్స్ /ఇంజనీరింగ్/కంప్యూటర్‌సైన్స్/ మేనేజ్‌మెంట్‌లో బ్యాచిలర్స్ డిగ్రీ ఉత్తీర్ణత. జనరల్ కేటగిరీ అభ్యర్థులకు కనీసం 50 శాతం మార్కులు; రిజర్వేషన్ వర్గాలకు కనీసం 45 శాతం మార్కులు రావాలి.
- **ఎంపిక విధానం:** వాలిడ్ అప్టిట్యూడ్ టెస్ట్ స్కోర్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్/ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 31.07.2020
- **వెబ్‌సైట్:** https://www.halindia.co.in/

ఉద్యోగాలు

డీఎంహెచ్‌వో, పశ్చిమ గోదావరిలో ఖాళీలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి చెందిన పశ్చిమ గోదావరి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయం.. ఒప్పంద, అవుట్‌సోర్సింగ్ ప్రాతిపది కన ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 188
- **పోస్టుల వివరాలు:** స్టాఫ్ నర్స్-88, ల్యాబ్ టెక్నీషియన్-22, ఫార్మసిస్ట్-18,పీఎంఓఓ-03, రేడియోగ్రాఫర్-02, ఎంఎన్‌వో-28, ఎఫ్ఎన్ఓ-27.
- **అర్హత:** పదో తరగతి, ఇంటర్మీడియెట్, సంబంధిత స్పెషలైజేషన్‌లో డిప్లొమా(ఎంఎల్‌టీ), ట్రైనింగ్‌సర్టిఫికెట్, జీఎన్ఎం/బీఎస్సీ(నర్సింగ్) ఉత్తీర్ణత.
- **ఎంపిక విధానం:** మెరిట్ ప్రాతిపదికన ఎంపిక జరుగుతుంది. » **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 22.07.2020
- **వెబ్‌సైట్:** http://www.westgodavari.org/

ఎన్ఐఆర్‌టీహెచ్‌లో ప్రాజెక్ట్ స్టాఫ్

జబల్‌పూర్(మధ్యప్రదేశ్)లోని ఐసీఎంఆర్- నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రీసెర్చ్ ఇన్ ట్రైబల్ హెల్త్ (ఎన్ఐఆర్‌టీహెచ్).. తాత్కాలిక ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.


- **మొత్తం పోస్టుల సంఖ్య:** 22
- **పోస్టుల వివరాలు:** సైంటిస్ట్, రీసెర్చ్ అసిస్టెంట్, ప్రాజెక్ట్ టెక్నీషియన్, జూనియర్ మెడికల్ ఆఫీసర్, డేటా ఎంట్రీ ఆపరేటర్.
- **అర్హత:** పోస్టును అనుసరించి సైన్స్ సబ్జెక్టులతో ఇంటర్మీడియెట్, గ్రాడ్యుయేషన్, పోస్ట్‌గ్రాడ్యుయేషన్, ఎంబీబీఎస్ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** రాత పరీక్ష/ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఈమెయిల్/ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 15.07.2020
- **వెబ్‌సైట్:** https://nirth.res.in/

ఐటీబీపీలో కానిస్టేబుల్ ఉద్యోగాలు

భారత ప్రభుత్వ హోంమంత్రిత్వ శాఖకు చెందిన ఇండో టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్(ఐటీబీపీ).. స్పోర్ట్స్ కోటాలో పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 51
- **పోస్టుల వివరాలు:** కానిస్టేబుల్/జనరల్ డ్యూటీ
- **క్రీడాంశాలు:** బాక్సింగ్, రెజ్లింగ్, కబడ్డీ, ఆర్చరీ, వాలీబాల్, షూటింగ్, ఐస్‌హాకీ.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం:** 13.07.2020
- **దరఖాస్తులకు చివరి తేది:** 26.08.2020
- **వెబ్‌సైట్:** http://recruitment.itbpolice.nic.in/

ఐఎస్ఐలో ప్రాజెక్ట్ లింక్డ్ పర్సన్స్



భారత ప్రభుత్వ స్టాటిస్టిక్స్, ప్రోగ్రామ్ ఇంప్లిమెంటేషన్ మంత్రిత్వ శాఖకు చెందిన కోల్‌కతాలోని ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్‌స్టిట్యూట్ (ఐఎస్ఐ).. తాత్కాలిక ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 08
- **పోస్టుల వివరాలు:** ప్రాజెక్ట్ లింక్డ్ పర్సన్స్
- **అర్హతలు:** పోస్టును అనుసరించి ఎంఎస్సీ, ఎంఈ/ఎంటెక్, పీహెచ్‌డీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **వయసు:** 35 ఏళ్ల మించకూడదు.
- **ఎంపిక విధానం:** రాత పరీక్ష/ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 20.07.2020
- **వెబ్‌సైట్:** https://www.isical.ac.in/

వాప్కోస్‌లో ఫీల్డ్ ఇంజనీర్లు

భారత ప్రభుత్వానికి చెందిన గుజరా త్‌లోని వాప్కోస్ లిమిటెడ్... ఒప్పంద ప్రాతిపదికన ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 24
- **పోస్టుల వివరాలు:** ఫీల్డ్ ఇంజనీర్/సైట్ ఇంజనీర్
- **అర్హతలు:** డిప్లొమా(సివిల్)/బీఈ(సివిల్) ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **వయసు:** 30.06.2020 నాటికి 40 ఏళ్ల మించకూడదు.
- **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది. » **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **ఈమెయిల్:** pmwapcosgnr@gmail.com
- **దరఖాస్తులకు చివరి తేది:** 17.07.2020
- **వెబ్‌సైట్:** http://www.wapcos.gov.in/

ఉద్యోగాలు



కర్నూలులో 304 నర్సు పోస్టులు

కర్నూలు జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో వైద్య సిబ్బంది నియామకానికి ప్రకటన వెలువడింది.

- మొత్తం ఖాళీలు: **319**
- ఉద్యోగాలు: స్టాఫ్ నర్సులు 304, గ్రేడ్ II ఫార్మాసిస్ట్‌లు 3, చైల్డ్ సైకాలజిస్టు 1, రిసెప్షనిస్ట్ కం క్లర్కులు 3, ఫిజియోథెరపిస్ట్ 1, ఆపరేషన్ థియేటర్ అసిస్టెంట్లు 7
- అర్హత: నర్సులకు జనరల్ నర్సింగ్ అండ్ మిడ్ వైఫరీ కోర్సు / బీఎస్సీ (నర్సింగ్) చేసుండాలి. ఏపీ నర్సింగ్ కౌన్సిల్ గుర్తింపు తప్పనిసరి. ఫార్మాసిస్టులకు ఇంటర్‌తోపాటు డీఫార్మసీ / బీఫార్మసీ / ఎంఫార్మసీ పూర్తిచేసి ఉండాలి. ఫార్మసీ కౌన్సిల్ గుర్తింపు అవసరం. చైల్డ్ సైకాలజిస్టుకు పీజీ (సైకాలజీ)తోపాటు పీజీ డిప్లొమా (చైల్డ్ సైకాలజీ అండ్ ఫ్యామిలీ రిలేషన్స్); రిసెప్షనిస్ట్ కం క్లర్కుకు డిగ్రీ, పీజీ డిప్లొమా (కంప్యూటర్ అప్లికేషన్స్) పూర్తయి ఉండాలి. ఫిజియోథెరపిస్ట్‌కు బీపీటీ / ఎంపీటీ ఉత్తీర్ణతతోపాటు ఏపీ బోర్డులో రిజిస్టరై ఉండాలి. ఆపరేషన్ థియేటర్ అసిస్టెంట్‌కు పదోతరగతి ఉత్తీర్ణతతోపాటు ఫస్ట్ ఎయిడ్ సర్టిఫికెట్ కోర్సు చేసి ఉండాలి.
- వయసు: జులై 1 నాటికి ఓసీలకు 42 ఏళ్లు; ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 47 ఏళ్లు; సైనికులు, దివ్యాంగులకు 50 ఏళ్లు మించకూడదు.
- వేతనం: చైల్డ్ సైకాలజిస్టులకు రూ.49520; నర్సులకు రూ.34,000; ఫిజియోథెరపిస్ట్‌కు రూ.32571; ఫార్మాసిస్టులకు రూ.28,000; రిసెప్షనిస్ట్ కం క్లర్క్‌లకు రూ.22387; ఆపరేషన్ థియేటర్ అసిస్టెంట్లకు రూ.14250 చెల్లిస్తారు.
- ఎంపిక: ప్రతిభ, అనుభవం ఆధారంగా
- వెయిటేజీ: అర్హత పరీక్షకు 75 మార్కులు, పరీక్ష పాసైన నాటినుంచి ఏడాదికి 1 మార్కు చొప్పున గరిష్టంగా 10 మార్కులు, అనుభవానికి 15 మార్కులు వెయిటేజీ ఇస్తారు.
- దరఖాస్తు ఫీజు: రూ.300
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 22
- చిరునామా: సూపరింటెండెంట్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, కర్నూలు
- వెబ్‌సైట్: kurnool.ap.gov.in

దిక్సూచి

కేంద్ర ప్రభుత్వ విభాగాల్లో ట్రాన్స్‌లేటర్ కొలువులు

స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ (ఎస్ఎస్‌సీ) జూనియర్ ట్రాన్స్‌లేటర్లు, జూనియర్, సీనియర్ హిందీ ట్రాన్స్‌లేటర్ల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. సెంట్రల్ సెక్రటేరియెట్, రైల్వే, సాయుధ దళాలు, కేంద్ర మంత్రిత్వ శాఖలు తదితర కార్యాలయాల్లోని ఖాళీలను రాత పరీక్ష ద్వారా భర్తీ చేస్తారు. అనువాదంలో ప్రావీణ్యం ఉన్నవారికి ఇది మంచి అవకాశం.



ఖాళీల వివరాలు: మొత్తం 283 ఖాళీలను ప్రకటించారు. వీటిలో జూనియర్ ట్రాన్స్‌లేటర్లు, జూనియర్ హిందీ ట్రాన్స్‌లేటర్లు 275; సీనియర్ హిందీ ట్రాన్స్‌లేటర్లు 8. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, ఓబీసీలకు రిజర్వేషన్లు వర్తిస్తాయి.

అర్హతల వివరాలు

- జూలై 1 నాటికి 18 నుంచి 30 ఏళ్ల మధ్య వయసు ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు. ఎస్సీ, ఎస్టీలకు అయిదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు, దివ్యాంగులకు పదేళ్లు, మాజీ సైనికులకు సర్వీసు ఆధారంగా మూడేళ్ల సడలింపు వర్తిస్తుంది.
- ఇంగ్లీషు ప్రధాన సబ్జెక్టుగా డిగ్రీతోపాటు హిందీలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ చేసినవారు లేదా హిందీ ప్రధాన సబ్జెక్టుగా డిగ్రీతోపాటు ఇంగ్లీషులో పీజీ చేసినవారు దరఖాస్తు చేసుకోవచ్చు.
- ఇంగ్లీషు ప్రధాన సబ్జెక్టుగా హిందీ మీడియంలో లేదా హిందీ ప్రధాన సబ్జెక్టుగా ఇంగ్లీషు మీడియంలో డిగ్రీ చదివి ఏదైనా పీజీ చేసినవారు కూడా అర్హులే.
- హిందీ, ఇంగ్లీషు ప్రధాన సబ్జెక్టులుగా రెంటిలో ఒక మాధ్యమంలో డిగ్రీ పూర్తిచేసి ఏదైనా పీజీ ఉత్తీర్ణులైనవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.
- హిందీ నుంచి ఇంగ్లీషు, ఇంగ్లీషు నుంచి హిందీ అనువాదంలో డిప్లొమా / సర్టిఫికెట్ కోర్సు ఉత్తీర్ణత తప్పనిసరి. లేదా ప్రభుత్వ / ప్రైవేటు సంస్థల్లో జూనియర్లకు రెండేళ్లు, సీనియర్లకు మూడేళ్ల అనుభవం ఉండాలి.

రాత పరీక్ష ఇలా...


ఇందులో రెండు పేపర్లు ఉంటాయి. ఒక్కో పేపర్ 200 మార్కులకు ఉంటుంది. ప్రతి పేపర్‌కు పరీక్ష సమయం రెండు గంటలు. పేపర్ - 1 ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటుంది. జనరల్ ఇంగ్లీష్, జనరల్ హిందీకి సంబంధించి ఒక్కోదానిలో 100 మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు ఇస్తారు. ఒక్కో ప్రశ్నకు ఒక మార్కు కేటాయించారు. పేపర్ - 2 డిస్క్రిప్టివ్. ఇందులో ఓ అనువాదం, ఓ వ్యాసం రాయాలి. ఒక్కోదానికి వంద మార్కులు. పేపర్ - 1కు సంబంధించి రుణాత్మక మార్కులు ఉన్నాయి. ప్రతి తప్పు సమాధానానికి పావు మార్కు కోత విధిస్తారు. అభ్యర్థులు కనీసార్హత సాధించాలంటే ఒక్కో పేపర్‌లో 30 శాతం మార్కులు తెచ్చుకోవాలి. ఓబీసీలు, ఈడబ్ల్యుఎస్‌లకు 25 శాతం, రిజర్వుడు వర్గాలకు 20 శాతం మార్కులు వస్తే చాలు. పేపర్ - 1లో అర్హత పొందినవారిని మాత్రమే పేపర్ - 2కి అనుమతిస్తారు. తర్వాత ధృవపత్రాల పరిశీలన ఉంటుంది.

ముఖ్య సమాచారం

- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 25
- దరఖాస్తు ఫీజు: రూ.100 (ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, మాజీ సైనికులు, మహిళలకు ఫీజు మినహాయింపు వర్తిస్తుంది)
- పరీక్ష కేంద్రం: విజయవాడ
- పేపర్ - 1 ఎగ్జామ్: అక్టోబర్ 6
- పేపర్ - 2 ఎగ్జామ్: 2021 జనవరి 31
- సదరన్ రీజియన్ చిరునామా: రీజినల్ డైరెక్టర్, స్టాఫ్ సెలెక్షన్ కమిషన్, ఈవీకే సంపత్ బిల్డింగ్, డీపీఐ క్యాంపస్, కాలేజ్ రోడ్, చెన్నై - 600006
- వెబ్‌సైట్: https://ssc.nic.in

నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ లిమిటెడ్

దిక్సూచి



◆ 220 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్ఎస్సిఎల్) - కేంద్ర వ్యవసాయం, రైతు సంక్షేమం మంత్రిత్వ శాఖ పరిధిలో పనిచేసే సంస్థ. మినీరత్నగా వెలుగొందుతున్న ఈ ప్రభుత్వరంగ సంస్థకు దేశంలో పది రీజినల్ కార్యాలయాలు ఉన్నాయి. మొత్తం ఇరవై రెండు వేల హెక్టార్లతో ఎనిమిది వ్యవసాయ క్షేత్రాలు ఉన్నాయి. 65 ఏరియా ఆఫీస్/ సబ్ యూనిట్లు ఉన్నాయి. ప్రస్తుతం ఢిల్లీకి తోడు దేశవ్యాప్తంగా ఉన్న రీజినల్/ ఏరియా కార్యాలయాలు, వ్యవసాయ క్షేత్రాల్లో పనిచేసేందుకు ఉద్దేశించిన వివిధ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది.

మొత్తం 220 పోస్టులు ఉన్నాయి. ట్రైనీ అండ్ ట్రైనీ మేట్, సీనియర్ ట్రైనీ, మేనేజ్‌మెంట్ ట్రైనీ, అసిస్టెంట్ ఖాళీలను భర్తీ చేయనున్నారు. ప్రొడక్షన్, హార్టికల్చర్, మార్కెటింగ్, హెచ్ఆర్, క్వాలిటీ కంట్రోల్, లాజిస్టిక్స్, అకౌంట్స్ తదితర విభాగాల్లో ఈ పోస్టులు ఉన్నాయి.

అర్హత

పోస్ట్‌ను అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో ఐటీఐ, బీఎస్సీ, బీఈ/బీటెక్, ఎంబీఏ, ఎమ్మెస్సీ, పీజీ డిగ్రీ/డిప్లొమా ఉత్తీర్ణతతో పాటు కంప్యూటర్ నాలెడ్జ్, అనుభవం ఉన్నవారు దరఖాస్తుకు అర్హులు.

ఎంపిక

మేనేజ్‌మెంట్ ట్రైనీ పోస్టులకు రాత పరీక్ష ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక ఉంటుంది. రాత పరీక్షకు 70 శాతం, ఇంటర్వ్యూకు 30 శాతం వెయిటేజ్ ఉంటుంది. మిగిలిన పోస్టులకు రాత పరీక్ష ఉంటుంది. హెచ్ఆర్, స్టెనోగ్రాఫర్ పోస్టుకు స్కిల్ టెస్ట్ కూడా ఉంటుంది. ఏ పోస్టుకైనా చివరగా డాక్యుమెంట్స్ వెరిఫికేషన్ కూడా చేసిన తరవాత ఎంపికైన అభ్యర్థులతో తుది జాబితాను ప్రకటిస్తారు.

వయసు

అసిస్టెంట్(లీగల్) గ్రేడ్-1 పోస్టుకు దరఖాస్తు చేసుకునేవారు వయసు 30 ఏళ్లకు మించరాదు. అలాగే మేనేజ్‌మెంట్ ట్రైనీ, సీనియర్/డిప్లొమా ట్రైనీ, ట్రైనీ పోస్టులకు 27 ఏళ్లు, ట్రైనీ మేట్‌కి 25 ఏళ్ల గరిష్ఠ వయోపరిమితిగా నిర్ణయించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు రిజర్వ్‌డ్ వర్గాలకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.

వేతనం

అసిస్టెంట్(లీగల్) రూ.22,000 - 77,000 స్కేల్ ఇస్తారు. మిగిలిన పోస్టులకు స్థయి పెండ్‌ను నిర్దేశించారు. మేనేజ్‌మెంట్ ట్రైనీ రూ.47,480, సీనియర్/డిప్లొమా ట్రైనీ రూ.26,114, ట్రైనీ రూ.20,179, ట్రైనీమేట్ రూ.19,586 నెలకు వేతనంగా చెల్లిస్తారు.

దరఖాస్తు విధానం

అర్హత, ఆసక్తిగలవారు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు చివరి తేదీ, రాత పరీక్ష వివరాలను తరువాత ప్రకటిస్తారు.

వెబ్‌సైట్:
https://www.indiaseeds.com/

SCHOLARSHIP ALERT

NIT Rourkela Department of Electronics & Communication Engineering Junior Research Fellowship 2020

Description: The National Institute of Technology (NIT), Rourkela invites applications for NIT Rourkela Department of Electronics & Communication Engineering Junior Research Fellowship 2020 from MTech degree holders. The fellowship is a temporary post for project titled, "Development of a low power video compression and enhancement module using TI's DaVinci board along with its FPGA realization". **Eligibility:** The fellowship is open for candidates who hold an MTech in Electronics and Communication Engineering/ Electronics and Instrumentation Engineering/ VLSI etc. **Prizes & Rewards:** Fellowship up to INR 35,000 per month. **Last Date to Apply:** 20-07-2020 **Application mode:** Via email only **Short Url:** www.b4s.in/aj/NIT3

DRDE Junior Research Fellowship in Biological Stream 2020

Description: Defence Research and Development Establishment (DRDE), Defence Research and Development Organisation (DRDO) at Gwalior invites applications for DRDE Junior Research Fellowship in Biological Stream 2020 from MSc in Biological stream students. **Eligibility:** The fellowship is open for candidates below 28 years of age who hold an MSc in Biological stream in Life Science/ Zoology/ Biotechnology/ Molecular Biology/ Biochemistry/ Microbiology/ Immunology. **Prizes & Rewards:** INR 31,000 plus HRA and medical facilities **Last Date to Apply:** 28-07-2020 **Application mode:** Instead of applying for this fellowship, the candidates will have to appear in the Defense Research and Development Establishment (DRDE), Jhansi Road, Gwalior on 28 July 2020. **Short Url:** www.b4s.in/aj/RDO7

DRDO Junior Research Fellowship in Biological Stream 2020

Description: Defence Research and Development Organisation (DRDO) invites applications for DRDO Junior Research Fellowship in Biological Stream 2020 from MSc in Biological stream students. **Eligibility:** The fellowship is open for candidates below 28 years of age who hold an MSc degree in Biological stream in Life Science/ Zoology/ Biotechnology/ Molecular Biology/ Biochemistry/ Microbiology/ Immunology. They must be CSIR-UGC NET & GATE qualified. **Prizes & Rewards:** INR 31,000 plus HRA and medical facilities. **Last Date to Apply:** 28-07-2020 **Application mode:** Instead of applying for this fellowship, the candidates will have to appear in the Defense Research and Development Establishment (DRDE), Jhansi Road, Gwalior on 28 July 2020. **Short Url:** www.b4s.in/aj/DRD4

Courtesy: www.buddy4study.com

సాక్షి భవిత

కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన
ఈ- మెయిల్ sakshieducation@gmail.com

|సోమవారం నుంచి శుక్రవారం వరకు|

స్పర్ధయా వర్ధతే విద్య


మంగళవారం
14-7-2020

ఫ్యాషన్.. పాషన్

ఇంటర్ తర్వాత ఫ్యాషన్ కోర్సులవైపు ఆసక్తి చూపుతున్న విద్యార్థులు

ఆసక్తితోపాటు సృజనాత్మకత ఉంటే కెరీర్‌కు ఢోకా లేదంటున్న నిపుణులు

నేటి తరం లైఫ్‌స్టైల్‌లో 'ఫ్యాషన్' ఓ భాగం. తలపై పెట్టుకొనే హ్యాట్ నుంచి పాదరక్షల వరకు.. అన్నింటా ఫ్యాషన్ ఉట్టిపడాలనుకుంటున్న రోజులివి. ఫలితంగా ఫ్యాషన్ ఇండస్ట్రీ ఆకాశమే హద్దుగా వృద్ధి చెందుతోంది. అందుకే ఈ రంగంలో అవకాశాలు విస్తృతమవుతున్నాయి. దాంతో యువత ఫ్యాషన్ కోర్సుల వైపు మొగ్గు చూపుతోంది. ఈ నేపథ్యంలో.. ఫ్యాషన్ కోర్సులు, అందిస్తున్న ఇన్‌స్టిట్యూట్‌లు, ఫ్యాషన్ రంగంలో ముఖ్యమైన జాబ్ ప్రొఫైల్స్, ఉద్యోగావకాశాల గురించి తెలుసుకుందాం..



కోర్సులు

- ఫ్యాషన్ డిజైనింగ్‌లో ఏడాది వ్యవధితో డిప్లొమా, మూడు/నాలుగేళ్ల వ్యవధితో బ్యాచిలర్, రెండేళ్ల వ్యవధితో మాస్టర్ డిగ్రీ కోర్సులు అందుబాటులో ఉన్నాయి.
- **డిప్లొమా కోర్సులు:** డిప్లొమా ఇన్ ఫ్యాషన్ డిజైన్, డిప్లొమా ఇన్ ఫ్యాషన్ కమ్యూనికేషన్.
- **బ్యాచిలర్ కోర్సులు:** బ్యాచిలర్ ఆఫ్ డిజైన్(ఫ్యాషన్ డిజైన్), బీఎస్సీ ఫ్యాషన్ డిజైన్, బ్యాచిలర్ ఆఫ్ డిజైన్(ఫ్యాషన్ కమ్యూనికేషన్), బ్యాచిలర్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ (బీఎఫ్‌టెక్).
- **పోస్ట్‌గ్రాడ్యుయేట్ కోర్సులు:** మాస్టర్ ఆఫ్ డిజైన్, మాస్టర్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ, మాస్టర్ ఆఫ్ ఫ్యాషన్ మేనేజ్‌మెంట్.

అర్హతలు

ఇంటర్ ఉత్తీర్ణులు ఫ్యాషన్ డిజైనింగ్‌లో బ్యాచిలర్ డిగ్రీలో ప్రవేశానికి అర్హులు. అలాగే ఫ్యాషన్ డిజైనింగ్‌లో బ్యాచిలర్ డిగ్రీ ఉత్తీర్ణతతో మాస్టర్స్ కోర్సుల్లో ప్రవేశం పొందొచ్చు.

టాప్ ఇన్‌స్టిట్యూట్‌లు

మన దేశంలో ఫ్యాషన్ డిజైన్, ఫ్యాషన్ డిజైన్ టెక్నాలజీ కోర్సులకు సంబంధించి పలు ఇన్‌స్టిట్యూట్‌లు ప్రముఖంగా నిలుస్తున్నాయి. అవి..నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ(నిఫ్ట్), నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్(నిడ్), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ క్రాఫ్ట్ అండ్ డిజైన్, ఫుట్‌వేర్ డిజైన్ అండ్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్.

ప్రవేశ విధానం

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ(నిఫ్ట్) ప్రవేశాలకు సంబంధించి జాతీయ స్థాయిలో రాత పరీక్ష నిర్వహిస్తుంది. అందులో ఉత్తీర్ణులైన వారికి సిట్యుయేషన్ టెస్టు/గ్రూప్ డిస్కషన్/పర్సనల్ ఇంటర్వ్యూ రౌండ్లు ఉంటాయి. కొవిడ్-19 కారణంగా ఈ సంవత్సరం ప్రవేశ పరీక్షలో పొందిన మార్కుల ఆధారంగా ఆన్‌లైన్ ఇంటర్వ్యూలు నిర్వహించి ప్రవేశాలను ఖరారు చేస్తున్నారు. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజైన్‌లో ప్రవేశాలను డిజైన్ ఆప్టిట్యూడ్ టెస్టు(డాట్) ద్వారా ప్రవేశం కల్పిస్తారు. డాట్‌ను ప్రిలిమ్స్, మెయిన్ విధానంలో నిర్వహిస్తారు. వీటితోపాటు సీడ్, యూసీడ్‌లకు హాజరవ్వడం ద్వారా ఫ్యాషన్ డిజైన్ కోర్సుల్లో ప్రవేశాలు పొందవచ్చు.

జాబ్ ప్రొఫైల్స్

ఫ్యాషన్ డిజైన్ కోర్సులు పూర్తి చేసుకున్న అభ్యర్థులు ఫ్యాషన్ డిజైనర్, ఫ్యాషన్ ఇల్లస్ట్రేటర్, ఫ్యాషన్ స్టైలిస్ట్, ఫ్యాషన్ కోఆర్డినేటర్, ఫ్యాషన్ మర్చండైజర్ వంటి ఉద్యోగాలు సొంతం చేసుకోవచ్చు.

ఫ్యాషన్ డిజైనర్

ఫ్యాషన్ డిజైనర్లు నూతన ఫ్యాషన్ ఆకృతులకు రూపకల్పన చేస్తారు. వినూత్న ఆలోచనలు చేస్తూ.. వాటిని హ్యాండ్(స్కెచ్) లేదా కంప్యూటర్ ఎయిడెడ్ డిజైన్(క్యాడ్) ద్వారా ఓ రూపునిస్తారు. అంతేకాకుండా ఆయా స్టైల్స్‌ను పెద్ద ఎత్తున ఉత్పత్తి చేసేందుకు అవసరమైన సాంకేతిక అంశాలు, విధానాలను పేర్కొంటారు. క్లయింట్స్‌కు చూపించేందుకు మూడ్‌బోర్డ్స్ రూపొందిస్తారు. సెల్లింగ్, బయ్యింగ్, ప్రొడక్షన్ బృందాలతో కలసి పనిచేస్తారు.

ఫ్యాషన్ ఇల్లస్ట్రేటర్

ఇల్లస్ట్రేషన్, డ్రాయింగ్, పెయింటింగ్ తదితర నైపుణ్యాలను ఉపయోగించి ఫ్యాషన్ ఆలోచనలు, థీమ్స్, సైలింగ్‌ను పేర్కొనటాన్ని ఫ్యాషన్ ఇల్లస్ట్రేషన్ అంటారు. దీన్నే ఫ్యాషన్ స్కెచ్చింగ్ అని కూడా పిలుస్తుంటారు. దుస్తులు, ఇతర వస్తువుల తయారీకి ముందు ప్రివ్యూ, విజువల్ డిజైన్స్ విధుల్లో ఫ్యాషన్ ఇల్లస్ట్రేటర్లు కీలకంగా వ్యవహరిస్తారు.

ఫ్యాషన్ స్టైలిస్ట్

ఫ్యాషన్ స్టైలిస్టులు వ్యక్తులతోపాటు ఫ్యాషన్ హౌజ్‌లు, క్లాతింగ్ బ్రాండ్స్ కోసం పనిచేస్తుంటారు. ఫ్యాషన్‌కు సంబంధించిన సలహాలు అందిస్తుంటారు. మోడల్స్, సెల బ్రిటీలకు ఫోటోషూట్, షూటింగ్, ఈవెంట్స్ వంటి సమ యాల్లో ధరించేందుకు దుస్తులు, యాక్ససరీలను ఎంపిక చేస్తారు. వీరికి ఈ-కామర్స్, ఫోటోగ్రాఫిక్, క్యాట్‌వాక్, టెలివిజన్ అండ్ ఫిల్మ్ విభాగాల్లో అవకాశాలు లభిస్తాయి.

ఫ్యాషన్ కోఆర్డినేటర్

ఫ్యాషన్ కోఆర్డినేటర్లు దుస్తులు, ఇతర ఫ్యాషన్ యాక్ససరీస్‌కి లేటెస్ట్ లుక్ అద్దేందుకు కృషిచేస్తుంటారు. ఇందులో భాగంగా తాజా ఫ్యాషన్ ట్రెండ్స్ గురించి రీసెర్చ్ చేస్తారు. ఫ్యాషన్ వెబ్‌సైట్స్, మ్యాగజీన్స్‌ను అధ్యయనం చేస్తారు. డిజైనర్స్‌తో ఎప్పటికప్పుడు కోఆర్డినేట్ చేస్తుంటారు. ఫ్యాషన్ కోఆర్డినేటర్లకు రిటైల్ స్టోర్స్, ఫ్యాషన్ మ్యాగజీన్స్, డిజైన్ హౌజ్‌ల్లో కొలువులు లభిస్తాయి.

ఫ్యాషన్ మర్చండైజర్

ఫ్యాషన్ మర్చండైజింగ్‌ను డైనమిక్, ఎగ్జిటింగ్ విభాగంగా పేర్కొనవచ్చు. ఫ్యాషన్ మర్చండైజర్లు వ్యూహాత్మక విశ్లేషణ, మార్కెటింగ్, మేనేజ్‌మెంట్, డిస్ట్రిబ్యూషన్ విధులు నిర్వర్తిస్తుంటారు. ఫ్యాషన్ మర్చండైజర్లు డిజైనర్లు కాకపోయినప్పటికీ.. డిజైనర్లకు దగ్గరగా మెలుగుతుంటారు. ఆయా స్టైల్స్‌కు సంబంధించి ఎంత స్టాక్‌ను నిల్వ ఉంచాలో నిర్ణయిస్తారు. అలాగే మాన్యుఫ్యాక్చర్లతో క్రయవిక్రయాలకు సంబంధించిన చర్చలు సాగిస్తారు. తద్వారా సంస్థ లాభాలను పెంచేందుకు కృషిచేస్తారు.

రిక్రూటర్స్

✦ లైఫ్‌స్టైల్, పాంటలూన్, అలెన్‌సోలీ, అర్విన్డ్ స్టోర్, అడిడాస్ ✦ రేమండ్ ✦ స్పెన్సర్ ✦ స్వరోస్కి(జ్యువలరీ డిజైన్) ✦ ఏఎన్‌డీ(అండ్) ✦ బాటా ✦ ఐటీసీ విల్స్ లైఫ్‌స్టైల్ ✦ లిబర్టీ షూస్ లిమిటెడ్ ✦ రీడ్ అండ్ టేలర్ ✦ యునైటెడ్ కలర్స్ ఆఫ్ బెనటన్ ✦ మార్క్స్ అండ్ స్పెన్సర్స్ ✦ షాపర్‌స్టాప్ ✦ ఉడ్‌లాండ్ ✦ గ్యాప్ ✦ ఇండియన్ టెరైన్ ✦ రిలయన్స్ ఫుట్‌వేర్ ✦ మోంటెకార్లో.

ఉద్యోగాలు

టీఎంసీలో వివిధ పోస్టులు

టాటా మెమోరియల్ సెంటర్‌కి చెందిన గువహటి(అసోం)లోని డాక్టర్ భువనేశ్వర్ బరూహ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్.. ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 106
» **పోస్టుల వివరాలు:** అసిస్టెంట్ ప్రొఫెసర్, మెడికల్ ఫిజిసిస్ట్, సైంటిఫిక్ ఆఫీసర్, సైంటిఫిక్ అసిస్టెంట్, ఫార్మసిస్ట్, అసిస్టెంట్ డైటీషియన్, నర్సు తదితరాలు.
» **అర్హత:** పోస్టును అనుసరించి ఇంటర్మీడియెట్, డిప్లొమా(మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ), జీఎన్‌ఎం/బీఎస్సీ నర్సింగ్, బీఎస్సీ, బీఫార్మసీ, సంబంధిత సబ్జెక్టుల్లో మాస్టర్స్ డిగ్రీ, పీహెచ్‌డీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** రాత పరీక్ష/ఇంటర్వ్యూ/స్కిల్ టెస్ట్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్/ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 24.07.2020
» **వెబ్‌సైట్:** https://tmc.gov.in/index.php/en/

ఏపీ వీవీపీ, వైఎస్ఆర్ కడప జిల్లాలో ఉద్యోగాలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి చెందిన ఏపీ వైద్య విధాన పరిషత్(ఏపీవీవీపీ), వైఎస్ఆర్ కడప జిల్లాలో ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 91
» **పోస్టుల వివరాలు:** స్టాఫ్ నర్స్-85, ఫార్మసిస్ట్-05, ల్యాబ్ టెక్నీషియన్-01.
» **అర్హత:** పోస్టును అనుసరించి డిప్లొమా(ల్యాబ్ టెక్నీషియన్), జీఎన్‌ఎం/బీఎస్సీ నర్సింగ్, డీఫార్మసీ/బీఫార్మసీ ఉత్తీర్ణత ఉండాలి.
» **ఎంపిక విధానం:** అకడమిక్ మార్కులు, అనుభవం, ఇతర వివరాల ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తులకు చివరి తేది:** 18.07.2020
» **వెబ్‌సైట్:** https://kadapa.ap.gov.in

ఐఐఎం , తిరుచిరపల్లిలో ఉద్యోగాలు

తిరుచిరపల్లిలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూ ట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం)... పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 04
» **పోస్టుల వివరాలు:** లైబ్రరీ ట్రెయినీ
» **అర్హతలు:** మాస్టర్స్ డిగ్రీ(లైబ్రరీ, ఇన్ఫర్మేషన్ సైన్స్) ఉత్తీర్ణత, కంప్యూటర్ నాలెడ్జ్, అనుభవం ఉండాలి.
» **వయసు:** 28 ఏళ్లకు మించరాదు.
» **ఎంపిక విధానం:** టెస్ట్/ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 18.08.2020
» **వెబ్‌సైట్:** https://www.iimtrichy.ac.in/

రజిస్ట్రీ సం.డి.ఎల - 33004/99 REGD. No. D.L 33004/99

భారత రాజపత్ర
The Gazette of India

అసాధారణ
EXTRAORDINARY
భాగ II—ఖండ 3—ఉప-ఖండ (ii)
PART II—Section 3—Sub-section (ii)
ప్రాధికార సే ప్రకాశిత
PUBLISHED BY AUTHORITY

సం.1997] నఈ దిల్లీ, మంగలవార, జులై 7, 2020 /आषाढ 16, 1942
No.1997] NEW DELHI, TUESDAY, JULY 7, 2020/ASHADA 16, 1942

రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ ప్రకటన

S.O. 2267(E).- జాతీయ రహదారుల చట్టం, 1956 (48 ఆఫ్ 1956)లోని సెక్షన్ 3ఎలోని సబ్-సెక్షన్ (1) (ఇకమీదట సదరు చట్టంగా నిర్దేశించబడును) ద్వారా సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ, కేంద్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లాలోని కి.మీ. 53.4 నుండి కి.మీ 57.046 వరకు (ఆర్‌డిఒ ఆఫీస్ నాయుడుపేట) భూమి డ్రైవ్‌లోని జాతీయ రహదారి నెం. NH71 (వెదల్బు చేయుట/ఆరు లైన్లు మొఱ), నిర్వహణ, మేనేజ్‌మెంట్, ఆపరేషన్ కొనం దిగువ షెడ్యూలులో ఇవ్వబడిన సంక్షిప్త వివరణగల భూమి ప్రజోపయోగార్థం కావలసివున్నదని సంతృప్తి చెందిన తర్వాత సదరు భూసేకరణకు తన ఉద్దేశాన్ని ఇందుమూలంగా ప్రకటిస్తోంది.

సదరు భూమిలో ప్రయోజనం గల ఎవరైనా వ్యక్తి అధికారిక గెజిట్‌లో ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 21 రోజులలోగా సదరు చట్టంలోని సెక్షన్ 3Dలో సబ్-సెక్షన్ (1) క్రింద పైన తెలిపిన అవసరార్థం సదరు భూమి ఉపయోగానికి ఆక్షేపణ తెలియజేయవచ్చును.

అట్టి ప్రతి ఆక్షేపణ సమర్థప్రాధికారికి అంటే, రెవెన్యూ డివిజనల్ ఆఫిసర్, నాయుడుపేట, వారికి వ్రాతపూర్వకముగా, దానికి గల కారణాలను తెలియచేయవలెను మరియు ఆక్షేపణదారుకు స్వయంగా లేదా లీగల్ ప్రాక్టిషనర్ ద్వారా విచారించ బడేందుకు సమర్థప్రాధికారి అవకాశం కల్పిస్తారు మరియు అట్టి ఆక్షేపణలన్నీ విచారించిన తర్వాత మరియు సమర్థప్రాధికారి అవసరమని భావిస్తే తదుపరి విచారణ జరిపిన తర్వాత ఆక్షేపణలను అనుమతిస్తూ లేదా అనుమతించకుండా ఉత్తర్వు జారీచేస్తారు.

సదరు చట్టంలోని సెక్షన్ 3Cలో సబ్-సెక్షన్ (2) క్రింద సమర్థ ప్రాధికారి చేసిన ఏదేని ఉత్తర్వు తుదిగా ఉంటుంది.


ఈ ప్రకటన క్రింద కనపరచిన షెడ్యూలు దాఖలా, భూమి ప్లాన్లు మరియు భూమి ఇతర వివరాలు పైన తెలిపిన సమర్థప్రాధికారి కార్యాలయంలోఉన్నాయి మరియు ప్రయోజనం గల వ్యక్తులు తనిఖీ చేసుకోవచ్చును.

షెడ్యూల్

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జాతీయ రహదారి NH71, కి.మీ. 53.4 నుండి కి.మీ 57.046 వరకు (ఆర్‌డిఒ ఆఫీస్ నాయుడుపేట) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లాలోని భూమి స్ట్రెచ్ పరిధిలోకి వచ్చే కట్టడంతో లేదా లేకుండా సేకరించబడే భూమి సంక్షిప్త వివరణ.

రాష్ట్రం : ఆంధ్రప్రదేశ్ — **జిల్లా : ఎస్‌పిఎస్ నెల్లూరు**

క్రమ సం.	సర్వే /సబ్‌డివిజన్ సంఖ్య	భూమి రకం	భూమి స్వభావం	విస్తీర్ణం (స్థానిక యూనిట్)	విస్తీర్ణం హెక్టార్లలో
తాలుకా : నాయుడుపేట					**గ్రామము : జువ్వలపాలెం**
1	2-7	ప్రైవేట్ (పట్టా)	మాగాణి	0.0600001 (ఎకర్)	0.0242817
2	21-1A	ప్రైవేట్ (పట్టా)	మాగాణి	0.0100000 (ఎకర్)	0.0040469
3	21-1B	ప్రైవేట్ (పట్టా)	మాగాణి	0.2000000 (ఎకర్)	0.0809389
4	21-3	ప్రభుత్వ (DKT)	మాగాణి	0.1399999 (ఎకర్)	0.0566572
5	21-4A	ప్రైవేట్ (పట్టా)	మాగాణి	0.0499999 (ఎకర్)	0.0202347
6	21-4B	ప్రైవేట్ (పట్టా)	మాగాణి	0.1300001 (ఎకర్)	0.0526103
7	23-1	ప్రైవేట్ (పట్టా)	మాగాణి	0.0400001 (ఎకర్)	0.0161878
8	3-2	ప్రైవేట్ (పట్టా)	మాగాణి	0.2799999 (ఎకర్)	0.1133144
9	3-3	ప్రైవేట్ (పట్టా)	మాగాణి	0.8300000 (ఎకర్)	0.3358964
10	3-4	ప్రైవేట్ (పట్టా)	మాగాణి	0.9000000 (ఎకర్)	0.3642250
11	3-5	ప్రైవేట్ (పట్టా)	మాగాణి	0.2400001(ఎకర్)	0.0971267
12	3-6	ప్రైవేట్ (పట్టా)	మాగాణి	0.2000000 (ఎకర్)	0.0809389
13	3-7	ప్రైవేట్ (పట్టా)	మాగాణి	0.0800001 (ఎకర్)	0.0323756
14	4-4	ప్రైవేట్ (పట్టా)	మాగాణి	0.0299999 (ఎకర్)	0.0121408
15	4-5	ప్రైవేట్ (పట్టా)	మాగాణి	0.3400000 (ఎకర్)	0.1375961
16	4-6	ప్రైవేట్ (పట్టా)	మాగాణి	0.3600000 (ఎకర్)	0.1456900
17	4-7	ప్రైవేట్ (పట్టా)	మాగాణి	0.4200001 (ఎకర్)	0.1699717
18	4-8	ప్రభుత్వ (DKT)	మాగాణి	0.0900000 (ఎకర్)	0.0364225
19	6-2	ప్రైవేట్ (పట్టా)	మాగాణి	0.7499999 (ఎకర్)	0.3035208
గ్రామము : లక్ష్మీ అనంత సాగరం					
1	104-1	ప్రైవేట్ (పట్టా)	మాగాణి	0.0400001(ఎకర్)	0.0161878
2	105-1	ప్రైవేట్ (పట్టా)	మాగాణి	1.0900001(ఎకర్)	0.4411170
3	105-2	ప్రైవేట్ (పట్టా)	మాగాణి	0.5600000(ఎకర్)	0.2266289
4	105-3	ప్రైవేట్ (పట్టా)	మాగాణి	0.3300001(ఎకర్)	0.1335492
5	105-4	ప్రైవేట్ (పట్టా)	మాగాణి	0.1700001(ఎకర్)	0.0687981
6	106-1A	ప్రైవేట్ (పట్టా)	మాగాణి	0.6700000(ఎకర్)	0.2711453
7	106-1B	ప్రభుత్వ (పొరంబోకు)	రోడ్డు	0.1199999(ఎకర్)	0.0485633
8	106-1C	ప్రైవేట్ (పట్టా)	మాగాణి	0.1100000(ఎకర్)	0.0445164
9	106-2A	ప్రైవేట్ (పట్టా)	మాగాణి	0.5200000(ఎకర్)	0.2104411
10	106-2C	ప్రైవేట్ (పట్టా)	మాగాణి	0.1500001(ఎకర్)	0.0607042
11	106-3	ప్రైవేట్ (పట్టా)	మాగాణి	0.3899999(ఎకర్)	0.1578308
12	108-1	ప్రైవేట్ (పట్టా)	మాగాణి	0.0099999(ఎకర్)	0.0040469
13	109-2	ప్రభుత్వ (పొరంబోకు)	ట్యాంక్	0.4599999(ఎకర్)	0.1861594
14	109-3	ప్రభుత్వ (పొరంబోకు)	ట్యాంక్	0.5300001(ఎకర్)	0.2144881
15	109-5	ప్రభుత్వ (పొరంబోకు)	ట్యాంక్	3.2300000(ఎకర్)	1.3071631
16	116-4	ప్రభుత్వ (DKT)	మాగాణి	0.0900000(ఎకర్)	0.0364225
17	121-4	ప్రైవేట్ (పట్టా)	మాగాణి	0.1600000(ఎకర్)	0.0647511
18	121-6	ప్రైవేట్ (పట్టా)	మాగాణి	1.8400000(ఎకర్)	0.7446378
19	122-1	ప్రైవేట్ (పట్టా)	మాగాణి	1.0300000(ఎకర్)	0.4168353
20	122-2	ప్రభుత్వ (DKT)	మాగాణి	0.7200000(ఎకర్)	0.2913800
21	122-3	ప్రభుత్వ (DKT)	మాగాణి	0.3200000(ఎకర్)	0.1295022
22	122-4	ప్రైవేట్ (పట్టా)	మాగాణి	0.0099999(ఎకర్)	0.0040469
23	123	ప్రైవేట్ (పట్టా)	మాగాణి	0.0099999(ఎకర్)	0.0040469
24	125-1	ప్రభుత్వ (పొరంబోకు)	కనాల్	0.1399999(ఎకర్)	0.0566572
25	125-10	ప్రైవేట్ (పట్టా)	మాగాణి	0.3199999(ఎకర్)	0.1295022
26	125-2	ప్రైవేట్ (పట్టా)	మాగాణి	0.0600001(ఎకర్)	0.0242817
27	125-3	ప్రైవేట్ (పట్టా)	మాగాణి	0.2299999(ఎకర్)	0.0930797
28	125-4	ప్రైవేట్ (పట్టా)	మాగాణి	0.2099999(ఎకర్)	0.0849858
29	125-5	ప్రైవేట్ (పట్టా)	మాగాణి	0.2600001(ఎకర్)	0.1052206
30	125-6	ప్రైవేట్ (పట్టా)	మాగాణి	0.1700000(ఎకర్)	0.0687981
31	125-7	ప్రైవేట్ (పట్టా)	మాగాణి	0.0200000(ఎకర్)	0.0080939
32	125-9	ప్రైవేట్ (పట్టా)	మాగాణి	0.4300000(ఎకర్)	0.1740186
33	126-10	ప్రైవేట్ (పట్టా)	మాగాణి	0.4599999(ఎకర్)	0.1861594
34	126-11	ప్రైవేట్ (పట్టా)	మాగాణి	0.4400001(ఎకర్)	0.1780656
35	126-7	ప్రైవేట్ (పట్టా)	మాగాణి	0.0200000(ఎకర్)	0.0080939
36	126-8	ప్రైవేట్ (పట్టా)	మాగాణి	0.0999999(ఎకర్)	0.0404694
37	126-9	ప్రైవేట్ (పట్టా)	మాగాణి	0.2099999(ఎకర్)	0.0849858
38	128-2	ప్రైవేట్ (పట్టా)	మాగాణి	0.2600001(ఎకర్)	0.1052206
39	128-3	ప్రైవేట్ (పట్టా)	మాగాణి	0.8700001(ఎకర్)	0.3520842
40	128-4	ప్రైవేట్ (పట్టా)	మాగాణి	0.6500000(ఎకర్)	0.2630514
41	129-1	ప్రైవేట్ (పట్టా)	మాగాణి	0.7900000(ఎకర్)	0.3197086
42	129-2	ప్రైవేట్ (పట్టా)	మాగాణి	0.1199999(ఎకర్)	0.0485633
43	129-3	ప్రైవేట్ (పట్టా)	మాగాణి	0.0900000(ఎకర్)	0.0364225
44	129-4	ప్రైవేట్ (పట్టా)	మాగాణి	0.0499999(ఎకర్)	0.0202347
45	129-5	ప్రైవేట్ (పట్టా)	మాగాణి	0.0099999(ఎకర్)	0.0040469
46	140	ప్రభుత్వ (ట్యాంక్ (పొరంబోకు)	పొరంబోకు	1.2399999(ఎకర్)	0.5018211
47	143-1	ప్రభుత్వ (DKT)	మాగాణి	0.6200000(ఎకర్)	0.2509106
48	143-2	ప్రైవేట్ (పట్టా)	మాగాణి	0.2000000(ఎకర్)	0.0809389
49	144-10	ప్రభుత్వ (ఫుట్‌పాత్ పొరంబోకు)	ఫుట్‌పాత్	0.1199999(ఎకర్)	0.0485633
50	144-6	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	0.5400000(ఎకర్)	0.2185350
51	144-9	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	0.0800001(ఎకర్)	0.0323756
52	151-2	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	0.0099999(ఎకర్)	0.0040469
53	151-3	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	0.2000000(ఎకర్)	0.0809389
54	152-4	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	1.7300000(ఎకర్)	0.7001214
55	153	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	0.9499999(ఎకర్)	0.3844597
56	154	ప్రభుత్వ (DKT)	మెట్ట	1.0500000(ఎకర్)	0.4249292
57	156-1	ప్రభుత్వ (పొరంబోకు)	కార్ట్ ట్రాక్	0.0800001(ఎకర్)	0.0323756
58	156-3	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	0.0999999(ఎకర్)	0.0404694
59	156-4	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	0.3699999(ఎకర్)	0.1497369
60	156-5	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	1.3299999(ఎకర్)	0.5382436
61	156-6	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	0.0099999(ఎకర్)	0.0040469
62	156-7	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	0.6599999(ఎకర్)	0.2670983
63	157-1	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	1.9700001(ఎకర్)	0.7972481
64	157-2	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	0.0700000(ఎకర్)	0.0283286
65	157-3	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	0.1800000(ఎకర్)	0.0728450
66	161	ప్రభుత్వ (ట్యాంక్)	పొరంబోకు	0.4200000(ఎకర్)	0.1699717
67	165-1	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	1.0800000(ఎకర్)	0.4370700
68	165-2	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	0.0200000(ఎకర్)	0.0080939
69	165-3	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	0.4400000(ఎకర్)	0.1780656
70	165-5	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	0.0499999(ఎకర్)	0.0202347
71	166-2	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	0.0099999(ఎకర్)	0.0040469
72	166-3	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	0.1399999(ఎకర్)	0.0566572
73	166-4	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	0.4799999(ఎకర్)	0.1942533
74	168-2	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	0.2200000(ఎకర్)	0.0890328
75	169-1	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	0.0600001(ఎకర్)	0.0242817
76	169-2	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	1.4699999(ఎకర్)	0.5949008
77	169-3	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	0.9800001(ఎకర్)	0.3966006
78	169-4	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	0.1100000(ఎకర్)	0.0445164
79	169-5	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	0.0800001(ఎకర్)	0.0323756
80	170-3	ప్రైవేట్ (పట్టా)	మెట్ట	0.4400001(ఎకర్)	0.1780656
గ్రామము : విన్నమల					
1	225-6	ప్రైవేట్ (పట్టా)	మాగాణి	0.0100000(ఎకర్)	0.0040469
2	225-7B2	ప్రైవేట్ (పట్టా)	మాగాణి	0.0299999(ఎకర్)	0.0121408
3	226-10A	ప్రైవేట్ (పట్టా)	మాగాణి	0.0099999(ఎకర్)	0.0040469
4	226-11B2	ప్రైవేట్ (పట్టా)	మాగాణి	0.0600001(ఎకర్)	0.0242817
5	226-12	ప్రైవేట్ (పట్టా)	మాగాణి	0.0999999(ఎకర్)	0.0404694
6	226-13	ప్రైవేట్ (పట్టా)	మాగాణి	0.3800000(ఎకర్)	0.1537839
7	226-1A2	ప్రైవేట్ (పట్టా)	మాగాణి	0.0099999(ఎకర్)	0.0040469
8	226-2A2	ప్రైవేట్ (పట్టా)	మాగాణి	0.0499999(ఎకర్)	0.0202347
9	226-3B	ప్రైవేట్ (పట్టా)	మాగాణి	0.0800001(ఎకర్)	0.0323756
10	226-4	ప్రైవేట్ (పట్టా)	మాగాణి	0.0400001(ఎకర్)	0.0161878
11	226-6	ప



దిక్సూచి

రాష్ట్ర వైద్యశాఖ చేపట్టిన తాత్కాలిక నియామకాల్లో భాగంగా మరో రెండు జిల్లాల్లో నోటిఫికేషన్లు వెలువడ్డాయి. విజయనగరం, కడప జిల్లాల వైద్య విధాన పరిషత్ ఆసుపత్రుల్లో ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో ఖాళీలను భర్తీ చేయనున్నారు. ప్రతిభ, అనుభవం ఆధారంగా ఎంపిక ప్రక్రియ నిర్వహిస్తారు. స్థానికులకు ప్రాధాన్యం ఉంటుంది.

వైద్య శాఖలో
ఔట్‌సోర్సింగ్ సిబ్బంది

విజయనగరం జిల్లా

- మొత్తం 33 ఖాళీలను ప్రకటించారు. వీటిలో డేటా ఎంట్రీ ఆపరేటర్లు 14, రేడియోగ్రాఫర్ 1, బయోస్టాటిస్టీషియన్ 1, రీఫ్రాక్షనిస్ట్ 1, నర్సింగ్ ఆర్డర్లీలు 16
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 15
- చిరునామా: ఆల్ఫా మార్కెటింగ్ సర్వీసెస్, డోర్ నెం. 20 - 20 - 37, సూర్యానగర్, వార్డ్ నెం. 20, విజయగనగరం.
- ఫోన్ నెం: 08922-272670
- ఈమెయిల్: alfa-marketing@reddiffmail.com
- వెబ్‌సైట్: vizianagaram.ap.gov.in

కడప జిల్లా

- మొత్తం 63 ఖాళీలను ప్రకటించారు. వీటిలో రేడియోగ్రాఫర్ 1, థియేటర్ అసిస్టెంట్లు 4, నర్సింగ్ ఆర్డర్లీలు (పురుషులు, మహిళలు) 43, డేటా ఎంట్రీ ఆపరేటర్లు 15
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 14
- చిరునామా: డా. వి. రామేశ్వరుడు, జిల్లా ఆసుపత్రుల సమన్వయాధికారి, ఏపీవీవీపీ, కడప.
- ఈ మెయిల్: dchskdprec2020@gmail.com
- వెబ్‌సైట్: kadapa.ap.gov.in

అర్హతల వివరాలు

- **రేడియోగ్రాఫర్:** రేడియోలాజికల్ అసిస్టెంట్ ఎగ్జామినేషన్ సర్టిఫికెట్ లేదా డిప్లొమా (రేడియోగ్రఫీ ఇమేజింగ్ టెక్నాలజీ) ఉండాలి. ఫిజిక్స్ ప్రధాన సబ్జెక్టుగా డిగ్రీ / పీజీ చేసినవారికి ప్రాధాన్యం ఇస్తారు. పారామెడికల్ బోర్డు గుర్తింపు తప్పనిసరి.
- **డేటా ఎంట్రీ ఆపరేటర్:** కంప్యూటర్ అప్లికేషన్స్‌లో డిగ్రీ లేదా పీజీ డిప్లొమా (కంప్యూటర్ అప్లికేషన్స్).
- **థియేటర్ అసిస్టెంట్:** స్థానిక పాఠశాలలో పదోతరగతి ఉత్తీర్ణతతోపాటు డిప్లొమా (ఆపరేషన్ థియేటర్ అసిస్టెన్స్) (ఓటీ అసిస్టెంట్) కోర్సు, పారామెడికల్ బోర్డు గుర్తింపు, అయిదేళ్ల అనుభవం.
- **నర్సింగ్ ఆర్డర్లీ:** స్థానిక పాఠశాలలో పదోతరగతి ఉత్తీర్ణతతోపాటు అయిదేళ్ల అనుభవం.
- **బయోస్టాటిస్టీషియన్:** స్టాటిస్టిక్స్ ప్రధాన సబ్జెక్టుగా బిఏ (మేథ్స్ / ఎకనామిక్స్) / బీఎస్సీ (మేథ్స్) లేదా బీఎస్సీ (స్టాటిస్టిక్స్).
- **రీఫ్రాక్షనిస్ట్:** ఇంటర్‌తోపాటు సరోజినీదేవి కంటి ఆస్పత్రి వారి స్కూల్ ఆఫ్ ఆప్టోమెట్రీలో ఆప్టీషియన్, రీఫ్రాక్షనిస్ట్‌గా రెండేళ్ల శిక్షణ సహా ప్రభుత్వ సంస్థల్లో అనుభవం.
- **వేతనం:** రేడియోగ్రాఫర్, బయో స్టాటిస్టీషియన్, రీఫ్రాక్షనిస్ట్‌లకు రూ.17,500; డేటా ఎంట్రీ ఆపరేటర్లకు రూ.15,000; థియేటర్ అసిస్టెంట్లు, నర్సింగ్ ఆర్డర్లీలకు రూ.12,000.

దక్షిణ మధ్య రైల్వేలో
మెడికల్ కొలువులు

సౌత్ సెంట్రల్ రైల్వే - సికింద్రాబాద్, సెంట్రల్ రైల్వే - నాగపూర్ డివిజన్లలో వైద్య సిబ్బంది నియామకానికి ఆయా రైల్వే బోర్డులు నోటిఫికేషన్లు విడుదల చేశాయి. మొత్తం 170 ఖాళీలు ఉన్నాయి. రైల్వేల ఆధ్వర్యంలోని ప్రభుత్వాసుపత్రులు, వైద్య విభాగాల్లో పనిచేసి రిటైరైన ఉద్యోగులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. తాత్కాలిక ప్రాతిపదికన నియామకాలు చేపడతారు. ఎంపికైనవారు కొవిడ్ - 19 క్వారంటైన్, ఐసోలేషన్ వార్డులు, కోచ్‌ల్లో పనిచేయాల్సి ఉంటుంది.

లాలాగూడ సెంట్రల్ ఆసుపత్రి

- ఖాళీలు: **110**
- ఉద్యోగాల వివరాలు: స్పెషలిస్టు డాక్టర్లు 9 (జనరల్ మెడిసిన్ 3, పల్మనరీ మెడిసిన్ 3, అనెస్తటిస్టులు 3), జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్లు 16, నర్సింగ్ సూపరింటెండెంట్లు 31, ల్యాబ్ అసిస్టెంట్లు 4, హాస్పిటల్ అటెండెంట్లు 50.
- వయసు: స్పెషలిస్టులు, మెడికల్ ఆఫీసర్లకు 54 ఏళ్ల లోపు ఉండాలి. సూపరింటెండెంట్లకు 20 ఏళ్లు; ల్యాబ్ అసిస్టెంట్లు, అటెండెంట్లకు 18 ఏళ్ల నిండి 54 ఏళ్ల మించకూడదు.
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 15
- వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.in

నాగపూర్ డివిజన్

- ఖాళీలు: **60**
- ఉద్యోగాలు: స్పెషలిస్టులు (అనెస్తటిస్టులు 4, ఫిజీషియన్లు 4, ఇన్‌టెన్సివిస్టులు 4), జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్లు 36, మలేరియా ఇన్‌స్పెక్టర్లు 6, ఫార్మాసిస్టులు 6.
- వయసు: దరఖాస్తు నాటికి స్పెషలిస్టులు, మెడికల్ ఆఫీసర్లకు 53 నుంచి 65 ఏళ్ల మధ్య, మలేరియా ఇన్‌స్పెక్టర్‌కు 18 నుంచి 33 ఏళ్ల మధ్య, ఫార్మాసిస్టులకు 20 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి.
- ఒప్పంద వ్యవధి: మూడు నెలలు
- ఈ మెయిల్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 30
- ఈ మెయిల్: apoewngp@gmail.com
- వెబ్‌సైట్: cr.indianrailways.gov.in





అర్హతలు, వేతనం

- **స్పెషలిస్టు డాక్టర్లు:** సంబంధిత విభాగంలో పీజీ / పీజీ డిప్లొమా పూర్తయి ఉండాలి.
- **జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్లు:** ఎంబీబీఎస్‌తోపాటు మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా గుర్తింపు ఉండాలి.
- **మలేరియా ఇన్‌స్పెక్టర్:** కెమిస్ట్రీ ప్రధాన సబ్జెక్టుగా బీఎస్సీ
- **ఫార్మాసిస్టు:** బీ ఫార్మసీ డిగ్రీతోపాటు ఫార్మాసిస్టుగా గుర్తింపు.
- **నర్సింగ్ సూపరింటెండెంట్:** బీఎస్సీ (నర్సింగ్) లేదా మూడేళ్ల సర్టిఫికెట్ కోర్సు (జనరల్ నర్సింగ్, మిడ్‌వైఫరీ) పూర్తయి ఉండాలి.
- **ల్యాబ్ అసిస్టెంట్:** ఇంటర్‌తోపాటు డీఎంఎల్‌టీ
- **హాస్పిటల్ అటెండెంట్:** పదోతరగతితోపాటు ఐటీఐ కోర్సు పూర్తిచేసి ఉండాలి.
- **వేతనం:** స్పెషలిస్టులకు రూ.95,000; మెడికల్ ఆఫీసర్లకు రూ.75,000; నర్సింగ్ సూపరింటెండెంట్లకు రూ.44,900; మలేరియా ఇన్‌స్పెక్టర్‌కు రూ.35,400; ఫార్మాసిస్టులకు రూ.29,200; ల్యాబ్ అసిస్టెంట్లకు రూ.21,700; అటెండెంట్లకు రూ.18,000.

ఎన్‌బిఇలో 90 పోస్టులు



కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ పరిధిలో పనిచేస్తున్న స్వతంత్ర ప్రతిపత్తి గల సంస్థ నేషనల్ బోర్డు ఆఫ్ ఎగ్జామినేషన్స్(ఎన్‌బిఇ). 1975లో ఏర్పాటైన ఈ సంస్థ మెడికల్ పీజీ విద్యలో ప్రమాణాలు, పరీక్షలను పర్యవేక్షిస్తుంది. డిప్లామేట్ ఆఫ్ నేషనల్ బోర్డ్ నిర్వహించి పీజీ డిగ్రీని ప్రదానం చేస్తుంది. ప్రస్తుతం ఈ సంస్థ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో 90 పోస్టులకు నోటిఫికేషన్ విడుదల చేసింది.

● అడ్మినిస్ట్రేషన్ విభాగంలో ఉద్యోగాలకు నోటిఫికేషన్

సీనియర్ అసిస్టెంట్

- 18 పోస్టులు ఉన్నాయి. డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.

జూనియర్ అసిస్టెంట్

- 57 పోస్టులు ఉన్నాయి. ఇంటర్ లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి. కంప్యూటర్స్‌పై పని చేయడం తెలిసి ఉండాలి. విండోస్/ నెట్‌వర్క్/ లాన్ వంటి ప్రాథమిక అంశాలపై పట్టు ఉండాలి.

సీనియర్ అకౌంటెంట్

- 7పోస్టులు ఉన్నాయి. కామర్స్‌లో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. కంప్యూటర్ ఆధారిత అకౌంటింగ్‌పై అవగాహనకు తోడు కనీసం మూడేళ్ళ అనుభవం అభిలషణీయం.

స్టెనోగ్రాఫర్

- 8 పోస్టులు ఉన్నాయి. ఇంటర్ లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి. నిమిషానికి 80/30 పదాల వేగంతో షార్ట్‌హ్యాండ్/టైపింగ్ నైపుణ్యం ఉండాలి. సంబంధిత బోర్డు నిర్వహించే సదరు పరీక్షలకు హాజరై ఉండాలి. కనీసం రెండేళ్ళ అనుభవం అభిలషణీయం.

ఎంపిక

ఆగస్టు 31న నిర్వహించే కంప్యూటర్ ఆధారిత టెస్ట్ ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుంది. జనరల్ ఇంటెలిజెన్స్ అండ్ రీజనింగ్, జనరల్ అవేర్‌నెస్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, ఇంగ్లీష్ కాంప్రహెన్షన్ నుంచి ఒక్కో టాపిక్‌లో 50 చొప్పున మొత్తం 200 ప్రశ్నలు వస్తాయి. కాలవ్యవధి మూడు గంటలు.

ఇతర వివరాలు

ఈ ఏడాది జూలై 31 నాటికి అభ్యర్థి వయస్సు 27 సంవత్సరాలకు లోపు ఉండాలి. పోస్టులన్నీ ప్రస్తుతానికి న్యూఢిల్లీ కార్యాలయంలోనే ఉన్నాయి. అయితే దేశంలో ఎక్కడైనా పనిచేసేందుకు సంసిద్ధులై ఉండాలి. దరఖాస్తు ఫీజు రూ.1500. మహిళలు, ఇడబ్ల్యుఎస్, ఎస్సీ, ఎస్టీ, వికలాంగ అభ్యర్థులకు రూ.750 జిఎస్‌టి అదనం. అర్హతలు ఆసక్తి ఉన్న అభ్యర్థులు జూలై 31లోపు దరఖాస్తు చేసుకోవాలి.

వెబ్‌సైట్: https://natboard.edu.in/viewNotice.php?NBE=QzdGMEdOeXBzSExBSDBvSmpmZzcyUT09

విశాఖ ఆర్‌ఐఎన్‌ఎల్‌లో ఖాళీలు



విశాఖపట్నంలోని రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (ఆర్‌ఐఎన్‌ఎల్) కాంట్రాక్టు ప్రాతిపదికన జనరల్ ఆసుపత్రిలో మెడికల్ ఆఫీసర్లు, కంపెనీ సెక్రటరీ ప్రొఫెషనల్స్ ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు: 6**

ఉద్యోగాలు: మెడికల్ ఆఫీసర్లు 4, కంపెనీ సెక్రటరీ ప్రొఫెషనల్స్ 2

అర్హత: మెడికల్ ఆఫీసర్లకు ఎంబీబీఎస్ ఉత్తీర్ణతతోపాటు స్టేట్ మెడికల్ కౌన్సిల్ / మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా గుర్తింపు ఉండాలి. రెండేళ్ల అనుభవం తప్పనిసరి. కంపెనీ సెక్రటరీ ప్రొఫెషనల్స్‌కు డిగ్రీతోపాటు ఐసీఎస్ఐ పూర్తిచేసి ఉండాలి. కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో పనిచేసినవారికి ప్రాధాన్యం ఉంటుంది.

వయసు: జూలై 1 నాటికి మెడికల్ ఆఫీసర్లకు 40 ఏళ్లు, కంపెనీ సెక్రటరీ ప్రొఫెషనల్స్‌కు 35 ఏళ్లు మించకూడదు.

ఒప్పంద వ్యవధి: ఏడాది

ఎంపిక: పర్సనల్ ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామ్ ద్వారా

ఆన్‌లైన్ దరఖాస్తు ప్రారంభం: మెడికల్ ఆఫీసర్లకు జూలై 18 నుంచి

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: కంపెనీ సెక్రటరీ ప్రొఫెషనల్స్‌కు జూలై 29, మెడికల్ ఆఫీసర్లకు ఆగస్టు 8

వెబ్‌సైట్: www.vizagsteel.com

దిక్సూచి

ఉత్తమ టీచర్ అవార్డుకు గడువు జూలై 15

జాతీయ స్థాయిలో ఉత్తమ టీచర్ అవార్డుకు దరఖాస్తు చేసుకునేందుకు గడువును జూలై 15 వరకు పెంచారు. నిజానికి ఈ నెల 6తోనే ముగిసింది. అయితే 15 వరకు గడువును పెంచినట్టు కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ఆసక్తి ఉన్న టీచర్లు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.
వెబ్‌సైట్:https://nationalaward-stoteachers. mhrd.gov.in/.

ఏపీ కాలేజ్ ఆఫ్ జర్నలిజం

ఏపీ కాలేజ్ ఆఫ్ జర్నలిజం కింది కోర్సుల్లో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది.

- **పీజీ డిప్లామా ఇన్ జర్నలిజం:** పన్నెండు నెలల కోర్సు. డిగ్రీ ఉత్తీర్ణులు అర్హులు.
- **డిప్లామా ఇన్ జర్నలిజం:** ఆరు నెలల కోర్సు. డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
- **డిప్లామా ఇన్ టీవీ జర్నలిజం:** ఆరు నెలల కోర్సు. డిగ్రీ ఉత్తీర్ణులు అర్హులు.
- **సర్టిఫికెట్ కోర్స్ ఇన్ జర్నలిజం:** ఆరు నెలల కోర్సు. ఎస్ఎస్‌సి పాసై ఉండాలి.

ఈ కోర్సులను ఇంగ్లీష్, తెలుగు మాధ్యమాల్లో అలాగే రెగ్యులర్, కరస్పాండెన్స్ పద్ధతిలో చేయవచ్చు. ఈ ఏడాది నుంచి ఆన్‌లైన్ తరగతులనూ ఆరంభిస్తున్నారు. జూలై 25లోపు రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చు. ఆగస్టు 5లోగా అడ్మిషన్ పొందవచ్చు.
ఫోన్ నంబర్లు: 98485 12767. 72860 13388, 040 - 79610940
వెబ్‌సైట్: www.apcj.in

19న 'టైమ్' స్కాలర్‌షిప్ టెస్ట్

ప్రముఖ జాతీయ స్థాయి కోచింగ్ సంస్థ టైమ్ - ఈ నెల 19న యూజీ కోర్సుల్లో చేరే విద్యార్థులను ఉద్దేశించి టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్‌ను నిర్వహిస్తోంది. ఆ రోజు ఉదయం పది గంటలకు తిరిగి సాయంత్రం ఆరు గంటలకు టెస్ట్ ఉంటుంది. ఇంటిదగ్గర నుంచి టెస్ట్ రాసే అవకాశం కల్పిస్తోంది. రాబోయే రెండేళ్ళలో క్లాట్/ ఐపిఎం/ బిబిఎ/ హెచ్ఎం కోచింగ్‌కు సంబంధించి ఫీజు తగ్గింపునకు ఉద్దేశించిన టెస్టు. ఇందులో కనబరిచిన ప్రతిభ ఆధారంగా ఫీజు తగ్గింపు వంద శాతం వరకు ఉంటుంది.
టెస్ట్‌కు **రిజిస్ట్రేషన్ లింక్:**
https://www.time4education.com/local/articlecms/page.php?id=4211
https://www.time4education.com/index.php

కరోనా వల్ల దేశవ్యాప్తంగా డాక్టర్లు, పారామెడికల్ సిబ్బందికి విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ కూడా వేల సంఖ్యలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ నియామకాలను చేపట్టింది. తాజాగా ప్రకాశం, అనంతపురం, కర్నూలు జిల్లాల్లోని ఆసుపత్రుల్లో ఖాళీల భర్తీకి నోటిఫికేషన్లు వెలువడ్డాయి. మొత్తం 352 ఖాళీలు ఉన్నాయి.

దిక్సూచి
ప్రకాశం, అనంతపురం జిల్లాల్లో
కాంట్రాక్టు పోస్టులు

ప్రకాశం జిల్లా వీవీపీ ఆసుపత్రులు


- మొత్తం 89 ఖాళీలు ఉన్నాయి. వీటిలో స్టాఫ్ నర్సులు 84, ల్యాబ్ టెక్నీషియన్ 1, ఫార్మాసిస్టులు 4.
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 22
- జిల్లా వైద్య సేవల సమన్వయాధికారి, ప్రకాశం భవన్, ఒంగోలు, ప్రకాశం జిల్లా.
- వెబ్‌సైట్: prakasam.ap.gov.in

ఒంగోలు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి

- మొత్తం 167 ఖాళీలు ఉన్నాయి. వీటిలో స్టాఫ్ నర్సులు 161, ల్యాబ్ టెక్నీషియన్ 1, ఫార్మాసిస్టులు 2, చైల్డ్ సైకాలజిస్టు 1, రేడియోగ్రాఫర్లు 2
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 22
- దరఖాస్తుల స్క్రుటినీ: జూలై 23 నుంచి 31 వరకు
- ఫైనల్ మెరిట్ జాబితా విడుదల: ఆగస్టు 8
- సూపరింటెండెంట్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, ప్రకాశం భవన్, ఒంగోలు, ప్రకాశం జిల్లా
- వెబ్‌సైట్: prakasam.ap.gov.in

అనంతపురం జనరల్ ఆసుపత్రి

- మొత్తం 85 ఖాళీలు ఉన్నాయి. వీటిలో ఎలక్ట్రీషియన్లు 4, ఆపరేషన్ థియేటర్ అసిస్టెంట్లు 6, ఎక్స్‌రే అటెండెంట్లు 3, అటెండర్లు 5, మార్చురీ మెకానిక్ 1, ఎంఎన్ఓలు 29, ఎఫ్ఎన్ఓలు 22, బార్బర్లు 3, గార్డెనర్లు 2, స్ట్రెచర్ బేరర్లు 6, మార్చురీ అటెండర్లు 2, లిఫ్ట్ అటెండర్లు 2.
- దరఖాస్తు ఫీజు: రూ.200
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 25
- చిరునామా: డా. రామస్వామి నాయక్ ఎం.ఎస్, సూపరింటెండెంట్, జిల్లా సర్వజన ఆసుపత్రి, అనంతపురం.
- వెబ్‌సైట్: ananthapuramu.ap.gov.in



వెయిటేజీ

- అర్హత పరీక్షలకు 75 మార్కులు, అనుభవానికి 15 మార్కులు, అర్హత పరీక్ష పాసైన నాటి నుంచి ఏడాదికి ఒక మార్కు చొప్పున గరిష్ఠంగా 10 మార్కులు వెయిటేజీ ఇస్తారు.
- **వయసు:** జులై 1 నాటికి ఓసీలకు 42 ఏళ్లు ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 47 ఏళ్లు సైనికులు, దివ్యాంగులకు 50 ఏళ్లు మించకూడదు.

వేతనం

- చైల్డ్ సైకాలజిస్టుకు రూ.49,250
- నర్సులకు రూ.34,000
- రేడియోగ్రాఫర్‌కు రూ.30,660
- ల్యాబ్ టెక్నీషియన్, ఫార్మాసిస్టులకు రూ.28,000
- ఎలక్ట్రీషియన్లకు రూ.22387
- మార్చురీ మెకానిక్‌కు రూ.17,000
- ఆపరేషన్ థియేటర్ అసిస్టెంట్‌కు రూ.14,250;
- మిగిలిన అన్ని ఉద్యోగాలకు రూ.15,000

కర్నూలు మెడికల్ కాలేజీ

- మొత్తం 11 ఖాళీలు ఉన్నాయి. వీటిలో ల్యాబ్ టెక్నీషియన్ 10, గ్రేడ్-2 ఫార్మాసిస్ట్ 1.
- ఒప్పంద వ్యవధి: ఏడాది
- దరఖాస్తు ఫీజు: రూ.750
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 17
- ఎంపికైనవారి జాబితా విడుదల: జూలై 23
- వెబ్‌సైట్: kurnoolmedicalcollege.in

అర్హతల వివరాలు

- **నర్సులు:** జీఎన్ఎం కోర్సు లేదా బీఎస్సీ (నర్సింగ్), ఆంధ్రప్రదేశ్ నర్సింగ్ కౌన్సిల్ గుర్తింపు తప్పనిసరి.
- **ఫార్మాసిస్టులు:** డీఫార్మసీ / బీఫార్మసీ / ఎంఫార్మసీ ఉత్తీర్ణులై ఉండాలి. ఆంధ్రప్రదేశ్ ఫార్మసీ మెడికల్ కౌన్సిల్ గుర్తింపు ఉండాలి.
- మిగిలిన ఉద్యోగాల అర్హతలను ఆయా జిల్లాల వెబ్‌సైట్లలో చూడవచ్చు.

ఉద్యోగాలు

ప్రాజెక్ట్ ఇంజనీర్లు

సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ (సీ డ్యాక్) కింది ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ★ ఖాళీలు: **28**
- ★ ఉద్యోగాలు: ప్రాజెక్ట్ ఇంజనీర్లు 18, ప్రాజెక్ట్ అసోసియేట్లు 7, ప్రాజెక్ట్ మేనేజర్లు 3
- ★ అర్హత: బీఈ / బీటెక్ / ఎంసీఏ / తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులు అర్హులు.
- ★ ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
- ★ దరఖాస్తు ఫీజు: పురుషులకు రూ.500 మహిళలకు రూ.250
- ★ ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 18
- ★ వెబ్‌సైట్: www.cdac.in

కేంద్ర మంత్రిత్వ శాఖల్లో ఖాళీలు

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వివిధ మంత్రిత్వ శాఖల్లో ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ★ ఖాళీలు: **9**
- ★ ఉద్యోగాలు: అసిస్టెంట్ లైబ్రరీ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ 3, బీ గ్రేడ్ సైంటిస్టు 1, సీ గ్రేడ్ సైంటిస్టులు 3, రీసెర్చ్ ఆఫీసర్ 1, అసిస్టెంట్ సెక్రటరీ 1
- ★ అర్హత: జనరల్ డిగ్రీ / బిఈ / బీటెక్ / పీజీ ఉత్తీర్ణతతో పాటు అనుభవం ఉండాలి.
- ★ ఎంపిక: ఇంటర్వ్యూ / రిక్రూట్‌మెంట్ టెస్ట్ ద్వారా
- ★ ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 30
- ★ వెబ్‌సైట్: upsc.gov.in

ఎయిమ్స్‌లో ఆఫీసు సిబ్బంది

భువనేశ్వర్‌లోని ఆలిండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ ఒప్పంద ప్రాతిపదికన బోధన, బోధనేతర సిబ్బంది నియామకానికి దరఖాస్తులు కోరుతోంది.

- ★ ఖాళీలు: **16**
- ★ ఉద్యోగాలు: అసిస్టెంట్ ప్రొఫెసర్లు (ఎండోక్రైనాలజీ, నెఫ్రాలజీ) 2, అసిస్టెంట్ నర్సింగ్ సూపరింటెండెంట్ 10, బయోమెడికల్ ఇంజనీర్ 1, మెడికల్ ఫిజిసిస్ట్ 2, పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ 1
- ★ అర్హత: బీఎస్సీ (నర్సింగ్)/ బీఈ/ బీటెక్/ ఎంఎస్సీ/ పీజీ (ఎండీ/ ఎంఎస్) ఉత్తీర్ణులై ఉండాలి
- ★ ఎంపిక: షార్ట్‌లిస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
- ★ దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 31
- ★ వెబ్‌సైట్: aiimsbhubaneswar.nic.in

దిక్సూచి



సెక్యూరిటీస్ అండ్ ఎక్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా(సెబి) పార్లమెంట్ రూపొందించిన చట్టం ప్రకారం ఏర్పాటైన సంస్థ. సెక్యూరిటీస్ మార్కెట్ ప్రమోషన్, డెవలప్‌మెంట్ నుంచి నియంత్రణ వరకు అన్ని పనులనూ చూస్తుంది. మరోపక్క పెట్టుబడిదారుల ప్రయోజనాలనూ పరిరక్షిస్తుంది. సెబి ప్రస్తుతం వివిధ స్ట్రీముల్లో అసిస్టెంట్ మేనేజర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. నిర్దేశిత అర్హతలు, ఆసక్తి ఉన్న అభ్యర్థులు జూలై 31లోగా దరఖాస్తు చేసుకోవచ్చు.

సెబిలో అసిస్టెంట్ మేనేజర్లు

ఆఫీసర్ గ్రేడ్-ఎ(అసిస్టెంట్ మేనేజర్) పోస్టులు వివిధ స్ట్రీమ్‌ల పరిధిలో ఉన్నాయి.

జనరల్

80 పోస్టులు ఉన్నాయి. పోస్టు గ్రాడ్యుయేట్లు, లా/ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లు, సిఎ/ సిఎఫ్ఎ/ సిఎస్/ కాస్ట్ అకౌంటెంట్లు అర్హులు.

లీగల్

బ్యాక్‌లాగ్స్‌తో కలిపి 34 పోస్టులు ఉన్నాయి. లా డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.

ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ

22 పోస్టులు ఉన్నాయి. ఎలక్ట్రికల్/ ఎలక్ట్రానిక్స్/ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్/ ఐటి/ కంప్యూటర్ సైన్స్‌లో డిగ్రీ లేదా ఎంసిఎ లేదా పీజీ అర్హతతో ఐటి/ కంప్యూటర్స్ రంగంలో రెండేళ్ళ అనుభవం ఉండాలి.

ఇంజనీరింగ్

సివిల్ 1, ఎలక్ట్రికల్ 4 పోస్టులు ఉన్నాయి. సంబంధిత డిసిప్లిన్‌లో ఇంజనీరింగ్ డిగ్రీ ఉండాలి.

రీసెర్చ్

5 పోస్టులు ఉన్నాయి. స్టాటిస్టిక్స్/ ఎకనామిక్స్/ కామర్స్/ ఎకనామెట్రిక్స్‌లో పీజీ లేదా ఎంబిఎ ఫైనాన్స్ చేసి ఉండాలి.

అఫీషియల్ లాంగ్వేజ్

ఒక పోస్టు ఉంది. హిందీలో పీజీకి తోడు డిగ్రీలో ఇంగ్లీష్ ఒక సబ్జెక్టుగా చదివి ఉండాలి. లేదా సంస్కృతం/ ఎకనామిక్స్/ ఇంగ్లీష్/ కామర్స్‌లో పీజీకి తోడు డిగ్రీలో హిందీ ఒక సబ్జెక్టుగా చదివి ఉండాలి.

వయసు

ఈ ఏడాది ఫిబ్రవరి 29 నాటికి 30 సంవత్సరాలకు మించకూడదు 1990 మార్చి 1న లేదా ఆ తరవాత జన్మించి ఉండాలి.

ఎంపిక

రెండు దశల్లో ఆన్‌లైన్ ఎగ్జామినేషన్, ఇంటర్వ్యూ ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుంది. మొదటి దశలో రెండు పేపర్లు ఉంటాయి. అన్ని స్ట్రీమ్‌ల వారికి మొదటి పేపర్‌లో జనరల్ అవేర్‌నెస్, ఇంగ్లీష్ లాంగ్వేజ్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, రీజనింగ్ నుంచి 100 మార్కులకు మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు ఉంటాయి. కాలవ్యవధి ఒక గంట. రెండో పేపర్లో జనరల్ స్ట్రీమ్ అభ్యర్థులకు కామర్స్, అకౌంటెన్సీ, మేనేజ్‌మెంట్, ఫైనాన్స్, కాస్టింగ్, కంపెనీస్ యాక్ట్, ఎకనామిక్స్ నుంచి 100 మార్కులకు ప్రశ్నలు ఉంటాయి. కాలవ్యవధి 40 నిమిషాలు. రీసెర్చ్ టీమ్‌కు ఎకనామిక్స్, ఎకనోమెట్రిక్స్, కామర్స్, స్టాటిస్టిక్స్ నుంచి మిగిలిన వారికి తమ సబ్జెక్టు నుంచి ప్రశ్నలు ఉంటాయి.

రెండో దశలో అన్ని స్ట్రీమ్‌ల వారికి ఇంగ్లీష్‌లో డ్రాఫ్టింగ్ స్కిల్స్‌పై డిస్క్రిప్టివ్ టెస్ట్ 100 మార్కులకు ఉంటుంది. కాలవ్యవధి గంట. రెండో పేపర్ స్ట్రీమ్‌ల వారీగా మొదటి దశలో మాదిరిగానే ఉంటుంది. రెండో దశకు 85 శాతం, ఇంటర్వ్యూకి 15 శాతం వెయిటేజ్ ఇచ్చి నిగ్గుతేలుస్తారు. మొదటి దశకు తెలంగాణలో హైదరాబాద్, వరంగల్‌లో పరీక్ష కేంద్రాలు ఉన్నాయి. రెండో దశ పరీక్షకు ఒక్క హైదరాబాద్‌లో మాత్రమే పరీక్ష కేంద్రం ఉంది. పరీక్ష ఫీజు రూ.1000. ఎస్సీ, ఎస్టీ, వికలాంగ అభ్యర్థులు ఇంటిమేషన్ ఛార్జీల కింద రూ.100 చెల్లించాలి.

వెబ్‌సైట్: https://www.sebi.gov.in/sebiweb/other/careerdetail.jsp?careerId=147

రైల్వేలో మెడికల్ జాబ్స్

దక్షిణ మధ్య రైల్వే - సికింద్రాబాద్, సెంట్రల్ రైల్వే - నాగపూర్ డివిజన్లలో వైద్య సిబ్బంది నియామకానికి ఆయా రైల్వే బోర్డులు నోటిఫికేషన్లు విడుదల చేశాయి. మొత్తం 170 ఖాళీలు ఉన్నాయి. భారత రైల్వేల ఆధ్వర్యంలోని ప్రభుత్వాసుపత్రులు, వైద్య విభాగాల్లో పనిచేసి రిటైరైన ఉద్యోగులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. తాత్కాలిక ప్రాతిపదికన నియామకాలు చేపడతారు. ఎంపికైనవారు కొవిడ్ - 19 క్వారంటైన్, ఐసోలేషన్ వార్డులు, కోచ్‌ల్లో పని చేయాల్సి ఉంటుంది.

లాలాగూడ సెంట్రల్ ఆసుపత్రి

- **ఖాళీలు:** 110
- **ఉద్యోగాల వివరాలు:** స్పెషలిస్టు డాక్టర్లు 9 (జనరల్ మెడిసిన్ 3, పల్మనరీ మెడిసిన్ 3, అనెస్థీషియాలజిస్టులు 3), జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్లు 16, నర్సింగ్ సూపరింటెండెంట్లు 31, ల్యాబ్ అసిస్టెంట్లు 4, హాస్పిటల్ అటెండెంట్లు 50.
- **వయస్సు:** స్పెషలిస్టులు, మెడికల్ ఆఫీసర్లకు 54 ఏళ్లలోపు ఉండాలి. సూపరింటెండెంట్లకు 20 ఏళ్లు; ల్యాబ్ అసిస్టెంట్లు, అటెండెంట్లకు 18 ఏళ్ల నిండి 54 ఏళ్ల మించకూడదు.
- **దరఖాస్తుకు ఆఖరు తేదీ:** జూలై 15
- **వెబ్‌సైట్:** www.scr.indianrailways.gov.in

నాగపూర్ డివిజన్

- **ఖాళీలు:** 60
- **ఉద్యోగాలు:** స్పెషలిస్టులు (అనెస్తటిస్టులు 4, ఫిజీషియన్లు 4, ఇన్‌టెన్సివిస్టులు 4), జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్లు 36, మలేరియా ఇన్‌స్పెక్టర్లు 6, ఫార్మాసిస్టులు 6.
- **వయసు:** దరఖాస్తు నాటికి స్పెషలిస్టులు, మెడికల్ ఆఫీసర్లకు 53 నుంచి 65 ఏళ్ల మధ్య, మలేరియా ఇన్‌స్పెక్టర్‌కు 18 నుంచి 33 ఏళ్ల మధ్య, ఫార్మాసిస్టులకు 20 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి.
- **ఒప్పంద వ్యవధి:** మూడు నెలలు
- **ఈ మెయిల్ దరఖాస్తుకు ఆఖరు తేదీ:** జూలై 30
- **ఈ మెయిల్:** apoewngp@gmail.com
- **వెబ్‌సైట్:** cr.indianrailways.gov.in

అర్హతలు, వేతనం

- **స్పెషలిస్టు డాక్టర్లు:** సంబంధిత విభాగంలో పీజీ / పీజీ డిప్లొమా పూర్తయి ఉండాలి.
- **జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్లు:** ఎంబీబీఎస్‌తోపాటు మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా గుర్తింపు ఉండాలి.
- **మలేరియా ఇన్‌స్పెక్టర్:** కెమిస్ట్రీ ప్రధాన సబ్జెక్టుగా బీఎస్సీ
- **ఫార్మాసిస్టు:** బీ ఫార్మసీ డిగ్రీతోపాటు ఫార్మాసిస్టుగా గుర్తింపు.
- **నర్సింగ్ సూపరింటెండెంట్:** బీఎస్సీ (నర్సింగ్) లేదా మూడేళ్ల సర్టిఫికెట్ కోర్సు (జనరల్ నర్సింగ్, మిడ్‌వైఫరీ) పూర్తయి ఉండాలి.
- **ల్యాబ్ అసిస్టెంట్:** ఇంటర్‌తోపాటు డీఎంఎల్‌టీ
- **హాస్పిటల్ అటెండెంట్:** పదోతరగతితోపాటు ఐటీఐ కోర్సు పూర్తి చేసి ఉండాలి.

వేతనం: స్పెషలిస్టులకు రూ.95,000; మెడికల్ ఆఫీసర్లకు రూ.75,000; నర్సింగ్ సూపరింటెండెంట్లకు రూ.44,900; మలేరియా ఇన్‌స్పెక్టర్‌కు రూ.35,400; ఫార్మాసిస్టులకు రూ.29,200; ల్యాబ్ అసిస్టెంట్లకు రూ.21,700; అటెండెంట్లకు రూ.18,000.

సాక్షి భవిత
కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన
ఈ- మెయిల్ sakshieducation@gmail.com
స్వధ్యా వర్ధతే విద్య
(సోమవారం నుంచి శుక్రవారం వరకు)
గురువారం
16-7-2020

రైల్వే పరీక్షలు.. రాణించండిలా!

కరోనా కారణంగా రైల్వే పరీక్షలు వాయిదా పడటంతో ప్రిపరేషన్ కోసం అభ్యర్థులకు మరికొంత సమయం దక్కినట్లయింది. వాస్తవానికి రైల్వే పరీక్షలకు దరఖాస్తులు లక్షల సంఖ్యలో వస్తాయి. పోటీ ఎక్కువగా ఉంటుంది. కాబట్టి రైల్వే పరీక్షలకు హాజరుకావాలనుకునే వారు పక్కా ప్రణాళికతో సన్నద్ధమవ్వాలి. రైల్వే కొలువు లక్ష్యంగా పెట్టుకున్న అభ్యర్థులు ఆర్ఆర్‌బీ, ఎన్‌టీపీసీ, ఆర్ఆర్‌బీ గ్రూప్ డీ, ఆర్ఆర్‌బీ జూనియర్ ఇంజనీర్(జేఈ), ఏఎల్‌పీ పరీక్షల గురించి సమగ్ర అవగాహన పెంచుకోవాలి. ఆయా పరీక్షల్లో రాణించేందుకు ఎగ్జామ్ టిప్స్...



ఎగ్జామ్ టిప్స్

సిలబస్

రైల్వే పరీక్షల్లో సాధారణంగా క్వాంటిటేటివ్ అప్టిట్యూడ్, రీజనింగ్ ఎబిలిటీ, జనరల్ అవేర్‌నెస్, ఇంగ్లిష్ వంటి అంశాలు ఉంటాయి. ఆయా సబ్జెక్టుల సబ్ టాపిక్స్‌ను సైతం గుర్తించి ముఖ్యమైన వాటిపై ఎక్కువగా దృష్టిపెట్టి చదవాలి. అందుకోసం పాత ప్రశ్న పత్రాలు ఉపయోగపడతాయి.

టైం టేబుల్

ఏ పరీక్షకు ప్రిపేర్ కావాలనుకున్నా..ముందుగా టైమ్‌టేబుల్‌ను తయారు చేసుకోవాలి. దీనివల్ల ఎలాంటి ఆందోళన లేకుండా సమయానికి సిలబస్ పూర్తిచేసేందుకు వీలవుతుంది. ప్రిపరేషన్ కు సమయం కేటాయించినట్లే.. విశ్రాంతికి కొంత సమయం కేటాయించుకోవాలి. ప్రతి రోజూ కనీసం ఆరేడు గంటలు చదవాలి.

టైమ్ మేనేజ్‌మెంట్

పరీక్షలో మంచి మార్కులు సాధించాలంటే.. టైమ్ మేనేజ్‌మెంట్ చాలా అవసరం. ఎందుకంటే ప్రస్తుత మున్న పోటీని ఎదుర్కోవాలంటే.. కష్టపడి చదవడం కన్నా స్మార్ట్‌గా చదివితేనే విజయం సొంతమవుతుంది. సిలబస్‌ను వేగంగా అనుకున్న సమయంలో పూర్తి చేసేందుకు టైమ్ మేనేజ్‌మెంట్ దోహద పడుతుంది. క్రమశిక్షణతో కూడిన సమయ పాలన వల్ల అనేకసార్లు రివిజన్ చేయడానికి వీలవుతుంది.

సొంత నోట్స్

సిలబస్‌ను పూర్తిచేసేటప్పుడు తమకు తామే సొంత నోట్స్‌ను తయారుచేసుకోవాలి. పెద్ద పెద్ద విషయాలను గుర్తించుకోవడానికి ఒక చిన్న కథలాగ, కోడ్ రూపంలో సొంతంగా నోట్స్ రాసుకోవాలి. మర్చిపోతామని అనుకున్న కఠిన విషయాలను ఏదో ఒక కోడ్ రూపంలో తయారుచేసుకోవాలి.

పుస్తకాల ఎంపిక

- రైల్వే పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు ప్రామాణిక పుస్తకాలను ఎంచుకొని వాటినే పదే పదే చదవాలి.
- కరెంట్ అఫైర్స్ కోసం ప్రతిరోజూ తప్పకుండా వార్తాపత్రికలను, టీవీ చానళ్లలో చర్చలను అనుసరించాలి.
- పదో తరగతి వరకు ఉన్న ఎన్‌సీఈఆర్‌టీ పుస్తకాలన్నీ క్షుణ్ణంగా ప్రిపేర్ అవ్వాలి.
- వీలుంటే నెలవారీ కరెంట్ అఫైర్స్ మ్యాగజైన్‌లను చదవడం మేలు చేస్తుంది.

ప్రాక్టీస్ చేయాలి

మాక్‌టెస్ట్‌లను, గత ప్రశ్న పత్రాలను తప్పకుండా ప్రాక్టీస్ చేయాలి. ప్రశ్నలు పునరావృతమవుతుంటాయి. అందువల్ల గత పరీక్షా పత్రాలను ప్రాక్టీస్ చేయడం వల్ల పరీక్ష హాల్లో త్వరగా సమాధానాలు గుర్తించొచ్చు. అలాగే మోడల్ ప్రశ్నలను క్రమం తప్పకుండా సాధన చేస్తే విజయం దక్కించుకోవడం పెద్ద కష్టమేమీ కాదు. రైల్వేలో జాబ్ కొట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నపుడు దానిని సాధించడానికి పట్టుదలతో కృషిచేయాలి.

ఉద్యోగాలు

ఈసీఐఎల్‌లో విజిటింగ్ ఫ్యాకల్టీ పోస్టులు



హైదరాబాద్ ప్రధాన కేంద్రం గా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థ ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(ఈసీఐఎల్).. పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 10
- **పోస్టుల వివరాలు:** విజిటింగ్ ఫ్యాకల్టీ
- **విభాగాలు:** వీఎల్‌ఎస్ఐ డిజైన్, ఎంబెడెడ్ డిజైన్, జావా, ఆండ్రాయిడ్ క్లౌడ్ కంప్యూటింగ్ తదితరాలు.
- **అర్హత:** ఇంజనీరింగ్ డిగ్రీ/మాస్టర్స్ డిగ్రీ (కంప్యూటర్‌సైన్స్/ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్/ఎలక్ట్రికల్) ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** అకడెమిక్ అచీవ్‌మెంట్, అనుభవం, ఇంటర్వ్యూలో ప్రతిభ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 25.07.2020
- **వెబ్‌సైట్:** http://www.ecil.co.in/

సీ-డ్యాక్, మొహాలీలో ప్రాజెక్ట్ స్టాఫ్

భారత ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖకు చెందిన సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ కంప్యూటింగ్ (సీ-డ్యాక్).. ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 28
- **పోస్టుల వివరాలు:** ప్రాజెక్ట్ ఇంజనీర్-18, ప్రాజెక్ట్ అసోసియేట్-07, ప్రాజెక్ట్ మేనేజర్-03.
- **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో బీఈ/బీటెక్/ఎంసీఏ/తత్సమాన ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** రాత పరీక్ష/ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 18.07.2020
- **వెబ్‌సైట్:** https://cdac.in/

యూజీసీలో ఎస్ఎస్ఓ పోస్టులు



న్యూఢిల్లీలోని భారత ప్రభుత్వ మానవ వనరుల మంత్రిత్వ శాఖకు చెందిన యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యూజీసీ).. ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 11
- **పోస్టుల వివరాలు:** సీనియర్ స్టాటిస్టికల్ అసిస్టెంట్(ఎస్ఎస్ఏ)
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్/ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేది:** 17.08.2020
- **దరఖాస్తు హార్డ్‌కాపీలను పంపడానికి చివరి తేది:** 24.08.2020
- **వెబ్‌సైట్:** https://www.ugc.ac.in/

ఎన్‌సీఎల్‌లో 512 పోస్టులు

సింగ్రౌలీ(మధ్యప్రదేశ్)లోని భారత ప్రభుత్వ రంగ సంస్థ నార్తర్న్ కోల్ ఫీల్డ్స్ లిమిటెడ్(ఎన్‌సీఎల్).. ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 512
- **పోస్టుల వివరాలు:** అసిస్టెంట్ ఫోర్‌మెన్(ట్రెయినీ)-79, టెక్నీషియన్ (ట్రెయినీ): 433.
- **విభాగాలు:** ఎలక్ట్రానిక్స్ అండ్ టెలి కమ్యూనికేషన్, మెకానికల్, ఫిట్టర్,ఎలక్ట్రీషియన్, టర్నర్, వెల్డర్.
- **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టు/ట్రేడులో ఐటీఐ, డిప్లొమా(ఇంజనీరింగ్) ఉత్తీర్ణత ఉండాలి.
- **వయసు:** 18-30 ఏళ్ల మధ్య ఉండాలి.
- **ఎంపిక విధానం:** రాత పరీక్ష ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం:** 03.08.2020
- **దరఖాస్తులకు చివరి తేది:** 25.08.2020
- **వెబ్‌సైట్:** http://nclcil.in/

నాడాలో ఉద్యోగాలు

భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖకు చెందిన న్యూఢిల్లీలోని నేషనల్ యాంటీ డోపింగ్ ఏజెన్సీ(నాడా).. ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 11
- **పోస్టుల వివరాలు:** రీజనల్ కోఆర్డినేటర్, యంగ్ ప్రొఫెషనల్ టెక్నీషియన్,టెక్నికల్ ఆఫీసర్, ఎంటీఎస్.
- **అర్హత:** పోస్టును అనుసరించి పదో తరగతి, గ్రాడ్యుయేషన్, బీఎస్సీ(నర్సింగ్) / బీఫార్మసీ/ బీటెక్(బయోటెక్నాలజీ), సంబంధిత స్పెషలైజే షన్‌లో ఎండీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 23.07.2020
- **వెబ్‌సైట్:** https://www.nadaindia.org/

ఎన్‌టీపీసీలో 275 ఉద్యోగాలు

భారత ప్రభుత్వ రంగ సంస్థ నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్‌టీపీసీ).. ఇంజనీర్లు, అసిస్టెంట్ కెమిస్ట్ ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 275
- **పోస్టుల వివరాలు:** ఇంజనీర్-250,అసిస్టెంట్ కెమిస్ట్-25.
- **విభాగాలు:** ఎలక్ట్రికల్, మెకానికల్, ఎలక్ట్రానిక్స్, ఇన్స్ట్రుమెంటేషన్, కెమిస్ట్.
- **అర్హతలు:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో ఇంజనీరింగ్ డిగ్రీ, అసిస్టెంట్ కెమిస్ట్ పోస్టుల కోసం ఎంఎస్సీ(కెమిస్ట్రీ) ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** ఆన్‌లైన్ టెస్టు, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం:** 15.07.2020
- **దరఖాస్తులకు చివరి తేది:** 31.07.2020
- **వెబ్‌సైట్:** www.ntpccareers.net

ఎన్‌సీబీఎస్‌లో పోస్టులు

బెంగళూరులోని టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ (టీఐఎఫ్ఆర్)కు చెందిన నేషనల్ సెంటర్ ఫర్ బయోలాజికల్ సైన్సెస్(ఎన్‌సీబీఎస్).. వివిధ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 12
- **పోస్టుల వివరాలు:** అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, సైంటిఫిక్ ఆఫీసర్.
- **అర్హత:** పోస్టును అనుసరించి గ్రాడ్యుయేషన్, మాస్టర్స్ డిగ్రీ(లైఫ్ సైన్సెస్) ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్/ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 31.07.2020
- **వెబ్‌సైట్:** https://www.ncbs.res.in/

ఎన్‌ఈఆర్ఐఈలో ఉద్యోగాలు

ఉమ్‌యం(మేఘాలయ)లోని నార్త్ ఈస్ట్ రీజనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ (ఎన్‌ఈఆర్ఐఈ)... ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 10
- **పోస్టుల వివరాలు:** జూనియర్ ప్రాజెక్ట్ ఫెలో-06, కంప్యూటర్ టైపిస్ట్-03, టెక్నికల్ కోఆర్డినేటర్-01.
- **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో గ్రాడ్యుయేషన్, ఇంజనీరింగ్ డిగ్రీ, ఎంఏ/ఎంఎస్సీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** ఆన్‌లైన్ ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **ఇంటర్వ్యూ తేదీలు:** జులై 28,29,30
- **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 17.07.2020
- **వెబ్‌సైట్:** http://nerie.nic.in/

భారత ప్రభుత్వం
రోడ్డు రవాణా మరియు జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ
BHARATMALA ROAD TO PROSPERITY

Rc.No.B2/377/2019 — **ఐహిరంగ ప్రకటన** — **తేది:** 13-07-2020

జాతీయ రహదారుల చట్టము, 1956 (48/1956) సెక్షన్ 3ఐ (3) క్రింద కారి చేయబడినది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములోని కృష్ణాజిల్లా జాతీయ రహదారి నెం.65(పాత ఎన్‌హెచ్.9) ను 2-లైన్ల రోడ్డును 6-లైన్ల రోడ్డుగా అనగా (i) నందిగామ బైపాస్ కి.మీ.220.700 నుండి కి.మీ.226.600 వరకు (డిజైన్ వైజాగ్ కి.మీ.220.700 నుండి కి.మీ.227.480 వరకు) మరియు (ii) కంచికచర్ల బైపాస్ కి.మీ.238.200 నుండి కి.మీ.245.400 వరకు (డిజైన్ వైజాగ్ కి.మీ.238.200 నుండి కి.మీ.245.760 వరకు) సేవనల్ హైవే నెంబర్.65 under NHDP Phase-IV on EPC Mode" వరకు వున్న విభాగంలో 6-లైన్ల వెడల్పుతో రోడ్డు నిర్మించుట, మెయింటెనెన్స్, మేనేజ్‌మెంట్ మరియు ఆపరేషన్ నిమిత్తము దిగువ షెడ్యూల్ లో తెలిపిన భూములు, నిర్మాణాలు మరియు చెట్లు మొదలగు వాటిలో సహా భారత ప్రభుత్వము, ఉపరితల రవాణా, రాజ మార్గాల మంత్రిత్వశాఖ వారి ఉత్తర్వులు వీస్.ఒ.నెం.2095(ఇ), తేది:25-06-2020 ప్రకటించిన భారతదేశపు గెజిట్ ఎక్స్‌ట్రార్డినరీ నెం.1851, తేది:26-06-2020 పార్ట్-2, సెక్షన్-3, సబ్-సెక్షన్ 2 లో జాతీయ రహదారుల చట్టం 1956 (48/1956) సెక్షన్ 3డి(2) క్రింద భారత ప్రభుత్వానికి అన్ని విధాలుగా రుణ విముక్తమై భారభద్రమైనది.

అట్టి భూములతో సంభంధం, ఆసక్తి గల వ్యక్తులు తమ భూములకు చెందిన ఒరిజినల్ దాక్యుమెంట్లు, వాటి జిరాక్సు కాపీలు, పట్టాదారు పాస్ పుస్తకములు, బైటిల్ డీడ్స్ మరియు కబ్జాదములు ఏమైనా ఉన్నచో వాటి అవ్రూవ్ డ్ ప్లానులు, పన్ను అసెస్సెమెంట్ మరియు పన్ను రసీదులతో స్వయంగా గాని లేక ప్రతినిధి ద్వారా లేదా న్యాయవాది ద్వారా కాప్టిటెంట్ అథారిటీ ల్యాండ్ అక్విజిషన్ మరియు సబ్-కలెక్టర్, విజయవాడ, కృష్ణాజిల్లా వారి కార్యాలయములో క్రింది తెలిపిన తేదీలో వారి భూములతో తమ సంభందిత హక్కులను ప్రతిపాదించవలసినదిగా కోరడమైనది.

క్ర.సం.	జిల్లా పేరు	మండలం పేరు	గ్రామము పేరు	విచారణ జరుగు ప్రదేశం	తేది మరియు సమయం
1	కృష్ణాజిల్లా	నందిగామ	అంబారుపేట నందిగామ	సబ్-కలెక్టర్ ఆఫీస్, విజయవాడ	27/07/20 ఉ.11:00గం.లకు

షెడ్యూల్

క్ర.సం.	సర్వే నెంబర్	భూమి వివరము	భూమి వర్గీకరణ	విస్తీర్ణం హెక్టార్లలో	భూ యజమాని /ఆసక్తి గల వ్యక్తుల పేరు	పట్టాదారు(ప) అనుభవదారు(అ) లేదా (ప)&(అ)	నిర్మాణాల వివరాలు మరియు చెట్లు
రాష్ట్రం: ఆంధ్రప్రదేశ్							జిల్లా: కృష్ణాజిల్లా
మండలం: నందిగామ						(1) గ్రామము: అంబారుపేట	
1	2/4A2	ప్రైవేట్	పుంజ	0.0041	సత్యసాయి ఎస్టేట్స్, రిప్రసెంట్డ్ బై మేనేజింగ్ పార్టనర్ శ్రీ గొరిమేని రామలింగేశ్వరరావు, తండ్రి: సీతారామయ్య	(ప)&(అ)	
2	2/5B	ప్రైవేట్	పుంజ	0.0567	సత్యసాయి ఎస్టేట్స్, రిప్రసెంట్డ్ బై మేనేజింగ్ పార్టనర్ శ్రీ గొరిమేని రామలింగేశ్వరరావు, తండ్రి: సీతారామయ్య	(ప)&(అ)	(1)యూకలిప్టస్ అయిల్‌చెట్లు 28 Nos. (2)నిమ్మచెట్లు- 1 No. (3)టేకిన చెట్లు - 3Nos. (4)ప్రహరీగోడ (5) బోరుబావి
3	2/6B	ప్రైవేట్	పుంజ	0.0648	రోమన్ కేథలిక్ డయాసిస్ ఆఫ్ సై దెక్షన్ సొసైటీ హెడ్ క్వార్టర్	(ప)&(అ)	
4	2/9B	ప్రైవేట్	పుంజ	0.0283	సత్యసాయి ఎస్టేట్స్, రిప్రసెంట్డ్ బై మేనేజింగ్ పార్టనర్ శ్రీ గొరిమేని రామలింగేశ్వరరావు, తండ్రి: సీతారామయ్య	(ప)&(అ)	
5	3/1B	ప్రైవేట్	పుంజ	0.0567	సత్యసాయి ఎస్టేట్స్, రిప్రసెంట్డ్ బై మేనేజింగ్ పార్టనర్ శ్రీ గొరిమేని రామలింగేశ్వరరావు, తండ్రి: సీతారామయ్య	(ప)&(అ)	
6	4/2	ప్రైవేట్	పుంజ	0.0202	వెల్లంకొండ శ్రీనివాసరావు, తండ్రి: నారాయణరావు,వెల్లోంకొండ సాంబశివరావు, తండ్రి: నారాయణరావు, వెల్లంకొండ నాగేశ్వరరావు, తండ్రి: నారాయణరావు	(ప)&(అ)	
7	28/1B1	ప్రైవేట్	పుంజ	0.0526	నెలకుదిటి కాశీ విశ్వేశ్వరరావు, తండ్రి: తిరుపతయ్య, నెలకుదిటి నాగేశ్వరరావు తండ్రి: తిరుపతయ్య	(ప)&(అ)	
8	28/2B1	ప్రైవేట్	పుంజ	0.0688	యలమంచి సదాశివరావు, తండ్రి: వీరప్రతాప్ కుమార్, ఉప్పలపాటి వెంకటరమణ, తండ్రి: పరుచూలనాయుడు	(ప)&(అ)	
9	38/1B2A	ప్రైవేట్	పుంజ	0.0324	దేవాలయ భూములు	(ప)&(అ)	
మండలం: నందిగామ						(2) గ్రామము: నందిగామ	
1	430/1B1	ప్రైవేట్	పుంజ	0.0405	(1) కప్పి రవీంద్రబాబు, తండ్రి: వెంకటేశ్వర్లు (2) వెల్లంపూడి వెంకటేశ్వరరావు, తండ్రి: బలరామయ్య , (3) చల్లా వెంకటేశ్వరరావు, తండ్రి: చల్లా ఆనంద వాసుదేవ గుప్త (4) చల్లా వెంకట నరసయ్య, తండ్రి: చల్లా సీతారాము పురుషోత్తం	(ప)&(అ)	(1) ACC షెడ్ మరియు (2)మేజోర్‌భిల్డి
2	430/6B1	ప్రైవేట్	పుంజ	0.0162	సముద్రాల కృష్ణ కిరీటి, తండ్రి: వెంకటేశ్వరరావు మరియు సంక గౌరవమ్మ	(ప)&(అ)	
3	430/14B1	ప్రైవేట్	పుంజ	0.0162	బండా లక్ష్మయ్య, తండ్రి: అప్పల స్వామి	(ప)&(అ)	
4	430/15B2A	ప్రైవేట్	పుంజ	0.0121	కప్పి శ్రీనివాసరావు	(ప)&(అ)	దింత చెట్లు - 5 Nos.
5	430/16B2A	ప్రైవేట్	పుంజ	0.0121	దీవెళ్ళ త్రివ్వమ్మ మరియు నరసయ్య	(ప)&(అ)	
6	430/17B1	ప్రైవేట్	పుంజ	0.0122	బండ్ల మహాలక్ష్మమ్మ	(ప)&(అ)	
7	431/2A2	ప్రైవేట్	పుంజ	0.0122	రామిరెడ్డి విజయ లక్ష్మి	(ప)&(అ)	(1) వేప చెట్లు - 1No. (2)గానుగ చెట్లు - 1No.
8	431/3A2	ప్రైవేట్	పుంజ	0.0081	రామిరెడ్డి విజయ లక్ష్మి మరియు రావూరి రామ చంద్రారెడ్డి	(ప)&(అ)	
9	434/3D1	ప్రైవేట్	పుంజ	0.2024	చవడం నారాయణ, చవడం త్రీను మల్లెంపూడి జగదీశ్వరరావు, హనుమంతరావు మరియు ఇతరులు	(ప)&(అ)	(1) దింత చెట్లు -2Nos. (2) వేప చెట్లు - 2Nos.
10	436/1C1	ప్రైవేట్	పుంజ	0.0486	తాటి చిన్న సీతయ్య	(ప)&(అ)	
11	436/2C1	ప్రైవేట్	పుంజ	0.0365	నల్లకట్ల పద్మజ	(ప)&(అ)	
12	437/3A	ప్రైవేట్	పుంజ	0.0729	పల్లెలపాటి పిచ్చమ్మ, సిరివెళ్ల పిచ్చయ్య	(ప)&(అ)	(1) వేప చెట్లు - 4 Nos. (2) వెదురు చెట్లు - 4 Nos. (3) తాటి చెట్లు - 4Nos. (4) దింత చెట్లు - 1No.
13	442/1C1	ప్రైవేట్	పుంజ	0.0243	ఆలూరి సంగ మిత్ర మరియు ఆలూరి యశ్వంత్ మైనర్ గార్డియన్ తల్లి: సంగమిత్ర	(ప)&(అ)	
14	443/3A	ప్రైవేట్	పుంజ	0.0243	ఆలూరి సంగ మిత్ర మరియు ఆలూరి శ్రీనివాసరావు, ఆలూరి యశ్వంత్ మైనర్ గార్డియన్ తల్లి: సంగమిత్ర	(ప)&(అ)	
15	444/3A	ప్రైవేట్	పుంజ	0.0486	కోరిపాటి యోగానంద ప్రసాద్	(ప)&(అ)	
16	446/3A	ప్రైవేట్	పుంజ	0.0081	కొండపల్లి నాగేశ్వరరావు	(ప)&(అ)	
17	598/2A	ప్రైవేట్	పుంజ	0.0648	శేలప్రోలు లలిత, భర్త: లక్ష్మీనారాయణ మరియు శేలప్రోలు సాయి బాబు	(ప)&(అ)	1)కుబాబుల్‌తోట, (2)జమ్మి చెట్లు - 1 No.
18	640/1B1B	ప్రైవేట్	పుంజ	0.0486	కొంగర నరసింహారావు, తండ్రి: పెరుమాళ్లయ్య మరియు కొంగర అనంతయ్య, తండ్రి: పెరుమాళ్లయ్య	(ప)&(అ)	వేప చెట్లు - 6 Nos.
19	640/3A2	ప్రైవేట్	పుంజ	0.0526	వడ్డమూడి శ్రీనివాసరావు, తండ్రి: సుబ్బారావు, బత్తిన అరుణ కిషోర్, తండ్రి: సాంబశివరావు, గౌతమ్ మోడల్ స్కూల్, సుగుణ శేఖరరావు మరియు ఇతరులు	(ప)&(అ)	
					వాసిరెడ్డి ఫణి కుమార్	(ప)&(అ)	ACC షెడ్ (1) టేకు చెట్లు - 7Nos. (2) వేప చెట్లు - 1 No.
20	641/4A1B	ప్రైవేట్	పుంజ	0.0850	అక్కయ్య చౌదరి మరియు ఇతరులు	(ప)&(అ)	
21	641/4C1B	ప్రైవేట్	పుంజ	0.0122	ఈవూరి సురేష్, తండ్రి: వెంకట రామయ్య, గిండుపల్లి అనంతరాములు	(ప)&(అ)	
22	645/3A2	ప్రైవేట్	పుంజ	0.0365	పోపూరి సుబ్బయ్య, పోపూరి రామ కోటేశ్వరరావు, శివరామకృష్ణ	(ప)&(అ)	
23		ప్రైవేట్	పుంజ	0.0062	ఐలపోగు సర్వేశ్వరరావు, తండ్రి: లజారు	(ప)&(అ)	
24	646/1C1B	ప్రైవేట్	పుంజ	0.0141	మొహమ్మద్ బడెమియా, తండ్రి: నాగూర్ వీరా	(ప)&(అ)	
25	684/1B	ప్రైవేట్	పుంజ	0.0041	కొంగర అనంతయ్య, తండ్రి: పెరుమాళ్లయ్య కొంగర నరసింహారావు, తండ్రి: పెరుమాళ్లయ్య	(ప)&(అ)	
26	684/2A2	ప్రైవేట్	పుంజ	0.0122	కోవెలమూడి వెంకట నారాయణ	(ప)&(అ)	
27	684/2C2	ప్రైవేట్	పుంజ	0.0243	కోవెలమూడి వెంకట నారాయణ	(ప)&(అ)	
28	684/4B1	ప్రైవేట్	పుంజ	0.0203	కొంగర అనంతయ్య,తండ్రి: పెరుమాళ్లయ్య, కొంగర నరసింహారావు, తండ్రి: పెరుమాళ్లయ్య	(ప)&(అ)	
29	694/1A1B	ప్రైవేట్	పుంజ	0.0203	కొమరగిరి రామ్మోహనరావు	(ప)&(అ)	
30	694/1B3B	ప్రైవేట్	పుంజ	0.1012	రావెళ్ళ రామ్మోహన్ రావు, తండ్రి: వెంకటేశ్వరరావు, మారం అమరయ్య, తండ్రి: సుబ్బయ్య, కందుల మల్లికార్జునరావు, తండ్రి: రామయ్య	(ప)&(అ)	
31	695/1B	ప్రైవేట్	పుంజ	0.0122	కోవెలమూడి వెంకట నారాయణ, కిలారు ప్రసాద్	(ప)&(అ)	
32	695/3A	ప్రైవేట్	పుంజ	0.0607	కోవెలమూడి వెంకట నారాయణ, మన్నెం సాయి ప్రసాద్, మన్నెం శ్రీనివాసరావు, కోమటి రవి కుమార్	(ప)&(అ)	
33	696/1B	ప్రైవేట్	పుంజ	0.0162	మన్నెం వేణు గోపాల్, మన్నెం శ్రీనివాసరావు,	(ప)&(అ)	
34	697/1B	ప్రైవేట్	పుంజ	0.0040	కొంగర అనంతయ్య, తండ్రి: తిరుమలయ్య	(ప)&(అ)	
35	697/2A2	ప్రైవేట్	పుంజ	0.0243	కొయ్య మాధవీ లత, భర్త: శ్రీనివాసరావు చింతా శ్రీదేవి, భర్త: వెంకటేశ్వరరావు, పటాపంచల రామారావు, తండ్రి: అప్పారావు, కోవెలమూడి వెంకట నారాయణ	(ప)&(అ)	
36	697/5A2	ప్రైవేట్	పుంజ	0.0202	కొంగర అనంతయ్య,తండ్రి: పెరుమాళ్లయ్య, కొంగర నరసింహారావు, తండ్రి: పెరుమాళ్లయ్య	(ప)&(అ)	
37	697/6B2	ప్రైవేట్	పుంజ	0.0243	బొల్లా నాగమ్మ, కోవెలమూడి వెంకట నారాయణ	(ప)&(అ)	
38	706/1C1B	ప్రైవేట్	పుంజ	0.0081	మండవ రామకృష్ణ, మండవ వెంకట లక్ష్మి షేక్ సయ్యద్ అలీ	(ప)&(అ)	
39	706/1C1C	ప్రైవేట్	పుంజ	0.0243	మండవ రామకృష్ణ, మండవ వెంకట లక్ష్మి షేక్ సయ్యద్ అలీ	(ప)&(అ)	
40	710/1B	ప్రైవేట్	పుంజ	0.0121	గుంటూరు వెంకట గోపాల కృష్ణ మూర్తి, గుంటూరు వెంకటప్పయ్య, గుంటూరు వరలక్ష్మి, షేక్ ఖలీమున్నిసా	(ప)&(అ)	
41	711/4A2A	ప్రైవేట్	పుంజ	0.1336	యడవల్లి వెంకట నరసింహ మూర్తి	(ప)&(అ)	
42	715/1A2	ప్రైవేట్	పుంజ	0.0162	కొమ్మినేని హనుమంతరావు, నూకవరపు వరలక్ష్మి, గుంటుపల్లి గోపాలరావు, తండ్రి: కోటేశ్వరరావు, వెనిగళ్ల రాజేంద్ర ప్రసాద్, తండ్రి: జగన్ మోహన్ రావు	(ప)&(అ)	
43	716/4A2	ప్రైవేట్	పుంజ	0.0729	ప్రైవేట్ రోడ్డు, నార్నే పూర్ణచంద్రరావు వెనిగళ్ల రాజేంద్రప్రసాద్, గుంటుపల్లి గోపాలరావు, చిరుమామిళ్ళ సత్యవతి, మరియు ప్లాట్లు	(ప)&(అ)	
44	818/1A2A	ప్రైవేట్	పుంజ	0.0040	గోనెల వెంకటేశ్వర్లు మరియు ఇతరులు	(ప)&(అ)	
45	818/1B2A	ప్రైవేట్	పుంజ	0.0012	తాటి నరసయ్య	(ప)&(అ)	
46	819/1B	ప్రైవేట్	పుంజ	0.0567	చిరుమామిళ్ళ కృష్ణమూర్తి , మేడికొండ చిన హనుమయ్య,	(ప)&(అ)	
					కొంగర మోహన మూర్తి, తండ్రి కృష్ణ మూర్తి	(ప)&(అ)	RCCబిల్డింగ్
47	820/1A2	ప్రైవేట్	పుంజ	0.1296	చిరుమామిళ్ళ భుజంగరావు, తండ్

ఉద్యోగాలు

నెల్లూరు ఎన్‌సీడీలో వైద్య సిబ్బంది

నెల్లూరు వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలోని ఎన్‌సీడీ విభాగంలో ఒప్పంద ప్రాతిపదికన మెడికల్ ఉద్యోగాల భర్తీకి ప్రకటన వెలువడింది.

- ఖాళీలు: 19
- ఉద్యోగాలు: ఎపిడిమియాలజిస్టు 1, స్టాఫ్ నర్సులు 3, ఫిజీషియన్ 1, స్పెషలిస్టులు 3, మెడికల్ ఆఫీసర్లు 2, ల్యాబ్ టెక్నీషియన్ 1, డెంటల్ హైజెనిస్టులు 8.
- అర్హత: ఎపిడిమియాలజిస్టుకు ఎంబీబీఎస్‌తోపాటు పీజీ (పబ్లిక్ హెల్త్) చేసి ఉండాలి. లేదా ప్రివెంటివ్ సోషల్ మెడిసిన్, కమ్యూనిటీ మెడిసిన్, కమ్యూనిటీ హెల్త్ అడ్మినిస్ట్రేషన్ విభాగాల్లో ఎండీ / డీఎన్‌బీ ఉత్తీర్ణత లేదా ఎంబీఏ (హెల్త్‌కేర్ అడ్మినిస్ట్రేషన్)తో మూడేళ్ల అనుభవం ఉండాలి. నర్సులకు జీఎన్ఎం కోర్సుతో రెండేళ్ల అనుభవం, ఫిజీషియన్‌కు ఎంబీబీఎస్‌తో అయిదేళ్ల అనుభవం అవసరం. స్పెషలిస్టులకు ఎండీ (జనరల్ మెడిసిన్ / కార్డియాలజీ / అంకాలజీ), టెక్నీషియన్లకు డీఎంఎల్‌టీ కోర్సు, డెంటల్ హైజెనిస్టుకు డిప్లొమా (డెంటల్ టెక్నీషియన్) కోర్సు చేసి ఉండాలి. మెడికల్ ఆఫీసర్‌కు ఎంబీబీఎస్ ఉత్తీర్ణతతో పాటు మూడేళ్ల అనుభవం ఉండాలి.
- ఎంపిక: అర్హత, అనుభవం ఆధారంగా
- ఒప్పంద వ్యవధి: ఏడాది
- దరఖాస్తు ఫీజు: రూ.300
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 22
- మెరిట్ జాబితా విడుదల: జూలై 29
- వెబ్‌సైట్: spsrnellore.ap.gov.in



ఎస్వీ మెడికల్ కాలేజ్‌లో ఖాళీలు

తిరుపతిలోని శ్రీ వేంకటేశ్వరా మెడికల్ కాలేజీలో నేషనల్ వైరల్ హెపటైటిస్ కంట్రోల్ ప్రోగ్రామ్ కోసం కింది ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతున్నారు.

- ఖాళీలు: 2
- ఉద్యోగాలు: టెక్నికల్ ఆఫీసర్, ల్యాబ్ టెక్నీషియన్
- అర్హత: టెక్నికల్ ఆఫీసర్‌కు ఎంఎస్సీ (మెడికల్ మైక్రోబయాలజీ)ఉత్తీర్ణతతోపాటు క్లినికల్ లేబొరేటరీ సర్వీసులో ఏడాది అనుభవం ఉండాలి. ల్యాబ్ టెక్నీషియన్‌కు డీఎంఎల్‌టీ కోర్సు చేసి ఉండాలి.
- వేతనం: ఆఫీసర్‌కు రూ.25,000 టెక్నీషియన్‌కు రూ.15,000
- ఎంపిక: సెలెక్షన్ కమిటీ నిర్ణయం ప్రకారం
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 20
- వెబ్‌సైట్: chittoor.ap.gov.in

అనంతపురం జిల్లా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో మెడికల్ పోస్టుల భర్తీకి రాష్ట్ర వైద్య శాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాల ఆధ్వర్యంలో నియామకాలు ఉంటాయి. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ పద్ధతిని అనుసరిస్తారు. సెలెక్షన్ కమిటీ నిర్ణయమే ప్రామాణికం.

అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో పారామెడికల్ కొలువులు



ఖాళీల వివరాలు

మొత్తం 183 ఖాళీలను ప్రకటించారు. వీటిలో స్టాఫ్ నర్సులు 108, సీనియర్ అసిస్టెంట్లు 2, స్టోర్ కీపర్ కం క్లర్కులు 5, జూనియర్ అసిస్టెంట్లు 4, డేటా ఎంట్రీ ఆపరేటర్లు 5, టెలిఫోన్ ఆపరేటర్లు 3, రిసెప్షనిస్టులు 3, ఓటీ టెక్నీషియన్లు 6, ల్యాబ్ టెక్నీషియన్లు 5, ల్యాబ్ అటెండెంట్లు 3, రేడియోగ్రాఫర్లు 3, మెడికో సోషల్ వర్కర్లు 2, ఫార్మాసిస్టులు 3, మెడికల్ రికార్డ్స్ ఆఫీసర్ 1, మెడికల్ రికార్డ్ టెక్నీషియన్లు 2, అటెండర్లు 4, మేల్ నర్సింగ్ ఆర్డర్లీలు 10, ఫీమేల్ నర్సింగ్ ఆర్డర్లీలు 10, స్ట్రెచర్ బేరర్లు 4.

వేతనం

- మెడికల్ రికార్డ్స్ ఆఫీసర్‌కు రూ.40,625
- మెడికో సోషల్ వర్కర్లు, స్టాఫ్ నర్సులకు రూ.34,000
- మెడికల్ రికార్డ్ టెక్నీషియన్లు, రేడియోగ్రాఫర్లకు రూ.30,660
- సీనియర్ అసిస్టెంట్లు, స్టోర్ కీపర్లకు రూ.30,600
- ఫార్మాసిస్టులు, ల్యాబ్ టెక్నీషియన్లకు రూ.28,000
- రిసెప్షనిస్టులు, ఓటీ టెక్నీషియన్లు, ల్యాబ్ అటెండెంట్లు, జూనియర్ అసిస్టెంట్లకు రూ.22,387
- డేటా ఎంట్రీ ఆపరేటర్లకు రూ.17,000
- టెలిఫోన్ ఆపరేటర్లకు రూ.15,000

అర్హతల వివరాలు

- అటెండర్లు, స్ట్రెచర్ బేరర్లకు పదోతరగతి ఉత్తీర్ణత.
- ఎంఎన్ఓలు, ఎఫ్ఎన్ఓలకు పదోతరగతితోపాటు ఫస్ట్ ఎయిడ్ సర్టిఫికెట్.
- మెడికల్ రికార్డ్ టెక్నీషియన్లకు ఇంటర్‌తోపాటు టైప్ లోయర్ సర్టిఫికెట్, వేలూరు క్రిస్టియన్ మెడికల్ కాలేజీలో మూడు నెలల ట్రైనింగ్, ఆర్నెల్ల అనుభవం.
- మెడికల్ రికార్డ్స్ ఆఫీసర్‌కు ఏదైనా డిగ్రీ. టైపు లోయర్, ఆర్నెల్ల అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం.
- మెడికో సోషల్ వర్కర్లకు ఏదైనా డిగ్రీతోపాటు డిప్లొమా (మెడికో సోషల్ వర్క్) ఉత్తీర్ణత.
- ఫార్మాసిస్టులకు డీఫార్మసీ / బీఫార్మసీతోపాటు ఏపీ ఫార్మసీ కౌన్సిల్ గుర్తింపు.
- రేడియోగ్రాఫర్లకు రేడియోగ్రాఫిక్ అసిస్టెంట్ విభాగంలో డిప్లొమా / సర్టిఫికెట్ కోర్సు.
- ల్యాబ్ అటెండెంట్లకు పదోతరగతి ఉత్తీర్ణతతోపాటు ఒకేషనల్ ఎంఎల్‌టీ సర్టిఫికెట్.
- ల్యాబ్ టెక్నీషియన్లకు ఇంటర్‌తోపాటు డీఎంఎల్‌టీ కోర్సు.
- డేటా ఎంట్రీ ఆపరేటర్లు, రిసెప్షనిస్టులకు ఏదైనా డిగ్రీతోపాటు పీజీడీసీఏ కోర్సు.
- టెలిఫోన్ ఆపరేటర్లకు ఇంటర్‌తోపాటు టెలిఫోన్ డిపార్టుమెంటువారి గుర్తింపు సర్టిఫికెట్.
- స్టోర్ కీపర్లు, సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లకు డిగ్రీతోపాటు ఎంఎస్ ఆఫీస్ కోర్సు.
- నర్సులకు జీఎన్ఎం డిప్లొమా లేదా బీఎస్సీ (నర్సింగ్), జనరల్ నర్సింగ్ మిడ్‌వైఫరీ కౌన్సిల్ గుర్తింపు.

ముఖ్య సమాచారం

- దరఖాస్తు ఫీజు: రూ.200
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 31
- చిరునామా: ప్రిన్సిపాల్, ప్రభుత్వ వైద్య కళాశాల, అనంతపురం.
- వెబ్‌సైట్: ananthapuramu.ap.gov.in

ఉద్యోగ వార్తలు

టిఎంసిలో జాబ్స్

టాటా మెమోరియల్ సెంటర్‌కి చెందిన గువహటి (అసోం)లోని డాక్టర్ భువనేశ్వర్ బరూహా కాన్సర్ ఇన్‌స్టిట్యూట్ ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **ఖాళీలు:** 106
- **పోస్టులు:** అసిస్టెంట్ ప్రొఫెసర్, మెడికల్ ఫిజిసిస్ట్, సైంటిఫిక్ ఆఫీసర్, సైంటిఫిక్ అసిస్టెంట్, ఫార్మసిస్ట్, అసిస్టెంట్ డైటీషియన్, నర్సులు.
- **దరఖాస్తులకు చివరి తేదీ:** జూలై 24
- **వెబ్‌సైట్:** https://tmc.gov.in/index.php/en/

ఎన్‌సిబిఎంలో ప్రవేశాలు

నేషనల్ కౌన్సిల్ ఫర్ సిమెంట్ అండ్ బిల్డింగ్ మెటీరియల్స్ (ఎన్‌సిబిఎం)లో కింది ప్రోగ్రామ్‌లో ప్రవేశాలకు ప్రకటన విడుదలైంది.

- **పోస్టులు:** పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా (సిమెంట్ టెక్నాలజీ)
- **అర్హతలు:** ఎమ్మెస్సీ (కెమిస్ట్రీ)/ బీఇ/బీటెక్ (కెమికల్ ఇంజనీరింగ్/ సిమెంట్ టెక్నాలజీ) ఉత్తీర్ణత.
- **ఎంపిక:** అకడమిక్ అగ్రిగేట్ స్క్రీనింగ్, ఆన్‌లైన్ ఇంటర్వ్యూ ద్వారా. ◆**దరఖాస్తు:** ఆఫ్‌లైన్/ ఈమెయిల్
- **దరఖాస్తుకు చివరితేదీ:** జూలై 19
- **వెబ్‌సైట్:** https://www.ncbindia.com

హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్

హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్‌కి చెందిన రాజస్థాన్‌లోని ఖేత్రి కాపర్ కాంప్లెక్స్ కింది అప్రెంటిస్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. ◆ **ట్రేడ్ అప్రెంటిస్**

- **ఖాళీలు:** 290
- **ట్రేడులు:** బ్లాస్టర్, మేట్, డీజిల్, ఫిట్టర్, టర్నర్, వెల్డర్, ఎలక్ట్రీషియన్, ఎలక్ట్రానిక్స్ మెకానిక్, డ్రాఫ్ట్స్‌మన్, కంప్యూటర్ ఆపరేటర్ అండ్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్.
- **ఎంపిక:** ఐటిఐ, పదో తరగతిలో సాధించిన మార్కుల ఆధారంగా. ◆**దరఖాస్తుకు చివరితేదీ:** జూలై 25
- **వెబ్‌సైట్:** https://www.hindustancopper.com/

ఎన్టీపీసీలో 275 పోస్టులు

ఎన్టీపీసీ(నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్) లిమిటెడ్ మనదేశంలో విద్యుదుత్పత్తిలో కీలక పాత్ర పోషిస్తున్న సంస్థ. 2032 నాటికి 130 గిగావాట్ల సామర్థ్యం కలిగి ఉండాలన్న లక్ష్యంతో కృషి చేస్తోంది. ప్రస్తుతం ఈ సంస్థ అనుభవం కలిగిన 250 ఇంజనీర్లు, 25 అసిస్టెంట్ కెమిస్ట్ పోస్టులకు నోటిఫికేషన్ వెలువరించింది. జూలై 31లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.



ఎలక్ట్రికల్ ఇంజనీర్



75 పోస్టులు ఉన్నాయి. ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ అండ్ కంట్రోల్/ పవర్ సిస్టమ్స్ అండ్ హైఓల్టేజ్/ పవర్ ఎలక్ట్రానిక్స్/ పవర్ ఇంజనీరింగ్‌లో డిగ్రీ ఉండాలి.

అసిస్టెంట్ కెమిస్ట్

25 పోస్టులు ఉన్నాయి. కెమిస్ట్రీలో పీజీ ఉత్తీర్ణులై ఉండాలి.

ఎలక్ట్రానిక్స్ ఇంజనీర్



30 పోస్టులు ఉన్నాయి. ఎలక్ట్రానిక్స్/ ఎలక్ట్రానిక్స్ అండ్ టెలికమ్యూనికేషన్/ ఎలక్ట్రానిక్స్ అండ్ పవర్/ పవర్ ఎలక్ట్రానిక్స్/ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్/ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్‌లో డిగ్రీ ఉండాలి.

మెకానికల్ ఇంజనీర్



115 పోస్టులు ఉన్నాయి. మెకానికల్/ ప్రొడక్షన్/ ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్/ ప్రొడక్షన్ అండ్ ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్/ థర్మల్/ మెకానికల్ అండ్ ఆటోమేషన్/ పవర్ ఇంజనీరింగ్‌లో డిగ్రీ ఉండాలి.

ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజనీర్



30 పోస్టులు ఉన్నాయి. ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ అండ్ కంట్రోల్/ ఎలక్ట్రానిక్స్ ఇన్‌స్ట్రుమెంటేషన్ అండ్ కంట్రోల్ ఇంజనీరింగ్‌లో డిగ్రీ ఉండాలి.

వయసు - అనుభవం

అభ్యర్థుల గరిష్ఠ వయసు 30 సంవత్సరాలకు రిజర్వుడు వర్గాలకు సడలింపు ఉంటుంది. అభ్యర్థులకు విద్యుదుత్పత్తి, గ్యాస్ తత్సంబంధ రంగాల్లో కనీసం మూడేళ్ళ పాటు ఎగ్జిక్యూటివ్ హోదాలో అనుభవం ఉండాలి. శిక్షణ కాలాన్ని అనుభవంగా పరిగణించగలరని గమనించాలి. ఇంజనీర్ పోస్టులకు రూ.50,000, అసిస్టెంట్ కెమిస్ట్ పోస్టుకు రూ.40,000 ఆరంభ బేసిక్ పే ఉంటుంది.

ఎంపిక

ఇంటర్వ్యూ ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుంది. అయితే దరఖాస్తు చేసుకున్న వారి సంఖ్య ఎక్కువగా ఉన్న పక్షంలో ఆన్‌లైన్ స్క్రీనింగ్ టెస్ట్ తదితరాలు ఉంటాయి. అలాంటప్పుడు టెస్ట్‌కు 85 శాతం, ఇంటర్వ్యూకి 15 శాతం వెయిటేజ్ ఇచ్చి మెరిట్ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక జరుపుతారు.

సమాచారం

ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. పరీక్ష ఫీజు రూ.300. ఎస్సీ, ఎస్టీ, వికలాంగ అభ్యర్థులు, మాజీ సైనికులను పరీక్ష ఫీజు నుంచి మినహాయించారు.

వెబ్‌సైట్: http://open.ntpccareers.net/2020_ShiftEngrRec/index_files/Employment%20News%20Ad%20English.pdf, www.ntpccareers.net

ప్రభుత్వ ఆసుపత్రుల్లో 296 మెడికల్ పోస్టులు

కొవిడ్ పరిస్థితుల కారణంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెడికల్ సిబ్బంది అవసరం ఏర్పడుతోంది. దీనితో రాష్ట్ర వైద్య శాఖలో నియామకాలు కొనసాగుతున్నాయి. కృష్ణా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సహా కర్నూలు, అనంతపురం వీవీపీ ఆసుపత్రుల్లో ఖాళీల భర్తీకి నోటిఫికేషన్లు వెలువడ్డాయి. చిత్తూరులోని డ్రగ్ డీఅడిక్షన్ సెంటర్లలో కూడా నియామకాలు చేపడుతున్నారు. మొత్తం 296 ఖాళీలు ఉన్నాయి. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో, సెలెక్షన్ కమిటీ నిర్ణయం ప్రకారం ఎంపిక ఉంటుంది. అభ్యర్థుల ప్రతిభ, అనుభవానికి ప్రాధాన్యం ఇస్తారు.



విజయవాడ ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి

- మొత్తం 161 ఖాళీలను ప్రకటించారు. వీటిలో స్టాఫ్ నర్సులు 150, ల్యాబ్ టెక్నీషియన్లు 2, చైల్డ్ సైకాలజిస్టు 1, రేడియోగ్రాఫర్లు 2, థియేటర్ అసిస్టెంట్లు 6
- దరఖాస్తు ఫీజు: రూ.200
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 25
- దరఖాస్తుల స్క్రీనింగ్: ఆగస్టు 1 వరకు
- ఫైనల్ మెరిట్ జాబితా విడుదల: ఆగస్టు 10
- ధృవ పత్రాల పరిశీలన: ఆగస్టు 15
- చిరునామా: సూపరింటెండెంటు, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, విజయవాడ, కృష్ణా జిల్లా.
- వెబ్‌సైట్:

చిత్తూరు డ్రగ్ డీఅడిక్షన్ సెంటర్

- చిత్తూరు జిల్లా ఆసుపత్రి ఆధ్వర్యంలోని ఆల్కహాల్ అండ్ డ్రగ్ డీఅడిక్షన్ సెంటర్‌లో 9 ఖాళీలను ప్రకటించారు. వీటిలో సైకియాట్రిస్టు 1, నర్సులు 2, కౌన్సిలర్లు 3, డేటా ఎంట్రీ ఆపరేటరు 1, వార్డు బోయ్‌లు 2.
- దరఖాస్తు ఫీజు: రూ.300
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 21
- చిరునామా: మెడికల్ సూపరింటెండెంటు, జిల్లా ఆసుపత్రి, చిత్తూరు
- వెబ్‌సైట్:



మదనపల్లి ఆల్కహాల్ & డ్రగ్ డీఅడిక్షన్ సెంటర్

- మొత్తం 9 ఖాళీలను ప్రకటించారు. వీటిలో సైకియాట్రిస్టు 1, నర్సులు 2, కౌన్సిలర్లు 3, డేటా ఎంట్రీ ఆపరేటరు 1, వార్డు బోయ్‌లు 2
- దరఖాస్తు ఫీజు: రూ.300
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 22
- చిరునామా: మెడికల్ సూపరింటెండెంటు, జిల్లా ఆసుపత్రి, మదనపల్లి.
- వెబ్‌సైట్:

అనంతపురం - వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులు

- మొత్తం 69 ఖాళీలను ప్రకటించారు. వీటిలో థియేటర్ అసిస్టెంట్లు 9, నర్సింగ్ ఆర్డర్లీలు 41, డేటా ఎంట్రీ ఆపరేటర్లు 19
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 31
- చిరునామా: డా. యన్. రమేష్ నాథ్, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి కార్యాలయం, గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రి కాంపౌండ్, అనంతపురం.
- వెబ్‌సైట్:

కర్నూలు - వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులు

- మొత్తం 48 ఖాళీలు ప్రకటించారు. వీటిలో థియేటర్ అసిస్టెంట్లు 2, రేడియోగ్రాఫరు 1, నర్సింగ్ ఆర్డర్లీలు 24, డేటా ఎంట్రీ ఆపరేటర్లు 21
- దరఖాస్తు ఫీజు: రూ.300
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 22
- చిరునామా: జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి కార్యాలయం, ఏపీవీవీపీ, నంద్యాల, కర్నూలు జిల్లా
- వెబ్‌సైట్:

అర్హతల వివరాలు

- **సైకియాట్రిస్టు:** సైకియాట్రీలో పీజీ, అడిక్షన్ మెడిసిన్‌లో ట్రైనింగ్ సర్టిఫికెట్, ఎంసీఐ గుర్తింపు.
- **చైల్డ్ సైకాలజిస్టు:** పీజీ(సైకాలజీ)తోపాటు పీజీ డిప్లొమా (చైల్డ్ సైకాలజీ అండ్ ఫ్యామిలీ రిలేషన్స్) ఉత్తీర్ణత.
- **నర్సు:** ఇంటర్‌తోపాటు డిప్లొమా (జీఎన్ఎం) లేదా నర్సింగ్‌లో డిగ్రీ / పీజీ, ఏపీ నర్సింగ్ కౌన్సిల్ గుర్తింపు, కంప్యూటర్ పరిజ్ఞానం.



- **రేడియోగ్రాఫరు:** ఫిజిక్స్ ప్రధాన సబ్జెక్టుగా డిగ్రీ / పీజీ సహా సీఆర్ఏ పరీక్ష ఉత్తీర్ణత, పారామెడికల్ బోర్డు గుర్తింపు.
- **నర్సింగ్ ఆర్డర్లీ:** పదోతరగతి ఉత్తీర్ణత, ఫస్ట్ ఎయిడ్ సర్టిఫికెట్.
- **డేటా ఎంట్రీ ఆపరేటరు:** ఏదైనా డిగ్రీ, పీజీడీసీఏ కోర్సు ఉత్తీర్ణత.
- **కౌన్సిలరు:** ఏదైనా డిగ్రీ, ఎన్ఐఎస్‌డీ వారి మూడు నెలల డీ అడిక్షన్ కౌన్సిలింగ్ ట్రైనింగ్ కోర్సు ఉత్తీర్ణత, ఇంగ్లీషు సహా ప్రాంతీయ భాషలో
- **వార్డ్ బోయ్:** ఎనిమిదో తరగతి ఉత్తీర్ణత, ఎన్ఐఎస్‌డీ ట్రైనింగు.

మిగిలిన ఉద్యోగాల అర్హతలను ఆయా జిల్లాల వెబ్‌సైట్లలో చూడవచ్చు.

గిరిజన గురుకులంలో 58 ఔట్‌సోర్సింగ్ స్టాఫ్

అయిదో తరగతి నుంచి డిగ్రీ వరకు వివిధ స్థాయుల్లో 180 వరకు విద్యా సంస్థలను నిర్వహిస్తున్న సంస్థ తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ(గురుకులం). ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన 58 పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. జూలై 30 లోపు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. తెలంగాణవ్యాప్తంగా ఉన్న సంస్థ పాఠశాలల్లో ఈ వేకెన్సీలు ఉన్నాయి.

పోస్టులు - ఖాళీలు - అర్హతలు

- **స్టాఫ్ నర్స్:** 3 పోస్టులు, మూడున్నరేళ్ళ నర్సస్ ట్రైనింగ్ కోర్సు/ బిఎస్సీ నర్సింగ్ ఉత్తీర్ణత. వేతనం రూ.17,500(ఫిక్స్‌డ్)
- **కేర్ టేకర్(డిగ్రీ కాలేజ్):** 10 పోస్టులు, డిగ్రీ పాసై ఉండాలి. వేతనం రూ.15,000(ఫిక్స్‌డ్)
- **ల్యాబ్ అసిస్టెంట్(డిగ్రీ కాలేజ్):** 14 పోస్టులు, ఫిజిక్స్, కెమిస్ట్రీ ల్యాబ్ అసిస్టెంట్ పోస్టులకు బిఎస్సీ ఫిజికల్ సైన్సెస్; కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ, మైక్రో బయాలజీ ల్యాబ్ అసిస్టెంట్ పోస్టులకు బిఎస్సీ లైఫ్ సైన్సెస్ పాసై ఉండాలి. వేతనం రూ.15,000(ఫిక్స్‌డ్)



- **కంప్యూటర్ ల్యాబ్ అసిస్టెంట్(డిగ్రీ కాలేజ్):** 2 పోస్టులు, కంప్యూటర్ సైన్స్‌లో బ్యాచిలర్స్ డిగ్రీ ఉండాలి. వేతనం రూ.20,000(ఫిక్స్‌డ్)
- **జూనియర్ అసిస్టెంట్ కమ్ డిఇఒ:** ఒక పోస్టు. ఏదైనా డిగ్రీకి తోడు టైపింగ్‌లో లోయర్, కంప్యూటర్ అప్లికేషన్స్ సర్టిఫికెట్ కోర్సు పాసై ఉండాలి. వేతనం రూ.15,000(ఫిక్స్‌డ్)
- **ల్యాబ్ అసిస్టెంట్/ అటెండర్:** 14 పోస్టులు, టెన్త్ పాసై ఉండాలి. కంప్యూటర్ పరికరాల నిర్వహణ తెలిసి ఉండాలి. వేతనం రూ.15,000(ఫిక్స్‌డ్)
- **కిచెన్ హెల్పర్/ ఎంపిడబ్ల్యుఎస్:** 3 పోస్టులు, టెన్త్ ఉత్తీర్ణతకు తోడు సైక్లింగ్ తెలిసి ఉండాలి. వేతనం రూ.12,000(ఫిక్స్‌డ్)
- **ఆఫీస్ సబార్డినేట్స్(అటెండర్):** 11 పోస్టులు, టెన్త్ ఉత్తీర్ణతకు తోడు సైక్లింగ్ తెలిసి ఉండాలి. వేతనం రూ.12,000(ఫిక్స్‌డ్)

ఫీజు రూ.50 కాగా ఆన్‌లైన్‌లో మాత్రమే జూలై 30లోపు దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తుకు సంబంధించి హార్డ్ కాపీలను ఎటువంటి పరిస్థితుల్లో పరిగణనలోకి తీసుకోరు.

వెబ్‌సైట్: www.tgtwgurukulam.telangana.gov.in

ఫుట్‌కేర్ కోర్సులు

దిక్సూచి



◆ మార్కుల ఆధారంగా ఎఫ్‌డిడిఐ సీట్లు

మానవుడికి దుస్తులు మాదిరిగానే పాదరక్షలూ అవసరమే. ఏటా మనిషికి రెండు జతలు అవసరం అనుకున్నా, ఏ మేరకు ఉత్పత్తి అవసరమో ఊహించుకోవచ్చు. దేశీయ మార్కెట్‌కు తోడు ఎగుమతికీ అవకాశాలు ఉన్న రంగం ఇది. పాదరక్షలు ప్రాథమిక అవసరం కాగా అందులో వ్యక్తిగత అభిరుచిని బట్టి ఎంపిక ఉంటుంది. ఈ నేపథ్యంలో ఏర్పాటైన సంస్థే ఫుట్‌వేర్ డిజైన్ అండ్ డెవలప్‌మెంట్ ఇన్‌స్టిట్యూట్(ఎఫ్‌డిడిఐ). కేంద్ర వాణిజ్యం, పరిశ్రమలశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటైన ఈ సంస్థకు హైదరాబాద్ సహా దేశవ్యాప్తంగా 12 చోట్ల క్యాంపస్‌లు ఉన్నాయి. వచ్చే విద్యా సంవత్సరంలో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదలైంది. **జూలై 25**లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. కొవిడ్‌తో ఆలిండియా సెలెక్షన్ టెస్ట్‌కు బదులు నిర్దేశిత అర్హత పరీక్షలో సాధించిన మార్కుల ఆధారంగా సీట్లను ఈ ఏడాది కేటాయిస్తారు.

కోర్సులు

- **బ్యాచిలర్ ఆఫ్ డిజైన్**

ఫుట్‌వేర్ డిజైన్ అండ్ ప్రొడక్షన్, లెదర్ గూడ్స్ అండ్ యాక్సెసరీ డిజైన్, ఫ్యాషన్ డిజైన్ - నాలుగేళ్ళ కోర్సులు - ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణత.

- **బ్యాచిలర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్**

రిటైల్ అండ్ ఫ్యాషన్ అండ్ మర్కండైజ్ - మూడేళ్ళ కోర్సు - ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణత

- **మాస్టర్ ఆఫ్ డిజైన్**

ఫుట్‌వేర్ డిజైన్ అండ్ ప్రొడక్షన్ - రెండేళ్ళ కోర్సు - ఫుట్‌వేర్/ లెదర్ గూడ్స్/ డిజైన్/ ఫ్యాషన్/ ఫైన్ ఆర్ట్స్/ ఆర్కిటెక్చర్/ ఇంజనీరింగ్/ ప్రొడక్షన్/ టెక్నాలజీలో డిగ్రీ ఉత్తీర్ణులు అర్హులు

- **ఎంబిఎ**

రిటైల్ అండ్ ఫ్యాషన్ మర్కండైజ్ - రెండేళ్ళ కోర్సు - ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత.

హైదరాబాద్ క్యాంపస్‌లో కోర్సులు - సీట్లు

బ్యాచిలర్ ఆఫ్ డిజైన్: • ఫుట్‌వేర్ డిజైన్ అండ్ ప్రొడక్షన్ 75. • లెదర్ గూడ్స్ అండ్ యాక్సెసరీ డిజైన్ 75. • ఫ్యాషన్ డిజైన్ 75
బిబిఎ 60; **ఎంబిఎ** 60



ఎంపికలో మార్పు

ఆలిండియా సెలెక్షన్ టెస్ట్‌లో సాధించిన మెరిట్ ఆధారంగా ప్రవేశాలు ఉంటాయి. నిజానికి ఆ టెస్ట్ జూలై 26న జరగాల్సి ఉంది. కొవిడ్‌తో సెలెక్షన్ విధానాన్ని మార్చారు. ఇంటర్మీడియెట్‌లో సాధించిన అగ్రిగేట్ మార్కుల శాతం ఆధారంగా ఎంపిక ఉంటుంది. విద్యార్థుల మార్కులు సమానంగా ఉన్న పక్షంలో వయసును పరిగణనలోకి తీసుకుంటారు. అంటే వయసులో ఎవరు పెద్ద అయితే వారికి సీటు ఇస్తారు. ఎంపిక చేసుకున్న బ్యాచిలర్స్ ప్రోగ్రామ్, క్యాంపస్ ఆధారంగా మెరిట్ జాబితాను రూపొందించి ప్రకటిస్తారు.

ఎండిజైన్, ఎంబిఎ కోర్సులకు ఇదే పద్ధతిని అనుసరిస్తారు. అర్హత పరీక్షకు సంబంధించిన ఆఖరు ఏడాది, చివరి సెమిస్టర్ ఫలితాలు ఇంకా రాకున్నా ఇబ్బంది లేదు. అంతకు ముందు ఏడాది లేదంటే మునుపటి సెమిస్టర్ వరకు వచ్చిన మార్కులను తెలియజేస్తే సరిపోతుంది. ఆలిండియా సెలెక్షన్ టెస్ట్ కోసమని ఇంతకమునుపే దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు కూడా మళ్ళీ పోర్టల్ https://appplyadmission.net/fddi/2020 తెరచి మార్కులను అప్‌లోడ్ చేయవచ్చు. ఈ నెల 25వరకు ఈ పోర్టల్ అందుబాటులో ఉంటుంది.

వెబ్‌సైట్: www.fddindia.com

ఉద్యోగాలు

తిరుపతి ఐసర్‌లో ప్రాజెక్ట్ ఖాళీలు

తిరుపతిలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐసర్) కింది ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ఖాళీలు: 2
- ఉద్యోగాలు: ప్రాజెక్ట్ అసోసియేట్, ప్రాజెక్ట్ అసిస్టెంట్
- అర్హత: ప్రాజెక్ట్ అసోసియేట్‌కు బయోటెక్నాలజీ విభాగంలో ఇంజనీరింగ్ డిగ్రీ; ప్రాజెక్ట్ అసిస్టెంట్‌కు జంతుశాస్త్ర విభాగాల్లో బ్యాచిలర్ డిగ్రీ పూర్తి చేసి ఉండాలి. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది.
- వయసు: అసోసియేట్‌కు 35 ఏళ్లు, అసిస్టెంట్‌కు 50 ఏళ్లు మించకూడదు.
- ఫెలోషిప్: 8శాతం హెచ్ఆర్ఏ సహా అసోసియేట్‌కు రూ.31,000 అసిస్టెంట్‌కు రూ.20,000 చెల్లిస్తారు.
- ఫెలోషిప్ వ్యవధి: అసోసియేట్‌కు ఏడాది, అసిస్టెంట్‌కు ఆర్నెల్లు
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 31
- వెబ్‌సైట్: www.iisertirupati.ac.in

ఏపీ నిట్‌లో బోధనేతర సిబ్బంది

తాడేపల్లిగూడెంలోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్) తాత్కాలిక ప్రాతిపదికన బోధనేతర సిబ్బంది నియామకానికి దరఖాస్తులు కోరుతోంది.

- ఖాళీలు: 8
- ఉద్యోగాలు: మెడికల్ ఆఫీసర్లు (పురుషులు 1, మహిళలు 1), డెంటల్ అసిస్టెంట్ సర్జన్, స్టూడెంట్ యాక్టివిటీస్ అండ్ స్పోర్ట్స్ అసిస్టెంట్ ట్రైనీ, జిమ్ / ఫిట్‌నెస్ ట్రైనీ, వెబ్ / నెట్‌వర్క్ ట్రైనీ, టెక్నికల్ అసిస్టెంట్ ట్రైనీ, లైబ్రరీ ప్రొఫెషనల్ ట్రైనీ
- అర్హత: మెడికల్ ఆఫీసర్‌కు ఎంబీబీఎస్ ఉత్తీర్ణతతోపాటు స్టేట్ మెడికల్ రిజిస్టర్ లేదా ఇండియన్ మెడికల్ రిజిస్టర్‌లో గుర్తింపు పొంది ఉండాలి. డీఏఎస్‌కు బీడీఎస్ డిగ్రీ తోపాటు స్టేట్ లేదా ఇండియన్ డెంటల్ రిజిస్టర్‌లో నమోదై ఉండాలి. ఎండీఎస్ చేసినవారికి ప్రాధాన్యం ఇస్తారు. స్పోర్ట్స్ ట్రైనీకి డిగ్రీ (ఫిజికల్ ఎడ్యుకేషన్ / స్పోర్ట్స్ సైన్స్) పాసై జాతీయస్థాయిలో ఏదైనా స్పోర్ట్స్ ఈవెంట్‌లో పాల్గొని ఉండాలి. జిమ్ ట్రైనీకి డిప్లొమా(ఫిట్‌నెస్)తోపాటు ఏడాది అనుభవం అవసరం. నెట్‌వర్క్ ట్రైనీకి బీఈ / బీటెక్ (సీఎస్ఈ / ఐటీ) లేదా ఎంసీఏ ఉండాలి. టెక్నికల్ ట్రైనీకి బీఈ/ బీటెక్ (సివిల్ / మెకానికల్ / ఈసీఈ / సీఎస్ఈ / ఐటీ / కెమికల్ / బయోటెక్నాలజీ / మెలర్జికల్ / మెటీరియల్స్ ఇంజనీరింగ్) లేదా ఎంసీఏ ఉండాలి. లైబ్రరీ ట్రైనీకి పీజీ (లైబ్రరీ ఇన్ఫర్మేషన్ సైన్స్ / డాక్యుమెంటేషన్)తోపాటు ఏడాది అనుభవం అవసరం.
- ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా
- ఈ మెయిల్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 24
- ఈ మెయిల్: adhoc.nt.recruitment@nitandhra.ac.in
- వెబ్‌సైట్: www.nitandhra.ac.in

దిక్సూచి

789 సీఆర్‌పీఎఫ్‌లో కొలువులు



సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్‌పీఎఫ్) పారామెడికల్ సిబ్బంది నియామకానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. దేశవ్యాప్తంగా గ్రూప్ 'బి', గ్రూప్ 'సి' నాన్ గెజిటెడ్, నాన్ మినిస్టీరియల్ క్యాడర్లలో 789 ఖాళీలను ప్రకటించారు. మహిళలు, పురుషులు దరఖాస్తు చేసుకోవచ్చు. శారీరక సామర్థ్య పరీక్షలు, రాత పరీక్ష ద్వారా నియామకాలు ఉంటాయి.

నియామక ప్రక్రియ

- నిర్ణీత శారీరక ప్రమాణాలు ఉన్న అభ్యర్థులకు స్టేజ్ - 1, స్టేజ్ - 2, స్టేజ్ - 3, స్టేజ్ - 4 పరీక్షల ద్వారా ఎంపిక ప్రక్రియ నిర్వహిస్తారు.
- **స్టేజ్-1:** ఇందులో ఫిజికల్ స్టాండర్డ్ టెస్ట్ (పీఎస్‌టీ), ఫిజికల్ ఎఫిషియెన్సీ టెస్ట్ (పీఈటీ) ఉంటాయి. ఎత్తు, ఛాతీ, బరువు తదితరాంశాలతో పాటు సంబంధిత ధృవపత్రాలను పరిశీలిస్తారు.
- **స్టేజ్-2:** ఇందులో రాత పరీక్ష ఉంటుంది. పరీక్ష సమయం రెండు గంటలు. ప్రశ్నాపత్రాన్ని హిందీ, ఇంగ్లీషు మాధ్యమాల్లో ఇస్తారు. మొత్తం 100 మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు ఇస్తారు. ఒక్కో ప్రశ్నకు ఒక మార్కు చొప్పున మొత్తం మార్కులు 100. ప్రశ్నాపత్రంలో A, B అనే రెండు పార్టులు ఉంటాయి. ప్రతి పార్టుకు 50 మార్కులు కేటాయించారు. పార్టు - A లో జనరల్ ఇంటెలిజెన్స్ అండ్ రీజనింగ్ నుంచి 10 ప్రశ్నలు, జనరల్ అవేర్‌నెస్ నుంచి 10 ప్రశ్నలు, న్యూమరికల్ ఆప్టిట్యూడ్ నుంచి 15 ప్రశ్నలు, ఇంగ్లీష్ లేదా హిందీ కాంప్రహెన్షన్ నుంచి 15 ప్రశ్నలు ఇస్తారు. ప్రశ్నలన్నీ పది, పన్నెండు తరగతుల స్థాయుల్లో ఉంటాయి. పార్టు - B లో ఆయా పోస్టులకు సంబంధించిన విభాగాల నుంచి ప్రశ్నలు అడుగుతారు. అర్హతల మేరకు ప్రశ్నల స్థాయి ఉంటుంది.
- **స్టేజ్-3:** ఇందులో ట్రేడ్, స్కిల్ టెస్టులు నిర్వహిస్తారు. ట్రేడ్ టెస్ట్ పారా మెడికల్ విభాగాలకు సంబంధించి ఉంటుంది. ఈ టెస్టుకు 20 మార్కులు కేటాయించారు. సంబంధిత టూల్స్, ఎక్విప్‌మెంట్ వినియోగంలో అభ్యర్థి సామర్థ్యానికి 10 మార్కులు, పరిజ్ఞానానికి 5 మార్కులు ఉంటాయి. ఏడాదికి ఒక మార్కు చొప్పున అనుభవానికి గరిష్ఠంగా 5 మార్కులు ఇస్తారు. ఇందులో అర్హత సాధించాలంటే కానిస్టేబుల్ మినహా అన్ని ఉద్యోగాలకు కనీసం 10 మార్కులు రావాలి. కానిస్టేబుల్ ఉద్యోగానికి 8 మార్కులు వస్తే చాలు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాలకు 1 మార్కు తక్కువ వచ్చినా సరిపోతుంది.
- **స్టేజ్-4:** పై టెస్టులన్నింటిలో అర్హత పొందినవారికి చివరగా మెడికల్ ఎగ్జామినేషన్ నిర్వహిస్తారు.

అర్హత వివరాలు

- ఆయా ఉద్యోగాలకు పదోతరగతి / ఇంటర్ / డిగ్రీతోపాటు సంబంధిత మెడికల్ విభాగంలో డిగ్రీ / డిప్లొమా / సర్టిఫికెట్ కోర్సులు చేసినవారు అర్హులు.
- విద్యార్హతలు, వయసు తదితర సమాచారం కోసం వెబ్‌సైట్ చూడవచ్చు.

ముఖ్య సమాచారం

- దరఖాస్తు ఫీజు: గ్రూప్ 'బీ' ఉద్యోగాలకు రూ.200; గ్రూప్ 'సీ' ఉద్యోగాలకు రూ.100 (ఎస్సీ, ఎస్టీ, మహిళలకు ఫీజు మినహాయింపు వర్తిస్తుంది)
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
- రాత పరీక్ష తేదీ: డిసెంబరు 20
- పరీక్ష కేంద్రం: హైదరాబాద్
- వెబ్‌సైట్: www.crpf.gov.in

ఇన్‌స్పెక్టర్

- డైటీషియన్ విభాగంలో 1 పోస్టు ఉంది.

సబ్ ఇన్‌స్పెక్టర్లు

- ఈ క్యాడర్‌లో 183 ఖాళీలు ఉన్నాయి. వీటిలో స్టాఫ్ నర్సులు 175, రేడియోగ్రాఫర్లు 8.

అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్లు

- ఈ హోదాలో 158 ఖాళీలు ఉన్నాయి. వీటిలో ఫార్మాసిస్టులు 84, ఫిజియోథెరపిస్టులు 5, డెంటల్ టెక్నీషియన్ 4, ల్యాబొరేటరీ టెక్నీషియన్ 64, ఎలక్ట్రో కార్డియోగ్రఫీ టెక్నీషియన్ 1.

హెడ్ కానిస్టేబుల్

- ఈ క్యాడర్‌లో ఖాళీలు 197. వీటిలో ఫిజియోథెరఫీ అసిస్టెంట్లు, నర్సింగ్ అసిస్టెంట్లు, మెడికల్ ఖాళీలు 88 వరకూ ఉన్నాయి. మిడ్‌వైఫ్‌లు 3, డయాలసిస్ టెక్నీషియన్లు 8, జూనియర్ ఎక్స్‌రే అసిస్టెంట్లు 84, ల్యాబొరేటరీ అసిస్టెంట్లు 5, ఎలక్ట్రీషియన్ 1, స్టీవార్డులు 3, ల్యాబ్ టెక్నీషియన్ 1, రేడియోగ్రాఫర్ 1, వెటర్నరీ 3 ఖాళీలు ఉన్నాయి.

కానిస్టేబుల్

- ఈ విభాగంలో 250 ఖాళీలు ఉన్నాయి. వీటిలో మసల్చీలు 4, కుక్‌లు 116, సఫాయీ కర్మచారులు 121, వాషర్ మెన్ 5, టేబుల్ బోయ్ 1, డబ్ల్యూ / సీలు 3.

దిక్సూచి

కేంద్రీయ విద్యాలయ సంఘటన్

కేంద్ర ప్రభుత్వం అలాగే రక్షణ, పారామిలటరీ దళాల్లోని ఉద్యోగుల పిల్లలకు చదువుల్లో ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ఆరంభించిన విద్యా సంస్థ కేంద్రీయ విద్యాలయ సంఘటన్. దీని పరిధిలోని విద్యాసంస్థలు దేశవ్యాప్తంగా ఉన్నాయి. జాతీయ సమైక్యత, భారతీయతను ప్రోదిచేయడం, సిబిఎస్ఇ మోడల్‌ను అనుసరించడం వంటివి ఈ పాఠశాలల్లో ప్రధానంగా ఉంటాయి.



◇ జూలై 20 నుంచి అడ్మిషన్ ప్రక్రియ

ఒకటో తరగతి

కేంద్రీయ విద్యాలయ సంఘటన్ వచ్చే విద్యా సంవత్సరానికి సంబంధించి ఒకటో తరగతిలో ప్రవేశానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనుంది. ఈ ప్రక్రియ జూలై 20 నుంచి ఆరంభం కానుంది. ఆగస్టు 8 లోపు ఆన్‌లైన్‌లో https://kvsonlineadmission.kvs.gov.in దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. అదేవిధంగా https://kvsonlineadmission.kvs.gov.in/apps/ ఆండ్రాయిడ్ మొబైల్ యాప్ నుంచి కూడా అడ్మిషన్ వివరాలను తెలుసుకోవచ్చు. ఒకటో తరగతికి సంబంధించి ఆగస్టు 11న ప్రొవిజినల్ లిస్ట్ అలాగే వెయిటింగ్ లిస్ట్‌ను ప్రకటిస్తారు. ఇంకా ఏవైనా సీట్లు ఖాళీ ఉంటే ఆగస్టు 24న మళ్ళీ మరో జాబితాను విడుదల చేస్తారు. చిట్టచివరిగా ప్రొవిజనల్ జాబితాను ఆగస్టు 27, 28 తేదీల్లో ప్రకటిస్తారు.

రెండు ఆపై తరగతులు

రెండు ఆపై తరగతులకు సదరు పాఠశాలల్లోని ఖాళీలను అనుసరించి జూలై 25లోపు దరఖాస్తు చేసుకోవచ్చు. 11వ తరగతిలో ప్రవేశానికి సంస్థ ప్రధాన కార్యాలయం అదే విధంగా సంబంధిత పాఠశాల వెబ్‌సైట్ https://kvsangathan.nic.in లో దరఖాస్తులు ఉన్నాయి. ఈ అడ్మిషన్లు జూలై 30 నుంచి ఆరంభమవుతాయి. తరగతిని అనుసరించి దరఖాస్తులు, జోడించాల్సిన సర్టిఫికెట్ కాపీలు తదితరాల కోసం వెబ్‌సైట్ చూడవచ్చు.

కటాఫ్ తేదీ

తరగతి ఏదైనప్పటికీ వయసుకు సంబంధించి ప్రతీ ఏడాది మార్చి 31 కటాఫ్ తేదీ. కొవిడ్ నేపథ్యంలో సంస్థ నిబంధనల ప్రకారం విద్యార్థులు, వారి తలిదండ్రులు పాఠశాలలను సందర్శించకూడదు. అడ్మిషన్ రిజిస్ట్రేషన్ ఫారమ్‌ను నింపి సదరు పాఠశాలలకు ఈమెయిల్ ద్వారా పంపాలి. ప్రిన్సిపాల్ లేదంటే అడ్మిషన్ ఇన్‌ఛార్జ్ నిర్దేశించిన స్లాట్ ప్రకారం మాత్రమే వారిని కలుసుకోవాల్సి ఉంటుంది.

మహిళలకు ప్రత్యేకం

హోటల్ మేనేజ్‌మెంట్ 'దోస్త్' ద్వారా ప్రవేశాలు

హైదరాబాద్‌లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఉన్న కమలా నెహ్రూ పాలిటెక్నిక్ - 'హోటల్ మేనేజ్‌మెంట్ అండ్ కేటరింగ్ టెక్నాలజీలో డిప్లొమా ప్రోగ్రామ్'కు అర్హులైన బాలికల నుంచి దరఖాస్తులు కోరుతోంది. తెలంగాణ ఉన్నత విద్యా మండలిలోని పోర్టల్ 'దోస్త్' ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. మూడేళ్ళ డిప్లొమా కోర్సులో 30 సీట్లు ఉన్నాయి. ఇంటర్ లేదా తత్సమాన పరీక్ష పాసైన బాలికలు ఈ కోర్సులో చేరేందుకు అర్హులు. వార్షిక ఫీజు రూ.3800 కాగా హాస్టల్ వసతి, స్కాలర్‌షిప్స్ అందుబాటులో ఉన్నాయి. కోర్సు పూర్తి చేసిన బాలికలు ఐసెట్‌లో ర్యాంకు సాధించి ఎంబిఎ కోర్సులో చేరవచ్చు. వంద శాతం ప్లేస్‌మెంట్స్‌కు అవకాశం ఉన్న కోర్సు ఇది. ఎయిర్‌లైన్స్, క్రూజ్‌లైన్స్, హోటెల్స్, ఆస్పత్రులు, టూరిజం ఆఫీసులు, హోటెల్‌మేనేజ్‌మెంట్ కాలేజీలు తదితరాల్లో వీరికి అవకాశాలు లభిస్తాయి. పూర్తి వివరాల కోసం దిగువ ఫోన్ నెంబర్‌ను సంప్రదించవచ్చు. **ఫోన్:** 7337097378

వెబ్‌సైట్: https://knpw-hmct.com/

BULLETIN BOARD

Certificate course

Imarticus Learning in partnership with S P Jain School of Global Management has launched a certificate course in Fintech. For details, log on to https://imarticus1.viewpage. co/Professional-Certificate-Course - FinTech.

Degree course

UNSW, Sydney is offering Bachelor of Arts and Business degree. For details, log on to www.unsw. edu.au

Machine learning programme

Udacity in partnership with Amazon Web Services is offering scholarships for AWS Machine Learning Foundations and Machine Learning Engineer Nanodegree programmes. For details, log on to in.udacity.com.

MSc in tech policy

The University of Strathclyde, Glasgow is inviting applications for MSc in Technology Policy and Management. Apply by August. For more information, log on to www.strath.ac.uk/ courses/postgraduatetaught /technologypolicymanagement/#whythiscourse.

ఉద్యోగాలు

మేనేజర్లు

బెంగళూరులోని రైల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కంపెనీ లిమిటెడ్ కింది ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ఖాళీలు: 27
- ఉద్యోగాలు: జనరల్ మేనేజర్లు 2, సీనియర్ డీజీఎం 6, సీనియర్ మేనేజర్ 4, అసిస్టెంట్ మేనేజర్ 15
- విభాగాలు: సివిల్, ఎస్ అండ్ టీ, ఎలక్ట్రికల్, ఫైనాన్స్, హెచ్‌ఆర్
- అర్హత: బీఈ / బీటెక్ / డిగ్రీ / డిప్లొమా.
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 22
- వెబ్‌సైట్: www.kride.in

ఆర్మీలో ఆఫీసర్లు

ఇండియన్ ఆర్మీ - డెంటల్ కోర్‌లో షార్ట్ సర్వీస్ కమిషన్ ఆఫీసర్ల భర్తీకి ప్రకటన విడుదల చేసింది. పురుషులు, మహిళలు దరఖాస్తు చేసుకోవచ్చు.

- ఖాళీలు: 43
- అర్హత: బీడీఎస్ / ఎండీఎస్ ఉత్తీర్ణులై ఉండాలి. మార్చి 31 నాటికి రొటేటరీ ఇంటర్న్‌షిప్ పూర్తయి ఉండాలి
- వయసు: 45 ఏళ్లు మించకూడదు.
- ఎంపిక: నీట్ (ఎండీఎస్) స్కోరు ద్వారా
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 30
- వెబ్‌సైట్:www.joinindianarmy.nic.in

బోధనా సిబ్బంది

వారణాసిలోని బెనారస్ హిందూ యూనివర్సిటీ బోధనా సిబ్బంది నియామకానికి దరఖాస్తులు కోరుతోంది.

- ఖాళీలు: 313
- ఉద్యోగాలు: ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు
- అర్హత: పీహెచ్‌డీ,. బోధన / పరిశోధన రంగాల్లో అనుభవం తప్పనిసరి.
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 31
- వెబ్‌సైట్: www.bhu.ac.in

ల్యాబ్ టెక్నీషియన్లు

నేషనల్ కౌన్సిల్ ఫర్ సిమెంట్ అండ్ బిల్డింగ్ మెటీరియల్స్ - ఒప్పంద ప్రాతిపదికన కింది ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ఖాళీలు: 6
- ఉద్యోగాలు: ల్యాబొరేటరీ టెక్నీషియన్లు 4, ప్రాజెక్ట్ ఇంజనీర్లు (మెకానికల్) 2
- అర్హత: బీఎస్సీ / ఎంఎస్సీ / బీఈ / బీటెక్ పూర్తిచేసి ఉండాలి.
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 27
- వెబ్‌సైట్: ncbindia.com



గుంటూరు, శ్రీకాకుళం జిల్లాల్లో కాంట్రాక్టు పోస్టులు

రాష్ట్ర వైద్య శాఖ జిల్లా ఆసుపత్రుల్లో పారా మెడికల్ సిబ్బంది నియామక కాలను కొనసాగిస్తోంది. కర్నూలు ఆరోగ్య కేంద్రం సహా గుంటూరు, శ్రీకాకుళం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రుల్లో మొత్తం 504 ఖాళీలను ప్రకటించింది. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఇస్తారు. సెలెక్షన్ కమిటీ నిర్ణయం ప్రకారం నియామకాలు ఉంటాయి. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ పద్ధతిని అనుసరిస్తారు. స్థానికులు మాత్రమే దరఖాస్తుకు అర్హులు.

దిక్సూచి

కర్నూలు జిల్లా ఆరోగ్య కేంద్రం

- మొత్తం 14 ఔట్‌సోర్సింగ్ సిబ్బంది ఖాళీలను ప్రకటించారు. వీటిలో రేడియోగ్రాఫర్లు 6, మేల్ నర్సింగ్ ఆర్డర్లీ 4, ఫీమేల్ నర్సింగ్ ఆర్డర్లీ 4.
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 22
- దరఖాస్తుల స్క్రీనింగ్: ఆగస్టు 5
- చిరునామా: బి. రంగారెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కార్యాలయం, కర్నూలు.
- వెబ్‌సైట్: kurnool.ap.gov.in

గుంటూరు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి

- మొత్తం 283 ఖాళీలను ప్రకటించారు. వీటిలో స్టాఫ్ నర్సులు 250, ల్యాబ్ టెక్నీషియన్లు 2, ఫార్మాసిస్టులు 3, డార్క్ రూం అసిస్టెంట్లు 2, థియేటర్ అసిస్టెంట్లు 8, రిసెప్షనిస్టు కం క్లర్కులు 3, మేల్ నర్సింగ్ ఆర్డర్లీలు 10, ఫీమేల్ నర్సింగ్ ఆర్డర్లీలు 5.

గుంటూరు ఫీవర్ హాస్పిటల్

- ఇక్కడ 3 ఖాళీలు ఉన్నాయి. వీటిలో ల్యాబ్ టెక్నీషియన్ 1, ఫార్మాసిస్టు 1, మేల్ నర్సింగ్ ఆర్డర్లీ 1

మంగళగిరి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి

- ఇక్కడ 1 ఫార్మాసిస్టు ఖాళీ ఉంది.

ముఖ్య సమాచారం

- దరఖాస్తు ఫీజు: రూ.300
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 16
- చిరునామా: సూపరింటెండెంటు కార్యాలయం, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, గుంటూరు.
- వెబ్‌సైట్: guntur.ap.gov.in

శ్రీకాకుళం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి



- మొత్తం 203 కాంట్రాక్ట్ ఖాళీలను ప్రకటించారు. వీటిలో స్టాఫ్ నర్సులు 199, ఛైల్డ్ సైకాలజిస్టు 1, రేడియోగ్రాఫర్ 2, ఫార్మాసిస్ట్ 1.
- దరఖాస్తు ఫీజు: రూ.500
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 10
- చిరునామా: సూపరింటెండెంటు, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, శ్రీకాకుళం.
- వెబ్‌సైట్: srikakulam.ap.gov.in

అర్హతల వివరాలు

- **ఛైల్డ్ సైకాలజిస్టు:** పీజీ(సైకాలజీ)తోపాటు పీజీ డిప్లొమా (ఛైల్డ్ సైకాలజీ అండ్ ఫ్యామిలీ రిలేషన్స్) ఉత్తీర్ణత.
- **రిసెప్షనిస్టు:** పీజీ డిప్లొమా (కంప్యూటర్ అప్లికేషన్స్)
- **నర్సు:** ఇంటర్‌తోపాటు డిప్లొమా (జీఎన్ఎం) లేదా నర్సింగ్‌లో డిగ్రీ / పీజీ, ఏపీ నర్సింగ్ కౌన్సిల్ గుర్తింపు, కంప్యూటర్ పరిజ్ఞానం.
- **ఫార్మాసిస్టు:** డీఫార్మసీ / బీఫార్మసీతోపాటు ఏపీ ఫార్మసీ కౌన్సిల్ గుర్తింపు.
- **రేడియోగ్రాఫరు:** ఫిజిక్స్ ప్రధాన సబ్జెక్టుగా డిగ్రీ / పీజీ సహా సీఆర్ఏ పరీక్ష ఉత్తీర్ణత, పారామెడికల్ బోర్డు గుర్తింపు.
- **డార్క్ రూం అసిస్టెంటు:** డీఆర్ఏ ట్రైనింగ్
- **థియేటర్ అసిస్టెంటు, నర్సింగ్ ఆర్డర్లీ:** పదో తరగతి ఉత్తీర్ణత, ఫస్ట్ ఎయిడ్ సర్టిఫికెట్.

దిక్సూచి

ఇంటర్ తరవాత సర్కారీ కొలువులు



డిసిప్లిన్ ఏదైనా డిగ్రీ ఉంటే చాలు, చాలా వరకు ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హత లభిస్తుంది. కొన్నింటికి మాత్రమే సైన్స్, మేథ్స్ నేపథ్యం అవసరమవుతుంది. సివిల్స్, బ్యాంకింగ్, రక్షణ సంబంధ ఉద్యోగాలకు సంబంధించిన నోటిఫికేషన్లు ఏటా క్రమం తప్పకుండా వస్తుంటాయి. పోటీ కూడా ఎక్కువగా ఉంటుంది. ఇంటర్‌లో చేరిన నాటినుంచే ఒక ప్రణాళిక ప్రకారం ప్రిపేరైతే ప్రభుత్వ ఉద్యోగాలను సొంతం చేసుకోవచ్చు. అసలు అవేంటో చూద్దాం.

● రక్షణ రంగం

భారత దేశంలో అత్యధికంగా ఉద్యోగాలు కల్పిస్తున్న వాటిల్లో రక్షణ రంగం ఒకటి. ఇందులోని ఉద్యోగాలన్నీ నేవీ, ఎయిర్‌ఫోర్స్, ఆర్మీగా విడివిడిగా ఉంటాయి. డిఫెన్స్ రంగంలోకి వెళ్లడానికి రెండు దారులు ఉన్నాయి. ఒకటి ఎన్‌డిఏ (నేషనల్ డిఫెన్స్ అకాడమి) ఎగ్జామ్, మరొకటి సిడిఎస్(కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్) ఎగ్జామ్. ఇంటర్ పూర్తి చేసిన వారు ఎన్‌డిఏ రాయడానికి అర్హులు. సిడిఎస్ అనేది గ్రాడ్యుయేషన్ పూర్తి చేసినవారికి ఉద్దేశించినది.



● ఎన్‌డిఏ

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే ఎన్‌డిఏ పరీక్షలు ఏటా ఏప్రిల్, సెప్టెంబర్‌లో జరుగుతాయి. దీని ఆధారంగా ఇండియన్ ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్‌ల్లోకి తీసుకుంటారు. రాత పరీక్షలో ఉత్తీర్ణులైనవారికి ఇంటెలిజెన్స్, పర్సనాలిటీ టెస్ట్ నిర్వహిస్తారు. ఆర్మీ వింగ్‌లోకి వెళ్లాలనుకునేవారికి ఏవైనా సబ్జెక్టులతో ఇంటర్ పూర్తిచేస్తే సరిపోతుంది. అదే నేవీ, ఎయిర్‌ఫోర్స్‌ల్లోకి వెళ్లాలనుకునేవారు మాత్రం ఎంపిసితో ఇంటర్ పూర్తిచేసి ఉండాలి. అభ్యర్థుల శారీరక ప్రమాణాలు కూడా చాలా ముఖ్యం. ఎంపికైన అభ్యర్థులకు ఎన్‌డిఏలో మూడు సంవత్సరాల పాటు శిక్షణ ఉంటుంది. తరవాత వీరికి ఢిల్లీ జెఎన్‌యు నుంచి బిఎస్సీ/ బిఏ సర్టిఫికెట్ కూడా అందజేస్తారు. పాసైన వారందరినీ ఆర్మీవారిని డెహ్రాడూన్‌లోని ఇండియన్ మిలిటరీ అకాడమీ, నేవెల్ కేడర్‌కు చెందినవారు కేడెట్ ట్రైనీషిప్‌నకు, ఎయిర్ ఫోర్స్‌కు ఎంపికైనవారు హైదరాబాద్, అలహాబాద్‌ల్లోని ఎయిర్‌ఫోర్స్ అకాడమీలకు వెళతారు. అక్కడ సంబంధిత రంగంలో శిక్షణ పొందుతారు. ఆ తరవాత పర్మినెంట్ కమిషన్డ్ అధికారులుగా ఉద్యోగాల్లో చేరతారు.

● సిడిఎస్

కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ పరీక్షను కూడా యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషనే నిర్వహిస్తుంది. ప్రతీ సంవత్సరం ఫిబ్రవరి, ఆగస్టుల్లో రెండు పర్యాయాలు ఈ పరీక్ష జరుగుతుంది. రాత పరీక్షలో ఉత్తీర్ణులైనవారికి ఇంటెలిజెన్స్, పర్సనాలిటీ టెస్ట్ నిర్వహిస్తారు.

ఎ) ఇండియన్ మిలిటరీ అకాడమీ(ఐఎమ్ఏ)కి వెళ్లాలనుకునేవారికి విద్యార్హత ఏదైనా డిగ్రీ ఉంటే చాలు.

బి) ఇండియన్ నేవెల్ అకాడమీ(ఐఎన్ఏ)కి వెళ్లాలనుకునేవారు మేథ్స్, ఫిజిక్స్‌లతో బిఎస్సీ పూర్తిచేసి ఉండాలి.

సి) ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ అకాడమీ(ఐఏఎఫ్)కి వెళ్లాలనుకునేవారు మేథ్స్, ఫిజిక్స్‌లతో ఇంటర్ చదివి, ఇంజనీరింగ్ పూర్తి చేసి ఉండాలి.

భారత దేశంలోని ఉద్యోగాల్లో సివిల్ సర్వీసులు ఎవరెస్టు వంటివి. ఐఏఎస్, ఐపీఎస్, ఐఆర్ఎస్, ఐఎఫ్ఎస్, గ్రూప్-ఏ, గ్రూప్-బి తదితరాలన్నీ ఈ కేటగిరీలోకి వస్తాయి. ప్రభుత్వ నిర్ణయాలను ప్రభావితం చేసే అధికారులు వీరే. ప్రైవేట్ ఉద్యోగాల స్థాయిలో జీతాలు ఉండకున్నా అధికారంలో మాత్రం వీరే మిన్న. సివిల్ సర్వీసు ఉద్యోగాలను యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహిస్తుంది. డిగ్రీ పాసైనవారు ఈ ఉద్యోగాల కోసం పోటీ పడవచ్చు.

● సివిల్ సర్వీసులు



● బ్యాంకింగ్



ఏ దేశ ఆర్థిక వ్యవస్థ కైనా బ్యాంకులు వెన్నుముక లాంటివి. భారతదేశం ఇందుకు అతీతం కాదు. అయితే అభివృద్ధి చెందుతున్న దేశాలతో పోలిస్తే భారత ఆర్థిక వ్యవస్థ పటిష్టంగా ఉంది. ప్రపంచ వ్యాప్తంగా సంక్షోభం తలెత్తినా మన బ్యాంకింగ్ రంగం తట్టుకుని నిలబడగలగడం ఇందుకు నిదర్శనం. మన దేశంలోని ఇతర రంగాల్లాగే బ్యాంకింగ్ రంగం కూడా వేగంగా అభివృద్ధి చెందుతోంది. దీనితో అవకాశాలు వెల్లువెత్తుతున్నాయి. సాధారణంగా క్లర్క్, ప్రొబేషనరీ అధికారి, స్పెషలిస్ట్(ఐటి, అగ్రికల్చర్, మార్కెటింగ్, లా వంటివి) పోస్టులకు నోటిఫికేషన్లు ఏటా వెలువడుతుంటాయి ఎస్‌బిఐ, పబ్లిక్ సెక్టార్ బ్యాంక్స్, రూరల్ బ్యాంక్స్ కోసం వేటికవి ప్రకటనలను ఐబిపిఎస్ జారీచేస్తుంది. క్లరికల్ స్థాయిలో ఉద్యోగాలకు రాతపరీక్ష ఆధారంగా ఎంపిక ఉంటుంది. మిగిలిన పోస్టులకు ఇంటర్వ్యూ కూడా ఉంటుంది.

● ఎస్ఎస్సి, రైల్వే, రాష్ట్రస్థాయుల్లో

ప్రభుత్వ రంగంలో ఉపాధి లభించాలంటే తప్పనిసరిగా పోటీ పరీక్షలు రాయాల్సిందే. స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ కూడా కొన్ని పోస్టులకు ఏటా నోటిఫికేషన్ ఇస్తుంది. రైల్వే పరిధిలోనూ పెద్దఎత్తున పోస్టుల భర్తీ జరుగుతుంటుంది. దేశంలోని జోన్ల వారీగా నోటిఫికేషన్లు వెలువడుతుంటాయి. అడపాదడపా రాష్ట్ర స్థాయిలో పబ్లిక్ సర్వీస్ కమిషన్ రాష్ట్రంలోని అవసరాలకు అనుగుణంగా వివిధ పోస్టులను భర్తీ చేస్తుంది. ఇవి కాకుండా టీచర్, పోలీసు వంటి పోస్టులు అదనం. రెండు మూడేళ్ళకు ఒకసారి నోటిఫికేషన్ వచ్చినప్పటికీ ఎంపికైతే మంచి వేతనం అంతకుమించి ఉపాధిపరంగా స్థిరత్వం ఉంటాయి.



సాక్షి భవిత

సోమవారం నుంచి శుక్రవారం వరకు

స్పర్ధయా వర్ధతే విద్య

సోమవారం
20-7-2020

కెరీర్ కౌన్సెలింగ్

మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన ఈ- మెయిల్ sakshieducation@gmail.com

కెరీర్ కౌన్సెలింగ్

● బైపీసీ స్ట్రీమ్‌లో ఇంటర్ చదువుతున్నాను. ఎప్పటికైనా ఐపీఎస్ ఆఫీసర్ అవ్వాలన్నది నా లక్ష్యం.. ఏం చేయాలో వివరంగా చెప్పండి?

రాజు

✣ యూపీఎస్సీ.. సివిల్ సర్వీసెస్ ఎంపిక ప్రక్రియ ద్వారా ఇండియన్ పోలీస్ సర్వీస్(ఐపీఎస్)కు అభ్యర్థులను ఎంపిక చేస్తుంది. ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులు దరఖాస్తుకు అర్హులు. ఐపీఎస్ లక్ష్యంగా నిర్దేశించుకున్న అభ్యర్థులు ముందుగా సివిల్స్ ప్రిలిమినరీ, మెయిన్, ఇంటర్వ్యూల్లో విజయం సాధించాల్సి ఉంటుంది. ప్రిలిమ్స్ పరీక్ష రెండు పేపర్లలో మల్టిపుల్ ఛాయిస్ విధానంలో జరుగుతుంది. మెయిన్‌లో మొత్తం 9 పేపర్లు ఉంటాయి. ఒక ఎస్సే పేపర్, నాలుగు జనరల్ స్టడీస్ పేపర్లు, రెండు లాంగ్వేజ్ పేపర్లు, ఆప్షనల్‌పై రెండు పేపర్లు ఉంటాయి. మెయిన్‌లో ప్రతిభ చూపిన అభ్యర్థులను ఇంటర్వ్యూకి ఎంపిక చేస్తారు. మెయిన్, ఇంటర్వ్యూల్లో సాధించిన మార్కుల ఆధారంగా యూపీఎస్సీ మెరిట్ లిస్టు ప్రకటిస్తుంది. సివిల్స్‌లో వచ్చిన ర్యాంకు ఆధారంగా ఐఏఎస్, ఐపీఎస్,ఐఎఫ్ఎస్ వంటి సర్వీసులకు ఎంపికచేస్తారు. ఐపీఎస్ కోసం మంచి ర్యాంకుతోపాటు పురుషులు కనీసం 165 సెంటీమీటర్ల ఎత్తు ఉండాలి. ఛాతి వెడల్పు 84 సెంటీమీటర్లుగా ఉండి, గాలి పీల్చినప్పుడు మరో 5 సెంటీమీటర్లు వ్యాకోచించాలి. అలాగే మహిళలు కనీసం 150 ఎత్తు, ఛాతి వెడల్పు 79 సెంటీమీటర్లుగా ఉండి, గాలి పీల్చినప్పుడు 5 సెంటీమీటర్లు వ్యాకోచించాలి. వీటితోపాటు కంటి చూపు, వినికిడి శక్తి, బ్లడ్ ప్రెజర్ తదితరాలను పరిగణలోకి తీసుకుంటారు. నిర్దేశిత ఫిజికల్, మెడికల్ ప్రమాణాలను కలిగిన అభ్యర్థులను ఐపీఎస్‌కు ఎంపికచేస్తారు.

● నేను ఇంటర్మీడియెట్ పూర్తి చేశాను. ప్రస్తుతం నీట్‌కు ప్రిపేర్ అవుతున్నాను. సైన్స్ స్ట్రీమ్‌కు సంబంధించి బెస్ట్ కోర్సుల గురించి తెలపండి?

అనీసా

✣ ప్యూర్ సైన్స్ చదవాలని అనుకుంటే.. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్(ఐఐఎస్ఈఆర్) వంటి ఇన్‌స్టిట్యూట్స్ అందించే సైన్స్ సంబంధిత కోర్సుల్లో చేరడం ఉత్తమం. టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్ (టీఐఎఫ్ఆర్), ఐఐఎస్‌సీ బెంగళూరు లాంటి సంస్థలు అందించే ఇంటిగ్రేటెడ్ బ్యాచిలర్స్, మాస్టర్స్ కోర్సుల్లో చేరొచ్చు. అలాగే యూనివర్సిటీలు/కాలేజీల్లో డిగ్రీ స్థాయిలో బీఎస్సీ.. పీజీ స్థాయిలో ఎంఎస్సీ కోర్సులు పూర్తి చేసుకోవచ్చు. ఆయా కోర్సులు పూర్తయ్యాక సైన్స్ రంగంలో పరిశోధనల దిశగా కెరీర్‌ను మలచుకోవచ్చు.





కరోనా దెబ్బకు అనేక రంగాలు కుదేలైతే, మరికొన్ని ఎదురీదుతున్నాయి. కానీ, ఈ-కామర్స్ మాత్రం తట్టుకొని నిలబడటమే కాదు కొత్త ఉద్యోగాలనూ అందిస్తోంది. తాజాగా ఈ-కామర్స్ దిగ్గజం అమెజాన్ 20వేల సీజనల్ ఉద్యోగాల భర్తీని ప్రారంభించింది. ఇదే దారిలో మరికొన్ని ఈ-కామర్స్ సంస్థలు రిక్రూట్‌మెంట్స్ నిర్వహించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో.. ఉద్యోగార్థులకు ఉపయోగపడేలా ఈ-కామర్స్ రంగ వృద్ధి, ఉద్యోగావకాశాలపై ప్రత్యేక కథనం...

- ఈ కామర్స్ రంగంలో కొనసాగుతున్న నియామకాలు
- కస్టమర్ సర్వీసెస్ విభాగంలో ఉద్యోగాలు లభిస్తున్న వైనం

ఈ-కామర్స్.. కళ కళ!

ఇంటర్నెట్ పునాదిగా

లాక్‌డౌన్, కరోనా పరిస్థితుల కారణంగా ఇంటర్నెట్ వినియోగం విపరీతంగా పెరిగింది. ఇది ఈ-కామర్స్ మరింత వృద్ధికి దోహదం చేసింది. అలాగే స్నేహపూర్వక ప్రభుత్వ విధానాలు సైతం ఈ-కామర్స్ విస్తరణకు దోహదపడుతున్నాయి. బిజినెస్ టు బిజినెస్(బీ2బీ) ఈ-కామర్స్‌లో 100 శాతం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు అనుమతి ఈ రంగ మౌలిక స్వరూపాన్ని మార్చేయనుందని భావిస్తున్నారు.

కలిసొచ్చింది

కరోనా వైరస్.. రవాణా, రెస్టారెంట్లు, క్యాబ్ సేవలు తదితరాలపై ప్రభావం చూపినప్పటికీ.. ఈ-కామర్స్ సంస్థలకు మాత్రం మేలు చేసిందని చెప్పొచ్చు. తాజా అంచనాల ప్రకారం– ప్రస్తుతం 52 శాతం మంది రద్దీగా ఉండే మార్కెట్ ప్రదేశాలకు వెళ్లడం లేదు. ఎక్కువ శాతం మంది ఇంటి నుంచి బయటకెళ్లేందుకు ఇష్టపడటం లేదు. భౌతిక దూరం, కాంటాక్ట్‌లెస్ చెల్లింపులు/డెలివరీ మోడళ్ల అభివృద్ధి తదితరాల ఫలితంగా వినియోగదారుల ప్రవర్తనలో మార్పు కనిపిస్తోంది. ఫలితంగా 2020లో ఈ-కామర్స్ చెల్లింపు ప్లాట్‌ఫాంలు 25.9 శాతం మేర పెరుగుతాయని అంచనా.

భవిష్యత్ భేష్!

ఈ-కామర్స్ భవిష్యత్తు ఉజ్వలంగా కనిపిస్తోంది. కరోనా నేపథ్యంలో గతంలో దూరంగా ఉన్న అనేక మంది ఈ-కామర్స్ సేవలకు మళ్లినట్లు సర్వేలు వెల్లడిస్తున్నాయి. ఈ-కామర్స్ సంస్థలు దాదాపు అన్ని ఉత్పత్తులు, సేవలను ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉంచుతున్నాయి. అంతేకాకుండా అవి తమ కార్యకలాపాను సూక్ష్మ, చిన్న, మధ్యస్థ (ఎంఎస్ఎంఇ) పరిశ్రమలకు విస్తరించడం ద్వారా భౌగోళిక పరిమితులను అధిగమిస్తున్నాయి. ఫలితంగా 2023 నాటికి ఈ-కామర్స్ విస్తరణ 7 ట్రిలియన్ డాలర్లకు చేరుతుందని అంచనా. ఈ పెరుగుదల ప్రస్తుత సంక్షోభ కాలంలో ఉద్యోగాలను కాపాడేందుకు ఉపయోగపడనుంది.



మార్కెట్ డిమాండ్

ప్రస్తుతం అనేక రంగాల్లోని పరిశ్రమలు, కంపెనీలు ఖర్చులను తగ్గించుకొనేందుకు ప్రయత్నిస్తున్నాయి. వేతన కోతలు, నియామకాలను నిలిపివేయడం వంటి చర్యలు తీసుకుంటున్నాయి. అయితే ఈ-కామర్స్–అనుబంధ విభాగాలు, హెల్త్‌కేర్, గేమింగ్ పరిశ్రమలు మాత్రం కరోనా వైరస్ వల్ల సానుకూల ఫలితాలను చవిచూస్తున్నాయి. ఆన్‌లైన్ షాపింగ్‌కు డిమాండ్ పెరగడంతో ఈ-కామర్స్ సంస్థలు నియామకాలకు సిద్ధమవుతున్నాయి.

అనుకూలతలు

ఈ-కామర్స్ వృద్ధికి పలు కారణాలను పేర్కొనవచ్చు. వాటిలో ప్రపంచీకరణ ముఖ్యమైంది. ప్రపంచీకరణ వల్ల దేశాల మధ్య దూరం తగ్గిపోయింది. టెక్నాలజీ, రాకపోకలు, ఇంటర్నెట్, డిజిటలైజేషన్ ఊపందుకుంది. ఇది ఈ-కామర్స్ రంగానికి బాగా ఉపయోగపడింది. ప్రపంచ వ్యాప్త వినియోగదారుల నెట్‌వర్క్ ఏర్పాటుకు దోహదపడింది. అలాగే ఈ-కామర్స్ తక్కువ ఖర్చుతో వస్తువులు, సేవలను అందిస్తోంది. ఆఫ్‌లైన్‌తో పోల్చితే ఈ-కామర్స్‌లో మౌలిక సదుపాయాలపై చేసే వ్యయం తక్కువగా ఉంటుంది. అలాగే ఈ-కామర్స్ వెబ్‌సైట్‌లు 24/7 యాక్సెస్‌ను అందిస్తుండటం కూడా వాటికి కలిసొస్తోంది.

కెరీర్ మార్గాలు

ఇంటర్ నుంచి డిగ్రీ, పీజీ వంటి సంబంధిత కోర్సులు పూర్తి చేసిన వారు ఎవరైనా.. ఈ రంగంలోని వివిధ విభాగాల్లో ఉద్యోగాలు సొంతం చేసుకోవచ్చు. ఇ-కామర్స్ రంగాన్ని తమ కెరీర్‌గా ఎంచుకోవాలనే ఆసక్తి ఉన్న వారు నాలుగు మార్గాల్లో వెళ్లొచ్చు.

- **మార్కెటింగ్:** ఉత్పత్తులు, సేవలను మార్కెట్ చేసే క్రమంలో ఈ-కామర్స్ సంస్థలకు సృజనాత్మకత, మార్కెటింగ్ నైపుణ్యాలు కలిగిన అభ్యర్థుల అవసరం ఏర్పడుతుంది. ఈ విభాగంలో ఎస్ఈవో, మొబైల్ మార్కెటింగ్, ఈ-మార్కెటింగ్, డిజిటల్ మార్కెటింగ్, కోర్సులు చేసిన అభ్యర్థులకు అవకాశాలు లభిస్తాయి.
- **నిర్వహణ:** నిర్వాహక నైపుణ్యాలు కలిగి..సంస్థలో వివిధ బాధ్యతలు నిర్వహించగల అభ్యర్థులకు నిర్వహణ, లాజిస్టిక్ కంపెనీలు, వేర్‌హౌజ్, సప్లయ్ చైన్ విభాగాల్లో ఉద్యోగాలు లభిస్తాయి. ప్రొడక్ట్, కంటెంట్ మేనేజ్‌మెంట్ కోర్సులు చేసిన అభ్యర్థులకు ఈ విభాగంలో అవకాశాలు ఉంటాయి.
- **ఆర్థికం:** లీగల్, అకౌంట్స్, హెచ్ఆర్, ఇతర ఆర్థిక కార్యకలాపాలు నిర్వహించే విభాగాల్లో ఆర్థిక నైపుణ్యాలు కలిగిన వారికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. ఈ-కామర్స్, బిజినెస్ ఆపరేషన్స్ కోర్సులు చేసిన అభ్యర్థులు వీటిని అందుకోవచ్చు.
- **సాంకేతిక విభాగం:** ఐటీ కన్సల్టెంట్, వెబ్ డెవలపర్, ఫ్రంట్ ఎండ్, బ్యాక్ ఎండ్ టెక్నికల్ సపోర్ట్ ఎగ్జిక్యూటివ్ విభాగాల్లో పనిచేసేందుకు సాంకేతిక నైపుణ్యాలు అవసరం. సైబర్‌లా అండ్ ఆకౌంటింగ్ కోర్సులు చేసిన వారికి ఈ విభాగాల్లో ఉద్యోగ అవకాశాలు ఉంటాయి.

అమెజాన్‌లో 20 వేల జాబ్‌లు

తాజాగా అమెజాన్ కస్టమర్‌కేర్ సేవల విభాగంలో 20 వేల సీజనల్ ఉద్యోగాలను భర్తీ చేయనున్నట్లు ప్రకటించింది. హైదరాబాద్ సహా పుణె, కోయంబత్తూరు, నొయిడా, కోల్‌కతా, జైపూర్, ఛండీగఢ్, మంగళూరు, ఇండోర్, భోపాల్, లక్నోల్లో ఈ ఉద్యోగాలను భర్తీ చేయనుంది. ఎంపికైన వారికి నెలకు రూ.15వేల నుంచి రూ.20 వేలు అందించనుంది. ఈ ఉద్యోగాలకు ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణులై ఇంగ్లిష్/ హిందీ/తెలుగు/కన్నడ/తమిళ భాషల్లో నైపుణ్యం ఉన్నవారు దరఖాస్తు చేసుకోవచ్చు. ఆన్‌లైన్ ఇంటర్వ్యూ నిర్వహించి అభ్యర్థులను సీజనల్ కస్టమర్ కేర్ అసోసియేట్ ఉద్యోగానికి ఎంపిక చేస్తారు.

> **ఇంటి నుంచి పనిచేయొచ్చు**
>
> వినియోగదారుల నుంచి డిమాండ్ పెరిగిన నేపథ్యంలో కస్టమర్ సర్వీస్ విభాగంలో రిక్రూట్‌మెంట్ అవసరాలను ఎప్పటికప్పుడు గమనిస్తున్నాం. భారత్‌తోపాటు ప్రపంచ వ్యాప్తంగా పండగల సీజన్ ప్రారంభం కానుండటంతో వచ్చే ఆరు నెలల్లో కస్టమర్ల పెరిగే అవకాశం ఉంది. కొత్తగా నియమించుకునే అసోసియేట్లు మా ఆఫీసులతోపాటు వర్చువల్ కస్టమర్ సర్వీస్ ప్రోగ్రామ్ ద్వారా ఇంటి నుంచి సైతం పనిచేసే వెసులుబాటు ఉంది.
>
> అక్షయ్ ప్రభు, డైరెక్టర్, కస్టమర్ సర్వీస్, అమెజాన్ ఇండియా

విద్యా, ఉద్యోగ సమాచారం

జీజీహెచ్,అనంతపురంలో ఉద్యోగాలు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి చెందిన అనంతపురంలోని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్(జీజీహెచ్)... ఒప్పంద ప్రాతిపదికన ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 182
- **పోస్టుల వివరాలు:** స్టాఫ్ నర్స్, ఫిజికల్ డైరెక్టర్, డైటీషియన్, ఫార్మసిస్ట్, రేడియోగ్రాఫర్స్, డార్క్ రూం అసిస్టెంట్, మెడికల్ రికార్డ్ అసిస్టెంట్ తదితరాలు.
- **అర్హత:** పోస్టును అనుసరించి ఇంటర్మీడియెట్, డిప్లొమా, జీఎన్ఎం/బీఎస్సీ నర్సింగ్, ఏదైనా గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణత, సంబంధిత ట్రెయినింగ్ సర్టిఫికెట్, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** అకడెమిక్ మెరిట్, ఇతర వివరాల ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 22.07.2020
- **వెబ్‌సైట్:** ananthapuramu.ap.gov.in/

నేషనల్ సీడ్స్ కార్పొరేషన్‌లో 220 ఉద్యోగాలు

భారత ప్రభుత్వ రంగ సంస్థ మినీ రత్న కంపెనీ నేషనల్ సీడ్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్ఎస్‌సీఎల్)... ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 220
- **పోస్టుల వివరాలు:** అసిస్టెంట్–03, మేనేజ్‌మెంట్ ట్రెయినీ–39, సీనియర్ ట్రెయినీ–59,ట్రెయినీ అండ్ ట్రెయినీ మెట్–115.
- **విభాగాలు:** ప్రొడక్షన్, హార్టికల్చర్, మార్కెటింగ్, హ్యూమన్ రిసోర్సెస్, క్వాలిటీ కంట్రోల్, లాజిస్టిక్స్, అకౌంట్స్ తదితరాలు.
- **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో ఐటీఐ, బీఎస్సీ, బీఈ/బీటెక్, ఎంబీఏ, ఎంఎస్సీ, పీజీ డిగ్రీ/డిప్లొమా ఉత్తీర్ణత, కంప్యూటర్ నాలెడ్జ్, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** రాత పరీక్ష, స్కిల్ టెస్ట్/ ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తుకు చివరి తేది:** త్వరలో ప్రకటిస్తారు.
- **వెబ్‌సైట్:** https://www.indiaseeds.com/




ఐకార్-డీఎఫ్ఎండీలో వివిధ ఖాళీలు

ఉత్తరాఖండ్(నైనిటాల్)లోని ఐకార్–డైరెక్టరేట్ ఆఫ్ ఫుట్ అండ్ మాత్ డిసీజ్ (డీఎఫ్ఎండీ).. ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 11
- **పోస్టుల వివరాలు:** సీనియర్ రీసెర్చ్ ఫెలో–08, యంగ్ ప్రొఫెషనల్–03.
- **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో మాస్టర్స్ డిగ్రీ, పోస్టు గ్రాడ్యుయేషన్/ఎంసీఏ/ఎంబీఏ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 20.07.2020
- **వెబ్‌సైట్:** http://www.pdfmd.ernet.in/

టీఎస్‌పీసీబీలో ఖాళీలు



హైదరాబాద్‌లోని తెలంగాణ స్టేట్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్(టీఎస్‌పీసీబీ).. ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 04
- **పోస్టుల వివరాలు:** లీగల్ కన్సల్టెంట్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కన్సల్టెంట్.
- **అర్హత:** పోస్టును అనుసరించి ఎల్ఎల్‌బీ, బీఈ/బీటెక్/ఎంసీఏ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 24.07.2020
- **వెబ్‌సైట్:** tspcb.cgg.gov.in/default.aspx

ఎయిమ్స్, రాజ్‌కోట్‌లో టీచింగ్ పోస్టులు

రాజ్‌కోట్(గుజరాత్)లోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఎయిమ్స్).. టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 23
- **పోస్టుల వివరాలు:** ప్రొఫెసర్–03, అడిషనల్ ప్రొఫెసర్–03, అసోసియేట్ ప్రొఫెసర్–05, అసిస్టెంట్ ప్రొఫెసర్–12.
- **విభాగాలు:** అనాటమీ, బయోకెమిస్ట్రీ, ఫిజియాలజీ.
- **అర్హత:** సంబంధిత స్పెషలైజేషన్స్‌లో పోస్టుగ్రాడ్యుయేట్ డిగ్రీ(ఎండీ/ఎంఎస్) ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 05.08.2020
- **వెబ్‌సైట్:** https://www.aiimsjodhpur.edu.in/aiimsrajkot/

ఆర్ఐఎన్ఎల్‌లో మెడికల్ ఆఫీసర్ పోస్టులు

విశాఖపట్నంలోని రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ (ఆర్ఐఎన్ఎల్)... ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 04
- **పోస్టుల వివరాలు:** మెడికల్ ఆఫీసర్
- **అర్హత:** ఎంబీబీఎస్ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **వయసు:** 01.07.2020 నాటికి 40 ఏళ్ల మించకూడదు.
- **ఎంపిక విధానం:** ఆన్‌లైన్ టెస్టు, పర్సనల్ ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం:** 18.07.2020
- **దరఖాస్తులకు చివరి తేది:** 08.08.2020
- **వెబ్‌సైట్:** https://www.vizagsteel.com/indexhindi.asp

డైట్, పుణెలో ఉద్యోగాలు

పుణెలోని డిఫెన్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ (డైట్)..టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 10
- **పోస్టుల వివరాలు:** ప్రొఫెసర్–01, అసోసియేట్ ప్రొఫెసర్–02, అసిస్టెంట్ ప్రొఫెసర్–06.
- **విభాగాలు:** స్కూల్ ఆఫ్ క్వాంటమ్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, స్కూల్ ఆఫ్ రోబోటిక్స్, టెక్నాలజీ మేనేజ్‌మెంట్, కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్.
- **అర్హత:** పోస్టును అనుసరించి పోస్టుగ్రాడ్యుయేషన్ డిగ్రీ, సంబంధిత సబ్జెక్టుల్లో పీహెచ్‌డీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరితేది:** 07.08.2020
- **వెబ్‌సైట్:** https://diat.ac.in/

నబీలో ప్రాజెక్ట్ స్టాఫ్

భారత ప్రభుత్వ సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ బయోటెక్నాలజీ విభాగానికి చెందిన నేషనల్ అగ్రి ఫుడ్ బయోటెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్(నబీ)... తాత్కాలిక ప్రాతిపదికన ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 09
- **పోస్టుల వివరాలు:** సీనియర్ రీసెర్చ్ ఫెలో, జూనియర్ రీసెర్చ్ ఫెలో, ప్రాజెక్ట్ ఫెలో.
- **అర్హత:** పోస్టును అనుసరించి పీజీ డిగ్రీ(బేసిక్ సైన్స్)/గ్రాడ్యుయేషన్ / పోస్ట్‌గ్రాడ్యుయేషన్ (ప్రొఫెషనల్ కోర్సు),ఎంటెక్/ఎంఎస్సీ బయోటెక్నాలజీ ఉత్తీర్ణత, నెట్, సీఎస్ఐఆర్–యూజీసీ నెట్ అర్హత ఉండాలి.
- **ఎంపిక విధానం:** వీడియో కాన్ఫరెన్స్ ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా ఎంపిక జరుగుతుంది.
- **ఈమెయిల్:** recttscholarnabi@gmail.com
- **దరఖాస్తులకు చివరి తేది:** 20.07.2020
- **వెబ్‌సైట్:** https://nabi.res.in

అప్రెంటిస్ — అలిమ్‌కోలో ఐటీఐ అప్రెంటిస్ ఖాళీలు

భారత ప్రభుత్వ సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖకు చెందిన ఆర్టిఫిషియల్ లింబ్స్ మాన్యుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(అలిమ్‌కో).. అప్రెంటిస్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 74
- **పోస్టుల వివరాలు:** ఐటీఐ అప్రెంటిస్
- **ట్రేడులు:** ఫిట్టర్, ఎలక్ట్రీషియన్, ఎలక్ట్రానిక్స్ మెకానిక్, కార్పెంటర్, టర్నర్, ప్లంబర్ తదితరాలు.
- **అర్హత:** ఇంటర్మీడియెట్, సంబంధిత ట్రేడులో ఐటీఐ ఉత్తీర్ణత. » **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **ఈమెయిల్:** apprentice@alimco.in
- **దరఖాస్తులకు చివరి తేది:** 20.07.2020
- **వెబ్‌సైట్:** https://www.alimco.in/

అడ్మిషన్స్ — బీసీసీఎల్‌లో డీజీఎన్ఎం కోర్సు

కోల్ ఇండియా లిమిటెడ్ సబ్సిడరీ సంస్థ అయిన ధన్‌బాద్‌లోని భారత్ కోకింగ్ కోల్ లిమిటెడ్ (బీసీసీఎల్)... 2020–21 విద్యాసంవత్సరానికి ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.

- **కోర్సు:** డిప్లొమా ఇన్ జనరల్ నర్సింగ్ అండ్ మిడ్‌వైఫరీ
- **అర్హత:** 10+2/ఇంటర్మీడియెట్ ఉత్తీర్ణత
- **వయసు:** 30.09.2020 నాటికి 17–23 ఏళ్ల మధ్య ఉండాలి.
- **ఎంపిక విధానం:** ప్రవేశ పరీక్ష ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **ప్రవేశ పరీక్ష తేది:** 14.09.2020
- **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేది:** 29.07.2020
- **వెబ్‌సైట్:** https://www.coalindia.in/index.html

ఎన్ఎంఐలో ఎంఫ

న్యూఢిల్లీలోని భారత ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖకు చెందిన నేషనల్ మ్యూజియం ఇన్‌స్టిట్యూట్ (ఎన్ఎంఐ)... 2020–21 విద్యాసంవత్సరానికి ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.

- **కోర్సులు:** ఎంఏ హిస్టరీ ఆఫ్ ఆర్ట్, ఎంఏ కన్సర్వేషన్, ఎంఏ మ్యూజియాలజీ.
- **అర్హత:** గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణత, క్లాసికల్/ఫారిన్ లాంగ్వేజెస్ నాలెడ్జ్.
- **ఎంపిక విధానం:** రాత పరీక్ష/ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **ఈమెయిల్:** ara.nmi@gov.in
- **దరఖాస్తులకు చివరి తేది:** 31.07.2020
- **వెబ్‌సైట్:** http://nmi.gov.in/



దిక్సూచి

సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డులో

అసిస్టెంట్ మేనేజర్లు

సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) గ్రేడ్ - A ఆఫీసర్ క్యాడర్‌లో అసిస్టెంట్ మేనేజర్ల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. జనరల్, లీగల్, ఐటీ తదితర విభాగాల్లో మొత్తం 147 ఖాళీలను ప్రకటించింది. ఆన్‌లైన్ ఎగ్జామ్, ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. ఆసక్తిగల అభ్యర్థులు కొద్దిగా శ్రమిస్తే మంచి హోదాతో ఉద్యోగాన్ని సొంతం చేసుకోవచ్చు.

ఆన్‌లైన్ ఎగ్జామ్ వివరాలు

- **ఫేజ్ - 1:** ఇందులో రెండు పేపర్లు ఉంటాయి. ఒక్కో పేపర్‌కు 100 మార్కులు కేటాయించారు. అన్ని విభాగాలవారికి మొదటిపేపర్‌లో జనరల్ అవేర్‌నెస్, ఇంగ్లీష్ లాంగ్వేజ్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, రీజనింగ్ అంశాలకు సంబంధించి మొత్తం 100 మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు ఇస్తారు. రెండో పేపర్‌లో జనరల్ విభాగానికి కామర్స్, అకౌంటెన్సీ, మేనేజ్‌మెంట్, ఫైనాన్స్, కాస్టింగ్, కంపెనీస్ యాక్ట్, ఎకనామిక్స్‌కు సంబంధించిన 100 మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు అడుగుతారు. రీసెర్చ్ విబాగానికి ఎకనామిక్స్, ఎకనామెట్రిక్స్, స్టాటిస్టిక్స్, ఫైనాన్స్ అండ్ కామర్స్ సంబంధిత ప్రశ్నలు ఇస్తారు. మిగిలిన విభాగాలకు వాటికి ప్రత్యేకించిన అంశాలపై ప్రశ్నలు అడుగుతారు. మొదటి పేపర్‌కు 60 నిమిషాలు, రెండో పేపర్‌కు 40 నిమిషాల పరీక్ష సమయం ఉంటుంది. మొదటి పేపర్‌కు 30 శాతం, రెండో పేపర్‌కు 40 శాతం కటాఫ్ మార్కులుగా నిర్ణయించారు. మొత్తమ్మీద 40 శాతం మార్కులు రావాలి.
- **ఫేజ్ - 2:** ఇందులో కూడా రెండు పేపర్లు ఉంటాయి. మొదటి పేపర్‌లో అన్ని విభాగాలవారికి ఇంగ్లీషులో డ్రాఫ్టింగ్ స్కిల్స్‌పై డిస్క్రిప్టివ్ టెస్టు ఉంటుంది. రెండో పేపర్‌లో ఆయా విభాగాలకు సంబంధించి ఫేజ్ - 1లో వలే ప్రశ్నలు ఇస్తారు. పరీక్ష సమయం, కటాఫ్ మార్కులు కూడా ఫేజ్-1లో ఇచ్చిన విధంగానే ఉంటాయి.
- **ఇంటర్వ్యూ:** ఆన్‌లైన్ ఎగ్జామ్‌లో ప్రతిభ ఆధారంగా షార్ట్‌లిస్ట్ చేసినవారికి ఇంటర్వ్యూ ఉంటుంది. ఇంటర్వ్యూకి హిందీ లేదా ఇంగ్లీషు మాధ్యమాన్ని ఎంచుకోవచ్చు. ఫేజ్ - 2 ఎగ్జామ్‌కు 85 శాతం, ఇంటర్వ్యూకి 15 శాతం వెయిటేజీ ఇస్తారు.

విభాగాలవారీ అర్హతలు

జనరల్

- ఈ విభాగంలో అధికంగా 80 ఖాళీలు ఉన్నాయి.
- ఏదైనా స్పెషలైజేషన్‌తో పోస్ట్ గ్రాడ్యుయేషన్ లేదా ఎల్ఎల్‌బీ డిగ్రీ చేసినవారు అర్హులు. బీఈ, బీటెక్, సీఏ, సీఎస్ ఉత్తీర్ణులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.

లీగల్

- ఈ విభాగంలో 34 (బ్యాక్‌లాగ్‌లు 6)) ఖాళీలు ఉన్నాయి.
- గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి ఎల్ఎల్‌బీ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.

ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ

- ఇందులో 22 (బ్యాక్‌లాగ్‌లు 5) ఖాళీలు ఉన్నాయి.
- కంప్యూటర్ సైన్స్, ఐటీ విభాగాల్లో పీజీ చేసినవారు; ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, ఐటీ, కంప్యూటర్ సైన్స్ విభాగాల్లో ఇంజనీరింగ్ డిగ్రీ చేసినవారు దరఖాస్తు చేసుకోవచ్చు.

ఇంజనీరింగ్

- సివిల్ విభాగంలో 1 (బ్యాక్‌లాగ్) పోస్టు, ఎలక్ట్రికల్ విభాగంలో 4 (బ్యాక్‌లాగ్ 1) పోస్టులు ఉన్నాయి.
- సివిల్/ ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో బీఈ / బీటెక్ ఉత్తీర్ణులు అర్హులు.

రీసెర్చ్

- ఇందులో 5 (బ్యాక్‌లాగ్ 1) ఖాళీలు ఉన్నాయి.
- కామర్స్, ఎకనామిక్స్, స్టాటిస్టిక్స్, ఎకనామెట్రిక్స్, బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (ఫైనాన్స్) విభాగాల్లో పీజీ చేసినవారు అర్హులు.

ముఖ్య సమాచారం

- ఫేజ్ - 1 ఆన్‌లైన్ ఎగ్జామ్ సెంటర్లు: విజయవాడ, విశాఖపట్నం, కర్నూలు, రాజమండ్రి, గుంటూరు.
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 31
- వెబ్‌సైట్: www.sebi.gov.in/

ఉద్యోగాలు

ట్రేడ్ అప్రెంటీసులు

HINDUSTAN COPPER LIMITED (A Government of India Enterprise)

హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్ ట్రేడ్ అప్రెంటీసుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ఖాళీలు: 290
- ట్రేడ్స్ వారీ ఖాళీలు: మైన్స్ మేట్ 60, మైన్స్ బ్లాస్టర్ 100, డీజిల్ మెకానిక్ 10, ఫిట్టర్ 30, టర్నర్ 5, గ్యాస్ అండ్ ఎలక్ట్రిక్ వెల్డర్ 25, ఎలక్ట్రీషియన్ 40, ఎలక్ట్రానిక్స్ మెకానిక్ 6, సివిల్ డ్రాఫ్ట్స్‌మన్ 2, మెకానికల్ డ్రాఫ్ట్స్‌మన్ 5, కంప్యూటర్ ఆపరేటర్ & ప్రోగ్రామింగ్ అసిస్టెంట్ 2, సర్వేయర్ 5.
- అర్హత: పదోతరగతి ఉత్తీర్ణతతోపాటు సంబంధిత ట్రేడ్‌లో ఐటీఐ కోర్సు పూర్తిచేసి ఉండాలి.
- వయసు: 18 నుంచి 30 ఏళ్ల మధ్య ఉండాలి.
- ఎంపిక: అకడమిక్ ప్రతిభ ఆధారంగా
- వెయిటేజీ: ఐటీఐ మార్కులకు 30 శాతం, పదోతరగతి మార్కులకు 70 శాతం వెయిటేజీ ఇస్తారు.
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 25
- వెబ్‌సైట్: hindustancopper.com

టీఎంసీలో సిబ్బంది

TATA MEMORIAL CENTRE

ముంబైలోని టీఎంసీ ఆధ్వర్యంలోని అడ్వాన్స్‌డ్ సెంటర్ ఫర్ ట్రీట్‌మెంట్ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ ఇన్ క్యాన్సర్ కింది ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతుంది.

- ఖాళీలు: 146
- ఉద్యోగాలు: సైంటిఫిక్ ఆఫీసర్లు, ఆఫీసర్ ఇన్‌చార్జ్, నర్సులు, జూనియర్ ఇంజనీర్లు, ఫోర్‌మెన్, సైంటిఫిక్ అసిస్టెంట్, అసిస్టెంట్ మెడికల్ సోషల్ వర్కర్
- అర్హత: ఐటీఐ / డిప్లొమా / బీఎస్సీ / బీఫార్మసీ / ఎంఎస్సీ / పీహెచ్‌డీ పూర్తిచేసి ఉండాలి.
- ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 7
- వెబ్‌సైట్: www.actrec.gov.in



SCHOLARSHIP ALERT

Description: Defence Research and Development Establishment (DRDE), Defence Research and Development Organisation (DRDO) invites applications for DRDE Junior Research Fellowship in Chemistry 2020 from MSc in Chemistry degree holders.

DRDE Junior Research Fellowship in Chemistry 2020

Eligibility: The fellowship is open for candidates below 28 years of age who hold an MSc degree in Chemistry (Physical/ Analytical/ Organic/ Inorganic).
Prizes & Rewards: INR 31,000 plus HRA and medical facilities
Last Date to Apply: 29-07-2020
Application mode: Via walk-in-interview
Short Url: www.b4s.in/aj/RDO4

Description: Defence Research and Development Organisation (DRDO) invites applications for DRDO Junior Research Fellowship in Chemistry 2020 from MSc in Chemistry degree holders.

DRDO Junior Research Fellowship in Chemistry 2020

Eligibility: The fellowship is open for candidates below 28 years of age who hold an MSc degree in Chemistry (Physical/ Analytical/ Organic/ Inorganic). They must be CSIR-UGC NET & GATE qualified.
Prizes & Rewards: INR 31,000 plus HRA and medical facilities
Last Date to Apply: 29-07-2020
Application mode: Via walk-in-interview
Short Url: www.b4s.in/aj/RDO2

Description: Buddy4Study India Foundation invites scholarship applications from Class 10 passed students studying in Class 11 and 12 for EWS Scholarship. The scholarship program is meant to support students belonging to Economically Weaker Sections (EWS) of the society.
Eligibility: The scholarship is open for Class 10 passed students studying in Class 11

EWS Scholarship for Class 10 Passed Students 2020

and 12. Marks obtained in Class 10 board examination should be at least
50%. The annual income of the family should be less than INR 6 lakhs per annum.
Prizes & Rewards: Selected students will get scholarship of INR 10,000
Last Date to Apply: 31-07-2020
Application mode: Online applications only
Short Url: www.b4s.in/aj/EWS1

Courtesy: www.buddy4study.com



పారా మెడికల్ పోస్టులు

సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్(సిఆర్‌పిఎఫ్) పారా మెడికల్ సిబ్బంది నియామకానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. దేశ వ్యాప్తంగా గ్రూప్ 'బి', గ్రూప్ 'సి' నాన్ గెజిటెడ్, నాన్ మినిస్టీరియల్ కేడర్లలో 789 ఖాళీలను ప్రకటించారు. అర్హులైన అభ్యర్థులు ఆగస్టు 31లోగా దరఖాస్తు చేసుకోవచ్చు.

ఎంపిక

శారీరక సామర్థ్య పరీక్షలు, రాత పరీక్ష ద్వారా నియామకాలు ఉంటాయి.

- ఎంపిక నాలుగు దశలుగా ఉంటుంది.
- మొదటి దశలో ఫిజికల్ స్టాండర్డ్ టెస్ట్, ఫిజికల్ ఎఫిషియెన్సీ టెస్ట్ ఉంటాయి. ఎత్తు, ఛాతీ, బరువు వంటి అంశాలకు తోడు సంబంధిత డాక్యుమెంట్లను పరిశీలిస్తారు.
- రెండో దశలో రాత పరీక్ష ఉంటుంది. పరీక్ష సమయం రెండు గంటలు కాగా ప్రశ్నపత్రాన్ని హిందీ, ఇంగ్లీషు మాధ్యమాల్లో ఇస్తారు. మొత్తం 100 మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు ఇస్తారు. ఒక్కో ప్రశ్నకు ఒక మార్కు. మార్కులు 100. ప్రశ్న పత్రంలో రెండు పార్టులు ఉంటాయి. ప్రతి పార్టుకు 50 మార్కులు కేటాయించారు. మొదటి పార్టులో జనరల్ ఇంటెలిజెన్స్ అండ్ రీజనింగ్ నుంచి 10 ప్రశ్నలు, జనరల్ అవేర్‌నెస్ నుంచి 10 ప్రశ్నలు, న్యూమరికల్ ఆప్టిట్యూడ్ నుంచి 15 ప్రశ్నలు, ఇంగ్లీష్ లేదా హిందీ కాంప్రహెన్షన్ నుంచి 15 ప్రశ్నలు ఇస్తారు. రెండోపార్టులో సంబంధిత పోస్టులకు సంబంధించిన విభాగాల నుంచి ప్రశ్నలు అడుగుతారు.
- మూడో దశలో ట్రేడ్, స్కిల్ టెస్టులను నిర్వహిస్తారు. పారా మెడికల్ విభాగాలకు సంబంధించి ట్రేడ్ టెస్ట్ ఉంటుంది. ఈ టెస్టుకు 20 మార్కులు. సంబంధిత టూల్స్, ఎక్విప్‌మెంట్ వినియోగంలో అభ్యర్థి సామర్థ్యానికి 10 మార్కులు, పరిజ్ఞానానికి 5 మార్కులు ఉంటాయి. ఏడాదికి ఒక మార్కు చొప్పున అనుభవానికి గరిష్ఠంగా 5 మార్కులు ఇస్తారు.
- నాలుగో దశలో భాగంగా పై టెస్టుల న్నింటిలో అర్హత పొందిన వారికి చివరిగా మెడికల్ ఎగ్జామినేషన్ నిర్వహిస్తారు.

ఇన్ స్పెక్టర్

డైటీషియన్ విభాగంలో 1 పోస్టు ఉంది.

సబ్ ఇన్‌స్పెక్టర్లు

ఈ కేడర్‌లో 183 ఖాళీలు ఉన్నాయి. వీటిలో స్టాఫ్ నర్సులు 175, రేడియోగ్రాఫర్లు 8.

అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్లు

ఈ కేడర్‌లో 158 ఖాళీలు ఉన్నాయి. వీటిలో ఫార్మాసిస్టులు 84, ఫిజియోథెరపిస్టులు 5, డెంటల్ టెక్నీషియన్ 4, లేబరేటరి టెక్నీషియన్ 64, ఎలక్ట్రో కార్డియోగ్రఫీ టెక్నీషియన్ 1.

హెడ్ కానిస్టేబుల్

ఈ కేడర్‌లో ఖాళీలు 197. వీటిలో ఫిజియోథెరఫీ అసిస్టెంట్లు, నర్సింగ్ అసిస్టెంట్లు, మెడికల్ ఖాళీలు 88 వరకూ ఉన్నాయి. మిడ్‌వైఫ్‌లు 3, డయాలసిస్ టెక్నీషియన్లు 8, జూనియర్ ఎక్స్‌రే అసిస్టెంట్లు 84, లేబరేటరి అసిస్టెంట్లు 5, ఎలక్ట్రీషియన్ 1, స్టీవార్డులు 3, ల్యాబ్ టెక్నీషియన్ 1, రేడియోగ్రాఫర్ 1, వెటర్నరీ 3 ఖాళీలు ఉన్నాయి.

కానిస్టేబుల్

ఈ విభాగంలో 250 ఖాళీలు ఉన్నాయి. వీటిలో మసల్చీలు 4, కుక్‌లు 116, సఫాయీ కర్మచారులు 121, వాషర్‌మన్ 5, టేబుల్ బోయ్ 1, డబ్ల్యూ / సి 3.

సూచనలు

- **దరఖాస్తు ఫీజు:** గ్రూప్ 'బి' ఉద్యోగాలకు రూ.200; గ్రూప్ 'సి' ఉద్యోగాలకు రూ.100 (ఎస్సీ, ఎస్టీ, మహిళలకు ఫీజు మినహాయించారు)
- **ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ:** ఆగస్టు 31. **రాత పరీక్ష తేదీ:** డిసెంబరు 20.
- **పరీక్ష కేంద్రం:** హైదరాబాద్. **వెబ్‌సైట్:** www.crpf.gov.in

దిక్సూచి



సాయుధ దళాల వైద్య సేవల విభాగం (ఆర్మ్‌డ్ ఫోర్సెస్ మెడికల్ సర్వీసెస్) షార్ట్ సర్వీస్ కమిషన్డ్ (ఎస్ఎస్‌సీ) ఆఫీసర్ల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. మొత్తం 300 ఖాళీలు ఉన్నాయి. పురుషులకు 270, మహిళలకు 30 ఖాళీలను కేటాయించారు. ఇంటర్వ్యూ ద్వారా నియామకాలు ఉంటాయి. మెడికల్ ఆఫీసర్‌గా ఎంపికైన అభ్యర్థులు దేశ విదేశాల్లో ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ విభాగాల్లో పనిచేయాలి.

సాయుధ దళాల్లో మెడికల్ ఆఫీసర్లు

విద్యార్హతలు, వయసు

★ ఎంబీబీఎస్ కోర్సు పూర్తిచేసినవారు దరఖాస్తు చేసుకోవచ్చు.
★ కోర్సు పూర్తిచేయడానికి రెండుకంటే ఎక్కువ ఛాన్స్‌లు తీసుకొన్న వారు దరఖాస్తుకు అనర్హులు.
★ స్టేట్ మెడికల్ కౌన్సిల్ లేదా మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాలో శాశ్వత గుర్తింపు తప్పనిసరి.
★ పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీ / డిప్లొమా కోర్సులు చేసిన అభ్యర్థులు కూడా అర్హులే.
★ జూన్ 30 నాటికి కోర్సుకు సంబంధించిన ఇంటర్న్‌షిప్ పూర్తికావాలి.
★ డిసెంబరు 31 నాటికి 45 ఏళ్ల మించకూడదు.

జీతభత్యాలు

★ సాయుధ దళాల్లో ఎంపికైన డాక్టర్లకు కెప్టెన్ హోదా కల్పిస్తారు.
★ బేసిక్ వేతనం రూ.61300, ఎంఎస్‌పీ రూ.15,500 సహా హెచ్ ఆర్ఏ ఇస్తారు.
★ ప్రధాన నగరాల్లో ట్రాన్స్‌పోర్టు అలవెన్స్ కింద రూ.3600 నుంచి రూ.7200 వరకు చెల్లిస్తారు.
★ ఏడాదికి రూ.20000 డీఏ ఇస్తారు.
★ పీజీ అభ్యర్థులకు స్పెషల్ అలవెన్స్ ఉంటుంది.

పదోన్నతులు

★ కెప్టెన్ హోదా నుంచి మేజర్, లెఫ్టినెంట్ కల్నల్ ర్యాంకుల వరకూ ఎదిగే అవకాశం ఉంది.
★ ఎస్ఎస్‌సీ ఆఫీసర్‌గా నాలుగేళ్ల సర్వీసు పూర్తయిన తరవాత మేజర్ హోదా కల్పిస్తారు
★ అదే పదకొండేళ్ల సర్వీసు పూర్తయితే లెఫ్టినెంట్ కల్నల్ లేదా తత్సమాన హోదా లభిస్తుంది.
★ డిసెంబరు 31 నాటికి 30 ఏళ్ల నిండిన ఎంబీబీఎస్ అభ్యర్థులు, 31 ఏళ్ల నిండిన పీజీ డిప్లొమా అభ్యర్థులు, 35 ఏళ్ల నిండిన పీజీ అభ్యర్థులు డిపార్టుమెంటల్ పర్మనెంట్ కమిషన్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు.

ఇంటర్వ్యూ వివరాలు

★ షార్ట్ సర్వీస్ కమిషన్డ్ ఆఫీసర్ల ఎంపికలో ఇంటర్వ్యూనే కీలకం. కాబట్టి అభ్యర్థులు ముందుగా ప్రిలిమినరీ మెడికల్ చెకప్ చేయించుకోవడం మంచిది.
★ ఎస్ఎస్‌సీ ఇంటర్వ్యూలో భాగంగా మొదట స్పెషల్ మెడికల్ ఎగ్జామినేషన్ బోర్డు ఇంటర్వ్యూ ఉంటుంది. ఇందులో అభ్యర్థుల మెడికల్ ఫిట్‌నెస్‌ను ధృవీకరిస్తారు. ఇక్కడ అన్‌ఫిట్‌గా తేలితే అప్పీల్ మెడికల్ బోర్డుకు దరఖాస్తు చేసుకోవాలి. ఇక్కడ కూడా అన్‌ఫిట్ అయితే రివ్యూ మెడికల్ బోర్డుకు దరఖాస్తు చేసుకోవాలి. ఆర్ఎంబీ నిర్ణయం ప్రకారమే పోస్టింగు లభిస్తుంది.
★ ఎన్‌సీసీ సర్టిఫికెట్ ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది. 'A' సర్టిఫికెట్ ఉన్నవారికి రెండు మార్కులు, 'B' సర్టిఫికెట్ ఉన్నవారికి మూడు మార్కులు, 'C' సర్టిఫికెట్ ఉన్నవారికి 5 మార్కులు వెయిటేజీ ఇస్తారు.
★ మొదటిసారి ఇంటర్వ్యూకి హాజరయ్యే అభ్యర్థులకు రైల్వే లేదా బస్ ఛార్జీలు ఇస్తారు.

ముఖ్య సమాచారం

★ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 16
★ ఇంటర్వ్యూలు : ఆగస్టు 31 నుంచి
★ ఇంటర్వ్యూ: ఆర్మీ హాస్పిటల్, ఢిల్లీ కంటోన్మెంట్
★ వెబ్‌సైట్: amcsscentry.gov.in

న్యూఢిల్లీలోని లోక్‌సభ సెక్రటేరియెట్ ట్రాన్స్‌లేటర్ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. మొత్తం 47 ఖాళీలు ఉన్నాయి. హిందీ భాషా ప్రావీణ్యం సహా అనువాద ప్రక్రియలో అనుభవం ఉన్నవారికి ఇది మంచి అవకాశం. రాత పరీక్ష ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. ఆసక్తిఉన్నవారు ఈ మెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు.

లోక్‌సభలో ట్రాన్స్‌లేటర్లు

అర్హతల వివరాలు

- ఇంగ్లీషు ప్రధాన సబ్జెక్టుగా డిగ్రీతోపాటు హిందీలో పీజీ
- హిందీ ప్రధాన సబ్జెక్టుగా డిగ్రీతోపాటు ఇంగ్లీషులో పీజీ
- హిందీ, ఇంగ్లీషు ప్రధాన సబ్జెక్టులుగా డిగ్రీతోపాటు ఏదైనా పీజీ
- హిందీ మాధ్యమంలో ఏదైనా పీజీతోపాటు హిందీ నుంచి ఇంగ్లీషు, ఇంగ్లీషు నుంచి హిందీలోకి అనువాదంలో డిప్లొమా / సర్టిఫికెట్ కోర్సులు చేసి ఉండాలి. లేదంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల్లోగానీ, కోర్టుల్లోగానీ రెండేళ్ల అనుభవం అవసరం. పైవాటిలో ఏ ఒక్క అర్హత ఉన్నా సరిపోతుంది.
- దరఖాస్తు నాటికి అభ్యర్థులకు 27 ఏళ్ల మించకూడదు. ఎస్సీ, ఎస్టీలకు అయిదేళ్లు, ఓబీసీలకు మూడేళ్ల సడలింపు వర్తిస్తుంది.

రాత పరీక్ష వివరాలు



- ఇందులో ప్రిలిమినరీ, మెయిన్ ఎగ్జామినేషన్లు ఉంటాయి.
- ప్రిలిమినరీ ఎగ్జామ్‌లో 150 మల్టిపుల్ ఛాయిస్ ప్రశ్నలు ఇస్తారు. ఒక్కో ప్రశ్నకు ఒక మార్కు ఉంటుంది. మొత్తం మార్కులు 150. జనరల్ నాలెడ్జ్ అండ్ కరెంట్ అఫైర్స్, జనరల్ ఇంగ్లీష్, జనరల్ హిందీకి సంబంధించిన ప్రశ్నలు ఇస్తారు. పరీక్ష సమయం 75 నిముషాలు. ఇందులో అర్హత పొందినవారిని మెయిన్ ఎగ్జామినేషన్‌కు అనుమతిస్తారు
- మెయిన్ ఎగ్జామ్‌లో అనువాదం, వ్యాసం ఉంటాయి. మొత్తం మార్కులు 250. ఇంగ్లీషు నుంచి హిందీ అనువాదం, హిందీ నుంచి ఇంగ్లీషు అనువాదం చేయాల్సి ఉంటుంది. ఒక్కోదానికి 75 మార్కులు. అనువాద ప్రక్రియకు సమయం 2 గంటలు. ఇంగ్లీషులో ఒక వ్యాసం, హిందీలో మరో వ్యాసం రాయాల్సి ఉంటుంది. ఒక్కోదానికి 50 మార్కులు కేటాయించారు. వ్యాసాలు రాయడానికి మూడు గంటల సమయం ఇస్తారు.
- రాత పరీక్షలో అర్హత సాధించాలంటే కనీసం 50 శాతం మార్కులు రావాలి. ఓబీసీలకు 45 శాతం; ఎస్సీ, ఎస్టీలకు 40 శాతం వస్తేచాలు.

ముఖ్య సమాచారం

- ఈమెయిల్ : recruitment1ss@sansad.nic.in
- ఈమెయిల్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 27
- వెబ్‌సైట్: www.loksabha.nic.in

నర్సింగ్ కోర్సుకు ఆహ్వానం

దిక్సూచి

బీసీసీఎల్‌లో డీజీఎన్ఎం

కోల్ ఇండియా లిమిటెడ్ సబ్సిడరీ సంస్థ - భారత్ కోకింగ్ కోల్ లిమిటెడ్ (బీసీసీఎల్) దన్‌బాద్‌లోని ఈ సంస్థ సెంట్రల్ ఆసుపత్రి పరిధిలో స్కూల్ ఆఫ్ నర్సింగ్‌ను నిర్వహిస్తోంది. 1951లో ఏర్పాటైన ఈ స్కూలు వచ్చే విద్యా సంవత్సరానికి ఎ గ్రేడ్ డిప్లామా ఇన్ జనరల్ నర్సింగ్ అండ్ మిడ్‌వైఫరీ(డీజీఎన్ఎం) కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.



అర్హత

ఈ నర్సింగ్ కోర్సు కాలవ్యవధి మూడేళ్లు. ఇంటర్ ఉత్తీర్ణులైన బాలికలు మాత్రమే ఈ కోర్సులో చేరేందుకు దరఖాస్తు చేసుకోవచ్చు. 2020 సెప్టెంబరు 30 నాటికి అభ్యర్థి వయసు 17-23 ఏళ్ల మధ్య ఉండాలి. రిజర్వ్‌డ్ వర్గాలకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.

ఎంపిక

ప్రవేశ పరీక్ష ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. సెప్టెంబరు 14న ప్రవేశ పరీక్షను నిర్వహిస్తారు. 100 మార్కులకు ప్రశ్నపత్రం ఉంటుంది. పరీక్ష సమయం 60 నిమిషాలు. ప్రశ్నలు అబ్జెక్టివ్ విధానంలో ఉంటుంది. జనరల్ సైన్స్/ జనరల్ నాలెడ్జ్/ఇంగ్లీష్ లిటరేచర్ నుంచి ప్రశ్నలు అడుగుతారు. మైనస్ మార్కులు లేవు. ఇంగ్లీష్ మీడియంలో పరీక్ష జరుగుతుంది. రాత పరీక్షలో ప్రతిభ చూపినవారికి సెప్టెంబరు 16, 17 తేదీల్లో మెడికల్ ఎగ్జామ్ ఉంటుంది. కొవిడ్-19 కారణంగా ముఖ్యమైన తేదీల్లో మార్పులు ఉంటే సంస్థ అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపరుస్తారు. అభ్యర్థి మొబైల్‌కి ఎస్ఎంఎస్ రూపంలో సమాచారం ఇస్తారు.

దరఖాస్తు విధానం

అర్హత, ఆసక్తిగల అభ్యర్థులు ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తుల కోసం రూ.150 డీడీ చెల్లించాల్సి ఉంటుంది. భారత్ కోకింగ్ కోల్ లిమిటెడ్, ధన్‌బాద్ పేరిట డీడీ తీసి సంబంధిత చిరునామాకు పోస్టు ద్వారా పంపాలి. జూలై 29 వరకు అప్లికేషన్లు జారీ చేస్తారు. పూర్తి చేసిన దరఖాస్తులను ఆగస్టు 21 వరకు స్వీకరిస్తారు. దరఖాస్తుకు అటెస్టెడ్ చేసిన సంబంధిత సర్టిఫికెట్ల కాపీలను జతచేసి రిజిస్టర్/స్పీడ్ పోస్టు ద్వారా పంపాలి.

డీడీ పంపాల్సిన చిరునామా:
I/C PRINCIPAL School of Nursing, Central Hospital, B.C.C. L.P.O. : Jagjivan Nagar, Dhanbad - 826 003 (JHARKHAND).
వెబ్‌సైట్: https://www.coalindia.in/index.html

ఇంటర్న్‌షిప్‌లో స్టయిపెండ్

మొదటి మూడేళ్ల కోర్సును విజయవంతంగా పూర్తి చేసినవారికి మాత్రమే ఆరు నెలల ఇంటర్న్‌షిప్‌నకు అనుమతిస్తారు. ఇంటర్న్‌షిప్‌లో 90 శాతం అటెండెన్స్ ఉన్న విద్యార్థినులకు మాత్రమే బీసీసీఎల్ యాజమాన్యం నెలకు రూ.2000 స్టయిపెండ్‌గా చెల్లిస్తుంది. అలాగే బీసీసీఎల్ యాజమాన్యం లేదా దన్‌బాద్‌లోని సెంట్రల్ ఆసుపత్రి కోర్సు పూర్తి చేసిన విద్యార్థినులకు ఉద్యోగం ఇచ్చేందుకు ఎలాంటి పూచీ ఇవ్వవు. నర్సింగ్ కోర్సు పూర్తి చేసిన విద్యార్థినులు ఈ విషయంలో ఎలాంటి డిమాండ్ చేయలేరు. కోర్సు, ఇంటర్న్‌షిప్‌ను విజయవంతంగా పూర్తి చేసినవారికి జార్ఖండ్ నర్సెస్ రిజిస్ట్రేషన్ కౌన్సిల్ నుంచి సర్టిఫికెట్‌ను ఇస్తారు.

పాండిచ్చేరి యూనివర్సిటీ

కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరిలోని పాండిచ్చేరి యూనివర్సిటీ(సెంట్రల్ వర్సిటీ) వివిధ కోర్సుల్లో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసింది.

ఎమ్మే, ఎమ్మెస్సీ, ఎంసిఎ, ఎంటెక్, ఎంబిఎ, ఎంఎల్ఐఎస్సీ, ఎంఇడి, ఎంపిఇడి, ఎంపిఎ, ఎల్ఎల్ఎం, అయిదేళ్ల ఇంటిగ్రేటెడ్ పీజీ ప్రోగ్రామ్స్, పీజీ డిప్లొమా, పిహెచ్‌డి అందుబాటులో ఉన్నాయి. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. ఆన్‌లైన్ అడ్మిషన్ టెస్ట్ ఆధారంగా అడ్మిషన్స్ జరుగుతాయి.

పిహెచ్‌డిలో చేర్చుకున్న ప్రతి విద్యార్థికీ సంబంధిత డిపార్ట్‌మెంట్ నెలకు ఎనిమిది వేల రూపాయల స్టయిపెండ్‌కు తోడు కంటింజెన్సీ గ్రాంటును మంజూరు చేస్తుంది.

- **ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ:** జూలై 31
- **ఎంట్రెన్స్ ఎగ్జామ్స్:** ఆగస్టు 21, 22, 23
- **వెబ్‌సైట్:** www.pondiuni.edu.in

అలాగే ఎమ్మెస్సీ మెరైన్ బయాలజీ, డిజాస్టర్ మేనేజ్‌మెంట్(పోర్ట్‌బ్లెయిర్)లో చేరిన వారికీ స్కాలర్‌షిప్ అందుతుంది. పీజీ, పీజీ ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్‌ల్లో చేరిన విద్యార్థుల కూడా మెరిట్ కమ్ మీన్స్ స్కాలర్‌షిప్స్ ఉన్నాయి.

ఎంటెక్ కంప్యుటేషనల్ బయాలజీ, ఎమ్మెస్సీ బయోటెక్నాలజీ కోర్సుల్లోకి జిఎటి-బిలో సాధించిన ర్యాంకు ఆధారంగా ప్రవేశం కల్పిస్తారు. ఆ విద్యార్థులకు డిబిటి ఫెలోషిప్ లభిస్తుంది. వికలాంగ విద్యార్థులకు ఉచితంగా విద్యను అందిస్తారు.

దరఖాస్తు ఫీజు పిహెచ్‌డి, ఎంబిఎ కోర్సులకు రూ.1000, పీజీ కోర్సులకు రూ.600. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు వరుసగా అవి రూ.500, రూ.300. వికలాంగ అభ్యర్థులు, ట్రాన్స్‌జెండర్లను ఫీజు నుంచి మినహాయించారు.

రీసెర్చ్ స్కాలర్స్ ప్రోగ్రామ్

హైదరాబాద్‌లోని 'ద సెంటర్ ఫర్ డిఎన్ఎ ఫింగర్ ప్రింటింగ్ అండ్ డయాగ్నస్టిక్స్' - రీసెర్చ్ స్కాలర్స్ ప్రోగ్రామ్‌కు దరఖాస్తులు కోరుతోంది. మోడ్రన్ బయాలజీకి సంబంధించి ఇంటర్ డిసిప్లినరీ స్వభావం ఉన్న ప్రాజెక్టు ఇది. ఎంపికైన అభ్యర్థులు మణిపాల్ అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ లేదా రీజినల్ సెంటర్ ఫర్ బయోటెక్నాలజీలో పిహెచ్‌డి ప్రోగ్రామ్‌లో చేరాల్సి ఉంటుంది. సైన్స్/ టెక్నాలజీ/ అగ్రికల్చర్‌లో పీజీ లేదా ఎంబిబిఎస్ ఉత్తీర్ణులు దరఖాస్తు చేసుకోవచ్చు. ఆఖరు ఏడాది, చివరి సెమిస్టర్‌లో ఉన్న విద్యార్థులు కూడా అర్హులే. జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్‌నకు కొన్ని నిబంధనలకు లోబడి సదరు టెస్టుల్లో క్వాలిఫై అయి ఉండాలి. సెప్టెంబర్ నెలలో వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా జరిగే ఇంటర్వ్యూ ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుంది. ఆగస్టు 9లోపు దరఖాస్తు చేసుకోవాలి.

వెబ్‌సైట్: https://cdfd.org.in

రాష్ట్ర వైద్య శాఖ జిల్లా ఆసుపత్రుల్లో చేపడుతున్న నియామకాల్లో భాగంగా మరో రెండు నోటిఫికేషన్లు విడుదల చేసింది. ప్రకాశం, శ్రీకాకుళం జిల్లాల్లో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. మొత్తం 154 ఖాళీలు ప్రకటించారు. విద్యార్హతలు, అనుభవం ఆధారంగా సెలెక్షన్ కమిటీ నిర్ణయం మేరకు పోస్టింగ్ ఇస్తారు.

అర్హతల వివరాలు

- **డార్క్‌రూం అసిస్టెంటు:** సంబంధిత ట్రైనింగ్ కోర్సు పూర్తయి ఉండాలి. సీఆర్ఏ సర్టిఫికెట్ ఉన్నవారికి ప్రాధాన్యం ఇస్తారు.
- **థియేటర్ అసిస్టెంటు, ఆపరేషన్ థియేటర్ అసిస్టెంటు:** పదోతరగతి ఉత్తీర్ణత, కనీసం అయిదేళ్లు నర్సింగ్ ఆర్డర్లీగా పనిచేసిన అనుభవం అవసరం.
- **రేడియోగ్రాఫరు:** సీఆర్ఏ సర్టిఫికెట్ ఉండాలి. ఫిజిక్స్ ప్రధాన సబ్జెక్టుగా బీఎస్సీ, ఎంఎస్సీ చేసినవారికి ప్రాధాన్యం ఉంటుంది.
- **ఎంఎన్ఓ, ఎఫ్ఎన్ఓ:** పదోతరగతి ఉత్తీర్ణత.
- **డేటా ఎంట్రీ ఆపరేటరు:** ఏదైనా డిగ్రీతోపాటు కంప్యూటర్ పరిజ్ఞానం.
- **వయసు:** జులై 1 నాటికి ఓసీలకు 42 ఏళ్లు; ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 47 ఏళ్లు



దిక్సూచి

ప్రకాశం, శ్రీకాకుళం జిల్లా ఆసుపత్రుల్లో ఔట్‌సోర్సింగ్ పోస్టులు



ఒంగోలు ఆరోగ్య కేంద్రం

- మొత్తం 30 ఖాళీలు ఉన్నాయి. వీటిలో రేడియోగ్రాఫర్లు 2, మేల్ నర్సింగ్ ఆర్డర్లీలు 14, ఫీమేల్ నర్సింగ్ ఆర్డర్లీలు 14.

ఒంగోలు వీవీపీ ఆసుపత్రి

- మొత్తం 49 ఖాళీలు ఉన్నాయి. వీటిలో రేడియోగ్రాఫరు 1, మేల్ నర్సింగ్ ఆర్డర్లీలు 15, ఫీమేల్ నర్సింగ్ ఆర్డర్లీలు 15, డేటా ఎంట్రీ ఆపరేటర్లు 18.

ఒంగోలు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి

- మొత్తం 36 ఖాళీలు ఉన్నాయి. వీటిలో మేల్ నర్సింగ్ ఆర్డర్లీలు 15, ఫీమేల్ నర్సింగ్ ఆర్డర్లీలు 10, డార్క్ రూం అసిస్టెంటు 1, ఆపరేషన్ థియేటర్ అసిస్టెంట్లు 6, థియేటర్ అసిస్టెంట్లు 4.

ముఖ్య సమాచారం

- దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 25
- దరఖాస్తుల పరిశీలన: జూలై 26 - 31
- ఫైనల్ మెరిట్ జాబితా విడుదల: ఆగస్టు 8
- నియామక ఉత్తర్వుల జారీ: ఆగస్టు 10
- వెబ్‌సైట్: prakasam.ap.gov.in

శ్రీకాకుళం జిల్లా వీవీపీ ఆసుపత్రి

- మొత్తం 39 ఖాళీలు ఉన్నాయి. వీటిలో నర్సింగ్ ఆర్డర్లీలు 20, డేటా ఎంట్రీ ఆపరేటర్లు 19.
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 25.
- చిరునామా: జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి కార్యాలయం, ఏపీవీవీపీ, శ్రీకాకుళం.
- ఫోన్ నెం: 08942 223308
- వెబ్‌సైట్: srikakulam.ap.gov.in

వేతనం

- రేడియోగ్రాఫర్‌కు రూ.17,500
- డార్క్ రూం అసిస్టెంటు, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు రూ.15000
- ఆపరేషన్ థియేటర్ అసిస్టెంటుకు రూ.14,250
- ఎంఎన్ఓ, ఎఫ్ఎన్ఓ, థియేటర్ అసిస్టెంట్లకు రూ. 12,000

సెలెక్షన్ కమిటీ

- జిల్లా కలెక్టరు చైర్‌పర్సన్‌గా వ్యవహరిస్తారు.
- జాయింట్ కలెక్టరు కన్వీనర్‌గా ఉంటారు.
- ఆసుపత్రి సూపరింటెండెంటు, డీఎంహెచ్ఓ & డీసీహెచ్ఎస్ అధికారులు సభ్యులుగా ఉంటారు.

ప్లాంటేషన్ మేనేజ్‌మెంట్‌లో పీజీ ప్రోగ్రాములు



బెంగళూరులోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్లాంటేషన్ మేనేజ్‌మెంట్ (ఐఐపీఎం) - మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (ఎంబీఏ), పీజీ డిప్లొమా ఇన్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రాముల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. అగ్రికల్చర్, డెయిరీ తదితర రంగాల్లో ఆసక్తి ఉన్నవారికి ఇది మంచి అవకాశం.

ఎంబీఏ కోర్సు

- కనీసం 50 శాతం మార్కులతో డిగ్రీ పూర్తిచేసిన వారు అర్హులు. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు 45 శాతం మార్కులు చాలు.
- కర్ణాటక ఎగ్జామినేషన్ అథారిటీ నిర్వహించే పీజీ సెట్ రాయాల్సి ఉంటుంది.
- క్యాట్, మ్యాట్, ఏటీఎంఏ, సీమ్యాట్, కెమ్యాట్ పరీక్షల్లో ఒకదాంట్లో అర్హత పొందినవారికి నేరుగా ప్రవేశం కల్పిస్తారు.
- దరఖాస్తు ఫీజు: రూ.1000 (ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు రూ.500)
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 20
- వెబ్‌సైట్: www.iipmb.edu.in

పీజీ డిప్లామా ఇన్ మేనేజ్‌మెంట్

ఐఐపీఎం ప్రదానంగా రెండు విభాగాల్లో పీజీడీఎం కోర్సును అందిస్తోంది అవి..

- ఫుడ్ ప్రాసెసింగ్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ (పీజీడీఎం - ఎఫ్‌పీబీఎం)
- అగ్రికల్చరల్ ఎక్స్‌పోర్ట్ అండ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ (పీజీడీఎం - ఏఈబీఎం)
- ఎంపిక: అకడమిక్ ప్రతిభ; క్యాట్, మ్యాట్ తదితర పరీక్షల్లో సాధించిన స్కోరు; రైటింగ్ స్కిల్స్; గ్రూప్ డిస్కషన్; పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.
- దరఖాస్తు ఫీజు: రూ.1000
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 31.

నేషనల్ టెస్ట్ అభయాస్ యాప్‌లో 30 లక్షల ఉచిత ఆన్‌లైన్ టెస్ట్‌లు

జెఇఇ మెయిన్, నీట్ సహా వివిధ పోటీ పరీక్షలను నిర్వహిస్తున్న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆరంభించిన యాప్ 'నేషనల్ టెస్ట్ అభయాస్'లో 30 లక్షల మేరకు ఆన్‌లైన్ ప్రాక్టీస్ సెషన్స్/ మాక్ టెస్టులు ఉన్నాయి. ఈ యాప్‌ను మే 20న ఆరంభించిన విషయం తెలిసిందే. కొవిడ్ కారణంగా కోచింగ్‌కు వెళ్ళలేని పరిస్థితుల్లో, పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులకు ఈ యాప్ ఉపయోగపడుతోంది. అచ్చంగా పరీక్ష మాదిరిగానే ప్రశ్నల సంఖ్య, గడవు నిర్దేశించారు. రోజులో తనకు వీలున్న సమయంలో ఈ మాక్ టెస్టులకు విద్యార్థి హాజరుకావచ్చు. ఒక్క ఇంగ్లీష్ మాధ్యమంలోనే వివిధ టెస్టులు ఈ యాప్‌లో అందుబాటులో ఉన్నాయి. జెఇఇ మెయిన్ సెప్టెంబరు 1 నుంచి 6 వరకు, నీట్ 13న జరుగనున్నాయి. పరీక్షలోని ఏ టాపిక్ కోసం విద్యార్థి ఎంత సమయం తీసుకున్నారో కూడా తెలుస్తుంది. టాపిక్‌వారీగా, మొత్తంగా స్కోర్ కూడా తెలియజేస్తుంది. దీంతో అభ్యర్థి తను ఎక్కడ బలంగా, మరెక్కడ వీక్‌గా ఉన్నారో తెలుసుకోవచ్చు. ఆండ్రాయిడ్ స్మార్ట్ ఫోన్ ఉంటే గూగుల్ ప్లే స్టోర్ నుంచి ఈ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

కొమెడ్ కె టెస్ట్ వాయిదా

ద కన్సార్టియమ్ ఆఫ్ మెడికల్, ఇంజనీరింగ్ అండ్ డెంటల్ కాలేజెస్ ఆఫ్ కర్ణాటక(కొమెడ్-కె) నిర్వహించే ఇంజనీరింగ్ ఎంట్రెన్స్ టెస్ట్ వాయిదా పడింది. మే10న జరగాల్సిన ఈ పరీక్షను ఆగస్టు 1కి వాయిదా వేశారు. కొవిడ్ పరిస్థితుల దృష్ట్యా మరోసారి వాయిదాపడింది. కొత్త తేదీని తదుపరి ప్రకటిస్తారు.

వెబ్‌సైట్: http://www.comedk.org/wpcontent/uploads/2020/07/NotificationforpostponementofUGET2020.pdf

దిక్సూచి



అరుదైన ఆర్ట్ కోర్సులు @ ఎన్‌ఎంఐ

న్యూఢిల్లీలోని నేషనల్ మ్యూజియం ఇన్‌స్టిట్యూట్(ఎన్‌ఎంఐ) భారత ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖకు చెందిన 'సాంస్కృతిక విశ్వవిద్యాలయం'. 1989లో ఈ సంస్థకు యూనివర్సిటీ హోదా లభించింది. నేషనల్ మ్యూజియం కాంప్లెక్స్‌లో ఉన్న ఈ సంస్థ అతి త్వరలోనే నోయిడ్‌లోని క్యాంపస్‌కు వెళ్ళనుంది. ఆరంభం నుంచి ఆర్ట్ అలాగే సాంస్కృతిక వారసత్వంలో శిక్షణ, పరిశోధనకు ప్రాధాన్యం ఇస్తోంది. రానున్న విద్యా సంవత్సరంలో వివిధ కోర్సుల్లో ప్రవేశానికి ప్రస్తుతం నోటిఫికేషన్ విడుదల చేసింది. హిస్టరీ ఆఫ్ ఆర్ట్, కన్జర్వేషన్, మ్యూజియాలజీ పీజీ కోర్సులకు తోడు పిహెచ్‌డిలో ప్రవేశానికి ఈ సంస్థ దరఖాస్తులు కోరుతోంది.

వెబ్‌సైట్: http://nmi.gov.in/
ఈమెయిల్: ara.nmi@gov.in

కోర్సులు - అర్హతలు

✦ **హిస్టరీ ఆఫ్ ఆర్ట్:** ఇందులో 25 సీట్లు ఉన్నాయి. 50 శాతం మార్కులతో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసినవారు దరఖాస్తు చేసుకోవచ్చు.

✦ **కన్జర్వేషన్:** ఈ కోర్సుకు 15 సీట్లు కేటాయించారు. ఫిజిక్స్, కెమిస్ట్రీ, జియాలజీ, బయాలజీ, బయోటెక్నాలజీ, మైక్రోబయాలజీ లేదా విజివల్/ఫైన్ ఆర్ట్స్ లేదా ఆర్కిటెక్చర్, ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో 50 శాతం మార్కులతో గ్రాడ్యుయేషన్ లేదా హిస్టరీ, జాగ్రఫీ, ఆంత్రోపాలజీ, ఆర్కియాలజీ సంబంధిత డిసిప్లిన్‌లో 50 శాతం మార్కులతో గ్రాడ్యుయేషన్. ఇంటర్‌లో సైన్స్ గ్రూప్ చదివి ఉండాలి.

✦ **మ్యూజియాలజీ:** ఇందులో 15 సీట్లు ఉన్నాయి. ఆర్ట్స్, సైన్స్, సోషల్ సైన్స్, హ్యూమానిటీస్‌లో 50 శాతం మార్కులతో గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణత.

✦ **పిహెచ్‌డి:** గత ఏడాదే పిహెచ్‌డికి నోటిఫికేషన్ ఇచ్చారు. ఈ సంవత్సరం మార్చిలో ఇంటర్వ్యూలు జరగాల్సి ఉంది. కొవిడ్ కారణంగా వాయిదాపడ్డాయి. త్వరలో అభ్యర్థులకు ఇంటర్వ్యూ వివరాలను ఈమెయిల్ ద్వారా తెలియజేస్తారు. ఫోన్ చేసి కూడా చెప్పనున్నారు.

ఎంపిక

ఆన్‌లైన్ పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. పరీక్ష కాలవ్యవధి 60 నిమిషాలు. రాతపరీక్ష తేదీని తరువాత వెల్లడిస్తారు. ఇందుకోసం అభ్యర్థి తరచుగా అధికారిక వెబ్‌సైట్‌ను పరిశీలించాలి. ఆన్‌లైన్ ఎగ్జామ్‌లో ప్రతిభ చూపినవారిని ఇంటర్వ్యూకి ఎంపిక చేస్తారు. ఇది జూమ్/గూగుల్ మీట్ ద్వారా జరుగుతుంది. తెలుగు సహా ప్రాచీన/విదేశీ భాషల్లో ఏదైనా ఒకటి తెలిసి ఉన్న పక్షంలో ఈ కోర్సుల్లో ప్రవేశానికి అదనపు అర్హతగా పరిగణిస్తారు. అర్హతలు, ఆసక్తి ఉన్నవారు ఈమెయిల్ ద్వారా జూలై 31లోపు దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు సమయంలో అభ్యర్థి ఎలాంటి ఫీజు చెల్లించాల్సిన అవసరం లేదు. హాస్టల్ వసతి లేదు.

హెచ్‌సిఎల్ ఖేత్రీ కాపర్ కాంప్లెక్స్‌లో 290 ట్రేడ్ అప్రెంటిస్‌లు

హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్ (హెచ్‌సిఎల్)కి చెందిన రాజస్థాన్‌లోని ఖేత్రి కాపర్ కాంప్లెక్స్ - ట్రేడ్ అప్రెంటిస్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. మొత్తం ఖాళీలు 290. అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు.



ట్రేడులు - ఖాళీలు

మేట్(మైన్స్)-60, బ్లాస్టర్ (మైన్స్)-100, డీజిల్ మెకానిక్ - 10, ఫిట్టర్ - 30, టర్నర్ - 5, వెల్డర్ (గ్యాస్ అండ్ ఎలక్ట్రిక్) - 25, ఎలక్ట్రీషియన్ - 40, ఎలక్ట్రానిక్స్ మెకానిక్ - 6, డ్రాఫ్ట్స్‌మన్(సివిల్-2, మెకానికల్-5) - 7, కంప్యూటర్ ఆపరేటర్ అండ్ ప్రోగ్రామింగ్ అసిస్టెంట్ - 2, సర్వేయర్ - 5. మేట్(మైన్స్)కి మూడేళ్లు, బ్లాస్టర్(మైన్స్), డీజిల్ మెకానిక్‌కి రెండేళ్ల మిగతా వాటికి ఏడాది పాటు ట్రైనింగ్ ఉంటుంది.

సమాచారం
చివరి తేదీ: జూలై 25
వెబ్‌సైట్: https://www.hindustancopper.com/

అర్హత: పదో తరగతి, సంబంధిత ట్రేడుల్లో ఐటిఐ ఉత్తీర్ణత. అభ్యర్థి వయసు 18 నుంచి 30 సంవత్సరాల మధ్య ఉండాలి. రిజర్వ్‌డ్ వర్గాలకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.

ఎంపిక: ఐటిఐ, పదో తరగతిలో సాధించిన మార్కుల ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. ఐటీఐలో సాధించిన మార్కులకు 30 శాతం, పదో తరగతిలో పొందిన మార్కులకు 70 శాతం వెయిటేజీ ఉంటుంది. మేట్, బ్లాస్టర్ పోస్టులకు టెన్త్‌లో సాధించిన మార్కుల ఆధారంగా వెయిటేజీ ఇస్తారు. అంతేకాకుండా అభ్యర్థులు ఫిజికల్ పిట్‌నెస్ కలిగి ఉండాలి.

దరఖాస్తు విధానం: రిజిస్ట్రేషన్ ప్రక్రియను అధికార వెబ్‌సైట్ www.apprenticeship.gov.in లో నమోదు ద్వారా ప్రారంభించాలి. ఆపై ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు ప్రక్రియను పూర్తి చేయాలి.

టీఎంసీలో స్టాఫ్

ముంబైలోని టీఎంసీ ఆధ్వర్యంలోని అడ్వాన్స్‌డ్ సెంటర్ ఫర్ ట్రీట్‌మెంట్ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ ఇన్ క్యాన్సర్ 146 ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతుంది. రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

ఉద్యోగాలు: సైంటిఫిక్ ఆఫీసర్లు, ఆఫీసర్ ఇన్ ఛార్జ్, నర్సులు, జూనియర్ ఇంజనీర్లు, ఫోర్‌మన్, సైంటిఫిక్ అసిస్టెంట్, అసిస్టెంట్ మెడికల్ సోషల్ వర్కర్

అర్హత: ఐటీఐ/డిప్లొమా/బీఎస్సీ/బీఫార్మసీ/ఎంఎస్సీ /పీహెచ్‌డీ పూర్తిచేసి ఉండాలి.

దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 7

వెబ్‌సైట్: www.actrec.gov.in

సాక్షి భవిత
కెరీర్ కాన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన
ఈ-మెయిల్ sakshieducation@gmail.com
సోమవారం నుంచి శుక్రవారం వరకు
స్వధ్యాయా వర్ధతే విద్య
గురువారం
23-7-2020

సాహసముంటే.. సైన్యం..



సరిహద్దుల్లో నిరంతరం నిఘా.. దేగ కళ్లతో పారుగుదేశాల కుట్రలను గుర్తించే నైపుణ్యం.. శత్రువుల దురాక్రమణలను ధైర్యంగా ఎదుర్కొనే సాహసం, తెగువ.. ఇవన్నీ ఇండియన్ ఆర్మీ సొంతం. దానికితోడు దేశ సమగ్రతను, భద్రతను భుజానికెత్తుకున్నామనే ఆత్మ సంతృప్తి.. అందుకు తగిన రీతిలోనే వేతనాలు, సౌకర్యాలు, హోదాలు!! ఇలా ఒక్కటేమిటి.. ఆర్మీలో అడుగుపెడితే.. సవాళ్లతోపాటు సమాజంలో హోదా, గుర్తింపు, గౌరవం సొంతం అవుతుంది. మిలటరీలో చేరాలి.. దేశ రక్షణలో పాల్గొంచుకోవాలి.. మాతృభూమికి సేవ చేయాలి అనే తపన, సాహసం ఉన్న యువత కోసం ఆర్మీ ఏటా నియామకాలు చేపడుతోంది. ఈ నేపథ్యంలో.. ఇండియన్ ఆర్మీలో అందుబాటులో ఉన్న ఉద్యోగాలు, అర్హతలు, ఎంపిక విధానాల గురించి తెలుసుకుందాం..

ఆర్మీ జాబ్స్

- క్రమం తప్పకుండా నోటిఫికేషన్లు విడుదల చేస్తున్న ఇండియన్ ఆర్మీ
- ఇంటర్ నుంచి టెక్ గ్రాడ్యుయేట్స్ వరకు అవకాశాలు అనేకం
- ప్రతి ఏటా వేల సంఖ్యలో ఉద్యోగాల భర్తీకి ఎంపిక ప్రక్రియ

ఇండియన్ ఆర్మీ.. ఇటీవల కాలంలో బాలాకోట్ దాడులు మొదలు.. తాజాగా భారత్, చైనా సరిహద్దు ప్రాంతం లద్దాఖ్‌లో చైనా దళాలతో పోరు వరకు.. మన మిలిటరీది ఎంతో కీలక పాత్ర. సరిహద్దుల్లో మన సైన్యం ధైర్య సాహసాలకు శత్రు సైన్యం వెనుదిరగాల్సిన పరిస్థితి! ఇలాంటి ఆర్మీలో ఇంటర్మీడియెట్ మొదలు టెక్నికల్ గ్రాడ్యుయేట్స్ వరకూ.. పలు స్థాయిల్లో.. పలు హోదాల్లో కొలువుల భర్తీ ప్రతి ఏటా జరుగుతుంది. మరోవైపు.. నవీకరణ (మోడ్రనైజేషన్) విధానాలను అమలు చేస్తున్న ఆర్మీ.. అందుకు తగిన నైపుణ్యాలున్న అభ్యర్థుల కోసం అన్వేషణ సాగిస్తోంది.

10+2 టెక్నికల్ ఎంట్రీ స్కీమ్

ఇంటర్మీడియెట్ అర్హతతోనే ఆర్మీలో ప్రవేశించే అవకాశం కల్పించే స్కీమ్ ఇది. ఇంటర్మీడియెట్‌లో మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్ట్‌లతో 70 శాతం మార్కులతో ఉత్తీర్ణులైన అభ్యర్థులు 10+2 టెక్నికల్ ఎంట్రీ స్కీమ్‌కు అర్హులు. ఇంటర్మీడియెట్‌లో పొందిన మార్కుల ఆధారంగా ముందుగా అభ్యర్థులను షార్ట్ లిస్ట్ చేస్తారు. ఎంపికై నవారికి సర్వీస్ సెలక్షన్ బోర్డు(ఎస్ఎస్‌బీ) ఐదు రోజులపాటు రెండు దశల్లో సైకలాజికల్ పరీక్షలు, గ్రూప్ పరీక్షలు, ఇంటర్వ్యూలు నిర్వహిస్తుంది. వీటిలో విజయం సాధించి 10+2 ఎంట్రీ స్కీమ్ కోర్సులో చేరినవాళ్లకి అయిదేళ్ల పాటు శిక్షణనిస్తారు. మొదటి ఏడాది బేసిక్ ట్రైనింగ్, ఆ తర్వాత నాలుగేళ్లు టెక్నికల్ ట్రైనింగ్ ఇస్తారు. దీన్ని పూర్తి చేసుకున్న వారికి వారు శిక్షణ సమయంలో తీసుకున్న సబ్జెక్ట్‌ల ఆధారంగా ఇంజనీరింగ్ డిగ్రీ పట్టాలను అందిస్తారు. ఆ తర్వాత సదరు అభ్యర్థులను లెఫ్టినెంట్ హోదాతో పర్మనెంట్ కమిషన్డ్ ర్యాంకులో నియమిస్తారు.

- **వయో పరిమితి:** 16 1/2 - 19/2 ఏళ్ల మధ్యలో ఉండాలి.

కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ ఎగ్జామినేషన్

డిగ్రీలో ఎలాంటి గ్రూప్ చదివిన విద్యార్థులైనా.. ఆర్మీలో ప్రవేశించేందుకు అవకాశం కల్పించే మరో మార్గం కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ (సీడీఎస్ఈ). యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ) ఏటా సీడీఎస్ఈ నోటిఫికేషన్ విడుదల చేస్తుంది. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు రాత పరీక్ష నిర్వహిస్తుంది. దరఖాస్తు దశలోనే ఆర్మీ విభాగాన్ని ఎంచుకొని రాత పరీక్షలో విజయం సాధిస్తే.. తర్వాత ఆర్మీ అధికారుల బృందం ఆధ్వర్యంలో ఎస్ఎస్‌బీ ఇంటర్వ్యూ ప్రక్రియ సాగుతుంది. దాదాపు అయిదు రోజుల పాటు సాగే ఈ ప్రక్రియలో విజయం సాధించిన అభ్యర్థులకు ఇండియన్ మిలటరీ అకాడమీలో శిక్షణనిచ్చి లెఫ్టినెంట్ హోదాతో ఉద్యోగం కల్పిస్తారు.

టెక్నికల్ గ్రాడ్యుయేట్ కోర్సు

ఇంజనీరింగ్ డిగ్రీ చదువుతూ.. ఆర్మీలో ప్రవేశించాలనుకునే వారికి చక్కని మార్గం టెక్నికల్ గ్రాడ్యుయేట్ కోర్సు. ఇంజనీరింగ్ డిగ్రీ ఉత్తీర్ణులు, చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు సైతం దరఖాస్తు చేసుకోవచ్చు. ముందుగా అభ్యర్థుల అకడెమిక్ మార్కులను పరిగణనలోకి తీసుకొని షార్ట్‌లిస్ట్ రూపొందిస్తారు. ఆ జాబితాలో చోటు దక్కించుకున్న అభ్యర్థులకు ఎస్ఎస్‌బీ ఇంటర్వ్యూ నిర్వహిస్తారు. ఇందులో విజయం సాధించిన వారికి ఇండియన్ మిలిటరీ అకాడమీలో ఏడాది పాటు శిక్షణ ఇస్తారు. దీన్ని కూడా విజయవంతంగా పూర్తి చేసుకున్న అభ్యర్థులకు ఆర్మీలో లెఫ్టినెంట్ హోదాతో పర్మినెంట్ కమిషన్ లభిస్తుంది.

ఎన్‌డీఏ

ఇంటర్మీడియెట్ అర్హతతోనే మిలటరీలో చేరే అవకాశం.. ఆ తర్వాత బ్యాచిలర్ డిగ్రీ పట్టాతోపాటు పర్మనెంట్ కమిషన్డ్ ర్యాంకు హోదాతో ఉద్యోగం సొంతం చేసుకునేందుకు చక్కటి మార్గం.. నేషనల్ డిఫెన్స్ అకాడమీ ఎగ్జామినేషన్(ఎన్‌డీఏ). యూపీఎస్సీ ఏటా రెండుసార్లు ఎన్‌డీఏకు నోటిఫికేషన్ విడుదల చేస్తుంది. పరీక్షను కూడా యూపీఎస్సీ నిర్వహిస్తుంది. రాత పరీక్షలో



మహిళలకు ప్రత్యేక అవకాశాలు

ఇండియన్ ఆర్మీ.. మహిళలకు ప్రత్యేక అవకాశాలు కల్పిస్తోంది. డిగ్రీ, పీజీ అర్హతతో పలు కెరీర్ అవకాశాలు అందుబాటులో ఉన్నాయి. కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ (సీడీఎస్ఈ) లో ఉత్తీర్ణత ఆధారంగా.. ఆర్మీ విభాగంలో ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీలో... ఎస్ఎస్‌సీడబ్ల్యూ (నాన్-టెక్ని కల్)లో ప్రవేశం పొందొచ్చు. ప్రతి ఏటా రెండు సార్లు నిర్వహించే ఈ పరీక్షకు అర్హత బ్యాచిలర్ డిగ్రీ ఉత్తీర్ణత. నోటిఫికేషన్‌లో పేర్కొన్న కటాఫ్ తేదీ నాటికి 19 నుంచి 25 ఏళ్ల మధ్యలో ఉన్న మహిళలు దరఖాస్తు చేసుకో వచ్చు. ఈ రాత పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన వారికి తర్వాత దశలో.. ఎస్ఎస్‌బీ ఆధ్వర్యంలో ఇంటర్వ్యూ నిర్వహించి ఉద్యోగం ఖరారు చేస్తారు.

ఆర్మీ, నేరుగా: సీడీఎస్ పరీక్షతోనే కాకుండా.. ఆర్మీ విభాగం నేరుగా కూడా మహిళలకు రిక్రూట్‌మెంట్ ప్రక్రియ నిర్వహిస్తోంది. ఎన్‌సీసీ స్పెషల్ ఎంట్రీ స్కీమ్, జడ్జ్ అడ్వొకేట్ జనరల్ అనే రెండు విభాగాల్లో షార్ట్ సర్వీస్ కమిషన్ పద్ధతిలో నియామకాలు చేపడుతోంది.

ఎన్‌సీసీ స్పెషల్ ఎంట్రీ స్కీమ్ ఫర్ ఉమెన్: బ్యాచిలర్ డిగ్రీలో 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత, ఎన్‌సీసీ సీనియర్ డివిజన్ ఆర్మీలో మూడేళ్ల అనుభవం ఉండి ఎన్‌సీసీ-సీ సర్టిఫికెట్ ఎగ్జామ్‌లో బి గ్రేడ్‌తో ఉత్తీర్ణత పొందిన అభ్య ర్థులు అర్హులు. ఈ స్కీమ్‌లో ఎంపిక విధానానికి ప్రతి ఏటా రెండుసార్లు నోటిఫికేషన్ వెలువడుతుంది. ఇందులో ఎంపికైన వారికి ఎస్ఎస్‌బీ ఇంటర్వ్యూ నిర్వహిస్తారు. అందులోనూ విజయం సాధిస్తే ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీ (ఓటీఏ) - చెన్నైలో 49 వారాలపాటు శిక్షణనిచ్చి ఆర్మీలో కొలువు కల్పిస్తారు.

ఎస్ఎస్‌సీ డబ్ల్యు(జేఏజీ): ఆర్మీలో నాన్-టెక్నికల్ విభాగంలో కీలకమైనదిగా ఎస్ఎస్‌సీ డబ్ల్యు (జేఏజీ)ని పేర్కొనొచ్చు. కారణం.. ఇది ఆర్మీలో అంతర్గతంగా ఉండే న్యాయ విభాగానికి సంబంధించిన సర్వీస్. అందుకే దీన్ని జడ్జ్ అడ్వొకేట్ జనరల్‌గా పిలుస్తారు. ఈ పోస్టుల భర్తీకి ప్రతి ఏటా రెండుసార్లు(జూలై/ఆగస్ట్; జనవరి/ ఫిబ్రవరి) నోటిఫికేషన్ వెలువడుతుంది.

అర్హత: 55 శాతం మార్కులతో ఎల్ఎల్‌బీ ఉత్తీర్ణతతో పాటు బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాలో నమోదుకు అర్హత పొంది ఉండాలి.

వయో పరిమితి: 21 ఏళ్ల నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి.

గ్రాడ్యుయేట్ టెక్నికల్ ఎంట్రీస్-ఎస్ఎస్‌సీ (టెక్నికల్) ఉమెన్ : ఆర్మీలోని టెక్నికల్ విభాగంలో మహిళలకు అవకాశం కల్పించే విధానం.. షార్ట్ సర్వీస్ కమిషన్(టెక్నికల్) ఉమెన్ ఎంట్రీ స్కీమ్. ఈ స్కీమ్ ద్వారా ప్రతి ఏటా రెండు దఫాలుగా 20 మంది చొప్పున మొత్తం 40 మంది మహిళలను టెక్నికల్ విభాగాల్లో ఎంపిక చేస్తారు. ఇందుకోసం ప్రతిఏటా జూన్/జూలై; డిసెంబర్/జనవరి నెలల్లో నోటిఫికేషన్ విడుదల చేస్తారు.

అర్హత: నిర్దేశిత బ్రాంచ్‌లో బీటెక్.

వయో పరిమితి: 20 నుంచి 27 ఏళ్లు.

మిలటరీ నర్సింగ్ సర్వీస్ : ఆర్మీలో కెరీర్ కోణంలో మహిళా అభ్యర్థులకు అందుబాటులో ఉన్న మరో మార్గం.. మిలటరీ నర్సింగ్ సర్వీస్. బీఎస్సీ నర్సింగ్, ఎమ్మెస్సీ నర్సింగ్ ఉత్తీర్ణులు దరఖాస్తు చేసుకోవచ్చు. రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా అభ్యర్థుల నియామకం ఖరారు చేస్తారు.

సోల్జర్(టెక్నికల్)

ఆర్మీలో సోల్జర్ హోదాలో అడుగు పెట్టే అవకాశం ఉంది. సోల్జర్ టెక్నికల్ పేరుతో ప్రత్యేక నియామక విధానం అమలవుతోంది. 45 శాతం మార్కులతో ఇంటర్మీడియెట్ పూర్తి చేసుకున్న అభ్యర్థులు, ద్వితీయ సంవత్సరం చదువుతున్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.

- **అర్హత:** 50 శాతం మార్కులతో ఇంటర్ ఎంపీసీ పూర్తి చేసి ఉండాలి. ప్రతి సబ్జెక్టులో కనీసం 40 శాతం మార్కులు సాధించాలి. ఎంపికైన అభ్యర్థులు ఆర్మీలోని టెక్నికల్ విభాగాల్లో సోల్జర్ కేడర్‌లో విధులు నిర్వర్తించాల్సి ఉంటుంది. ముందుగా అభ్యర్థులకు ఫిజికల్ టెస్ట్ నిర్వహిస్తారు. ఆ తర్వాత మెడికల్ టెస్ట్ జరుపు తారు. ఈ రెండింటిలోనూ విజయం సాధించిన వారికి చివరగా రాత పరీక్ష ఉంటుంది. రాత పరీక్షలోనూ విజయం సాధిస్తే సోల్జర్‌గా పలు విభాగాల్లో విధులు కేటాయిస్తారు.

సోల్జర్(నర్సింగ్ అసిస్టెంట్)

మిలటరీలో విధి నిర్వహణలో భాగంగా గాయపడిన సైనిక సిబ్బందికి సేవలందించే వైద్య విభాగంలో అడుగు పెట్టే అవకాశం సోల్జర్ నర్సింగ్ అసిస్టెంట్ విధానం ద్వారా లభిస్తుంది. 50 శాతం మార్కులతో ఇంటర్ బైపీసీ పూర్తి చేసుకున్న వారు ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులు. రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

క్లర్క్, స్టోర్ కీపర్

ఆర్మీలోనే సాయుధ విభాగాల్లో కాకుండా..ఇతర విభాగాల్లో విధులు నిర్వహించాలనుకునే వారికి అందుబాటులో ఉన్న అవకాశం.. క్లర్క్,స్టోర్ కీపర్ ఉద్యోగాలు. ఇంటర్మీడియెట్ 60 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఫిజికల్ ఎఫిషియెన్సీ టెస్టు, రాత పరీక్ష, మెడికల్ టెస్ట్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది. నోటిఫికేషన్ వెలువడిన సంవత్సరంలో పేర్కొన్న నిర్దిష్ట తేదీ నాటికి 17 1/2 నుంచి 23 సంవత్సరాల మధ్య వయసు ఉన్న వారు అర్హులు.

అద్భుత కెరీర్

ఆర్మీలో కెరీర్ ప్రారంభించిన వారికి అద్భుతమైన కెరీర్ అవకాశాలు లభిస్తాయి. లెఫ్టినెంట్ హోదాతో కెరీర్ ప్రారంభించిన రెండేళ్లకు కెప్టెన్, ఆరేళ్లకు మేజర్, పదమూడేళ్లకు లెఫ్టినెంట్ కల్నల్, ఇరవై ఆరేళ్లకు కల్నల్ ఇలా వివిధ హోదాల్లో ప్రమోషన్లు పొందుతారు. భవిష్యత్తులో పనితీరు ఆధారంగా విభాగానికి అధిపతి కూడా అయ్యే అవకాశం ఉంటుంది.

పూర్తి వివరాలకు వెబ్‌సైట్: https://joinindianarmy.nic.in

నవీకరణ దిశగా ఇండియన్ ఆర్మీ

ఆర్మీ విభాగం ఇటీవల కాలంలో ఆధునికీకరణ దిశగా అడుగులు వేస్తోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ టూల్స్ ఆధారంగా ఆయా ఆయుధాలను వినియోగించే పరిజ్ఞానాన్ని అవలంబిస్తోంది. బడ్జెట్‌లోనూ భారీగా నిధులు కేటాయించారు. అంతేకాకుండా మేక్ ఇన్ ఇండియాకు ఊతమిచ్చేలా స్వదేశీ ఆయుధ తయారీకి ప్రోత్సాహమిచ్చే విధంగా విధానాలు రూపొందించారు. దీంతో కేవలం కోర్ ఆర్మీలోనే కాకుండా దానికి అనుబంధంగా పలు విభాగాల్లోనూ కొలువులు లభించే అవకాశాలున్నాయి. అదే విధంగా ఇటీవల అమెరికాతో ఆధునిక అపాచీ హెలికాప్టర్ల కొనుగోలుకు ఒప్పందం, డిఫెన్స్ పరికరాల తయారీలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు అనుమతి ఇవ్వడం వంటివి కూడా ఈ రంగంలో మరిన్ని కొలువులు అందించనున్నాయి. ఇండియన్ ఆర్మీ అంతర్జాతీయంగా రెండో పెద్ద దేశంగా నిలుస్తోంది. ఆఫీసర్స్ ర్యాంకులో దాదాపు 45 వేల మంది, ఇతర ర్యాంకుల్లో సుమారు 1.2 లక్షల మంది విధులు నిర్వహిస్తున్నారు. మరోవైపు అత్యాధునిక ఆయుధాల దిగుమతి విషయంలోనూ ముందు నిలుస్తోంది. ఇంతటి సామర్థ్యం ఉన్న ఆర్మీలో అడుగు పెడితే.. అద్భుతమైన కెరీర్ సొంతమవడం ఖాయం.



ఎన్‌బీఈలో అడ్మినిస్ట్రేటివ్ పోస్టులు

భారత ప్రభుత్వ ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖకు చెందిన న్యూఢిల్లీలోని నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్(ఎన్‌బీఈ).. వివిధ ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 90

» **పోస్టుల వివరాలు:** సీనియర్ అసిస్టెంట్-18, జూనియర్ అసిస్టెంట్-57, జూనియర్ అకౌంటెంట్-07, స్టెనోగ్రాఫర్-08.

» **అర్హతలు:** పోస్టును అనుసరించి ఇంటర్మీడియెట్, ఏదైనా డిగ్రీ, మ్యాథ్స్/కామర్స్/స్టాటిస్టిక్స్‌లో బ్యాచిలర్స్ డిగ్రీ ఉత్తీర్ణత, కంప్యూటర్ నాలెడ్జ్, టైపింగ్, అనుభవం ఉండాలి.

» **వయసు:** 27 ఏళ్లు మించకూడదు.

» **ఎంపిక విధానం:** కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.

» **పరీక్ష తేది:** 31.08.2020

» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.

» **దరఖాస్తులకు చివరి తేది:** 31.07.2020

» **వెబ్‌సైట్:** https://natboard.edu.in/

యూపీఎస్సీ-వివిధ ఉద్యోగాలు

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీఎస్సీ).. వివిధ మంత్రిత్వ శాఖల్లో పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 09

» **పోస్టుల వివరాలు:** అసిస్టెంట్ లైబ్రరీ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్: 03, సైంటిస్ట్ -బి: 01, సైంటిస్ట్-సి: 03, రీసెర్చ్ ఆఫీసర్: 01, అసిస్టెంట్ సెక్రటరీ: 01.

» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో బ్యాచిలర్స్ డిగ్రీ, బీఈ/బీటెక్, మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.


» **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ/రిక్రూట్‌మెంట్ టెస్ట్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.

» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.

» **దరఖాస్తులకు చివరి తేది:** 30.07.2020

» **వెబ్‌సైట్:** https://upsc.gov.in/

ఎన్‌సీడీఐఆర్, బెంగళూరులో ఉద్యోగాలు



బెంగళూరులోని ఐసీఎంఆర్- నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ ఇన్ఫర్మాటిక్స్ అండ్ రీసెర్చ్(ఎన్‌సీడీఐఆర్).. తాత్కాలిక ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 04

» **పోస్టుల వివరాలు:** ప్రాజెక్ట్ సైంటిస్ట్(మెడికల్, నాన్ మెడికల్)-03, రీసెర్చ్ అసోసియేట్-01.

» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో మాస్టర్స్ డిగ్రీ, ఎంబీబీఎస్, పీహెచ్‌డీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.

» **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.

» **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.

» **దరఖాస్తులకు చివరి తేది:** 31.07.2020

» **వెబ్‌సైట్:** https://www.ncdirindia.org/

గాంధీనగర్ (గుజరాత్)లోని భారత ప్రభుత్వ అణుశక్తి విభాగానికి చెందిన ఇన్‌స్టిట్యూట్ ఫర్ ప్లాస్మా రీసెర్చ్(ఐపీఆర్)... ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 19

» **ఎంపిక విధానం:** రాత పరీక్ష/ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.

» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.

» **దరఖాస్తులకు చివరి తేది:** 15.08.2020

» **వెబ్‌సైట్:** http://www.ipr.res.in/

ఐపీఆర్‌లో సైంటిఫిక్, టెక్నికల్ పోస్టులు

» **పోస్టుల వివరాలు:** సైంటిఫిక్ ఆఫీసర్-06, సైంటిఫిక్ అసిస్టెంట్-09, టెక్నీషియన్-04.

» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత ట్రేడుల్లో/సబ్జెక్టుల్లో ఐటీఐ, డిప్లొమా(ఇంజనీరింగ్), బీఎస్సీ, పీహెచ్‌డీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.



ఆర్మ్‌డ్‌ఫోర్సెస్ మెడికల్ సర్వీస్‌లో 300 ఆఫీసర్ ఉద్యోగాలు

ఆర్మ్‌డ్‌ఫోర్సెస్ మెడికల్ సర్వీసెస్.. షార్ట్‌సర్వీస్ కమిషన్డ్(ఎస్ఎస్‌సీ) ఆఫీసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **పోస్టుల వివరాలు:** షార్ట్‌సర్వీస్ కమిషన్డ్(ఎస్ఎస్‌సీ) ఆఫీసర్ » **మొత్తం పోస్టుల సంఖ్య:** 300 (పురుషులు-270, మహిళలు-30)

» **అర్హతలు:** ఎంబీబీఎస్,ఎన్‌బీఏ/ఎంసీఐ గుర్తింపు పొందిన ఇన్‌స్టిట్యూట్స్ నుంచి పీజీ డిగ్రీ/పీజీ డిప్లొమా ఉత్తీర్ణత ఉండాలి.

» **వయసు:** 31.12.2020 నాటి 45 ఏళ్లకు మించకూడదు.

» **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.

» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.

» **దరఖాస్తుకు చివరి తేది:** 16.08.2020

» **వెబ్‌సైట్:** www.amcsscentry.gov.in

సెంట్రల్ రైల్వే, నాగ్‌పూర్‌లో ఉద్యోగాలు

నాగ్‌పూర్ ప్రధాన కేంద్రంగా ఉన్న సెంట్రల్ రైల్వే ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 60

» **పోస్టుల వివరాలు:** స్పెషలిస్ట్‌లు-12, జీడీఎంఓ-36,హెల్త్ అండ్ మలేరియా ఇన్స్‌పెక్టర్-06, ఫార్మసిస్ట్-06.

» **అర్హత:** పోస్టును అనుసరించి డిప్లొమా(ఫార్మసీ)/బీఫార్మసీ,బీఎస్సీ(కెమిస్ట్రీ),ఎంబీబీఎస్, సంబంధిత స్పెషలైజేషన్లలో పీజీ డిగ్రీ/డిప్లొమా ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.



» **ఎంపిక విధానం:** ఆన్‌లైన్ ఇంటర్వ్యూల ఆధారంగా ఎంపిక జరుగుతుంది.

» **దరఖాస్తు విధానం:** ఈ మెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.

» **దరఖాస్తుకు చివరి తేది:** 30.07.2020

» **వెబ్‌సైట్:** https://cr.indianrailways.gov.in/

ఎయిమ్స్,భువనేశ్వర్‌లో సీనియర్ రెసిడెంట్


భువనేశ్వర్లోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఎయిమ్స్).. ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **పోస్టుల వివరాలు:** సీనియర్ రెసిడెంట్

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 58

» **విభాగాలు:** అనెస్థీషియాలజీ, బయోకెమిస్ట్రీ, కార్డియాలజీ, డెర్మటాలజీ, ఎండోక్రైనాలజీ, నెఫ్రాలజీ, న్యూరాలజీ, న్యూక్లియర్ మెడిసిన్ తదితరాలు.

» **అర్హతలు:** సంబంధిత స్పెషలైజేషన్‌లో పోస్టుగ్రాడ్యుయేట్ మెడికల్ డిగ్రీ(ఎండీ/ఎంఎస్/ఎండీఎస్/డీఎం/ఎంసీహెచ్/డీఎన్‌బీ) ఉత్తీర్ణత.



» **ఎంపిక విధానం:** రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.

» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.

» **దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం:** 16.07.2020

» **దరఖాస్తులకు చివరి తేది:** 31.07.2020

» **వెబ్‌సైట్:** https://aiimsbhubaneswar.nic.in/

ఏపీవీవీపీ, గుంటూరులో డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టులు

గుంటూరు జిల్లాలోని ఏపీ వీవీపీలో ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన పోస్టుల భర్తీకి జిల్లా కలెక్టర్ కార్యాలయం దరఖాస్తులు కోరుతోంది.

» **పోస్టుల వివరాలు:** డేటా ఎంట్రీ ఆపరేటర్

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 21

» **అర్హత:** ఏదైనా డిగ్రీ, పీజీడీసీఏ ఉత్తీర్ణత.

» **ఎంపిక విధానం:** అకడెమిక్ మార్కులు, ఇతర వివరాల ఆధారంగా ఎంపిక జరుగుతుంది.

» **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.

» **దరఖాస్తులకు చివరి తేది:** 27.07.2020

» **వెబ్‌సైట్:** https://guntur.ap.gov.in/

నిట్, ఏపీలో నాన్ టీచింగ్ పోస్టులు

ఆంధ్రప్రదేశ్లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(నిట్).. నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 08

» **పోస్టుల వివరాలు:** మెడికల్ ఆఫీసర్, డెంటల్ అసిస్టెంట్ సర్జన్, జిమ్/ఫిట్‌నెస్ ట్రెయినర్, వెబ్/నెట్‌వర్క్ ట్రెయినీ, టెక్నికల్ అసిస్టెంట్ ట్రెయినీ,లైబ్రరీ ప్రొఫెషనల్ ట్రెయినీ, స్టూడెంట్ యాక్టివిటీస్ అండ్ స్పోర్ట్స్ అసిస్టెంట్ ట్రెయినీ.

» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత సబ్జెక్టుల్లో డిప్లొమా, బ్యాచిలర్స్ డిగ్రీ, బీఈ/బీటెక్, పీజీ డిగ్రీ, బీడీఎస్, ఎంబీబీఎస్ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.

» **ఎంపిక విధానం:** ఆన్‌లైన్ ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.

» **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.

» **ఈమెయిల్:** adhoc.nt.recruitment@nitandhra.ac.in

» **దరఖాస్తులకు చివరి తేది:** 24.07.2020

» **వెబ్‌సైట్:** www.nitandhra.ac.in/main

జాబ్ పాయింట్

దిక్సూచి

వైజాగ్‌లో పారామెడికల్ పోస్టులు

582 ఖాళీలు



రాష్ట్ర ప్రభుత్వం విశాఖ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (వీఐఎంఎస్)ను కొవిడ్ ఆసుపత్రిగా మార్చి సేవలు అందిస్తోంది. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి జిల్లాల రోగులను ఇక్కడకు రిఫర్ చేస్తారు. దీనికి అవసరమైన మెడికల్ సిబ్బంది నియామకానికి వైద్యశాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. నర్సులకు కాంట్రాక్ట్ పద్ధతిని, మిగిలిన అన్ని ఉద్యోగాలకు ఔట్ సోర్సింగ్ పద్ధతిని అనుసరిస్తారు. అకడమిక్ ప్రతిభ, ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. స్థానికులకు ప్రాధాన్యం ఉంటుంది.

ఖాళీల వివరాలు

- మొత్తం 582 ఖాళీలను ప్రకటించారు. వీటిలో స్టాఫ్ నర్సులు 213, డేటా ఎంట్రీ ఆపరేటర్లు 28, ఆఫీసు సబార్డినేట్లు 31, ఫిజియోథెరపిస్టులు 6, స్పీచ్‌థెరపిస్టులు 2, సీ-ఆర్మ్ టెక్నీషియన్లు 7, ఈసీజీ టెక్నీషియన్లు 6, అనెస్తీషియా టెక్నీషియన్లు 28, ఫ్రంట్ డెస్క్ మేనేజర్లు 4, ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్లు 19, బ్లడ్‌బ్యాంక్ టెక్నీషియన్లు 4, ఆడియాలజిస్టులు 2, జూనియర్ అసిస్టెంట్లు 25, మేల్ నర్సింగ్ ఆర్డర్లీలు 86, ఫీమేల్ నర్సింగ్ ఆర్డర్లీలు 86, స్ట్రెచర్ బేరర్లు 25, థియేటర్ అసిస్టెంట్లు 3, ప్యాకింగ్ బోయ్‌లు 3, డ్రైసర్లు 4.

అర్హతలు

- స్టాఫ్ నర్సులకు జనరల్ నర్సింగ్ మిడ్‌వైఫరీ కోర్సు లేదా నర్సింగ్‌లో ఎంఎస్సీ / బీఎస్సీ.
- జూనియర్ అసిస్టెంట్లు, డేటా ఆపరేటర్లకు డిగ్రీ ఉత్తీర్ణత సహా కంప్యూటర్ పరిజ్ఞానం.
- ఆఫీస్ సబార్డినేట్లు, ఎంఎన్ఓలు, ఎఫ్ఎన్ఓలు, స్ట్రెచర్ బేరర్లు, థియేటర్ అసిస్టెంట్లు, ప్యాకింగ్ బోయ్‌లు, డ్రైసర్లకు పదోతరగతి ఉత్తీర్ణత.
- మిగిలిన పారామెడికల్ సిబ్బందికి ఆయా విభాగాల్లో సర్టిఫికెట్ / డిప్లొమా / డిగ్రీ ఉండాలి.
- **వయసు:** 42 ఏళ్లు మించకూడదు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అయిదేళ్లు; మాజీ సైనికులు, దివ్యాంగులకు ఎనిమిదేళ్లు సడలింపు వర్తిస్తుంది.

వెయిటేజీ

- నర్సు ఉద్యోగాల్లో వరుసగా ఎంఎస్సీ, బీఎస్సీ, జీఎన్ఎం అభ్యర్థులకు ప్రాధాన్యం ఇస్తారు. ఇంటర్‌కు 45 శాతం, నర్సింగ్ అర్హతకు 45 శాతం, ఏడాది అనుభవానికి ఒక శాతం చొప్పున గరిష్టంగా 10శాతం వెయిటేజీ ఉంటుంది.
- మిగిలిన అన్ని ఉద్యోగాలకు అర్హత పరీక్షకు 75 శాతం, అనుభవానికి గరిష్టంగా 10 శాతం, ఇంటర్వ్యూకి 15 శాతం వెయిటేజీ ఇస్తారు.

ముఖ్య సమాచారం

- దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 23
- చిరునామా: ప్రిన్సిపాల్, ఆంధ్రా మెడికల్ కాలేజ్, విశాఖపట్నం.
- వెబ్‌సైట్: www.vimsvskp.com

జాతీయ విద్యామండలిలో

ఫ్యాకల్టీ ఉద్యోగాలు

నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ (ఎన్‌సీఈఆర్‌టీ) పలు విభాగాల్లో బోధనా సిబ్బంది నియామకానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్ల ఉద్యోగాలను భర్తీ చేయనున్నారు. ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.



ఖాళీలు

- మొత్తం 266 ఖాళీలు ప్రకటించారు.
- వీటిలో ప్రొఫెసర్లు 38, అసోసియేట్ ప్రొఫెసర్లు 83, అసిస్టెంటు ప్రొఫెసర్లు 142, లైబ్రేరియన్ 1, అసిస్టెంట్ లైబ్రేరియన్లు 2 ఖాళీలున్నాయి.

అర్హతల వివరాలు

- ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లకు సంబంధిత విభాగంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తిచేసి ఉండాలి. పీహెచ్‌డీ చేసినవారికి ప్రాధాన్యం ఉంటుంది. నిర్దేశిత అనుభవం తప్పనిసరి.
- అసిస్టెంట్ లైబ్రేరియన్‌కు లైబ్రరీ సైన్స్, ఇన్ఫర్మేషన్ సైన్స్, డాక్యుమెంటేషన్ సైన్స్ విభాగాల్లో ఏదైనా ఒకదానిలో పీజీ పూర్తిచేసి ఉండాలి. కనీసం 55 శాతం మార్కులు తప్పనిసరి. లైబ్రేరియన్‌కు వీటితోపాటు పదేళ్ల అనుభవం లేదా పీహెచ్‌డీ అవసరం.

ముఖ్య సమాచారం

- దరఖాస్తు ఫీజు: రూ.1000 (ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, మహిళలకు ఫీజు మినహాయింపు వర్తిస్తుంది).
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 3
- వెబ్‌సైట్: www.ncert.nic.in

వేతనం

- లైబ్రేరియన్, ప్రొఫెసర్లకు రూ.1,44,200
- అసోసియేట్ ప్రొఫెసర్లకు రూ.1,31,400
- అసిస్టెంటు ప్రొఫెసర్లు, అసిస్టెంట్ లైబ్రేరియన్లకు రూ.57,700

ఖాళీలున్న విభాగాలు

ఎడ్యుకేషన్ / స్టాటిస్టిక్స్, చైల్డ్ డెవలప్‌మెంట్, ఫిజిక్స్, మేథమెటిక్స్, జువాలజీ, కెమిస్ట్రీ, బోటనీ, స్టాటిస్టిక్స్, సోషియాలజీ, హిస్టరీ, కామర్స్, పొలిటికల్ సైన్స్, ఎకనామిక్స్, జాగ్రఫీ, ఫిజికల్ ఎడ్యుకేషన్, పాపులేషన్ స్టడీస్, హిందీ, ఉర్దూ, ఇంగ్లీష్, సంస్కృతం, కన్నడం, ఒడియా, ఆర్ట్ ఎడ్యుకేషన్, ఆర్ట్స్, లాంగ్వేజ్ ఎడ్యుకేషన్, కంప్యూటర్ సైన్స్ / సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, ఎంట్రప్రెన్యూర్‌షిప్ మేనేజ్‌మెంట్, హోం సైన్స్, బయో సైన్స్ / బయో టెక్నాలజీ / హెల్త్ సైన్స్ / ఫార్మసీ, అగ్రికల్చర్, మెకానికల్ ఇంజనీరింగ్, సివిల్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్స్ / ఎలక్ట్రికల్ / ఐటీ, బిజినెస్ మేనేజ్‌మెంట్, బ్యాంకింగ్ / ఫైనాన్స్, హాస్పిటాలిటీ - ట్రావెల్ - టూరిజం, సెక్యూరిటీ / డిఫెన్స్ సైన్స్ / మిలిటరీ సైన్స్, ఫుడ్ టెక్నాలజీ అండ్ ప్రాసెసింగ్.



దిక్సూచి

ఆర్మ్‌డ్ ఫోర్సెస్ మెడికల్ సర్వీసెస్

షార్ట్ సర్వీస్ కమిషన్డ్ ఆఫీసర్ల భర్తీకి నోటిఫికేషన్

దేశ రక్షణలో సాయుధ దళాల సేవలు నిరుపమానం. వారి కోసమే ప్రత్యేకించిన సాయుధ దళాల వైద్య సేవల విభాగం(ఆర్మ్‌డ్ ఫోర్సెస్ మెడికల్ సర్వీసెస్) షార్ట్ సర్వీస్ కమిషన్డ్ (ఎస్ఎస్సీ) ఆఫీసర్ల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. మొత్తం 300 ఖాళీలు ఉన్నాయి. పురుషులకు 270, మహిళలకు 30 ఖాళీలను కేటాయించారు. ఇంటర్వ్యూ ద్వారా నియామకాలు ఉంటాయి. మెడికల్ ఆఫీసర్‌గా ఎంపికైన అభ్యర్థులు దేశ విదేశాల్లో మన ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ విభాగాల్లో పనిచేయాల్సి ఉంటుంది.

విద్యార్హతలు, వయసు

ఎంబీబీఎస్ కోర్సు పూర్తిచేసినవారు దరఖాస్తు చేసుకోవచ్చు. కోర్సు పూర్తిచేయడానికి రెండుకంటే ఎక్కువ ఛాన్స్‌లు తీసుకున్నవారు దరఖాస్తుకు అనర్హులు. స్టేట్ మెడికల్ కౌన్సిల్ లేదా మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాలో శాశ్వత గుర్తింపు తప్పనిసరి. పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీ/డిప్లొమా కోర్సులు చేసిన అభ్యర్థులు కూడా అర్హులే. జూన్ 30 నాటికి కోర్సుకు సంబంధించిన ఇంటర్న్‌షిప్ పూర్తికావాలి. డిసెంబరు 31 నాటికి 45 ఏళ్లు మించకూడదు.

ఇంటర్వ్యూ వివరాలు

షార్ట్ సర్వీస్ కమిషన్డ్ ఆఫీసర్ల ఎంపికలో ఇంటర్వ్యూనే కీలకం. ఇంటర్వ్యూలో క్వాలిఫై అయిన అభ్యర్థులు స్పెషల్ మెడికల్ ఎగ్జామినేషన్ బోర్డు ఎదుట హాజరుకావాల్సి ఉంటుంది. ఇందులో అభ్యర్థుల మెడికల్ ఫిట్‌నెస్‌ను ధ్రువీకరిస్తారు. ఇక్కడ అన్‌ఫిట్‌గా తేలితే అప్పీల్ మెడికల్ బోర్డుకు దరఖాస్తు చేసుకోవాలి. ఇక్కడ కూడా అన్‌ఫిట్ అయితే రివ్యూ మెడికల్ బోర్డుకు దరఖాస్తు చేసుకోవాలి. ఆర్ఎంబీ నిర్ణయం ప్రకారమే పోస్టింగు లభిస్తుంది. ఎన్‌సిసి సర్టిఫికెట్ ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది. 'ఎ' సర్టిఫికెట్ ఉన్నవారికి రెండు మార్కులు, 'బి' సర్టిఫికెట్ ఉన్నవారికి మూడు మార్కులు, 'సి' సర్టిఫికెట్ ఉన్నవారికి 5 మార్కులు వెయిటేజీ ఇస్తారు. మొదటిసారి ఇంటర్వ్యూకి హాజరయ్యే అభ్యర్థులకు రైల్వే లేదా బస్ ఛార్జీలు ఇస్తారు.

జీతభత్యాలు

సాయుధ దళాల్లో ఎంపికైన డాక్టర్లకు కెప్టెన్ హోదా కల్పిస్తారు. బేసిక్ వేతనం రూ.61300, ఎంఎస్‌పీ రూ.15,500 సహా హెచ్ఆర్ఏ ఇస్తారు. ప్రధాన నగరాల్లో ట్రాన్స్‌పోర్టు అలవెన్స్ కింద రూ.3600 నుంచి రూ.7200 వరకు చెల్లిస్తారు. ఏడాదికి రూ.20,000 డీఏ ఇస్తారు. పీజీ అభ్యర్థులకు స్పెషల్ అలవెన్స్ ఉంటుంది.

పదోన్నతులు

కెప్టెన్ హోదా నుంచి మేజర్, లెఫ్టినెంట్ కల్నల్ ర్యాంకుల వరకూ ఎదిగే అవకాశం ఉంది. ఎస్ఎస్సీ ఆఫీసర్‌గా నాలుగేళ్ల సర్వీసు పూర్తయిన తరవాత మేజర్ హోదా కల్పిస్తారు. అదే పదకొండేళ్ల సర్వీసు పూర్తయితే లెఫ్టినెంట్ కల్నల్ లేదా తత్సమాన హోదా లభిస్తుంది. డిసెంబరు 31 నాటికి 30 ఏళ్లు నిండిన ఎంబీబీఎస్ అభ్యర్థులు, 31 ఏళ్లు నిండిన పీజీ డిప్లొమా అభ్యర్థులు, 35 ఏళ్లు నిండిన పీజీ అభ్యర్థులు డిపార్టుమెంటల్ పర్మినెంట్ కమిషన్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు.

ముఖ్య సమాచారం

దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 16
ఇంటర్వ్యూలు: ఆగస్టు 31 నుంచి
వేదిక: ఆర్మీ హాస్పిటల్, ఢిల్లీ కంటోన్మెంట్
వెబ్‌సైట్: amcsscentry.gov.in


జాబ్స్

ప్రాజెక్ట్ స్టాఫ్

తిరుపతిలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐసర్) కింది ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఉద్యోగాలు: ప్రాజెక్ట్ అసోసియేట్, ప్రాజెక్ట్ అసిస్టెంట్
అర్హత: ప్రాజెక్ట్ అసోసియేట్‌కు బయోటెక్నాలజీ విభాగంలో ఇంజనీరింగ్ డిగ్రీ; ప్రాజెక్ట్ అసిస్టెంట్‌కు జంతుశాస్త్ర విభాగాల్లో బ్యాచిలర్ డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది.
వయసు: అసోసియేట్‌కు 35 ఏళ్లు, అసిస్టెంట్‌కు 50 ఏళ్లు మించకూడదు.
ఫెలోషిప్: 8శాతం హెచ్ఆర్ఏ సహా అసోసియేట్‌కు రూ.31,000 అసిస్టెంట్‌కు రూ.20,000 చెల్లిస్తారు.
ఫెలోషిప్ వ్యవధి: అసోసియేట్‌కు ఏడాది, అసిస్టెంట్‌కు ఆర్నెల్లు
దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 31
వెబ్‌సైట్: www.iisertirupati.ac.in

ఆర్మీలో ఆఫీసర్లు

ఇండియన్ ఆర్మీ - డెంటల్ కోర్‌లో షార్ట్ సర్వీస్ కమిషన్ ఆఫీసర్ల భర్తీకి ప్రకటన విడుదల చేసింది.



పురుషులు, మహిళలు దరఖాస్తు చేసుకోవచ్చు.
ఖాళీలు: 43
అర్హత: బీడీఎస్/ఎండీఎస్ ఉత్తీర్ణులై ఉండాలి. మార్చి 31 నాటికి రొటేటరీ ఇంటర్న్‌షిప్ పూర్తయి ఉండాలి
వయసు: 45 ఏళ్లు మించకూడదు.
ఎంపిక: నీట్(ఎండీఎస్) స్కోరు ద్వారా
దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 30
వెబ్‌సైట్: www.joinindianarmy.nic.in

బోధన సిబ్బంది

వారణాసిలోని బెనారస్ హిందూ యూనివర్సిటీ బోధన సిబ్బంది నియామకానికి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 313
ఉద్యోగాలు: ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, అసిస్టెంట్ ప్రొఫెసర్లు
అర్హత: పీహెచ్‌డీ,. బోధన / పరిశోధన రంగాల్లో అనుభవం తప్పనిసరి.
దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 31
వెబ్‌సైట్: www.bhu.ac.in

ల్యాబ్ టెక్నీషియన్లు


నేషనల్ కౌన్సిల్ ఫర్ సిమెంట్ అండ్ బిల్డింగ్ మెటీరియల్స్ - ఒప్పంద ప్రాతిపదికన కింది ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 6
ఉద్యోగాలు: ల్యాబొరేటరీ టెక్నీషియన్లు 4, ప్రాజెక్ట్ ఇంజనీర్లు (మెకానికల్) 2
అర్హత: బీఎస్సీ/ఎంఎస్సీ/బీఈ/బీటెక్ పూర్తిచేసి ఉండాలి.
దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 27
వెబ్‌సైట్: ncbindia.com

క్యాట్ అభ్యర్థులకు 'టైమ్' టాలెంట్ టెస్ట్

మన దేశంలోని ప్రముఖ కోచింగ్ సంస్థ 'టైమ్' క్యాట్ రాయబోయే విద్యార్థులకు టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్‌ని జూలై 26న ఉదయం పది గంటలకు తిరిగి సాయంత్రం ఆరు గంటలకు రెండు విడతలుగా నిర్వహిస్తోంది. ప్రశాంతంగా ఎవరికి వారు తమ ఇళ్ళ వద్దే కూర్చుని ఈ టెస్ట్‌కు హాజరుకావచ్చు. ఈ ఏడాది, వచ్చే సంవత్సరం క్యాట్ రాయబోయే విద్యార్థులకు కోచింగ్ ఫీజును తగ్గించేందుకు టైమ్ ఈ చొరవ తీసుకుంటోంది. అలాగే ఈ నెల 26లోపు కోచింగ్ కోసం టైమ్‌లో క్లాస్‌రూమ్/ఆన్‌లైన్ క్లాసుల్లో చేరే విద్యార్థులకు కనీసం పది శాతం మేరకు ఫీజులో తగ్గింపు ఉంటుంది.

రిజిస్ట్రేషన్‌కు లింక్:
www.t4e.in/actnowTTSECAT
మరిన్ని వివరాలకు:
https://www.time4education.com/index.php

దిక్సూచి



జిల్లా ఆసుపత్రుల్లో ఉద్యోగాలు

అనంతపురం జిల్లా ఆరోగ్య కేంద్రం

- మొత్తం 37 ఖాళీలు ఉన్నాయి. వీటిలో రేడియోగ్రాఫర్లు 3, పారా మెడికల్ ఆప్తాల్మిక్ ఆఫీసర్లు 2, మేల్ నర్సింగ్ ఆర్డర్లీలు 17, ఫీమేల్ నర్సింగ్ ఆర్డర్లీలు 15
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 27
- చిరునామా: డా. కె.వి.ఎన్.ఎస్. అనిల్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం, అనంతపురం.
- వెబ్‌సైట్:

శ్రీకాకుళం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి

- మొత్తం 11 ఖాళీలు ఉన్నాయి. వీటిలో ఫీమేల్ నర్సింగ్ ఆర్డర్లీలు 5, ఆపరేషన్ థియేటర్ అసిస్టెంట్లు 6
- దరఖాస్తు ఫీజు: రూ.500
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 28
- చిరునామా: సూపరింటెండెంటు, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, శ్రీకాకుళం
- వెబ్‌సైట్:

చిత్తూరు వీవీపీ ఆసుపత్రులు

- మొత్తం 79 ఖాళీలు ఉన్నాయి. వీటిలో థియేటర్ అసిస్టెంట్లు 2, రేడియోగ్రాఫర్లు 2, రీఫ్రాక్షనిస్టు 1, నర్సింగ్ ఆర్డర్లీలు 52, డేటా ఎంట్రీ ఆపరేటర్లు 22.
- దరఖాస్తు ఫీజు: రూ.250
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 28
- చిరునామా: జిల్లా వైద్య సేవల సమన్వయ అధికారి, ఏపీవీవీపీ, జిల్లా ఆసుపత్రి ప్రాంగణం, చిత్తూరు.
- వెబ్‌సైట్:



నెల్లూరు వీవీపీ ఆసుపత్రులు

- మొత్తం 40 ఖాళీలు ఉన్నాయి. వీటిలో డేటా ఎంట్రీ ఆపరేటర్లు 18, బయో స్టాటిస్టీషియన్ 1, రేడియోగ్రాఫరు 1, నర్సింగ్ ఆర్డర్లీలు 20.
- దరఖాస్తు ఫీజు: బయో స్టాటిస్టీషియన్, రేడియోగ్రాఫర్లకు రూ.500; నర్సింగ్ ఆర్డర్లీలు, డేటా ఎంట్రీ ఆపరేటర్లకు రూ.200.
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 28.
- చిరునామా: డా. ఎల్. చెన్నయ్య, జిల్లా వైద్య సేవల సమన్వయ అధికారి, పాత జూబ్లీ ఆసుపత్రి, మొదటి అంతస్తు, నెల్లూరు.
- ఫోన్. నెం. 0861 2312606 ● వెబ్‌సైట్:

ఉద్యోగాలు

కొచ్చిన్ షిప్‌యార్డులో అప్రెంటీస్‌లు

ఖాళీలు 358

కొచ్చిన్ షిప్‌యార్డు లిమిటెడ్ - ఒప్పంద ప్రాతిపదికన టెక్నీషియన్ & ట్రేడ్ అప్రెంటీసుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- టెక్నీషియన్ అప్రెంటీసులు 8, ట్రేడ్ అప్రెంటీసులు 350
- టెక్నీషియన్ అప్రెటీసు విభాగాలు: అకౌంటింగ్ & ట్యాక్సేషన్ 1, కస్టమర్ రిలేషన్‌షిప్ మేనేజ్‌మెంట్ 2, ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్ టెక్నాలజీ 1, ఫుడ్ & రెస్టారెంట్ మేనేజ్‌మెంట్ 3, బేసిక్ నర్సింగ్ అండ్ పల్లీయేటివ్ కేర్ 1
- ట్రేడ్ అప్రెంటీసులు: ఎలక్ట్రీషియన్ 47, ఫిట్టర్ 36, వెల్డర్ 47, మెషినిస్టు 10, ఎలక్ట్రానిక్ మెకానిక్ 15, ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ 14, డ్రాఫ్ట్స్‌మన్ (మెకానిక్ 6, సివిల్ 4), జనరల్ పెయింటర్ 10, మోటార్ వెహికిల్ మెకానిక్ 10, షీట్ మెటల్ వర్కర్ 47, షిప్ రైట్ వుడ్ (కార్పెంటర్) 20, డీజిల్ మెకానిక్ 37, ఫట్టర్ పైప్ (ప్లంబర్) 37, రిఫ్రిజిరేషన్ అండ్ ఎయిర్ కండిషనింగ్ మెకానిక్ 10
- స్టయిపెండ్: టెక్నీషియన్ అప్రెంటీసులకు రూ.9,000; ట్రేడ్ అప్రెంటీసులకు రూ.8,000
- అర్హత: టెక్నీషియన్ అప్రెంటీసులకు సంబంధిత విభాగంలో ఒకేషనల్ హయ్యర్ సెకండరీ ఎడ్యుకేషన్ పూర్తిచేసి ఉండాలి. ట్రేడ్ అప్రెంటీసులు సంబంధిత ట్రేడ్‌లో ఐటీఐ పాసై ఉండాలి.
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 4
- వెబ్‌సైట్:

డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్‌డీఓ) మహిళల కోసం స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్‌ని ప్రకటించింది. అంతరిక్షం సహా వైమానిక రంగాల్లో మహిళలను ప్రోత్సహించే ఉద్దేశంతో దీన్ని రూపొందించారు. ఈ స్కీమ్‌కి ఏరోనాటిక్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ బోర్డు సహకారం అందిస్తోంది. మొత్తం 30 స్కాలర్‌షిప్‌లు ప్రకటించారు. గ్రాడ్యుయేట్ లెవెల్లో 20, పోస్ట్ గ్రాడ్యుయేట్ లెవెల్లో 10 ఖాళీలు ఉన్నాయి. ఆసక్తిగల మహిళలు సెప్టెంబరు 30లోపు ఉచితంగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.

మహిళలకు డీఆర్‌డీఓ స్కాలర్‌షిప్‌లు

- **విభాగాలు:** ఏరోస్పేస్ ఇంజనీరింగ్, ఏరోనాటికల్ ఇంజనీరింగ్, స్పేస్ ఇంజనీరింగ్ అండ్ రాకెట్రీ, ఏవియానిక్స్, ఎయిర్‌క్రాఫ్ట్ ఇంజనీరింగ్.
- **అర్హత:** గ్రాడ్యుయేట్ లెవెల్‌కు జేఈఈ (మెయిన్)లో అర్హత స్కోరు సహా బీఈ / బీటెక్ / బీఎస్సీ (ఇంజనీరింగ్) కోర్సులో ప్రవేశం పొంది ఉండాలి. పోస్ట్ గ్రాడ్యుయేట్ లెవెల్‌కు గేట్ అర్హత స్కోరు సహా ఎంఈ / ఎంటెక్ / ఎం ఎస్సీ (ఇంజనీరింగ్) కోర్సులో చేరి ఉండాలి. డిగ్రీలో 60 శాతం మార్కులు తప్పనిసరి. డ్యూయెల్ డిగ్రీ కోర్సుల్లో చేరినవారు, ఇంటిగ్రేటెడ్ మాస్టర్స్ డిగ్రీ అభ్యర్థులు కూడా ఈ స్కీమ్‌కి దరఖాస్తు చేసుకోవచ్చు.
- **ఎంపిక:** గ్రాడ్యుయేట్ లెవెల్‌కు జేఈఈ (మెయిన్) స్కోరు ద్వారా పోస్ట్ గ్రాడ్యుయేట్ లెవెల్‌కు గేట్ స్కోరు ద్వారా ఎంపిక ప్రక్రియ నిర్వహిస్తారు.

స్కాలర్‌షిప్

- గ్రాడ్యుయేషన్ లెవెల్లో నాలుగేళ్లపాటు ఏడాదికి రూ.1,20,000 ఇస్తారు.
- పోస్ట్ గ్రాడ్యుయేషన్ లెవెల్లో రెండేళ్లపాటు నెలకు రూ.15,500 ఇస్తారు.
- డ్యూయెల్ డిగ్రీ, ఇంటిగ్రేటెడ్ మాస్టర్స్ డిగ్రీ చేసేవారికి మొదటి నాలుగేళ్లు మాత్రమే గ్రాడ్యుయేట్ లెవెల్ స్కాలర్‌షిప్ ఇస్తారు.
- డీఆర్‌డీఓ, ఏఆర్‌డీబీ సంస్థల్లో కోర్సుకు సంబంధించిన ప్రాజెక్టు వర్కులు చేసుకొనే సౌకర్యం కల్పిస్తారు.
- వెబ్‌సైట్:



దిక్సూచి



గ్రామీణ కోర్సుల రారాజు

గ్రామీణాభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న సంస్థ 'గాంధీగ్రామ్ రూరల్ ఇన్‌స్టిట్యూట్'. తమిళనాడులోని దిండిగల్ జిల్లాలో ఉన్న ఈ డీమ్డ్ యూనివర్సిటీలో రూరల్ డెవలప్‌మెంట్ కోర్సులతోపాటు వివిధ రకాల స్కిల్‌బేస్డ్ కోర్సులను కూడా అందిస్తున్నారు. ఈ సంస్థ వచ్చే విద్యా సంవత్సరంలో ప్రవేశానికి దరఖాస్తులను కోరుతోంది.

గాంధీగ్రామ్ రూరల్ ఇన్‌స్టిట్యూట్

కోర్సులు

- **ఎమ్మే**
  రూరల్ డెవలప్‌మెంట్ స్టడీస్, గాంధీయన్ స్టడీస్ అండ్ పీస్ సైన్స్, ఎకనమిక్స్, తమిళ్ అండ్ ఇండియన్ లిటరేచర్, హిందీ, ఇంగ్లీష్ అండ్ కమ్యూనికేటివ్ స్టడీస్
- **ఎంకామ్:** కోఆపరేటివ్ మేనేజ్‌మెంట్
- **ఎమ్మెస్సీ**
  మేథమెటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ, మైక్రోబయాలజీ, ఫుడ్‌సైన్స్ అండ్ న్యూట్రిషన్, అప్లయిడ్ జియాలజీ అండ్ జియోమాటిక్స్, జియోఇన్ఫర్మాటిక్స్
- **ఎంటెక్:** రెన్యువబుల్ ఎనర్జీ
- **పీజీ డిప్లొమా**
  ఎపిగ్రఫీ, స్పేషియల్ టెక్నాలజీస్, అప్లయిడ్ జెరంటాలజీ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ కోర్స్, యోగ ఎడ్యుకేషన్, సస్టయినబుల్ సోషల్ డెవలప్‌మెంట్
- **యూజీ, పీజీ ప్రోగ్రామ్స్**
  బిబిఏ, బిఏ ఎకనామిక్స్ బిఎస్సీ - మేథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, హోమ్ సైన్స్, టెక్స్‌టైల్ అండ్ ఫ్యాషన్ డిజైన్, కంప్యూటర్ సైన్స్ బీటెక్ - సివిల్ ఇంజనీరింగ్, సివిల్ ఇంజనీరింగ్ లేటరల్ ఎంట్రీ, బిఎస్సీ అగ్రికల్చర్, ఎంసిఏ, ఎంబిఏ బీఎస్సీ - బిఇడి, బిఇడి, ఎంఇడి
- **స్కిల్ బేస్డ్ ప్రోగ్రామ్స్**
  - ఒకేషనల్ - ఫార్మ్ ఎక్విప్‌మెంట్స్ ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్, ఫుట్‌వేర్ అండ్ యాక్సెసరీ డిజైన్, రెన్యువబుల్ ఎనర్జీ, మల్టీమీడియా ప్రొడక్షన్ టెక్నాలజీ, ఫుడ్ ప్రాసెసింగ్, ఫుడ్ టెస్టింగ్ అండ్ క్వాలిటీ ఎవాల్యుయేషన్, డైరీ ప్రొడక్షన్ అండ్ టెక్నాలజీ, ఆర్గానిక్ అగ్రికల్చర్ అండ్ ఎంట్రప్రైజ్ డెవలప్‌మెంట్, రిఫ్రిజిరేషన్ అండ్ ఎయిర్ కండిషనింగ్, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్,
  - డిప్లొమా ఇన్ టూవీలర్ మెకానిజమ్ అండ్ మెయింటెనెన్స్.
  - సర్టిఫికెట్ ఇన్ టూవీలర్ టెక్నీషియన్
  - డిప్లొమా ఇన్ - టెక్స్‌టైల్ టెక్నాలజీ, అగ్రికల్చర్, వీడియోగ్రఫీ, యోగా ఎడ్యుకేషన్

ఎంపిక

అండర్ గ్రాడ్యుయేట్, డిప్లొమా, బిఎస్సీ - బిఇడి ప్రోగ్రామ్‌లకు ఇంటర్‌లో సాధించిన మార్కులు ఆధారంగా అడ్మిషన్ లభిస్తుంది. మిగిలిన వాటికి ఎంట్రెన్స్ ఎగ్జామ్‌లో సాధించిన మెరిట్ ఆధారంగా ప్రవేశం కల్పిస్తారు. ఎంటెక్‌లో చేరేందుకు గేట్ స్కోర్ ప్రాతిపదిక.

దరఖాస్తు ఫీజు

అన్ని కోర్సులకు రూ.600, పిహెచ్‌డికి రూ.2000
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 17 (పిహెచ్‌డికి సెప్టెంబర్ 30)

సమాచారం

ఫోన్:
0451 - 2452371
to 2452375
మొబైల్: 8300545731
ఫ్యాక్స్: 0451 –2454466
ఈమెయిల్:
admn@ruraluniv.ac.in
వెబ్‌సైట్:
www.ruraluniv.ac.in

మహాత్ముని అడుగుజాడల్లో....

మహాత్ముని అనుయాయులు డాక్టర్ జి.రామచంద్రన్, డాక్టర్ టిఎస్ సౌందరమ్ రామచంద్రన్ ఆరంభించిన విశిష్ట సంస్థ గాంధీగ్రామ్ రూరల్ ఇన్‌స్టిట్యూట్. వాస్తవానికి 1947లోనే గాంధీగ్రామ్ ఏర్పాటైంది. అయితే 1956 నుంచి దీని పని ఆచరణలోకి వచ్చింది. మహాత్ముడు ప్రవచించిన విలువలకు ప్రాధాన్యం ఇస్తోంది. ప్రారంభం నుంచీ రూరల్ హయ్యర్ ఎడ్యుకేషన్‌లో తన వంతు పాత్రను విజయవంతంగా పోషిస్తోంది. ప్రస్తుతం ఎనిమిది స్కూళ్ళు, పన్నెండు విభాగాలు, పదహారు సెంటర్లు, 129 వరకు అకడమిక్ ప్రోగ్రామ్‌లతో అలరారుతోంది.

నిజాం కాలేజీలో షార్ట్ టర్మ్ కోర్స్

హైదరాబాద్‌లోని నిజాం కాలేజీ 'ప్లాంట్ టాక్సానమీ' అంశంగా షార్ట్ టర్మ్ కోర్సును నిర్వహిస్తోంది. ఆగస్టు 3 నుంచి 8 వరకు ఆరు రోజుల పాటు వెబ్-బేస్డ్ లెక్చర్లతో కొనసాగుతుంది. దేశవ్యాప్తంగా ఉన్న యూనివర్సిటీలు, పరిశోధన సంస్థల్లోని పద్దెనిమిది మంది ప్రొఫెసర్లు పాల్గొంటున్నారు. 50 మందికి మాత్రమే ఈ కోర్సులో చేరే అవకాశం ఉంది. ఎమ్మెస్సీ బోటనీ, ప్లాంట్ సైన్స్, అప్లయిడ్ లైఫ్ సైన్సెస్, బీఎస్సీ/ ఎమ్మెస్సీ అగ్రికల్చర్, ఫారెస్ట్రీ చదివిన వ్యక్తులు, రీసెర్చ్ స్కాలర్లు, కాలేజీల్లో పని చేస్తున్న బోటనీ లెక్చరర్లు ఈ కోర్సులో చేరేందుకు అర్హులు. మొక్కల వర్గీకరణ, ఎంపిక, నామకరణంపై ఇందులో పాల్గొన్న వ్యక్తులకు మంచి అవగాహన కలుగుతుందని ఈ కోర్సు నిర్వహణలో పాలుపంచుకుంటున్న డాక్టర్ నాగేశ్వరరావు ఆమంచి తెలిపారు. ఇటీవలి కాలంలో సబ్జెక్టులో జరిగిన అడ్వాన్స్‌మెంట్, ట్రెండ్స్ తెలుస్తాయన్నారు. మొక్కలను గుర్తించేందుకు అనుసరించే షార్ట్‌కట్స్, వాటి పేర్లను పలికే పద్ధతి, మాలిక్యులర్ ప్లాంట్ టాక్సానమీలో మోడ్రన్ మెథడ్స్ అప్లికేషన్ తదితరాలు ఈ కోర్సులో భాగంగా ఉంటాయి. రిజిస్ట్రేషన్ ఉచితం కాగా కోర్సులో పాల్గొన్న వ్యక్తులకు ఇ-సర్టిఫికెట్లను ఇస్తారు.

- **రిజిస్ట్రేషన్ లింక్:** https://forms.gle/qjwb8PuZoMap841r5
- **వాట్సప్ గ్రూప్:** https://chat.whatsapp.com /CVq51lBs1K498NyJHKEVDY
- **మెయిల్:** plantaxa.nizamcollege@gmail.com

తెలంగాణ వెటర్నరీ యూనివర్సిటీలో పోస్టులు

తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టిఎస్‌పిఎస్‌సి) పీవీ నరసింహారావు తెలంగాణ వెటర్నరీ యూనివర్సిటీకి చెందిన పలు ఖాళీల భర్తీకి ప్రకటన విడుదల చేసింది. ఇందులో 13 వెటర్నరీ అసిస్టెంట్, 9 ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులు ఉన్నాయి. అర్హత, ఆసక్తిగలవారు జూలై 28 నుంచి ఆగస్టు 17లోపు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు. పరీక్ష తేదీని తరవాత ప్రకటిస్తారు.
వయసు 18 నుంచి 34 ఏళ్ల మధ్య ఉండాలి. రిజర్వ్‌డ్ వర్గాలకు వయో పరిమితిలో సడలింపు ఉంటుంది.

- **వెటర్నరీ అసిస్టెంట్**

అర్హత: ఎస్‌ఎస్‌సి, యానిమల్ హజ్‌బెండ్రీ/పౌల్ట్రీ పాలిటెక్నిక్ డిప్లొమా ఉత్తీర్ణత.

- **ల్యాబ్ టెక్నీషియన్**

అర్హత: బోటనీ, జువాలజీ, కెమిస్ట్రీ, మైక్రోబయాలజీ, జెనిటిక్స్ సబ్జెక్ట్‌లతో బీఎస్సీ/ఎంజిసి/బిసిజి ఉత్తీర్ణతతో పాటు డిగ్రీలో మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ ఒక సబ్జెక్ట్‌గా ఉండాలి లేదా డిఎంఎల్‌టి చేసి ఉండాలి.

దరఖాస్తు ఫీజు: అభ్యర్థి అప్లికేషన్ ప్రాసెసింగ్ ఫీజు రూ.200, ఎగ్జామినేషన్ ఫీజు రూ.80 చెల్లించాల్సి ఉంటుంది.

వెబ్‌సైట్: https://www.tspsc.gov.in/

ఉద్యోగాలు



కడప జిల్లా ఆసుపత్రిలో 198 పోస్టులు

రాష్ట్ర వైద్య శాఖ కడప జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో కాంట్రాక్టు ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. స్థానికులు దరఖాస్తు చేసుకోవచ్చు.

- మొత్తం 198 ఖాళీలు ఉన్నాయి. వీటిలో స్టాఫ్ నర్సులు 188, ల్యాబ్ టెక్నీషియన్లు 4, ఫార్మాసిస్టు 1, చైల్డ్ సైకాలజిస్టు 1, రేడియోగ్రాఫర్లు 4.
- వయసు: జూలై 1 నాటికి 18 నుంచి 42 ఏళ్ల మధ్య ఉండాలి. రిజర్వేషన్ వర్గాలకు అయిదేళ్లు, దివ్యాంగులకు పదేళ్లు, మాజీ సైనికులకు మూడేళ్లు సడలింపు వర్తిస్తుంది.
- ఎంపిక: అకడమిక్ ప్రతిభ, వెయిటేజీ నిబంధనల ప్రకారం.
- దరఖాస్తు ఫీజు: రూ.300
- చిరునామా: సూపరింటెండెంటు, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, కడప.
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 31
- వెబ్‌సైట్: kadapa.ap.gov.in

సీనియర్ రెసిడెంట్లు

న్యూఢిల్లీలోని ఈఎస్ఐసీ ఆసుపత్రి సీనియర్ రెసిడెంట్ల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది. ❑ **ఖాళీలు: 43**

- ❑ ఉద్యోగాలు: సీనియర్ రెసిడెంట్లు 41, స్పెషలిస్టులు 2
- ❑ విభాగాలు: అనెస్థీషియా అండ్ క్రిటికల్ కేర్, క్యాజువాలిటీ, చెస్ట్, గైనకాలజీ, మెడిసిన్, ఆర్థో, పీడియాట్రిక్స్, పాథాలజీ, రేడియాలజీ, సర్జరీ.
- ❑ అర్హత: సంబంధిత విభాగంలో పీజీ ఉత్తీర్ణతతోపాటు మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా గుర్తింపు ఉండాలి.
- ❑ ఇంటర్వ్యూ : జూలై 29
- ❑ వెబ్‌సైట్: www.esic.nic.in

పీజీ అడ్మిషన్లు

రాజీవ్‌గాంధీ నేషనల్ ఏవియేషన్ యూనివర్సిటీ

- విభాగం: ఎయిర్‌పోర్టు ఆపరేషన్స్
- సీట్లు: 96
- అర్హత: 55 శాతం మార్కులతో డిగ్రీ
- వయసు: ఆగస్టు 31 నాటికి 25 ఏళ్ల
- ఎంపిక: ప్రవేశ పరీక్ష ద్వారా
- ప్రవేశ పరీక్ష: ఆగస్టు 16
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 29
- వెబ్‌సైట్: www.rgnau.ac.in

వైల్డ్‌లైఫ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా

- విభాగం: అడ్వాన్స్‌డ్ వైల్డ్‌లైఫ్ మేనేజ్‌మెంట్
- అర్హత: నేచురల్ సైన్స్‌లో డిగ్రీ
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 31
- వెబ్‌సైట్: www.wii.gov.in




ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్

- విభాగం: బిజినెస్ లీడర్‌షిప్
- అర్హత: 55 శాతం మార్కులతో డిగ్రీ; క్యాట్ / జీమ్యాట్ / జీఆర్ఈ అర్హత స్కోరు ఉండాలి.
- ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా.
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 31
- వెబ్‌సైట్: www.iimk.ac.in/

హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్

- విభాగాలు: ఏవియేషన్ మేనేజ్‌మెంట్, ప్రొడక్షన్ మేనేజ్‌మెంట్
- కోర్సు వ్యవధి: రెండేళ్ళు
- అర్హత: సైన్స్, ఇంజనీరింగ్ విభాగాల్లో 55 శాతం మార్కులతో డిగ్రీ
- ఎంపిక: ఆప్టిట్యూడ్ టెస్టు స్కోరు ద్వారా
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 31
- వెబ్‌సైట్: www.hal-india.co.in

వైద్య విభాగాల్లో జాతీయస్థాయి పరీక్షలను నిర్వహించే నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ (ఎన్‌బీఈ) జూనియర్, సీనియర్ అసిస్టెంట్లు; అకౌంటెంట్లు తదితర ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. మొత్తం 90 ఖాళీలను ప్రకటించారు. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) నిర్వహించే ఎంట్రెన్స్ ఎగ్జామ్, ఎన్‌బీఈ స్కిల్ టెస్టుల ఆధారంగా నియామకాలు ఉంటాయి.



నేషనల్ బోర్డులో

అసిస్టెంటు ఉద్యోగాలు



పరీక్ష విధానం

- ఇది పూర్తిగా కంప్యూటర్ ఆధారిత పరీక్ష. ఇందులో మొత్తం 200 ఆబ్జెక్టివ్ ప్రశ్నలు ఇస్తారు. జనరల్ ఇంటెలిజెన్స్ అండ్ రీజనింగ్, జనరల్ అవేర్‌నెస్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, ఇంగ్లీషు కాంప్రహెన్షన్ అంశాల నుంచి ఒక్కోదానిలో 50 ప్రశ్నలు అడుగుతారు. మొత్తం మార్కులు 200.
- సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అకౌంటెంట్లకు డిగ్రీ స్థాయిలో; జూనియర్ అసిస్టెంట్లు, స్టెనోగ్రాఫర్లకు ఇంటర్ స్థాయిలో ప్రశ్నలు ఇస్తారు.
- ఈ పరీక్షలో అర్హత పొందినవారిని స్కిల్ టెస్టుకు అనుమతిస్తారు.

ముఖ్య సమాచారం

- వయసు: దరఖాస్తు నాటికి 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి.
- దరఖాస్తు ఫీజు: రూ.1500 (ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, మహిళలకు రూ.750)
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 31
- ఎంట్రెన్స్ టెస్టు: ఆగస్టు 31
- ఎన్‌బీఈ స్కిల్ టెస్టు: సెప్టెంబరు 20
- వెబ్‌సైట్: www.natboard.edu.in

- **సీనియర్ అసిస్టెంట్లు:** ఖాళీలు 18. గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
- **జూనియర్ అసిస్టెంట్లు:** ఖాళీలు 57. ఇంటర్మీడియెట్ లేదా తత్సమాన పరీక్ష పాసై ఉండాలి. కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరి. విండోస్, నెట్‌వర్క్ ఆపరేటింగ్ సిస్టమ్స్, లాన్ ఆర్కిటెక్చర్ వంటి బేసిక్ సాఫ్ట్‌వేర్ అంశాల్లో ప్రావీణ్యం ఉండాలి.
- **జూనియర్ అకౌంటెంట్లు:** ఖాళీలు 7. మేథ్స్, స్టాటిస్టిక్స్, కామర్స్ విభాగాలకు సంబంధించి ఏదైనా డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. కంప్యూటర్ బేస్డ్ అకౌంటింగ్‌లో కనీసం మూడేళ్ల అనుభవం అవసరం.
- **స్టెనోగ్రాఫర్లు:** ఖాళీలు 8. ఇంటర్ లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణతతోపాటు షార్ట్ హ్యాండ్, టైపింగ్ పరిజ్ఞానం ఉండాలి. నిమిషానికి 80/30 పదాల వేగం సహా కంప్యూటర్ మీద పనిచేయగల సామర్థ్యం అవసరం. స్టెనోగా కనీసం రెండేళ్ల అనుభవం తప్పనిసరి.

దిక్సూచి

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజ్‌లో

మేనేజ్‌మెంట్ కోర్సులు



మేనేజ్‌మెంట్ సైన్సెస్‌లో పరిశోధన, అభివృద్ధే ప్రధాన లక్ష్యంగా ఏర్పాటైన సంస్థ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజ్ (ఐపిఇ). హైదరాబాద్‌లో మేనేజ్‌మెంట్ కోర్సులను అందిస్తున్న అత్యున్నత స్థాయి బిజినెస్ స్కూల్‌గా పేరొందింది. ఐపిఇ అందించే కోర్సులకు ఏఐసిటిఇ ఆమోదం ఉంది. అదేవిధంగా అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ యూనివర్సిటీస్(ఏఐయు), నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడిటేషన్ గుర్తింపు కూడా కోర్సులకు ఉంది. 2020-22 విద్యా సంవత్సరానికి గానూ ఐపిఇ వివిధ కోర్సుల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. దరఖాస్తుకు చివరి తేదీ జూలై 31 వరకు పొడిగించింది. అదే విధంగా మ్యాట్ జూన్/జూలైలో సాధించిన స్కోర్‌కూ తాజాగా ఆమోదం తెలిపింది.

ఉస్మానియా యూనివర్సిటీకి అనుబంధంగా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజ్(ఐపిఇ)ని నాన్ ప్రాఫిట్ ఎడ్యుకేషన్ సొసైటీగా 1964లో స్థాపించారు. మేనేజ్‌మెంట్ విద్య, శిక్షణ, పరిశోధన ఈ సంస్థ ప్రధాన లక్ష్యాలు. అటు పబ్లిక్ సెక్టార్, ఇటు ప్రైవేట్ కంపెనీలకు అవసరమైన నైపుణ్యం కలిగిన మానవ వనరులను ఈ సంస్థ అందిస్తోంది. ప్రస్తుతం ఐపిఇ రెండేళ్ల పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులతో పాటు డాక్టోరల్ కోర్సులను నిర్వహిస్తోంది. ప్రస్తుతం కింద పేర్కొన్న రెండేళ్ల కాలవ్యవధి గల వివిధ పీజీ కోర్సుల్లో ప్రవేశానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.

సమాచారం

- **ఆఖరు తేదీ:** జూలై 31
- **టోల్‌ఫ్రీ నెంబరు:** 1800-120-4473
- **ఈమెయిల్:** admissions@ipeindia.org
- **వెబ్‌సైట్:** https://www.ipeindia.org/

కోర్సులు

- పిజిడిఎం - జనరల్
- పిజిడిఎం- బ్యాంకింగ్ ఇన్సూరెన్స్ అండ్ ఫైనాన్షియల్ సర్వీస్
- పిజిడిఎం- ఇంటర్నేషనల్ బిజినెస్
- పిజిడిఎం - మార్కెటింగ్ మేనేజ్‌మెంట్
- పిజిడిఎం - హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్
- ఎగ్జిక్యూటివ్ పిజిడిఎం

దరఖాస్తుకు తాజా గడువు జూలై 31

అర్హత

కనీసం 50 శాతం మార్కులతో ఏదైనా బ్యాచిలర్స్ డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. క్యాట్, గ్జాట్, జిమ్యాట్, మ్యాట్, ఎటిఎంఏలలో ఏదో ఒక దాని స్కోరు తప్పనిసరిగా ఉండాలి. అయితే టాప్ స్కోరు ఉన్నవారికి రెండు లక్షల రూపాయల వరకు మెరిట్ స్కాలర్‌షిప్ కూడా లభిస్తుంది.

ఆధునిక మౌలిక వసతులు

హైదరాబాద్ శివారులోని శామీర్‌పేట్‌లో ఉన్న ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్‌లో అన్ని రకాల ఆధునిక మౌలిక వసతులు ఉన్నాయి. తరగతి గదులు, హాస్టళ్లు సెంట్రలైజ్డ్ ఏసీ సౌకర్యం ఉన్నాయి. ఒక రకంగా చెప్పాలంటే ఈ సంస్థకు మెయిన్ అసెట్ హాస్టల్ బిల్డింగులే. ఇవి మూడు నక్షత్రాల హోటళ్లను తలపించేవిగా ఉంటాయి. సంస్థలో విద్యతో పాటు క్రీడలకు సముచిత ప్రాధాన్యం కల్పిస్తున్నారు. బాస్కెట్ బాల్ కోర్టు, రెండు క్రికెట్ నెట్స్, ఫుట్‌బాల్ గ్రౌండ్, రెండు అవుట్ డోర్ షటిల్ కోర్టులు ఉండటం ఇందుకు నిదర్శనం.

అనుభవజ్ఞులైన ఫ్యాకల్టీ

ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా కరికులమ్‌ను సంస్థ అనుసరిస్తుంది. ఇండస్ట్రీలో సుధీర్ఘ అనుభవమున్న వ్యక్తులు ఫ్యాకల్టీగా ఉండటం ఇక్కడి ప్రత్యేకత. ప్రొఫెసర్లందరూ విద్యార్థులతో స్నేహపూర్వకంగా మెలుగుతారు. ముఖ్యంగా పది మంది విద్యార్థులకు ఒక మెంటార్‌ను కేటాయిస్తారు.

ప్లేస్‌మెంట్స్

ఏటా ఐపిఇ సుమారు 90 శాతం ప్లేస్‌మెంట్స్‌ని సాధిస్తోంది. డెలాయిట్, ఐసిఐసి వంటి సంస్థలు ఎక్కువ శాతం ఐపిఇ విద్యార్థులనే రిక్రూట్ చేసుకుంటున్నాయి. టాక్సేషన్ రిస్క్ మేనేజ్‌మెంట్ అండ్ బ్రాండ్ ప్రొటెక్షన్, ఎంగేజ్‌మెంట్ కంట్రోలర్స్ అండ్ నాలెడ్జ్ మేనేజ్‌మెంట్ విభాగాల్లోని అభ్యర్థులను నూటికి నూరు శాతం డెలాయిట్ రిక్రూట్ చేసుకుంటుండటం గమనార్హం.

పోస్టల్‌లో డ్రైవర్ పోస్టులు

ఇండియన్ పోస్టల్ శాఖకు చెందిన హైదరాబాద్(కోఠి)లోని మెయిల్ మోటార్ సర్వీస్ డ్రైవర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. మొత్తం అయిదు ఖాళీలు ఉన్నాయి. ఇందులో జనరల్ అభ్యర్థులకు రెండు, ఓబీసీలకు ఒకటి, ఈడబ్ల్యూఎస్‌లకు రెండు పోస్టులు కేటాయించారు. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.19,900 వేతనంగా చెల్లిస్తారు. ప్రొబేషన్ పీరియడ్ రెండేళ్లు ఉంటుంది. పదో తరగతి ఉత్తీర్ణత, లైట్ అండ్ హెవీ మోటర్ లైసెన్స్‌తో పాటు మూడేళ్ల అనుభవం, మోటర్ మెకానిజంలో కనీస పరిజ్ఞానం ఉన్న అభ్యర్థులు దరఖాస్తుకు అర్హులు. ఎంపిక ప్రక్రియ మూడు అంచెలుగా ఉంటుంది. అర్హత, ఆసక్తిగలవారు ఆగస్టు 18లోపు ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తుకు సంబంధిత సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలను జత చేసి స్పీడ్/రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా పంపాలి.

చిరునామా: The Manager, Mail Motor Service, Koti, Hyderabad- 500 095.

BULLETIN BOARD

Business management programme

Applications are invited for Kingston University's Business Management programme. Apply by July 27. For more details, log on to www.isbf.edu.in/kingston/# Admission-Process.



Executive programme

WileyNXT in collaboration with IIM Lucknow is offering an executive programme in Data Driven Product Management. For more information, log on to www.wileynxt.com.

Agami prize

Applications are invited from those in the field of law and justice for Agami Prize. Apply by July 31. For more information, log on to www.agami.in/prize.

Certificate course

JK Lakshmipat University, Jaipur is offering online modular certificate courses for MBA, Design and Engineering students. For more information, log on to www.jklu.edu.in /course.

Entrepreneurship programme

TCS iON is offering Youth Employability and Entrepreneurship Programme for students undertaking vocational courses. For more information and to register, log on to https://learning.tcsionhub.in/courses/yeep/



విజయనగరం గిరిజన యూనివర్సిటీ

దరఖాస్తు గడువు పొడిగింపు

విజయనగరం జిల్లా కొత్తవలసలోని సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అడ్మిషన్ దరఖాస్తు గడువును పొడిగించింది. అభ్యర్థులు ఆగస్టు 15వ తేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చని యూనివర్సిటీ స్పెషల్ ఆఫీసర్ ప్రొఫెసర్ లజపతిరాయ్ తెలిపారు. గిరిజన విద్యార్థులతోపాటు ఇతర సామాజిక వర్గాలకు చెందిన అభ్యర్థులు కూడా అన్ని కోర్సులకు దరఖాస్తు చేసుకోవచ్చు.

- అయిదేళ్ల ఇంటెగ్రేటెడ్ కోర్సులు (బీబీఏ, బీఎస్సీ), రెండేళ్ల పీజీ (ఎంఎస్సీ) కోర్సులను ఈ సంస్థ అందిస్తోంది. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులైన విద్యార్థులు ఇంటెగ్రేటెడ్ కోర్సులకు, డిగ్రీ పాసైనవారు పీజీ కోర్సులకు దరఖాస్తు చేసుకోవచ్చు.
- ప్రవేశ పరీక్ష ద్వారా ఆయా కోర్సుల్లో అడ్మిషన్ కల్పిస్తారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు కూడా ఆగస్టు 2020 చివరి వారంలో నిర్వహించనున్న ప్రవేశ పరీక్షకు సిద్ధంగా ఉండాలని ప్రొఫెసర్ లజపతిరాయ్ సూచించారు. పరీక్ష తేదీ, సమయం, సెంటర్ వివరాలను త్వరలో వెల్లడిస్తారు.

అందిస్తోన్న కోర్సులు:

- ఎంఎస్సీ కెమిస్ట్రీ (మెడిసినల్ కెమిస్ట్రీ)
- మాస్టర్ ఆఫ్ సోషల్ వర్క్
- మాస్టర్ ఆఫ్ జర్నలిజం & మాస్ కమ్యూనికేషన్
- ఇంటెగ్రేటెడ్ బీఎస్సీ + ఎంఎస్సీ (మెడిసినల్ కెమిస్ట్రీ)
- ఇంటెగ్రేటెడ్ బీబీఏ (టూరిజం) + ఎంబీఏ (టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్)
- పీజీ డిప్లొమా ఇన్ ట్రావెల్, టూరిజం అండ్ హాస్పిటాలిటీ మేనేజ్‌మెంట్
- బీఎస్సీ + ఎంఎస్సీ జియాలజీ
- వెబ్‌సైట్: www.ctuap.in



- ప్రొఫెసర్ హెచ్. లజపతిరాయ్,
స్పెషల్ ఆఫీసర్, సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్

దిక్సూచి

ఎన్‌టీపీసీలో 275 పోస్టులు



ముఖ్య సమాచారం

- దరఖాస్తు ఫీజు: రూ.300 (ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు, మాజీ సైనికులు, మహిళలకు ఫీజు మినహాయింపు వర్తిస్తుంది.)
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 31
- వెబ్‌సైట్: www.ntpccareers.net

నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్‌టీపీసీ) షిఫ్ట్ ఆపరేషన్ కోసం ప్రొఫెషనల్స్ నియామకానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. మొత్తం 275 ఖాళీలను ప్రకటించింది. వీటిలో ఇంజనీరు ఉద్యోగాలు 250; అసిస్టెంటు కెమిస్టులు 25. పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా అభ్యర్థులను నియమిస్తారు.

వయసు, అనుభవం, వేతనం

- జనరల్ అభ్యర్థులకు 30 ఏళ్లు మించకూడదు. ఎస్సీ, ఎస్టీలకు అయిదేళ్లు; ఓబీసీలకు మూడేళ్లు; దివ్యాంగులకు పదేళ్ల సడలింపు వర్తిస్తుంది.
- అన్ని ఉద్యోగాలకు ఎగ్జిక్యూటివ్ లేదా సూపర్‌వైజర్ హోదాలో కనీసం మూడేళ్ల అనుభవం ఉండాలి. ఇందులో శిక్షణాకాలాన్ని మినహాయిస్తారు. పవర్ ప్లాంటులో పనిచేసినవారికి ప్రాధాన్యం ఉంటుంది.
- ఇంజనీరు పోస్టులకు ఆపరేషన్, మెయింటెనెన్స్, ఎరెక్షన్, కన్‌స్ట్రక్షన్, ఇంజనీరింగ్ విభాగాల్లో పనిచేసి ఉండాలి.
- అసిస్టెంటు కెమిస్టులకు వాటర్ ట్రీట్‌మెంటు, ప్లాంట్ ప్రాసెస్ అండ్ వాటర్ అనాలిసిస్, బాయిలర్ వాటర్ కెమిస్ట్రీ, కూలింగ్ వాటర్ ట్రీట్‌మెంట్, బల్క్ కెమికల్ అనాలిసిస్, ఆయిల్ అనాలిసిస్, ఎన్విరాన్‌మెంటల్ పారామీటర్ టెస్టింగ్ అంశాల్లో పరిజ్ఞానం అవసరం.
- ఇంజనీర్లకు రూ.50,000; అసిస్టెంటు కెమిస్టులకు రూ.40,000తో పేస్కేలు ప్రారంభమవుతుంది.
- **ఎంపిక వివరాలు:** ఇంటర్వ్యూ ద్వారానే అభ్యర్థులను ఎంపిక చేస్తారు. అధిక సంఖ్యలో దరఖాస్తులు వచ్చిన పక్షంలో ఆన్‌లైన్ స్క్రీనింగ్ టెస్టు లేదా సెలెక్షన్ టెస్టు నిర్వహించే అవకాశం ఉంది. ఈ సందర్భంలో సెలెక్షన్ టెస్టుకు 85 శాతం, ఇంటర్వ్యూకి 15 శాతం వెయిటేజీ ఇస్తారు.

ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్



ఈ విభాగంలో 75 ఖాళీలు ఉన్నాయి. ఎలక్ట్రికల్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్, ఇన్‌స్ట్రుమెంటేషన్ అండ్ కంట్రోల్, పవర్ సిస్టమ్స్ అండ్ హైఓల్టేజ్, పవర్ ఎలక్ట్రానిక్స్, పవర్ ఇంజనీరింగ్‌కు సంబంధించి డిగ్రీ ఉండాలి.

మెకానికల్ ఇంజనీరింగ్



ఇందులో అధికంగా 115 ఖాళీలు ఉన్నాయి. మెకానికల్, ప్రొడక్షన్, ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్, ప్రొడక్షన్ అండ్ ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్, థర్మల్, మెకానికల్ అండ్ ఆటోమేషన్, పవర్ ఇంజనీరింగ్‌కు సంబంధించిన డిగ్రీ ఆవసరం.

ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్



ఈ విభాగంలో 30 ఖాళీలు ఉన్నాయి. ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ టెలీకమ్యూనికేషన్, ఎలక్ట్రానిక్స్ అండ్ పవర్, పవర్ ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్‌లో ఇంజనీరింగ్ డిగ్రీ ఉండాలి.

ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్



ఇందులో 30 ఖాళీలు ఉన్నాయి. ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్, ఇన్‌స్ట్రుమెంటేషన్ అండ్ కంట్రోల్, ఎలక్ట్రానిక్స్ ఇన్‌స్ట్రుమెంటేషన్ అండ్ కంట్రోల్ విభాగాల్లో ఏదైనా ఒక దానిలో ఇంజనీరింగ్ డిగ్రీ ఉండాలి.


అసిస్టెంటు కెమిస్టులు



ఇవి 25 పోస్టులు ఉన్నాయి. గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి కెమిస్ట్రీలో ఎంఎస్సీ ఉత్తీర్ణులై ఉండాలి. కనీసం 60 శాతం మార్కులు తప్పనిసరి.

ఇంటర్ తరవాత

విభిన్న కెరీర్లు దిక్సూచి



కొన్ని చదువులు ఉద్యోగానికి ఉపకరిస్తాయి. మరి కొన్ని సొంతంగా ఏదైనా తలపెట్టేందుకు తోడ్పడతాయి. ఇంకొన్ని జ్ఞానాన్ని మాత్రమే అందిస్తాయి. చాలా కొద్ది చదువులు భిన్నంగా అనిపిస్తాయి. ముందనుకున్న మూడింటి సమాహారంగానూ ఉంటాయి. పైపెచ్చు కొన్ని హాబీగానూ ఉపయోగపడతాయి. అలాంటి వాటిని ఇప్పుడు చూద్దాం.

ఆర్ట్ రిలేటెడ్ ఆప్షన్స్‌లో ఫైన్ ఆర్ట్స్/అప్లయిడ్ ఆర్ట్స్



దేశంలోని చాలా యూనివర్సిటీలు ఆర్ట్స్ కోర్సులు అందిస్తున్నాయి. ఇందులో ఫైన్ ఆర్ట్స్, ఇలస్ట్రేషన్, ఫైపోగ్రఫీ, ఫొటోగ్రఫీ, ఇంటీరియర్ డెకరేషన్స్, అప్లయిడ్ ఆర్ట్స్, ఆర్ట్స్ హిస్టరీ, ప్లానింగ్, స్కల్ప్చర్, పెయింటింగ్, క్రియేటివ్ పెయింటింగ్, స్టోన్/ఉడ్/సిరామిక్/మెటల్/మాన్యుమెంటల్ స్కల్ప్చర్ ప్రధానమైనవి. ఇంటర్ పూర్తిచేసినవారు బ్యాచిలర్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్‌లో చేరవచ్చు. కొన్ని సంస్థలు టెన్త్ పాసైన వారిని కూడా చేర్చుకుంటున్నాయి. మన రాష్ట్రంలో జెఎన్ఎఎఫ్ఎయు నాలుగేళ్ల బిఎఫ్ఎని అందిస్తోంది. ఇందులో అప్లయిడ్ ఆర్ట్స్, పెయింటింగ్, ఫొటోగ్రఫీ, స్కల్ప్చర్ స్పెషలైజేషన్లు ఉన్నాయి. కనీస అర్హత ఇంటర్. హైదరాబాద్‌లోని శ్రీ వేంకటేశ్వర ఫైన్ ఆర్ట్స్ కాలేజీ కూడా పలు కోర్సులను అందిస్తోంది. ముంబై యూనివర్సిటీకి చెందిన జెజె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అప్లయిడ్ ఆర్ట్స్, ఎంఎస్ యూనివర్సిటీకి చెందిన ఫ్యాకల్టీ ఆఫ్ ఫైన్‌ఆర్ట్స్, ఢిల్లీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్, జామియా మిలియా ఇస్లామియా, అలహాబాద్ యూనివర్సిటీ, పాట్నా వర్సిటీ, కేరళ వర్సిటీకి చెందిన రాజా రవివర్మ కాలేజ్ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్, గోవా కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్‌లో కూడా ఫైన్ ఆర్ట్స్ కోర్సులు ఉన్నాయి.

డిజాస్టర్ మేనేజ్‌మెంట్

డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అనేది ఇటీవల కాలంలో వెలుగులోకి వచ్చిన కొత్త రంగం. ప్రకృతి వైపరీత్యాలు కావచ్చు, మానవ తప్పిదాలు కావచ్చు, వైపరీత్యాలతో జరిగే నష్టాలను తగ్గించడం ఈ రంగం ప్రధాన ఉద్దేశం. భూకంపాలు, సునామీలు, కొండచరియలు విరిగిపడటం, వరదలు, పెనుగాలుల బీభత్సం, అగ్నిపర్వతాలు బద్దలై, లావా పొంగి ప్రవహించడం, పారిశ్రామిక వైపరీత్యాలు, తీవ్రవాదుల దాడులు మొదలైనవన్నీ ఇందులోకే వస్తాయి. డిజాస్టర్ మేనేజ్‌మెంట్ కోర్సులు చేసినవారికి ఎక్కువగా ప్రభుత్వ రంగంలోనూ, స్వచ్ఛంద సంస్థల్లోనూ ఉపాధి అవకాశాలు ఉంటాయి. న్యూఢిల్లీలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్, ఇగ్నో, నాగపూర్‌లోని నేషనల్ సివిల్ డిఫెన్స్ కాలేజీ, చెన్నైలోని వెల్లూరు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సహా మరికొన్ని డిజాస్టర్ మేనేజ్‌మెంట్ కోర్సును అందిసున్నాయి.



లా(న్యాయ శాస్త్రం)

భారత దేశంలో న్యాయవాద వృత్తి పాపులర్. తరతరాలుగా ఈ వృత్తిలో ఉన్నవారు కూడా ఉన్నారు. ఇంటర్ తరవాత ఆయిదేళ్ళ బిఎ, ఎల్ఎల్‌బి లేదంటే డిగ్రీ తరవాత మూడు సంవత్సరాల ఎల్ఎల్‌బీ కోర్సు పూర్తిచేయవచ్చు. మెడిసిన్‌కు ఎయిమ్స్, ఇంజనీరింగ్‌కు ఐఐటీ మాదిరిగానే న్యాయ విద్యకు కూడా జాతీయ స్థాయిలో న్యాయ విద్యాలయాలు ఉన్నాయి. 'క్లాట్' ద్వారా వీటిలో అడ్మిషన్ జరుగుతుంది. బెంగళూరులోని లా స్కూల్, హైదరాబాద్‌లోని నల్సార్ వంటి 22 సంస్థల్లో ఈ ఎంట్రెన్స్ ఆధారంగానే అడ్మిషన్స్ లభిస్తాయి. ఈ జాతీయ న్యాయ విద్యాలయాల నుంచి ఉత్తీర్ణులైనవారిని అంతర్జాతీయ లా సంస్థలు లక్షల రూపాయల జీతంతో నియమించుకుంటున్నాయి. వీటితో పాటు మన రాష్ట్రంలోని దాదాపు అన్ని ప్రధాన యూనివర్సిటీల్లో మూడు, ఐదు సంవత్సరాల లా కోర్సు ఉంది. లీగల్ సర్వీసులకు సంబంధించిన ఉద్యోగాలు చేయాలంటే లా డిగ్రీని పూర్తిచేసి ఉండాలి. న్యాయవాద రంగంలో కూడా పలు బ్రాంచ్‌లు ఉన్నాయి. క్రిమినల్ లా, కార్పొరేట్ లా, టాక్సేషన్ లా, కాన్‌స్టిట్యూషనల్ లా, అడ్మినిస్ట్రేటివ్ లా, లేబర్ లా, ఇండస్ట్రియల్ లా, ఇంటర్నేషనల్ లా తదితరాల్లో ఏదైనా ఎంచుకోవచ్చు.



సోషల్ వర్క్

సామాజిక శాస్త్రాల అధ్యయనంపై ఆసక్తి, సమాజ సేవ చేయాలనుకున్నవారు ఈ ఉద్యోగాలు చేయవచ్చు. ఇంటర్ తరవాత బిఎస్‌డబ్ల్యూ(బ్యాచిలర్ ఆఫ్ సోషల్‌వర్క్), తరవాత ఎంఎస్‌డబ్ల్యూ చేయవచ్చు. ఇక డిగ్రీ/పీజీలో ఆర్కియాలజీ/ఎకనామిక్స్/హిస్టరీ సబ్జెక్టులు చదువుకున్నవారు... ఎకనామిస్టులు, సైకాలజిస్టులు, స్పెషల్ ఎడ్యుకేటర్స్, స్పోర్ట్స్ అండ్ ఫిజికల్ ఎడ్యుకేటర్లు, లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్, లాంగ్వేజ్ బేస్డ్ కెరీర్, హిస్టారియన్స్, ఆర్కియాలజిస్టులు, ఆర్కిటెక్ట్‌లు, క్యూరేటరు, ఆంత్రోపాలజిస్టులుగా పనిచేయవచ్చు.

ఎడ్యుకేషన్

మన దేశంలో ఉపాధ్యాయులకు ఎప్పుడూ ఉన్నత స్థానం ఉంటూనే వస్తోంది. బోధనపట్ల ఆసక్తి ఉన్నవారు ఏదైనా సబ్జెక్టులతో ఇంటర్ తరవాత డైట్, డిగ్రీ తరవాత బీఎడ్, లేదా భాషా పండిట్ కోర్సులైన టీపీటీ, హెచ్‌పిటీ, యూపీటీ కోర్సులు చేసి ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో ఉపాధ్యాయులుగా స్థిరపడవచ్చు. తరవాత ఎడ్యుకేషన్ రంగంలో ప్రధానమైనవి ఫిజికల్ ఎడ్యుకేషన్, లైబ్రేరియన్. ఏదైనా సబ్జెక్టులతో ఇంటర్ చేసినవారు బ్యాచిలర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ లేదా సర్టిఫికెట్ ఇన్ లైబ్రరీ సైన్స్ కోర్సులో చేరవచ్చు. డిగ్రీ చేసినవారు ఎంపిఇడి, బిఎల్ఐఎస్‌సి చేయవచ్చు. ఇవే కాకుండా శారీరక, మానసిక వైకల్యంతో ఇబ్బంది పడుతున్న వ్యక్తులకు బోధించేందుకు తగు నైపుణ్యాలతో తర్ఫీదునిచ్చే జాతీయ స్థాయి సంస్థలూ ఉన్నాయి.

ఆర్మీ డెంటల్ కార్ప్స్‌లో

ఆఫీసర్ ఉద్యోగాలు

ఇండియన్ ఆర్మీ ఆధ్వర్యంలోని డెంటల్ కార్ప్స్ షార్ట్ సర్వీస్ కమిషన్డ్ ఆఫీసర్ల నియామకానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. పర్మనెంట్ కమిషన్ ప్రాతిపదికన నియామకాలు చేపడతారు. నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ (ఎన్‌బీఈ) నిర్వహించే 'నీట్ (ఎండీఎస్)' స్కోరు ఆధారంగా చేస్తారు. మహిళలు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.



దిక్సూచి

అర్హత వివరాలు

- డెంటల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి కనీసం 55 శాతం మార్కులతో బీడీఎస్ కోర్సు ఉత్తీర్ణులై ఉండాలి. ఎండీఎస్ పూర్తిచేసినవారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. మార్చి 31 నాటికి ఏడాది వ్యవధి గల రొటేటరీ ఇంటర్న్‌షిప్ పూర్తి కావాలి. స్టేట్ డెంటల్ కౌన్సిల్ లేదా డెంట్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాలో శాశ్వత గుర్తింపు పొంది ఉండాలి. డిసెంబరు 31 వరకు వ్యాలిడిటీ ఉన్న అభ్యర్థులు కూడా అర్హులే.
- అభ్యర్థులు నీట్ (ఎండీఎస్) - 2020 స్కోరు కార్డును విధిగా దరఖాస్తుకు జతచేయాలి.

పదోన్నతి అవకాశాలు..

ఏటా మార్చి 31 నాటికి రెండేళ్ల సర్వీసు పూర్తయినవారికి పర్మనెంట్ కమిషన్ ఆఫీసరుగా పదోన్నతి కల్పిస్తారు. ఆ ఏడాది డిసెంబరు 31 నాటికి బీడీఎస్ అభ్యర్థులకు 30 ఏళ్లు, ఎండీఎస్ అభ్యర్థులకు 35 ఏళ్లు మించకూడదు.

ఎంపిక

- మొత్తం 43 ఖాళీలున్నాయి. నీట్ (ఎండీఎస్) స్కోరు ద్వారా అభ్యర్థులను షార్ట్‌లిస్ట్ చేస్తారు. ఆర్మీ నిబంధనల ప్రకారం వీరికి సంబంధించిన ఒరిజినల్ సర్టిఫికెట్లను పరిశీలించి 1:10 నిష్పత్తిలో ఇంటర్వ్యూకి పిలుస్తారు. తరవాత మెడికల్ ఎగ్జామినేషన్ ఉంటుంది.
- ఎంపికైనవారికి లక్నోలోని ఏఎంసీ సెంటర్ అండ్ కాలేజ్‌లో 13 వారాల శిక్షణ ఇస్తారు. ఇది పూర్తయిన వెంటనే సివిలియన్ డెంటల్ సర్జన్ హోదాతో కెప్టెన్ ర్యాంక్ కల్పిస్తారు.
- దేశ విదేశాల్లో ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్ సర్వీసుల్లో అవసరం మేరకు పోస్టింగ్ ఇస్తారు.
- నిర్ణీత వేతనంతోపాటు మిలిటరీ సర్వీస్ వేతనం, హెచ్‌ఆర్‌ఏ, మెడికల్, ఇన్స్యూరెన్స్ సౌకర్యాలు సహా డ్రెస్, ట్రాన్స్‌పోర్టు, చిల్డ్రన్ ఎడ్యుకేషన్, పీజీ అలవెన్సులు ఇస్తారు.

ముఖ్య సమాచారం

- ప్రొబేషన్ వ్యవధి: ఏడాది
- దరఖాస్తు ఫీజు: రూ.200
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 30
- వెబ్‌సైట్: joinindianarmy.nic.in

పాండిచ్చేరి సెంట్రల్ యూనివర్సిటీలో పీజీ

పుదుచ్చేరిలోని పాండిచ్చేరి యూనివర్సిటీ (సెంట్రల్ యూనివర్సిటీ) పోస్ట్ గ్రాడ్యుయేషన్, పీహెచ్‌డీ తదితర ప్రోగ్రాములకు ప్రవేశ ప్రకటన విడుదల చేసింది. ఆన్‌లైన్ ఎంట్రెన్స్ టెస్టు ద్వారా ప్రవేశాలు కల్పిస్తారు. దివ్యాంగులు ఏ కోర్సునైనా ఉచితంగా అభ్యసించవచ్చు.



- **అర్హత వివరాలు:** పీజీ ప్రోగ్రాములకు సంబంధిత విభాగంలో డిగ్రీ, డాక్టోరల్ ప్రోగ్రాములకు సంబంధిత స్పెషలైజేషన్‌లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ఉండాలి.
- **స్కాలర్‌షిప్ సౌకర్యం:** ఫుల్‌టైం పీహెచ్‌డీ ప్రోగ్రామ్ చేసేవారికి నెలకు రూ.8000 సహా కంటిజెన్సీ గ్రాంట్ ఇస్తారు. పీజీ, ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్స్ సహా గాట్ - బీ స్కోరు ద్వారా ప్రవేశం పొందే అభ్యర్థులందరికీ డీబీటీ ఫెలోషిప్ ఇస్తారు. మెరిట్; మెరిట్ కం మీన్స్ స్కాలర్‌షిప్పులు పొందే వీలుంది.
- **పీజీ డిప్లామా స్పెషలైజేషన్లు:** గ్రీన్ ఎనర్జీ టెక్నాలజీ, క్రిమినాలజీ అండ్ ఫోరెన్సిక్ సైన్స్, ఇంటలెక్చ్యువల్ ప్రాపర్టీ రైట్స్
- **ఎంబీఏ స్పెషలైజేషన్లు:** బ్యాంకింగ్ టెక్నాలజీ, ఇన్స్యూరెన్స్ మేనేజ్‌మెంట్.
- **ఎంఏ స్పెషలైజేషన్లు:** ఆంత్రపాలజీ, ఎకనామిక్స్, ఇంగ్లీష్ అండ్ కాంప్రహెన్సివ్ లిటరేచర్, ఫ్రెంచ్, హిందీ, హిస్టరీ, హ్యూమన్ రైట్స్ అండ్ పాలసీ, మాస్ కమ్యూనికేషన్, ఫిలాసఫీ తదితరాలు.
- **ఎంఎస్సీ స్పెషలైజేషన్లు:** అప్లయిడ్ జియాలజీ, అప్లయిడ్ సైకాలజీ, బయో కెమిస్ట్రీ, మాలిక్యులర్ బయాలజీ తదితరాలు.
- **ఎంటెక్ స్పెషలైజేషన్లు:** కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, కంప్యూటేషనల్ బయాలజీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్ అండ్ మేనేజ్‌మెంట్, గ్రీన్ ఎనర్జీ టెక్నాలజీ, నానో సైన్స్ అండ్ టెక్నాలజీ, నెట్‌వర్క్ అండ్ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ.
- **అయిదేళ్ల ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్ స్పెషలైజేషన్లు:** అప్లయిడ్ జియాలజీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్, కంప్యూటర్ సైన్స్, మేథమెటిక్స్, స్టాటిస్టిక్స్, హిస్టరీ, పొలిటికల్ సైన్స్, సోషియాలజీ, సోషల్ అండ్ ఎకనామిక్ అడ్మినిస్ట్రేషన్ అండ్ లా.
- **ఇతర ప్రోగ్రాములు:** ఎంసీఏ, ఎంకాం, ఎంఈడీ, ఎంపీఈడీ, ఎంఎల్ఐడబ్ల్యు, ఎంపీఏ, ఎల్ఎల్ఎం, మాస్టర్స్ ఇన్ లైబ్రరీ సైన్స్.

ముఖ్య సమాచారం

- దరఖాస్తు ఫీజు: పీజీ కోర్సులకు రూ.600; ఎంబీఏ, పీహెచ్‌డీ కోర్సులకు రూ.1,000; విదేశీయులకు 100 యూఎస్ డాలర్లు
- ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 31
- ఆన్‌లైన్ ఎంట్రెన్స్ టెస్టు తేదీలు: ఆగస్టు 21, 22, 23
- వెబ్‌సైట్: www.pondiuni.edu.in

ఉద్యోగాలు

పీజీసీఐఎల్‌లో అప్రెంటీస్‌లు

పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (పీజీసీఐఎల్)- గ్రాడ్యుయేట్, డిప్లొమా అప్రెంటీసుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ఖాళీలు: **69**
- విభాగాలవారీ ఖాళీలు: గ్రాడ్యుయేట్ అప్రెంటీసులు(ఎలక్ట్రికల్ 16, సివిల్ 12, ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్ 6); డిప్లొమా అప్రెంటీసులు(ఎలక్ట్రికల్ 14, సివిల్ 7), ఎగ్జిక్యూటివ్‌లు(హ్యూమన్ రిసోర్స్) 5, అసిస్టెంట్లు(హెచ్‌ఆర్) 5, ఐటీఐ (ఎలక్ట్రికల్) 4
- అర్హత: విభాగాన్ని అనుసరించి ఎంబీఏ / బిఈ / బీటెక్ / డిప్లొమా / ఐటీఐ పూర్తి చేసి ఉండాలి.
- స్టయిపెండ్: ఎగ్జిక్యూటివ్‌లు, గ్రాడ్యుయేట్ అప్రెంటీసులకు రూ.15,000; అసిస్టెంట్లు, డిప్లొమా అప్రెంటీసులకు రూ.12,000; ఐటీఐ (ఎలక్ట్రికల్)కు రూ.11,000
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 10
- వెబ్‌సైట్: www.powergridindia.com

అప్రెంటీస్‌లు

ఇండియన్ రేర్ ఎర్త్స్ లిమిటెడ్ - ట్రేడ్, టెక్నీషియన్, గ్రాడ్యుయేట్ అప్రెంటీస్‌ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ఖాళీలు: **21**
- విభాగాలవారీ ఖాళీలు: ట్రేడ్ అప్రెంటీస్‌లు (ఫిట్టర్ 9, ఎలక్ట్రీషియన్ 2, మెకానిక్ 1, పాసా / కోపా 1, వెల్డర్ 4) గ్రాడ్యుయేట్ అప్రెంటీస్‌లు (మెకానికల్ 2, ఎలక్ట్రికల్ 1) టెక్నీషియన్ అప్రెంటీస్ (ఎలక్ట్రికల్ 1)
- అర్హత: సంబంధిత విభాగంలో ఐటీఐ/ డిప్లొమా / బిఈ పూర్తిచేసుండాలి.
- ఎంపిక: అకడమిక్ మెరిట్ ఆధారంగా
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 5
- వెబ్‌సైట్: www.irel.co.in

ఫెలోషిప్

ఆర్యభట్ట రీసెర్చ్ ఫెలోషిప్

ఆర్యభట్ట రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అబ్జర్వేషనల్ సైన్సెస్ (ఎరీస్) - పోస్ట్ డాక్టోరల్ ఫెలోషిప్‌నకు దరఖాస్తులు కోరుతోంది.

- విభాగాలు: ఆస్ట్రానమీ, ఆస్ట్రో ఫిజిక్స్, అట్మాస్ఫియరిక్ సైన్సెస్
- అర్హత: పై విభాగాల్లో పీహెచ్‌డీ పూర్తిచేసి ఉండాలి.
- ఫెలోషిప్ రివార్డు: నెలకు రూ.75,000 నగదు, రీసెర్చ్ గ్రాంట్ కింద ఏడాదికి రూ.5 లక్షలు, ట్రావెల్ గ్రాంట్ కింద రూ. 2 లక్షలు ఇస్తారు. నామ మాత్రపు ఫీజులతో వసతి సౌకర్యం కల్పిస్తారు.
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: జూలై 31
- వెబ్‌సైట్: www.aries.res.in



కరోనా నేపథ్యంలో అనేక రంగాల్లో ఉద్యోగాల సంక్షోభం ఏర్పడింది. అదే సమయంలో మరికొన్ని రంగాల్లో కొలువులకు ప్రపంచవ్యాప్తంగా డిమాండ్ పెరుగుతోంది. ముఖ్యంగా ఐటీ రంగంలో సైబర్ సెక్యూరిటీ నిపుణులకు విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. లాక్‌డౌన్‌తో ఆన్‌లైన్ కార్యకలాపాలు గతంలో ఎన్నడూ లేనంతగా పెరిగాయి. దీంతో సహజంగానే సంబంధిత నిపుణులకు డిమాండ్ పెరిగింది.

దిక్సూచి

కరోనా ప్రభావం..

సైబర్ నిపుణులకు గిరాకీ

కరోనా వల్ల ఐటీ రంగంలో చాలా విభాగాల్లో ఉద్యోగ నియామకాలు ఆగిపోయాయి. కానీ సైబర్ సెక్యూరిటీ విభాగంలో గత మూన్నెళ్లలోనే నియామకాలు రెట్టింపు అయ్యాయి. సమీప భవిష్యత్తులో వీరికి డిమాండ్ మరింత పెరగొచ్చని నిపుణుల అంచనా. వర్క్ ఫ్రమ్ హోమ్, ఆన్‌లైన్ లావాదేవీలు, డిజిటల్ క్లాసులు, జూమ్ సమావేశాలు.. ఇలా టెక్నాలజీ మీద ఆధారపడ టం అందరికీ తప్పనిసరి కావడంతో సైబర్ దాడులు, సాంకేతిక సమస్యలు కూడా పెరుగుతున్నాయి. అందుకే ఏడాదికి రూ.4 లక్షల నుంచి కోటి రూపాయల వరకు వేతనంతో సైబర్ సెక్యూరిటీ నిపుణులను నియమించుకుంటున్నారు. సైబర్ సెక్యూరిటీ విభాగంలో వివిధ రకాల ఉద్యోగాలు ఉంటాయి. అవి... సిస్టమ్స్ ఆడిటర్, సైబర్ సెక్యూరిటీ మేనేజర్, సెక్యూరిటీ ఆర్కిటెక్ట్, ఎథికల్ హ్యాకర్లు, చీఫ్ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ ఆఫీసర్లు.

సిస్టమ్స్ ఆడిటర్

ఫైర్‌వాల్స్, రౌటర్లు, స్విచెస్, వర్చువల్ ప్రైవేట్ నెట్‌వర్క్‌లను నిర్వహించడం ఈ నిపుణుల పని. సాంకేతిక సమస్యలను ముందుగానే పసిగట్టగలగాలి. కొవిడ్ నేపథ్యంలో 13 వేల మంది సిస్టమ్ ఆడిటర్ నిపుణుల కొరత ఏర్పడిందని జాబ్ పోర్టల్స్ అంచనా. సర్టిఫైడ్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ ఆడిటర్ అర్హత ఉన్నవారికి నియామకాల్లో ప్రాధాన్యం ఉంటుంది. వీరికి వేతనం ఏడాదికి రూ.4 - 8 లక్షల వరకు ఉంటుంది.

సైబర్ సెక్యూరిటీ మేనేజర్

కంపెనీల్లో ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ వ్యవహారాలను చూడటం వీరి బాధ్యత. సైబర్ సెక్యూరిటీ విధానాలను రూపొందించడం, ఆచరణలో పెట్టడంలో కీలకంగా ఉంటారు. సర్టిఫైడ్ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ మేనేజర్ అర్హత అవసరం. ప్రారంభ వేతనం ఏడాదికి రూ.12 లక్షల వరకు ఉంటుంది.

ఎథికల్ హ్యాకర్లు

సైబర్ సెక్యూరిటీ అంటే మొదట గుర్తొచ్చేది ఎథికల్ హ్యాకర్లే. కంపెనీ సైబర్ సెక్యూరిటీలో లోపాలను ఎత్తిచూపటం ప్రధాన బాధ్యత. కంపెనీల తమ సైబర్ వ్యవస్థ ఏమేరకు పటిష్టంగా ఉందో తెలుసుకోవడానికి వీరిని నియమించుకుంటారు. సర్టిఫైడ్ ఎథికల్ హ్యాకర్ అర్హత ఉండాలి. వేతనం అర్హత, అనుభవాన్ని బట్టి రూ.5 - 15 వరకు ఉంటుంది.





సెక్యూరిటీ ఆర్కిటెక్ట్

మేనేజర్ల కంటే ఆర్కిటెక్ట్‌ల కార్యకలాపాలు చాలా విస్తృతం. కంపెనీ మొత్తానికి సైబర్ సెక్యూరిటీ డిజైన్, ఇంజనీరింగ్, ఆచరణ, నిర్వహణ కార్యకలాపాలు చూడటం ఆర్కిటెక్ట్‌ల బాధ్యత. దేశంలో సుమారు 18 వేల ఖాళీలు ఉన్నట్టు జాబ్ పోర్టల్స్ అంచనా. సర్టిఫైడ్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ సెక్యూరిటీ ప్రొఫెషనల్ అర్హత ఉండాలి. వేతనం ఏడాదికి సుమారు రూ.17 లక్షల నుంచి మొదలవుతుంది. సర్టిఫికేషన్‌కు రూ.50 వేల వరకు ఖర్చవుతుంది.

దిక్సూచి

ఎస్‌బిఐలో 3850 సిబిఒ

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) 3850 సర్కిల్ బేస్డ్ ఆఫీసర్స్(సిబిఒ)కు నోటిఫికేషన్ విడుదల చేసింది. హైదరాబాద్ సర్కిల్(తెలంగాణ రాష్ట్రం)లో 550 పోస్టులు ఉన్నాయి. అర్హతలకు తోడు ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఆగస్టు 16లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.



ఎస్‌బిఐలో 3850 సర్కిల్ బేస్డ్ ఆఫీసర్స్ పోస్టులు ఉన్నాయి. మొత్తంగా చూసుకుంటే ఎస్సీ 573, ఎస్టీ 285, ఒబిసి 1035, ఇడబ్ల్యుఎస్ 383, జనరల్ 1574 పోస్టులు ఉన్నాయి. హైదరాబాద్ సర్కిల్ అంటే ప్రత్యేకించి తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ 82, ఎస్టీ 41, ఒబిసి 148, ఇడబ్ల్యుఎస్ 55, జనరల్ 224 పోస్టులు ఉన్నాయి. ఈ మొత్తంలో 22 పోస్టులను వికలాంగ అభ్యర్థులకు ప్రత్యేకించారు.

అర్హత

గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి డిగ్రీ ఉత్తీర్ణులు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులు. వయస్సు ఈ ఏడాది 1 నాటికి 30 సంవత్సరాలకు మించకూడదు. అంటే 1990 ఆగస్టు 2కి ముందు జన్మించి ఉండకూడదు. రిజర్వుడు వర్గాలకు నిబంధనల మేరకు సడలింపు ఉంటుంది. షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్ లేదా రీజినల్ రూరల్ బ్యాంక్‌లో కనీసం రెండేళ్ళ అనుభవం ఈ ఏడాది ఆగస్టు 1 నాటికి కలిగి ఉండాలి. ఎంపిక చేసుకున్న సర్కిల్‌ను అనుసరించి అక్కడి ప్రాంతీయ భాష తెలిసి ఉండాలి. టెన్త్, ఇంటర్ సర్టిఫికెట్ లేదంటే మార్కుల మెమోలో ఆ భాషలో సాధించిన మార్కులు పొందుపరిచి ఉండాలి.

ఎంపిక - వేతనం

- షార్ట్‌లిస్ట్ చేసిన అభ్యర్థులకు ఇంటర్వ్యూ ఉంటుంది. అయితే అవసరాన్నిబట్టి రాతపరీక్షనూ నిర్వహించవచ్చు. ఆ హక్కును ఎస్‌బిఐ ఉంచుకుంది. కనీస విద్యార్హత ఎంపికకు ప్రామాణికం కాబోదని కూడా స్పష్టం చేసింది.
- ఎంపికైన అభ్యర్థులకు రూ.27700 - రూ.42020 వేతన స్కేలును అమలుపరుస్తారు. డిఎ, హెచ్‌ఆర్ఎ, సిసిఎ వంటి ఇతర అలవెన్సులతో కలిపి జీతం చెల్లిస్తారు. అలాగే చేరిన మొదటి ఆరునెలల కాలాన్ని ప్రొబేషన్ పీరియడ్‌గా పరిగణిస్తారు.

దరఖాస్తు విధానం

అభ్యర్థులు ఆన్‌లైన్ విధానంలోనే దరఖాస్తు చేసుకోవాలి. ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ ఆగస్టు 16. ఈ ప్రక్రియలో భాగంగా సంబంధిత ధ్రువపత్రాలను అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. అభ్యర్థి ఫొటో, సంతకం స్పష్టంగా లేకుంటే దరఖాస్తును తిరస్కరిస్తారు.

సమాచారం

- **పరీక్ష ఫీజు:** రూ.750. ఎస్సీ, ఎస్టీ, వికలాంగ అభ్యర్థులను ఫీజు చెల్లింపు నుంచి మినహాయించారు.
- **వెబ్‌సైట్:** https://www.sbi.co.in https://bank.sbi/careers or https://www.sbi.co.in/careers

యూపీఎస్సీలో పోస్టులు

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీఎస్సీ) వివిధ ఖాళీల భర్తీకి ప్రకటన విడుదల చేసింది. మొత్తం పోస్టుల సంఖ్య 121. ఇందులో మెడికల్/రీసెర్చ్ ఆఫీసర్-36, అసిస్టెంట్ ఇంజనీర్-03, అసిస్టెంట్ ప్రొఫెసర్-60, సీనియర్ సైంటిఫిక్ ఆఫీసర్-21, ఆర్కిటెక్ట్-01 ఉన్నాయి. హోమియోపతి, మెటలర్జీ, జనరల్ మెడిసిన్, న్యూరో సర్జన్, బాలిస్టిక్స్, బయాలజీ, కెమిస్ట్రీ, డాక్యుమెంట్స్, ఫొటో, ఫిజిక్స్ విభాగాల్లో ఖాళీలు ఉన్నాయి. పోస్టును అనుసరించి సంబంధిత విభాగాల్లో డిగ్రీ, పీజీ, బీఈ/బీటెక్, ఎంబీబీఎస్/డీఎం/డీఎన్‌బీ ఉత్తీర్ణత, అనుభవం ఉన్న అభ్యర్థులు దరఖాస్తులకు అర్హులు. షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. అర్హత, ఆసక్తిఉన్నవారు ఆగస్టు 13లోపు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు.

వెబ్‌సైట్: https://www.upsc.gov.in/

కాలికట్ నిట్‌లో ఖాళీలు

కాలికట్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎన్ఐటి) ఒప్పంద ప్రాతిపదికన 125 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్, ఫార్మాస్యూటికల్ అసిస్టెంట్, ల్యాబ్ టెక్నీషియన్, ప్రాజెక్ట్ టెక్నికల్/ ప్రాజెక్ట్ ఆఫీస్/ కంప్యూటర్/ లైబ్రరీ అసిస్టెంట్లు తదితర పోస్టులు ఉన్నాయి. పోస్టును అనుసరించి సంబంధిత విభాగాల్లో ఇంటర్, ఐటీఐ, డిప్లొమా, బీటెక్/ బీఈ, మాస్టర్స్ డిగ్రీ, ఎంసీఏ, ఎంబీబీఎస్ ఉత్తీర్ణతతో పాటు అనుభవం ఉన్నవారు దరఖాస్తుకు అర్హులు. ఆసక్తిగలవారు ఆన్‌లైన్/ఆఫ్‌లైన్ విధానంలో ఆగస్టు 5లోపు దరఖాస్తు చేసుకోవచ్చు. హార్డ్ కాపీ స్వీకరణకు చివరి తేదీ ఆగస్టు 21.

చిరునామా: అసిస్టెంట్ రిజిస్ట్రార్ (ఎస్టాబ్లిష్‌మెంట్), ఎన్ఐటి కాలికట్, ఎన్ఐటి క్యాంపస్ పీఓ, కోజికోడ్ - 673601.

వెబ్‌సైట్: http://www.nitc.ac.in/



ఐఐఎస్ఇఆర్ కటాఫ్

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్(ఐఐఎస్ఇఆర్) బిఎస్/ బిఎస్-ఎమ్మెస్ కోర్సులో ప్రవేశానికి సంబంధించి మార్కుల కటాఫ్‌లో సవరణ చేసింది. జనరల్/ఒబిసి, ఒబిసి-ఎన్‌సిఎల్ అభ్యర్థులకు ఇంటర్‌లో 60 శాతం అగ్రిగేట్, ఎస్సీ, ఎస్టీ, వికలాంగ అభ్యర్థులకు 55 శాతం అగ్రిగేట్ మార్కులుగా సవరించింది. లేదంటే వెబ్‌సైట్‌లో ప్రకటించిన విధంగా సదరు రాష్ట్రాల బోర్డుల నుంచి మార్కులు సాధించి ఉండాలి. దరఖాస్తుకు గడువును ఆగస్టు 16 వరకు పెంచింది. ఐసర్ ఆప్టిట్యూడ్ టెస్ట్‌ను వాయిదా వేసింది. ఎస్‌సిబి/ కెవిపిఐ దరఖాస్తుల గడువును కూడా ఆగస్టు 16 వరకు పెంచారు.

వెబ్‌సైట్: https://www.iiser.admission.in

ఇన్‌స్పయిర్ ఫ్యాకల్టీ ఫెలోషిప్ స్కీమ్

ఇన్స్పయిర్ ఫ్యాకల్టీ ఫెలోషిప్ స్కీమ్ కోసం దరఖాస్తులు/నామినేషన్స్ కోసం ప్రకటన వెలువడింది. ఈ ఏడాది జనవరి 1 నాటికి 27-32 వయస్కులైన యువ రీసెర్చర్ల కోసం దీన్ని ఉద్దేశించారు. రిజర్వుడు వర్గాలకు నిబంధనల మేరకు సడలింపు ఉంటుంది. సెప్టెంబర్ 10లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి. నామినేషన్/అప్లికేషన్‌లో ఒక్క మోడ్‌ను మాత్రమే అభ్యర్థులు వినియోగించుకోవాలి.

వెబ్‌సైట్: https://www.online-inspire.gov.in

సాక్షి భవిత
సోమవారం నుంచి శుక్రవారం వరకు
కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన
ఈ- మెయిల్ sakshieducation@gmail.com
స్పర్ధయా వర్ధతే విద్య
బుధవారం
29-7-2020

యూకే వైపు చూపు

- యూఎస్‌లో ట్రంప్ ప్రభుత్వ ఆంక్షల నేపథ్యం
- విదేశీ విద్యార్థులకు ఆహ్వానం పలుకుతున్న బ్రిటన్
- వీసా, వర్క్ పర్మిట్ నిబంధనలు సరళతరం
- యూకే వైపు ఆసక్తి చూపుతున్న మన విద్యార్థులు

అమెరికాలో చదువు, ఉద్యోగం కోసం కలలు కనే భారతీయ యువతకు అక్కడి ప్రభుత్వ ఆంక్షలు, వీసా నిబంధనలు ఇబ్బందికరంగా పరిణమించాయి. మళ్లీ సానుకూల వాతావరణం నెలకొంటుందని భావిస్తున్నా.. అది ఎప్పటికి సాధ్యమవుతుందో కచ్చితంగా చెప్పలేని పరిస్థితి. మరోవైపు ప్రతిభ ఎక్కడున్నా తాము ప్రోత్సహిస్తామని..అలాంటి వారికి అవసరమైన సకల సౌకర్యాలు కల్పిస్తామంటున్న బ్రిటన్.. భారతీయ విద్యార్థుల్లో కొత్త ఆశలు కల్పిస్తోంది. 2010కంటే ముందు మన దేశ విద్యార్థులు ఉన్నత చదువుల కోసం యూకేనే ఎక్కువగా ఎంచుకునేవారు. ఇప్పుడు ఒకవైపు అమెరికాలో వీసా ఆంక్షలు.. మరోవైపు బ్రిటన్ సానుకూల విధానాలతో.. మళ్లీ బ్రిటన్ వైపు దృష్టిసారిస్తున్నారు. ఈ నేపథ్యంలో.. యూకేలో భారతీయ విద్యార్థులకు అవకాశాలపై ప్రత్యేక కథనం...



ప్రతిభావంతులకు ఆహ్వానం

యూరోపియన్ యూనియన్ నుంచి బయటకు వచ్చిన బ్రిటన్.. ప్రతిభావంతులైన విదేశీ విద్యార్థులను తమ దేశానికి రావాల్సిందిగా ఆహ్వానం పలుకుతోంది. ఇటీవల ఆ దేశ వాణిజ్య శాఖ మంత్రి ప్రపంచంలోని ప్రతిభావంతులైన వారికి బ్రిటన్ స్వాగతం పలుకుతుందని ప్రకటించారు. దేశాన్ని శాస్త్ర, సాంకేతిక, పరిశోధనా రంగాల్లో అగ్రగామిగా నిలిపేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇందుకు అనుగుణంగా వీసా, ఇమ్మిగ్రేషన్ నిబంధనలు సడలించనున్నట్లు చెప్పారు. తాజా నిబంధనల ప్రకారం-2021 నుంచి బ్రిటన్‌లో ఏ కోర్సులోనైనా పీహెచ్‌డీ పూర్తి చేసిన విదేశీ విద్యార్థులు మూడేళ్ల పాటు అక్కడే ఉండొచ్చు. అలాగే అండర్ గ్రాడ్యుయేషన్, పోస్టు గ్రాడ్యుయేషన్ పూర్తయ్యాక.. రెండేళ్లు అక్కడ ఉండేందుకు వెసులుబాటు కల్పించారు. ఇలాంటి సడలింపులు భారతీయ విద్యార్థులకు అనుకూలమని చెబుతున్నారు.

ఏడాదికే మాస్టర్స్

బ్రిటన్‌లో ఉన్నత విద్యకు సంబంధించి మరో ప్రత్యేకత... ఇక్కడ మాస్టర్స్ డిగ్రీని ఏడాది కాలంలోనే పూర్తి చేసే వెసులుబాటు ఉండటం! వివిధ సబ్జెక్టులను కలిపి ఓకే అధ్యయన కోర్సుగా చదువుకునే స్వేచ్ఛ కూడా ఉంటుంది. అంతర్జాతీయ విద్యార్థులు తమ కోర్సులు పూర్తి చేసేందుకు అవసరమైన ఇంగ్లిష్ భాషా నైపుణ్య శిక్షణ అందించే సంస్థలు ఉన్నాయి. ఇలాంటి వారికి అవసరమైన సలహాలు, సహాయం చేసేందుకు ఆయా వర్సిటీలు ప్రత్యేక బృందాలను అందుబాటులో ఉంచుతాయి. ఇక్కడి లండన్ వంటి నగరాలు 'స్టూడెంట్ ఫ్రెండ్లీ'గా గుర్తింపు పొందాయి. బ్రిటన్ యూనివర్సిటీల్లో చేరిన విద్యార్థులు.. ఓవైపు చదువుకుంటూనే పనిచేసుకునే అవకాశం ఉంది. పార్ట్‌టైమ్ ఉద్యోగం, అలాగే సెలవుల్లో ఇంటర్న్‌షిప్ సైతం చేసుకోవచ్చు.

పరిశోధనలు

యూకే పరిశోధనలకు పెద్దపీట వేస్తుంది. క్లినికల్ సైన్సెస్, హెల్త్ అండ్ మెడికల్ సైన్సెస్, సోషల్ సైన్సెస్, బిజినెస్ అండ్ హ్యూమానిటీస్ విభాగాల్లో పరిశోధనలకు ఈ దేశం అధిక ప్రాధాన్యం ఇస్తోంది. ఇక్కడున్న 150కిపైగా యూనివర్సిటీలు, కళాశాలు నిర్వహించిన పరిశోధనల నాణ్యతను తనిఖీ చేసే.. రీసెర్చ్ ఎక్సలెన్స్ ఫ్రేమ్‌వర్క్(ఆర్ఈఎఫ్).. 30 పరిశోధనలను 'ప్రపంచ ప్రముఖం'గాను, 46 పరిశోధనలు 'అంతర్జాతీయంగా అద్భుతమైనవి'గాను ప్రకటించింది.

ప్రఖ్యాత యూనివర్సిటీలు

ప్రపంచ స్థాయి ప్రమాణాలు పాటించే ఉత్తమ విశ్వవిద్యాలయాలకు బ్రిటన్ నెలవు. ఇక్కడి వర్సిటీల్లో చదువుకున్నవారికి అంతర్జాతీయంగా గుర్తింపు లభిస్తోంది. ఇక్కడున్న ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ, కేంబ్రిడ్జ్ వర్సిటీ, ఇంపీరియల్ కాలేజ్ ఆఫ్ లండన్, యూనివర్శిటీ కాలేజ్ లండన్, ద యూనివర్సిటీ ఆఫ్ ఎడిన్‌బర్గ్, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ పొలిటికల్ సైన్స్ (ఎల్ఎస్ఈ), ద యూనివర్సిటీ ఆఫ్ మాంచెస్టర్, కింగ్స్ కాలేజ్ లండన్, బ్రిస్టల్ యూనివర్సిటీ వంటి వాటికి అంతర్జాతీయంగా మంచి పేరుంది. ప్రపంచ యూనివర్సిటీల ర్యాంకింగ్స్‌లో టాప్-100లో 20 వరకూ యూకే వర్సిటీలు ఉండటం విశేషం.

వర్క్ పర్మిట్

» గతంలో యూకేలో ఉన్నత చదువుల కోసం వెళ్లిన విదేశీ విద్యార్థులు.. డిగ్రీలు పూర్తికాగానే స్వదేశానికి వెనుతిరగాల్సి వచ్చేది. ఐదేళ్ల క్రితం కొద్దిగా నిబంధనలు సడలించి.. పోస్ట్-స్టడీ వర్క్ వీసాలో పలు మార్పులు చేశారు. గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన తర్వాత ఆ దేశంలో కనీసం 20,800 పౌండ్ల (రూ.18.3 లక్షలు) వార్షిక వేతనంతో ఉద్యోగ ఆఫర్ పొందితే.. అలాంటి వారికి టైర్-2 వీసా మంజూరు చేస్తారు. రెండేళ్ల క్రితం ఈ నిబంధనను మరింత సడలించారు. యూకేలో గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన విదేశీ విద్యార్థులు ఆరు నెలల వరకు అక్కడే ఉండి.. ఉద్యోగం వెతుక్కునే వెసులుబాటు కల్పించారు.

» ఇటీవల తెచ్చిన కొత్త నిబంధన మేరకు 2021 జూన్, ఆ తర్వాత గ్రాడ్యుయేషన్ పూర్తి చేసే విదేశీ విద్యార్థులకు రెండేళ్ల వర్క్ పర్మిట్ వీసా ఇస్తారు. వీరు ఈ రెండేళ్లలో కనీసం 25,600 పౌండ్ల వార్షిక వేతనంతో ఉద్యోగం సాధిస్తే అక్కడే ఉండిపోవచ్చు. గ్రాడ్యుయేషన్ తర్వాత రెండేళ్ల వర్క్ పర్మిట్ కాలంలో ఏ ఉద్యోగమైనా చేసుకునే అవకాశం కూడా ఉంది. ఇటీవల ఆ దేశ వాణిజ్యశాఖ మంత్రి చెప్పినదాని ప్రకారం.. ఈ నిబంధనలు మరింత సరళతరం చేయనున్నారు. మరోవైపు కొత్త పాయింట్స్ బేస్డ్ ఇమ్మిగ్రేషన్ విధానాన్ని మెరుగుపరిచే ఆలోచనలో యూకే ఉంది.

స్కాలర్‌షిప్స్

బ్రిటన్‌లో చదువులకు చాలా ఖర్చవుతుందని భారతీయ విద్యార్థులు వెనుకంజ వేస్తుంటారు. అయితే ప్రతిభావంతులు పలు సంస్థల నుంచి ఆర్థిక సాయం పొందే వీలుంది. స్కాలర్‌షిప్స్‌కు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ముఖ్యంగా పోస్టు గ్రాడ్యుయేషన్, రీసెర్చ్ ప్రోగ్రామ్స్‌లో చేరే విద్యార్థులకు స్కాలర్‌షిప్స్ లభించే అవకాశం ఉంది.

ఉచిత వైద్యం

యూకే యూనివర్సిటీల్లో ఫుల్‌టైమ్ కోర్సుల్లో చేరిన భారతీయ విద్యార్థులు.. నేషనల్ హెల్త్ సర్వీస్(ఎన్‌హెచ్ఎస్) ద్వారా ఉచిత వైద్యం పొందవచ్చు. ఒకవేళ రీసెర్చ్ స్కాలర్స్ కుటుంబ సభ్యులు యూకేలో ఉంటే.. వారికి కూడా ఉచిత వైద్యం అందుతుంది. అలాగే అక్కడి యూనివర్సిటీలు, కళాశాలలు సైతం విదేశీ విద్యార్థుల కోసం ప్రత్యేక హెల్త్ పాలసీలను అమలు చేస్తున్నాయి.

ఎడ్యుకేషన్ న్యూస్

హ్యుమానిటీస్, సోషల్ సైన్సెస్ విద్యార్థులూ గేట్ రాయొచ్చు

- కొత్తగా రెండు పేపర్లు ప్రవేశ పెట్టిన ఐనం
- ఫైనల్ ఇయర్ విద్యార్థులూ అర్హులే
- పరీక్ష తేదీలు: 2021 ఫిబ్రవరి 5,6,7,12,13,14

గ్రాడ్యుయేట్ అప్టిట్యూడ్ టెస్ట్(గేట్)-2021లో పలు మార్పులు చేశారు. ఐఐటీల్లో పీజీ, పీహెచ్‌డీల్లో ప్రవేశాలతోపాటు ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉద్యోగాలు సొంతం చేసుకునేందుకు వీలు కల్పించే గేట్ పరీక్షకు.. ఇకపై హ్యుమానిటిస్ అండ్ సోషల్ సైన్సెస్ విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. గేట్ 2021లో కొత్తగా రెండు సబ్జెక్టు పేపర్లు..ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్‌లను ప్రవేశపెట్టారు. దాంతో గేట్‌లో మొత్తం సబ్జెక్టు పేపర్ల సంఖ్య 25 నుంచి 27కు పెరిగింది. గతంలో ఒక అభ్యర్థి ఒక పేపర్ మాత్రమే రాసేందుకు వీలుండేది. కాని ఇప్పుడు విద్యార్థుల్లో ఇంటర్‌డిసిప్లినరీ విద్యా విధానాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతో రెండు సబ్జెక్టు పేపర్లకు హాజరయ్యేందుకు అనుమతిచ్చారు. గతంలో గేట్‌కు దరఖాస్తు చేసుకునేందుకు కనీసం 10+2+4 పూర్తి చేయాల్సి వచ్చేది. ఇప్పుడు 10+2+3 విద్యార్థులు సైతం దరఖాస్తు చేసుకునేందుకు వీలు కల్పించారు. తద్వారా బీటెక్ ఫైనల్ ఇయర్ విద్యార్థులు కూడా గేట్ రాసేందుకు అర్హత లభిస్తుంది. ఐఐటీ బాంబే.. గేట్ 2021 నిర్వహణ సంస్థగా వ్యవహరించనుంది. త్వరలో గేట్ 2021 నోటిఫికేషన్ వెలువడనుంది. ఆగస్టు చివరి వారంలో దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశం ఉంది.

గేట్ 2021 మార్పులతో ప్రయోజనాలు:

- హ్యుమానిటీస్, సోషల్ సైన్సెస్ విద్యార్థులు సైతం గేట్ పరీక్షకు హాజరవడం ద్వారా ఐఐటీల్లో పీజీ, పీహెచ్‌డీ కోర్సుల్లో చేరే వీలు కలుగుతుంది.
- బీటెక్ మూడో సంవత్సరం విద్యార్థులు కూడా గేట్ 2021కు దరఖాస్తు చేసుకోవచ్చు.
- ప్రతి అభ్యర్థి రెండు పేపర్లకు హాజరయ్యేందుకు అవకాశం ఉంటుంది.
- గేట్ పరీక్ష 100 మార్కులకు జరుగుతుంది. ప్రతి పేపర్‌లో కామన్‌గా 15 మార్కులకు జనరల్ అప్టిట్యూడ్ ఉంటుంది.
- వెబ్‌సైట్: http://gate.iitd.ac.in/



అడ్మిషన్స్

పాండిచ్చేరి యూనివర్సిటీ ప్రవేశాలు

పుదుచ్చేరిలోని కేంద్రీయ విశ్వవిద్యాలయం.. పాండిచ్చేరి యూనివర్సిటీ(పీయూ).. 2020-21 విద్యాసంవత్సరానికి సంబంధించి వివిధ పీజీ, పీహెచ్‌డీ, పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది.

- కోర్సులు: ఎంఏ, ఎంఎస్సీ, ఎంఏ/ఎంఎస్సీ ఐదేళ్ల ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రాములు, ఎంటెక్, ఎంబీఏ, ఎంసీఏ, ఎంకామ్, ఎంఈడీ, ఎల్ఎల్ఎం, ఎంపీఏ, ఎంఎస్‌డబ్ల్యూ, ఎంలిబ్ఐఎస్, పీహెచ్‌డీ, పీజీ డిప్లొమా.
- అర్హత: ఆయా కోర్సును అనుసరించి సంబంధిత విభాగంలో యూజీ, పీజీ ఉత్తీర్ణత.
- ఎంపిక విధానం: రాత పరీక్ష/ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక ఉంటుంది
- రాత పరీక్ష: ఆగస్టు 21,22,23 తేదీల్లో రాత పరీక్ష జరుగుతుంది.
- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- దరఖాస్తులకు చివరి తేది: 31.07.2020
- వెబ్‌సైట్: http://www.pondiuni.edu.in/

ఆఫ్టర్ ఇంటర్

జేఈఈ మెయిన్‌కు హాజరవుతున్న ఎంపీసీ విద్యార్థుల సంఖ్య దాదాపు 12 లక్షలు. కానీ ఐఐటీల్లో మొత్తం సీట్ల సంఖ్య 13 వేల లోపే! బైపీసీ గ్రూప్ చదివి నీట్‌లో ర్యాంకు ఆధారంగా మన విద్యార్థులకు అందుబాటులో ఉండే ఎంబీబీఎస్ సీట్లు ఆరు వేల లోపే! ఈ గణాంకాలను పరిగణనలోకి తీసుకుంటే.. లక్ష్యం చేరుకుంటున్న ఎంపీసీ, బైపీసీ విద్యార్థుల సంఖ్య చాలా తక్కువేనని స్పష్టమవుతోంది. మరి మిగతా విద్యార్థుల భవిష్యత్తు ఏంటనే ఆందోళన సహజమే! ఇలాంటి వారికి సువర్ణావకాశంగా నిలుస్తోంది.. చార్టర్డ్ అకౌంటెన్సీ కోర్సు!



ఉజ్వల భవితకు మార్గం.. సీఏ!

సీఏ కోర్సులో పెరుగుతున్న ఎంపీసీ, బైపీసీ విద్యార్థులు

మూడు దశలు

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా(ఐసీఏఐ) సీఏ కోర్సును మొత్తం మూడు దశలుగా నిర్వహిస్తోంది. అవి.. ఫౌండేషన్ కోర్సు, ఇంటర్మీడియెట్, ఫైనల్.

ఫౌండేషన్ కోర్సు

- సీఏ కోర్సులోని మొదటి దశ ఫౌండేషన్ కోర్సు. ఇంటర్మీడియెట్‌లో ఏ గ్రూప్ చదివిన విద్యార్థులైనా ఈ ఫౌండేషన్ కోర్సుకు నమోదు చేసుకోవచ్చు. నమోదు చేసుకున్న తర్వాత నాలుగు నెలలకు ఫౌండేషన్ పరీక్షకు హాజరవ్వొచ్చు. సీఏ ఫౌండేషన్ పరీక్ష నాలుగు పేపర్లుగా.. ఒక్కో పేపర్‌కు వంద మార్కులు చొప్పున మొత్తం 400 మార్కులకు ఉంటుంది. వీటిలో పేపర్-1, పేపర్-2 పరీక్షలు డిస్క్రిప్టివ్ విధానంలో.. పేపర్-3, పేపర్-4 పరీక్షలు ఆబ్జెక్టివ్ విధానంలో జరుగుతాయి. విద్యార్థులు ప్రతి పేపర్(సబ్జెక్ట్)లో 40 శాతం మార్కులతో.. అన్ని పేపర్లలో కలిపి 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధిస్తే తదుపరి దశ ఇంటర్మీడియెట్‌కు అర్హత లభిస్తుంది. ప్రతి ఏటా రెండుసార్లు(మే, నవంబర్) సీఏ ఫౌండేషన్ పరీక్షను నిర్వహిస్తారు. నవంబర్‌లో పరీక్షకు హాజరవ్వాలనుకునే విద్యార్థులు జూన్ 30లోపు నమోదు చేసుకోవాలి. ఈ ఏడాది కరోనా కారణంగా నవంబర్ పరీక్షకు రిజిస్ట్రేషన్ గడువును ఆగస్టు 31 వరకు పొడిగించారు.

రెండో దశ.. ఇంటర్మీడియెట్

- సీఏ ఇంటర్మీడియెట్‌లో రెండు గ్రూపులుగా పరీక్ష ఉంటుంది. గ్రూప్-1లో నాలుగు పేపర్లు, గ్రూప్-2లో మరో నాలుగు పేపర్లు మొత్తం ఎనిమిది పేపర్లలో 800 మార్కులకు పరీక్ష జరుగుతుంది. ఒక్కో పేపర్‌లో 40 శాతం మార్కులు.. మొత్తం అన్ని పేపర్లలో కలిపి 50 శాతం మార్కులతో ఉత్తీర్ణత సాధించాలి. ఆ తర్వాత సీఏ కోర్సులోని చివరి దశ ఫైనల్‌కు అర్హత లభిస్తుంది. ఒకేసారి రెండు గ్రూపులు లేదా గ్రూప్-1, గ్రూప్-2లకు వేర్వేరుగా హాజరుకావొచ్చు. ఏటా రెండుసార్లు(మే, నవంబర్) సీఏ ఇంటర్మీడియెట్ పరీక్షలను నిర్వహిస్తారు.

ప్రాక్టికల్ ట్రైనింగ్ తప్పనిసరి

సీఏ ఇంటర్మీడియెట్‌లో రెండు గ్రూప్‌ల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు.. సీఏ కోర్సులోని చివరి దశ ఫైనల్‌కు నమోదు చేసుకోవాలంటే.. ఆర్టికల్‌షిప్‌గా పేర్కొనే ప్రాక్టికల్ ట్రైనింగ్‌ను పూర్తి చేసుకోవాలి. మొత్తం మూడేళ్ల వ్యవధిలో ప్రాక్టికల్ ట్రైనింగ్ ఉంటుంది. రెండున్నరేళ్ల ప్రాక్టికల్ ట్రైనింగ్ పూర్తి చేసుకుంటే.. సీఏ ఫైనల్ పరీక్షకు నమోదు చేసుకునే అవకాశం లభిస్తుంది.

ఫైనల్‌లో ఎలక్టివ్ పేపర్

సీఏ ఫైనల్ కూడా రెండు గ్రూప్‌లుగా(గ్రూప్-1, గ్రూప్-2) ఉంటుంది. ఒక్కో గ్రూప్‌లో నాలుగు సబ్జెక్టులు చొప్పున రెండు గ్రూప్‌లకు కలిపి ఎనిమిది పేపర్లలో పరీక్ష నిర్వహిస్తారు. ఒక్కో పేపర్‌కు వంద మార్కులు చొప్పున మొత్తం ఎనిమిది వందల మార్కులకు పరీక్షలు జరుగుతాయి. రెండు గ్రూప్‌ల పరీక్షల్లో ఒక్కో పేపర్‌లో 40 శాతం మార్కులతో మొత్తం ఎనిమిది పేపర్లలో కలిపి 50 శాతం మార్కులు సాధించాలి. సీఏ ఫైనల్ పేపర్లలో మరో ముఖ్యమైన అంశం.. గ్రూప్-2లోని ఆరో పేపర్‌ను ఎలక్టివ్ పేపర్‌గా నిర్ణయించారు. ఎలక్టివ్ పేపర్ విధానంలో అభ్యర్థులకు ఆరు సబ్జెక్ట్‌లు అందుబాటులో ఉంటాయి. విద్యార్థులు తమకు ఆసక్తి ఉన్న సబ్జెక్ట్‌ను ఎలక్టివ్ పేపర్‌గా ఎంచుకొని మెరుగైన మార్కులు పొందే వీలుంది. ఫైనల్ పరీక్షను ఏటా రెండుసార్లు (మే, నవంబర్ నెలల్లో) నిర్వహిస్తారు.

కెరీర్ అవకాశాలు

సీఏ మూడు దశలు పూర్తి చేసుకున్న అభ్యర్థులకు కార్పొరేట్ సంస్థల్లో చీఫ్ అకౌంటెంట్, ఫైనాన్స్ డైరెక్టర్, మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ, ఫైనాన్స్ కంట్రోలర్, ఆకౌంట్స్ ఎగ్జిక్యూటివ్, ప్లాంట్ అకౌంటెంట్స్, సిస్టమ్ ఇంప్లిమెంటార్స్, టెక్నో ఫంక్షనలిస్ట్ వంటి ఉద్యోగాలు లభిస్తాయి. ట్రస్టీ, అడ్మినిస్ట్రేటర్, వాల్యుయర్, మేనేజ్‌మెంట్ కన్సల్టెంట్, ట్యాక్స్ కన్సల్టెంట్‌లుగానూ కొలువులు సొంతం చేసుకోవచ్చు. అంతేకాకుండా స్వయం ఉపాధి మార్గంలో ప్రాక్టీసింగ్ సీఏగా రాణించొచ్చు.

ఏకాగ్రత, సంకల్పం

ఏకాగ్రత, సంకల్పం బలంగా ఉంటే సీఏ కోర్సులో విజయం సాధించడం సులువే. ఇంటర్‌లో ఎంపీసీ చదివి నిట్‌లో సీటు వచ్చినా..సీఏపై ఆసక్తితో మాస్టర్‌మైండ్స్‌లో చేరాను. కష్టపడి చదివి సీఏ ఫౌండేషన్‌లో 344 మార్కులతో జాతీయ స్థాయిలో రెండో ర్యాంకు సాధించాను. ఐసీఏఐ మెటీరియల్, ఇన్‌స్టిట్యూట్ మెటీరియల్‌ను ఆసాంతం చదివాను. కష్టమైన సబ్జెక్ట్‌ల విషయంలో ప్రాక్టీస్‌కు ప్రాధాన్యం ఇచ్చాను.

– కె. సాయి శ్రీకర్,
సీఏ ఫౌండేషన్ రెండో ర్యాంకు.

ఎంపీసీ, బైపీసీ విద్యార్థులు రాణించగలరు



ఎంపీసీ, బైపీసీ విద్యార్థులకు కష్టపడే తత్వం ఉంటుంది. ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్ట్‌లతో పోల్చితే సీఏలోని కామర్స్, ఎకనామిక్స్ వంటి సబ్జెక్ట్‌లు కొంత సులువుగానే ఉంటాయి. కాబట్టి ఎంపీసీ, బైపీసీ విద్యార్థులు సులభంగానే రాణించగలరు. ఇంజనీరింగ్, మెడిసిన్ ఫీజులతో పోల్చుకుంటే చాలా తక్కువ ఖర్చుతో సీఏ కోర్సును పూర్తి చేసుకోవచ్చు. సీఏ పూర్తి చేసుకున్న వారు కార్పొరేట్ సంస్థల్లో కొలువులతోపాటు బోధన వృత్తిలోనూ స్థిరపడే అవకాశముంది.

– ఎం.ఎస్.ఎస్.ప్రకాశ్, మాస్టర్‌మైండ్స్

ఉద్యోగాలు

ఎయిమ్స్, బీబీనగర్‌లో సీనియర్ రెసిడెంట్ పోస్టులు

జిప్‌మర్‌కు చెందిన బీబీనగర్(తెలంగాణ)లోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఎయిమ్స్).. ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- పోస్టుల వివరాలు: సీనియర్ రెసిడెంట్
- మొత్తం పోస్టుల సంఖ్య: 05
- విభాగాలు: బయోకెమిస్ట్రీ, పీడియాట్రిక్స్, ఫోరెన్సిక్ మెడిసిన్ అండ్ టాక్సికాలజీ, ఫార్మకాలజీ, అబ్‌స్టెట్రిక్స్ అండ్ గైనకాలజీ.
- అర్హత: సంబంధిత స్పెషలైజేషన్‌లో పోస్ట్‌గ్రాడ్యుయేట్ మెడికల్ డిగ్రీ (ఎండీ/ఎంఎస్/డీఎన్‌బీ) ఉత్తీర్ణత.
- వయసు: 45 ఏళ్లకు మించరాదు.
- ఎంపిక విధానం: షార్ట్‌లిస్టింగ్,ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- దరఖాస్తులకు చివరి తేది: 07.08.2020
- వెబ్‌సైట్: https://main.jipmer.edu.in/

ఎస్‌బీఐలో 3850 ఆఫీసర్ పోస్టులు

ప్రభుత్వ రంగ బ్యాంకు.. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ).. వివిధ రాష్ట్రాల్లో ఆఫీసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- పోస్టుల వివరాలు: ఎస్‌బీఐలో సర్కిల్ బేస్డ్ ఆఫీసర్లు
- మొత్తం పోస్టుల సంఖ్య: 3850
- రాష్ట్రాల వారీగా ఖాళీలు: గుజరాత్-750, కర్ణాటక-750, మధ్యప్రదేశ్-296, చత్తీస్‌గఢ్-104, తమిళనాడు -550, తెలంగాణ-550, రాజస్థాన్-300, మహారాష్ట్ర-517, గోవా -33.
- అర్హత: ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత ఉండాలి.
- వయసు: 01.08.2020 నాటికి 30 ఏళ్లకు మించకూడదు. రిజర్వేషన్ వర్గాలకు వయో సడలింపు వర్తిస్తుంది.
- అనుభవం: 01.08.2020 నాటికి ఏదైనా షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్ లేదా రీజనల్ రూరల్ బ్యాంక్‌లో ఆఫీసర్‌గా కనీసం రెండేళ్ల అనుభవం ఉండాలి.
- ఎంపిక విధానం: షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- దరఖాస్తులకు చివరి తేది: 16.08.2020
- వెబ్‌సైట్: www.bank.sbi/careers or www.sbi.co.in/careers

జీజీహెచ్,శ్రీకాకుళంలో పోస్టులు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అడ్మినిస్ట్రేటివ్ కంట్రోల్ ఆఫ్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్.. శ్రీకాకుళంలోని గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రి(జీజీహెచ్)లో ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- మొత్తం పోస్టుల సంఖ్య: 203
- పోస్టుల వివరాలు: స్టాఫ్ నర్స్-199, రేడియోగ్రాఫర్-02, వైల్డ్ సైకాలజిస్ట్-01, ఫార్మసిస్ట్-01.
- అర్హత: పోస్టును అనుసరించి ఇంటర్మీడియెట్, బీఎస్సీ నర్సింగ్/జీఎన్ఎం, బ్యాచిలర్ డిగ్రీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- దరఖాస్తులకు చివరి తేది: 10.08.2020
- వెబ్‌సైట్: https://srikakulam.ap.gov.in/


నిఫ్, శ్రీనగర్‌లో ఉద్యోగాలు

శ్రీనగర్(జమ్ముకాశ్మీర్)లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ(నిఫ్).. ఒప్పంద ప్రాతిపదికన ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- మొత్తం పోస్టుల సంఖ్య: 18
- పోస్టుల వివరాలు: స్టెనో గ్రేడ్, అసిస్టెంట్ అకౌంట్స్, అసిస్టెంట్ వార్డెన్, మిషన్ మెకానిక్, లైబ్రరీ, ల్యాబ్ అసిస్టెంట్, బస్ డ్రైవర్, ఎంటీఎస్.
- అర్హత: పోస్టును అనుసరించి పదో తరగతి, 10+2, ఐటీఐ, డిప్లొమా, గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- ఎంపిక విధానం: రాత పరీక్ష/స్కిల్ టెస్ట్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్/ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- దరఖాస్తులకు చివరి తేది: 04.08.2020
- వెబ్‌సైట్: https://nift.ac.in/srinagar/

గుంటూరులో వైద్య సిబ్బంది పోస్టులు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గుంటూరులోని గవర్నమెంట్ జనరల్, ఫీవర్ ఆసుపత్రులు, మంగళగిరిలోని జీజీహెచ్‌లో ఒప్పంద ప్రాతిపదికన వైద్య సిబ్బంది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.



- మొత్తం ఖాళీల సంఖ్య: 287
- పోస్టుల వివరాలు: స్టాఫ్ నర్స్-250, ఫార్మసిస్ట్-05, డార్క్ రూం, థియేటర్ అసిస్టెంట్-10, రిసెప్షనిస్ట్-03, ఎంఎన్ఎం-11, ఎఫ్ఎన్‌వో-05, ల్యాబ్‌టెక్నీషియన్-03.
- అర్హత: పోస్టును అనుసరించి పదో తరగతి, ఇంటర్మీడియెట్, బీఎస్సీ నర్సింగ్/జీఎన్ఎం, డిప్లొమా, బీఎస్సీ డిగ్రీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి. ఎంపిక విధానం: మెరిట్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- దరఖాస్తులకు చివరి తేది: 16.08.2020
- వెబ్‌సైట్: https://guntur.ap.gov.in/

సాక్షి భవిత
సోమవారం నుంచి శుక్రవారం వరకు
స్వర్ధయా వర్ధతే విద్య
కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన
ఈ- మెయిల్ sakshieducation@gmail.com
గురువారం
30-7-2020

విద్యార్థులూ.. ఇలా చేయండి!

కెరీర్ కౌన్సెలింగ్

నేను ఇటీవల ఇంటర్ ఎంపీసీ పూర్తి చేశాను. భవిష్యత్‌లో రోబోటిక్స్ ఇంజనీర్‌గా రాణించాలనుకుంటున్నాను. అందుబాటులో ఉన్న కోర్సులు, కెరీర్ అవకాశాల గురించి చెప్పండి? - శ్రీకాంత్

- ప్రపంచ అవసరాలకు అనుగుణంగా టెక్నాలజీ రోజురోజుకు మారిపోతోంది. మారుతున్న టెక్నాలజీపై పట్టు సాధించిన వారికి మంచి అవకాశాలు లభిస్తాయనడంలో సందేహం లేదు. భవిష్యత్‌కు భరోసానిచ్చే ఆధునిక కోర్సుల్లో 'రోబోటిక్స్' ఒకటి. గత కొన్నేళ్లుగా రోబోటిక్స్‌కు ప్రాధాన్యం పెరుగుతోంది. ఇంటర్మీడియెట్ తర్వాత ఇంజనీరింగ్‌లో చేరడం ద్వారా రోబోటిక్స్ కెరీర్ దిశగా అడుగులు వేయొచ్చు. ఎంసెట్, జేఈఈ మెయిన్, అడ్వాన్స్‌డ్ తదితర ప్రవేశ పరీక్షల్లో ర్యాంక్ ద్వారా బీఈ/బీటెక్ కోర్సుల్లో చేరొచ్చు. పీజీ స్థాయిలో ఎంటెక్‌లో రోబోటిక్స్‌లో చేరేందుకు గేట్, పీజీఈసెట్ వంటి పరీక్షల్లో ప్రతిభ చూపాల్సి ఉంటుంది. రోబోటిక్స్ కోర్సులు పూర్తి చేసినవారికి మాన్యుఫ్యాక్చరింగ్, ఆటోమేషన్, మెయింటనెన్స్, న్యూక్లియర్ పవర్ ప్లాంట్స్, ఆటోమొబైల్ ఇండస్ట్రీ, పెట్రోలియం రంగ పరిశ్రమల్లో అవకాశాలు లభిస్తాయి.

నేను సైన్స్ స్ట్రీమ్‌లో 12వ తరగతి చదువుతున్నాను. లైఫ్ సైన్స్‌పై నాకు ఆసక్తి ఉంది. లైఫ్ సైన్సెస్ కోర్సులను అందిస్తున్న మంచి ఇన్‌స్టిట్యూట్‌ల వివరాలు చెప్పండి? - అనిత

- లైఫ్ సైన్స్‌కు సంబంధించి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐఐఎస్ఈఆర్) అందించే కోర్సుల్లో చేరొచ్చు. ఐఐఎస్ఈఆర్‌కు దేశ వ్యాప్తంగా తిరుపతి, తిరువనంతపురం, పుణె, మొహాలీ, కోల్‌కతా, భోపాల్, బెర్హంపూర్‌ల్లో క్యాంపస్‌లు ఉన్నాయి. మీరు ఐఐఎస్ఈఆర్ అందించే బీఎస్-ఎంఎస్ డ్యూయల్ డిగ్రీ ప్రోగ్రామ్‌ను ఎంచుకోవచ్చు. దీంతోపాటు ఐఐఎస్సీ బెంగళూరు, టీఐఎఫ్ఆర్, సెంట్రల్ యూనివర్సిటీలు, స్థానిక విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో లైఫ్‌సైన్సెస్ కోర్సుల్లో చేరే వీలుంది. లైఫ్‌సైన్సెస్ విద్యార్థులకు ప్రత్యామ్నాయంగా కెరీర్ పరంగా మంచి అవకాశాలు కలిగిన ఫార్మసీ, ఆప్టోమెట్రీ, ఫిజియోథెరపీ, పారామెడికల్, నర్సింగ్ కోర్సులను సైతం ఎంచుకోవచ్చు.

గేట్ 2021


ఎడ్యుస్మాస్

బీటెక్ మూడో ఏడాది విద్యార్థులూ అర్హులే

ఐఐటీలు, నిట్‌లు, ట్రిపుల్ ఐటీలు, ఇతర కేంద్ర ప్రభుత్వ నిధులతో నడిచే ఇన్‌స్టిట్యూట్స్‌లో ఎంటెక్, పీహెచ్‌డీ కోర్సుల్లో ప్రవేశాలతో పాటు పీఎస్‌యూల్లో ఉద్యోగాలకు వీలుకల్పించే గ్రాడ్యుయేట్ అప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజనీరింగ్(గేట్-2021)లో.. ఈ ఏడాది పలు మార్పులు ప్రవేశపెట్టారు. ముఖ్యంగా బీటెక్ మూడో ఏడాది విద్యార్థులు సైతం గేట్‌కు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించారు. గతంలో ఉన్న కనీసం అర్హత 10+2+4(ఆన్‌గోయింగ్)ను 10+2+3(ఆన్‌గోయింగ్)గా మార్చారు. తద్వారా బీటెక్ మూడో సంవత్సరం విద్యార్థులు సైతం గేట్‌కు హాజరై తమ ప్రతిభను పరీక్షించుకునే అవకాశం ఏర్పడింది. అలాగే కొత్తగా హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ విద్యార్థులూ గేట్ రాసేందుకు అనుమతిచ్చారు. ఫలితంగా ఆర్ట్స్, కామర్స్ నేపథ్యం ఉన్న విద్యార్థులు సైతం గేట్‌లో ప్రతిభ ద్వారా ఐఐటీల్లో పీజీ, పీహెచ్‌డీ కోర్సుల్లో చేరేందుకు వీలు కలిగింది. కొత్తగా ప్రవేశ పెట్టిన ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ సబ్జెక్టులతో కలుపుకొని మొత్తంగా 27 సబ్జెక్టు పేపర్లలో గేట్ పరీక్షను నిర్వహించనున్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 5,6,7,12,13,14 తేదీల్లో గేట్ 2021 పరీక్ష జరుగనుంది. **వెబ్‌సైట్: https://www.gate.iitb.ac.in/**

స్కిల్ డవలప్‌మెంట్

కరోనా విద్యా రంగంపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతోంది. ముఖ్యంగా ఈ సంవత్సరం పదోతరగతి, ఇంటర్మీడియెట్, డిగ్రీ, ఇంజనీరింగ్ వంటి కోర్సుల విద్యార్థులకు ప్రతికూలతలు స్వాగతం పలుకుతున్నాయి. ఈ నేపథ్యంలో.. ఆయా కోర్సులు చదువుతున్న విద్యార్థులతోపాటు కొత్తగా చేరాలనుకుంటున్న విద్యార్థులు పెంపొందించుకోవాల్సిన నైపుణ్యాలు, దృష్టి పెట్టాల్సిన షార్ట్‌టర్మ్ కోర్సులపై ప్రత్యేక కథనం...



పదోతరగతి

- ఈ సంవత్సరం పదోతరగతి చదవబోయే అభ్యర్థులు పదికి పది గ్రేడు సాధించాలంటే.. కొన్ని ప్రత్యేక అంశాలపై దృష్టిపెట్టాల్సి ఉంటుంది. ఇందులో భాగంగా టైమ్ మేనేజ్‌మెంట్, మంచి అలవాట్లు, భవిష్యత్ లక్ష్యాల గురించి ఆలోచించడం, ఆన్‌లైన్ లెర్నింగ్, ఏకాగ్రత పెంచుకోవడం, సొంత నోట్స్ రాసుకోవడం, రోజువారీ నోట్స్ రివిజన్, చేతిరాత మెరుగుపరచుకోవడం, పటాలు ప్రాక్టీస్ చేయడం వంటివి కీలకంగా నిలవనున్నాయి.
- విద్యార్థులు ప్రస్తుత ఖాళీ సమయాన్ని స్వల్పకాలిక కంప్యూటర్ కోర్సులు నేర్చుకునేందుకు ఉపయోగించుకోవాలి. తద్వారా ఉద్యోగ నైపుణ్యాలను పెంపొందించుకోవచ్చు. ఆధునిక జాబ్ మార్కెట్‌లో కంప్యూటర్లు కీలక పాత్ర పోషిస్తున్నాయి. కాబట్టి కంప్యూటర్ అనువర్తనాల్లో ప్రాథమిక జ్ఞానాన్ని ఆర్జించేందుకు విద్యార్థులు ఇప్పటి నుంచే కృషిచేయాలి. వీటితోపాటు టాలీ, డీటీపీ, గేమింగ్,యానిమేషన్, గ్రాఫిక్స్ వంటి కోర్సులు పూర్తి చేయవచ్చు. ఇవి భవిష్యత్‌లో ఉద్యోగావకాశాలు అందుకునేందుకు దోహదపడుతాయి.

ఇంటర్మీడియెట్

విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియెట్ కీలక దశ. ఇంటర్ తర్వాత విద్యార్థులు గ్రాడ్యుయేషన్ స్థాయిలో ఇంజనీరింగ్, మెడికల్, కామర్స్, సైన్స్, ఆర్ట్స్ విభాగాలుగా విడిపోతారు. ఇంజనీరింగ్, మెడికల్ వంటి కోర్సుల్లో ప్రవేశం పొందాలంటే.. ఓ వైపు బోర్డు ఎగ్జామ్స్‌కు ప్రిపేరవుతూనే ఎంట్రన్స్ టెస్టులకు సన్నద్ధం కావాల్సి ఉంటుంది.

ఇంజనీరింగ్

ఐఐటీలు వంటి టాప్ ఇన్‌స్టిట్యూట్‌లలో ఇంజనీరింగ్ కోర్సులో ప్రవేశానికి పోటీ ఎక్కువగా ఉంటుంది. దేశంలోని అగ్రశ్రేణి ఇంజనీరింగ్ కళాశాలల్లో ప్రవేశం పొందాలంటే.. కామన్ ఎంట్రన్స్ టెస్టుల్లో సత్తా చాటాల్సి ఉంటుంది. ఇంటర్ తర్వాత ఇంజనీరింగ్‌ను లక్ష్యంగా పెట్టుకున్న విద్యార్థులు.. జేఈఈ మెయిన్, అడ్వాన్స్‌డ్, బిట్‌శాట్, ఎంసెట్ వంటి కామన్ ఎంట్రన్స్ టెస్టులకు హాజరవ్వాల్సి ఉంటుంది. కాబట్టి విద్యార్థులు ఇంటర్ తొలి సంవత్సరం నుంచే మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీలకు సంబంధించి కామన్ ఎంట్రన్స్ టెస్టుల కోణంలో నైపుణ్యాలను పెంచుకోవడం లాభిస్తుంది. దీనికోసం అందుబాటులో ఉన్న ఆన్‌లైన్ సౌకర్యాలను వినియోగించుకోవచ్చు.

మెడికల్

ఇంటర్ తర్వాత మెడికల్ అనుబంధ కోర్సులను లక్ష్యంగా పెట్టుకున్న అభ్యర్థులు.. నీట్-యూజీ, ఆర్మ్‌డ్ ఫోర్సెస్ మెడికల్ కాలేజ్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్, ఆలిండియా ప్రీ వెటర్నరీ టెస్టు, రాష్ట్ర స్థాయి ఎంసెట్‌లకు ప్రిపరేషన్‌ను ప్రారంభించాలి. ఈ దిశగా జువాలజీ, బోటనీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టుల నైపుణ్యాలను పెంచుకోవడంపై దృష్టిసారించాలి.

ఆర్ట్స్ అండ్ కామర్స్

ఆర్ట్స్, కామర్స్ విద్యార్థులు టిస్ బాట్, ఐఐటీఎం హెచ్ఎస్ఈలతోపాటు క్లాట్, ఎల్‌శాట్, లాసెట్ సీఏ/సీఎస్/సీఎంఎస్ వంటివి లక్ష్యంగా నైపుణ్యాలను పెంపొందించుకోవడం కెరీర్‌కు మేలు చేస్తుంది.

గ్రాడ్యుయేషన్/ఇంజనీరింగ్

అండర్ గ్రాడ్యుయేట్ కోర్సులు, ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థులు ఆయా సబ్జెక్టులకు సంబంధించిన జాబ్ ఓరియెంటెడ్ కోర్సులు పూర్తి చేయడం లాభిస్తుంది. ప్రత్యేకించి ఇంజనీరింగ్ విద్యార్థులు ఏఐ, మెషిన్ లెర్నింగ్ డేటా అనలిటిక్స్, బ్లాక్‌చైన్ టెక్నాలజీ, వెబ్ డిజైనింగ్, సైబర్ సెక్యూరిటీ, ఐవోటీ వంటి కోర్సుల్లో చేరడం భవిష్యత్ ఉపాధి అవకాశాల పరంగా లాభిస్తుంది. స్వయం, ఎస్‌పీటీఈఎల్, కోర్సెరా, ఉడెమీ వంటి ఆన్‌లైన్ లెర్నింగ్ వేదికలను వినియోగించుకొని ఆయా లేటెస్ట్ టెక్నాలజీ/సబ్జెక్టులపై పట్టు సాధించాలి.

షార్ట్‌టర్మ్ కోర్సులు

ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాల పరంగా ఉపయుక్తంగా ఉండే పలు షార్ట్ టెర్మ్ కోర్సులు...

గ్రాఫిక్స్ డిజైనింగ్ సర్టిఫికెట్ కోర్సు

సృజనాత్మకత కలిగిన వారికి ఈ కోర్సు అనుకూలంగా ఉంటుంది. ఇందులో చేరడం ద్వారా ఇమేజ్‌ను పెంచడం, సవరించడం, స్కెచింగ్, లోగో డిజైనింగ్, అడోబ్ ఫోటోషాప్, ప్రింట్ టెక్నాలజీ నైపుణ్యాలను పెంపొందించుకోవచ్చు. కోర్సు వ్యవధి సాధారణంగా 6 నెలలు ఉంటుంది. 3 నెలల వ్యవధిలో సైతం గ్రాఫిక్ డిజైన్ కోర్సులు అందుబాటులో ఉన్నాయి.

ఎంఎస్ ఆఫీస్ సర్టిఫికేట్ ప్రోగ్రామ్

మైక్రోసాఫ్ట్ ఆఫీస్‌ను విద్య, వ్యాపారం, ఉద్యోగం ..ఇలా అన్నింటా వినియోగిస్తున్నారు. కాబట్టి వర్డ్, ఎక్సెల్, పవర్ పాయింట్‌లల్లో నైపుణ్యాలను పెంపొందించుకోవడం ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకోవచ్చు. ఈ కోర్సు వ్యవధి 3 నెలలుగా ఉంటుంది.

వెబ్ డిజైనింగ్

ఈ కోర్సు వెబ్‌సైట్, బ్లాగ్, ఇ-కామర్స్ సైట్‌ల రూపకల్పన, నిర్వహణ నైపుణ్యాలను అందిస్తుంది. వెబ్ డిజైనింగ్ స్వల్పకాలిక కోర్సులో వెబ్ స్క్రిప్టింగ్, గ్రాఫిక్స్, మల్టిమీడియాకు సంబంధించిన ప్రాథమిక అంశాలను నేర్చుకోవచ్చు. అదేవిధంగా ఇంటర్నెట్-వెబ్, హెచ్‌టీఎంఎల్, డీహెచ్‌టీఎంఎల్, జావా స్క్రిప్ట్, ఫ్లాష్ ఫోటోషాప్, హోస్టింగ్, సర్వర్‌ల గురించి ప్రాథమిక అవగాహనను పొందవచ్చు. వెబ్ డిజైనింగ్‌లో సర్టిఫికెట్ కోర్సులు 3-6 నెలల వ్యవధిలో అందుబాటులో ఉన్నాయి.

ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్

డిగ్రీ, ఇంజనీరింగ్ అభ్యర్థులు జావా, సి ++, పీహెచ్‌పీ, ఎస్‌క్యూఎల్ వంటి ప్రోగ్రామింగ్ భాషలను నేర్చుకోవడం ద్వారా ఉద్యోగ అవకాశాలను మెరుగుపరచుకోవచ్చు. ఈ సర్టిఫికేట్ కోర్సులో అభ్యర్థులు ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్ భావనలు, డేటా రకాలు-ఆపరేటర్, లాజికల్/లూపింగ్, ఫంక్షన్ అండ్ అర్రే, క్లాస్ అండ్ ఆబ్జెక్ట్, ఫైల్ హ్యాండ్లింగ్ ఆపరేషన్స్ తదితరాలను నేర్చుకుంటారు. కోర్సు వ్యవధి 3 నుంచి 6 నెలలు ఉంటుంది. ఈ కోర్సు పూర్తి చేసిన వారికి సాఫ్ట్‌వేర్ డెవలపర్‌గా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి.

ఎస్ఈవో

ప్రస్తుతం సెర్చ్ ఇంజన్ ఆప్టిమైజేషన్(ఎస్ఈవో) నిపుణులకు జాబ్ మార్కెట్‌లో డిమాండ్ ఉంది. ఎస్ఈవో సర్టిఫికెట్ కోర్సు ద్వారా సెర్చ్ ఇంజన్ ఫలితాల పేజీలోని వెబ్‌సైట్, ఇతర వెబ్ ఎంటిటీ ర్యాంకును పెంచే పద్ధతుల గురించి నేర్చుకోవచ్చు. కోర్సు వ్యవధి 3-6 నెలల వ్యవధిలో ఉంటుంది. కోర్సు పూర్తి చేసిన అభ్యర్థులు ఎస్ఈవో ప్రొఫెషనల్, ప్రాజెక్ట్ మేనేజర్, ఎస్ఈవో కన్సల్టెంట్, వెబ్‌సైట్ ఆడిటర్ వంటి ఉద్యోగాలు దక్కించుకోవచ్చు.

ఎన్టీపీసీలో ఇంజనీరింగ్ పోస్టులు

ప్రభుత్వరంగ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న ఇంజనీరింగ్ పట్టభద్రుల కోసం నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్(ఎన్టీపీసీ).. పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందులో భాగంగా ఇంజనీర్(ఇ2 గ్రేడ్)-పోస్టులు, అసిస్టెంట్ కెమిస్ట్(ఇ1 గ్రేడ్) పోస్టులను భర్తీ చేయనుంది. బీఈ/బీటెక్/ఎంఎస్సీ ఉత్తీర్ణులు ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకోవచ్చు. రాత పరీక్ష, ఇంటర్వ్యూల ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.

పోస్టుల వివరాలు

- **ఇంజనీర్(ఇ2 గ్రేడ్):** 250 (ఎలక్ట్రికల్ 75, మెకానికల్ 115, ఎలక్ట్రానిక్స్ 30, ఇన్‌స్ట్రుమెంటేషన్ -30).
- **అసిస్టెంట్ కెమిస్ట్(ఇ1 గ్రేడ్):** 25.

ఎన్టీపీసీ

భారత ప్రభుత్వ రంగ సంస్థ నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్(ఎన్టీపీసీ).. న్యూఢిల్లీ ప్రధాన కేంద్రంగా పనిచేస్తుంది. దేశ వ్యాప్తంగా 55 ప్రాంతాలతోపాటు శ్రీలంక, బంగ్లాదేశ్‌ల్లోనూ విద్యుత్ ఉత్పత్తి కార్యకలాపాలను నిర్వహిస్తోంది. ఈ సంస్థ ఉత్పత్తిచేసే విద్యుత్ దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు పంపిణీ చేస్తుంది. అంతేకాకుండా ఆయిల్, గ్యాస్ నిక్షేపాల అన్వేషణ, మైనింగ్ కార్యకలాపాలపైనా ఈ సంస్థ దృష్టిసారిస్తోంది.

అర్హతలు

- **ఇంజనీర్ పోస్టులు:**
- ఇంజనీరింగ్ ఈ2 గ్రేడ్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలనుకునే అభ్యర్థులు ఎలక్ట్రికల్/మెకానికల్/ఎలక్ట్రానిక్స్/ఇన్‌స్ట్రుమెంటేషన్ బ్రాంచ్‌ల్లో 60 శాతం మార్కులతో ఇంజనీరింగ్ డిగ్రీ పూర్తిచేసిన వారై ఉండాలి. ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులు పాస్ మార్కులు సాధిస్తే సరిపోతుంది.
- **అనుభవం:** పోస్ట్ క్వాలిఫికేషన్ ఎగ్జిక్యూటివ్‌గా మూడేళ్ల అనుభవం ఉండాలి.
- **అసిస్టెంట్ కెమిస్ట్ :**
- ప్రభుత్వ గుర్తింపు పొందిన యూనివర్సిటీ/ఇన్‌స్టిట్యూట్ నుంచి 60 శాతం మార్కులతో ఎంఎస్సీ కెమిస్ట్రీ పూర్తి చేసిన వారై ఉండాలి.
- **అనుభవం:** పోస్ట్ క్వాలిఫికేషన్ ఎగ్జిక్యూటివ్/సూపర్‌వైజర్‌గా మూడేళ్ల పాటు పనిచేసిన అనుభవం ఉండాలి.

వయసు

ఇంజనీర్, అసిస్టెంట్ కెమిస్ట్ రెండు రకాల పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థుల వయసు 30ఏళ్లకు మించకుండా ఉండాలి. ఎస్సీ, ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు, దివ్యాంగులకు 10ఏళ్లు వయో పరిమితిలో సడలింపు లభిస్తుంది.

వేతనాలు

- **ఇంజనీర్(ఇ2గ్రేడ్):** ఈ ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు రూ. 50,000-1,60,000 పే స్కేల్ లభిస్తుంది. బేసిక్ పే రూ. 50,000గా ఉంటుంది.
- **అసిస్టెంట్ కెమిస్ట్:** ఈ ఉద్యోగాలకు ఎంపికైన వారికి రూ.40,000 -1,40,000 పేస్కేల్ లభిస్తుంది. బేసిక్ పే రూ.40,000గా ఉంటుంది.

ఎంపిక ప్రక్రియ

ఆన్‌లైన్ విధానంలో నిర్వహించే రాతపరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులను ఇంటర్వ్యూలకు ఎంపిక చేస్తారు. ఇంటర్వ్యూలో ప్రతిభ చూపిన అభ్యర్థులను మెరిట్‌లిస్ట్ ప్రకారం ఉద్యోగాలకు ఎంపిక చేస్తారు. రాత పరీక్షకు 85 శాతం వెయిటేజీ, ఇంటర్వ్యూలకు 15 శాతం వెయిటేజీ ఉంటుంది.

దరఖాస్తు ఫీజు

- జనరల్ /ఈడబ్ల్యుఎస్/ఓబీసీ అభ్యర్థులు రూ.300 దరఖాస్తు ఫీజుగా చెల్లించాలి.
- ఎస్సీ/ఎస్టీ/దివ్యాంగులకు ఎటువంటి దరఖాస్తు ఫీజు లేదు.

ముఖ్యమైన సమాచారం

- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి
- **దరఖాస్తులకు చివరి తేదీ:** 31.07. 2020
- **వెబ్‌సైట్:** www.ntpccareera.net

ఐఐటీ రూర్కీలో ఫ్యాకల్టీ పోస్టులు

రూర్కీ(ఉత్తరాఖండ్)లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐఐటీ).. టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **పోస్టుల వివరాలు:** ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్‌ప్రొఫెసర్.
- **విభాగాలు:** ఆర్కిటెక్చర్ అండ్ ప్లానింగ్, బయోటెక్నాలజీ, కెమికల్ ఇంజనీరింగ్, కెమిస్ట్రీ, సివిల్ ఇంజనీరింగ్, సీఎస్ఈ, ఎర్త్‌క్వేక్ ఇంజనీరింగ్, ఎర్త్ సైన్సెస్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్, ఈసీఈ, హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్, హైడ్రాలజీ, హైడ్రో అండ్ రెన్యూవబుల్ ఎనర్జీ, మేనేజ్‌మెంట్ స్టడీస్, మ్యాథమెటిక్స్, మెకానికల్ అండ్ ఇండస్ట్రియల్ ఇంజనీరింగ్, మెట్టలర్జికల్ అండ్ మెటీరియల్స్ ఇంజనీరింగ్, ఫిజిక్స్ తదితరాలు.
- **అర్హత:** సంబంధిత సబ్జెక్టుల్లో పీహెచ్‌డీ ఉత్తీర్ణత, టీచింగ్ అనుభవం ఉండాలి.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేదీ:** 26.08.2020
- **వెబ్‌సైట్:** https://www.iitr.ac.in

ఇన్‌స్టెమ్‌లో ఉద్యోగాలు

బెంగళూరులోని ఇన్‌స్టిట్యూట్ ఫర్ స్టెమ్ సెల్‌సైన్స్ అండ్ రీజనరేటివ్ మెడిసిన్(ఇన్‌స్టెమ్)... ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 18
- **పోస్టుల వివరాలు:** సీనియర్ ఇంజనీర్-01, టెక్నికల్ ఆఫీసర్-07, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్-03, జూనియర్ మేనేజ్‌మెంట్ అసిస్టెంట్-03, క్లర్క్-04.
- **అర్హత:** పోస్టును అనుసరించి గ్రాడ్యుయేట్/పోస్ట్‌గ్రాడ్యుయేట్ /సీఏ/సీఎంఏ/ఎస్ఏఎస్/పీజీ డిప్లొమా ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** రాత పరీక్ష, ట్రేడ్/స్కిల్ టెస్ట్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేదీ:** 09.08.2020
- **వెబ్‌సైట్:** https://www.instem.res.in

టీఎస్‌పీఎస్సీ, ల్యాబ్‌టెక్నీషియన్

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్సీ).. పీవీ నరసింహారావు తెలంగాణ వెటర్నరీ యూనివర్సిటీలో ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **పోస్టుల వివరాలు:** ల్యాబ్‌టెక్నీషియన్
- **మొత్తం పోస్టుల సంఖ్య:** 09
- **అర్హత:** బీఎస్సీ(బీజెడ్‌సీ)/ఎంజీసీ/బీజీసీ, డిగ్రీ/ డిప్లొమా(మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ) ఉత్తీర్ణత ఉండాలి.
- **ఎంపిక విధానం:** రాత పరీక్ష ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేదీ:** 17.08.2020
- **వెబ్‌సైట్:** https://www.tspsc.gov.in



ఎన్ఐటీసీలో ఉద్యోగాలు

కాలికట్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఎన్ఐటీసీ).. ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 125
- **పోస్టుల వివరాలు:** రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్, ఫార్మాస్యూటికల్ అసిస్టెంట్, ల్యాబ్‌టెక్నీషియన్, ప్రాజెక్ట్ టెక్నికల్ అసిస్టెంట్, ప్రాజెక్ట్ ఆఫీస్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్(ప్రాజెక్ట్ డిజిటల్ లైబ్రరీ), కంప్యూటర్ అసిస్టెంట్(ప్రాజెక్ట్ డిజిటల్ లైబ్రరీ), లైబ్రరీ అసిస్టెంట్, పంప్ ఆపరేటర్(ప్లంబర్, ఎలక్ట్రీషియన్), ప్రాజెక్ట్ నెట్‌వర్క్ టెక్నీషియన్, ప్రాజెక్ట్ హార్డ్‌వేర్ టెక్నీషియన్, ప్రాజెక్ట్ జూనియర్ నెట్‌వర్క్ టెక్నీషియన్, టెక్నికల్ అసిస్టెంట్(నెట్‌వర్కింగ్ అండ్ హార్డ్‌వేర్ మెయింటెనెన్స్),టెక్నికల్ అసిస్టెంట్(నెట్‌వర్కింగ్ అండ్ వెబ్‌సైట్ మెయింటెనెన్స్), టెక్నికల్ అసిస్టెంట్(సీసీసీ).
- **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగాల్లో ఇంటర్మీడియెట్, ఐటీఐ, డిప్లొమా, బీటెక్/బీఈ, మాస్టర్స్ డిగ్రీ, ఎంసీఏ, ఎంబీబీఎస్ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఇతర వివరాల ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్/ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు.
- **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ:** 05.08.2020
- **హార్డ్‌కాపీ స్వీకరణ గడువు తేదీ:** 21.08.2020
- **వెబ్‌సైట్:** http://www.nitc.ac.in

ఐసీఎఫ్ఆర్ఈలో సైంటిస్ట్ పోస్టులు

డెహ్రాడూన్(ఉత్తరాఖండ్)లోని ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫారెస్ట్రీ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్(ఐసీఎఫ్ఆర్ఈ).. సైంటిస్ట్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **పోస్టుల వివరాలు:** సైంటిస్ట్ ఈ అండ్ ఎఫ్
- **మొత్తం పోస్టుల సంఖ్య:** 07
- **విభాగాలు:** ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, ఫారెస్ట్ బయోమెట్రిక్స్ అండ్ మెన్సురేషన్, క్లయిమేట్ ఛేంజ్, అగ్రికల్చరల్ ఇంజనీరింగ్, ఎక్స్‌టెన్షన్.
- **అర్హత:** సంబంధిత విభాగాల్లో ఎంఎస్సీ/ఎంటెక్/పీహెచ్‌డీ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
- **ఎంపిక విధానం:** మెరిట్ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేదీ:** 20.09.2020
- **వెబ్‌సైట్:** http://icfre.gov.in

టీఎస్‌పీఎస్సీ, వెటర్నరీ అసిస్టెంట్

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్సీ).. పీవీ నరసింహారావు తెలంగాణ వెటర్నరీ యూనివర్సిటీలో ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **పోస్టుల వివరాలు:** వెటర్నరీ అసిస్టెంట్
- **మొత్తం పోస్టుల సంఖ్య:** 13
- **అర్హత:** ఎస్ఎస్సీ, యానిమల్ హస్బెండరీ/పౌల్ట్రీ పాలిటెక్నిక్ డిప్లొమా ఉత్తీర్ణత ఉండాలి.
- **ఎంపిక విధానం:** రాత పరీక్ష ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
- **దరఖాస్తులకు చివరి తేదీ:** 17.08.2020
- **వెబ్‌సైట్:** https://www.tspsc.gov.in

కంబైన్డ్ మెడికల్ సర్వీసెస్-559 పోస్టులు

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(యూపీఎస్సీ).. కంబైన్డ్ మెడికల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ 2020కు నోటిఫికేషన్ విడుదల చేసింది. దీని ద్వారా 559 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 559
- **పోస్టుల వివరాలు:** సెంట్రల్ హెల్త్ సర్వీస్‌లో జూనియర్‌స్కేల్-182, రైల్వేలో అసిస్టెంట్ డివిజనల్ మెడికల్ ఆఫీసర్-300, ఇండియన్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీస్ హెల్త్ సర్వీసులో అసిస్టెంట్ మెడికల్ ఆఫీసర్-66, న్యూఢిల్లీ మున్సిపల్ కౌన్సిల్‌లో జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్-04, ఈస్ట్, నార్త్, సౌత్ ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్‌లో జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్ గ్రేడ్-2-07.
- **అర్హత:** ఎంబీబీఎస్.
- **వయసు:** 01.08.2020 నాటికి 32 ఏళ్ల మించకూడదు. ఎస్సీ/ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు గరిష్ఠ వయోపరిమితిలో సడలింపు లభిస్తుంది.
- **ఎంపిక విధానం:** కంప్యూటర్ ఆధారిత రాత పరీక్ష, పర్సనాలిటీ టెస్ట్ ఆధార

గ్రామీణాభివృద్ధి సంస్థలో 510 పోస్టులు

దిక్సూచి

హైదరాబాద్‌లోని జాతీయ గ్రామీణాభివృద్ధి - పంచాయతీ రాజ్ సంస్థ ఆధునిక గ్రామ పంచాయతీల రూపకల్పనకోసం నూతన ప్రాజెక్టును ప్రారంభించింది. గ్రామాల్లో సుస్థిరాభివృద్ధే లక్ష్యంగా దీన్ని రూపొందించారు. దీనికి అవసరమైన సిబ్బంది నియామకానికి ఎన్‌ఐఆర్‌డీపీఆర్ నోటిఫికేషన్ విడుదల చేసింది. మొత్తం 510 ఖాళీలను ప్రకటించింది. దేశవ్యాప్తంగా వివిధ క్లస్టర్లలో పని చేయడానికి ఒప్పంద ప్రాతిపదికన సిబ్బందిని నియమిస్తారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చు.



స్టేట్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్

- 10 పోస్టులు ఉన్నాయి.
- దరఖాస్తు నాటికి 30 నుంచి 50 ఏళ్ల మధ్య వయసు ఉండాలి.
- వేతనం: ట్రావెల్ అలవెన్స్ కలిపి నెలకు రూ.55,000

యంగ్ ఫెలో

- ఇవి 250 ఖాళీలు ఉన్నాయి.
- దరఖాస్తు నాటికి 25 నుంచి 30 ఏళ్ల మధ్య వయసు ఉండాలి.
- నెలకు రూ.35,000 వేతనం ఇస్తారు. ట్రావెలింగ్ అలవెన్స్ అదనం.

అర్హతల వివరాలు

- ఎకనామిక్స్, రూరల్ డెవలప్‌మెంట్, రూరల్ మేనేజ్‌మెంట్, పొలిటికల్ సైన్స్, సోషియాలజీ, సోషల్ వర్క్, డెవలప్‌మెంట్ స్టడీస్ తదితర సబ్జెక్టుల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన అభ్యర్థులు అర్హులు.
- ఇంజనీరింగ్ డిగ్రీ చేసినవారు దరఖాస్తుకు అనర్హులు.
- పదోతరగతి స్థాయిలో 60 శాతం, ఇంటర్ లేదా తత్సమాన స్థాయిలో 50 శాతం, డిగ్రీ, పీజీ స్థాయుల్లో 50 శాతం మార్కులు రావాలి.
- ఎంఎస్ వర్డ్, ఎక్సెల్, పవర్ పాయింట్, సాఫ్ట్ స్కిల్స్, ఆన్‌లైన్ రిపోర్టింగ్‌లో ప్రావీణ్యం ఉండాలి.
- హిందీ, ఇంగ్లీషు భాషల్లో చదవడం, రాయడం తెలిసుండాలి.
- స్థానిక భాషలో ప్రావీణ్యం ఉన్న స్థానికులకు ప్రాధాన్యం ఇస్తారు.
- గ్రామ పంచాయతీల నిర్మాణం, విధులు, బాధ్యతలపై పూర్తి అవగాహన అవసరం. అయిదేళ్ల అనుభవం తప్పనిసరి.

క్లస్టర్ లెవెల్ రిసోర్స్ పర్సన్లు

- ఇవి 250 పోస్టులు ఉన్నాయి.
- ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ఇంగ్లీషు, హిందీ సహా ప్రాంతీయ భాషల్లో ప్రావీణ్యం తప్పనిసరి. సెల్ఫ్ హెల్ప్ గ్రూపు (ఎస్‌హెచ్‌జీ) నాయకుడిగా కనీసం అయిదేళ్ల అనుభవం ఉండాలి.
- వయసు 40 ఏళ్లు మించకూడదు.
- ట్రావెలింగ్ అలవెన్స్ సహా నెలకు రూ.12,500 వేతనం ఇస్తారు.


ముఖ్య సమాచారం

- ఒప్పంద వ్యవధి: ఏడాది
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 10
- ఎంపిక: వచ్చిన దరఖాస్తుల సంఖ్యను అనుసరించి రాత పరీక్ష లేదా ఇంటర్వ్యూ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు.
- వెబ్‌సైట్: http://nirdpr.org.in

राग्रामविपंरासं NIRDPR

సిజిఆర్ వ్యాసరచన పోటీ

ఐక్యరాజ్యసమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధన దిశగా పని చేస్తున్న కౌన్సిల్ ఫర్ గ్రీన్ రివల్యూషన్(సిజిఆర్) ఈ లాక్‌డౌన్ పీరియడ్‌లో వ్యాసరచన పోటీని నిర్వహిస్తోంది. సంబంధిత వ్యక్తులు, నిపుణులు తమ సలహాలు, సూచనలను కలగలిపి ఈ వ్యాసాలను రాయాల్సి ఉంటుంది. సరికొత్త ఆలోచనలనూ పొందు పరచవచ్చు. పోటీలను వివిధ స్థాయుల్లో వేర్వేరుగా నిర్వహిస్తోంది.



- కొవిడ్ అనంతర కాలంలో పర్యావరణ పరిరక్షణ పేరిట వ్యాసాలను లా విద్యార్థుల నుంచి కోరుతున్నారు. ఉత్తమ వ్యాసాలకు వరుసగా రూ.30,000, రూ.20,000, రూ.10,000గా నిర్ణయించారు. వ్యాసాలను laforsad@gmail.com మెయిల్‌కు పంపాలి. జూలై 31లోపు పంపుకోవాలి.
- రూరల్ ప్రైమరీ హెల్త్ కేటగిరి - 1 కింద మెడికల్ ప్రొఫెషనల్స్‌కు ఉద్దేశించారు వయసు 18 సంవత్సరాలకు మించి ఉండాలి. ఆంగ్లంలో వ్యాసాలను వెయ్యి నుంచి పన్నెండు వందల పదాలకు మించకుండా రాయాలి. మొదటి మూడు ఉత్తమ వ్యాసాలకు వరుసగా రూ.20,000, రూ.10,000, రూ.5,000గా నిర్ణయించారు. వ్యాసాలను ruralprimaryhealth@gmail.com మెయిల్‌కు పంపాలి. పోటీలో పాల్గొనే వ్యక్తులు తమ వ్యాసాలను ఆగస్టు 10లోపు పంపాలి.
- రూరల్ ప్రైమరీ హెల్త్ కేటగిరి - 2 కింద నర్సులు, జర్నలిస్టులు, సోషల్ వర్కర్లు, ఎఎన్‌ఎంల కోసం నిర్దేశించారు. మొదటి మూడు ఉత్తమ వ్యాసాలకు వరుసగా రూ.20,000, రూ.10,000, రూ.5,000గా నిర్ణయించారు. వ్యాసాలను ruralprimaryhealth@gmail.com మెయిల్‌కు పంపాలి. ఈ పోటీలో పాల్గొనే వ్యక్తులు తమ వ్యాసాలను ఆగస్టు 10లోపు పంపాలి.
- హాలిస్టిక్ స్కూల్ ఎడ్యుకేషన్ పరిధిలో ఒక పోటీ ఉంది. ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాత్రికేయులు, సామాజిక కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనవచ్చు. ఉత్తమ వ్యాసాలకు వరుసగా రూ.25,000, రూ.15,000, రూ.10,000గా నిర్ణయించారు. వ్యాసాలను schooleducationcgr@gmail.com మెయిల్‌కు సెప్టెంబర్ 15లోగా పంపుకోవాలి.
- ఎంచుకోవాల్సిన వ్యాసాలు వివరాల కోసం వెబ్‌సైట్ చూడవచ్చు.
- వెబ్‌సైట్: https:// cgrindia.org/Events

సిజిఆర్ వ్యాసరచన పోటీ

ఐక్యరాజ్యసమితి సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధన దిశగా పని చేస్తున్న కౌన్సిల్ ఫర్ గ్రీన్ రివల్యూషన్(సిజిఆర్) ఈ లాక్‌డౌన్ పీరియడ్‌లో వ్యాసరచన పోటీని నిర్వహిస్తోంది. సంబంధిత వ్యక్తులు, నిపుణులు తమ సలహాలు, సూచనలను కలగలిపి ఈ వ్యాసాలను రాయాల్సి ఉంటుంది. సరికొత్త ఆలోచనలనూ పొందుపరచవచ్చు. పోటీలను వివిధ స్థాయుల్లో వేర్వేరుగా నిర్వహిస్తోంది.

- కొవిడ్ అనంతర కాలంలో పర్యావరణ పరిరక్షణ పేరిట వ్యాసాలను లా విద్యార్థుల నుంచి కోరుతున్నారు. ఉత్తమ వ్యాసాలకు వరుసగా రూ.30,000, రూ.20,000, రూ.10,000గా నిర్ణయించారు. వ్యాసాలను laforsad@gmail.com మెయిల్‌కు పంపాలి. జూలై 31లోపు పంపుకోవాలి.
- రూరల్ ప్రైమరీ హెల్త్ కేటగిరి - 1 కింద మెడికల్ ప్రొఫెషనల్స్‌కు ఉద్దేశించారు వయసు 18 సంవత్సరాలకు మించి ఉండాలి. ఆంగ్లంలో వ్యాసాలను వెయ్యి నుంచి పన్నెండు వందల పదాలకు మించకుండా రాయాలి. మొదటి మూడు ఉత్తమ వ్యాసాలకు వరుసగా రూ.20,000, రూ.10,000, రూ.5,000గా నిర్ణయించారు. వ్యాసాలను ruralprimaryhealth@gmail.com మెయిల్‌కు పంపాలి. పోటీలో పాల్గొనే వ్యక్తులు తమ వ్యాసాలను ఆగస్టు 10లోపు పంపాలి.
- రూరల్ ప్రైమరీ హెల్త్ కేటగిరి - 2 కింద నర్సులు, జర్నలిస్టులు, సోషల్ వర్కర్లు, ఎఎన్ఎంల కోసం నిర్దేశించారు. మొదటి మూడు ఉత్తమ వ్యాసాలకు వరుసగా రూ.20,000, రూ.10,000, రూ.5,000గా నిర్ణయించారు. వ్యాసాలను ruralprimaryhealth@gmail.com మెయిల్‌కు పంపాలి. ఈ పోటీలో పాల్గొనే వ్యక్తులు తమ వ్యాసాలను ఆగస్టు 10లోపు పంపాలి.
- హాలిస్టిక్ స్కూల్ ఎడ్యుకేషన్ పరిధిలో ఒక పోటీ ఉంది. ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాత్రికేయులు, సామాజిక కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనవచ్చు. ఉత్తమ వ్యాసాలకు వరుసగా రూ.25,000, రూ.15,000, రూ.10,000గా నిర్ణయించారు. వ్యాసాలను schooleducationcgr@gmail.com మెయిల్‌కు సెప్టెంబర్ 15లోగా పంపుకోవాలి.

ఎంచుకోవాల్సిన వ్యాసాలు తదితర వివరాల కోసం వెబ్‌సైట్ చూడవచ్చు.
వెబ్‌సైట్:
https://cgrindia.org/Events

ఎన్ఐఆర్‌డి అండ్ పిఆర్

దిక్సూచి

ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులో 510 జాబ్స్



నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ అండ్ పంచాయతీరాజ్(ఎన్ఐఆర్‌డి అండ్ పిఆర్) స్వతంత్రప్రతిపత్తి కలిగిన సంస్థ. కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ పరిధిలో ఏర్పాటైన ఈ సంస్థ హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లో ఉంది. ప్రస్తుతం ఈ సంస్థ రాబోయే రెండేళ్లలో ప్రతిష్ఠాత్మకమైన ఒక ప్రాజెక్టును అమలు చేసే పనిలో ఉంది. పంచాయతీ వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా సమగ్ర, సుస్థిరాభివృద్ధి సాధించేందుకు వీలుగా మోడల్ గ్రామపంచాయతీ క్లస్టర్లను ఏర్పాటు చేయడం ఈ ప్రాజెక్టు లక్ష్యం. అందుకోసం కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేసేందుకు 510 ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆసక్తి, అర్హతలు ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలి. వీటిని కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేస్తారు.

స్టేట్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్

పది పోస్టులు ఉన్నాయి. ఎంపికైన వ్యక్తి మూడు నాలుగు రాష్ట్రాల్లోని క్లస్టర్ పంచాయతీ కార్యకలాపాలను పర్యవేక్షించాలి. అభ్యర్థి ఎకనామిక్స్/ రూరల్ డెవలప్‌మెంట్/ రూరల్ మేనేజ్‌మెంట్/ పొలిటికల్ సైన్స్/ సోషియాలజీ/ సోషల్ వర్క్/ డెవలప్ స్టడీస్ వంటి సబ్జెక్టుల్లో పీజీ చేసి ఉండాలి. టెన్త్‌లో 60 శాతం, ఇంటర్‌లో 50 శాతం మార్కులు సాధించి ఉండాలి. పంచాయతీరాజ్ వ్యవస్థపై లోతైన అవగాహన ఉండాలి. హిందీ, ఇంగ్లీష్ భాషల్లో ప్రావీణ్యం ఉండాలి. వయస్సు 30-50 సంవత్సరాల మధ్య ఉండాలి. ఎంపికైన వ్యక్తికి నెలకు రూ.55,000 కన్సాలిడేటెడ్ వేతనం చెల్లిస్తారు.

యంగ్‌ఫెలో

250 పోస్టులు ఉన్నాయి. గ్రామపంచాయతీ వ్యవస్థలో ఎన్నికైన ప్రజాప్రతినిధులకు తమ విధుల నిర్వహణలో తోడ్పడాలి. నిర్దేశిత గ్రామంలో ప్లానింగ్, బడ్జెట్ తదితర వ్యవహారాల్లో సహకరించాలి. అర్హతలు స్టేట్ కోఆర్డినేటర్ మాదిరిగానే ఉండాలి. వయస్సు 25-30 సంవత్సరాల మధ్య ఉండాలి. ఎంపికైన వ్యక్తులకు రూ.35,000 కన్సాలిడేటెడ్ వేతనంగా చెల్లిస్తారు.

క్లస్టర్ లెవెల్ రిసోర్స్ పర్సన్

250 పోస్టులు ఉన్నాయి. వార్డు, నైబర్‌హుడ్ స్థాయిలో కమ్యూనిటీ మొబిలైజేషన్‌లో తోడ్పాటు అందించాలి. యంగ్‌ఫెలోకు వివిధ విధుల నిర్వహణలో సహకరించాలి. గ్రాడ్యుయేషన్‌కు తోడు సెల్ఫ్‌హెల్ప్ గ్రూప్‌లో లీడర్‌గా అయిదేళ్ల అనుభవం ఉండాలి. ఇంగ్లీష్‌లో చదవడం, హిందీ మాట్లాడటం తెలిసి ఉండాలి. నెలలో 25 రోజులు పని ఉంటుంది. నెలకు రూ.12,500 కన్సాలిడేటెడ్ వేతనంగా చెల్లిస్తారు.

సమాచారం
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్
చివరి తేదీ: ఆగస్టు 10
దరఖాస్తుకు పోర్టల్:
http://career.nirdpr.in/

'ఇంగ్లిష్'లో కోర్సులు

బెంగళూరులోని సౌత్ ఇండియా రీజినల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంగ్లిష్ 2020-21 విద్యా సంవత్సరానికి పీజీ డిప్లొమా, డిప్లొమా కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది. వీటిని దూరవిద్య విధానంలో నిర్వహిస్తారు. అర్హత, ఆసక్తిఉన్నవారు ఆగస్టు 31లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. అప్లికేషన్ ఫీజు రూ.250. దరఖాస్తుతో పాటు సంబంధిత సర్టిఫికెట్ల జిరాక్స్ కాపీలను జత చేసి రిజిస్టర్ పోస్ట్ ద్వారా పంపాలి.

- **పీజీ డిప్లొమా ఇన్ ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచింగ్:** ఇది ఏడాది ప్రోగ్రామ్. ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులైనవారు దరఖాస్తుకు అర్హులు. కోర్సు ఫీజు రూ.9000.
- **డిప్లొమా ఇన్ ఇంగ్లిష్ కమ్యూనికేషన్:** ఈ కోర్సు కాలవ్యవధి ఏడాది. ఇంటర్ ఉత్తీర్ణులైనవారు దరఖాస్తు చేసుకోవచ్చు. కోర్సు ఫీజు రూ.3000.
- **చిరునామా:** The Director Regional Institute of English, South India, Jnanabharathi Campus, Bengaluru - 560 056.
- **వెబ్‌సైట్:** www.riesielt.org



సాక్షి భవిత

కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన
ఈ- మెయిల్ sakshieducation@gmail.com

సోమవారం నుంచి శుక్రవారం వరకు

స్వర్ధయా వర్ధతే విద్య

శుక్రవారం
31-7-2020

అప్రెంటిస్

ఓఎన్‌జీసీలో 4182 అప్రెంటిస్ ఖాళీలు

ప్రభుత్వ రంగ సంస్థ, మహారత్న కంపెనీ.. ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఓఎన్‌జీసీ)... దేశ వ్యాప్తంగా ఉన్న 21 సెంటర్స్‌లో అప్రెంటిస్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం ఖాళీల సంఖ్య:** 4182
» **అప్రెంటిస్ పోస్టుల వివరాలు:** అకౌంటెంట్, అసిస్టెంట్ హెచ్ఆర్, సెక్రటేరియట్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్, ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, మెకానిక్, లైబ్రరీ అసిస్టెంట్, ప్లంబర్, వెల్డర్ తదితరాలు.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత ట్రేడు/సబ్జెక్టులో ఐటీఐ, బ్యాచిలర్ డిగ్రీ, డిప్లొమా ఇంజనీరింగ్ ఉత్తీర్ణత ఉండాలి.
» **వయసు:** 18-24 ఏళ్ల మధ్య ఉండాలి.
» **ఎంపిక విధానం:** అకడెమిక్ మార్కులు, ఇతర వివరాల ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 17.08.2020
» **వెబ్‌సైట్: http://www.ongcapprentices.co.in**

ఐడీటీఆర్, జంషెడ్‌పూర్‌లో గ్రాడ్యుయేట్, టెక్నీషియన్ అప్రెంటిస్

భారత ప్రభుత్వ ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ పరిధిలోని ఇండో డానిష్ టూల్ రూం (ఐడీటీఆర్).. గ్రాడ్యుయేట్, టెక్నీషియన్ అప్రెంటిస్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **అప్రెంటిస్ పోస్టుల వివరాలు:** సీఎన్‌సీ మిల్లింగ్ అండ్ టర్నింగ్ ఆపరేటర్
» **మొత్తం అప్రెంటిస్ ఖాళీల సంఖ్య:** 20
» **స్టైపెండ్:** టెక్నీషియన్ అప్రెంటిస్‌కు నెలకు రూ.8000, గ్రాడ్యుయేట్ అప్రెంటిస్‌కు నెలకు రూ.9000.
» **అర్హతలు:** బీఈ /బీటెక్ /డిప్లొమా (మెకానికల్ /ప్రొడక్షన్ /ఇండస్ట్రియల్ /ఆటోమొబైల్ /నాలుగేళ్ల డిప్లొమా ఇన్ టూల్ అండ్ డై మేకింగ్).
» **ఎంపిక విధానం:** ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **ఇంటర్వ్యూ తేది:** 24.08.2020
» **వేదిక:** ఐడీటీఆర్, జంషెడ్‌పూర్
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 24.08.2020
» **వెబ్‌సైట్: www.bopter.gov.in or www.mhrdnats.gov.in**

బెల్‌లో ట్రైనీ ఇంజనీర్, ప్రాజెక్ట్ ఇంజనీర్ పోస్టులు

భారత రక్షణ మంత్రిత్వ శాఖకు చెందిన నవరత్న కంపెనీ భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బెల్).. ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 55
» **పోస్టుల వివరాలు:** ట్రెయినీ ఇంజనీర్-25, ప్రాజెక్టు ఇంజనీర్-30.
» **విభాగాలు:** ఎలక్ట్రానిక్స్/ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ /టెలికమ్యూనికేషన్ /ఈఈఈ, మెకానికల్ ఇంజనీరింగ్.
» **అర్హత:** సంబంధిత విభాగాల్లో బీఈ/బీటెక్ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** అకడమిక్ మార్కులు, ఇతర వివరాలు, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 02.08.2020
» **వెబ్‌సైట్: http://www.belindia.in**

బెల్‌లో ప్రాజెక్ట్ ఇంజనీర్

భారత రక్షణ మంత్రిత్వ శాఖకు చెందిన నవరత్న కంపెనీ భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బెల్).. సాట్కామ్ అండ్ సెల్యులార్ కమ్యూనికేషన్ ఎస్‌బీయూ, ఘజియాబాద్‌లో ఒప్పంద ప్రాతిపదికన ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 21
» **పోస్టుల వివరాలు:** ప్రాజెక్ట్ ఇంజనీర్
» **విభాగాలు:** ఈసీఈ, కంప్యూటర్ సైన్స్
» **అర్హత:** సంబంధిత విభాగాల్లో బీఈ/బీటెక్/బీఎస్సీ డిగ్రీ ఉత్తీర్ణత.
» **ఎంపిక విధానం:** అకడెమిక్ మార్కులు, ఇతర వివరాలు,ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 17.08.2020
» **వెబ్‌సైట్: http://www.belindia.in**

బ్యాంక్స్ ప్రత్యేకం

- స్టడీ మెటీరియల్, బిట్ బ్యాంక్, ఆన్‌లైన్ టెస్టులు మోడల్ పేపర్స్, కరెంట్ అఫైర్స్, ప్రీవియస్ పేపర్స గైడెన్స్ మొదలైనవి.

విద్య, ఉద్యోగ సమాచారం కోసం
WWW.SAKSHIEDUCATION.COM
SAKSHI CURRENT AFFAIRS యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ యాప్ స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోండి



ఎడ్యు పాలసీ

బట్టీ విధానానికి స్వస్తి

సమూల మార్పులతో నూతన విద్యా విధానం

కేంద్ర ప్రభుత్వం నూతన విద్యా విధానం ద్వారా దేశ విద్యావ్యవస్థలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టింది. ముఖ్యంగా విద్యార్థులపై సిలబస్ భారం తగ్గించడం.. బట్టీ విధానానికి దూరంగా ప్రయోగాత్మకంగా నేర్చుకునేలా ప్రోత్సహించడం.. పరీక్షలకు ప్రాధాన్యం తగ్గించి.. జ్ఞానార్జనపై దృష్టిపెట్టడం.. బోధన, నేర్చుకోవడం, మూల్యాంకనంలో టెక్నాలజీని అనుసంధానించడం.. వంటివి నూతన విద్యావిధానంలో ప్రధానంగా ప్రస్తావించాల్సిన అంశాలు..

కొత్త విద్యావిధానం దార్శనికత

- ప్రతి ఒక్కరికీ నాణ్యమైన విద్యను అందించడం ద్వారా సమత్వంతో కూడిన బహుళ విజ్ఞాన సమాజం కోసం కృషి చేసే విద్యావ్యవస్థకు శ్రీకారం చుట్టడం.
- ప్రాథమిక హక్కులు, విధులు, రాజ్యాంగ విలువల పట్ల గౌరవం, స్వదేశం పట్ల అనుబంధం పెంపొందించడం.. మారుతున్న ప్రపంచంలో ప్రతి ఒక్కరూ తమ పాత్రను, బాధ్యతలను గుర్తించేలా చేయడం.
- నైపుణ్యాలు, విలువలు, మానవహక్కుల పట్ల బాధ్యత, సుస్థిర అభివృద్ధి, జీవనం, ప్రపంచంలో ప్రతి ఒక్కరి మేలు కోరే ప్రపంచ పౌరుడిగా విద్యార్థిని తీర్చిదిద్దడం కొత్త విద్యావిధానం విజన్‌గా పేర్కొంది.

5+3+3+4 కరిక్యులం

- ప్రస్తుతం 10+2+3 విధానం ఉండగా.. కొత్త కరిక్యులం 5+3+3+4 విధానంలో ఉంటుంది.
- 2030 నాటి కల్లా ప్రతి ఒక్కరికీ ఈసీసీఈ(ఎర్లీ చైల్డ్‌హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్) అందుబాటులోకి తెస్తారు.
- నేషనల్ కరిక్యులార్, పెడగాజికల్ ఫ్రేమ్ వర్క్ ఫర్ ఎర్లీ చైల్డ్‌హుడ్ ఎడ్యుకేషన్ (ఎన్‌సీపీఎఫ్ఈసీఈ)ని ఎన్‌సీఈఆర్‌టీ రూపొందిస్తుంది.
- 3-8 ఏళ్ల విద్యార్థులు ఫౌండేషనల్ స్టేజ్; 8-11 ఏళ్ల ప్రిపరేటరీ స్టేజ్(3-5 తరగతులు), 11-14 మిడిల్ స్టేజ్ (6 నుంచి 8 తరగతులు), 14-18 ఏళ్ల సెకండరీ (9 నుంచి 12 తరగతులు) స్థాయిలు ఉంటాయి.
- 3-6 ఆరేళ్ల విద్యార్థులకు పూర్వ ప్రాథమిక విద్యను అంగన్‌వాడీలు, ప్రీస్కూల్స్, బాలవాటికల ద్వారా అందుబాటులో ఉంచుతారు.
- ప్రాథమిక స్థాయిలో అక్షరాలు, భాషలు, అంకెలు, సంఖ్యలు, లెక్కలు, రంగులు, పజిల్స్, లాజికల్ థింకింగ్, ప్రాబ్లం సాల్వింగ్, డ్రాయింగ్, పేయింటింగ్, విజువల్ ఆర్ట్, క్రాఫ్ట్, డ్రామా, మ్యూజిక్, పప్పెట్రీ, మూమెంట్ తదితర అంశాలు ఈ ప్రేమ్ వర్క్‌లో ఉంటాయి.
- గ్రేడ్ 1 విద్యార్థుల కోసం ఎన్‌సీఈఆర్‌టీ మూడు నెలల ప్లే ఆధారిత స్కూల్ ప్రిపరేషన్ మాడ్యూల్‌ను సిద్ధం చేస్తుంది.
- ఒకటో తరగతిలో చేరే పిల్లలకు స్కూల్ ప్రిపరేషన్ మాడ్యూల్ ఉంటుంది.

100 శాతం గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్

పూర్వ ప్రాథమిక విద్య నుంచి సెకండరీ వరకు విద్యను సార్వత్రీకరించడం నూతన విద్యావిధానం లక్ష్యంగా ఉంది. దాంతోపాటు పాఠశాల విద్యకు దూరమైన 2కోట్ల మంది పిల్లలను తిరిగి బడుల్లో చేర్పించడం.. విద్యార్థుల్లో నేర్చుకునే నైపుణ్యాలను పెంపొందించడం.. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఉమ్మడి ప్రమాణాలు పాటించేలా చూడటం ముఖ్య లక్ష్యాలుగా ఉన్నాయి. దాంతోపాటు బోధన, నేర్చుకోవడం, మూల్యాంకనంలో 21వ శతాబ్దపు నైపుణ్యాలపై దృష్టిపెట్టడం.. బాలభవన్‌ల ఏర్పాటు, 2030 నాటి కల్లా స్కూల్ ఎడ్యుకేషన్‌లో 100 శాతం గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియోని సాధించాలని కూడా లక్ష్యంగా పెట్టుకున్నారు.

లెర్నింగ్‌కు ప్రాధాన్యం

- కొత్త విద్యా విధానం పేర్కొన్న ప్రకారం- 2022 నాటికల్లా స్కూల్ విద్యార్థుల్లో నైపుణ్యాల ఆధారిత లెర్నింగ్‌ను పెంపొందిస్తూ.. బట్టీ విధానానికి స్వస్తి పలికేలా చూస్తారు.
- విద్యార్థులపై భారం తగ్గించేలా.. అన్ని సబ్జెక్టుల్లో కరిక్యులంను ప్రధానమైన కోర్ అంశాలకు పరిమితం చేస్తారు.
- విమర్శనాత్మక ఆలోచన, చర్చ, విశ్లేషణ ఆధారిత బోధన, లెర్నింగ్‌కు ప్రాధాన్యం ఇస్తారు.
- పాఠ్యపుస్తకాలపై ఆధారపడి నేర్చుకునే విధానాన్ని తగ్గిస్తూ.. పరస్పర సంభాషణ, విద్యార్థులు ప్రశ్నలు అడిగేలా ప్రోత్సహించడం వంటి బోధనకు ప్రాధాన్యం ఉంటుంది.
- శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేలా కరిక్యులం, బోధన రూపొందిస్తారు. డిజిటల్ లిటరసీపై దృష్టిపెడతారు.
- కరిక్యులర్/కో కరిక్యులర్/ఎక్స్‌ట్రా కరిక్యులర్; అకడెమిక్/వొకేషనల్; సైన్స్/హ్యూమానిటీస్; స్పోర్ట్స్/ఆర్ట్స్/అకడెమిక్స్‌లను వేర్వేరుగా చూడరు. వీటికి సమాన వెయిటేజీ ఉంటుంది.
- ప్రయోగాత్మకంగా నేర్చుకోవడంతోపాటు, ఆర్ట్స్, స్పోర్ట్స్, స్టోరీ టెల్లింగ్, ఐసీటీ అనుసంధానిత పెడగాజీని అమలు చేస్తారు.
- భిన్నమైన సబ్జెక్టులను కాంబినేషన్‌గా ఎంచుకునే స్వేచ్ఛ విద్యార్థులకు ఉంటుంది.
- 6-12 తరగతుల విద్యార్థులకు టెక్నాలజీ అనుసంధానిత పెడగాజీ ప్రవేశపెడతారు.
- అకడెమిక్ క్యాలెండర్‌లో బ్యాగ్‌లెస్ డేస్ ఉంటాయి.
- స్కూల్ స్థాయిలో మ్యాథమెటిక్స్, కంప్యూటేషనల్ థింకింగ్‌కు పెద్దపీట వేస్తారు.
- పజిల్స్, గేమ్స్ వంటి వినూత్న విధానాల ద్వారా విద్యార్థుల్లో మ్యాథమెటికల్ థింకింగ్, సమస్యా పరిష్కార నైపుణ్యాలు పెంపొందిస్తారు.
- మిడిల్ స్టేజ్‌లో కోడింగ్‌ను కరిక్యులంలో ప్రవేశపెట్టి నేర్పిస్తారు.
- మిడిల్, సెకండరీ స్టేజ్‌లో..ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, డిజైన్ థింకింగ్, హోలిస్టిక్ హెల్త్, ఆర్గానిక్ లివింగ్, ఎన్విరాన్‌మెంటల్ ఎడ్యుకేషన్, గ్లోబల్ సిటిజన్‌షిప్ ఎడ్యుకేషన్ వంటి సమకాలీన అంశాలను బోధిస్తారు.

పరీక్షలు-పరఖ్ ఇలా

- నేషనల్ సెంటర్ ఫర్ పర్‌ఫార్మెన్స్ అసెస్‌మెంట్, రివ్యూ అండ్ అనాలిసిస్ ఆఫ్ నాలెడ్జ్ ఫర్ హోలిస్టిక్ డవలప్‌మెంట్(పీఏఆర్‌ఏకేహెచ్-పరఖ్)ను ఏర్పాటు చేస్తారు. ఇది విద్యార్థుల మూల్యాంకనానికి సంబంధించిన ప్రమాణాలు, మార్గదర్శకాలను రూపొందిస్తుంది. అలాగే స్టేట్ అచీవ్‌మెంట్ సర్వేలకు మార్గ నిర్దేశం చేస్తుంది. అంతేకాకుండా నేషనల్ అచీవ్‌మెంట్ సర్వేలను నిర్వహిస్తుంది. దాంతోపాటు దేశంలో లెర్నింగ్ అవుట్‌కమ్స్‌ను పర్యవేక్షిస్తుంది.
- 3, 5, 8 తరగతులకు పరీక్షలు ఉంటాయి. అలాగే 10, 12 తరగతులకు బోర్డ్ పరీక్షలు నిర్వహిస్తారు. అయితే ఈ పరీక్షలు విద్యార్థి నైపుణ్యాలు పెంపొందించుకున్నాడా లేదా పరిశీలించేలా ఉంటాయి.
- బట్టీ విధానానికి దూరంగా కోర్ కాన్సెప్టులు, విజ్ఞానం, నైపుణ్యాలు... వాటిని నిజ జీవితంలో అనువర్తించడంపై మూల్యాంకనంలో దృష్టిసారిస్తారు.
- బోర్డ్ పరీక్షల్లో సరళత్వం ఉంటుంది. ప్రతి విద్యార్థి నిత్యం నేర్చుకునే విధానాన్ని పరిశీలించేలా ముల్యాంకనం జరుగుతుంది. ఏఐ ఆధారిత సాఫ్ట్‌వేర్ ద్వారా ప్రతి విద్యార్థి ప్రోగ్రెస్‌ను అంచనా వేస్తారు. అలాగే సరైన కెరీర్‌ను ఎంచుకునేలా తోడ్పాటును అందిస్తారు.
- వివిధ బోర్డులు నిర్వహించే పరీక్షల మధ్య సమతుల్యత పాటించేలా నేషనల్ అసెస్‌మెంట్ సెంటర్ చూస్తుంది.
- విద్యార్థులపై కోచింగ్ ఒత్తిడి తగ్గించేలా.. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టీఏ).. నాణ్యమైన కామన్ అప్టిట్యూడ్ టెస్ట్‌కు రూపకల్పన చేస్తుంది.

ప్రోగ్రెస్ కార్డ్

- రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు తమ స్కూల్ విద్యార్థుల ప్రోగ్రెస్ కార్డ్‌ను రీడిజైన్ చేసి.. బహుముఖమైన, 360 డిగ్రీల కార్డును రూపొందిస్తాయి.
- ఈ ప్రోగ్రెస్ కార్డులో సెల్ఫ్ అసెస్‌మెంట్, పీర్ అసెస్‌మెంట్, టీచర్ అసెస్‌మెంట్ ఉంటాయి.
- విద్యార్థుల చదువులు, ప్రగతిలో తల్లిదండ్రులు మరుకైన పాత్ర పోషించేలా ప్రోగ్రెస్ కార్డ్ రూపొందిస్తారు.
- ఈ రిపోర్ట్ కార్డ్‌లో ప్రాజెక్ట్ బేస్డ్ లెర్నింగ్, ఎంక్వరీ బేస్డ్ లెర్నింగ్, క్విజెస్, రోల్ ప్లేస్, గ్రూప్ వర్క్, పోర్ట్‌ఫోలియోలు వంటి వాటికి కూడా ప్రాధాన్యం ఉంటుంది. ప్రోగ్రెస్ కార్డ్ విద్యార్థి నేర్చుకోవడంలో చూపుతున్న వినూత్నతను ప్రతిబింబించేలా తయారు చేస్తారు.

బహుభాష విధానం

గ్రేడ్ 5వరకూ మాతృభాషలో బోధన ఉంటుంది. ఆయా రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాలు నిర్ణయించిన మూడు భాషలను బోధిస్తారు. స్కూల్ స్థాయిలో విద్యార్థి ఎంచుకునేందుకు వీలు(ఆప్షన్)గా అన్ని క్లాసికల్ లాంగ్వేజెస్ అందుబాటులో ఉంచుతారు. ప్రతి విద్యార్థి లాంగ్వేజెస్ ఆఫ్ ఇండియా ఫన్ ప్రాజెక్ట్/యాక్టివిటీ ఆధారిత ప్రాజెక్టును పూర్తి చేయాల్సి ఉంటుంది.

ఉపాధ్యాయ విద్య

- 2021 నాటికల్లా న్యూ అండ్ కాంప్రెహెన్సివ్ నేషనల్ కరిక్యులం ఫ్రేమ్ వర్క్ ఫర్ టీచర్ ఎడ్యుకేషన్‌ను సిద్ధం చేస్తారు. బహుళ సబ్జెక్టులు, కోర్సులు బోధించే విద్యాసంస్థల్లోనే టీచర్ ఎడ్యుకేషన్ కోర్సులను అందిస్తారు.
- మల్టీ డిసిప్లినరీ, ఇంటిగ్రేటెడ్ టీచర్ ఎడ్యుకేషన్ ప్రోగ్రాములను మాత్రమే అందిస్తారు.బీఈడీలో ప్రవేశాలకు ఎన్‌టీఏ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తుంది. నాలుగేళ్ల బీఈడీ కోర్సులో చేరే విద్యార్థులకు ప్రతిభ ఆధారిత స్కాలర్‌షిప్‌లు అందజేస్తారు.
- 2030 నాటి కల్లా స్కూల్ టీచర్‌గా పనిచేసేందుకు కనీస విద్యార్హత నాలుగేళ్ల బీఈడీగా ఉంటుంది.
- ప్రమాణాలు పాటించని టీచర్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూట్‌లపై కఠిన చర్యలు తీసుకుంటారు. అన్ని స్థాయిల్లోనూ టీచర్ ఎలిజిబిలిటీ టెస్టును(టెట్)లను పటిష్టం చేస్తారు.
- నేషనల్ హయ్యర్ ఎడ్యుకేషన్ రెగ్యులేటరీ కౌన్సెల్ (ఎన్‌హెచ్ఈఆర్‌సీ).. ఉపాధ్యాయ విద్యతో సహా ఉన్నత విద్యా రంగానికి ఏకీకృత రెగ్యులేటర్‌గా పనిచేస్తుంది.
- సబ్జెక్టు టీచర్ల నియామకంలో టెట్ స్కోర్, ఎన్‌టీఏ టెస్ట్ స్కోర్, తరగతి గదిలో బోధన వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుంటారు.
- టీచర్లకు ఏడాదికి కనీసం 50 గంటల ఇన్ సర్వీస్ శిక్షణ తప్పనిసరి చేస్తారు.
- 2022 నాటికల్లా నేషనల్ ప్రొఫెషనల్ స్టాండర్డ్స్ ఫర్ టీచర్స్(ఎన్‌పీఎస్‌టీ)ని అమలు చేస్తారు.

12వ తరగతి వరకూ కేజీబీవీలు

- బాలికల విద్యాభివృద్ధి కోసం జెండర్ ఇన్‌క్లూసన్ ఫండ్‌ను ఏర్పాటు చేస్తారు. 12వ తరగతి వరకూ కస్తూర్బా గాంధీ బాలికా(కేజీబీవీ) విద్యాలయాలను విస్తరిస్తారు.
- దివ్యాంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తారు.
- వయోజనుల విద్యలో టెక్నాలజీ ఆధారిత బోధనకు ప్రాధాన్యం ఇస్తారు.
- ప్రాథమిక స్థాయి నుంచే వృత్తి విద్యకు ప్రాధాన్యం ఉంటుంది. 6-8 తరగతుల విద్యార్థులకు పది రోజుల పాటు లోకల్ ట్రేడ్/క్రాఫ్ట్‌మ న్‌షిప్‌లో ఇంటర్న్‌షిప్ సైతం ఉంటుంది.

మౌలిక వసతులు

- స్పెషల్ ఎడ్యుకేషన్ జోన్‌లను ఏర్పాటు చేస్తారు. నిరుపయోగంగా ఉన్న స్కూల్స్‌ను సామాజిక చేతనా కేంద్రాలుగా మారుస్తారు. వనరులు పంచుకునేలా స్కూల్ కాంప్లెక్స్‌లు/క్లస్టర్లను ఏర్పాటు చేస్తారు.

ఆన్‌లైన్, డిజిటల్ ఎడ్యుకేషన్

ఇప్పటికే అందుబాటులో ఉన్న ఐసీటీ ఆధారిత విద్యా కార్యక్రమాలను మరింత విస్తృతం చేస్తారు. దీక్ష, స్వయం వంటి ఈలెర్నింగ్ వేదికలను అందరికీ అందుబాటులో తెచ్చేలా చర్యలు తీసుకుంటారు. విద్యార్థుల ఆన్‌లైన్ లెర్నింగ్‌పై దృష్టిపెడతారు. కంటెంట్‌ను రూపొందించడం, అందుబాటులోకి తేవడం,బోధన, నేర్చుకోవడం, మూల్యాంకనంలో టెక్నాలజీని సమ్మిళితం చేయడం వంటివి అమలు చేస్తారు. దివ్యాంగులు,వెనుకబడిన వర్గాలకు ఆన్‌లైన్ ఎడ్యుకేషన్‌ను అందుబాటులోకి తెస్తారు.

ఉద్యోగ సమాచారం

ఎంఎన్‌సీఎఫ్‌సీలో ఉద్యోగాలు

న్యూఢిల్లీలోని మహలనోబిస్ నేషనల్ క్రాప్ ఫోర్‌కాస్ట్ సెంటర్ (ఎంఎన్‌సీఎఫ్‌సీ)... ఒప్పంద ప్రాతిపదికన పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 13
» **పోస్టుల వివరాలు:** అనలిస్ట్ లెవెల్ పర్సనల్
» **అర్హత:** బీఎస్సీ/ఎంఎస్సీ (అగ్రికల్చర్), బీటెక్ /ఎంటెక్ (రిమోట్‌సెన్సింగ్/ జియోఇన్ఫర్మాటిక్స్/ఐటీ/సీఎస్) ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** అకడెమిక్ మార్కులు, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 15.08.2020
» **వెబ్‌సైట్: https://ncfc.gov.in**

ఎన్‌సీఎస్ఎంలో ఉద్యోగాలు

భారత ప్రభుత్వ సాంస్కృతిక మంత్రిత్వ శాఖకు చెందిన కోల్‌కతాలోని నేషనల్ కౌన్సెల్ ఆఫ్ సైన్స్ మ్యూజియం (ఎన్‌సీఎస్ఎం)... ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 06
» **పోస్టుల వివరాలు:** సెక్రటరీ-01, క్యూరేటర్ బీ-05.
» **అర్హత:** పోస్టును అనుసరించి మాస్టర్స్ డిగ్రీ (లైఫ్ సైన్స్/కామర్స్/ఆర్ట్స్), ఎంఎస్సీ/బీఈ/బీటెక్/ఎంఎస్/ఎంటెక్ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** రాత పరీక్ష/ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్/ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
» **ఈమెయిల్: sec-retary@ncsm.gov.in**
» **దరఖాస్తులకు చివరి తేది:** 31.08.2020
» **వెబ్‌సైట్: www.ncsm.gov.in**

ఐఎఫ్‌పీలో ఖాళీలు

ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ ఫారెస్ట్రీ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్‌కు చెందిన డూర్కండ్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారెస్ట్ ప్రొడక్టివిటీ (ఐఎఫ్‌పీ).. ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 20
» **పోస్టుల వివరాలు:** లోయర్ డివిజన్ క్లర్క్-01, ఫారెస్ట్ గార్డ్-06,మల్టీటాస్కింగ్ స్టాఫ్-13.
» **అర్హత:** పోస్టును అనుసరించి పదోతరగతి, 12వ తరగతి ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, రాత పరీక్ష ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆఫ్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 11.09.2020
» **వెబ్‌సైట్: http://ifp.icfre.gov.in**

వెస్టన్ రైల్వేలో జేటీఏ

ముంబయి ప్రధాన కేంద్రంగా ఉన్న వెస్టన్ రైల్వే.. ఒప్పంద ప్రాతిపదికన ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **పోస్టుల వివరాలు:** జూనియర్ టెక్నికల్ అసోసియేట్ (జేటీఏ)
» **మొత్తం పోస్టుల సంఖ్య:** 41
» **విభాగాలు:** పర్, ఎలక్ట్రికల్, టెలీ/ఎస్ అండ్ టీ.
» **అర్హత:** సంబంధిత విభాగాల్లో డిప్లొమా/బీఎస్సీ/ బీటెక్ ఉత్తీర్ణత, అనుభవం ఉండాలి.
» **ఎంపిక విధానం:** అకడెమిక్ మార్కులు, ఇతర వివరాల ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **దరఖాస్తులకు చివరి తేది:** 22.08.2020
» **వెబ్‌సైట్: https://wr.indianrailways.gov.in**

ఐసీఎంఆర్-ఎన్ఐఈలో జాబ్స్



చెన్నై కేంద్రంగా ఉన్న ఐసీఎంఆర్-నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎపిడిమియోలజీ (ఎన్ఐఈ).. ఒప్పంద ప్రాతిపదికన ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **పోస్టుల వివరాలు:** ప్రాజెక్ట్ టెక్నికల్ అసిస్టెంట్ (పీటీఏ)
» **మొత్తం పోస్టుల సంఖ్య:** 10
» **అర్హత:** సోషియాలజీ/సోషల్ వర్క్/సోషల్ సైన్స్ /స్టాటిస్టిక్స్/బయోస్టాటిస్టిక్స్ /లైఫ్‌సైన్సెస్‌లో గ్రాడ్యుయేషన్/మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణత.
» **వయసు:** 30 ఏళ్ల మించకూడదు.
» **ఎంపిక విధానం:** షార్ట్‌లిస్టింగ్, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక జరుగుతుంది.
» **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ విధానంలో దరఖాస్తు చేసుకోవాలి.
» **ఈమెయిల్: nieprojectcell@nieicmr.org.in**
» **దరఖాస్తులకు చివరి తేది:** 10.08.2020
» **వెబ్‌సైట్: http://nie.gov.in**

హాట్ కేక్.. సిస్టమ్ డిజైన్

ప్రస్తుతం అడ్మినిస్ట్రేషన్, బిజినెస్ విభాగాల్లో సిస్టమ్ డిజైన్ ప్రొఫైల్ హాట్‌కేక్‌లా మారింది. తాజాగా ఓ స్టార్టప్ నిర్వహించిన సర్వేలో ప్రముఖ టెక్ కంపెనీల్లోని 88 శాతం మంది ఇంజనీర్లు భవిష్యత్తులో సిస్టమ్ డిజైన్ నైపుణ్యాలు కీలకంగా మారతాయనే అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో.. సిస్టమ్ డిజైన్‌తోపాటు ఇటీవల కీలకంగా నిలుస్తున్న సాఫ్ట్‌వేర్ ఆర్కిటెక్ట్, ఇంజనీర్ మేనేజర్ జాబ్ ప్రొఫైల్స్ గురించి తెలుసుకుందాం..



మెజారిటీ మాట ఇదే

భవిష్యత్తు ఉద్యోగ నైపుణ్యాలను అంచనా వేసే లక్ష్యంతో ఇటీవల ఓ స్టార్టప్ కంపెనీ సర్వే నిర్వహించింది. ఇందులో భాగంగా అగ్రశ్రేణి టెక్నాలజీ కంపెనీలైన ఫేస్‌బుక్, అమెజాన్, ఆపిల్, నెట్‌ఫ్లిక్స్ తదితర కంపెనీల్లోని ఇంజనీర్ల అభిప్రాయాలను సేకరించారు. అయితే సర్వేలో పాల్గొన్న వారిలో ఏకంగా 88 శాతం మంది భవిష్యత్తు సిస్టమ్ డిజైన్ స్కిల్స్‌దేనని పేర్కొనడం విశేషం. బెంగళూరు, హైదరాబాద్, ఢిల్లీ ఎన్‌సీఆర్‌తో పాటు ఇతర ప్రాంతాల్లోని 24-29 వయసున్న ఇంజనీర్ల అభిప్రాయాలను సర్వేలో భాగంగా సేకరించారు.

సిస్టమ్ డిజైన్ ఇంజనీర్లు

- సిస్టమ్ డిజైన్ ఇంజనీర్లు సంస్థ మార్గదర్శకాలకు అనుగుణంగా నెటవర్క్ వ్యవస్థను నిర్వహిస్తారు.
- ఇన్‌స్టాల్ చేసిన సిస్టమ్స్ నిర్వహణ, ఆపరేటింగ్‌లకు సంబంధించి ఎప్పటికప్పుడు ఐటీ సపోర్ట్ ఉద్యోగులకు సూచనలు ఇస్తుంటారు.
- కంపెనీ సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ అవసరాలను ఎప్పటికప్పుడు అంచనా వేస్తారు.
- సిస్టమ్స్ శక్తిసామర్థ్యాలను పెంచేందుకు

ఉద్యోగాలు

విజయనగరం జిల్లాలో వైద్య సిబ్బంది

విజయనగరం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో కొవిడ్ సంబంధిత విధుల నిర్వహణకు స్పెషలిస్టులు, జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్ల నియామకానికి నోటిఫికేషన్ వెలువడింది.



- ఉద్యోగాలు: పల్మనాలజిస్టులు, జనరల్ మెడిసిన్ డాక్టర్లు, అనెస్థటిస్టులు, మెడికల్ ఆఫీసర్లు.
- అర్హత: మెడికల్ ఆఫీసర్లకు ఎంబీబీఎస్‌తో పాటు ఎంసీఐ గుర్తింపు ఉండాలి. మిగిలినవారికి సంబంధిత స్పెషలైజేషన్‌లో ఎండీ / డీఎన్‌బీ / పీజీ ఉండాలి.
- వేతనం: మెడికల్ ఆఫీసర్లకు రూ.50,000; మిగిలినవారికి రూ.1,10,000 ప్రారంభ వేతనం ఉంటుంది.
- ఇంటర్వ్యూ తేదీ: జూలై 31
- వేదిక: జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి కార్యాలయం, విజయనగరం
- వెబ్‌సైట్: vizianagaram.ap.gov.in

సర్కిల్ ఆఫీసర్లు

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) రాష్ట్రాలవారీగా సర్కిల్ ఆఫీసర్ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ఖాళీలు: **3850** (హైదరాబాద్ సర్కిల్ - తెలంగాణలో 550 పోస్టులు ఉన్నాయి)
- అర్హత: ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణత
- ఎంపిక: షార్ట్‌లిస్టు, ఇంటర్వ్యూ ద్వారా
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 16
- వెబ్‌సైట్: www.sbi.co.in

సైంటిఫిక్ అసిస్టెంట్లు


ఇనిస్టిట్యూట్ ఫర్ ప్లాస్మా రీసెర్చ్ కింది ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. ❖ ఖాళీలు: **19**

- ఉద్యోగాలు: సైంటిఫిక్ ఆఫీసర్లు 6, సైంటిఫిక్ అసిస్టెంట్లు 9, టెక్నీషియన్లు 4
- అర్హత: ఉద్యోగాన్ని బట్టి ఐటీఐ, డిప్లొమా, బీఎస్సీ, పీహెచ్‌డీ ఉండాలి.
- ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
- దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 15
- వెబ్‌సైట్: www.ipr.res.in

అనంతపురం జనరల్ ఆసుపత్రిలో దిక్సూచి

1474 మెడికల్ పోస్టులు

రాష్ట్రవ్యాప్తంగా కరోనా పరిస్థితుల దృష్ట్యా వైద్య ఆరోగ్య శాఖలో కాంట్రాక్టు నియామ కాల పరంపర కొనసాగుతోంది. తాజాగా అనంతపురం సర్వజన ఆసుపత్రి స్పెషల్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌కు నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రభుత్వ ఆసుపత్రి సహా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, క్యాన్సర్ యూనిట్లలో ఏర్పాటుచేసిన కొవిడ్ ఐసొలేషన్ బ్లాకుల్లో మెడికల్ సిబ్బంది నియామకాలు చేప ట్టనున్నారు. ఇందుకు ప్రభుత్వ వైద్య కళాశాల సహకారం అందిస్తుంది. తాత్కాలిక ప్రాతిపదికన ఆర్నెల్ల పాటు పనిచేసేందుకు ప్రత్యేక నియామక ప్రక్రియ నిర్వహిస్తారు.



ఖాళీల వివరాలు

■ మొత్తం 1474 ఖాళీలను ప్రకటించారు. వీటిలో జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్లు 273, స్పెషాలిటీ డాక్టర్లు 104, స్టాఫ్ నర్సులు 483, అనెస్థీషియా టెక్నీషియన్లు 119, ల్యాబ్ టెక్నీషియన్లు 70, ఈసీజీ టెక్నీషియన్లు 27, డైటీషియన్ 1, ఫార్మాసిస్టులు 24, ఎలక్ట్రీషియన్లు 16, ప్లంబర్లు 7, స్టాటిస్టీషియన్లు 3, బయోమెడికల్ టెక్నీషియన్లు 3, బయో మెడికల్ ఇంజనీర్ 1, ఫిజియోథెరపిస్టులు 3, స్వీపర్లు 190, సెక్యూరిటీ గార్డులు 90, మేల్ నర్సింగ్ ఆర్డర్లీలు 193, ఫీమేల్ నర్సింగ్ ఆర్డర్లీలు 193, డేటా ఎంట్రీ ఆపరేటర్లు 15, రేడియోగ్రాఫర్లు 18, ధోబీలు 13, సీఎస్ఎస్‌డీ మెయింటెనెన్స్ 5.

ఎంపిక ప్రక్రియ

■ ఆసక్తిగల అభ్యర్థులు నేటి నుంచి ఆగస్టు 7 వరకు ప్రభుత్వ వైద్య కళాశాల నిర్వహించే ఇంటర్వ్యూకి హాజరు కావాలి.
■ ఒరిజినల్ సర్టిఫికెట్లతోపాటు రెండు సెట్ల నకలు పత్రాలను కూడా తీసుకు రావాలి.
■ ఇంటర్వ్యూ కమిటీ నిర్ణయం మేరకు అభ్యర్థుల ఎంపిక ఉంటుంది.
■ వేదిక: ప్రిన్సిపాల్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రాంగణం, అనంతపురం.
■ వెబ్‌సైట్: ananthapuramu.ap.gov.in

అర్హతల వివరాలు

■ జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్లకు ఎంబీబీఎస్ లేదా బీడీఎస్.
■ స్పెషాలిటీ డాక్టర్లకు ఎండీ (జనరల్ మెడిసిన్ / పల్మనాలజీ / అనెస్థీషియా / పీడియాట్రిక్స్ / డీటీసీడీ / డీఏ).
■ నర్సులకు జీఎన్ఎం డిప్లొమా లేదా బీఎస్సీ (నర్సింగ్).
■ అనెస్థీషియా టెక్నీషియన్, ఫార్మాసిస్టు, ఎలక్ట్రీషియన్, ప్లంబర్, బయో మెడికల్ టెక్నీషియన్, రేడియోగ్రాఫర్, సీఎస్ఎస్‌డీ మెయింటెనెన్స్‌కు సంబంధిత విభాగంలో డిప్లొమా.
■ ల్యాబ్ టెక్నీషియన్‌కు డీఎంఎల్‌టీ.
■ ఈసీజీ టెక్నీషియన్‌కు ఈసీజీ సర్టిఫికెట్ కోర్సు.
■ డేటా ఎంట్రీ ఆపరేటర్, డైటీషియన్, స్టాటిస్టీషియన్, బయో మెడికల్ ఇంజనీర్, ఫిజియోథెరపిస్టులకు సంబంధిత డిగ్రీ.
■ స్వీపర్, ధోబీలకు ఏడో తరగతి ఉత్తీర్ణత.
■ సెక్యూరిటీ గార్డు, ఎంఎన్ఓ, ఎఫ్ఎన్ఓలకు పదోతరగతి ఉత్తీర్ణత.

నెలవారీ వేతనం

■ స్పెషాలిటీ డాక్టర్‌కు రూ.1,50,000
■ జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్‌కు రూ.70,000
■ బయోమెడికల్ ఇంజనీర్‌కు రూ.50,000
■ డైటీషియన్‌కు రూ. 35120
■ స్టాఫ్ నర్సుకు రూ. 34,000
■ ఫిజియోథెరపిస్టుకు రూ.32,571
■ స్టాటిస్టీషియన్‌కు రూ.31,460
■ ఫార్మాసిస్టు, ఈసీజీ టెక్నీషియన్, ల్యాబ్ టెక్నీషియన్లకు రూ. 28,000
■ అనెస్థీషియా టెక్నీషియన్‌కు రూ. 23,100
■ రేడియోగ్రాఫర్‌కు రూ. 17,500
■ ఎలక్ట్రీషియన్‌కు రూ.17,000
■ డేటా ఎంట్రీ ఆపరేటర్‌కు రూ.15,000
■ సీఎస్ఎస్‌డీ మెయింటెనెన్స్‌కు రూ.14,600
■ బయోమెడికల్ టెక్నీషియన్‌కు రూ.14,000
■ ధోబీ, ప్లంబర్, సెక్యూరిటీ గార్డు, స్వీపర్లకు రూ. 13,000 ■ ఎంఎన్ఓ, ఎఫ్ఎన్ఓలకు రూ.12,000



న్యూఢిల్లీ ఎయిమ్స్‌లో పిహెచ్‌డి

న్యూఢిల్లీలోని ఆలిండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(ఎయిమ్స్) - జూలై సెషన్ పిహెచ్‌డికి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆగస్టు 21న ప్రవేశ పరీక్ష ఉదయం పది నుంచి పదకొండున్నర గంటల వరకు జరుగుతుంది. ఆసక్తి, అర్హతలు ఉన్న అభ్యర్థులు ఆగస్టు 9లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

వెబ్‌సైట్: www.aiimsexams.org

జాబ్స్

బెల్‌లో ట్రైనీ, ప్రాజెక్ట్ ఇంజనీర్లు

భారత రక్షణ మంత్రిత్వ శాఖకు చెందిన భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్(బెల్) ట్రైనీ, ప్రాజెక్ట్ ఇంజనీర్ల నియామకానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. వీటిని ఒప్పంద ప్రాతిపదికన భర్తీ చేయనుంది. మొత్తం ఖాళీలు 55. వీటిలో ట్రైనీ ఇంజనీర్-25, ప్రాజెక్ట్ ఇంజనీరు-30. ఎలక్ట్రానిక్స్/ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్/ఈ అండ్ టీ/టెలికమ్యూనికేషన్/ఈఈఈ/మెకానికల్ విభాగాల్లో ఈ పోస్టులు ఉన్నాయి. సంబంధిత విభాగాల్లో బీఈ/బీటెక్ ఉత్తీర్ణత, అనుభవం ఉన్నవారు దరఖాస్తుకు అర్హులు. ఆసక్తి ఉన్నవారు ఆన్‌లైన్ విధానంలో ఆగస్టు 2లోపు దరఖాస్తు చేసుకోవచ్చు.

వెబ్‌సైట్: http://www.belindia.in/

బీబీనగర్ ఎయిమ్స్‌లో పోస్టులు

బీబీనగర్ ఎయిమ్స్‌లో 10 పోస్టుల భర్తీ కోసం నోటిఫికేషన్ వెలువడింది. ఇందులో అసిస్టెంట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్, పర్సనల్ అసిస్టెంట్(2), టెక్నీషియన్(లేబరేటరీ) లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ అసిస్టెంట్, హాస్టల్ వార్డెన్(2), స్టెనోగ్రాఫర్, ఎల్‌డిసి పోస్టులు ఉన్నాయి. అర్హతలకు తోడు వయస్సు ఆగస్టు 31 నాటికి కనీసం 18 సంవత్సరాలు నిండి ఉండాలి. ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఆగస్టు 31లోపు పూర్తి చేయాలి.

వెబ్‌సైట్: జిప్మర్ వెబ్‌సైట్‌లో లభ్యం(www.jipmer.edu.in)



దిక్సూచి

'క్యాట్' బెల్ మోగింది. ఈ ఏడాది నవంబర్ 29న 'క్యాట్' నిర్వహించాలని నిర్ణయించారు. అదే రోజు రెండు సెషన్లుగా పరీక్ష జరుగుతుంది. ఐఐఎం సహా దేశంలోని ప్రతిష్ఠాత్మక కాలేజీల్లో మేనేజ్‌మెంట్ కోర్సుల్లో చేరేందుకు క్యాట్‌లో సాధించిన ర్యాంకే ప్రాథమిక ప్రామాణికం. క్యాట్‌లో పొందిన ర్యాంక్ ఆధారంగానే ఐఐఎమ్ లాంటి మేనేజ్‌మెంట్ కళాశాలలు విద్యార్థులకు తొలి ఆహ్వానం పలుకుతాయి. ఆపై తమవైన పరీక్షలు, గ్రూప్ డిస్కషన్స్, పర్సనల్ ఇంటర్వ్యూ కూడా నిర్వహించుకుని అర్హులతో తుది జాబితాను ప్రకటిస్తాయి.

నవంబర్ 29న

'క్యాట్' 2020

దరఖాస్తు విధానం

- క్యాట్‌ని దేశవ్యాప్తంగా 156 పట్టణాల్లో నిర్వహించనున్నారు. ఈ టెస్ట్ రాయబోయే అభ్యర్థులు తమకు అనుకూలంగా ఉన్న పరీక్ష జరిగే ఆరు పట్టణాలను ప్రాధాన్యపరంగా ఎంపిక చేసుకోవాలి. క్యాట్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ ముగిసిన తరవాతే అభ్యర్థులకు టెస్ట్ సెంటర్‌ను కేటాయిస్తారు.
- అభ్యర్థి తొలి ప్రాధాన్యంగా ఎంచుకున్న పట్టణాన్నే పరీక్ష కేంద్రంగా అలాట్ చేసేందుకు అధికారులు యత్నిస్తారు. లేనిపక్షంలో అభ్యర్థి ఇచ్చుకున్న ప్రాధాన్యం ప్రకారం తరవాతి పట్టణాలను పరిగణనలోకి తీసుకుంటారు. చాలా కొద్ది సందర్భాల్లో మాత్రమే ప్రత్యామ్నాయ పట్టణాన్ని అలాట్ చేస్తారు. అలాగే ఏ సెషన్ అన్నది ర్యాండమ్‌గా తేలుస్తారు. అందువల్ల దీనిలో అభ్యర్థికి ఎలాంటి ఆప్షన్ ఉండదు.
- పరీక్ష ఫీజును ఆన్‌లైన్ విధానంలోనే చెల్లించాలి.
- ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసిన తరవాత అక్టోబర్ 28 నుంచి హాల్ టికెట్‌ను డౌన్‌లోడ్ చేసుకునే సదుపాయాన్ని కల్పిస్తారు. పరీక్ష రోజు వరకు ఇది అందుబాటులో ఉంటుంది.

- పరీక్ష కాలవ్యవధి 180 నిమిషాలు అంటే మూడు గంటలు. పరీక్షలో మూడు విభాగాలు ఉంటాయి.

సెక్షన్ 1

వెర్బల్ ఎబిలిటీ అండ్ రీడింగ్ కాంప్రహెన్షన్

సెక్షన్ 2

డేటా ఇంట్రప్రెటేషన్ అండ్ లాజికల్ రీజనింగ్

సెక్షన్ 3

క్వాంటిటేటివ్ ఎబిలిటీ

- సెక్షన్ ఏదైనప్పటికి ఒక్కోదానికి కచ్చితంగా ఒక గంట కాలాన్ని మాత్రమే అభ్యర్థి వినియోగించుకోవాలి. ఒక సెక్షన్ నుంచి మరొకదానిలోకి వెళ్ళి సమాధానాలు గుర్తించే అవకాశం ఉండదు. నిర్దేశిత సమయంలోనే విడివిడిగా మూడు సెక్షన్లు పూర్తి చేయాలి.
- ప్రతి సెక్షన్‌లో కొన్ని ప్రశ్నలు మల్టిపుల్ ఛాయిస్ తరహాలో ఉండకపోవచ్చు. అందుకుబదులుగా స్క్రీన్‌పై ఆ ప్రశ్నలకు సమాధానాన్ని టైప్ చేయాల్సి ఉంటుంది. ట్యుటోరియల్స్ ఈ విషయాన్ని స్పష్టంగా తెలియజేస్తాయి. ఆన్‌స్క్రీన్ కాలిక్యులేటర్ ఉంటుంది. దాని సహాయంతోనే కాలిక్యులేషన్స్ చేసుకోవచ్చు.

పరీక్ష వివరాలు

- క్యాట్ వెబ్‌సైట్‌పై ట్యుటోరియల్స్ అక్టోబర్ 16 నుంచి అందుబాటులో ఉంటాయి. ఈ ట్యుటోరియల్స్‌ను అభ్యర్థులు ముందుగా పూర్తి చేసుకుంటే ఎగ్జామ్‌పై సంపూర్ణ అవగాహన కలుగుతుంది.
- క్యాట్ వెబ్‌సైట్‌లో తరచూ అడిగే ప్రశ్నలు, వాటికి సమాధానాలు అందుబాటులో ఉంటాయి. ఇవి అభ్యర్థుల సందేహాలను చాలావరకు తీరుస్తాయి.
- ఈమెయిన్, ఫోన్‌లో క్యాట్ హెల్ప్ డెస్క్ సహాయంతో కూడా సందేహాలకు సమాధానాలు పొందవచ్చు.
- కరోనా నేపథ్యంలో ఐఐఎంలు అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కొన్ని మార్గదర్శకాలను నిర్దేశిస్తున్నాయి. వాటిని దృష్టిలో పెట్టుకుని ఎప్పటికప్పుడు సమాచారాన్ని వెబ్‌సైట్‌లో అప్‌డేట్ చేస్తుంటారు. అభ్యర్థులు తరచూ వెబ్‌సైట్‌ను చెక్ చేస్తూ ఉండటం చాలా మంచిది.

వివరాలకు: https://cdn.digialm.com/per/g01/pub/756/ASM/WebPortal/17/PDF/CAT_2020_Media_Release.pdf